# భారతదేశ చరిత్ర

BRAOU

డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు
1992

T-3462
4-12-93

# రచయితల బృందం

సంపాదకులు:
ఆచార్య వై. వైకుంఠం.

సహాయ సంపాదకులు:
ఆచార్య కే. సుబ్రమణ్యం

రచయితలు:
ఆచార్య సి. సోమసుందరరావు
ఆచార్య బి. రాజేంద్రప్రసాద్
డా.శ్రీమతి. అలోకాపరాసర్ సేన్
డా. వి. రామకృష్ణారెడ్డి.

ముఖ చిత్రం:
చంద్ర

Dr. BRAOU
LIBRARY

ప్రథమముద్రణ 1984
మొదటి పునర్ముద్రణ 1990
ద్వితీయ ముద్రణ 1992

Dr. B R A O U LIBRARY
A 7.3462
D 4-12-93
Call N 900 CHA
B R A O U

కాపీరైటు © 1984, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగం అయినా ఉపయోగించుకో దలుచుకుంటే విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి. ఈ పాఠాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్యప్రణాళికలో ఒక భాగం. పాఠ్యప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి.

ఇతర వివరాలకు : డైరెక్టరు (అకడమిక్) ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయం. సోమాజీగూడ, హైదరాబాద్ - 500 482.

ముద్రణ : మమత ప్రింటర్స్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాదు-500 873. (ఏపిఓయు కోసం)

# పరిచయం

మనలను, మన పరిస్థితులను గూర్చి అవగాహన చేసుకొనుటకు చరిత్ర అధ్యయనం ముఖ్యం మరియు ఆవశ్యకం. ఇ.హెచ్.కార్ చెప్పినట్లు, చరిత్ర మానవుడు గత సమాజాలను అర్థం చేసుకొని, ప్రస్తుత సమాజంపై అధికృత కలిగియుండుటకు, దోహదం చేస్తుంది. వాస్తవానికి చరిత్ర వర్తమాన, భూత కాలాల మధ్య అనంతమైన సంవిధానం. ప్రాచీన చరిత్రాధ్యయనం, మన పూర్వీకులు సంచారజాతి ఆహారాన్ని సమీకరించుకొనే స్థాయినుండి, స్థిరనివాసం కలిగిన సభ్యుల దశ వరకు, చివరగా నాగరిక మానవులు పరిణతి చెందుటకు వారు చేసిన ప్రయత్నాలను వివరిస్తుంది. ఈ సంపుటం చరిత్ర ప్రాముఖ్యం, అర్థం, పరిధి, చారిత్రకాధారాలను తెలియ పరచుటతో ప్రారంభమగుచున్నది. భారతీయ సమాజం, సంస్కృతిపై నైసర్గిక ప్రభావాలు, హరప్పా, వైదిక నాగరికతల లక్షణాలు, సంస్కరణ వాద మతాలైన, జైన, బౌద్ధాల పుట్టుక, ప్రభావం. చివరిగా, నందుల నుండి లోడి వంశస్తుల వరకు కొనసాగిన వివిధ సామ్రాజ్యాల స్థాపన, విస్తరణ, పతనం, మరియు వారు చేసిన రాజకీయ, సామాజిక, ఆర్థిక, మత, సాంస్కృతిక సేవలను గూర్చి, విమర్శనాత్మక పరిశీలన చేయబడింది. ఇది ప్రాచీన, తొలిమధ్యయుగ భారతదేశ చరిత్రలో అంతర్గతమైయున్న సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక శక్తుల పాత్రపై ప్రధానంగా దృష్టిని ప్రసరిస్తూ, ఈ కాలంలోనే ఉత్తర, దక్షిణ భారత దేశంలో పరిపాలించిన దేశ, విదేశీ రాజవంశాల రాజకీయ చరిత్రను కూడా వివరిస్తున్నది. సూక్ష్మంగా, ఈ పుస్తకం చరిత్ర పూర్వయుగం నుండి, క్రీ.శ. 1526 లో భారతదేశంలో మొగల్ పాలన ప్రారంభమగు వరకుగల భారతదేశ చరిత్రను,సమీక్షిస్తుంది.

ఈ గ్రంథం సార్వత్రిక విశ్వవిద్యాలయం వారి బి.ఏ.కోర్సు, ద్వితీయ సంవత్సర పాఠ్య ప్రణాళికలో పొందుపరచబడిన భారతదేశ చరిత్ర కు సంబంధించిన అంశాలను వివరిస్తుంది. ఇవి బి.ఏ. త్రైవార్షిక డిగ్రీకోర్సులోని ద్వితీయ సంవత్సర అధ్యయన మూల విషయాలకు సంబంధించినవి. సౌలభ్యంకోసం, పాఠ్య ప్రణాళిక నంతయు ఖండికలుగా, ఖండికలను వివిధ భాగాలుగా విభజించడమైంది. ప్రతి ఖండం సాధారణంగా, విషయమునకు సంబంధించిన ఒక నిర్ణీతాంశాన్ని చర్చిస్తుంది. విద్యార్థి ఎక్కువ శ్రమ పడకుండా, పాఠాలను చదివి అర్థం చేసుకొనే నిమిత్తం, వాటిని నిర్ణయించిన నమూనాలో, నిపుణులచే తయారుచేయించడ మైంది. ప్రతిపాఠం, దాని లక్ష్యాలు, సంగ్రహ వివరణతో ప్రారంభమై, విద్యార్థి విషయ అవగాహన శక్తిని పరీక్షించే నిమిత్తం, ఉద్దేశింపబడిన అభ్యాసాలతో ముగుస్తుంది. విద్యార్థికి సాధారణంగా పరిచయం లేనటు వంటి సాంకేతిక పదాలు, పుస్తకం చివరన "పదకోశం" అనే శీర్షికన వివరించబడినాయి. 'దూరవిద్యార్థులు' విషయాన్ని సులభంగా అర్థం చేసుకోవడానికి వీలుగా ఈ పుస్తకం తయారు చేయబడింది. విద్యార్థులు తమ అవగాహన పరీక్షించుకునే నిమిత్తం, ప్రతి భాగంలో 'మీ అవగాహనపరీక్షించుకొండి' అనే శీర్షిక క్రింద ప్రశ్నలు వున్నాయి. ఆ శీర్షక క్రింద వున్న ఖాళీ స్థలంలో విద్యార్థులు ప్రశ్నలకు జవాబులు రాయాలి. ప్రతి భాగం చివరిలో, 'మీ అవగాహన పరీక్షించుకోండిః జవాబులు' శీర్షిక క్రింది జవాబులు ఇవ్వబడ్డాయి. ప్రతి పాఠంలోని ముఖ్య అంశాలను, 'సంగ్రహంగా' అనే శీర్షిక క్రింద క్లుప్తంగా ఇవ్వడం జరిగింది. చదవ దగిన గ్రంథాల పట్టిక, పరీక్ష నమూనా ప్రశ్నలు కూడా ప్రతి పాఠం చివరిలో వున్నాయి. గ్రంథం చివరిలో మొత్తం పాఠ్యప్రణాళికకు పరీక్ష నమూనా ప్రశ్నాపత్రం, వుంది.

అనేక మార్పులతో వెలువడిన ఈ పాఠ్య పుస్తకం, విద్యార్థులందరికి ఎక్కువగా ఉపయోగపడుతుందని, విషయాన్ని బాగా అవగాహన చేసుకోవడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాము.

BRAOU

భాగం - 16 : గుప్తకాలంలో, రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరిస్థితులు 143

భాగం - 17 : గుప్తయుగంలో సాంస్కృతిక పరిస్థితులు 156

భాగం - 18 : హర్షుడు, రాజకీయ ఘనకార్యాలు, పరిపాలన 166

భాగం - 19 : క్రీ. పూ. 7 వ శతాబ్దిలో ఆర్థిక సాంస్కృతిక పరిస్థితులు 172

భాగం - 20 : పల్లవ, చోళ, చాళుక్య, రాష్ట్రకూటులు. 180

భాగం - 21 : దక్కన్, దక్షిణ భారతదేశంలో క్రీ.పూ. 7 నుండి 13 వ శతాబ్దాలలో పరిస్థితులు. 197

భాగం - 22 : దక్షిణ భారత పరిపాలనా వ్యవస్థ. 219

**ఖండం 3 : క్రీ.పూ. 650 నుండి క్రీ.పూ. 1200 వరకు ఉత్తర భారతదేశం.**

భాగం - 23 : రాజపుత్రులు, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులు. 231

భాగం - 24 : అరబ్బు, గజ్నీ, ఘోరి దండయాత్రలు. 243

భాగం - 25 : ఢిల్లీ సల్తనత్ పటిష్టత, విస్తరణ. 250

భాగం - 26 : ఢిల్లీ సల్తనత్ కాలంనాటి పరిపాలన, ఆర్థిక, సాంఘిక పరిస్థితులు. 264

భాగం - 27 : మతోద్యమాలు, వాటి ప్రాముఖ్యత 274

**ఖండం 4 : దక్షిణ భారత దేశం**

భాగం - 28 : కాకతీయులు, హోయసాలులు 285

భాగం - 29 : విజయనగర సామ్రాజ్య పరిస్థితులు. 296

భాగం - 30 : బహ్మనీ రాజ్యోద్భవం, విచ్ఛిన్నత. 313

పదకోశం

పాఠ్యప్రణాళిక

BRAOU

## ఖండం— 1

# క్రీ.పూ. 6వ శతాబ్ది వరకు భారతదేశ చరిత్ర

ఈ ఖండంలో 10 భాగాలున్నాయి. చరిత్ర అర్థం, పరిధి గురించిన భాగంతో ప్రారంభమయి, భారతదేశ చరిత్రలో భౌగోళిక లక్షణాల ప్రభావం, దేశ చరిత్ర రచనకు వున్న ఆధారాలు, చరిత్రపూర్వయుగం, క్రీ.పూ. 6వ శతాబ్దంలో ఏర్పడిన నూతనమతాల గురించి ఈ ఖండంలో పాఠాలు వున్నాయి.

B R A O U

BRAOU

# భాగం-1 చరిత్ర అంటే ఏమిటి? నిర్వచనం, పరిధి.

విషయక్రమం

1.0 లక్ష్యాలు

1.1 పరిచయం

1.2 చరిత్ర అర్థం

1.3 చరిత్రను గురించి సాంప్రదాయక భావాలు

1.4 చైనా వారి అభిప్రాయం

1.5 ప్రాచీన భారతీయుల అభిప్రాయం

1.6 ముస్లిం చరిత్రకారుల ప్రభావం

1.7 ప్రాచీన గ్రీక్, రోమన్, క్రైస్తవ అభిప్రాయాలు

1.8 16వ శతాబ్దం నుండి 20వ శతాబ్దం వరకు చరిత్ర రచన అభివృద్ధి.

1.9 చరిత్ర పరిధి

1.10 చారిత్రక తత్వం

1.11 చారిత్రక పద్ధతి

1.12 చారిత్రక సిద్ధాంతాలు-భావవాద సిద్ధాంతం

1.13 ప్రత్యక్ష జ్ఞాన వాద సిద్ధాంతం

1.14 చారిత్రక వివరణ స్వభావం

1.15 చరిత్రలో నిస్పాక్షిక, వ్యక్తిగత అభిప్రాయాలు.

1.16 సంగ్రహంగా

1.17 మీ అవగాహన అంచనా వేసుకోండి - జవాబులు.

1.18 పరీక్ష నమూనా ప్రశ్నలు

1.19 ఉపయుక్త గ్రంధాలు.

## 1.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి

1) చరిత్ర అంటే అర్థం

2) చరిత్రను గురించిన వివిధ సిద్ధాంతాలు

3) చరిత్ర పరిధి

4) చరిత్రలో నిస్పాక్షికత, వ్యక్తిగత అభిప్రాయం అంటే ఏమిటి?

BRAOU

## 1.1 పరిచయం

ఈ పాఠంలో చరిత్ర అంటే ఏమిటి? చరిత్ర పరిధి ఏమిటి, చరిత్రకు సంబంధించిన వివిధ సిద్ధాంతాలను గురించి రాశారు. 16-20 శతాబ్దాల మధ్య చరిత్ర రచన ఎట్లా అభివృద్ధి పొందిందో కూడా ఈ పాఠంలో వివరించారు.

## 1.2 చరిత్ర అర్థం.

చరిత్ర అవగాహనకు సంభందించిన ఈ పాఠంతో మన అధ్యయనాన్ని ప్రారంభించడం సమంజసంగా వుంటుంది. 'చరిత్ర అనే పదానికి అర్థాన్ని వివరించడమే ఇక్కడ ప్రధాన విషయం కాదని, నేడు మనకర్థమైనంతలో చరిత్ర పరిణామాన్ని గూర్చి విపులీకరించడం ప్రధానమని ముందుగా స్పష్టపరచవలసి వుంది. చరిత్రను ఒక విషయంగా మనమందరం పాఠశాలలోను, కళాశాలల్లోను చదివాం; కాని, ఒక విద్యా విభాగంగా చరిత్ర అభివృద్ధి చెంది 200 సంవత్సరాలు మాత్రం అయిందనే విషయం మనలో కొద్ది మందికి మాత్రమే తెలుసు. నేడు మనం చదివే చరిత్ర పాశ్చాత్య మేధాసాంప్రదాయం ప్రకారం క్రమబద్ధం చేయబడింది. దీనినే అధునిక ఆసియా, ఆఫ్రికా దేశాలు అనుసరిస్తున్నాయి. అలా అని ఇంతకు పూర్వం నూతన సమాజాలకు చరిత్ర అంటే తెలియదని కాదు. కాని వారు దీనిని వేరొక పద్ధతిలో అర్థం చేసుకున్నారు. కాబట్టి ప్రపంచ వ్యాప్తంగా వేరువేరు సమాజాలు చరిత్రను ఏ దృష్టిలో చూచాయో ముందుగా స్పష్టీ కరించడం అవసరం. మనం ముఖ్యంగా అధునిక కాలానికి ముందున్న యుగంపై దృష్టిని కేంద్రీకరిద్దాం.

## 1.3 చరిత్ర గురించి సాంప్రదాయిక భావం.

చరిత్రకు అతి సాధారణమైన, సూక్ష్మమైన అర్థాన్ని చెప్పాలంటే, 'గత సంఘటనల వివరణ' అని చెప్పవలసి వస్తుంది. దాదాపు ఏకాంత వాసంలో జీవించిన ప్రాచీన జాతుల చరిత్ర, వారి సాంప్రదాయాలతోను, ఆ జాతి పెద్దల సాహస కృత్యాలతోను నిండి వుంటుంది. ఈ విధంగా, అతి ప్రాచీన కాలం నుండి కూడ ఆటవికుల జీవన విధానంలో సైతం చారిత్రక స్పృహ వుంది. నిరంతర మానవ జీవన యాత్రలో వారికి గల విశ్వాసం, పెద్దల పట్ల వారికి గల గౌరవం, వారిలోని ఈ చారిత్రక స్పృహకు కారణం. ఈ జాతుల దృక్పథంతో చరిత్ర అంటే తమ కుటుంబ, వంశ, లేదా గ్రామ ఇతిహాసాలకు సంబంధించినది. అనేక జాతుల సముదాయాలలో-ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా ఖండాలలో తమ సాంప్రదాయాలను తమ తరువాత తరాల వారికి అందించాలనే తపన ఉండడం వల్ల, వారిలో ఈ విధమైన చారిత్రక స్పృహ ఏర్పడింది. ఈ ఇతిహాసాలను కూర్చడంలోనూ, ప్రచారంలోనూ, ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధానాన్ని అనుసరించారు. విశ్వాన్ని గూర్చిన అవగాహన ఒక్కొక్క జాతిలో ఒక్కోరకంగా, కనిపిస్తుంది. అధునిక దృష్టిలో వీటిని చరిత్రగా పరిగణించడానికి ఎంతమాత్రం వీలులేదు. ఎందుకంటే, ఈ ఇతిహాసాలు పెద్దల కాలం నుండి కథలుగాను, సామెతలులుగాను, మౌఖికంగా ప్రచారంలోకి వచ్చినట్టివి. ఖచ్చితమైన నిర్ణయానికి, కార్యకారణ సంబంధానికి ఈ ఇతిహాసాలలో ప్రాధాన్యత లేదు. అందువల్ల, ఆనాటి చారిత్రక దృక్పథంలో విశ్వజనీన భావం అభివృద్ధి చెందలేదు.

అధునిక పండితులు ఈ జాతులలోని చరిత్రను కేవలం వాఙ్మయపరమైన, తాత్వికమైన దృక్పథం కలవిగానే భావిస్తారు. ఏది ఏమైనప్పటికి, వారిగాథలలో వారి వారి మత విశ్వాసాలు, విశ్వం పట్ల వారి అవగాహన పెనవేసుకొని చారిత్రక విలువను కలిగి వున్నాయి. పరస్పరాశ్రితాలయిన శాస్త్రాల అధ్యయనం నానాటికీ కొత్త పంథాలో అభివృద్ధి చెందుతున్న ఈనాడు, చారిత్రక పరిశోధనలలో అలేఖ్యమైన ఈ ఇతిహాసాలు ఎంతో విలువైనవి. ఆటవిక సమాజాలలోని చారిత్రక స్పృహకు అద్దం పట్టే ఈ ఇతిహాసాలు తోసి రాజనలేనివి.

## 1.4 చైనా వారి అభిప్రాయం.

ప్రాచీన నాగరిక కేంద్రాలైన చైనా, భారతదేశ సమాజాలలోని చారిత్రక దృక్పథం అధునిక లేక పాశ్చాత్య చారిత్రక భావనకు భిన్నమైనవి. ప్రపంచలో అతి ప్రాచీన గ్రంథాలు క్రీ.పూ. 2వ శతాబ్దంలోని 'చౌ' (Chou) వంశ పాలకుల కాలం నాటివి. అప్పుడు మొదలైన చైనీయుల చారిత్రక భావన, క్రీ.శ. 18వ శతాబ్దం వరకు చైనీయ పంథాలోనే అభివృద్ధి చెందింది. అటు తరువాత పాశ్చాత్య ప్రభావానికి లోనైంది. 'షి' (Shih) అనే చైనీయ శబ్దానికి చరిత్ర అని అర్థం. గత సంఘటనలను నమోదు చేసేదిగానే చరిత్ర భావించబడింది.

BRAOU

చైనీయులు జాతి పరమైన దృక్పథం కలవారవడం వల్ల, వారి నాగరికతా కేంద్రమైన 'మధ్య చైనా' చరిత్రకు ప్రాధాన్యం ఇచ్చారు. ఆదిలో ఆదర్శరాజ్యం ఏర్పడిందని, అది కాలక్రమంలో దిగజారిందనీ, చారిత్రక నమ్మకాన్ని ఏర్పరచుకున్నారు. ప్రకృతి, మానవ అంశాలను మేళవించుకున్న రాజకీయ చరిత్ర, ఇతర శాస్త్రాలలాగే ఒక లక్ష్యాన్ని సూచించే పునరావృత సిద్ధాంతానికి లోబడినదిగా విశ్వసించారు. సంస్కృతి పునరావృత గమనంలోని వివిధ దశలు రాజకీయ పరిణామాలతో సంబంధం కల్గి సంస్కృతీ భ్రమణంలో కీలక స్థానం వహిస్తాయని వారి నమ్మిక. అందుకే వారు సంఘటన తేదీలను రాజవంశపరంగాను, యుగపరంగాను, లిఖించడంలో శ్రద్ధ చూపారు. వ్యక్తుల నైతిక ప్రవర్తనకు ప్రాధాన్యత ఇవ్వకపోయినట్లయితే, అది సరైన చారిత్రక రచన అన్పించుకోదని "కన్ఫ్యూషియన్" తాత్వికుల భావన. చైనాలో అతి ప్రాచీన కాలం నుండి కూడ చారిత్రక రచనలన్ని రాజదర్బారులోనూ, చరిత్రకారుల చేతనే రచింపబడ్డాయి. నిజానికి రాజవంశానికి ఒక చరిత్ర కార్యాలయం ఉంది. ఐతివ్యాలను లిఖించే అధికారులు, అది తమ విధులలో లేదా శిక్షణలో ఒక భాగం మాత్రమేనని భావించారు గాని, తాము చరిత్రను రాస్తున్నాం అని అనుకోలేదు. ఆ విధంగా ప్రామాణిక చరిత్రలు, అధికార రచనలు అవిర్భవించాయి. ఇటువంటి ఆస్థాన రచనలన్నీ కలిపి, అనాటి రాజవంశాల సంఘటిత చరిత్రగా రూపొందింది. ఇది తేదీల వారీగా జరిగిన సంఘటనల చరిత్రగానే ఉండేది. వీటితో పాటు అధికారికంగాను, అనధికారికంగాను రచింపబడిన జీవిత చరిత్రలు కూడా వున్నాయి. తత్ఫలితంగా, చైనీయ మేధావి వర్గపు అవసరాలు, అభిప్రాయాలు, ప్రపంచం ఎడల వారికి గల దృక్పథం, మొదలైన వాటిపై ప్రాచీన చైనా చరిత్రకారుల దృక్పథం ఆధారపడి వుంది. కన్ఫ్యూషియస్ బోధించిన "నైతిక సత్ప్రవర్తనా సూత్రం" కూడా చరిత్రకారుల ఆలోచనా సరళిపై ప్రముఖ ప్రభావాన్ని చూపింది. 19వ శతాబ్ది మధ్యకాలం నుండి పాశ్చాత్య ప్రభావానికి లోనై, పాత కాలపు చారిత్రక రచనా విధానం వెనకబడిపోయింది.

## మీ అవగాహన పరీక్షించుకోండి

చరిత్రను గురించి చైనా వారి అభిప్రాయంలోని సారాంశమేమిటి?

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## 1.5 ప్రాచీన భారతీయుల అభిప్రాయం

ప్రాచీన కాలపు భారతీయులు తమ గత చరిత్రకు సంబంధించిన వ్రాతలను భద్రపరచలేదని, అందువల్ల వారికి చారిత్రక స్పృహ లేదని సాధారణమైన అభిప్రాయం. ఇది పూర్తిగా వాస్తవం అనలేము. ఎందుకంటే, వారు రాజకీయ సంఘటనలను లిఖించి ఉంచకపోయినా గతంలో విలువైనవిగా తాము భావించిన కొన్ని అంశాలను గ్రంథస్థం చేసారు. వంశావళులను, తమ భావాలతో కూడిన గాధలను భద్రపరచారు. వీటిని రచించిన వారు బ్రాహ్మణులు. రాజ వంశీయుల పేర్లు, వారు పరిపాలించిన కాలం మొదలైన వాటిని ప్రపంచ పరిణామాన్ని దృష్టిలో ఉంచుకొని వివరించారు. ఆది కాలం నుండి మొత్తం సృష్టి నాలుగు యుగాలుగా విభజింపబడిందని సామాజిక, వ్యవస్థల పతనం రాను రాను ఒక్కొక్క యుగంలో క్రమేణా సంభవిస్తుందని, విశ్వసించారు. వివిధ పురాణాలు, ఇతిహాసాలు ఏ ప్రత్యేక కాలంలో రచించబడ్డాయో తెలియదు. పైగా, ఎప్పటికప్పుడు క్రొత్త విషయాలను చేర్పడం జరిగింది. అందువల్ల, వీటి రచనా కాలం ఇదమిద్ధంగా చెప్పడానికి వీలు లేకుండా వుంది. దీనికి ముఖ్య కారణం ఏమంటే, ఈ రచనలన్ని బ్రాహ్మణులు చెప్పిన యుగవిభజన భావంపై ఆధారపడి నట్టివి.

BRAOU

బౌద్ధులు తమ ఇతిహాసాలను మతాలపరంగా భద్రపరిచారు. దీపవంశ, మహావంశ, ఇతిహాసాలుగా రాజావళిలో రాశారు. ముఖ్యంగా ఇవి పద్య రచనలు. క్రీ.శ. 6వ శతాబ్దం తరువాత హిందూ రాజుల కోసం అనేక చారిత్రక జీవిత చరిత్రల రచన ప్రారంభమైంది. ఈ రచనలలో భారతీయుల చారిత్రక స్పృహ వ్యక్తమౌతుంది. ఏమైనప్పటికీ, క్రీ.శ. 12వ శతాబ్ది నాటికి మాత్రం, భారతదేశంలో మొట్టమొదటి చారిత్రక రచన ఇతిహాస రూపంలో లిఖించబడింది. దీనిలో కాశ్మీర్ రాజుల జీవిత చరిత్ర రాశారు.

## 1.6 ముస్లిం చరిత్రకారుల భావాలు.

ముస్లిం దండయాత్రల తరువాతనే ఉత్తర భారతదేశంలో పరిణతి చెందిన రచనా సాంప్రదాయం ప్రవేశించింది. క్రీ.శ. 12వ శతాబ్ది నుండి 6 శతాబ్దాల పాటు ముస్లిం చారిత్రక రచనా పద్ధతి భారత ఉప ఖండంలో కొనసాగింది. దీనిలో ఇస్లామిక్ రచనా లక్షణాల ప్రభావం ఎక్కువగా వుంది. ఇటువంటి రచనా పద్ధతి పశ్చిమాసియాలోను, పర్షియాలోను కొనసాగింది. ఈ సంప్రదాయం కాలరేఖా గమన భావం (Linear concept of time) పై ఆధారపడింది. ఇక్కడ మహ్మద్ ప్రవక్త జనన కాల గమనంలోని ఉచ్ఛదశ. ఇదే లోకారంభమని వారి నమ్మకం. ఇట్టివారి చారిత్రక స్పృహ ముఖ్యంగా మహ్మద్ ప్రవక్త లీలలు, జీవిత విశేషాలలోని నిజానిజాలకు సంబంధించినంత వరకు ఎప్పటికప్పుడు పునర్విమర్శ చేయాల్సి వుంది. చాలావరకు చరిత్రలు రాజ వంశాల వారసత్వ సూత్రాన్ని దృష్టిలో పెట్టుకొని వరుస క్రమంలో "హిజ్రా" యుగపరంగా రచింపబడ్డాయి. ముస్లిం చరిత్రకారులు సైతం జీవిత చరిత్రల రచనపై దృష్టిని కేంద్రీకరించారు. ముఖ్యంగా పాలకుల, ప్రభువుల పరిపాలన, సైనిక విజయాలకు, పరిమితమై రాజకీయ దృష్టిని మళ్ళించారు. భారతదేశంలో ఇస్లామిక్ చారిత్రక రచనా సాంప్రదాయ పద్ధతిలో రచించిన గొప్ప ముస్లిం చరిత్రకారులు జియా ఉద్దీన్ బరానీ, అబుల్ ఫజల్; వారి రచనలు భారత ఉప ఖండంలోని సాంప్రదాయాలననుసరించి చేసినట్లుగా కనిపిస్తుంది. ఈ విధంగా వీరు మధ్య యుగ భారతీయుల చారిత్రక సాంప్రదాయాలను సుసంపన్నం చేసారు.

## 1.7 ప్రాచీన గ్రీక్, రోమన్, క్రైస్తవ అభిప్రాయాలు.

పాశ్చాత్య దేశాలవైపు ముఖ్యంగా ఐరోపా విషయానికి వస్తే, సమాజాభివృద్ధి లోని ముఖ్య సంఘటనలు, వాటి విలువలను గూర్చిన ప్రత్యక్ష సాక్ష్యాధారాల సేకరణలో గ్రీకులు మొట్టమొదటగా ముందంజ వేశారు. వాస్తవానికి గ్రీకు భాషలో "హిస్టరీ" (History) అంటే విచారణ (Enquiry) అని అర్థం. ప్రాచీన గ్రీక్ రచనా పద్ధతిలో "కొన్ని ప్రత్యేక విషయాల రచన" కు ప్రాధాన్యత వుంది. ఇటువంటి అనుభవాత్మక దృష్టి గల వారగుటచే ప్రాచీన గ్రీకు రచనలు ప్రామాణికమైనవి. క్రీ. పూ. 6వ శతాబ్దానికి చెందిన హెరొడోటస్ పండితుడు చరిత్రకు నూతన శక్తినిచ్చి చరిత్ర పితగా పేరొందాడు. ఇతని పంథాలో అనేక గ్రీకు చరిత్రకారులు క్రమబద్ధమైన చరిత్రలు రాశారు. వారిలో సుస్పష్టమైన రీతిలో రచనలు చేసిన తుసిడైడ్స్ ప్రముఖుడు. అటు తరువాత. రోమన్‌లు గ్రీకు చారిత్రక రచనాసాంప్రదాయాన్ని అభివృద్ధి పరిచారు. వారు తమ సాహిత్య నైపుణ్యాన్ని ఉపయోగించి లాటిన్ భాషలో రోమన్ చరిత్ర రాయడం మొదలుపెట్టారు. అయితే రాజకుటుంబ విషయాలపై మొగ్గు చూపే రచనే కొనసాగింది. మేధావివర్గం చరిత్రను రాయడం తమ ధ్యేయంగా వారు భావించారు. లివీ (Livy) , ప్లినీ (Pliny), టాసిటస్ (Tacitus), ప్రముఖ రోమన్ చరిత్రకారులలో ముఖ్యులు. గ్రీక్, రోమన్ చరిత్రకారుల సాంప్రదాయాలను మొదటగా సవాల్‌చేసిన వారు ప్రాచీన క్రైస్తవ చరిత్రకారులు. వారు చరిత్ర భావానికి నూతన అర్థాన్ని చెప్పారు. చరిత్ర గమనం దైవ నిర్ణయానుసారంగా నడుస్తుందని వీరి భావన. సత్యానికి ప్రాముఖ్యత ఇవ్వబడింది. చరిత్ర అంటే మంచికి, చెడుకు మధ్య జరిగే పోరాటానికి రంగస్థలం వంటిదని వీరు భావించారు. చరిత్ర రేఖాగమన ప్రాతిపదికలో పురోగమిస్తుందని, తీర్పుదిన (Day of judgement) దశకు అది చేరే ఉచ్ఛ స్థితి అని వారు సిద్ధాంతీకరించారు.

## 1.8 16వ శతాబ్దం నుండి 20వ శతాబ్దం వరకు.

మధ్య యుగంలో చారిత్రక రచన చాలా వరకు మతాధిపతుల చేతులలో వుండిపోయింది. ఆ కాలానికి చెందిన చాలా కొద్ది మంది రచయితలు మాత్రం, ఏది, ఎందుకు, ఎలా, జరిగిందనే విషయాలను చర్చించారు. సాంస్కృతిక పునరుజ్జీవనంలోనే చారిత్రక రచన విస్తృత పరిధిలో, విమర్శనాత్మకంగా జరిగింది. చరిత్ర సాహిత్యంలో భాగంగా గుర్తించబడింది. కాని, చరిత్రకారులు వస్తుగత దృష్టితో సాంఘిక, రాజకీయ పరిస్థితులను పరిశీలించడంలో కుతూహలం చూపారు. 17వ శతాబ్దిలోని రచనలన్నీ ముఖ్యంగా రాజకీయ.

BRAOU

మత, చరిత్రలకు సంబంధించినట్టివే. ఈ కాలంలో ప్రాచీన కాలపు అవశేషాల అధ్యయనం పట్ల కుతూహలం పెరిగింది. ముఖ్యంగా 18వ శతాబ్దముతో ప్రారంభమైన ప్రాజ్ఞయుగంలో చరిత్ర రచన బహు క్లిష్టమైందిగా రూపొందింది. ఈ ప్రాజ్ఞయుగ చరిత్రకారులు పాతకాలానికి చెందిన సామాజిక, మత వ్యవస్థలను, ఆచారాలను దుయ్యబట్టారు. గత కాలానికి చెందిన అవగాహనలో హేతుబద్ధమైన దృక్పథాన్ని తీసుకురావడానికి ప్రయత్నించారు. పరిశోధనా పరిధి విస్తృతమైనప్పటికీ సహజ సిద్ధమైన సత్యానికి దగ్గరగా వుండే నిర్దిష్టమైన చారిత్రక రచనకు జరిగిన కృషి మాత్రం అంతగా ఫలించలేదు. ఫ్రెంచి విప్లవం చరిత్రకారుల దృక్పథంలో మరో మార్పును తెచ్చింది. ఆనాటి రాజకీయాలకు అనుగుణంగా జనించిన భావాలు, సమస్యలు వారిని ప్రభావితం చేసాయి. 19వ శతాబ్దిలో చారిత్రక విషయాల వ్యాఖ్యానంలో నూతన పద్ధతులు వచ్చాయి. దీనితో స్వతస్సిద్ధ పరిశోధన ప్రారంభమై, చరిత్రకారులు వివిధ తాత్విక సాంప్రదాయ శాఖలుగా విడిపోయారు. మధ్యయుగ, విప్లవ చరిత్రకు ప్రాధాన్యతనిచ్చిన కాల్పనిక సాంప్రదాయం ప్రారంభమైంది. మరి కొందరు అంతర్జాతీయ సంబంధాలకు, సంఘ నిర్మాణానికి, ప్రాముఖ్యతనిచ్చారు ఫ్రెంచి విప్లవ కాలంలో వివిధ దృక్కోణాల నుండి పరిశీలించి చేసిన వాఙ్మయం విస్తృతంగా వెలువడింది. ఆధునిక చరిత్రకారులనేకులు రాంకే (Ranke) చారిత్రక విశ్లేషణా పద్ధతితోప్రభావితులైనారు. జర్మన్ చరిత్రకారుడైన రాంకే మూలాధారాన్ని విమర్శనాత్మకంగా శోధించి, నిష్పాక్షికంగా విలువకట్టి, వస్తుగత చారిత్రక రచనలు చేయడానికి కృషి చేశాడు. అతడనుసరించిన ఈ విధానుపై అనేక విమర్శలున్నాయి. కాని చారిత్రక రచనపై అతని ప్రభావం ఎంతో గొప్పది.

19వ శతాబ్ది పద్ధతులే 20వ శతాబ్దానికి కొనసాగాయి. ఈ శతాబ్దంలోనూ , ఫ్రెంచి విప్లవం ప్రధాన సంఘటనగా కొనసాగింది. ఈ విప్లవానికి క్రొత్త వ్యాఖ్యానాలు బయలుదేరాయి. ఆర్థికపరంగా సంఘ నిర్మాణం, వర్గ లక్షణాల విశ్లేషణ జరిగింది. 20వ శతాబ్దంలో ముఖ్యంగా అంతర్జాతీయ సంబంధాల చరిత్రకు, ఆర్థిక చరిత్రకు, ప్రాధాన్యం వచ్చింది. మార్క్సిస్ట్ పండితులు భౌతికవాద దృక్పథంతో రచనలు మొదలుపెట్టారు. ఒక సంఘటన ఎలా సంభవించింది, దానిని ఏ విధంగా వ్యాఖ్యానించాలి, అనే విషయాన్ని నిశితంగా పరిశీలించి, గతాన్ని నిష్పాక్షికంగా పునర్నిర్మించడం ఆధునిక చరిత్రకారుల ముఖ్య ధ్యేయం.

## II మీ అవగాహన పరీక్షించుకోండి

16 వ శతాబ్దం నుండి 20వ శతాబ్దం వరకు చరిత్ర రచన ఎట్లా అభివృద్ధి చెందిందో తెలుపండి.

## 1.9 చరిత్ర పరిధి.

చరిత్ర అధ్యయన పరిధి బహు విస్తృతమైందని పై చర్చవల్ల స్పష్టమయింది. ఆధునిక కాలానికి ముందున్న సమాజాలు చారిత్రిక పరిణామాలను, చరిత్ర రచనా విధానాన్ని తమతమ పరిధుల్లో, ప్రపంచంపట్ల తమకున్న అవగాహనతో పరికించాయి. ఆదృష్టితోనే చరిత్ర అంటే, "గతంలోని సంఘటనల వర్ణన" లేదా, కాలానుగుణంగాకూర్చిన గత సంఘటనల కూర్పని భావింపబడింది. 18 వ శతాబ్దివరకు పాశ్చాత్య సాంప్రదాయంలో వివిద చారిత్రిక రచనాపద్దతులు జనించాయి. చాలామంది చరిత్రకారులు, వివరణ పద్ధతిలో వర్ణనాత్మక శైలిననుసరించారు. ఇదే ఆధునిక ఐరోపా, అమెరికాలోని చారిత్రక రచనాభావాలకు మూలమైంది. ఈనాడు చరిత్ర తన స్వంత పద్ధతులతో, ప్రమాణాలతో గత కాలానికి చెందిన మానవ కార్యకలాపాలను



BRAOU

సమగ్రంగా అవగాహన చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది. చరిత్ర అంటే కేవలం గతంలోజరిగిన యదార్థ ఘటనల వాస్తవ స్వరూపం మాత్రమేగాక, దానికి వ్యక్తిఇచ్చిన వ్యాఖ్యానం కూడ ముఖ్యం అని గ్రహించాలి. చరిత్రను "ఆక్స్‌ఫర్డ్ ఇం గ్లీషు డిక్షనరీ" ఈ విధంగా నిర్వచించింది: "ఒక ప్రత్యేక దేశం, ప్రజలు, లేదా వ్యక్తికి సంబంధించిన ప్రముఖ లేదా ప్రజా సంఘటనలను అవిచ్ఛిన్నంగా ఒక క్రమాన్ననుసరించి, కాలాన్ని బట్టిన వరుస క్రమంలో నమోదు చేసి వుంచిన విషయ సంగ్రహం". ఆధునిక కాలంలో చరిత్ర రచనలు విషయ సేకరణకు అధిక ప్రాముఖ్యతనివ్వాలా, వ్యాఖ్యానానికి హెచ్చు ప్రాధాన్యతనివ్వాలా అనే చర్చ అవసరం ఏర్పడింది. రెండు శతాబ్దాలుగా చరిత్రకారుల ఆలోచనలలో చోటు చేసుకున్న చారిత్రకత శాస్త్రం, చారిత్రక పద్ధతి స్వభావం అనే వాని గురించి తలెత్తిన ప్రశ్నల నుండి ఆధునిక చరిత్ర నిర్వచనాలు, చరిత్ర అవగాహన ఉద్భవించాయి.

## 1.10 చారిత్రక తత్వం

చారిత్రక తత్వం అంటే చరిత్ర పరిణామానికి సంబంధించిన ప్రాథమిక సిద్ధాంతాలు మొదలైన వాటితోకూడుకొన్నదని అర్థం. అనుభవపూర్వక విషయ పరిశోధనలో నిమగ్నమై ఉండే మామూలు చరిత్రకారుడికి వీటితో పని లేదు గాని, చరిత్ర సమగ్ర స్వరూపాన్ని పరికించే పండితులకు, తాత్వికులకు ఇవన్నీ ఎంతో అవసరం. హేతువు దృష్టికి నిలబడగల్గిన చరిత్ర గమన విధాన దృక్పథం అవసరం. 1784లో హెర్డర్ (Herder) 'ఫిలసాఫికల్ హిస్టరీ ఆఫ్ మాన్ కైండ్' అనే గ్రంథం వెలువడిన నాటి నుండి ఈ ప్రత్యేక సిద్ధాంతం గుర్తింపు పొందింది. ఈ విషయంలో హెగెల్(Hegel) రచించిన "ఫిలాసఫీ ఆఫ్ హిస్టరీ" అనే గ్రంథం ప్రసిద్ధమైంది. ఈ సందర్భంగా మనం, ఊహా చరిత్రతత్వం(Speculative Philosophy of History) జోలికి వివరంగా పోకుండా, ఆధునిక చరిత్రను నిర్వచించగల వివిధ చారిత్రక సిద్ధాంతాలపై దృష్టి కేంద్రీకరిద్దాం.

## 1.11 చారిత్రక పద్ధతి

17వ శతాబ్దంనాటి ఫ్రాన్సిస్ బేకన్, డెకార్టిస్ తదితరుల రచనలలో చరిత్ర, విజ్ఞాన శాస్త్రం ఒకటేనన భావం జనించింది. 18వ శతాబ్దంలో చారిత్రక పద్ధతిని గురించిన ప్రశ్నలెన్నో ఉదయించాయి. ప్రకృతి శాస్త్రాలతో సమానంగా చరిత్రను పోల్చి చెప్పడానికి ప్రయత్నాలు జరిగాయి. 19వ శతాబ్దంలో, శాస్త్రీయ పద్ధతుల్లో చరిత్రను అధ్యయనం చేయడం పరిపాటి (Fashinable) అయింది. రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రాలను ఆధారంగా చేసుకుని, వాటిలో అనుసరించే పద్ధతుల్లో విషయ సేకరణ విధానాన్ని చరిత్ర రచనలో అవలంబించారు. చరిత్రకు, శాస్త్రానికి మధ్య గల సంబంధాన్ని గురించిన చర్చ ఇదమిద్ధంగా నిర్ణయించి చెప్పలేనిది. (ఎ) గతంలో వైయక్తికంగా ఏం జరిగింది అనేది చరిత్ర (బి) చరిత్ర ఒక శాస్త్రం, అందలి విషయాలాధారంగా విశ్వజనీన సిద్ధాంతాలను రూపొందించవచ్చు, అనే రెండు విషయాల చుట్టూ, ఆనాటి చర్చ పరిభ్రమించేది. ఈ విషయాలపై 19వ శతాబ్ది నాటి చరిత్రకారులు పరస్పర విరుద్ధాభిప్రాయాలు గల భావవాద లేదా (Idealist School), ప్రత్యక్షజ్ఞానవాదం (Positivist)అనే రెండు వర్గాలుగా విడిపోయారు.

## 1.12 చారిత్రక సిద్ధాంతాలు – భావవాద సిద్ధాంతాలు

19వ శతాబ్ది అంతంలో భావవాద సాంప్రదాయం బయలుదేరింది. బెనెడెట్టోక్రోస్ (Benedetto Croce), విల్‌హెమ్ డిల్తీ (Wilhem Dilthey) అనే తాత్విక చరిత్రకారులిద్దరూ మొట్ట మొదటగా చరిత్రకు ప్రత్యేక 'విచారణ పద్ధతులుం'డాలని వాదించారు. చరిత్రకారుని లక్ష్యాలు, ప్రకృతి శాస్త్రజ్ఞుని లక్ష్యాలు పూర్తిగా భిన్నమైనవని వీరి వాదన. గతంలో ఏం జరిగింది, ఎలా జరిగింది, అనే విషయాలను తెలుసుకోవడం తప్ప, ఆ విషయాలాధారంగా విశ్వజనీన సిద్ధాంతాలను అన్వేషించడం చరిత్రకారుని విధి కాదని వీరి అభిప్రాయం. చారిత్రక సంఘటనలు వాటికవే ప్రత్యేకమైనవి, విశిష్టమైనవి. అవి పునరుక్తం కావు. అందుకే, చరిత్రను ఒక ప్రత్యేక వర్గానికి చెందిన శాస్త్రంగా గుర్తించవచ్చును గాని, ప్రకృతి శాస్త్రాల్లా చరిత్ర సాధారణీకరణకు సాధ్యమైన శాస్త్రం కాదు. సాధారణ విషయంలో గాక, సత్య విషయాన్వేషణలో మాత్రమే శాస్త్ర లక్షణాలను కలిగి వుంది. కాబట్టి, చరిత్ర ఒక స్థూలమైన శాస్త్రం మాత్రమే. పై అభిప్రాయాలను ప్రతిపాదించిన ఆంగ్ల తత్వవేత్త, చరిత్రకారుడైన కాలింగ్‌ఉడ్ (Collingwood)ను క్రోస్ ఎంతగానో ప్రభావితం చేశాడు. కాలింగ్‌వుడ్ అభిప్రాయంలో, గత కాలపు సంఘటనల వెనుకనున్న భావాన్ని అర్థం చేసుకోలేకపోతే, ఆ సంఘటనలు చరిత్రకారునికి మృతప్రాయమైనట్లే. అంతేగాక, చరిత్రకారుని ముఖ్య విధి, అతడు పరిశీలిస్తున్న భావాలు అతని మనస్సులో



BRAOU

పునర్విలసిల్లింపజేయడం. ఈ విధి నిర్వహణలో ఊహాగానానికి చోటుంది. ఇది భౌతిక శాస్త్రాలలో లేనిది. చరిత్రకారుడు పరిశీలిస్తున్న భావాలలో, పునర్విలసిల్లడం అనే ఈ విధానమే భావవాదుల చారిత్రకతత్వంలోని ముఖ్యాంశం.

## 1.13 ప్రత్యక్ష జ్ఞానవాద సిద్ధాంతం

19వ శతాబ్ది నాటి ప్రత్యక్ష జ్ఞానవాదులు, చరిత్రను సర్వస్వతంత్రమైన ప్రత్యేక విభాగంగా గుర్తించడాన్ని వ్యతిరేకించారు. అన్ని విజ్ఞాన శాస్త్రాలు కూడ పరిశీలన, భావ ప్రకటన, నిరూపణలతో కూడిన శాస్త్రీయ పద్ధతి మీదనే ఆధారపడి వుంటాయి. ప్రత్యక్ష జ్ఞానవాదులలో కూడ అభిప్రాయ భేదాలున్నాయి. అగస్ట్ కోమ్టె (Comte), అతని అనుచరులు పాత కాలపు ప్రత్యక్ష జ్ఞానవాదులుగా గుర్తింపపడ్డారు. వీరి అభిప్రాయంలో ఇంతకు ముందున్న చరిత్ర, శాస్త్రం కాదు. చరిత్రను శాస్త్ర స్థాయికి చేర్చవలసిన బాధ్యత చరిత్రకారులపై వుంది. వారు చెప్పిన కొన్ని సూత్రాలను పాటిస్తూ, చారిత్రక విషయాలను పరిశీలించినట్లయితే, చరిత్ర శాస్త్ర స్థాయిని చేరుకుంటుందని వీరి అభిప్రాయం. అంటే, వీరు కొన్ని చరిత్ర సిద్ధాంతాలను (laws of History) లేదా పాఠాలను రూపొందించారు. కార్ల్ పాపర్ (Karl Popper), ప్రత్యక్ష జ్ఞాన వాదం సానుభూతిపరులు, మరికొందరు, ప్రత్యక్ష జ్ఞానవాదంలో నూతన 'పంథాను అనుసరించారు. వారు 'చరిత్ర అంటే శాస్త్రమే, దీనికి తిరుగు లేదు' అనే సిద్ధాంతాన్ని అంగీకరించక, ఖచ్చితమైన సత్యాల సాధనలో, చరిత్ర, శాస్త్రానికి దిగువ స్థాయిలోనే వుంటుందని నమ్మారు. చరిత్రకారునకు, చారిత్రక విషయాలకు మధ్య ఉన్న సంబంధాన్ని పోల్చి చూస్తే, చారిత్రక విషయాలు భౌతిక శాస్త్ర సూత్రాలవలె ప్రయోగశాలలో నిరూపించబడలేనివని స్పష్టమవుతుంది. కాబట్టి శాస్త్రాలతో సరిసమాన స్థాయిలో చరిత్ర వంటి మానవీయ శాస్త్రాలను పరిగణించలేం.

## 1.14 చారిత్రక వివరణ స్వభావం

చారిత్రకతత్వం ఉన్నత స్థాయి తర్కాన్ని కలిగి ఉందా, లేక శాస్త్ర స్థాయిని పొంది వుందా అనే చర్చ, చారిత్రక వివరణ స్వభావాన్ని గూర్చిన చర్చకు దారి తీసింది. చరిత్రకారులు సాధారణీకరణకు లేదా సాధారణ సిద్ధాంతాలకు వర్తించే చారిత్రక వివరణ సిద్ధాంతాలను విసర్జించగలరా? అనే పెద్ద ప్రశ్న మీదనే చారిత్రక వివరణ స్వభావం ఆధారపడి వుంది. శాస్త్రీయ రచనలు, వాస్తవాలను వివరించడంలో 'సాధారణ సిద్ధాంతాలకు' ఉపయోగిస్తాయి.

అటువంటి కొన్ని సాధారణీకరణలు చారిత్రక విచారణలో కొంతవరకు సరిపోతాయి. ముఖ్యంగా, గత సంఘటనలను వర్ణించడమే గాక, కారణాలతో సహా ఏం జరిగింది అనేది స్థూలంగా చూసేటప్పుడు, ఈ సాధారణీకరణ బాగా ఉపయోగపడుతుంది. ఏమైనా ఒక విషయాన్ని మాత్రం గుర్తుంచుకోవాలి-చారిత్రక వాస్తవాలు నిరూపితం కావాలి గాని, ఊరికే వివరించి వూరుకుంటే సరిపోదు. చారిత్రక వివరణ ఒకే ఒక రకంగా, అదీ శాస్త్రాల విషయంలో ఉపయోగించిన విధంగానే జరుగుతుందని తాత్వికుల భావన. కాని, ఒక ప్రత్యేక యుగ చరిత్రలో మానవుని ప్రవర్తనను సాధారణీకరించడం అసాధ్యమైన పని. అదే విధంగా, మానవీయ అంశంగల చారిత్రక సంఘటనలు పునరుక్తం కావని గూడా గుర్తించాలి. ప్రకృతి శాస్త్రాలకు, చరిత్రకు ఇదే ముఖ్యమైన తేడా. ప్రకృతి శాస్త్రాలలో సాధారణ సూత్రాలను ప్రయోగించి అనుకూల ఫలితాన్ని పొందవచ్చు. కాని, చరిత్రలో అలా జరుగదు. విభిన్న చారిత్రక సంఘటనల తీరు ఒకేలా ఉండవచ్చు. వాటిలో ఒక ప్రత్యేక సంఘటనను తీసుకొని, 'ఇది ఎందుకు అలా జరిగింది' అనే దాన్ని వివరించడానికి చరిత్రకారుడు ప్రయత్నిస్తాడు. ఇటువంటి వివరణ పద్ధతి చారిత్రక తత్వంలో విలక్షణమైంది. సర్వసాధారణంగా, చరిత్రకారుడు అనుసరించే పద్ధతులు, ప్రకృతి శాస్త్రవేత్తలు అనుసరించే వాటికి భిన్నమైనవి. ఒక ప్రత్యేక సంఘటనను వెలుగులోకి తేవడం, సాధారణ సిద్ధాంతాలను రూపొందించకుండా వుండడం చరిత్రకారుని పని.

## 1.15 చరిత్రలోని నిష్పాక్షికత, వ్యక్తిగత అభిప్రాయాలు

చరిత్రను ఒక ప్రత్యేక శాస్త్రంగా గుర్తించినట్లయితే, చారిత్రక వస్తుగత దృష్టి అనే ప్రధాన సమస్య ఎదురౌతుంది. క్రోస్ (Croce), కాలింగ్‌వుడ్‌లు ప్రతిపాదించిన భావవాద సిద్ధాంతాలు చరిత్రకారుల ప్రస్తుత భావాలే గతాన్ని పునర్నిర్ణయిస్తాయని స్పష్టీకరించాయి. అటువంటి చరిత్ర గ్రంథంలో ఆ చరిత్రకారుల అభిరుచుల, వ్యక్తిత్వాల ఛాయలుంటాయి. వస్తుగత నిష్ఠను పూర్తిగా పాటించిన చారిత్రక గ్రంథాలు లేవు.

BRAOU

నిష్పాక్షికతను పూర్తిగా సాధించాలనే ఆదర్శం కూడ అసాధ్యమైందే. దీనికి అనేక కారణాలున్నాయి. మొదటిది చరిత్ర ఒక ప్రత్యేక విషయాన్ని గురించి ఆలోచిస్తుంది. రెండవది చారిత్రక తీర్పులు చరిత్రకారుల ఊహాజనితాలు. అట్లే వాటిలో వైవిధ్యాలు ఎక్కువ. అవి ఒక్కొక్క రకంగా తోస్తాయి. అలాగే, ఒక కాలానికి చెందిన చరిత్రకారునికి నిజముగాను, ప్రముఖంగాను కన్పించినా, మరొక కాలానికి సంబంధించిన చరిత్రకారునకు అంత ప్రముఖంగా కన్పించకపోవచ్చు. చివరగా, చరిత్రకారుని మత, రాజకీయ విశ్వాసాలు, నైతిక, సామాజిక ఆదర్శాలు, తెలిసో, తెలియకో అతని చారిత్రక రచనలో ప్రభావాన్ని చూపవచ్చు. నిజానికి, ప్రతి చరిత్రకారుడు, చరిత్ర, ప్రచారానికి మధ్యనున్న తేడాను జాగ్రత్తగా ఏర్పరచడానికి ప్రయత్నించాలి.

పైన పేర్కొన్న కారణాల వల్ల చరిత్రకారుని రచన కొంత విషయగత ప్రభావానికి గురౌతుంది. ఇటీవలి కాలంలో కార్ (E.H.Carr) వంటి పండితులు ఈ దృష్టిని ఖండించారు. చరిత్రకారుల మధ్య భిన్నాభిప్రాయాలు సర్వసాధారణమవడం గాక, మరింత దృఢపడుతున్నాయి. ఉదారవాద, హేతువాద, మార్క్సిస్ట్, జాతీయవాదుల మొదలైన వారి చారిత్రక వ్యాఖ్యానాలను, వివరణలను పరిశీలిస్తే, ఈ భిన్నత మనకు కన్పిస్తుంది. ఒక వర్గానికి చెందిన చరిత్రకారుల వ్యాఖ్యానాలు తప్పు అని నిరూపించడానికి ప్రయత్నిస్తుంటారు. చరిత్రకారుడు కళాకారునివలె, గతానికి చెందిన చిత్రాన్ని పూర్తిగా కాకపోయినా విరుద్ధంగా కొంత భిన్నతతో చిత్రిస్తాడు. ఈ విధంగా ఒక్కో చరిత్రకారుడు చిత్రించిన చిత్రం ఒక్కోరకంగా వుంటుందని కొందరు పండితుల అభిప్రాయం. చరిత్రకారుని వ్యక్తిత్వం అతని చారిత్రక దృక్పథాన్ని కనుగొనడంలో సహకరిస్తుంది. చరిత్ర అంటే ఏమిటో E.H. కార్ ఈ విధంగా చెప్పాడు: "చరిత్రకారునికి, వాస్తవాలకు మధ్య అవిచ్ఛిన్నంగా సాగే కార్య విధానం. గతానికి వర్తమానానికి మధ్య జరిగే అనంతమైన సంభాషణ"

ఏమైనప్పటికీ, విజ్ఞాన శాస్త్రంలో సాధించినంత వస్తు నిష్ఠ (Objectivity) చరిత్రలో సాధించ వీలుపడదు. చరిత్ర, విజ్ఞానశాస్త్ర స్థాయికి చేరదు. చరిత్రకారులు సర్వ జనాంగీకృతమైన ఒక చారిత్రక వివరణా విధానాన్ని సాధించలేకపోవడం ఇందుకు కారణం. చారిత్రక తత్వానికి సంబంధించిన ప్రశ్నలు ఇంకా అపరిష్కృతంగా వుండిపోయాయి. ఇతర శాస్త్రాల సహాయంతోనే అవి పరిష్కరింపబడవచ్చు. అంటే చారిత్రక పద్ధతి యొక్క ప్రాథమిక సమస్య భవిష్యత్‌లో చారిత్రక అధ్యయనాల అభివృద్ధితో స్వతఃసిద్ధంగానే ముడిపడి వుంది. చరిత్రకు సామాజిక శాస్త్రాలతో గల సంబంధాన్ని తర్వాత పాఠంలో పరిశీలిద్దాం.

## III మీ అవగాహన పరీక్షించుకోండి

చరిత్రలో నిష్పాక్షికత సాధ్యమా?

## 1.16 సంగ్రహంగా

ఈ పాఠంలో ఈ క్రింది విషయాలున్నాయి.

1) చరిత్ర అంటే అర్థం, చరిత్ర పరిధి.

2) చరిత్రను గురించిన వివిధ సిద్ధాంతాలు.



BRAOU

3) 16-20 శతాబ్దాల మధ్య చరిత్ర రచన అభివృద్ధి.

## 1.7. మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు

I 1) ప్రారంభంలో ఆదర్శప్రాయంగా వున్న పరిస్థితులు. క్రమంగా క్షీణించాయన్నదే, చరిత్రను గురించిన చైనా వారి ముఖ్యమయిన అభిప్రాయం.

II 1) 16వ శతాబ్దంలో చరిత్ర రచన విస్తృత దృక్పథంతోను విమర్శనాత్మకంగాను జరిగింది. 18వ శతాబ్దంలో చరిత్రను అర్థం చేసుకోవడానికి, అంతకు ముందు ఉపయోగించిన దానికంటే హేతుబద్ధమైన దృక్పథాన్ని చరిత్రకారులు అవలంబించారు. 19వ శతాబ్దంలో, రాంకె అను జర్మన్ చరిత్రకారుడు, పూర్తిగా ప్రాథమిక (Original) చరిత్ర ఆధారాలనే ఉపయోగించి, చరిత్ర రచన నిష్పక్షపాతంగా సాగడానికి కృషి చేశాడు. 20వ శతాబ్దంలో మార్క్స్ ప్రభావం వల్ల చరిత్ర రచన ఎక్కువగా భౌతిక, ఆర్థిక దృక్పథంతో సాగింది.

III 1) చరిత్ర రచనలో శాస్త్రీయమైన నిష్పక్షపాత రచన దుర్లభం. చరిత్ర రచనలో వ్యక్తిగత అభిప్రాయాలు పూర్తిగా తొలగించడం వీలు కాదు. అయితే చరిత్ర రచన నిష్పక్షపాతంగా జరగడానికి వీలయినంత వరకు వ్యక్తిగత భావాలు లేకుండా చేయాలి.

## 1.18 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో సమాధానాన్ని రాయండి.**

1. భారతదేశంలో ప్రాచీన, మహమ్మదీయ యుగాలలో చరిత్ర లేఖనం ఎలా అభివృద్ధి చెందిందో సమీక్షించండి
2. ఐరోపాలో ప్రాచీన మధ్య, ఆధునిక యుగాలలో చరిత్ర రచనా వ్యాసంగం లో వచ్చిన మార్పు లను క్లుప్తంగా వర్ణించండి
3. చరిత్రతత్వం గురించి వాడుకలో ఉన్న భిన్నాభిప్రాయాలేవి?

II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయుము

1. కొండ జాతి సమాజాల వారు తమ గతం పట్ల ఎట్టి దృక్పథాన్ని కలిగి యుండెడి వారు?
2. చరిత్ర రచనకు చైనా వారు ఎట్టి పద్ధతులను అవలంబించారు?
3. నేటి చారిత్రక పరిధిని పరిగణించుము.
4. "చారిత్రక వివరణ" స్వభావాన్ని విశదీకరించుము.
5. చరిత్ర ఏమేరకు వస్తుగత, విషయగతపరంగా వుండగలదు?

BRAOU

## 1.19 ఉపయుక్త గ్రంథములు:


1. Carr E.H. : *What is history?*
2. Collingwood R.G. : *Idea of history*
3. *Encyclopaedia of Social Sciences*
4. *Encyclopaedia Britannica*
5. Gardner P. (ed) : *Theories of history*
6. Karl Popper : *Poverty of historicism*
7. Walsh W.H. : *Philosophy of history*


– అలోకా పరాషర్ సేన్

BRAOU

# భాగం-2 చరిత్ర ప్రాధాన్యత - ఇతర సామాజిక శాస్త్రాలతో దానికున్న సంబంధం

విషయక్రమం


2.0 లక్ష్యాలు

2.1 పరిచయం

2.2 సామాజిక శాస్త్రాల పద్ధతి – భౌతిక, జీవ, భూగర్భ శాస్త్రాల ప్రభావం.

2.3 సామాజిక శాస్త్రాల్లో పరుసక్రమం.

2.4 చరిత్ర అధ్యయన ప్రాముఖ్యత.

2.5 చరిత్ర, ఇతర సామాజిక శాస్త్రాలు.

2.6 శాస్త్రీయ చరిత్ర.

2.7 సంప్రదాయ చరిత్ర.

2.8 సామాజిక శాస్త్రాలలో వివిధ పద్ధతుల ఉపయోగం.

2.9 చరిత్రపై ఇతర సామాజిక శాస్త్రాల ప్రభావం

2.10 సాంఘిక చరిత్రపై, సమాజ శాస్త్రం, మానవవిజ్ఞాన శాస్త్రం, మానసిక శాస్త్రాల ప్రభావం.

2.11 ఆర్థిక చరిత్రపై వివిధ ప్రభావాలు.

1.12 మాక్స్ వెబర్, కార్ల్ మార్క్స్ ప్రభావం.

2.13 అంతర్వియయ అధ్యయనం ఆవశ్యకత.

2.14 సంగ్రహంగా.

2.15 మీ అవగాహన అంచనా వేసుకోండి – జవాబులు.

2..16 పరీక్ష – నమూనా ప్రశ్నలు.

2.17 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

## 2.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల కింది విషయాలు తెలుసుకోగలగాలి

1) చరిత్ర అధ్యయన ప్రాధాన్యత

2) చరిత్ర ఇతర సామాజిక శాస్త్రాల మధ్య సంబంధం.

## 2.1 పరిచయం

ఈ పాఠం చరిత్ర శాస్త్రీయ అధ్యయన భావాన్ని పరిచయం చేసి, చరిత్ర అధ్యయన ప్రాధాన్యత గురించి కూడా వివరిస్తుంది. చరిత్రకు ఇతర శాస్త్రాలతోవున్న సంబంధాన్ని కూడా ఈ పాఠంలో వివరించడం జరిగింది.

## 2.2 సాంఘిక శాస్త్రాల పద్ధతి — భౌతిక, జీవ, భూగర్భ శాస్త్రాల ప్రభావం

సాంఘిక శాస్త్ర భావం, అందులోను చారిత్రక భావం, 19వ శతాబ్దంలో సుస్పష్టంగా రూపొందించబడింది, దీని ముఖ్యోద్దేశం ఏమంటే, ప్రకృతి శాస్త్రాలలో సాధించిన శాస్త్రీయ పద్ధతిని మానవీయ శాస్త్రాలకు అపాదించాలని, ఈ భావాన్ని స్పష్టపరచాలంటే, ముందుగా శాస్త్రాన్ని, సాంఘిక శాస్త్రాన్ని నిర్వచించడంతో ప్రారంభించాలి. సామాజిక శాస్త్రాల విజ్ఞాన సర్వస్వం శాస్త్రాన్ని ఈ విధంగా నిర్వచించింది: "విజ్ఞాన శాఖ లేదా క్రమబద్ధమైన జ్ఞానం. లేదా సర్వ జనాంగీకృతమైన, పరిపూర్ణమైన సూత్రాలతో కూడిన భౌతిక శాస్త్రాలవంటి శాఖ". సామాజిక శాస్త్రాల నిర్వచనం ఇలా వుంది: "ఒక సమూహానికి చెందిన వ్యక్తి కార్యకలాపాలను వివరించే సాంస్కృతిక, మానసిక శాస్త్రాలు". ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్రం, చరిత్ర, మానసిక శాస్త్రం, సామాజిక శాస్త్రం, మానవ విజ్ఞాన శాస్త్రాలు, సామాజిక శాస్త్రాలుగా పరిగణింపబడ్డ కొన్ని శాస్త్రాలు. ఇవి భౌతిక శాస్త్రాలంత ఖచ్చితత్వం గల శాస్త్రాలు కావు. భౌతిక శాస్త్రాలలో ఖచ్చితమైన కొలతలు గల వస్తువులతో పరిశీలన జరుగుతుంది. కాబట్టి, వాటి ఫలితాలు ఖచ్చితంగా వుంటాయి. సాంఘిక శాస్త్రాలలో శాస్త్రవేత్త మానవుని ప్రవర్తన, అలా ప్రవర్తించడానికి గల కారణాలేమిటో లోతుగా పరిశీలించడం జరుగుతుంది. ఇక్కడ పరిశీలింపబడే మానవునికి భౌతిక శాస్త్రంలో పదార్థంలా కాక స్వయంనిర్ణయ శక్తి వుంది. మానవులు ఒకే రకమైన పరిస్థితుల్లో ఒకే విధంగ ప్రవర్తిస్తారని ఖచ్చితంగా చెప్పలేం.

విజ్ఞానశాస్త్ర విషయంలో ప్రయోగాత్మక పద్ధతులకు సైద్ధాంతిక సూత్రాలు అవసరం. సామాజిక శాస్త్రాలు, వాటి పారిభాషిక పద్ధతిని వాటంతటవే అభివృద్ధి పరచుకోగలవు. ప్రతి విజ్ఞానశాస్త్ర ప్రథమ ధ్యేయం జ్ఞానాన్ని పెంపొందింపజేయడం. కాని, కేవలం వాస్తవాల సేకరణే విజ్ఞాన శాస్త్రం కాదు, పరిశీలింపదగిన విషయం శాస్త్రాధ్యయనంలో పనికి వస్తుందా, లేదా అనే దాన్ని శాస్త్రీయ పద్ధతి నిర్ణయిస్తుంది. విషయాలను ఒక క్రమ పద్ధతిలోనికి తీసుకురావడంలో ఒక పెద్ద ప్రణాళికను తయారు చేసుకొని, అందులోనికి విజయవంతంగా వాస్తవాలను అమర్చగలగాన్ని సూచించే ఒక క్రమబద్ధమైన విధానమే చారిత్రక పద్ధతి. సామాజిక శాస్త్రాల పద్ధతిపై మొట్టమొదటి రోజుల్లో భౌతిక శాస్త్రాల పద్ధతి ప్రభావం కన్పిస్తుంది. ముఖ్యంగా, న్యూటన్ సిద్ధాంతాల ప్రభావం ఎక్కువగా వుండేది. విశ్వంలాగే సమాజాన్ని కూడ యంత్రం లోపలి భాగాలన్నీ కలిసి ఒకదానికొకటి అనుగుణంగా పని చేసే వ్యవస్థగానే విశ్వసించారు. హెర్బర్ట్ స్పెన్సర్ ఈ సరళిలోనే తాను రచించిన "సోషల్ స్టాటిస్టిక్స్' (Social Statistics) అనే తన ప్రసిద్ధ గ్రంథాన్ని 1851లో ప్రచురించాడు. అతడు సామాజిక శాస్త్రాల ఆలోచనా సరళిలో విప్లవాత్మక మార్పులను తెచ్చిన ఛార్లెస్ డార్విన్ జీవశాస్త్ర పద్ధతులను అనుసరించాడు.

భూగర్భ శాస్త్రంలోని పరిశోధనలు చరిత్ర శాస్త్ర పరిధిలోకి తేవడం జరిగింది. శాస్త్ర పరిణామ క్రమ సిద్ధాంత అభివృద్ధి, చరిత్రలో మానవీయ విషయాల అభివృద్ధి భావాన్ని ఆవిర్భవింపజేసింది. రాజకీయ, ఆర్థిక శాస్త్రజ్ఞులు ఈ రంగంలోకి అందరికంటే ముందు దూకారు. వీరు తమ అధ్యయనాలకు శాస్త్ర స్థాయిని కలిగించేందుకు సిద్ధాంతాలు అనే మాటను బాగా ఉపయోగించారు. ఆడమ్ స్మిత్ "విఫణి" సిద్ధాంతాలను, మాల్థస్ జనాభా సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. "ఆధునిక సమాజానికి సంబంధించిన ఆర్థిక చలన సిద్ధాంతాన్ని కనుగొన్న వాడిగా కార్ల్ మార్క్సను చెప్పుకోవచ్చు.

## 2.3 సామాజిక శాస్త్రాలలో వరుసక్రమం

కొంత కాలానికి, సామాజిక శాస్త్రాలు అనే పేరుతోకొన్ని విషయాల (subject) వరుస క్రమం ఏర్పడింది. ఈ విషయాలను ఒక క్రమ పద్ధతిలో అధ్యయనం చేసిన మొట్టమొదటి వారు గ్రీకులు. వారికి రాజనీతి అతి ప్రధానమైన అధ్యయన విషయంగా వుండేది. ఆ రోజుల్లో గ్రీకుల అత్యున్నత స్వయంపాలక వ్యవస్థ అయిన పాలిస్ (Polis)ను గురించిన అధ్యయనమే దీంట్లో ప్రధానంగా ఉండేది. అందువల్ల, అతి ప్రాచీన సామాజిక శాస్త్రం రాజనీతి శాస్త్రమే అని చెప్పాలి. గ్రీకుల ఆర్థిక శాస్త్రాన్ని కేవలం సంపదను కూర్చే శాస్త్రంగానే అంటే , కొంత అధోస్థాయిగానే గుర్తించారు. ఏమైనప్పటికి, 17వ శతాబ్దానంతరం ఆధునిక ఆర్థిక శాస్త్రాభివృద్ధి తరువాత, నేటికి ఆర్థిక శాస్త్రం మొట్టమొదటి సామాజిక శాస్త్రంగా ప్రముఖంగా గుర్తింపబడుతూంది. కాలపరంగా చూస్తే , చరిత్ర మూడవ స్థానంలో నిలుస్తుంది. గ్రీకుల దృష్టిలో మానవీయ శాస్త్రాలలో ఇదొకటి. కాని శాస్త్రీయ పద్ధతుల ప్రయోగానికి తీవ్ర కృషి జరిగి చరిత్ర సామాజిక శాస్త్రాలలో ఒకటిగా గుర్తింపబడుతూంది. మానవ విజ్ఞాన శాస్త్రం, సామాజిక శాస్త్రం (Socialogy) అనేవి దాదాపు నూతన సాంఘిక శాస్త్రాలే. మొదటిది, భూగర్భ శాస్త్రాభివృద్ధి తరువాత జనించింది. ఇది చరిత్ర పూర్వయుగ, చారిత్రక యుగాలలోని ప్రాచీన మానవుని గురించిన అధ్యయనం. సామాజిక శాస్త్రం అన్ని సాంఘిక శాస్త్రాల గురించి అధ్యయనం చేస్తుంది. సూక్ష్మంగా



BRAOU

చెప్పాలంటే, ఇదొక సర్వోత్కృష్ట సాంఘిక శాస్త్రం. మానవ సంఘాన్ని, నిర్దేశించే సామాజిక సంబంధాలలోనికి చొచ్చుకొని పోవడానికి పాటు పడేది సామాజిక శాస్త్రం. బహు విస్తృతమైంది అవటం వల్ల, సంఘాన్ని గూర్చిన విస్తృత సాధారణీకరణే సామాజిక సిద్ధాంతానికి కీలకమైంది.

## 2.4 చరిత్ర అధ్యయనం ప్రాముఖ్యత

సామాజిక శాస్త్రాలంటే ఏమిటో పైన తెలిసికొన్నాం గదా! ఇప్పుడు సామాజిక శాస్త్రవేత్తను కుతూహల పరచే చారిత్రక విషయాలను గురించి చూద్దాం. దీనివల్ల, చరిత్ర అధ్యయనం యొక్క ప్రాధాన్యత కూడ తేటతెల్లమవుతుంది. సామాజిక శాస్త్రవేత్తకు చరిత్రలో సాంఘిక ఆర్థిక విషయాలతోనే పని వుందని అనుకోవడం శుద్ధ తప్పు. చరిత్రలోని సాంఘిక, ఆర్థిక విషయాలు చారిత్రక పరిశోధనలో అత్యాధునికమైనవని, సాంఘిక శాస్త్రాలలో అవే విశిష్టమైనవని విశ్వసించడంలో ఈ పొరపాటు జరిగింది. వాస్తవానికి సామాజిక శాస్త్రవేత్త చారిత్రక అధ్యయనంలోని ఒక ప్రత్యేక విషయానికే కాక, అధ్యయన పద్ధతికి ప్రాధాన్యతనిస్తాడు. సామాజిక శాస్త్రవేత్త వివిధ పారిభాషిక పద్ధతులను తెలిసిన చరిత్రకారుడు, సామాజిక శాస్త్రవేత్తలు, రాజనీతి శాస్త్రవేత్తలు, ఆర్థిక శాస్త్రవేత్తలు, మొదలైన వారికి కావలసిన ఋజువులను అందివ్వగలుగుతాడు. ఇతర సామాజిక శాస్త్రాలలో సాధించిన శాస్త్రీయతను చరిత్రకారుడు ఈ శాస్త్రంలో కూడ సాధించి వాటితోసమాన స్థాయిని కల్గించగలడు. చరిత్రకారులు, సాంఘిక శాస్త్రవేత్తలు ఇద్దరూ కూడా పరిష్కరించగల వివిధ సాధారణ సమస్యలెన్నో వున్నాయి. సంఘాన్ని గురించిన శాస్త్రీయ అధ్యయనం వారి పరమోన్నత లక్ష్యం. అటువంటి చరిత్రను అధ్యయనం చేయతలపెట్టిన చరిత్రకారులు అట్టి చరిత్రను, సాంఘిక శాస్త్రాల అవిర్భావంగా భావిస్తారు. సామాజిక శాస్త్రాలలో (సమాజాన్ని గతంలో ఉన్నది ఉన్నట్లుగా చేసే శాస్త్రీయ అధ్యయనం) సిద్ధాంతాల (Theories) ప్రతిపాదనను, చారిత్రక వాస్తవాలు పరిమితం చేస్తాయనే విషయాన్ని పండితులంగీకరిస్తున్నారు. సాంఘిక చరిత్ర, దాని రచనా విధానం, సాంఘిక శాస్త్ర సిద్ధాంతాభివృద్ధికి వివిధ చారిత్రక దశలలో పరిమితం చేస్తుంది.

## 2.5 చరిత్ర, ఇతర సామాజిక శాస్త్రాలు

చరిత్రకు, సాంఘిక శాస్త్రాలకు గల సంబంధాన్ని అధ్యయనం చేయడానికి ఈ క్రింద ఇచ్చిన వివిధ రకాల విషయాల పరిశోధనా గ్రంథాలు ముఖ్యం. వీటన్నిటిలో సమాజ అధ్యయనం ప్రధాన విషయం అని వేరే చెప్పనక్కరలేదు.

(ఎ) మొట్టమొదటిది సాంఘిక శాస్త్రాల రచనలన్నీ చారిత్రక వివరణల పద్ధతిని కొంత వరకు పాటిస్తాయి. ఉదాహరణకు, రాజనీతిశాస్త్రం లేదా ఆర్థిక శాస్త్రంలో ప్రత్యేక పరిశోధన చేసే వారు ఒక వ్యవస్థ చరిత్రను అధ్యయనం చేయకపోవచ్చు. కాని ఆ ప్రత్యేక విషయాన్ని కొద్దో గొప్పో చారిత్రక వివరణతో ప్రారంభిస్తారు.

(బి) రెండవది సామాజిక మానవవిజ్ఞాన శాస్త్రం వంటి సామాజిక శాస్త్రాలతో దగ్గర సంబంధం కల్గినట్టి, సంఘ నిర్మాణంపై రాసేవి చారిత్రక రచనలు. ఇటువంటి రచనలు రెండురకాలు. అది ప్రత్యేకమైన వర్గాల లేదా సమాజాల సర్వే గురించినవి అయినా అయివుండాలి. లేదా ఒక ప్రత్యేక కాలంలో జరిగిన సాంఘిక పరిణామాన్ని గూర్చిన అధ్యయనానికి సంబంధించినదైనా అయి వుండాలి. సాంప్రదాయక చరిత్రకారులు ఈ పరిశోధనా రంగాన్ని సాంఘిక చరిత్రగా పరిగణిస్తారు. సాంఘిక శాస్త్రవేత్తలు — చరిత్రకారుడు కానివ్వండి, లేదా సాంఘిక మానవ విజ్ఞాన శాస్త్రవేత్త కానివ్వండి — పరిశోధనను చేపట్టి, సాంఘిక శాస్త్రాల పద్ధతులను, సాంకేతిక నైపుణ్యాలను అనుసరించి ఆధార సామగ్రి (data)ను కూర్చి, విశ్లేషించడం జరుగుతుంది. ఆ విధంగా పొందిన నిర్ధారణలు సాంఘిక విశ్లేషణలోఉపయోగపడతాయి.

(సి) చారిత్రక రచన ఒక ప్రత్యేక సాంఘికశాస్త్ర పరిశోధనా పద్ధతిని అనుసరించినపుడు చరిత్రకు, సాంఘిక శాస్త్రానికి మధ్య ఉన్న సంబంధం మరింత సన్నిహితమవుతుంది. ఇక్కడ చరిత్రకారుడు ఆ ప్రత్యేక సాంఘికశాస్త్ర పద్ధతినే ఉపయోగించాలి. ఉదాహరణకు, ఆర్థికశాస్త్ర పరిశోధనలో పరిమాణ సాంకేతిక పద్ధతులను, గణిత విశ్లేషణను ఉపయోగించాలి ఈ విషయాలన్నింటి గురించి ఈ పాఠంలో వేరే పరిశీలిద్దాం.

BRAOU

(డి) లిఖితపత్ర మూలకమైన చారిత్రక రచన సామాజిక శాస్త్రాలకు అత్యంత ఉపయోగకరమైంది. గతానికి సంబంధించిన అన్ని విషయాల వివరణ సామాజిక శాస్త్రవేత్తలకు, ప్రత్యేకంగా క్రొత్త విషయాలైన జనాభా అధ్యయనం వంటి వాటిలో, అత్యంత ఉపయోగకరం.

(ఇ) సామాజిక శాస్త్రాల అధ్యయనంలోసాంప్రదాయక చరిత్ర ఉపయోగాన్ని నిర్లక్ష్యం చేయడం పొరపాటు. అది ప్రత్యక్ష ప్రాధాన్యత కలిగింది కాకపోయినప్పటికీ, సాక్ష్యాధార వ్రతంగాను, పరిచయాత్మక విషయంగాను శాస్త్రవేత్తలకు ఎంతో ఉపయోగపడుతుంది. ఈ సమాచార విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి నిష్పాక్షికమైన పద్ధతిలో ఉపయోగించుకోవాలి.

ఈ విధంగా అన్ని రకాలైన చారిత్రక రచనలు సాంఘిక శాస్త్రాలకు ప్రధానమైనవే. నిజానికి ప్రకృతి శాస్త్రాల అధ్యయనానికి సైతం ముఖ్యమైంది పరిశీలింపబడిన పదార్థమే కాదు, అది ఏ విధంగా వచ్చింది అనేది కూడ ముఖ్యం. దానిని వివరించాలంటే ఆ పండితుడు గతంలోకి వెళ్ళాలి. అంటే, అతని భావాల్లో గతం పునర్నిర్మించాలి. చారిత్రక పద్ధతిని, విషయాన్ని వివిధ విధాలుగా వుపయోగించుకోవచ్చు. సామాజిక వివరణలో చరిత్రను సాధనంగా ఎలా ఉపయోగించుకోవాలనే చర్చ ఎంతోకాలంగా నడుస్తూంది. తరువాత మనం ఈ లక్షణాలను వివరంగా పరిశీలిద్దాం.

## 2.6 శాస్త్రీయ చరిత్ర

తరచుగా వివిధ సాంఘిక శాస్త్ర శాఖలలో గత వంద సంవత్సరాలుగా అభివృద్ధి అయిన సిద్ధాంతాలు, భావనలు, పారిభాషిక ప్రావీణ్యాలు మొదలగు వాటిలో వచ్చిన పరిణామాన్ని గుర్తించకుండానే చరిత్ర అధ్యయనం చేయడం జరుగుతుంది. అంటే, చరిత్రకారులు సైతం చారిత్రక పద్ధతిలో వస్తున్న పరిణామాలను, అభివృద్ధిని గమనించడం లేదు. నూతనంగా సంభవించిన ఈ పరిణామాలతోకూడిన చారిత్రక అధ్యయనాన్నే "శాస్త్రీయ చరిత్ర"అంటారు. సాంప్రదాయ చరిత్రను, శాస్త్రీయ చరిత్ర నుండి వేరు పరచే సుస్పష్టమైన, ఖచ్చితమైన, సర్వజనామోదితమైన ప్రమాణమేదీ ఇంత వరకు లేదు. ఇక్కడ గమనించాల్సిందొకటుంది. సాంఘిక శాస్త్రాలు, శాస్త్రీయ అధ్యయనంపై ఆధారపడ్డ చరిత్రతో చాల దగ్గరి సంబంధాన్ని కల్గి ఉన్నాయి. అంటే, అట్టి చరిత్ర భావాలను (concepts) సాంకేతిక పద్ధతులను మెళకువతో శాస్త్రీయంగా విశ్లేషించి ప్రయోగించే చరిత్రకారుడు రచించినది అయి వుండాలి.

## 2.7 సాంప్రదాయిక చరిత్ర

చాల మంది సాంప్రదాయిక చరిత్రకారులు సామాజిక, సాంస్కృతికాభివృద్ధి క్రమాన్ని గురించిన తులనాత్మక అధ్యయనాన్ని ప్రతిభావంతంగా రాసేందుకు కావలసిన పద్ధతులకు కట్టుబడి ఉండరు. పైగా వారి పద్ధతి ధ్వనితమైన పరిజ్ఞానానికి చెంది వుంటుంది. ఇక ఆ రచన తాత్విక చింతనతో కూడిన ఒక సాహిత్య ప్రక్రియలా వుంటుంది. కాబట్టి అది కళల వర్గానికే చెందుతుంది. వారి అభిప్రాయంలో మానవానుభూతి దానికదే విశిష్టమైంది. దానిని గురించిన సాధారణ సూత్రాలను రూపొందించ వీలులేనిది. మరో మాటలో చెప్పాలంటే, సంఘాన్ని, సాంఘిక పరిణామాన్ని గురించిన అధ్యయనాన్ని సాంఘిక శాస్త్రవేత్తలుచూసినట్లుగా భావాలను, సాధరణీకరణల దృష్టితో చూడకూడదు. అందుకే వారికి చరిత్ర అంటే రాజకీయ ఘటనలచే సాంప్రదాయికంగా విభక్తమైన కాల నిర్ణయ వివరణలతో కూడుకొన్నట్టిది. వారి రచనలలో ఉండే ఇటువంటి రాజకీయాల ప్రాధాన్యతకు మరో ప్రమాదం వుంది. సాంప్రదాయిక చరిత్రకారులకు చరిత్ర ప్రచార సాధనంగాను, రాజకీయ ఒత్తిడులకనుగుణంగాను తయారైంది. ఇటువంటి చరిత్రకారులకు చరిత్రను సామాన్య ప్రజానీకానికి ఆసక్తి రేకెత్తించే విధంగా తయారు చెయ్యాలనే తపన ఉంటుంది. అందువల్ల చరిత్రకు సాంఘిక శాస్త్రాలతో సమాన స్థాయిని కల్పించే ఆధునిక శాస్త్రీయ సాంకేతిక పద్ధతులపై కంటే, కొంత నైతిక సందేశంతో కూడిన కోణాలపైన కలువలపైన వారి దృష్టి ప్రధానంగా వుంటుంది.

B R A O U

## I మీ అవగాహన పరిక్షించుకోండి

1) భౌతిక శాస్త్రాలకు, సామాజిక శాస్త్రాలకు గలభేదమేమి?

2) చరిత్ర, ఇతర సామాజిక శాస్త్రాల ముఖ్య లక్ష్యమేమి?

3) సాంప్రదాయక చరిత్రకు, శాస్త్రీయ చరిత్రకు గల భేదాన్ని వివరించండి

## 2.8 సామాజిక శాస్త్రాలలో వివిధ పద్ధతుల ఉపయోగం

వివిధ సాంఘిక శాస్త్రాలకు, అవి అనుసరించే సాంకేతిక నైపుణ్యంలోగాని, సిద్ధాంతపరంగా గాని తేడాలుంటాయి. పైన చెప్పినట్లుగా గుర్తింపు పొందిన ఏదైనా ఒక సాంఘిక శాస్త్రానికి నిర్వచనం ఏమంటే – స్వతఃసిద్ధమైన ప్రత్యేక సిద్ధాంతంలో, సాంకేతిక పద్ధతితో అభివృద్ధిని సాధిస్తున్న ఒక శాస్త్రం. సామాజిక శాస్త్రాల పద్ధతిని పాక్షికత్వం అధిగమించే ప్రమాదం ఎప్పుడూ వున్నదే.

అందుకే సాంఘిక శాస్త్రాలలో అనేక పద్ధతులను రూపొందించే ప్రయత్నం కొన్నేళ్ళుగా జరుగుతూంది. నిర్దిష్ట ఉపయోగితా పద్ధతి (Functionalist Method) ఒక ప్రత్యేక సంస్థ లేదా, సిద్ధాంతాల పుట్టుక, ప్రయోజకత్వాలకంటే, ఏ విదంగా పని చేస్తుంది అనే దానిపైననే దృష్టిని కేంద్రీకరిస్తుంది. గణాంక పద్ధతి వాస్తవ విషయాలను గణించడానికి ప్రాధాన్యతనిస్తుంది. కాని జనాభా అధ్యయనాల వంటి విషయాలకు, ఆర్థిక చరిత్ర పరిశోధనకు, పరిమితమై వుంటుంది ఇక తులనాత్మక పద్ధతి (Comparative method)లో అసందర్భమైన విషయాల నుండి సందర్భోచిత విషయాల్ని వేరు పరచి చేతనాత్మకమైన సంబంధితాంశాలను విశ్లేషించడం జరుగుతుంది. మౌలిక పద్ధతి (Genetic Method)లో ఒక అసాధారణ సంఘటన పుట్టుక గురించి వివరించడానికి ప్రయత్నం జరుగుతుంది. ఇది సంఘాన్ని గురించిన సాంఘిక పరిణామాన్ని గురించిన అధ్యయనంలో ఆవశ్యకమైంది. మాక్స్ వెబర్ ఆదర్శ పద్ధతిని ప్రయోగించాడు. కొన్ని ముఖ్య లక్షణాలకు ప్రాధాన్యతనిచ్చి, వాటిని ఇతర విషయాలతో సమన్వయ పరచడం అనేది ఈ పద్ధతిలో జరుగుతుంది. సామాజిక శాస్త్రాలలో అనుసరించే ఇంకా అనేక రకాల పద్ధతులున్నాయి. అవన్నీ ఇప్పుడిక్కడ విపులంగా ముచ్చటించడానికి వీలు పడదు. సాంఘిక శాస్త్రాలలోని వాస్తవాల క్లిష్ట స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని సామాజిక ప్రవర్తనలను వీలైనంత ఖచ్చితంగా అవగాహన చేసుకోటానికి పై పద్ధతులు తోడ్పడతాయి. చరిత్ర అధ్యయనానికి, ఈ పద్ధతులకు గల సంబంధాన్ని ఇక ముందు పరిశీలిద్దాం.

Dr. BRAOU
LIBRARY
Acc. No! T-3462
Class No! 900 CHA

## 2.9 చరిత్రపై ఇతర సామాజిక శాస్త్రాల ప్రభావం

వివిధ సామాజిక శాస్త్రాలకు చరిత్ర ఎలా ఉపయోగపడుతుందోపైన వివరించడం జరిగింది. సామాజిక శాస్త్రాల సాంకేతిక నైపుణ్యాలు, సూత్రాల వల్ల చరిత్రకు ఎంత ప్రయోజనం కలుగుతుందో ఇక ముందు చూద్దాం. గతాన్ని అధ్యయనం చేయడమే చరిత్రకారుని స్వభావసిద్ధమైన విధి. కాని, సంపూర్ణ గతాన్ని గూర్చిన అవగాహన కోసం చేసే ప్రయత్నంలో మానవీయ విషయాలు, సాంఘిక శాస్త్రాలు, రెండింటి నుండి కూడ సమన్వయ సూత్రాలను గ్రహించాలి. మొత్తంమీద సాంఘిక శాస్త్రాలలో కొంతభాగం గత కాలపు పరిస్థితుల లక్షణాల సామాజిక విశ్లేషణతో కూడి వుంటుంది. 19వ శతాబ్దంలో బ్రిటిష్ ఇండియాలో ప్రత్తి కర్మాగారాల అభివృద్ధికి సంబంధించిన ఏదైనా ఒక విషయాన్ని అవగాహన చేసుకోవడంలో కార్ల్ మార్క్స్ ప్రతిపాదించిన చారిత్రక భౌతిక వాద సిద్ధాంతాన్ని ప్రయోగించవచ్చు. ఇటువంటి అధ్యయనం గత సంఘటనలను విశిష్ట పరచి, భౌతిక పరిణామాలే కర్మాగారాల విస్తరణకు దోహదపడ్డాయనే వాదనకు నూతన వ్యాఖ్యానాలివ్వడమే గాక సాధారణ సామాజిక సిద్ధాంతంగా తేద్పడుతుంది. అంటే ఆర్థిక పరిణామాలు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో సాంఘిక వర్గాలను ఎలా ప్రభావితం చేస్తాయి అనే సాధారణ సిద్ధాంతాన్ని అనుభవాధార పరిశోధన వల్ల తెలుసుకోవడం అన్నమాట. ఈ విషయంలో సామాజిక శాస్త్రాల రచయితకు, చరిత్రకారునికి ఎక్కువ తేడా లేదు. ఉదాహరణకు సామాజిక శాస్త్రవేత్త (Socialgist) సంఘ నిర్మాణాన్ని గురించిన విషయాలలో చారిత్రక చర్చా పద్ధతిని ఉపయోగించి తీరాలి. అలాగే ఆర్థిక శాస్త్రవేత్త కూడ సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన దత్తాంశాల విషయంలో చారిత్రక విషయాలపై ఆధారపడతారు.

## 2.10 సాంఘిక చరిత్రపై సమాజ శాస్త్ర, మానవ విజ్ఞాన, మానసిక శాస్త్రాల ప్రభావం

పైన చెప్పిన విధంగా గత కాలపు సమాజాన్ని గురించిన శాస్త్రీయ అధ్యయనం వల్ల వివిధ సామాజిక శాస్త్రాల మధ్య సన్నిహిత సంబంధమేర్పడింది. వర్తమాన పాశ్చాత్య పండితులలో శాస్త్రీయ అధ్యయనానికి సంబంధించిన తృష్ణ అధికతరమైంది. గత శతాబ్దంగా, సామాజిక శాస్త్రం, మానవ విజ్ఞాన శాస్త్రం వంటి ఆధునిక శాస్త్రాల అభివృద్ధితో పాటుగా, ఇది అభివృద్ధి చెందుతూనే వుంది. రాజ్యాం కంటే సమాజం, పరిశోధనలో అతి ముఖ్యమైనదని సామాజికవేత్తల లేదా మానవవిజ్ఞాన శాస్త్రవేత్తల అభిప్రాయం. సాంఘిక చరిత్ర అవగాహనలో రాజకీయ చరిత్ర ఒక సాధనంగా ఉంటుందనే దృఢ అభిప్రాయాన్ని సడలించివేసింది. నిజానికి సమాజ నిర్మిత చరిత్రకు, సామాజిక చరిత్రకు మధ్య పెద్ద అగాధమేర్పడింది. మొదటిది సాంఘిక శాస్త్రాలలో ఒకటిగా పరిగణింపబడగా, రెండవది ఒక ప్రాంతపు లేదా ఒక కాలపు సాధారణ చరిత్రలో చిన్న భాగంగా గుర్తింపబడింది. 20వ శతాబ్దపు ద్వితీయార్థం వరకు కూడ చరిత్రకారులు సామాజిక భావాల (Socialogical concepts)నుపయోగించడానికి విముఖత చూపారు. అందుకు ముఖ్య కారణ వాస్తవాల సేకరణలో తమ శాస్త్రం లేదా విషయం ద్వితీయ శ్రేణికి చెందినదిగా నెట్టివేయబడుతుందనే భయం వీరిని పట్టి పీడించింది. అలాగే, ఆ కాలంలోనే, మానవవిజ్ఞాన శాస్త్రవేత్తలు సైతం ప్రత్యక్ష చారిత్రక పద్ధతులననుసరించడానికి సంశయించేవారు. ప్రసిద్ధ మానవవిజ్ఞాన శాస్త్రవేత్త అయిన రాడ్‌క్లిఫ్‌బ్రౌన్ సామాజిక మానవ విజ్ఞాన శాస్త్రం, చరిత్రల స్వభావాలు విరుద్ధమైనవని వాదించాడు. ఏది ఏమైనా కొన్నేళ్ళుగా చరిత్ర సామాజిక శాస్త్రం, మానవవిజ్ఞాన శాస్త్రాల భావాలలోను, సాంకేతిక పద్ధతులలోను ఉండే పరస్పర సంబంధాలలో గొప్ప పరిణామాలు సంభవించాయి.

చరిత్రకు ఉపాంగ విషయాలైన సాంఘిక చరిత్ర వంటి విషయాలు, సామాజిక శాస్త్రం, మానవ విజ్ఞాన శాస్త్రం వంటి సిద్ధాంతాలను, సాంకేతిక పద్ధతులను, సాహిత్య చరిత్రకు, లలిత కళల చరిత్రకు అన్వయించడం సమంజసమే. అలాగే సాంఘిక, రాజకీయతత్వ విధానాలలో, ముఖ్యంగా విజ్ఞాన శాస్త్ర చరిత్రలో కూడాను. విషయ విశ్లేషణ (Content analysis) వంటి సాంకేతిక పద్ధతుల్ని అవలంబించి ఈ పరిశోధనా రంగాలను ఉజ్వలవంతం చేసినట్లయితే, ఆయా కాలాల్లోని ప్రజల విశ్వాసాలు, వైఖరులు, అభిప్రాయాలు, ఆదర్శ సిద్ధాంతాలు అవగాహన చేసుకోవడం సులభం. మత, విద్యాపరమైన, మానసిక, సామాజిక శాస్త్రాలను, మత చరిత్ర, విద్యావిధాన చరిత్రలను రాయడంలో సాధనాలుగా ఉపయోగిస్తున్నారు. రాజకీయ వ్యవస్థ, ప్రచారాలకు సంబంధించిన రాజకీయ ప్రవర్తనాధ్యయంలో రాజకీయ సామాజిక శాస్త్ర సిద్ధాంతాలు, సాంకేతిక పద్ధతులు ఉపయోగపడతాయి. మేధో చరిత్రకు (intellectual history) సామాజిక, మానసిక శాస్త్రాలలోని భావనాపరమైన నిర్మాణా(Conceptual framework)లెంతగానో ఉపకరిస్తాయి.

BRAOU

మానవుని సాధారణ చరిత్ర, ప్రత్యేక సమాజాల చరిత్రల పునర్నిర్మాణం, మానవ విజ్ఞాన శాస్త్ర రంగంలో ప్రధాన విషయమవుతుంది. సమాజం, సంస్కృతుల తులనాత్మక శాస్త్రాన్ని నిర్మించడానికి మానవవిజ్ఞాన శాస్త్రవేత్తలు చారిత్రక విషయాలపై ఎక్కువగా ఆధారపడతారు. మానవ విజ్ఞాన శాస్త్రవేత్తలు సంస్కృతి, సమాజాల నిర్మాణం, గమనాలకు సంబంధించిన భావాల విషయంలో సాధించిన ఫలితాల వల్ల, ఈనాడు చరిత్రకారులు ప్రయోజనాన్ని పొందుతున్నారు. సంస్కృతీ భావానికి ప్రాధాన్యతనిచ్చే చరిత్రతో, సాంస్కృతిక మానవ విజ్ఞాన శాస్త్రానికి అతి సన్నిహిత సంబంధముంది. ఒక ప్రత్యేక ప్రాంత ప్రజల ప్రవర్తన, విలువలను రాబట్టడంలో రెండు శాస్త్రాలు అనుసరించే పద్ధతి ఒక్కటే.

## 2.11 ఆర్థిక చరిత్రపై వివిధ ప్రభావాలు

ఇటీవలి కాలంలో, చరిత్రలో అభివృద్ధి చెందిన మరో ఉపాంగ విషయం – ఆర్థిక చరిత్ర. ఇందులో ఆర్థిక శాస్త్ర పద్ధతుల్ని, భావాలను నానాటికీ ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇంతకు క్రితం రాజకీయ చరిత్రపై ఉన్న పరిమితులనుఅధిగమించడంలో ఆర్థిక చరిత్ర విజయాన్ని సాధించింది. రాజకీయాలు, దౌత్య విధానం వరకే పరిమితం చేసుకోవద్దని సాంప్రదాయిక చరిత్రకారుని హెచ్చరిస్తూ, ఆర్థిక వ్యవస్థల గురించి రాయడంతోను, సంస్కృతిని గురించిన అవగాహనలో ఆర్థిక శక్తుల పాత్రను నొక్కి చెప్పడంతోను ఇది సాధింపబడింది. ఆర్థిక విశ్లేషణతో కూడిన ఆర్థిక చరిత్ర, (Econometric economic history) సాంప్రదాయ చారిత్రక అన్వేషణల మధ్య చాలా వైరుధ్యం వుంది. చారిత్రక అధ్యయానలలో పరిణామాల ఉపయోగాన్ని గురించిన ప్రశ్ననిది ఉదయింపజేస్తుంది. అసమకాలీన విషయాలపై ఆర్థిక విశ్లేషణకు ప్రయత్నిస్తుంది. ఆర్థికాభివృద్ధి సిద్ధాంతంలో ఇటీవలి పరిణామాలు ఈ శాస్త్రానికెంతో ఉపయోగకరంగా ఉన్నాయి. పరిమాణాత్మక ఆధారాల లేమి కారణంగా, ఈ పద్ధతిలో గతానికి చెందిన ఆర్థిక రంగాల పరిశీలన సాధ్యం కాదు. విజ్ఞాన శాస్త్ర చరిత్ర పరిధిలోకి వచ్చేదైనప్పటికీన్నీ, సాంకేతిక విజ్ఞానశాస్త్ర చరిత్ర, ఆర్థిక చరిత్రాధ్యయనంలో ఒక ప్రధాన విషయంగా వుంది. ఈ విషయంలో పని చేసే పరిశోధకుడు సాంఘిక శాస్త్రాలలో ప్రత్యక్ష ప్రయోగానికవసరమైన వివిధ రకాల ఆధార విషయాలను అందిస్తాడు. చరిత్రవంటి అన్ని అధ్యయనాలకిది అనుకూలంగా ఉండడమే గాక, సంపూర్ణ సమాజానికి కొన్ని సాంకేతిక శాస్త్రాల ఉపయోగాన్ని గురించిన సూచనలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. కాబట్టి ప్రతి శాస్త్రంలోని విషయ విచారణాన్వేషణను కొనసాగించేందుకు వీలుగా, ఆర్థిక చరిత్ర ఒక నిర్మాణరూపాన్ని అందిస్తుంది.

సామాజిక శాస్త్రం, ఆర్థిక శాస్త్రాల సిద్ధాంతం, సాంకేతిక పద్ధతులు, చరిత్ర నుండి వేరుగానే వాటంతటవే అభివృద్ధి చెందాయి. ఏలాగైనా, 20వ శతాబ్ద మధ్య కాలంనాటికి చరిత్రతో కలిపి సామాజిక చరిత్రను పరిశీలించడం ప్రారంభమైంది. అంతర్విషయాల అధ్యయనంలో, గత కాలంలో సంశయాత్మకంగా చేసిన ప్రయత్నాలు పరాకాష్ఠకు చేరుకున్న సూచనలను ఇక్కడ గమనించగల్గుతాం. దీనికి ప్రముఖ ఉదాహరణం, మార్క్ బ్లోచ్ రచించిన 'ఫ్యూడల్ సమాజం' (Feudal Society) ఈ అధ్యయనానికి సంబంధించిన ఇంకా తదితర తాత్విక చింతనా సాంప్రదాయానికి సంబంధించిన శాస్త్రాల ప్రధాన లక్ష్యం-సంపూర్ణ గతాన్ని అధ్యయనం చేయడం. ఈ గ్రంథంలో అతడు సామాజిక, ఆర్థిక , భౌగోళిక శాస్త్రాల నుండి ఆధారవిషయాలను గ్రహించి సమన్వయపరచాడు.

## 2.12 మాక్స్‌వెబర్, కార్ల్ మార్క్స్‌ల ప్రభావం

సామాజిక శాస్త్రాభివృద్ధిపై మాక్స్ వెబర్, కార్ల్ మార్క్స్‌ల రచనలు విశిష్ట ప్రభావాన్ని చూపాయి. "విలువల గురించి ప్రస్తావించని" సాంఘిక శాస్త్రాన్ని సృష్టించడమే వెబర్ ధ్యేయం. ఇతడు చారిత్రక ఘటనల అద్వితీయతను విశ్వసించే చరిత్రకారులను ప్రతిఘటించాడు. అన్వేషకుని సాంస్కృతిక ప్రాధాన్యతా భావాన్ని బట్టి చారిత్రక ఘటనలు లేదా సాంస్కృతిక అధ్యయనాల విశిష్టత ఏర్పడుతుంది. ఒక ప్రశ్న విశిష్టమైనదిగా గుర్తింపబడింది అంటే, దానికి సంబంధించిన ఆధారాలను "క్రమబద్ధంగాను, ఇంతకు క్రితం అభివృద్ధి క్రమంలో లేనంత సమైక్యంగాను" పొందుపరచగల భావాల (Concepts)ను రూ పొందించవలసిన అవసరం ఏర్పడుతుంది. వెబర్ తులనాత్మక చారిత్రక ఆధారాల ప్రాతిపదికపై "ఆదర్శ పద్ధతులు" (Ideal Types)ను సృష్టించడంలో విశ్వాసం గలవాడు. మార్క్స్ చారిత్రక భౌతిక వాద సిద్ధాంత ప్రతిపాదనలో రెండు ముఖ్య లక్షణాలకు ప్రాధాన్యతనిచ్చాడు. మొదటిది – నైతికపరమైన ఒక నిర్ణీత గమ్యాన్ని అంటే, స్వేచ్ఛాయుత సమాజాన్ని చేరే గతి తార్కిక పరిణామ క్రమంగా చరిత్రను అతడు పరిగణించాడు. రెండవది – ఈ గతి తార్కిక అభివృద్ధి క్రమాన్ని వివరించడంలో, నాటి సమాజంలోని ఆర్థిక పరిస్థితులు సహాయ భూతంగా వుంటాయని అతడి



BRAOU

ప్రతిపాదన. వర్గ పోరాటాన్ని, తద్వారా విప్లవాన్ని తీసుకొని రావడానికి దోహదపడే ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాల పరస్పర చర్య వల్ల ఈ మౌలిక సామాజిక మార్పు ఏర్పడుతుంది. చరిత్ర సమాజాల సంపూర్ణ స్వరూపాల అవగాహనలో భౌతిక విషయాల ప్రాముఖ్యతకు మార్క్స్ ఇచ్చిన విశిష్టత ఇటీవలి కాలంలో సాంఘిక శాస్త్రాల పరిశోధనలను ఎంతగానో ప్రభావితం చేస్తున్నది.

## 2.13 అంతర్విషయ అధ్యయన అవసరం

సామాజిక శాస్త్రాలలో అంతర్విషయ (Inter-disciplinary) అధ్యయన విధానం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. కాబట్టి, ఆ పద్ధతికెంతో ప్రాధాన్యతనివ్వాలి. అన్ని శాస్త్రాలను ఆకళింపు చేసుకుని సదవగాహనతో కొనసాగవలసిన ఈ విధానంలో జ్ఞాన తృష్ణ అవసరం. అలా జరిగినట్లయితే, ఒక వైయక్తిక విషయ పరిధిలో, వ్యాఖ్యాన విషయంలో ఉండే సంకుచితత్వాన్ని అధిగమించడానికది ఉపయోగిస్తుంది. ఈ విధానాన్ని అనుసరించడం వల్లను, ఇతర సాంఘిక శాస్త్రాలతో సన్నిహిత సంబంధాన్ని పెంపొందించుకొనడం వల్లను, చరిత్ర ప్రయోజ నాన్ని పొందుతుంది. E.H.కార్ మాటలతో ముగింపుకొద్దాం "గతానికి వర్తమానానికి మధ్య సయోధ్యనేర్పరచి, రెండింటిని గురించిన నిశితమైన అవగాహనను పెంపొందింపజేయడమే చరిత్ర బాధ్యత". ఒక అధ్యయన విషయంగా, చరిత్ర ప్రాధాన్యతను ఈ దృక్పథంతోనే అర్థం చేసుకోవాలి.

## II మీ అవగాహన పరీక్షించుకోండి

సామాజిక శాస్త్రాల అభివృద్ధిని మాక్స్ వెబర్, కార్ల్ మార్క్స్‌లు ఎట్లు ప్రభావితం చేశారు?

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## 2.14 సంగ్రహంగా

ఈ పాఠంలో, చరిత్ర సామాజిక శాస్త్రంగా చూపించబడింది. చరిత్రకు, ఇతర సామాజిక శాస్త్రాలకు గల సంబంధాన్ని కూడా ఈ పాఠంలో వివరించారు.

## 2.15 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు

I (1) సామాజిక శాస్త్రాలు, భౌతిక శాస్త్రాల వలె ఖచ్చితమయిన శాస్త్రాలు కావు. భౌతిక శాస్త్రాలలో ఖచ్చితమయిన కొలతలతో వస్తు పరిశీలన జరుగుతుంది. మానవ ప్రవర్తనతో సంబంధమున్న సామాజిక శాస్త్రాలల్లో ఖచ్చితమయిన కొలతలతో పరిశీలన జరపడం వీలు కాదు.

(2) సమాజాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేయడమే చరిత్ర, ఇతర సామాజిక శాస్త్రాల లక్షణం.

(3) చాలా మంది సాంప్రదాయిక చరిత్రకారులు గతంలో జరిగిన విషయాలను వర్ణించడమే చరిత్ర అని అభిప్రాయపడ్డారు. అది శాస్త్రీయ చరిత్ర కాదు.

చరిత్ర శాస్త్రీయ అధ్యయనం కొరకు ఆధునిక చరిత్రకారులు, ఇప్పుడు లభ్యమవుతున్న పరికరాలను, గతంలో జరిగిన విషయాలను విశ్లేషించడానికి, వ్యాఖ్యానించడానికి వుపయోగిస్తున్నారు.

II గతంలో జరిగిన సంఘటనలను, క్రమబద్ధంగాను, అప్పుడు లేనంత సమైక్యంగాను తెలియజేయడానికి మాక్స్ వెబర్, చరిత్రకారులకు తోడ్పడ్డాడు. మార్క్స్, చారిత్రక భౌతికవాదాన్ని ప్రతిపాదించి, చారిత్రక సంఘటనలను ఆర్థిక దృష్టితో విశ్లేషించడానికి ప్రాముఖ్యతనిచ్చాడు.



BRAOU

## 2.16 పరీక్ష నమూనా ప్రశ్నలు:

I క్రింది ప్రశ్నలకు సుమారు 30 వంక్తులలో సమాధానం రాయుము.

1. వివిధ సామాజిక శాస్త్రాలేవి? వాటి విశాల అధ్యయన లక్ష్యాలను సూచించండి.
2. సామాజిక శాస్త్రాలలో ఉపయోగించే కొన్ని పద్ధతులను తెలిపి ఒక్కొక్క దాని ప్రయోజనం తెలువుము.
3. ఇతర సామాజిక శాస్త్రాలలోని పద్ధతులను మరియు సూత్రాలను ఉపయోగించి చరిత్ర ఎట్లు లాభపడునో వివరించండి.

II క్రింది ప్రశ్నలకు సుమారు 15 వంక్తులలో జవాబులు రాయండి.

1. శాస్త్రాలు మరియు సామాజిక శాస్త్రాలు మధ్య తేడాలేవి?
2. సామాజిక శాస్త్రాలకు ముఖ్యమైన చరిత్ర యొక్క రూపాలను పేర్కొనండి.
3. శాస్త్రీయ చరిత్ర, సాంప్రదాయ చరిత్ర మధ్య గల తేడాలను తెలువండి.
4. సామాజిక శాస్త్రాల అభివృద్ధిపై మాక్స్ వెబర్, మరియు కార్ల్ మార్క్స్‌ల ప్రభావాన్ని తెలువండి.

## 2.17 ఉపయుక్త గ్రంథాలు.


1. Carr E.H. : *What is history?*
2. Collingwood R.G. : *Idea of history*
3. *Encyclopaedia of Social Sciences*
4. *Encyclopaedia Britannica*
5. Gardner P. (ed) : *Theories of history*
6. Karl Popper : *Poverty of historicism*
7. Walsh W.H. : *Philosophy of history*


– అలోకా పరాషర్ సేన్

BRAOU

# భాగం - 3 భారతదేశ చరిత్రపై భౌగోళికాంశాల ప్రభావం

విషయ క్రమం


3.0 లక్ష్యాలు

3.1 పరిచయం

3.2 ప్రకృతి స్వరూప లక్షణాలు

3.2.1 హిమాలయ పర్వతశ్రేణి

3.2.2 హిందూస్థాన్ మైదానాలు

3.2.3 మధ్యభారత పీఠభూమి

3.2.4. దక్కన్‌పీఠభూమి

3.2.5 సముద్ర తీర ప్రాంతం

3.3 భారత చరిత్రపై భౌగోళికాంశముల ప్రభావం

3.3.2 హిమాలయాల ప్రభావం

3.3.3 మైదానాల ప్రభావం

3.3.4 సముద్ర తీర ప్రభావం

3.3.5 శీతోష్ణస్థితి ప్రభావం

3.4 సంగ్రహంగా

3.5 మీ అవగాహన అంచనా వేసుకోండి – జవాబులు

3.6 పరీక్ష నమూనా ప్రశ్నలు

3.7 ఉపయుక్త గ్రంథాలు


B R A O U

## 3.0 లక్ష్యాలు

ఈ పాఠం చదివిన తర్వాత ఈ క్రింది విషయాల గురించి అవగాహన ఏర్పడాలి

1) భారతదేశపు ప్రకృతి లక్షణాలు

2) భారతదేశ చరిత్రపై భౌగోళికాంశాలపై ప్రభావం.

## 3.1 పరిచయం

ఈ పాఠంలో భారతదేశ భౌగోళికాంశాలను వివరించడానికి, దేశ చరిత్రపై వాటి ప్రభావాన్ని తెలియజేయడానికి ప్రయత్నం జరిగింది.

## 3.2 ప్రకృతి స్వరూప లక్షణాలు

ఏ దేశపు చరిత్రనైన అధ్యయనం చేయుటకు ముందు ఆ దేశపు భౌగోళికాంశాలను తెలిసికొనాలి. పర్వత శ్రేణులు, నదులు, వాని పరీవాహక ప్రదేశాలు, సముద్ర తీర ప్రాంతాలను గమనించవలసి యున్నది.

ఎందుకనగా, దేశ చరిత్రపై వీనిలో ప్రతి దాని ప్రభావం ఉండే తీరును. తూర్పున బంగ్లాదేశ్, పశ్చిమాన పాకిస్తాన్, భారత దేశానికి బయట స్వతంత్ర దేశాలుగా నేడున్నను, మనమిప్పుడు చేయు అధ్యయనంలో వానిని భారత భూభాగంలో కలిసి యున్నట్లుగనే భావించుట జరిగింది. అరబ్బులు, చైనీయుల వలె గాక, భారతీయులు భూగోళ శాస్త్రాన్ని ఉపేక్ష చేశారు.

ఉత్తర దక్షిణాలకు 2,000 మైళ్లు, ప్రాక్పశ్చిమాలకు 2,500 మైళ్లు విస్తరించి 1,800 చదరపు మైళ్లు ఆక్రమించుకొనిన విశాల భూభాగం భారతదేశం. రష్యాను మినహాయిస్తే ఐరోపా ఖండం ఎంత పెద్దదో భారతదేశం అంత పెద్దది. అందుకనే దీనిని ఉపఖండమని పిలుస్తారు. దీని ఉత్తరపు సరిహద్దులో హిమాలయ పర్వతాలు, మిగిలిన మూడు వైపుల సముద్రమే ఎల్ల /– దక్షిణాన హిందూ మహా సముద్రం, తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన అరేబియా సముద్రం. ఈ దేశానికి 6,000 మైళ్ళ సరిహద్దు భూమి, 5,000 మైళ్ల సముద్ర తీరం వుంది.

భౌగోళికంగా మన దేశంలో అయిదు ముఖ్య విభాగాలను గుర్తించవచ్చు. అవి హిమాలయ పర్వతశ్రేణి, హిందుస్థాన్ మైదానాలు, మధ్య భారత పీఠ భూమి, దక్కన్ పీఠభూమి, సముద్ర తీర ప్రాంతాలు.

### 3.2.1 హిమాలయ పర్వతశ్రేణి

ఉత్తర సరిహద్దు ప్రాంతమంతను ఆగ్నేయంగా వంపు తిరిగి పెట్టని కోట వలె హిమాలయ పర్వతాలు విస్తరించియుండగ, పామీరుల నుంచి ఉద్భవించి వాయవ్య ప్రాంతమంతా హిందూకుష్ పర్వతాలు వ్యాపించి వున్నాయి. హిమాలయ పర్వతాల తూర్పు చివర నుండి దక్షిణంగ వ్యాపించిన కొన్ని పర్వత పంక్తులు బర్మా, భారతదేశాలను విడదీయుచు, ప్రకృతి సిద్ధమగు సరిహద్దు నేర్పరచుచున్నవి. ఈశాన్యాన నాగ పర్వతాలు, మణిపుర పీఠభూమి, వాయవ్యాన కొండ ప్రదేశాలు, జనసంచారం లేని లోయలు, బలిష్ఠులైన ఆటవిక తెగలకు నివాస ప్రాంతాలు. శక్తివంతులైన విరోధులకు లోబడక వీరు తమ స్వతంత్రతను కాపాడుకొనుటకు ప్రయత్నము చేయుచుండిరి. పర్వతములచే పరివృతమై, జీలం నదిచే జల సమృద్ధమై భూలోక స్వర్గముగ పరిగణింపబడు కాశ్మీర్ పీఠభూమి, గండక్, కోసీ నదుల మధ్యనున్నటువంటి ఎవరెస్టు, కాంచనగంగ, ధవళగిరి, నంగ పర్వతం మున్నగు పర్వత శిఖరములకు సమీపముననున్నటువంటి నేపాల్ లోయ, ఉత్తరాన బ్రహ్మపుత్ర, దక్షిణాన సుర్మలోయను విడదీయుచున్న అస్సాం పీఠభూమి - ఇవన్నిగూడ భారతదేశ జీవిత ప్రవాహంలోని వివిధ ఘట్టాల నుండి దూరంగ మనుగడ సాగించాయి. అయితే, భారతదేశానికి బయట ప్రపంచమునకు ముఖ్య రహదారి మీదనున్న ఆఫ్ఘనిస్తాన్ మాత్రం కీలక పాత్ర వహించుచుండెను. ఉత్తరాన, ఈశాన్యాన, వాయవ్యాన పరచుకొనియున్న పర్వత శ్రేణులు, విదేశీయులు భారతదేశంలో అడుగిడుట కష్టతరం చేసాయి. కాని, వర్తకులు, యాత్రికులు కొండ కనుమల ద్వారా, కాలిబాటల ద్వారా భారతదేశంలో ప్రవేశించేవారు. కాబూల్ లోయ పొడవున అంచులవలె నుండి పంజాబులోనికి దిగజారు హిందూకుష్ పర్వతాలలోని, ఖైబర్ కనుమ భారతదేశ ప్రదేశానికి మహాద్వారంగా వుండింది. విదేశీ దండయాత్రికులు భారతదేశంలో ప్రవేశించుటకు ఈ మార్గాన్నే ఎన్నుకున్నారు. బొలాన్ కనుమ ద్వారా సింధు లోయ ప్రవేశించుటకు మరికొన్ని మార్గాలున్నాయి. కాని రాజస్థాన్‌లోని సువిశాలమైన థార్ ఎడారి అడ్డుపడుట వలన, లోపలి ప్రాంతాలను చేరుకొనుటకు చాలా కష్టపడవలసియున్నది.

### 3.2.2 హిందూస్థాన్ మైదానాలు

గంగా, యమున, బ్రహ్మపుత్ర, సింధూ నదులు, వాటి ఉపనదులు, వాగులు ప్రవహించు విశాల భూభాగాలు హిందూస్థాన్ మైదానాలుగ పేర్కొనబడ్డాయి. ఇవి 200 మైళ్ల పొడవు, 150-200 మైళ్ల వెడల్పు గలిగి వున్నాయి. హిమాలయాలలో ఉద్భవించిన యీ నదులు, కొండ చరియలలో మెలికలు తిరిగి ప్రవహించి, సమతలమైన మైదానాలలో ప్రవేశించి, తమ గమనంలో తేసికొని వచ్చిన ఒండ్రు మట్టితో, తమ పాయలకు సముద్రానికి మధ్య గల భూములను (డెల్టాలను) సారవంతంగ చేస్తున్నాయి. హిమాలయాలలోని మంచుగడ్డ సందోహాలు తరగులేని నీటిని ఈ నదులకు ఎప్పటికప్పుడు అందించుచున్నాయి. ఇవి అన్ని ఋతువులలోను శాశ్వతంగా పారు నదులు. కావున, పంట భూములకు నీటిని సరఫరా చేయుటయే గాక, ఈ నదులు పడవ ప్రయాణాలు, రాకపోకలు, సమాచారాలు, వస్తువుల మార్పిడి మున్నగు వాటిని సుగమం చేస్తున్నాయి. ఈ నదీ తీర ప్రాంతాలలో నాగరిక, సాంస్కృతిక కేంద్రాలు ప్రజ్వరిల్లాయి.

BRAOU

సింధూనది టిబెట్ పీఠభూమిలో పుట్టి హిమాలయాలు, కారకోరమ్ పర్వతాల గుండా ప్రవహించి, గిల్గిత్ నదితో కలిసి తన మార్గం ఛేదించుకొనుచు, మైదానాన్ని చేరుతుంది. జీలమ్, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదులు పంజాబ్‌లో కలిసి, ఆ ప్రాంతాన్నంతయు సారవంతమొనర్చి, సింధూ నదిలో కలుస్తున్నాయి. తర్వాత సింధూనది బెలూచిస్థాన్, థార్ ఎడారుల మధ్యనున్న మైదానంలో ప్రవేశించి, సింధూ దేశంలోనికి దిగుతుంది.

గంగానది హరిద్వారం వరకు వడిగల కొండవాగుగా దిగివచ్చి, అక్కడ నుండి తూర్పు దిక్కుగా ప్రవహిస్తుంది. ఉత్తరం నుండి వచ్చు గోమతి, గోగ్రా, గండక్, కోసీ మున్నగు ఉపనదులు తమ జలాలతో గంగకు పుష్టిని కలిగిస్తున్నాయి. గంగకు పశ్చిమాన యమున సమానాంతరంగ ప్రవహించి, అలహాబాద్ వద్ద గంగానదిలో కలుస్తుంది. అతి పవిత్రమైనదిగ భావింపబడు గంగ, చీలికలై బహుముఖంగ బంగాళాఖాతంలో మిళితమగుచున్నది. అన్ని చీలికలలోమిక్కిలి పశ్చిమాన వున్న నదీ భాగం హుగ్లీ: మిక్కిలి తూర్పుననున్న నదీ భాగం పద్మ.

అతి శక్తివంతమైన బ్రహ్మపుత్ర నది, సుమారు 700 మైళ్ళు తూర్పుగా ప్రవహించిన తర్వాత, నదీయ అనుచోట భారత భూభాగం ప్రవేశిస్తుంది. ఉత్తరాన హిమాలయాలు, దక్షిణాన అస్సాం పర్వతాలు సరిహద్దులుగ 500 మైళ్ళ పొడవు, 50 మైళ్ళ వెడల్పు గల లోయలో ప్రవహించి, తర్వాత బెంగాల్ మైదానంలో సాగి, గంగానది అతి తూర్పు ముఖమైన పద్మ నదిలో కలుస్తుంది. గంగా-యమున అంతర్వేది, గంగా-బ్రహ్మపుత్ర అంతర్వేది, ఆ నదులు బహుముఖాలైన సముద్ర సంగమం చేయునపుడు ఏర్పడు భూభాగాలు, సారవంతమైన ప్రదేశాలు.

### 3.2.3 మధ్యభారత పీఠభూమి

సట్లెజ్ నది దక్షిణాన పంజాబ్ మైదానం థార్ ఎడారిలో కలిసింది. ఇసుకపఱ్ఱలు ఆరావళి కొండల వరకు విస్తరించాయి. ఆరావళి దాటిన పిమ్మట మధ్యభారత పీఠభూమి, దక్షిణాన గల గంగా మైదానం పైకి ఏటవాలుగా దిగి, తూర్పున బెంగాల్, ఒరిస్సా మైదానాల వరకు వ్యాపించి, ఛోటా నాగపూర్ కొండలు, అడవులలో అంతరిస్తుంది. ఫల సమృద్ధాలైన నర్మద, తపతి నదీ లోయలు దక్షిణాన ఉన్నాయి. ఈ నదులు పశ్చిమంగా ప్రవహించి, కాంబే సింధు శాఖలో లీనమవుతున్నాయి. వింధ్య, సాత్పూరా పర్వత శ్రేణులను, రెండు బలిష్ఠమగు రాతి గోడలు, ద్వీపకల్ప పీఠభూమి నుండి ఉత్తర హిందూస్థాన్ మైదానాలను వేరుపరస్తున్నాయి. నర్మదాలోయ నుండి వింధ్య పర్వతాలు తటాలున నిటముగ లేచి, ఉత్తరం వైపుకు వంగి మాళ్వాపీఠభూమిని, బుందేల్‌ఖండ్ ఉన్నత సమ ప్రదేశాలను నిర్మించినవి. బుందేల్‌ఖండ్ నుండి ఛోటానాగపూర్ వరకు వ్యాపించిన కొండలు, అడవులు ఆదిమ జాతులకు ఇతరులు చొరశక్యము కాని ప్రదేశాన్ని లభింపజేశాయి. ఈ సురక్షిత ప్రాంతాల చాటున నుండి వారు గంగా సింధు మైదానాల పాలించు రాజులను ధిక్కరించి ఎదురు తిరుగగల్గిరి. థార్ ఎడారికి దక్షిణాన పీఠభూమికి పడమర చిన్న కొండల మరుగున మహి, సబర్మతి, నర్మద, తపతి నదుల జలాలతో సారవంతమైన భూములు కలవు. ఇవి గుజరాత్‌కి చెందినవి. ఈ భూఖండంలోకథియవార్ ద్వీపకల్పం, రాణ్ ఆఫ్ కచ్ అనే విశాలమైన చిత్తడి (బురద) నేలకలసియున్నవి.

BRAOU

### 3.2.4 దక్కను పీఠభూమి:

గంగా మైదానానికి దక్షిణాన దక్కన్ పీఠభూమి భారత ద్వీపకల్పమంతయు ఆవరించుకొని యున్నది. వింధ్య, సాత్పుర పర్వతాలు, తూర్పుకనుమలు దీనికి సరిహద్దులు. వింధ్య, సాత్పుర పర్వతశ్రేణులు సమానాంతర రేఖలలో విస్తరించి, ఉత్తర దక్షిణ ప్రాంతాలను విడదీయు దృఢమైన గోడలుగా వున్నాయి. నర్మద, తపతి నదులు పశ్చిమంగా ప్రవహించి కాంబే సింధు శాఖలో కలుస్తున్నాయి. నిటమైన కరకుశిలా పూరితాలైన పడమటి కనుమలు లేక సహ్యాద్రి పర్వతాలు, సింధు శాఖకు దక్షిణాన సముద్ర తీరాన చొచ్చుకొని పోయి సముద్రానికి అడ్డుగ నిర్మించిన బ్రహ్మాండమైన గోడవలె కనిపించును. పర్వతశ్రేణికి, సముద్రాలకు మధ్యనున్న ఇరుకు మైదానం మహారాష్ట్రులకు నివాసమయింది. దక్కన్ పీఠభూమి పడమర నుండి తూర్పునకు పల్లంగా ఉండుట వలన ఈ ప్రాంతంలోని నదులు తూర్పు ముఖంగ ప్రవహించుచు, బంగాళాఖాతమును చేరును. మహానది, గోదావరి, కృష్ణ తుంగభద్ర, కావేరి మున్నగు నదులు, వాని ఉప నదులు మైదానములపై ప్రవహించి వానిని సారవంతమైన సుక్షేత్రములుగ చేయుచున్నవి. మహానది లోయ ఈశాన్య ప్రాంతమున వెడల్పాయిన మైదానంగ నుండి, పోనుపోను సంకుచితమగుచు, ఒరిస్సా పర్వతములను దాటి సముద్రమును చేరును.

గోదావరినది త్ర్యంబకంలో ఉద్భవించి మధ్యప్రదేశ్‌లోని చదునైన బయళ్ళల్లో ప్రవహించి దక్షిణంగ తిరిగి, తూర్పు కనుమలను ఛేదించుకొనుచు తీర ప్రాంతములలో, బంగాళాఖాతంలో సంగమించును. గోదావరి, దాని ఉప నదులగు వార్థ, పైయన్‌గంగ, ఇంద్రావతి మున్నగునవి కలిసి చాల ముఖ్యమైన, ప్రయోజనకరమైన నదీ వ్యవస్థగా ఏర్పడినాయి. గోదావరి తర్వాత చెప్పుకోదగిన ప్రాముఖ్యం కలది కృష్ణా నది. ఇది మహాబలేశ్వర్‌లో పుట్టి మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రవహిస్తూ దారిలో భీమ, తుంగభద్ర నదులను తనలో కలుపుకుంటుంది. కూర్గ్‌లోని బ్రహ్మగిరిలో ఉద్భవించిన కావేరినది, ఆగ్నేయ ముఖంగ పీఠభూమిపై ఒకప్రక్క మరొక ప్రక్కకు ప్రవహించి, తూర్పు కనుమల నుండి క్రిందకు దిగి, కర్ణాటక పల్లపు ప్రాంతాలు దాటి తిరుచిరాపల్లి, తంజావూరుల మీదుగ బంగాళాఖాతంలో చేరును. అది ప్రవహించు మార్గంలో ఎన్నో ఉపనదులు దానిలో కలియును. వానిలో కబ్బని, హేమావతి, అర్కవతి ప్రధానమయినవి. పాలారు, పెన్నారు, వాగై, తామ్రపర్ణి మున్నగు ఎన్నో చిన్న నదులు ఈ ప్రాంతాన్నంతా సారవంతం చేయుచున్నవి.

తూర్పు కనుమలు పశ్చిమ కనుమల వలె సుసంఘటితమైన, ఉన్నత శ్రేణులుకావు. అవి ఎక వరుసగ గాక, మధ్య మధ్య తెంపులతో తక్కువ ఎత్తు కలిగిన చెదురుమదురు పర్వతాలు. అవి ఒరిస్సా నుండి ప్రారంభమై తూర్పు సముద్ర తీర సమాంతర రేఖలో ఆంధ్రలోనికి ప్రవేశించి, దక్షిణ ముఖంగ మద్రాసు అక్షాంశము వరకు దిగి, అక్కడి నుండి నైఋతి దిశగా తిరిగి, నీలగిరి వద్ద పశ్చిమ కనుమలను కలసికొనుచున్నవి. నీలగిరి దాటిన తక్షణమే, దక్షిణాన ఈ పర్వత పంక్తి వరుసకు బంధమేర్పడి, ఉత్తర దక్షిణాల మధ్య సుమారు 20 మైళ్ల వెలితి ఏర్పడినది. దీనినే, 'కోయంబత్తూరు తెంపు' అని కూడ వ్యవహరిస్తారు. ఈ ఖాళీ వలన కర్ణాటక నుండి మలబారు ప్రవేశమేర్పడినది. కన్యాకుమారి వద్ద పశ్చిమ కనుమల అంతాన్ని చూడవచ్చు.

### 3.2.5 సముద్ర తీర ప్రాంతం

దక్కన్ పీఠభూమికిరువైపుల సముద్ర తీర మైదానముంది. దమన్ నుండి దక్షిణంగా త్రివేండ్రం వరకు పశ్చిమ తీరమంతయు ఆకారమున ఉబ్బి యుండుట వలన, శీతోష్ణ స్థితి యందు ఏకత్వము పొందియున్నది. ఉత్తరముననున్న సగభాగం మలబార్ తీరమనియు, దక్షిణాన వున్న సగ భాగం మలబార్ తీరమనియు అందురు. 20 నుండి 50 మైళ్ల వరకు వెడల్పులో ఛేదించుచు పరచుకొనియున్న భూభాగం. కొంకణ్ సముద్రంలోనికి చొచ్చుకొనిపోయిన నిటమైన ఎత్తైన కొండల నడుమ కనబడును. ఎన్నో కొండ వాగులు ఈ ప్రాంతంపై వేగంగా ప్రవహిస్తాయి. అయితే అవి త్వరగా ఇంకిపోతాయి. కాని, యి వరదల వల్ల సముద్రపు ఆటుపోటు వలన ఉప్పుటేర్లు ఆకారము దాల్చి వర్తక వ్యాపారులకెంతో విలువగు రహదారులుగ ఉపయుక్తమగుచున్నవి. పశ్చిమ ముఖముగ ప్రవహించు ఏరులు దక్షిణ భాగాన చాల పెద్దవి యగుట కలదు. వానిలో నొకటియగు శారావతి నది ఒక పర్వతశృంగంపై నుండి క్రిందికి దుమికి ప్రవహించేది. ఈ జలపాతమునే గెర్సొప్పా జలపాతమందురు. మలబారు తీరప్రాంతం కొంకణ్ ప్రాంతం కంటే ఎక్కువ వెడల్పు కలది. ఉప్పుటేరులు, సముద్రపు కాలువలు, మనోహరమైన ప్రకృతి దృశ్యములను కలుగజేయుటయే గాక రాకపోకలకు సుగమం చేస్తున్నది. కతియవార్ నుండి కన్యాకుమారి అగ్రం వరకు గల తీరప్రాంతం సారవంతమైన క్షేత్రము అగుటవలననే అచ్చటి ప్రజలు సిరిసంపదలతో తులతూగుటకు సాధ్యపడింది.

## 3.3 భారత చరిత్రపై భౌగోళికాంశాల ప్రభావం:

ఎన్నో ఇతర దేశాల వలె భారతదేశచరిత్ర కూడ భౌగోళికాంశాల ప్రభావానికి లోనైంది. అత్యున్నతమైన పర్వతశ్రేణులు, ఎత్తైన పీఠభూములు, సువిశాలమైన మైదానాలు, పెద్ద నదులు, ఎడారి ప్రదేశాలు, సారవంతమయిన లోయలు, దట్టమగు అడవులు — అన్నిటితో విరాజిల్లు భూభాగం భారతదేశం. భరింపరాని తాపం నుండి ఎముకలు కొరుకు చలి వరకు గల అన్నిరకాల శీతోష్ణస్థితులు దేశంలో వివిధ ప్రాంతాల్లో వున్నాయి. పర్వతాలు, నదుల వల్ల ఏర్పడిన అడ్డంకులు దేశంలో కొంతవరకు ప్రాంతీయ అభిమానానికి కారణమయినాయి. కాని, దేశాని కంతటికీ సహజమయిన, ప్రకృతిసిద్ధమయిన సరిహద్దులు వుండడం వల్ల మత, సాంఘిక, సాంస్కృతిక లక్ష్యాలు, ఆదర్శాలు, దేశమంతటికీ సమానం కావడం వల్ల దేశంలోని ప్రజలందరిలో ఒకే దేశానికి చెందినవారమనే భావంకూడా వుండింది. చాలాకాలం వరకూ, ఉత్తర హిందుస్థాన్, దక్కన్ పీఠభూమి, దక్షిణ ద్వీపకల్పపు తూర్పు, దక్షిణ మైదానాలు ప్రత్యేక విభాగాలుగా వున్నాయి. వాటిలో ఒక్కొక్క ప్రాంతంలో, రాజకీయ ఐక్యతకు జరిగిన కృషి చాలావరకు ఫలించింది. కానీ, అన్ని ప్రాంతాలలో రాజకీయ ఐక్యత చాలా అరుదుగా ఏర్పడింది. మౌర్యుల, శాతవాహనుల, గుప్తులకాలంలో దేశంలోని మూడు విభాగాల్లో రాజకీయ ఐక్యత వుండింది. కానీ ఆ ఐక్యత ప్రాచీనకాలంలో వారి కాలానికి మాత్రమే పరిమితిమయింది.

BRAOU

### 3.3.1 హిమాలయాల ప్రభావం

భారతదేశంలోనికి ఉత్తరము నుండి ఎవరు చొచ్చుకొనివచ్చుటకు వీలు లేకుండ హిమాలయ పర్వతములు అడ్డగోడగా ఉన్నాయి. మానవులు కానీ, జంతువులు కానీ, నిలువ శక్యంకాని దారుణమైన వాతావరణ పరిస్థితులున్న టిబెట్ ప్రాంతం, దాన్ని అనుకొని ఉన్న విస్తృతమైన గోబీఎడారికూడా, మనదేశానికి రక్షణ కల్పిస్తున్నాయి. ఏ ఇతర దేశానికీ లభ్యం కాని ప్రయోజనమిది. ఈ పర్వత శ్రేణి వలన భారతదేశానికెంతో మేలు చేకూరింది. ప్రశస్తిగన్న గంగ, యమున, సింధు, బ్రహ్మపుత్ర నదులకు ఈ పర్వతాలే జన్మ స్థానాలు. తమ మంచు బయళ్ళతో ఆ నదులను పుష్కలమగు జలాలలో నిరంతరం నింపుచు, హిందూస్థాన్ మైదానాలను సారవంతం చేస్తున్నాయి హిమాలయాలు. హిందుస్థాన్ ప్రజల ఐశ్వర్యమే దేశానికి బయటనున్న రాజులను ఓర్వలేని వారిగచేసి, అత్యాశ కల్పించి వాయువ్య దిశలోని హిందూ కుష్ పర్వతాలలోని కైబరు కనుమ మున్నగు మార్గాల ద్వారా మన దేశంపై దాడులు సాగించుటకు కారణమైంది. హిందువులు ధనవంతులగుటవల్లను, తమ భద్రతకెట్టి ప్రమాదంలేదను ధీమా వల్ల సుఖ జీవనానికలవాటుపడిరి. శత్రువులు తమ ముందు ప్రత్యక్షమగుటతో ఉక్కిరిబిక్కిరై వారి దాడిని తట్టుకోలేక లొంగిపోయిరి. పంజాబులోని పానిపట్టు , హిందూ రాజుల స్వాతంత్ర్యం, అధికార సమాధైనది. హిందువులకు హిమాలయాలతో ప్రపంచం అంతరించింది. ఆ పర్వతం అవతల ఏమున్నదో తనకవసరము లేని నిగూఢ విషయం అనుకున్నాడు భారతీయుడు. ఇరుగుపొరుగు దేశాలందు వాని వ్యవహారాల యందిట్టి ఉదాసీనభావము వానితో సన్నిహిత సంబంధాలు కుదుర్చు కోకపోవటం వలన మన దేశం అప్పుడప్పుడు విపత్తులపాలు కావలసివచ్చింది. ఇట్లుగాక, చైనా, పర్షియా దేశాలు ఏకాంతవాసతత్వం విడనాడి, విశాలమైన ప్రపంచ దృక్పథం పెంపొందించుకొని, ఇరుగు పొరుగు వారితో సంబంధాలనేర్పరచుకొనిరి. విజ్ఞాన శాస్త్రమెంతో పురోభివృద్ధి సాధించి, విమానబలం విస్తారంగా పెరిగి అనేక మార్పులు వచ్చిన ఆధునిక పరిస్థితులలో హిమాలయాలు ప్రసాదించిన అభయం ప్రశ్నార్థకంగా మిగులును. కాని ఏ ప్రాంతంలో నివసించిన హిందువైనను హిమాలయాల మనోహరత్వమునకు మంత్రముగ్ధుడు కావలసిందే. అతనికి అవి దేవతల నివాస స్థలాలు. కైలాస శిఖరం అమరనాథ్ (కాశ్మీర్), జ్వాలాముఖి, హరిద్వార్, కేదారనాథ్, బదరినాథ్, పశుపతినాథ్ (నేపాల్), మానససరోవరం (టిబెట్) మున్నగు పవిత్ర క్షేత్రాలెన్నెన్నో హిమాలయాలలో వెలిసినాయి. యాత్రికులు, బాటసారులు, వర్తకులు ఎన్నో కష్టాలను, అపదలను అధిగమించి కాలిబాటలు, కొండ కనుమల ద్వారా ప్రయాణం చేసేవారు. దీనివలన భారతదేశంలోని ప్రజలందరికి ఒకే విధమగు మతపరమగు ఆకాంక్ష ఉండేదని చెప్పవచ్చు.

ఏది ఎట్లున్నను, ఈ మూడు విభాగాలు తమ తమ ప్రత్యేక లక్షణాలను బహిర్గతం చేస్తున్నాయి. ఆర్యుల భాష, వారి సంస్కృతి, గంగా, సింధు మైదానం ప్రాంతాలపై ఉధృతంగ ప్రసరించి, తత్పూర్వం అమలులో ఉన్న విధానాలను తుడిచిపెట్టినవి. దక్కన్ పీఠభూమిలోను, దక్షిణ భారత ద్వీపకల్పమంతటిలో మాత్రము, ఆర్యేతర భావలు, ఆచారాలు, వ్యవహారాలు ప్రబలంగా వ్యాపించాయి.

### 3.3.2 మైదానాల ప్రభావం

ఈ మూడు ముఖ్య విభాగాలలో కూడ ప్రకృతి కల్పించిన అవరోధాల వలన కొన్ని అంతర్భాగాలు ఏర్పడినాయి. రాజస్థాన్ ఎడారి, సింధు మైదాన ప్రాంతానికి, గంగా మైదాన ప్రాంతానికి మధ్య నుండి, వానిని వేరు వేరు రాష్ట్రాలుగ విభజించింది. అందుచేత, పంజాబు ద్వారా దండెత్తు విరోధులను ఈ రెండు ప్రాంతాలు కలసికట్టుగా నిరోధించు అవకాశం మృగ్యమయింది పోనీ, యీ ఎడారి వారి దూకుడు నాపగల్గిందా అంటె అదియూ లేదు. ఎడారిని వదలి దానికి ఉత్తరాన ఒక మార్గం ద్వారా వారు ప్రవేశింపగల్గినారు, కాని ఎడారులలో నివసించు ప్రజలు వారి జీవితంలో అనుభవించు కష్టాల మూలంగా, ఒక విధమైన స్వతంత్రాభావాన్ని, చేవగలిగిన వ్యక్తిత్వాన్ని పొందగలిగినారు. ఢిల్లీ సామ్రాజ్య చక్రవర్తుల నెదుర్కొనుటలో ఈ ఎడారులు కొండలు, అడవులు నిరులగు రాజపుత్రులకు మహారాష్ట్రులకు ఎంతో సహాయపడినాయి. ఈ విధంగానే, తమకొక ప్రత్యేక వ్యక్తిత్వంను దృఢంగా స్థాపించుకొన్న భూభాగాలు పంజాబు, సింధు, ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్, గుజరాత్ మైదానాలు, మాళ్వా పీఠభూమి, బుందేల్ ఖండ్, ఛోటా నాగపూర్ పర్వత ప్రాంతాలు మున్నగునవి, దక్కన్‌లో ఏర్పడిన అంతర్విభాగాలు కూడ ఇటువంటివే. అవి కూడ పర్వతాలు, నదులు మున్నగు ప్రకృతి సంబంధమైన సరిహద్దులతో ఏర్పడినవే కదా. రాజ్యాలు, రాజవంశాలలో ఎన్ని మార్పులు సంభవించినా ఈ ఏర్పాటు ధోరణి సడలలేదు. సామ్రాజ్యాలు ప్రజ్వలించినవి, పతనం చెందినవి. కోసల, మగధ, వంగ, అవంతి మున్నగు రాజ్యాలు ఉత్తరాన, కళింగ, ఆంధ్ర, కర్ణాటక, చాళుక్య, చోళ, పాండ్య మున్నగు రాజ్యాలు దక్షిణాన అంతరించాయి. కాని, యీ రాజ్యాల ప్రభావం నశించలేదు.

B R A O U

భారతదేశం పుష్కలమైన వనరులు కల విశాలమైన ప్రదేశం. తమ రాజ్య విస్తరణకు దండయాత్రలు చేయవలెనన్న అత్యాశపరులగు రాజులకు వారి మితిమీరిన అధికార దాహం తీర్చుకొనుటకు కావలసినంత నేల, ధనం భారతదేశంలోనే ఉండింది. వారి శౌర్య ప్రతాపాలను ప్రకటించుకొనుటకు పర దేశాలకు పోవలసిన అవసరం లేదు. అందు వల్లనే మాతృదేశాన్ని విడిచి గుంపులు గుంపులుగా వలసవెళ్ళే అవసరం కూడా కలుగలేదు. దాడి చేయడం ద్వారా గాని, యుక్తితో గాని, ఒక ఉద్యమం సమర్థవంతంగ నడిపి గాని, అన్య దేశాక్రమణ చేయవలెననే తలంపు మనవారికెన్నడు రాలేదు.

### 3.3.3 సముద్ర తీర ప్రభావం

తాము నివసించు ప్రాంతంలోని భౌగోళిక లక్షణాలు తమ అలవాట్లను ప్రభావితం చేయుననే విషయం గమనించదగింది. సారవంతమైన ప్రదేశాలలో నివసించే వారు తమ కోరికలను సులభంగా తీర్చుకోగలరు. కనుక వారికి కళలను గాని, సాహిత్యాన్ని గాని, అభ్యసించుటకు వీలు కలుగును. కావున, ఆ ప్రాంతాలు నాగరికత, సంస్కృతిని పెంపొందించు కేంద్రాలను కలిగి యుండును. ప్రకృతి ప్రసాదించిన యీ కానుకలే దృఢ సాహసాన్ని, ప్రకృతి రహస్యాల శోధించు శాస్త్ర దృష్టిని పెంపొందించుటకు అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. మన దేశానికి గల విస్తృత సముద్రతీరం, వాణిజ్య, వ్యాపారాభివృద్ధికి దోహదం చేసింది. ప్రాచీనకాలం నుండి భారతీయులు ఓడలపై తూర్పు, పడమరలకు సముద్రయానం చేశారు. వారి సాహస కృత్యాలే వారినెన్నో దూర దేశాలకు తీసుకువెళ్ళాయి. దక్షిణ భారతదేశంలో నీలగిరి, కార్డమమ్ కొండలకు మధ్యనున్న ప్రాంతం మీదుగ, తూర్పు తీర ప్రాంతాలతో రాకపోకలు సులభమగుటవలన, పశ్చిమ తీరంలో రేవు పట్టణాలేర్పడినాయి. తూర్పుతీరాన నదులు, దేశంలోపలి ప్రాంతంలో రాకపోకలు కల్పించడం వల్ల తూర్పుతీరంలో నదీముఖ పాంతాలల్లో రేవుపట్టణాలు ఏర్పడినాయి. భారతీయ సముద్రయానాలు శాంతియుతంగా వుండేవి. వాణిజ్య, వ్యాపారాల ప్రేరణ వల్లనే, భారతీయుల నావికులు దూరదేశాలకు ఓడలలో ప్రయాణం చేసి, ఇండో చైనా, ఇండోనేషియా, మలయా, సయామ్ వంటి దూర ప్రాచ్య ప్రాంతాలలో వర్తక కేంద్రాలనేర్పరచుకొన్నారు. అన్య దేశాలలో నెమ్మదిగా ఇట్టి స్థిర నివాసాలు నెలకొల్పుట, కేవలం వాణిజ్యపరమైన కార్యమే గాని, ఆర్థికపరమైన దోపిడి, రాజకీయ దురుద్దేశం గాని దానిలో ఇమిడియుండలేదు. ఇతర దేశాలపై భారతీయ సంస్కృతి చూపిన విజయయాత్రలో, ఈ స్థిర నివాసాలు మైలు రాళ్ళు. అన్య దేశాలలో తమ రాజకీయాధిపత్యం పెంపొందించుకొనుటకు, చోళులు ఓడలలో సముద్రయానం చేయుట, యుద్ధం చేయడం అనే విషయాలు, పైన ఉదహరించిన సాంప్రదాయానికి గల ఒకే ఒక మినహాయింపు. సముద్రం అవిభాజ్యం; నావికా బలం సర్వవ్యాప్తం అనే విషయం, ఈ సందర్భంలో గమనించాలి. బ్రిటిష్ వారికి శక్తివంతమైన నౌకాదళం ఉండటంవల్లనే వారు మనదేశంపై తమ ఆధిపత్యాన్ని నెలకొల్పగలిగారు.

### 3.3.4 శీతోష్ణస్థితి ప్రభావం:

ప్రజలపై శీతోష్ణస్థితి ప్రభావం అధికంగా వుంటుంది ఉష్ణమధికంగా వుండు వాతావరణం, అక్కడి ప్రజలను దుర్బలపరచు లక్షణం గలదై, వారిని సుఖజీవన ప్రియులుగా చేయును. అందువలనే, మైదానాలలో నివసించు ప్రజలు, బయటి నుండి వచ్చు శత్రువులనెదుర్కొనలేకపోయిరి. కాని, పర్వత ప్రాంతాలలో, ఎడారులలో, అడవులలో నివసించి ప్రజలు తమ బ్రతుకు తెరువు కొరకు, అననుకూలమైన ప్రకృతితో నిత్య పోరాటం సాగించవలసి యుండుటచే, శక్తి, సాహసం పెంపొందించుకొందరు రాజపుత్రులు, మహారాష్ట్రులు, శిక్కులు, శౌర్య పరాక్రమాలతో రాణించిరి. విదేశీ దండయాత్రికుల ముందు భారతీయ అశక్తతకు, ఓటమికి గల బాధ్యతను శీతోష్ణస్థితులకు అంటగట్టుట సమంజసం కాదు. భారతీయుల ఓటమికి శారీరక దౌర్బల్యం, అనైక్యత కూడ కారణాలే. బయట ప్రపంచంను గూర్చి, రాజకీయ శక్తుల ఆవిర్భావం, విజృంభణ గూర్చి, నూతన ఆయుధాల గూర్చి, భిన్నమైన వ్యూహాలననుసరించుట గూర్చి తెలియకపోవుటయే, మన ఓటమికి గల కారణం. ఏ ప్రకృతి అవరోధాలు, బయటి ప్రపంచంతో సంబంధం లేకుండ చేసినవో, అవే మనపై దండెత్తు వారిని నిరోధించలేకపోయినవి. పైనుండి వచ్చి, మన దేశాన్ని జయించి స్థిరపడిన విజేతలు కూడ, ఇచ్చటి సంకుచిత భావాలను తమలో ఇముడ్చుకొని, దానికి బలియైపోయిరి. విశాల దృక్పథం, బయటి ప్రపంచంను గూర్చిన అవగాహన, ఎట్టి అవాంతరాలనైనా ఎదుర్కొనుటకు తగిన సంసిద్ధత, దేశాన్ని, దేశ ప్రయోజనాలను, సంరక్షించుటకు కావలసిన ముఖ్య అవసరాలని గ్రహించాలి.

BRAOU

## I. మీ అవగాహన పరీక్షించుకోండి

1) భారతదేశ చరిత్రను హిమాలయ పర్వతాలు ఎలా **ప్రభావితం చేశాయి?**

2) సముద్ర తీరం భారతదేశ చరిత్రను **ఎట్లు ప్రభావితం** చేసింది?

3) మన దేశ చరిత్రను వాతావరణం ఎట్లు ప్రభావితం చేసింది?

BRAOU

## 3.4 సంగ్రహంగా

ఈ పాఠంలో ఈ క్రింది విషయాల గురించి వివరించడానికి ప్రయత్నం జరిగింది.

1) భారతదేశ భౌగోళికాంశాలు

2) భారతదేశ చరిత్రపై భౌగోళికాంశాల ప్రభావం

## 3.5 మీ అవగాహన అంచనా వేసుకోండి: జవాబులు

I (1) గతంలో, హిమాలయ పర్వతాలు, పెట్టని కోట వలే, దేశాన్ని ఉత్తర ప్రాంతం నుండి జరిగిన దాడుల నుండి కాపాడాయి. దేశంలోని అనేక నదులకు మూలం హిమాలయాలు. దేశాన్ని ఉత్తర ప్రాంతం నుండి వచ్చే విపరీతమయిన చలి గాలుల నుండి కూడా హిమాలయ పర్వతాలు కాపాడాయి.

(2) దేశంలోని చాలా మంది ప్రజలకు సముద్ర తీరం చాలా దూరం. అందువల్ల మన దేశం సముద్రాల మీద ఆధిపత్యం సాధించలేకపోయింది. సముద్రం మీద మన బలహీనత వలన, బ్రిటిష్ నౌకాదళ ఆధిపత్యం వల్ల, బ్రిటిష్ వారు మన దేశాన్ని సులభంగా ఆక్రమించుకోగలిగారు.

(3) విదేశీయుల చేతుల్లో మనం ఓడిపోవడానికి మన వాతావరణం కారణమని కొంత మంది అభిప్రాయం. మన దేశంలోని ఎండలు, మనల్ని సోమరిపోతులుగాను శక్తిహీనులుగాను తయారు చేస్తున్నాయని వారి అభిప్రాయం. ఈ అభిప్రాయం పూర్తిగా నిజం కాకపోయినప్పటికీ మన వైఫల్యాలకు, బలహీనతకు, మన వాతావరణం కొంత వరకూ కారణమయింది.

## 3.6 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో సమాధానాన్ని రాయండి.**

1. భారతదేశ భౌతిక లక్షణాలను విశదీకరించుము.
2. భారతదేశ చరిత్రపై భౌగోళిక పరిస్థితుల ప్రభావాన్ని వివరించండి
3. భారతదేశ చరిత్రను దృష్టిలోనుంచుకొని "భిన్నత్వంలో ఏకత్వం" అను అంశాన్ని విశదీకరించుము.

**II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయుము.**

1. దేశ చరిత్రలో హిమాలయ పర్వతాల పాత్ర ఎట్టిది?
2. భారతదేశ చరిత్రలలో గంగా మైదానం ప్రాముఖ్యత తెలుపుము.
3. దక్షిణ భారతదేశ చరిత్రలో తూర్పు మరియు పశ్చిమ కనుమలెట్లు ప్రాముఖ్యత వహించాయి.
4. భారతదేశ తీర ప్రాంతాన్ని వర్ణించండి.

BRAOU

## 3.7 ఉపయుక్త గ్రంథాలు


1. Majumdar R.C. &.Pusalkar A.D (eds) : *The Vedic Age, Bharatiya Vidya Bhavan Series, Volume I*
2. Majumdar R.C, Raychaudhari H.C & Datta K.K. : *An Advanced History of India*
3. Neelakanta Sastri K.A. : *A History of South India*
4. Neelakanta Sastri K.A. : *History of India, volume II*
5. Panikkar K.M. : *Geographical Factors in Indian History*
6. Sathianatha Aiyar R. : *History of India, Volume I*
7. వారణాశి యశోదాదేవి, బి.యస్.యల్.హనుమంతరావ్ : భారతదేశ చరిత్ర-సంస్కృతి, ప్రథమ భాగం, తెలుగు అకాడమీ ప్రచురణ




– సి. సోమసుందరరావు.

# భాగం - 4 పురావస్తు, సాహిత్య ఆధారాలు

విషయక్రమం


4.0 లక్ష్యాలు

4.1 పరిచయం

4.2 పురావస్తు ఆధారాలు

4.2.1 త్రవ్వకాలల్లో దొరికిన ఆధారాలు, కట్టడాలు

4.2.2 నాణేలు

4.2.3 శాసనాలు

4.3 వాఙ్మయాధారాలు

4.3.1 దేశీయ వాఙ్మయం

4.3.2 విదేశీ వాఙ్మయం

4.4 సంగ్రహంగా

4.5 మీ అవగాహన అంచనా వేసుకోండి: జవాబులు

4.6 పరీక్ష నమూనా ప్రశ్నలు

4.7 ఉపయుక్త గ్రంథాలు


## 4.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోవాలి

1) చరిత్ర ఆధారాలు అనగా ఏమి?

2) భారతదేశ చరిత్రకు పురావస్తు, సాహిత్య ఆధారాలు

BRAOU

## 4.1 పరిచయం

చరిత్ర రాయడానికి ఉపయోగపడే సామగ్రిని చరిత్రాధారాలు అంటారు. భారతదేశ చరిత్ర రాయడానికి విరివిగా పురావస్తు, సాహిత్య ఆధారాలున్నాయి. సాధన సామగ్రి చాలా ఉండడం వలన, క్రీ.శ. 1526 వరకు భారతదేశ చరిత్ర పునర్నిర్మాణం చేయుట సులభసాధ్యమైంది. ఆ ఆధారాలను రెండు విధాలుగ విభజించవచ్చు. అవి పురావస్తు సంచయం, వాఙ్మయం. పురావస్తు ఆధారాలను శిథిలాల పరిశోధనలు, కట్టడాలు, నాణేలు, శాసనాలుగాను, వాఙ్మయాధారాలను దేశీయ, విదేశీ వాఙ్మయాల కిందను పునర్విభజింపవచ్చు.

## 4.2 పురావస్తు ఆధారాలు.

### 4.2.1 త్రవ్వకాలల్లో దొరికిన ఆధారాలు, కట్టడాలు

పురాతత్వ శాస్త్రజ్ఞులు ప్రధానంగా లిపి తెలియుటకు ముందు మానవుని విషయకంగా గల సామాగ్రిని వెలికితెచ్చుటకు నిమగ్నులగుదురు. మానవుడు చేసిన పరికరాలు, అతని ఆహారపుటలవాట్లను, పరిసరాలను అధ్యయనం చేస్తారు. ప్రాచీన శిలాయుగం, మధ్య శిలా యుగం, నవీన శిలా యుగం, ఒకదాని తరువాత

ఒకటి ఏర్పడిన సంస్కృతులు; అవి కాలానుగుణంగా వచ్చిన మార్పులకు ప్రతిగా మానవుడు తన పరికరాలలో ప్రవేశపెట్టిన నూతన పద్ధతులను సూచిస్తాయి.

భారతదేశంలోని వివిధ పురావస్తు స్థలాల వద్ద జరిపిన త్రవ్వకాలలో పురాచారిత్రక, ప్రాచీన చారిత్రక వస్తు సంచయం బయలుపడింది. ఇప్పటి పాకిస్తాన్‌లోని మొహెంజోదారో, హరప్పాల వద్ద, గుజరాత్‌లోని లోథాల్ వద్ద, రాజస్థాన్‌లోని కాలీబంగన్ వద్ద జరిపిన శిథిలాల పరిశోధనలు, ఆర్యులకు పూర్వులైన వారి సంస్కృతిని బహిర్గతం చేసాయి. వైదిక వాఙ్మయం ద్వారా తెలిసిన ఆర్యుల సంస్కృతి, పురావస్తు విషయకంగా, సింధు లోయ కాలం నాటి మృణ్మయ పాత్రలకు తరువాత వచ్చే 'పెయింటెడ్ గ్రేవేర్'తో ముడిపడి వుంది. తక్షశిల వద్ద జరిపిన త్రవ్వకాలు వీధులు, చక్కని గృహాలతో నిండిన్న నగర స్వరూపాన్ని తెలియజేస్తాయి. ఈ త్రవ్వకాలు పార్థియన్ల తరువాత కుషాణులు యీ ప్రాంతాన్ని ఆక్రమించినట్లు సూచిస్తాయి.

దక్షిణ భారతదేశంలో రాక్షసగుళ్ల వద్ద (మెగాలిథ్స్) త్రవ్వకాలు జరిపారు. రాక్షసగుళ్ల సంస్కృతిని తెలిపే వాటిలో, అతి ముఖ్యమైన స్థలం కర్ణాటక రాష్ట్రం, చిత్రదుర్గ జిల్లాలోని బ్రహ్మగిరి. పాండిచేరీ వద్దనున్న అరికమేడు వద్ద రోమన్ నాణేలు, మృణ్మయ పాత్రలు దొరికాయి; యిది రోమన్ల వర్తక, వ్యాపార స్థావరంగా ఉండవచ్చునని నమ్ముతున్నారు. శిథిల పరిశోధనల వలన తెలిసిన మరియొక స్థలము కావేరిపట్టణం. దీనివద్ద రోమన్ మృణ్మయ పాత్రలు వెలికితీయబడ్డాయి. సంగం వాఙ్మయం ద్వారా తెలియవచ్చు దక్షిణ భారత, రోమన్ వాణిజ్యము దీనివల్ల ధృవపడుతోంది. త్రవ్వకాలలో బయల్పడిన సాంచీ, సారనాథ్, నలందా వంటి బౌద్ధ కట్టడాలు ఎన్నో ఉన్నాయి. శిథిల పరిశోధనల వల్లనే, ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి, నాగార్జునకొండ వంటి బౌద్ధ స్థలాలు శాసన, శిల్ప సంపదలతో వెలుగులోనికి వచ్చాయి.

త్రవ్వకాల ద్వారా బయల్పడిన కట్టడాలే గాక, ఇతర అనేక పురాతన కట్టడాలలో కొన్ని మంచిస్థితిలోను మరికొన్ని శిథిలావస్థలో వున్నాయి. విభిన్న ప్రాంతాల, కాలాలలోని వాస్తు, శిల్ప కళలు, ఆయా ప్రాంతాలు, కాలాల నాటి వాస్తు, శిల్పకళాకారుల నైపుణ్యాన్ని చాటి చెప్తున్నాయి. పరిశోధకులు విభిన్న వాస్తు, కళారీతులను, వాటిని పోషించిన రాజ వంశాల పేరున (అంటే పల్లవ వాస్తుకళ, చాళుక్య వాస్తుకళ), ప్రాంతం పేరున (అంటే ఒరిస్సా వాస్తుకళారీతి) విభజించారు. ప్రపంచ విఖ్యాతిగాంచిన అజంతా-ఎల్లోరా గుహల సముదాయానికి బౌద్ధ, జైన, హైందవ మతాలతో సంబంధం వుంది. శిల్ప కళలో మతపరమైన సన్నివేశాలే కాకుండ, సమకాలీన సాంఘిక జీవనాన్ని ప్రతిబింబించేవి కూడ చిత్రించేవారు.

### 4.2.2 నాణేలు:

భారతదేశంలో నాణేలు క్రీ.పూ. 6. 5. శతాబ్దాల నుండ జారీ చేయబడినాయి. వాటిని అనాడు వినిమయ సాధనాలుగా ఉద్దేశించినా, చరిత్ర పునర్నిర్మాణానికి వాటి ఉపయోగం చాల ఉంది.

భారతదేశ నాణేలలో, ఇండో-గ్రీక్, రాజుల నాణేలు వారి రాజకీయ చరిత్ర రచనకు వీలు కల్పిస్తున్నాయి. వారి నాణేల వల్లనే, చాలా మంది రాజుల పేర్లు నిర్ధారింపబడుతున్నాయి. కుషాణుల నాణేలు ఆ రాజులకు వివిధ మతాలపై గల ఆదరాభిమానాలను చూపుతాయి. వారి నాణేలపై చిత్రింపబడిన గ్రీక్, ఇరానియన్, హైందవ, బౌద్ధ మత దైవాల వారి మత సామరస్యాన్ని తెలియజేస్తాయి. వారి నాణేల తులామానం, రోమన్ నాణేల మానంతో సరిపడుతోంది; దీనివల్ల వీరికి రోమన్ సామ్రాజ్యంతో గల వాణిజ్య సంబంధం తెలియవస్తుంది. విదేశీ వ్యవహారాలలో యివి వినిమయ సాధనంగా అంగీకరింపబడుటకు రోమన్ బంగారు నాణేల తులామానాన్ని వీరు అనుకరించి ఉంటారు. బంగారు నాణేలు విస్తారంగా జారీ చేయుట ఆనాటి సంపన్నతను వెల్లడిస్తుంది. క్రీ.శ. 1, 2వ శతాబ్దాలలో పాలించిన రోమన్ చక్రవర్తుల నాణేలు దక్షిణ భారతంలోని వివిధ ప్రాంతాలలో దొరికాయి. విదేశీ వాఙ్మయం నుండి తెలియుచున్న రోమన్, దక్షిణ భారత వర్తకాన్ని యివి ధృవపరచినవి.

గుప్తుల నాణేలలో ఆరాజుల వినోదాల చిత్రణ (అనగా రాజు సింహాన్ని చంపుతున్న ప్రతిమ: రాజు పులిని చంపుతున్న ప్రతిమ: రాజు ఏనుగుపై సవారి చేయుచున్న ప్రతిమ) ముఖ్యంగా కనబడుతుంది. సముద్రగుప్తుడు వీణ మీటుచున్నట్లు చిత్రింపబడటంతో, తన అలహాబాద్ స్తంభశాసనంలో అతడు సంగీతశాస్త్ర ప్రవీణుడని చెప్పిన విషయం రూఢి అవుతోంది. మొదటి కుమారగుప్తుడు నాణేలను మయూర ప్రతిమలతో జారీ చేశాడు. అతనికి కుమారుడు లేక కార్తికేయుడను దైవము పేరు గలదు. కార్తికేయుని వాహనం మయూరం.

BRAOU

అందుచేత అతడు ఆ దేవుని వాహనాన్ని తన నాణేలపై ముద్రించి, తనకు ఆ దేవునిపై గల భక్తి ప్రపత్తులను చాటుకొన్నాడు.

ముస్లిం నాణేలు వారి చరిత్ర రచనకు అంత ఎక్కువగ ఉపకరించవు: సుల్తాన్‌ల కాలం నాటి చరిత్రను, దానిలోని వివిధ రాజవంశాల చరిత్రను వెల్లడించే పారశీక గ్రంథాలు, పుష్కలంగా ఉన్నాయి. అయినా, నాణేలు ఆయా సుల్తాన్‌ల పేర్లను, నాణేలను జారీ చేసిన హిజ్రాశకం తేదీని, అది ఏ టంకశాలలో ముద్రింపబడినదీ తెలియజేస్తాయి.

### 4.2.3 శాసనాలు

శాసనాలు సాధారణంగా శిలలపైనా, రాగి రేకుల మీద రాయబడ్డాయి. ఒక స్తూపాన్నో, దేవాలయాన్నో, కట్టినట్లు చెప్పటానికి యిదివరకే వున్న మతపరమైన సంస్థలకు చేర్పులు చేయుట గాని, వాటికి భూదానాది విరాళాలిచ్చుట గాని, తెలియజేయడమే పెక్కు శాసనాల ఉద్దేశ్యం. శాసనాలలో తెలియజేయబడిన, దానం చేసిన వారి పేరు, దాని ప్రతి గ్రహీతల పేర్లు, దానకాలం, గ్రామదానం మొదలైన అంశాలను బట్టి, సమకాలీన రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక జీవనాన్ని పునర్నిర్మాణం చేయగలిగారు.

భారతదేశంలోని ప్రప్రథమ లిపి సింధు నాగరికత కాలంనాటిది. సింధు ముద్రలపై చిన్న చిన్న శాసనాలు ఉన్నాయి. ఈ లిపి సంతృప్తికరంగా అర్థమగునట్లు యింత వరకు చదువబడలేదు; అందుచేత శాసనాలలోని భావ వివిధ రకాలుగా అనిపిస్తుంది. శాసనాలు క్రమంగా రావడం అశోకుని కాలం నుండే మొదలైంది. అశోకుడు, భారత దేశానికంతా బ్రాహ్మి లిపిని, వాయవ్య భారతానికి మాత్రం ఖరోష్ఠీ లిపిని వాడాడు. బ్రాహ్మీలిపి విభిన్న భారతీయ లిపులకు మూలం. క్రీ.శ. 4వ శతాబ్ది నాటికి, బ్రాహ్మీలిపి ఉత్తర భారతంలో 'నాగరిలిపి'గానూ, ఆంధ్ర, కన్నడ ప్రాంతాలలో తెలుగు-కన్నడ లిపిగానూ మార్పు చెందింది. క్రీ.శ. 7వ శతాబ్దికి, బాగా దక్షిణ ప్రాంతంలోని బ్రాహ్మి లిపి తమిళ 'గ్రంథ లిపి'గా పరిణతి చెందింది.

చాల రాజ వంశాల రాజకీయ చరిత్ర రచనకు శాసనాలే ముఖ్య ఆధారాలు. ఉదాహరణకు, అశోకుని కళింగ దండయాత్ర, దాని ఫలితాలు అశోకుని శాసనాలలో వివరింపబడ్డాయి. శాసనాలలో సూచింపబడిన ప్రదేశాలను బట్టి, ఆయా శాసనాలు ఏ ప్రాంతంలో లభ్యమైనవను దానిని బట్టి, అశోకుని సామ్రాజ్య విస్తీర్ణం నిర్ణయింపబడుతుంది.

పురాణాలలో ఆంధ్ర రాజుల జాబితా, వారి రాజ్య కాలం వ్రాయబడినా, శాతవాహనుల చరిత్ర వారి శాసనాల ద్వారానే తెలుస్తోంది. గౌతమీపుత్ర శాతకర్ణి విజయాలు, అతని కుమారుని 19వ సంవత్సర పరిపాలనా కాలంలో జారీ చేయబడిన నాసిక్ శాసనములో వివరింపబడ్డాయి. అందులో అతడు క్షహరాతులను ఓడించినట్లు, 10 ప్రాంతాలకు రాజని ప్రస్తుతింపబడినాడు.

BRAOU

సముద్రగుప్తుని అలహాబాదు శాసనం అతడు ఓడించిన రాజుల పేర్ల జాబితా, ఆక్రమించిన ప్రదేశాలను తెలియజేయడంతో దానికి ప్రాచుర్యం కలిగింది. ఈ శాసనంలో, అతని రెండు ఉత్తరదేశ దిగ్విజయాలు, దక్షిణ దిగ్విజయం, గణతంత్ర రాజ్యాలు, సరిహద్దు రాజులు తన ఆధిపత్యాన్ని గుర్తించిన వివరాలు తెలుపుతుంది. దక్షిణ భారత దిగ్విజయ యాత్రలో చెప్పబడిన ప్రదేశాల వలన, ఆ ప్రాంతంలో రాజకీయ ఐక్యత లోపించి చిన్న చిన్న రాజ్యాలుగా ఉన్నట్లు తెలుస్తుంది.

దక్కన్ ప్రధాన శాసనాలలో ఒకటి, రెండవ పులకేశి అయిహోల్ శాసనం. ఇది ఈ రాజు వంశంలోని పూర్వీకుల గూర్చియే గాక, ఇతనితో సహా వారి విజయపరంపరను కూడ పేర్కొన్నది. అతని రాజ్య కాలాంతానికి కొద్ది సంవత్సరాల ముందు, అనగా క్రీ.శ. 634లో యీ శాసనం జారీ చేయబడినదగుటచే, యీ శాసనం అతని విజయాల నన్నింటినీ పేర్కొనినది: నళ వంశము, కొంకణ ప్రభువులైన మౌర్యులు, కదంబులు, పల్లవులు, పిమ్మట లాటులు, మాళవులు, గుర్జరులు, ఓడింపబడినారు; తరువాత ఆంధ్రదేశంలో నిర్దేశ ప్రదేశాల వద్ద--పిష్టపురం, కొల్లేరు సరస్సు ఒడ్డున--జరిగిన యుద్ధాలలో విజయం పొందాడు. అంతేకాక అతడు ఉత్తర భారత ప్రభువైన హర్షుని ఓడించినట్లు కూడ యీ శాసనం తెలియజేస్తోంది; యీ విషయాన్ని చైనా యాత్రికుడైన హ్యూయాన్ త్సాంగ్ కూడా నిర్ధారిస్తున్నాడు.

చోళ రాజుల శాసనాలలో గల ప్రశస్తులలో నున్న అంశాలు, ఆ రాజుల విజయాలను సూటిగా వివరించడం లేక వారి బిరుదుల క్రమాన్ని తెలుపుట వలన, వారి విజయాలను మనమూహించుటకు అవకాశాన్ని కలిగిస్తాయి. చోళుల కాలంనాటి మూడవ రాజరాజు తిరువేందిపుర శాసనం విచిత్రమైంది. దానిలో ఆ రాజు యిబ్బందులను చెప్పి, అతడు యీ విషయంలో హోయసాలరాజు సహాయం-పొందినట్లు తెలుపుతోంది.

పూర్వచాళుక్యులు, రాష్ట్ర కూటులు, తూర్పు చాళుక్యులు, విజయనగర రాజులు, మొదలగు చాలా వంశాల తామ్రశాసనాలు, వారి వారి వంశాలలో పరిపాలించిన రాజుల పట్టికలు, అప్పుడప్పుడు ఆయా రాజుల గొప్పదనాన్ని తెలియచేస్తాయి. చరిత్రకారులు వీటినన్నింటినీ తమ రచనలలో ఉపయోగిస్తారు.

శాసనాలు పలు రాజ్యాలలో వివిధ ప్రాంతీయ విభాగాలను, పరిపాలనా వ్యవస్థలోని వివిధ ఉద్యోగులను, తెలియజేస్తాయి. కొంత మంది సామంతులకు వారి పదవీ చిహ్నంగ కొన్ని లాంఛనాలు ప్రసాదింపబడేవి. మధ్యయుగ కాలంనాటి దక్కన్‌లో 'పంచమహాశబ్దములు' చాల మంది సామంతులకీయబడినాయి.

ఒక కాలంనాటి సాంఘిక, ఆర్థిక జీవనాన్ని వెల్లడించుటకు యీ శాసనాలే ఆధారం, శాతవాహనుల శాసనాలలో ప్రజల కూలాల పేర్లు గాక, వృత్తిపరమైన పేర్లు చెప్పబడుట వలన, నాటి కుల వ్యవస్థ పుట్టుకకు బదులు, వృత్తికే ప్రాధాన్యతనిచ్చినట్లు తెలుస్తోంది. భారతీయ సంఘంలో విదేశీయులు కలిసిపోయిన విషయాన్ని శాసనాలు బుజువుచేస్తున్నాయి. విదేశీయ రాజులు భారతీయుల పేర్లు పెట్టుకొనడం వారు హైందవ, బౌద్ధ మతాలకు దానాలివ్వడాన్ని బట్టి, భారతీయ సంఘంలో వారు విలీనమైనట్లు తెలుస్తుంది. ఇండో-గ్రీక్ రాజగు అంటియాల్కిడాస్ వద్దనుండి, శుంగుల కొలువుకు వచ్చిన హీలియోడోరస్ అను రాయబారి, బెస్నగర్ వద్దచేసిన శాసనం యిందుకు ముఖ్య ఉదాహరణ. వాసుదేవుని దేవాలయం ముందట అతడొక గరుడ స్తంభం స్థాపించాడు.

ఆర్థికస్తోమతను పెంపొందించుటకు రాజులు క్రొత్త చెఱువులు నిర్మించటం, పాతవాటిని ఉపయుక్తమైన రీతిలో ఉంచడం లాంటి పనులు చేసేవారు. రుద్రముని జునాగఢ్ శాసనం, సుదర్శన సరస్సు యొక్క ఘనమైన చరిత్రను పేర్కొంటుంది. అది చంద్రగుప్తమౌర్యుని కాలంలో కట్టుట మొదలు పెట్టినట్లు, ఆ పిమ్మట అశోకుని కాలంలో తూములను అమర్చినట్లు తెలుపుతోంది. పెనుతుఫానువల్ల యీ సరస్సునకు ముప్పు యేర్పడగా, పశ్చిమ భారతరాజు, శకక్షత్రపుడు అయిన రుద్రదాముడు దీనిని మరమ్మతు చేయించెనట! సేద్యం, మంచినీటి సదుపాయం కొరకు విస్తృతమైన చెరువులను త్రవ్వించినట్లు కాకతీయ, విజయనగర రాజుల శాసనాలు కూడ పేర్కొన్నాయి. ఈ రెండు రాజవంశాల వారే విదేశీ వర్తక వ్యాపారాలను పెంపొందింపజేసారు. కాకతి గణపతి, సంగమ వంశపు మొదటి దేవరాయలు జారీ చేసిన మోటుపల్లి (ఆంధ్రప్రదేశ్) శాసనాలు ఎగుమతి, దిగుమతులకు సంబంధించిన వివిధ సరుకులపై తీసుకోవలసిన సుంకాలను నిర్ధారిస్తాయి. గణపతి శాసనం విదేశీ వర్తకులకు యిచ్చిన అభయ శాసనంగా అభివర్ణింపబడింది. యీ శాసనం చేయుటకు పూర్వం మాండలికులు విపరీతమైన సుంకాలు విధించటం, ఓడలు పగిలి పోయినప్పుడు సరుకుల నన్నింటిని స్వాధీనం చేసుకొనడం వంటివి జరుగుతూ వుండేవి. శాసనాలవల్లనే బెంగాలు పాలకవంశ ప్రభువులకూ, సువర్ణ ద్వీవపాలకులైన శైలేంద్రులకు ఒకప్రక్క, చోళులు శైలేంద్రులకు మరియొకప్రక్క స్నేహ సంబంధాలు గలవని తెలియుచున్నవి. మలయా ద్వీపకల్పంలో చోళరాజగు మొదటి రాజేంద్రుడు చేసిన నావికా దిగ్విజయం అతని శాసనాలవల్ల వెల్లడవుతోంది.

తెలుగు, కన్నడం మొదలైన భాషలలోని పరిణామాలను కూడా ఈ శాసనాలు తెలియజేయుచున్నవి. తెలుగు, కన్నడ భాషలు 6, 7 శతాబ్దాల వరకు ఏ విధంగానున్నవో, ఆంధ్ర, కర్ణాటకలోని శాసనాలవల్లనే తెలుసుకొంటున్నాం. 10, 11 శతాబ్దాల తరువాత గ్రంథాలే ఉన్నాయి కనుక, శాసనాలపై ఆధారపడటం కొంత తగ్గుతుంది. సంస్కృతంలో ఉన్న శాసనాలలో కూడా అప్పుడప్పుడు ఉత్కృష్టత లేకపోలేదు. రుద్రదాముని జునాగఢ్ శాసనం, రెండవ పులకేశి అయిహోళె శాసనాలలో సాహితీపరమైన ప్రాధాన్యత ఉన్నది. అయిహోళె శాసనకర్త రవికీర్తి తనను కాళిదాసు, భారవులతో సరిపోల్చుకుంటాడు.

అశోకుని ధర్మశాసనాలు అతడు ప్రతిపాదించిన ధమ్మ (ధర్మ) సూత్రాలను వివరిస్తాయి. అశోకుని ధర్మం బౌద్ధమతమేకాక, వ్యక్తి నడవడికను గూర్చి విస్తృతంగా చెప్పటంవలన, అది కొంత విశాలమైన స్వభావం కలది అని చెప్పవచ్చు. అశోకుడు బౌద్ధ స్థలాలలో ముఖ్యమైన వాటిని కూడా సందర్శించాడు. అతని శాసనాలు ప్రజలకు చదివి వినిపించటానికి, వాటిని వివరించటానికి ఉద్దేశింపబడ్డాయి. శుంగులు, శాతవాహనులకు బ్రాహ్మణమతం పై మొగ్గు ఉన్నా బౌద్ధమత పోషకులయ్యారు.

BRAOU

శుంగుల కాలంనాటి బెస్నగర్ శాసనం, నాగానిక నానాఘాట్ శాసనం, మధురలో విలసిల్లిన మహేశ్వరులనబడు శైవశాఖ చరిత్రను పేర్కొంటుంది. ఉదితాచార్యుడు, అతని పూర్వీకులైన ఆచార్యుల పేర్లు యిందు తెలుపబడ్డాయి. ఉదితాచార్యులు కుశికుని నుండి 10వ తరమువాడు. (కుశికుడు యీశాఖ స్థాపకుడు, బహుశా ప్రాచుర్యం చెందిన లకులీశకునికి ప్రథమ శిష్యుడు.)

తంజావూరు, తిరుపతి మున్నగు పుణ్యక్షేత్రాల వద్దగల వందలాది శాసనాలు అచ్చటి వేర్వేరు కట్టడాలను, ఆయా దేవాలయాల కిచ్చిన వివిధ దానాలను నమోదుచేస్తాయి. పలువిధాలైన కార్యక్రమాలను నిర్వర్తించుటకుగాను దేవాలయాలు భూదానాలు, ధనం, పశువులను స్వీకరించెడివి. దైవకైంకర్యానికే గాక దేవాలయ సిబ్బంది అయిన పూజారులకు, సానులకు, సంగీత విద్వాంసులకు, ప్రక్కవాద్యాల వారికి, అచ్చటి యితర వృత్తుల వారైన మేస్త్రీ, వడ్రంగి, కుమ్మరికి కూడా ఈ భూముల వాటాలుండేవి.

కాకతీయ రుద్రమదేవి మల్కాపుర శాసనం, శైవమతానికి సంబంధించి గోళకీమఠం నిర్వహించిన అనేక పనులు తెలియచేయుట వలన ప్రాధాన్యత వహించింది. శాసనదాత వంశాన్ని మాత్రమేకాక, ఒక సత్రాన్ని, వైద్యశాలను, ప్రసూతి గృహాన్ని నిర్వహించిన ఆ మఠం ప్రజాహిత కార్యాలను, ఈ శాసనం పేర్కొంటోంది.

## I. మీ అవగాహన పరీక్షించుకోండి

I (i) భారత దేశ చరిత్ర రచనకు ప్రాచీన కట్టడాలు ఎలా ఉపయోగపడతాయి?

(ii) భారత దేశ చరిత్ర రచనకు నాణేలు, శాసనాలు ఎలా ఉపయోగపడుతాయో తెలపండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

BRAOU

## 4.3. వాఙ్మయాధారాలు

### 4.3.1 దేశీయ వాఙ్మయం

చరిత్ర పునర్నిర్మాణానికి దేశంలో వెలువడిన గ్రంథాలు ఎంతో సహకరిస్తాయి. వైదిక వాఙ్మయం నుండి విజయనగర కాలం వరకు గల వాఙ్మయంవిస్తృతమైంది: ఇది రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక చరిత్రకుపకరిస్తుంది. ఋగ్వేద, అర్వాచీన వైదిక వాఙ్మయం జాతుల నాయకుల పేర్లను, భారతదేశంలో ఆర్యుల ప్రాబల్యం విస్తృతమగుటను తెలియజేస్తాయి. దీనినుండి సమకాలీన సాంఘిక వ్యవస్థ, పరిపాలనా నిర్వహణ, ఆర్థిక వ్యవస్థ, మతంవంటి విషయాలు గోచరమౌతాయి. రామాయణం, మహాభారతంవంటి ఇతిహాసాలలోని విషయాలనుబట్టి ఆర్యుల నాగరికత దేశమున వ్యాప్తిచెందిన విధం, నాటిరాజరిక ఆదర్శాలు, సంఘంలోని ఇతరుల సంబంధం, ధర్మపరిరక్షణ మున్నగు వివరాలు తెలుస్తాయి.

పురాణాల ఇతివృత్తం మతపరమైనదే ఐనను, ప్రాచీన భారతదేశంలోని రాజవంశావళుల వివరాలను గూడా అవిసమకూరుస్తాయి. మౌర్యచంద్రగుప్తుడు సెల్యూకస్‌ని కెటార్ సమకాలీనత ఆధారంగా చరిత్రకారులు వివిధ రాజవంశాల కాల నిర్ణయం చేసారు. పురాణాల్లో కలియుగ ప్రారంభం నుండి రాజవంశావళులను పేర్కొనటం జరిగినా, పరిశోధకులు ఇతర ఆధారాలవల్ల ధృవపడిన రాజవంశాలనే, అంటే క్రీ॥ పూ॥ 6వ శతాబ్దినుండే,

నిర్దుష్టమైందిగా పరిగణిస్తారు. వివిధ రాజవంశాల క్రమం, రాజుల పేర్ల జాబితా, వారి పాలనా కాలం సవివరంగా ఇవ్వబడ్డాయి. పురాణాలలోని చారిత్రక విషయం, గుప్తవంశం అవతరణతో ముగుస్తుంది. వివిధ పురాణాలలో చెప్పబడిన విషయాలు పరస్పర విరుద్ధమైనప్పటికీ, రాజకీయ చరిత్రకు పురాణాల ఉపయోగం నిర్వివాదం. బౌద్ధ, జైన వాఙ్మయం పౌరాణిక ఆధారమునకు తోడుగావుండి అందులోని లోపాలను సరిదిద్దుతాయి.

ఈ కాల నిర్ణయాలు లేక ఒక దానికొకటి సంబంధంకల ఈ రాజ వంశావళులు, పురాణాలతో ముగుస్తాయి. తరువాత గ్రంథాలందు ఇటువంటి సమాచారమేదీ లభింపదు. ఐనను, రాజుల యొక్క జీవిత చరిత్రలున్నాయి. ఇవి రాజులను అతిశయోక్తమైన పొగడ్తలతో చిత్రించినా చారిత్రికాంశాలను సులభంగానే కనుగొనవచ్చు. ఇటువంటి జీవిత చరిత్రల కుదాహరణలుగా బాణభట్ట విరచితమైన హర్షచరితం (బాణభట్టు సంస్కృత వచన రచనలో మేటి), బిల్హణుని 'విక్రమాంకదేవ చరిత్రం', చాంద్‌బర్దాయ్ రాసిన 'పృథ్వీరాజచరితం' పేర్కొనవచ్చును.

ప్రాంతీయ చరిత్రను వర్ణించు ప్రాంతీయ కథనాలు కూడా ఉన్నాయి. ఈ సందర్భంలో క్రీ.శ. 1150లో కల్హణుడు రాసిన 'రాజతరంగిణి'ని పేర్కొనవచ్చు. ఈ గ్రంథంలోని అంశాలు కాశ్మీర చరిత్ర తెలియజేసినప్పటికీ, ఈ గ్రంథకర్త అతనికి లభించిన వంశ చరిత్రల నుండి విషయం సేకరించి, అది రాజశాసనాలతో సరియగుచున్నదీ, లేనిదీ నిర్ధారించెను. ఇట్టి విమర్శనాత్మక పరిశీలన చాలా మెచ్చుకొనవలసిన విషయం. గుజరాత్ చరిత్ర కూడా వంశచరిత్రల సహాయంతోనే పునర్నిర్మితమవుతోంది.

రాజకీయ చరిత్రనే కాక మిగిలిన అంశాలను వివరించే గ్రంథాలలో పేర్కొనవలసినది కౌటిల్యుని 'అర్థశాస్త్రము.' ఇది మౌర్యుల పరిపాలనకు, మిగిలిన రాజ్యాల పాలనకు ఆదర్శప్రాయం. పరిశ్రమలు, పన్నుల విధానం, ఇతర రాష్ట్రాలతో సంబంధాలేర్పరచుకొనుట మున్నగునవి దీనిలో సవిస్తరంగా తెలుపబడినాయి. 'మనుస్మృతి,' 'యాజ్ఞవల్క్యస్మృతి,' 'నారదస్మృతి'వంటి స్మృతులు రాజనీతిని గురించి, న్యాయవ్యవస్థను గురించి రాసాయి. 'యాజ్ఞవల్క్యస్మృతి'కి విజ్ఞానేశ్వరుడు 'మితాక్షర' అనే వ్యాఖ్యానం రాసాడు. ఈ విజ్ఞానేశ్వరుడు కల్యాణ చాళుక్యరాజైన ఆరవ విక్రమాదిత్యుని కాలంలో (క్రీ.శ. 1076-1126) జీవించాడు. విక్రమాదిత్యుని తరువాతి రాజు మూడవ సోమేశ్వరుడు. ఇతడు 'అభిలషితార్థ చింతామణి' అను విజ్ఞాన సర్వస్వం వంటి గ్రంథాన్ని రాసాడు. హేమాద్రి 'చతుర్వర్గ చింతామణి' మత విషయాలపై వివరంగా రాయబడిన గ్రంథం. ఈ గ్రంథంలోని విభాగాలలో 'వ్రతఖండ' 'దానఖండ' చాలా ముఖ్యమైనవి. ఈ హేమాద్రి యాదవ రాజైన మహాదేవునికి (క్రీ.శ. 1261) మంత్రి. ఇక విజయనగర కాలంనాటి గ్రంథమైన 'ఆముక్తమాల్యద' కృష్ణ దేవరాయల కృతము. (క్రీ.శ. 1509-29): ఆనాటి రాజనీతిని, మతవిషయాలను తెలుపు అతి ముఖ్యమైన తెలుగు గ్రంథమిదియే.

### 4.3.2 విదేశీ వాఙ్మయం

చరిత్ర రచనకు విదేశీ వాఙ్మయం కూడా చాలా ఉపకరిస్తుంది. ఇది విదేశీయులు పేర్కొన్నది కావటం వలన, మన చరిత్రను రాయటంలో వారు పక్షపాతం చూపటానికి ఎలాటి ఆస్కారం లేదు. కాని, ఎవరి గురించి వీరు రాశారో ఆ ప్రజల భాష, చారవ్యవహారాలు వీరికి తెలియకపోవటంతో కొన్ని పొరపాట్లు కానవస్తాయి.

భారతదేశంపై దండయాత్ర గురించి చాలా సమాచారముంది. మౌర్యుల పరిపాలన, వారి రాజధాని పాటలీపుత్రాన్ని గురించి విస్తృతమైన వర్ణన, సెల్యూకస్‌నికెటర్ వద్ద నుండి చంద్రగుప్త మౌర్యుని కొలువునకు రాయబారిగా వచ్చిన మెగస్తనీస్ కథనం వలన తెలుస్తోంది. ఇతడు రాసిన విషయాన్ని తరువాత జస్టిన్ స్ట్రాబో, అరియన్ కూడా ఉదహరించారు. రోమన్, భారతదేశాల వర్తకం గురించిన క్రీ! శ! 1వ శతాబ్దినాటి గ్రంథకర్త పేరు తెలియని 'పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్‌సీ' సవివరంగా తెలుపుతోంది. ఎఱ్ఱసముద్రం నుండి బయలుదేరి భారతదేశ రేవుపట్టణాలను దర్శించిన ఒక నావికుని సముద్ర ప్రయాణాన్ని ఈ గ్రంథం వర్ణిస్తూంది. పలుప్రాంతాల రాజుల పేర్లు, ఒక్కొక్క స్థలంలో జరిగిన ఎగుమతి, దిగుమతులు వివిధ పట్టణాల వాణిజ్య కూడలుల పేర్లు కూడా ఇందు పేర్కొనబడ్డాయి. వీటి సహాయంతో భారతదేశానికీ, రోమ్‌కు కల వాణిజ్య సంబంధ స్వరూపం పునర్నిర్మింపబడింది. భారతదేశంలోని తూర్పు రేవు పట్టణాలకు, ఆగ్నేయాసియాతో కల సంబంధ విషయమై ఇది దృష్టి ప్రసారింపజేస్తుంది. రెండవ శతాబ్ది మధ్యకాలం నాటి టాలమీ రాసిన 'జాగ్రఫీ' అనే గ్రంథం భారతదేశంలోని వివిధస్థలాలను పేర్కొంటూ, వాటి రాజకీయ, వాణిజ్య ప్రాధాన్యతను కూడా తెలియజేస్తుంది. 'పెరిప్లస్'లోని చాలా విషయాలు దీని ద్వారా ధృవీకరింపబడతాయి.

BRAOU

గ్రీక్, రోమన్ ఆధారాల తరువాత చెప్పదగినవి చైనా యాత్రికుల రాతలు. పాహియాన్, హ్యూయాన్‌త్సాంగ్, ఇత్సింగ్ భారతదేశంలో ప్రయాణంచేసి, ముఖ్యమైన బౌద్ధ స్థలాలను దర్శించి వాటిని గురించి రాసేనారు. వీరిలో మొదటివాడైన పాహియాన్ క్రీ! శ! 5వ శతాబ్దిలోను, మిగిలిన ఇద్దరూ 7వ శతాబ్దిలోను భారతదేశం వచ్చారు. వారు భారతదేశం వచ్చుటలో గల ముఖ్యోద్దేశం బౌద్ధస్థలాలను దర్శించుట. గనుక వారు లౌకిక విషయాలను యాథాలాపంగానే పేర్కొన్నారు. పాహియాన్ తన సమకాలికుడైన గుప్త చక్రవర్తి రెండవ చంద్రగుప్తుని పేరే చెప్పలేదు. కాని, హ్యూయాన్‌త్సాంగ్ తన కాలంనాటి రాజుల గూర్చి ముఖ్యంగా హర్షుని గూర్చి చాలా వివరించాడు. వీరు వచ్చిన కాలం నాటి భారతదేశంలోని బౌద్ధమత పరిస్థితులను వీరి రాతలు సూచిస్తాయి.

ఇక మహమ్మదీయ కథనాల విషయాలను పరిశీలిద్దాం. భారతదేశంలో తురుష్క ఆఫ్ఘన్ ప్రాబల్యం చేకూరినప్పటి పరిస్థితులను ఇవి వెలుగులోనికి తెస్తాయి. ఈ సమకాలీన లేక అర్వాచీన రచనల సహాయంతోనే ఢిల్లీ సుల్తానుల చరిత్ర పునర్నిర్మింపబడింది. ఘజనీ మహమ్మద్‌తో వచ్చిన అల్బెరుని భారతదేశాన్ని గూర్చి రాసాడు. అతడు సంస్కృతాన్ని అభ్యసించి, సంస్కృత గ్రంథాలలో విశదీకరింపబడిన దేశ సంస్కృతిని అవగాహన చేసుకొన్నాడు.

ఢిల్లీ సుల్తానుల చరిత్ర రచనకు ఉపయుక్తమైన గ్రంథం 'తబకాతీనాసిరీ': దాని గ్రంథకర్త మిన్హాజుద్దీన్: ఇగి 13వ శతాబ్ది మధ్యభాగంలో రాయబడింది. ఘోరీమహమ్మద్ భారత దేశ దండయాత్ర, దేశంలో తురుష్క సామ్రాజ్య స్థాపన, క్రీ.శ. 1260 వరకు గల ఈ సామ్రాజ్య చరిత్ర, ఈ గ్రంథంలో తెలుపబడినాయి. అల్లావుద్దీన్ కాలంనాటి అమీర్‌ఖుస్రూ రాసిన 'ఖజైన్ - థల్ - ఫుతు' ఆ సుల్తాను యొక్క వివిధ దండయాత్రలను తెలియజేస్తుంది. జియావుద్దీన్ బరనీ యొక్క 'తారిఖి ఫిరూజ్ షాహీ' ఫిరోజ్‌షాతుగ్లక్ కాలం నాటిది.' బాల్బన్ రాజ్య కాలంనుండి ఫిరోజ్‌షాతుగ్లక్ ఆరవ రాజ్యవర్షం వరకు జరిగిన చరిత్రను ఇది వివరిస్తుంది. తరువాత కాలానికి చెందిన ఫెరిష్టా యొక్క 'గుల్షాన్ - ఇ - ఇబ్రహీమీ'. సయ్యద్ ఆలీ యొక్క 'బుర్హాన్ - ఇ - మాసిర్,' గుల్బర్గ బహ్మనీవంశం, తరువాత వారైన బీజాపూర్ ఆదిల్ షాహీలు, అహ్మద్‌నగర్ నిజాంషాహీల చరిత్ర పునర్నిర్మాణానికి ఎంతో ఉపకరిస్తాయి. ఈ వంశాలకు,సమకాలీన విజయనగర రాజులకుగల సంబంధాలను కూడా ఈ గ్రంథాలు వెలుగులోనికి తెస్తున్నాయి.

మహమ్మదీయ చరిత్రలేకాక మధ్యయుగ చరిత్ర రచనకు ఇటాలియన్, పోర్చుగీసు రాతలు గూడా పరిశీలింపవలసియుంది. ఇటలీ యాత్రికుడు మార్కోపోలో ఆంధ్రదేశాన్ని, దక్షిణ భారతదేశాన్ని దర్శించి ముఖ్యమైన రేవు పట్టణాల గూర్చి, వాటి వర్తక వ్యాపారాలను గూర్చి రాసాడు. ఆనాటి ఆంధ్రదేశంలోని వజ్రాలు, చేనేత పరిశ్రమలు, పాండ్య సామ్రాజ్యంలోని ముత్యాల వర్తకాన్ని వర్ణించాడు. ఇటలీ యాత్రికుడైన నికోలా డి కాంటి, పర్షియా రాయబారి అబ్దుల్‌రజాక్, పోర్చుగీసు యాత్రికులు డొమింగో, పే, న్యూనిజ్, వారి కథనంలో విజయనగర సామ్రాజ్య ఉచ్ఛదశను వర్ణించారు. రాజధాని విజయ నగరాన్ని గూర్చి, రాజమందిరం, దర్బారు, ప్రజాజీవితం, సంఘం, సతీ సహగమనం అనెడి విచిత్రమైన ఆచారం, మతపరమైన పండుగలు - వీటన్నింటిని గూర్చి విపులమైన వర్ణనలున్నాయి.

పైన పేర్కొనబడిన ఆధారాలను భారత చరిత్ర రచనకు మనం ఉపయోగించాలి. కొన్నింటికి తప్ప ఒక ప్రాంతానికిగాని, ఒక రాజ వంశానికిగాని సంపూర్ణ చరిత్ర లేకపోవటం వల్ల వివిధమైన రాజకీయ, సాంస్కృతిక చరిత్ర రచన చేయవలసి వస్తుంది.

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

i) భారతదేశ చరిత్ర రచనకు ఉపయోగపడే ముఖ్యమైన దేశీయ సాహిత్యాధారాలేవి?

ii) భారతదేశ చరిత్ర రచనకు ఉపయోగపడే ముఖ్యమైన విదేశీ సాహిత్యాధారాలేవి?

BRAOU

## 4.4 సంగ్రహంగా

భారతదేశ చరిత్ర రచనకు అనేక ఆధారాలున్నాయి. ప్రాచీన కట్టడాలు, నాణేలు, శాసనాలు, పురావస్తు ఆధారాలు, సాహిత్యాధారాల్లో కొన్ని దేశీయమైనవి, కొన్ని విదేశీయుల రచనలు.

## 4.5 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు

I i) ప్రాచీన కట్టడాలు, సంబంధిత కాలం నాటి చరిత్రను తెలుపును. వివిధ కాలాల నాటి దేవాలయాలు, బౌద్ధుల కట్టడాలైన స్థూపాలు, మొగల్ రాజుల కట్టడాలు, విజయ నగర రాజుల కట్టడాలు, అజంతా గుహలల్లోని చిత్రాలు, తోటలు, తదితర కట్టడాలు మన దేశ చరిత్ర రచనకు తోడ్పడతాయి.

ii) మన దేశంలో దొరికిన రోమన్ నాణేలు మన దేశానికి, రోమ్‌కు వున్న వాణిజ్య సంబంధాలు తెలియజేసాయి. గుప్తుల నాణేలు, గుప్తరాజుల గురించి తెలియజేసాయి. సముద్ర గుప్తుని నాణేలు అతని గొప్పతనాన్ని తెలియజేస్తున్నాయి. దేశ ఆర్థిక, సాంఘిక, రాజకీయ చరిత్ర రాయడానికి శాసనాలు ఉపయోగపడుతున్నాయి. అలహాబాదు శాసనం సముద్ర గుప్తుని దిగ్విజయాలను తెలియజేస్తున్నాయి. రెండవ పులకేశి, హర్షుడిని ఓడించినాడన్న విషయాన్ని ఐహోల్ శాసనం తెలియజేస్తూంది.

II i) స్వదేశీ సాహిత్యాధారాలను రెండు రకాలుగా 1) మత, 2) లౌకిక ఆధారాలుగా విభజించవచ్చు. బౌద్ధ, జైన మతస్థుల గ్రంథాలు, వేదాలు, పురాణాలు, రామాయణం, మహాభారతం ముఖ్యమైన మత ఆధారాలు. అర్థశాస్త్రం, రాజతరంగిణి, బాణుడి హర్షచరిత్ర ముఖ్యమైన లౌకిక ఆధారాలు.

ii) ప్రాచీన కాలానికి గ్రీకు, రోమనుల రచనలు ఉపయోగపడతాయి. అందులో మెగస్తనీస్ రచన ఇండికా చాలా ముఖ్యమైంది. గుప్త కాలానికి, పాహియాన్ రచనలు ఉపయోగపడుతాయి. మధ్యయుగ తొలిదశ చరిత్రకు అల్‌బెరూనీ రచనలు చాలా విలువైన ఆధారాలు. ఇటలీ, పోర్చుగల్, పర్షియా దేశాల నుండివచ్చిన మార్కోపోలో, నికోలోకోంటి, అబ్దుల్ రజాక్ తదితరుల రచనలు, విజయనగర చరిత్ర రచనకు చాలా తోడ్పడుతాయి.

BRAOU

## 4.6 పరీక్షా నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. శాసన పఠన (Epigraphy) మనగానేమి? అది ప్రాచీన భారతదేశ చరిత్ర పునర్నిర్మాణానికెట్లు ఉపకరించును?

2. భారతదేశ చరిత్ర పునర్నిర్మాణంలో పురావస్తు ఆధారాలు ఎట్లు తోడ్పడును?

3. ప్రాచీన మరియు మధ్యయుగ భారతదేశ చరిత్ర పునర్నిర్మాణానికి దేశీయ సారస్వతాధారముల తోడ్పాటును పరిశీలించుము.

4. క్రీ.శ. 1526 వరకు గల భారతదేశ చరిత్రను పఠించుటలో విదేశి సారస్వతాధారములు ఎంతవరకు సహాయపడును?

II. క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. నాణేల పరిశీలన (Numimatics) అనగానేమి? భారతదేశ ఆర్థిక, మత చరిత్రకు దీనిని ఆధారంగా ఎంతవరకు ఉపయోగింపవచ్చును?

2. అశోకుడు మరియు మౌర్యుల గురించి తెలిసికొనుటకు అశోకుని శాసనాలెంతవరకు తోడ్పడును?

3. రెండవ పులకేశియొక్క అయ్యావోలు (Aihole) శాసనంలోగల చారిత్రక సమాచారాన్ని పేర్కొనుము.

4. వేదాలల్లో లభ్యమయ్యే చారిత్రిక సమాచారాన్ని తెలుపండి.

5. కల్హణుని 'రాజతరంగిణి' యొక్క చారిత్రక విలువను వర్ణించండి.

6. 'ఇండికా' మరియు 'పెరిప్లస్ ఆఫ్ ది ఇరిత్రియస్‌సీ'లలోగల విషయాలను తెలుపండి.

7. ఫాహియాన్, హ్యూయాన్‌త్సాంగ్ మరియు ఇత్సింగ్ రచనలను గురించి తెలుపండి.

8. క్రీ.శ. 1526 వరకు గల మధ్యయుగ భారతదేశ చరిత్రను పఠించుటలో ఐరోపా యాత్రికుల సేవను పరిశీలించుము?

## 4.7 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Majumdar R.C. & Pusalkar A.D. (eds) | : | *The Vedic Age, Bharatiya Vidya Bhavan Series, Volume I.* |
| 2. Nilakanta Sastri K.A. | : | *A History of South India.* |
| 3. Nilakanta Sastri K.A. | : | *History of India, Volume I.* |
| 4. Smith V.A. | : | *Oxford History of India.* |
| 5. Sathianatha Aiyar R. | . | *History of India, Volume I.* |


BRAOU

– పి. సోమసుందర్‌రావు

# భాగం - 5 రాతియుగ సంస్కృతులు

విషయక్రమం


5.0 లక్ష్యాలు

5.1 పరిచయం

5.2 రాతియుగ సంస్కృతుల కాలానుక్రమణ

5.3 కొన్ని సూచనలు

5.4 ప్లైస్టోసీన్ యుగం

5.5 ప్రాచీన శిలాయుగ పరికరాలు

5.6 ప్రాచీన శిలాయుగ దిగువ కాల స్థావరాలు

5.7 ప్రాచీన శిలాయుగ మధ్యకాల పరిశ్రమలు

5.8 ప్రాచీన శిలాయుగ ఎగువకాల పరికరాలు

5.9 మధ్య శిలాయుగ పరికరాలు స్థావరాలు

5.10 మధ్య శిలాయుగ సంస్కృతి ముఖ్య లక్షణాలు

5.11 నవీన శిలాయుగ సంస్కృతిలో మార్పులు

5.12 ప్రాంతాలవారీగా నవీన శిలాయుగ సంస్కృతులు

5.13 దక్షిణ ప్రాంత లక్షణాలు

5.14 తూర్పు ప్రాంత లక్షణాలు

5.15 నవీన శిలాయుగ సంస్కృతుల ప్రాముఖ్యత

5.16 సాంకేతిక, ఆర్థిక వ్యవస్థల అభివృద్ధి

5.17 రాతియుగంలో కళ

5.18 రాతియగంలో మతం

5.19 సంగ్రహంగా

5.20 మీ అవగాహన అంచనా వేసుకోండి: జవాబులు

5.21 పరీక్ష నమూనా ప్రశ్నలు

5.22 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

## 5.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు ఈ క్రింది విషయాల గురించి తెలుసుకోగలగాలి.

1) ప్రాచీన, మధ్య నవీన శిలాయుగాల కాలానుక్రమణ

2) భారతదేశంలో శిలాయుగ సంస్కృతులు

3) ఆ సంస్కృతులలో వాడిన పరికరాలు

4) భారతదేశ శిలాయుగ సంస్కృతులలో ప్రాంతీయ భేదాలు

5) నవీన రాతియుగ సంస్కృతి ప్రాముఖ్యత

6) రాతియుగ సంస్కృతులలో కళ, మతం.

## 5.1 పరిచయం

భారత ఉపఖండంలో అతి ప్రాచీన కాలంనాటి మానవుడు తన జీవన విధానాలను ఏ విధంగా మలచుకున్నాడు అనే దానిని గురించి, ఈ విభాగంలోని రెండు పాఠాలలోనూ అధ్యయనం చేస్తాం. సాధారణంగా, లిఖితపూర్వకమైన ఆధారాల మూలంగా క్రమబద్ధమైన మానవ జీవన విధానాన్ని మనం తెలుసుకోగల్గుతున్న నాటినుండి ఉన్న కాలాన్ని, చారిత్రక యుగమని అంటారు. అంటే, మానవునికి చదవడం, రాయడం, తెలిసినప్పటి నుండి చారిత్రక యగమని, అంతకు ముందున్న కాలాన్ని చరిత్రపూర్వ యుగమని అంటారు. కాబట్టి, అతి ప్రాచీన భారతదేశ సంస్కృతి సంపూర్ణ స్వరూపాన్ని గ్రహించాలంటే, పురావస్తు ఆధారాలే ముఖ్యమైనవి. హరప్పా నాగరికతకు ముందు, తరువాత కాలాలలో విలసిల్లిన ప్రాచీన నాగరికతలన్నిటి విషయంలోనూ, ఇవే ముఖ్యమైన మూలాధారాలు. ఇటీవలి కాలంలో భారతదేశంలోని వివిధ ప్రాంతాలలోని త్రవ్వకాలలో బయల్పడిన ఈ అవశేషాలను, అనేక రకాల శాస్త్రీయ పరిశోధనలు చేసి పరిశీలిస్తున్నారు. ఉదాహరణకు, రేడియో కార్బన్ పద్ధతిద్వారా చాలచోట్ల అయా స్థావరాల కాలాన్ని నిర్ణయించడం జరిగింది. అలాగే వృక్ష అవశేషాలను ప్రయోగశాలలో పోలెన్ అనాలిసిస్ (Pollen analysis) అనే పద్ధతి ద్వారా విశ్లేషించబడింది.

## 5.2 రాతియుగ సంస్కృతుల కాలానుక్రమణ

భారతదేశ చరిత్ర పూర్వయుగ పఠనం ఎంత సుదీర్ఘమైనదో, అంత ఆకర్షణీయమైనది. భారత ఉప ఖండంలో మానవుని ఉనికి కనీసం 500,000 సంవత్సరాల క్రితానికి చెందింది. వ్యవసాయ పరిజ్ఞానం ఏమాత్రం లేని ప్రాచీన రాతియుగపు సంస్కృతులు దేశంలోని వివిధ ప్రాంతాలలో, క్రీ.పూ. 8000 సం.ల వరకు విలసిల్లాయి. అయితే, ఈ సుదీర్ఘ కాలాన్ని సుస్పష్టంగా అధ్యయనం చేయాలంటే, మానవాభివృద్ధిలోని వివిధ దశల భౌతిక, సాంకేతిక, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక కార్యకలాపాలను నిశితంగా పరిశీలించవలసి వుంది. శిలాయుగంలో మూడు అంతర్దశలున్నాయి అవి పాతరాతియుగం (మమారు క్రీ.పూ. 30,000 - 20,000 సం.ల మధ్య కాలం). మధ్యశిలా యుగం (మమారుగా క్రీ.పూ. 10,000 - 8,000 సం.ల మధ్య). నవీనశిలా యుగం (క్రీ.పూ. 6,000 నుండి క్రీ.పూ. 1,000 వరకు కొన్ని చోట్ల). వీటిలోనే మరల, ముఖ్యంగా సాంకేతిక అన్వేషణలతో కూడిన సుదీర్ఘ అంతర్దశలను కనుగొనవచ్చు.

## 5.3 కొన్ని సూచనలు

మొదట జాగ్రత్త వహించవలసిన కొన్ని సూచనలను గమనించాలి. పైన పేర్కొనబడ్డ సుదీర్ఘ దశలలో ఏ ఒక్కటి గూడ తనంత తాను ప్రత్యేక పరిధుల్లో సాంస్కృతికాభివృద్ధిని సాధించలేదనే విషయాన్ని, మొట్టమొదటగా గమనించవలసింది మానవాభివృద్ధిలోని ఈ దశల మధ్యనున్న సంధికాల దశలు సైతం సజీవమైనవే. ఉదాహరణకు పాత రాతియుగాల్ని సరిగా అకళింపు చేసుకోవాలంటే, మధ్య శిలాయుగంతో దానికి గల దగ్గరి సాంస్కృతిక సమ్మేళనాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. అలాగే ఎవరూ కాదనలేని ఇంకో విషయమేమంటే, భారత ఉపఖండంలోని ప్రతి ప్రాంతం తన ప్రత్యేక వ్యక్తిత్వాన్ని రూపొందించుచున్నది. పాతరాతియుగం నుండి మధ్య శిలాయుగానికి, మధ్య శిలాయుగం నుండి నవీన శిలా తామ్ర శిలాయుగాల సంస్కృతీ పరివర్తన బాహ్య ప్రభావాల వల్లనే చాల వరకు సంభవించింది. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్‌లోని బేలన్ లోయలో పాతరాతి యుగ, మధ్య శిలాయుగ, నవీన శిలా యుగాలకు చెందిన నాగరికత పరంపర కనిపిస్తుంది. అయితే, ఇక్కడి నాగరికతలు ఏ వరుస క్రమంలో చోటు చేసుకున్నాయనే విషయంకంటే, శాశ్వత జనవాసాలు నిరంతరం ఉండడం మూలంగా, ఈ ప్రాంతపు సంస్కృతి ప్రత్యేకతను రూపొందించుకోవడానికి దోహదపడిందనే విషయం ముఖ్యం. రాతియుగ అవశేషాలు సారవంతమైన గంగా-సింధూ పరీవాహ ప్రదేశాలలో తప్ప, మిగతా భారతదేశమంతటా వ్యాపించి ఉన్నాయనే ముఖ్య విషయాన్ని సైతం మనమిక్కడ గుర్తించాలి. చివరి అంశం ఏమంటే, భారత ఉపఖండంలో ప్రత్యేక ప్రాంతాల్లో నివసించే అయా ప్రజల జీవన సరళులతో, భౌగోళిక, సాంకేతిక, ఆర్థిక, పరిణామాలు ముడిపడి ఉన్నాయి. కాబట్టి, ఈ పాఠంలో రాతియుగంలోని ప్రతి

దశ యొక్క ప్రత్యేక లక్షణాలను చర్చించే ముందు, చరిత్ర పూర్వయుగానికి, మంచు యుగాలకు వివిధ దశలలో గల సంబంధాన్ని గురించి చర్చ అవసరం.

## 5.4 ప్లైస్టోసీన్ యుగం

వాస్తవానికి వాతావరణ పరిస్థితుల్లో కొంత ఉష్ణోగ్రత చోటు చేసుకున్నపుడే ఒక ప్రత్యేక ప్రాంతంలో మానవుని నివాసం సాధ్యపడుతుంది. భౌగోళిక పరిణామ యుగానంతర మలిదశ (Latter part of the pleistocene period) హెచ్చు తగ్గులతో కూడిన హిమసమూహాల పరివర్తన, భూగర్భ పరిణామాలు సంభవించాయి. ఈ ప్రాంతంలో మొట్టమొదట మానవుని కార్యకలాపాల ఉనికికి సంబంధించిన ఛాయలు, అంతరహిమయుగపు రెండో దశకు (అనగా క్రీ.పూ. 400,000-200,000ల మధ్య) చెందినదిగా గుర్తింపబడింది. మధ్య భారతదేశం, దిగువనున్న భారతద్వీపకల్పం, హిమాలయపు హిమయుగ దశల ప్రత్యక్ష ప్రభావానికి దూరంగా ఉండిపోయాయి. కాని అదే సమయంలో, ఇతర ఉష్ణ మండలాల వలెనే, అక్కడక్కడ భారీవర్షాల రూపంలో వాతావరణ మార్పులు సంభవించాయి. అయితే, ఈ ఉష్ణమండలంలో హిమయుగం మరియు మధ్యహిమయుగాల ఉనికి వివాదభరితమైనప్పటికీ, మధ్య భారతదేశంలోనూ, భారతద్వీపకల్పంలోనూ గల నదీ ప్రవాహాల కోత-పోత (erosion-deposition)ల తీరు, ఓ ఖచ్చితమైన పద్ధతిని సూచిస్తుంది. భౌగోళిక, శిలాపరిణామ యుగానంతరం ప్రపంచ వ్యాప్తంగా సంభవించిన (Pleistocene) భౌగోళిక, వాతావరణ మార్పుల్లో భాగంగా ఆవిర్భవించిన ప్రాచీన (Classic) హిమయుగంలోకి, భారతదేశపు వాతావరణ మార్పులు ఇమడవని ఇటీవల హిమాలయాల భౌగోళిక విశ్లేషణలో తెలిసింది.


## 5.5 ప్రాచీన శిలాయుగ పరికరాలు

పాత శిలాయుగానికి చెందిన తొలి మానవ జనవాసాలు, అంతిమ మరియు మధ్య ప్లీస్టోసిన్ యుగకాలం నడుమ అంటే, 400,000 – 200,000 సం.ల మధ్య కాలానికి చెందినవిగా భావించవచ్చు. పరిపూర్ణత్వాన్ని సంతరించుకొన్న కాలం లేదా, ఇటీవలి కాలంగా చెప్పబడే భూగర్భ కాలం (Geological Period), సుమారు 10,000 సం.ల క్రితం ప్రారంభమైంది. పురావస్తు శాస్త్రరీత్యా, ఈ భూగర్భకాలంలో పాతరాతి సంస్కృతులను ప్రథమ స్థానంలో ఉంచాలి. మానవుడు పాతరాతి యుగంలో క్రమేణా నైపుణ్యంతో తీవ్ర వాతావరణ పరిస్థితుల్ని తట్టుకోగల శక్తినిచ్చే పని ముట్లను తయారు చేసుకునే నైపుణ్యాన్ని సాధించాడు. పాతరాతి యుగంలోని మూడు దశల్లోను (దిగువ, మధ్యస్థ, ఎగువ పాతరాతి యుగాలు), మానవుని వేటాడే విధానంలోను, ఆహార సంపాదనా విధానంలోనూ, చెప్పుకోతగ్గంత మార్పు లేకపోయినప్పటికినీ, మనకు లభ్యమయిననాటి అవశేషాల వల్ల, నాటి మానవుడు రాతి పనిముట్లను తయారు చేయడంలో నైపుణ్యతాభివృద్ధిని సాధించాడనేది స్పష్టమవుతుంది. పనిముట్లు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకంగా వున్నాయి. కొన్ని, నదీ పరీవాహ ప్రాంతల్లో లభించగా, మరికొన్ని కొండ గుహల్లో లభ్యమయ్యాయి.

BRAOU

## 5.6 ప్రాచీన శిలాయుగ దిగువకాల స్థావరాలు

దక్షిణాసియాలో జనవాసాలు ప్రథమంగా ఎప్పుడు ఏర్పడ్డాయి? కాల నిర్ణయం చూస్తే 3,00,000 – 1,20,000 సం.ల మధ్యలోను, ప్రాంతీయపరంగా చూస్తే భారత, పాకిస్తాన్‌లలోని హిమాలయ ప్రాంతాలలోనూ, ఈ జనవాసాలు ఏర్పడ్డాయి. పాత రాతియుగ తొలిదశలోని మానవుడు వాడిన పనిముట్లు, పశ్చిమ పాకిస్తాన్‌లోని 'సోన్ నదీ' పరీవాహక ప్రాంతంలో లభ్యమవుతున్నాయి. సోన్ నది సింధు నదికి ఉపనది. వారు ఉపయోగించిన సాధనాల్లో ముఖ్యమైనవి, బరువైన గొడ్డళ్లు, గులకరాళ్ళను చెక్కి చేసిన పనిముట్లు, పదునైన చేతి గొడ్డళ్ళు, కొమ్ము ఆకారపు శిలా ఖండాలు మొదలగునవి. ఇక్కడి శిలా పరిశ్రమను, మలి సోమన్ పరిశ్రమ అంటారు. ఈ పరిశ్రమ భారతదేశంలో, ఇతర ప్రాంతాల్లో కన్పించే మధ్యరాతియుగ శిలా పరిశ్రమను పోలి వుంది. దక్షిణ భారతదేశపు పురాతన పాత రాతియుగ పరిశ్రమకు చెందిన చేతి గొడ్డళ్ళు, తదితర పనిముట్లు, మద్రాసుకు దగ్గరలో బయల్పడినాయి. ఈ పనిముట్లను పరిశీలించినట్లయితే, ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో బయల్పడిన పరికరాలతో పోలి ఉన్నట్లు తెలుస్తుంది. ఈ ప్రాచీన సాంకేతిక నైపుణ్యానికి సంబంధించిన నమూనాలు, మధ్యభారతంలోని భింబేట్కా కొండ ప్రాంతంలోను, ఉత్తరప్రదేశ్‌లోని బేలన్ లోయలో కన్పిస్తున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లోను గుహలు, శిలా స్థావరాలు ఉండడం వల్ల, ఈ ప్రాంతాలు వర్షాకాలంలో నివాస స్థలాలుగా ఉపయోగపడియుండవచ్చు. భింబేట్కా కొండ ప్రాంతం మినహా మిగిలిన ప్రాంతాల్లో లభించిన పని ముట్లు


భారత ఉపఖండములోని
ప్రాచీన శిలాయుగ మరియు
మధ్యశిలాయుగ స్థలములు
సూచిక
ఆదిమ ప్రాచీన శిలాయుగ స్థలములు
ఆధునిక పట్టణములు
నాగపూర్
మద్రాసు
బొంబాయి
నెవాసా
భీంబెట్కా


BRAOU

నాటి సాంస్కృతిక విషయాలకు సంబంధించిన సమాచారాన్ని అంతగ అందించలేకపోతున్నాయి, ఈ యుగం మానవుడు, నాటి ప్రపంచంలో పలు ప్రాంతాల్లో వలెనే, వేట, ఆహార సేకరణ ముఖ్యమైన వృత్తులుగా, ద్వీపకల్పంలోని వివిధ శీతోష్ణ ప్రాంతాల్లో సంచరించాడు.

## 5.7 ప్రాచీన శిలాయుగ మధ్యకాల పరిశ్రమలు

మధ్య శిలా యుగ (Middle Palaeolithic) పరిశ్రమలను గురించి చెప్పాలంటే, ఇవి చాల వరకు, అంతక్రితం సాధించిన నైపుణ్యంపైనే, ఆధారపడి వున్నాయి. ఈ కాలంనాటి భారతదేశంలోని లేదా, ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లోని శిలా పరిశ్రమ ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకంగా అభివృద్ధి చెందింది. ఈ దశకు చెందిన కాలాన్ని 40,000 – 11,000 మధ్య కాలంలో లేదా మలిప్లీస్టోసిన్ (Late Pleistocene)గా చెప్పవచ్చు. ఈ కాలపు నాగరికత ముఖ్యంగా మధ్య, పశ్చిమ భారతదేశ భాగాలలో, ముఖ్యంగా కంకరరాయి విస్తారంగా ఉండే నదీ తీరాల్లో బయల్పడింది. మహారాష్ట్రలోని 'నెవాసా' ప్రాంతంలో రాతి పెచ్చులతో తయారయిన అనేక పనిముట్లు విస్తారంగా లభించాయి. మధ్య రాతియుగ పరిశ్రమలకు చెందిన పనిముట్లు విస్తారంగా లభించాయి. మధ్య పాత రాతియుగ పరిశ్రమకు చెందిన పనిముట్లు, శిలా స్థావరాలలో చాల తక్కువగా కనిపించాయి. ఈ సంస్కృతీ కేంద్రాలైన మధ్య, పశ్చిమ భారత ప్రాంతాలు, దక్కన్, కథియవార్‌లలో వరదలు వచ్చి ఇక్కడ మేటలు వేయడం, ఇందుకు కారణం. దక్షిణ ప్రాంతంలోని శిలాజ పరిశ్రమ (Flake Industry)కు, పంజాబ్, సింధు ప్రాంతాలలో కనుగొనబడిన పరిశ్రమలకు చాలా తేడా వుంది.

మధ్యపాతరాతి యుగపు పనిముట్లలో మొనదేలిన రాతి ముక్కలు, బంమావంటి రంధ్రం చేసేందుకు ఉపయోగించే పరికరాలు, గీకుడు రాళ్ళు, గుండ్రని రాళ్ళు మొదలైనవి ముఖ్యమైనవి. ఇవి జస్పర్ (Jesper), చెర్ట్ (Chert) మొదలైన ఇసుక శిలలతో తయారు చేయబడినట్లు కనుగొన్నారు. ఈ మధ్య పాత రాతియుగంలోని మానవుడు మెత్తని రాళ్ళతో పరికరాలను తయారు చేసుకోవడంలో ఎక్కువ శ్రద్ధ చూపినప్పటికి, నైపుణ్యంతో ఇంతకు ముందు కాలంతో పోలిస్తే, చెప్పుకోతగ్గ ప్రగతిని సాధించాడనే చెప్పాలి.

## 5.8 ప్రాచీన శిలాయుగ ఎగువకాల పరికరాలు

హిమయుగం లేదా ప్లీస్టోసిన్‌యుగ తుది దశలో, వాతావరణ ఉష్ణోగ్రత పెరిగిన కొద్ది, మలి పాతరాతియుగ దశకు చెందిన ప్రత్యేక పనిముట్లు చోటుచేసుకున్నాయి. ఈ పరికరాలను, ఈ యుగానికి చెందిన ఆధునిక మానవుడు తయారు చేశాడు. వీటి నాగరికత సుమారు 20,000 సం.ల క్రితం, అనగా, మధ్యపాతరాతి యుగనికి మధ్య శిలాయుగానికి మధ్య కాలంలో విలసిల్లింది. ఇతర పాతరాతియుగ పని ముట్ల వలెనే, ఈ యుగపు పనిముట్లు సైతం, నాటి ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో వాడబడిన వస్తువులతో పోలిక కలిగి ఉన్నాయి. మలిపాత రాతియుగ మానవుని స్థావరాలు, ఎడారులు, కొండలు, అడవులతో సహా వివిధ శీతోష్ణ మండలాల్లో విలసిల్లి ఈ కాలంలో, మొనదేలిన, పదునైన పరికరాలను ఎక్కువగా ఉపయోగించారు. ఈ యుగ స్థావరాలు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో విస్తృతంగా వ్యాపించి వున్నాయి. ఉదాహరణకు భారతదేశంలో ఇటీవల బయల్పడిన మధ్యప్రదేశ్‌లోని భింబేట్కా కొండ, మలిపాతరాతియుగ మానవులు నిర్మించిన శిలాస్థావరాలు ముఖ్యమైనవి. గుజరాత్, రాజస్థాన్‌లలోని ఇసుక దిబ్బలలో సైతం, ఈనాటి పరికరాలు గుట్టలుగా బయల్పడినాయి.

మలి-పాతరాతియుగాన్ని ఇతర యుగాలతో వేరు చేసేందుకు తోడ్పడే అహోషాలైన ఉలి, చెక్కడానికుపయోగించే ఇతర పరికరాలు గాక, ఈకాలంలో గీకుడురాళ్లు, మొనదేలిన రాతిముక్కలు, రంధ్రాలు చేసే పరికరాలు, రంధ్రాలు చేయబడ్డ రాళ్ళు మొదలైనవి కూడ ఈనాటి మానవునకు తెలుసు. చాల వరకు క్వార్‌జైట్ రాయితోగాని, ఇసుక రాతితోగాని, చేయబడ్డాయి. భారతదేశ నాగరికతతో మొట్టమొదటిసారిగా ఎముకలతో తయారయిన గీకుడు వస్తువులు ఉలలు, బరమాలు, ఈ మలి-పాతరాతి యుగంలో తయారయ్యాయి. అంతేగాకుండా, మొట్టమొదటిగా, కళ, అలంకరణల స్ఫురణకు సంబంధించిన ఛాయలు గోచరిస్తున్నాయి. భింబేట్కా గుహలలోను, అదంఘర్ కొండల్లోను, రాతిపై చెక్కబడ్డ చిత్రాలు, బేలన్ లోయలో బయల్పడిన ఎముకతో చేయబడ్డ బొమ్మ, నాటి మానవుని కళ, సౌందర్యోపాసనలకు తార్కాణంగా భావింపబడ్డాయి.

BRAOU

## 5.9 మధ్యశిలాయుగ పరికరాలు, స్థావరాలు

ఇటీవలి కాలంలో కనుగొనబడ్డ సూక్ష్మరాతి పని ముట్లను, మధ్య శిలాయుగానికి చెందినవిగా కనుగొన్నారు. ఈ దశను ఇంతక్రితం మలిరాతియుగం (Late stone age)గా భావించారు . సంస్కృతీపరంగా దీనిని మలిపాతరాతి యుగంగాను, కాలనిర్ణయపరంగా క్రీ.పూ. 8,000 సం.ల నాటి నుండి ప్రారంభమైందిగాను నిర్ణయింపబడింది. కొన్ని ప్రాంతాలలో క్రీ.పూ. 4,000 సం.ల వరకు కొనసాగిన ఈ సంస్కృతి, పాత రాతియుగానికి, నవీన శిలాయుగానికి మధ్యన పరివర్తనా కాలంగా పరిగణింపబడింది. ఛోటా నాగపూర్ ప్రాంతంలోను, కృష్ణా నది దక్షిణ భాగాన పలుచోట్ల, సూక్ష్మరాతియుగ స్థావరాలను విస్తృతంగా కనుగొన్నారు. మధ్య, పశ్చిమ భారతంలో మధ్య శిలా యుగానికి చెందిన పరిశ్రమలు మధ్య, మలి-పాత రాతియుగ సాంకేతిక సంప్రదాయాల నుండే అభివృద్ధి చెందాయి. పనిముట్లను తయారుచేయడానికి ఉపయోగించిన ముడి సరుకులో మాత్రం తేడా కన్పిస్తుంది. కళా కౌశల్యంతో తయారు చేయబడ్డ సూక్ష్మరాతి పనిముట్లతో పాటు, రాతి ఉలి కూడ ఉపయోగంలో ఉండేది. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని సరాయినహర్ రాయ్, రాజస్థాన్‌లోని బేజర్ అనే రెండు ముఖ్య ప్రాంతాల్లో బయల్పడిన స్థావరాల వల్ల, మధ్య శిలాయుగ మానవుని కార్యకలాపాలకు సంబంధించిన నూతన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పై వాటిలో, మొదటి ప్రాంతంలో మానవ నిర్మితమైన మొట్టమొదటి నివాస గృహానికి సంబంధించిన నిదర్శనం బయల్పడగా, రెండవ దానిలో పెంపుడు జంతువుల ఎముకలు, అసంఖ్యాకంగా కనుగొనబడ్డాయి.

## 5.10 మధ్య శిలాయుగ సంస్కృతి ముఖ్య లక్షణాలు

మధ్యశిలాయుగ మానవ స్థావరాలు కొండ గుహల్లోను, శిలా స్థావరాల్లోనేగాక, బాహ్య ప్రదేశాల్లో సైతం నెలకొని ఉన్నాయి. ఈ దశలో, సూక్ష్మ శిలా పరిశ్రమలో అభివృద్ధిని సాధించడమే గాక, అనేక ఇతర పరికరాలను కూడ నాటి మానవులు ఉపయోగించి సులభంగా వేటాడడం నేర్చుకున్నారు. అలాగే చేపలు పట్టే విధానంలో సైతం, నూతన మెళకువలనుపయోగించారు. ఎముకలేగాక దారువు (చెక్క)ను సైతం ఉపయోగించారు.


మధ్య శిలాయుగంలో గమనించాల్సిన ముఖ్య విషయమేమిటంటే, నాటి మానవుడు భౌగోళిక శిలా పరిణామ యుగానికి చెందిన ఉష్ణ పరిస్థితుల కనుగుణంగా తన అలవాట్లను, సాంప్రదాయాల్ని మలచుకొన్నాడు. ఇవి మానవ జీవన విధానాన్ని పూర్తిగా మార్చివేయడమే గాక అనేక నూతన ప్రాంతాలకు మానవుడు తరలిపోయేటట్లు చేసింది. అందువల్ల, మధ్య శిలాయుగ స్థావరాలలో వేటాడే సంస్కృతితో పాటు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిహ్నాలు కన్పిస్తాయి. కొన్ని మధ్య శిలాయుగ స్థావరాలలో బయల్పడిన కుక్కలు, పశువులు, మేకలు మున్నగు పెంపుడు జంతవుల ఎముకల వల్ల ఈ విషయం ఋజువయింది. పందేలలో ఉపయోగించే ఎన్నో రకాలైన పెంపుడు జంతవులకు చెందిన అవశేషాలు సైతం ఈ ప్రాంతాల్లో కనుగొనబడ్డాయి. ఈ కాలంలో వ్యవసాయం చేసి ఆహారాన్ని సేకరించిన వైనం కన్పించదు. రాతిపనిముట్లే ముఖ్య అవశేషాలుగా గల పాతరాతి యుగంలోని మలి దశలలో గాక, ఈ మధ్య శిలాయుగ స్థావరాలు కళాత్మకమైన రాతి చిత్తరువులను, క్రమబద్ధమైన తీరులో మలచబడ్డ ఎముకల చెక్కడాలను, ఆధారాలుగా అందిస్తున్నాయి. ఏమైనప్పటికినీ, పాత రాతి యుగానికి, మధ్య శిలాయుగానికి మధ్యనున్న పరివర్తనా కాలం నిర్విరామంగా కొనసాగినప్పటికి, ఆ నాగరికత దేశంలోని అన్ని ప్రాంతాలలోను, ఒకే విధంగా లేదు.

### ! మీ అవగాహనను పరీక్షించుకోండి -

1) ప్లైస్టోసీన్, హోలసీన్ యుగాలలో మొదటిది ఏది, తర్వాతది ఏది?

2) ప్రాచీన రాతియుగ ఆర్థిక వ్యవస్థ ముఖ్యంగా ------------ మీద మరియు ------------ మీద ఆధారపడింది.

3) మధ్యరాతియుగ పరికరాలు ముఖ్యంగా ------------ మరియు --------------- నుండి తయారయినాయి.


భారత ఉపఖండములో
నవీన శిలాయుగ సంస్కృతులు
సూచిక:
□ ఆధునిక పట్టణములు
▲ ఉత్తర నవీన శిలాయుగ స్థలములు
× తూర్పు నవీన శిలాయుగ స్థలములు
● దక్షిణ నవీన శిలాయుగ స్థలములు

BRAOU

## 5.11 నవీన శిలాయుగ సంస్కృతిలో మార్పులు

శిలా సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధితో నవీన శిలాయుగం ప్రారంభమైంది. ఈ యుగపు మానవులు నునుపుగాను, నాగరికంగా ఉండే రాతి పనిముట్లు వాడారు. రాతిగొడ్డలి ఈ నాటి అతి ముఖ్యమైన పనిముట్టు. ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఈ నాగరికతకు సంబంధించి బయల్పడిన వివిధ అవశేషాలు, ఆనాటి ఆర్థిక వ్యవస్థలో వచ్చిన విశిష్ట పరిణామాలను సూచిస్తున్నాయి. ఆహార సంపాదన కొఱకు వ్యవసాయం, పశుపోషణ ప్రారంభించడంతో ఈ మార్పు సంభవించింది. ఈ పరిణామాలతో పాటు సారెపై కుండలు చేయడం, నూలు వడకడం బట్టలు అల్లడం మొదలగునవి ఈ నవీన శిలాయుగంలో మానవుడు నేర్చాడు. ఈ విశిష్ట పరిణామం, ప్రాచీన రాతియుగ సంస్కృతుల నుండి ఈ యుగ సంస్కృతిని వేరుచేస్తున్నది. అంతేగాకుండా, వ్యవసాయం అభివృద్ధి చెందడం వల్ల, మానవ సమాజంలో మొట్టమొదటిగా సంచార జీవనం వెనుకబడి, గుంపులుగా స్థిర నివాసం ఏర్పరచుకొనే పద్ధతి ప్రారంభమైంది. పశ్చిమాసియాలో క్రీ.పూ. 9,000 - 7,000 సం.రాల నాటి స్థావరాలతో పోల్చి చూచి, ఇటీవలి కాలం వరకు దక్షిణాసియాలోనే మొట్టమొదటగా మొక్కల పెంపకం, సమగ్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఏర్పడినట్లు భావింపబడింది. (నవీన శిలాయుగానికి చెందిన ఈ నాగరిక స్థావరాలు, భారతదేశంలో క్రీ.పూ. 6,000 సం.రాల లోపుగానే వెలసిల్లినవి.) ప్రపంచ వ్యాప్తంగా చూస్తే, వ్యవసాయం మొట్టమొదటగా నేటి సిరియా, ఇరాన్ ప్రాంతాల్లో ప్రారంభమైందనేది వాస్తవం. అంతేగాకుండ, అప్పుడప్పుడు జరిగిన గుంపుల వలస విధానం వల్ల, ఈ నాగరిక ప్రభావం ఉప ఖండంలోని వాయవ్య ప్రాంతం మీద పడింది. అందుకు కారణం, ఈ కాలానికి చెందిన అతి ప్రాచీన స్థావరమైన ఖిలేగుల్ మహ్మద్, బలూచీస్థాన్‌లో వుంది. ఈ యుగం క్రీ.పూ. 4,000 సం.ల వరకు కొనసాగింది.

ఇటీవల భారతదేశంలో జరిగిన త్రవ్వకాల వల్ల ఇక్కడ స్వేచ్ఛాయుతమైన, స్వదేశీయమైన పద్ధతుల్లో వ్యవసాయం, పశుపోషణ అభివృద్ధి చెందాయనేది తెలుస్తూంది. మధ్య శిలాయుగ స్థావరమైన రాజస్థాన్‌లోని బాగోర్‌లో క్రీ.పూ. 4,500 సం.ల నాటి పశుగణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన సమాచారం లభించింది. ఉత్తరప్రదేశ్‌లోని బేలన్ లోయలోని కొల్డిహవా అనే నవీన శిలాయుగ స్థావరం, క్రీ.పూ. 4,500 నాటి ఆహార ధాన్యాల ఉనికిని తెలుపుతూంది. దిగువనున్న భారత ద్వీప కల్పంలోని నవీన శిలాయుగ సంస్కృతులు ప్రత్యేకమైనవి. ఇక్కడ క్రీ.పూ. సుమారు 2,300 సం.ల నాటి వరకు పశుపోషణ ఛాయలు కనపడవు.

## 5.12 ప్రాంతాల వారీగా నవీన శిలాయుగ సంస్కృతులు

శిలాయుగానికి చెందిన ఈ నూతన జీవన విధానం భారతదేశంలో ఒక్కొక్క ప్రాంతం. ఒక్కొక్క సంప్రదాయంలో నడిచింది. ఇంకో విధంగ చెప్పాలంటే ద్వీపకల్ప భారతదేశంలోని నవీన శిలాయుగ సంస్కృతులు ఆర్థిక వ్యవస్థలోను, స్థిర నివాస పద్ధతుల స్వభావంలోను, కుండలు తయారు చేసే తీరులోను, సమకాలీన భారతదేశంలోని వాయవ్య, ప్రాచ్య ప్రాంతాల పద్ధతులకు భిన్నంగా వున్నాయి. అందువల్ల మనం, భారతదేశంలోని నవీన శిలాయుగ సాంప్రదాయ ముఖ్య లక్షణాలను ప్రాంతీయపరంగా, వివరంగా పరిశీలిద్దాం. మానవుడు సాధించిన సాంకేతికాభివృద్ధి ఆధారంగా, పురావస్తు శాస్త్రజ్ఞులు నవీన శిలా యుగ స్థావరాలను ఆయా ప్రాంతాలలో వాడిన గొడ్డళ్లను బట్టి, ముఖ్య ప్రాంతాలుగా కనుగొన్నారు. కాశ్మీరు లోయలో శ్రీనగర్ దగ్గరగా బుర్జహోమ్ (Burzaham) అనే స్థావరం, త్రవ్వకాలలో బయల్పడింది. ఇది క్రీ.పూ. 2,400 సం.ల నాటిది. ఈ స్థావరంలోని ప్రజలు, పీఠభూమిపై పల్లపు నివాసాలలో నివసించేవారు. వీరు నునుపైన రాతి పని ముట్లనే గాక, మొనదేలిన పని ముట్లను, సూదులను, పంట్రకోలలను, ఆరె (చెప్పులు కుట్టు పరికరం)లను, రాతి గొడ్డళ్ళను వుపయోగించారు. కుక్కను పెంపుడు జంతువుగా చేసుకున్నారు. మొత్తంమీద, ఇక్కడ నవీన శిలాయుగ ప్రజలకు వ్యవసాయం, పశుపోషణ అంతగా తెలిసినట్టు లేదు. వారి ఆర్థికవ్యవస్థ, వేట, చేపలు పట్టడానికి పరిమితమై యుండవచ్చు. గరుకైన ఎఱ్ఱమట్టి కుండలను, పచ్చి యిటుకలను వాడారు. మరణించిన వారిని, వారు ఉపయోగించిన పని ముట్లతో సహా పాతి పెట్టేవారు.

## 5.13 దక్షిణ ప్రాంత లక్షణాలు

నవీన శిలాయుగపు రెండవ పెద్ద స్థావరం గోదావరి నదికి దక్షిణాన వున్న భారతద్వీప కల్పం. ఇక్కడ కొన్ని ప్రాంతాలలో, పాతరాతి యుగం నుండి నాగరికత కొనసాగతున్నప్పటికిన్నీ, కఠిన శిలలతో తయారైన గొడ్డళ్ళను బట్టి, నవీన శిలా యుగ స్థావరాల ఉనికి కనుక్కోవచ్చు. ఈ ప్రాంతంలో నవీన శిలా

యుగానికి సంబంధించిన స్థావరాలనేకం త్రవ్వకాలలో బయల్పడ్డాయి. కర్నాటకలో మస్కి, బ్రహ్మగిరి, హాళ్ళూరు, టెక్కలకోట, సంగకల్లు, టి.నరసిపూర్, ఆంధ్రప్రదేశ్‌లోని ఉట్నూరు, కేసరపల్లి, నాగార్జునకొండ, వీరపురం మొదలగునవి, నవీన శిలాయుగానికి చెందిన ముఖ్య స్థావరాలు. అలాగే, తమిళనాడులోని పయ్యంపల్లి, మంగళం అనే ప్రాంతాలు కూడ, దక్షిణ భారతదేశంలోని నవీన శిలాయుగ సంస్కృతిని గురించిన సమాచారాన్ని అందిస్తున్నాయి. ఈ నవీన శిలాయుగం మమారుగా, క్రీ.పూ. 2500 - 1000 మధ్య ఉండింది. (ఉట్నూరులో లభించిన ఆధారలననుసరించి, ఇది క్రీ.పూ. 2300 నం.ల ప్రాచీనత గల్గనట్టిది)

ఈ స్థావరాలు సాధారణంగా నల్లరాతి కొండల (Granite Hills)పైన, లేదా నదీ తీరంలోని పీఠభూమిపైన ఏర్పడి వున్నాయి. ఇక్కడి నవీన శిలాయుగ నివాసులు ఎక్కువగా పశు పోషకులుగా జీవించారు. వీరు కాలానుగుణంగా స్థావరాలను మార్చుతుండేవారు. తమ నివాసాల చుట్టూ గుంజలను పాతి, దొడ్లను నిర్మించుకునే వారు. ఈ ఆవుల దొడ్లలోనే పేడను నిల్వ వుంచి, తాము ఆ ప్రాంతాన్ని విడిచి వెళ్ళేటప్పుడు, ఆ పేడ కుప్పలను తగులబెట్టేవారు. దక్కన్ పీఠభూమిలో ముఖ్యంగా ఆంధ్ర, కర్నాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో, ఇలా ఏర్పడిన బూడిద గుట్టలు ఎన్నో బయల్పడ్డాయి. ఆవులనే గాక గొర్రెలను, మేకలను సైతం, మచ్చిక చేసుకున్నారు. పైన పేర్కొన్న ప్రదేశాలలోని రెండవ దశకు చెందిన నాగరికతా అవశేషాలలో, మట్టి నేలతో ఉన్న గుండ్రని గుడిసెలు బయటపడ్డాయి. ఇళ్ళను మట్టితోను, రెల్లుతోను నిర్మించుకున్నారు. ఈ విధంగా నివాసాలేర్పడడంతో, వ్యవసాయం ప్రాధాన్యత క్రమంగా హెచ్చింది. రాగి, ఉలవ పంటలను ఎక్కువగా పండించారు. ఆ తరువాత, సారెపై తయారైన రకరకాలైన ఆకారాలు గల కుండలు వాడకంలోకి వచ్చాయి. ధాన్యం, పాలు మొదలైన వాటిని భద్రపరచుకోవడానికే గాక, వండుకొనడానికి, తినడానికి కూడ మట్టి పాత్రలు వాడారు. టెక్కలకోట, హాళ్ళూరు, పయ్యంపల్లి, పిక్లిహాళ్ మొదలగు చోట్ల బయల్పడిన స్థావరాలలో, రాతి గోడలపై ఆధారపడ్డ పరిశ్రమలు కొనసాగిన ఆనవాళ్ళున్నాయి. క్రీ.పూ. 1500 తర్వాత మాత్రం, ఈ ప్రాంతాల్లో రాగి ఉపయోగించారు. మొత్తం మీద, దక్షిణ ప్రాంతంలోని నవీన శిలాయుగ స్థావరాలలోని నాగరికత, పరంపరాగతంగా కొనసాగింది.

## 5.14 తూర్పు ప్రాంత లక్షణాలు

ఇంక, నవీన శిలాయుగ సంస్కృతి విలసిల్లిన మూడవ ప్రాంతం. అస్సాంలోని కొండలమయమైన ప్రాంతలు, మేఘాలయలోని గారో కొండల్లోను, ఈశాన్య ప్రాంతమూల భాగంలోను, పదునైన రాతి గొడ్డళ్ళు మాత్రం లభ్యమవుతున్నాయి. వీటి కాల నిర్ణయం చేయడం గాని, వీటికి దక్షిణ, ఉత్తర ప్రాంతాలలోని నవీన శిలాయుగ పరికరాలకు గల సంబంధాన్ని గుర్తించడం గాని, కష్టసాధ్యంగా వుంది. పశ్చిమ భారతదేశంలో నవీన శిలాయుగ స్థావరాలు, వింధ్య పర్వతాల ఉత్తర కొండ చరియ ప్రాంతాల్లోను, ఉత్తరప్రదేశ్‌లోని బందా జిల్లాలోను కన్పిస్తున్నాయి. తూర్పు బీహారులోను, బెంగాల్ పశ్చిమ ప్రాంతంలోను, ఒరిస్సాలోని కొన్ని చోట్ల, ఈ అవశేషాలు త్రవ్వకాల అవసరం లేకుండా, భూమి పైన నే లభించాయి. పైన పేర్కొన్న ఈ ప్రాంతాలన్నింటిలో ఎక్కడా కూడ త్రవ్వకాలు జరగకపోవడం వల్ల, నవీన శిలాయుగ సంస్కృతికి చెందిన ఇతర విషయాలు అంతగా తెలియరావడం లేదు. తూర్పు ప్రాంతాలలోని నవీన శిలాయుగ స్థావరాల్లో, వరి ధాన్యం పండించినట్లు అభిప్రాయపడుతున్నారు. ఇది, ఆ సంస్కృతికి సంబంధించిన మరో విశేషం.

## 5.5 నవీన శిలాయుగ సంస్కృతుల ప్రాముఖ్యత

మొత్తం మీద, నవీన శిలాయుగ సంస్కృతిని గురించిన విశిష్ట విషయ మేమంటే, భారత ఉప ఖండంలో మొట్టమొదటిసారిగా గ్రామాలేర్పడ్డాయి. అలాగే, మొట్టమొదటగా వ్యవసాయం చేసి, పంటలు పండించడం ఆరంభమైంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పశుపోషణపై ఆధారపడింది. వీరే మొట్టమొదటగా స్థిర నివాస జీవనాన్ని ప్రారంభించి, భారతీయ నాగరికతకు పునాది వేశారు.

## 5.16 సాంకేతిక శాస్త్రం ఆర్థిక వ్యవస్థల అభివృద్ధి

మానవుని భౌతిక జీవనంలో ఆహార లభ్యత అత్యవసరమైన అంశం. ఆదిమ మానవులు మొట్టమొదట వేటాడే గుంపులుగాను, ఆ తర్వాత పురాతన గ్రామీణ వ్యవసాయ సముదాయాలుగాను, ఏ విధంగా జీవనాన్ని కొనసాగించిందీ ఇంతకు ముందే గమనించాం. పాతరాతి యుగాలలో వారుపయోగించిన పనిముట్లను జాగ్రత్తగా



BRAOU

పరిశీలించినట్లయితే, నాటి మానవుడు తనకు లభ్యమైన ముడి పదార్థాలను, తనకున్న నైపుణ్యాన్ని, వస్తువులను ఉపయోగకరంగాను, అందంగాను తయారు చేసుకోవడంలో, ఎప్పటికప్పుడు అభివృద్ధి పరచుకోవాలని ఎంతగా ప్రయత్నించిందీ, బోధపడుతుంది. అక్కడ వాడిన వస్తువులలో సాధించిన అభివృద్ధి, ఆయా ప్రాంతాల్లో లభ్యమైన ముడి పదార్థాలలో వ్యక్తమవుతూంది. ఉదాహరణకు, మధ్య పాత రాతియుగం నాటి పని ముట్లు, తొలి పాత రాతియుగ పనిముట్లపై కొంత అభివృద్ధిని సాధించాయి. రెండింటిలోను, వారు పగులగొట్టుట తెలిసిన రాతినే వాడారు. ఎటు తిరిగి, మొదటి దశలో మొనదేలిన రాతి ముక్కలను పనిముట్లుగా వాడితే, ఆ తర్వాత దశలోని వేటగాండ్రు గండశిలలతో శిలలను చెక్కి, వస్తువులు చేసే పరికరాలను తయారు చేసి ఉపయోగించారు. మొనదేలిన రాతి పనిముట్లు వేటాడడంలోనూ, ఇంకా అనేక విధాలుగాను ఉపయోగపడేటట్లు తయారు చేశారు.

పాత రాతియుగ మలిదశలోను, మధ్య శిలాయుగంలోనూ, అనేక చోట్ల ముఖ్యంగా మధ్య భారతదేశంలో, శిలా పరిశ్రమల సంఖ్య అభివృద్ధి చెందింది. అంతేగాకుండా, నాణ్యమైన పని ముట్లు కూడ ఉత్పత్తి అయ్యాయి. క్రమబద్ధమైన పద్ధతులలో పని ముట్లను తయారు చేసుకోలేని అనేక అనాగరిక సముదాయాలకు సైతం, ఈ పద్ధతులు క్రమంగా వ్యాపించాయి. ఈ ప్రాంతాల్లో పరికరాలను తయారు చేయడానికి అవసరమయ్యే ముడి పదార్థాల లభ్యతను బట్టి, ఆయా చోట్ల, ఆయా పరిశ్రమలు విస్తృతంగా నెలకొన్నాయి. పాత రాతి యుగం నాటి ఈ పరిశ్రమలు అభివృద్ధి చెంది, నవీన శిలాయుగానికి పునాది వేశాయి. ఈ నవీన శిలాయుగంలో మరికొంత అభివృద్ధి జరిగి, రాతి వ్యవసాయ పనిముట్లను ఉపయోగించడం మొదలైంది.

శిలాయుగాల్లో, ఒక దశ పూర్తిగా అదృశ్యమై మరో దశ అవతరించలేదు. నవీన శిలాయుగం నాటి ఆర్థిక వ్యవస్థలోని ప్రజలు, ఇంకొంత వెనుకబడివున్న వేటాడే సముదాయాలు, ఒక కాలంలో జీవిస్తూ, తమకవసరమయ్యే వస్తువులను, ముడి పదార్థాలను, పరస్పరం మార్పిడి చేసుకుంటూ వుండేవారు. దీన్నిబట్టి, క్రొత్త రాతియుగ, లేదా నవీన శిలాయుగ సంస్కృతులు ఆహారోత్పత్తిలో, స్వయం సమృద్ధిని సాధించలేదనే అనుకోవాలి. లభ్యమైన ఆధారాలను బట్టి, భారతదేశంలో గ్రామీణ పశుగణ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలు ఒకే సమయంలో చాలా కాలం ప్రవర్ధిల్లినట్లు తెలుస్తుంది. ఈ విధంగా వేటనుండి గ్రామీణ జీవనానికి, అక్కడి నుండి వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు పరిణామం, క్రమబద్ధంగా, సంపూర్ణ మార్పులతో కూడినదని, హఠాత్ సంఘటనలుగా జరుగలేదనేది, సుస్పష్టమవుతుంది. నవీన శిలాయుగంలోని పరిణమించిన ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు, భారత ఉప ఖండంలో వచ్చిన వాతావరణ మార్పులే కారణం. ఋతువులకనుగుణంగా వచ్చే వర్షపాతం, పుష్కలమైన నీటి లభ్యతను బట్టి, ఇక్కడ పంటలు పండించబడ్డాయి.

## 5.17 రాతియుగంలో కళ

శిలాయుగం నాటి చరిత్ర పూర్వయుగపు సంస్కృతులలో, మానవుడు రాతితో చేసిన పనిముట్లు, ఆయుధాలపై మాత్రమే ఆధారపడవలసి రావడం వల్ల, వారి సంస్కృతి అంతగా అభివృద్ధి చెందలేదు. శిలల పైననే తమ కళ, సౌందర్యోపాసనలను వ్యక్తం చేశారు. ముఖ్యంగా, పాత రాతియుగంనాటి పనిముట్లు, కళలను ప్రదర్శించడానికి చేసినవా, లేక పని ముట్లుగా వాడుకునేందుకు తయారు చేయబడ్డవా, అనే విషయాన్ని నిర్ణయించి చెప్పడం కష్టం. అంటే కళను, ఉపయోగాన్ని మేళవించి, పని ముట్లను తయారుచేసుకున్నారు. శిలాయుగ మానవులు కళల పట్ల ఆసక్తినే గాక, సాంఘిక, మత విషయాలలో ఆసక్తిని కూడ కల్గి ఉండేవారు. అనేక వేల సంవత్సరాల నాడు వారు రాతిపై చెక్కిన చిత్తరువులే, అందుకు నిదర్శనం. మధ్య భారతదేశంలోని మలిరాతి యుగంనాటి శిలాచిత్తరువులలోను, కర్నాటకలోని నవీన శిలాయుగంనాటి రాతి చిత్రాలలోను, నాటి ప్రజల సాంప్రదాయాలు బహిర్గతమవుతున్నాయి. ఇవి కేవలం, వారిలోని సౌందర్యోపాసనను బహిర్గతం చేసికొనేటందుకే గాని, ఏ ప్రత్యేక ప్రయోజనాన్ని ఆశించి, చిత్రించినవి కావు. రాతి చిత్రాల్లో ముఖ్యమైనవి జంతువుల చిత్రాలు, వేటాడే సన్నివేశాలకు సంబంధించినవి. ఈ చిత్రాల్లో బాణాలు, విల్లంబులు ధరించిన మనుషుల చిత్రాలను సజీవంగాను, కర్తవ్యోన్ముఖులైనట్లు గాను, చిత్రించడం విశేషం. నవీన శిలాయుగంలో మట్టి పాత్రలపై బొమ్మలను తయారు చేయడం వంటి, కళాత్మక కార్యకలాపాలు సామాన్య ప్రజానీకంలో కూడా బాగా ప్రాకినాయి.

## 5.18 రాతి యుగంలో మతం

పురావస్తు ఆధారాలను బట్టి, ఆదిమ శిలాయుగ జన సమూహాలలో మత విశ్వాసాలున్నట్లు స్పష్టంగా తెలియడంలేదు. వేటాడే గుంపులకు చెందిన అనాగరిక మానవుని అవశేషాల అధ్యయనం వల్ల నాటి మానవులు



BRAOU

శవ ఖననానికి ప్రాముఖ్యత ఇచ్చినట్లు వెల్లడైంది. పైగా, అనేక రకాల మత నమ్మకాల, వేటలో విజయాన్ని కాంక్షించే వారని తెలుస్తుంది. ఏమైనప్పటికీ, మానవుడు పంటలు పండించడం ప్రారంభించిన తరువాత, పంటలు పుష్కలంగా పండించేందుకు, పునర్జన్మలో నమ్మకంతోను, మత విశ్వాసాలను ఏర్పరచుకున్నాడు. నేటి జానపదుల్లోని మత విశ్వాసాలు, ఆరాధనా పద్ధతులలోని కొన్ని అంశాలు, బహుశా భారతదేశంలో అతి పురాతన స్థావరాలైన నవీన శిలాయుగంలో ఆవిర్భవించిన పద్ధతుల నుండి గ్రహించినవే అయి వుండాలి.

## I. మీ అవగాహన పరీక్షించుకోండి

1) నవీన శిలా యుగంలో జరిగిన మార్పులను తెలుపండి
2) ఉత్తర దక్షిణ ప్రాంతాలలోని నవీన రాతియుగ సంస్కృతులలో వున్న ముఖ్య భేదాలను వర్ణించండి.
3) రాతియుగంలో కళ, మతం, గురించి రాయుము.

## 5.19 సంగ్రహంగా

1) a) భారత ఉపఖండంలో దాదాపు 5 లక్షల సంవత్సరాల నుండి మానవ ఉనికి ఉందని చెప్పవచ్చును.
   b) ప్రాచీన రాతియుగం దాదాపు 3 లక్షల సంవత్సరాల నుండి 20000 సంవత్సరాల వరకు వుండింది.
   c) మధ్య రాతియుగం, సుమారు క్రీ.పూ. 10000 నుండి క్రీ.పూ. 80000 వరకూ వుండింది.
   d) నవీన రాతియుగంలో మానవుడు క్రమంగా రాతి పరికరాలు చేయడం నేర్చుకున్నాడు. భారత ఉపఖండంలో అతి ప్రాచీన రాతి యుగ పరికరాలు సోన్ నదీ లోయలో దొరికినాయి.

2) ప్రాచీనరాతియుగంలో మానవుడు క్రమంగా రాతి పరికరాలు చేయడం నేర్చుకున్నాడు. భారత ఉపఖండంలో అతి ప్రాచీన రాతియుగ పరికరాలు సోన్ నదీలోయలో దొరికినాయి.

3) మధ్య రాతి యుగంలో రాతి ఉలి, గీకుడు రాళ్ళు, రంధ్రాలు చేసే రాతి పరికరాలు ఉపయోగించబడ్డాయి.

4) నవీన రాతియుగంలో నునుపుగా వుండే రాతి పని ముట్లను వాడారు. అందులో ముఖ్యమయినది రాతి గొడ్డలి.

5) భారతదేశ రాతియుగ సంస్కృతులలో ప్రాంతీయ భేదాలుండేవి.

6) నవీన శిలాయుగంలో ప్రజలు స్థిర నివాసమేర్పరుచుకుని ఎక్కువగా పశు పోషణ మీద ఆధారపడ్డారు. ఆ యుగంలో గ్రామాలు ప్రారంభమయినాయి. వ్యవసాయం కూడా ప్రారంభమయింది.

BRAOU

## 5.20 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు

I 1) మొదట ప్లేస్టోసీన్ తర్వాత హాలసీన్.

2) వేట మరియు ఆహార సేకరణ

3) చెర్ట్ మరియు జెస్పర్

II 1) నవీన రాతియుగంలో ప్రజలు నునుపైన రాళ్ళతో తమ పని ముట్లను తయారు చేసుకున్నారు. వ్యవసాయం, పశుపోషణ, ఈ కాలంలో ప్రారంభమయింది. వ్యవసాయం ప్రారంభం కావడంతో స్థిర జీవితం కూడా ప్రారంభమయింది. కుండలు చేయడం, నూలు వడకడం, బట్టలు నేయడం, వంటి నూతన వృత్తులు కూడా ప్రారంభమయినాయి.

2) నవీన రాతియుగంలో ఉత్తర ప్రాంతంలో ప్రజలకు వ్యవసాయం, పశు పోషణ తెలియదు. వారి ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా వేట, చేపలు పట్టుట మీద ఆధారపడింది! దక్షిణ ప్రాంతంలో నవీన రాతి యుగంలో చాలా మంది పశువుల కాపరులుగా వుండేవారు. వారు గుడిసెలలో నివసించినట్లు కూడా తెలుస్తూంది. వారు కుండలను సామాగ్రిని నిలువ వుంచుకోవడానికే కాకుండా, వండుకోవడానికి, భుజించడానికి కూడా ఉపయోగించారు.

3) రాతియుగం నాటి మానవునికి కళ దృష్టి వుండింది. ఆనాటి గుహల్లోని చిత్రాలు, కుండల మీద చిత్రాలు. రాతితో తయారయిన కళాఖండాలు, ఆనాటి కళకు నిదర్శనాలు. వారి చిత్రాలలో ముఖ్యంగా పశువుల వేటను గురించి చిత్రించినారు. వారి మతానికి సంబంధించిన స్పష్టమయిన ఆధారాలు లభించలేదు. చనిపోయిన వారిని పూడ్చిపెట్టే ఆచారం వుండింది. వ్యవసాయం అభివృద్ధి చెందిన తర్వాత క్రమంగా వారిలో మత విశ్వాసాలు ఏర్పడి వుండపచ్చు.

## 5.21 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.**

1) ప్రాచీన శిలాయ్యుగ కాలంలో రాతినుపయోగించు విధానమెట్లు అభివృద్ధి చెందింది? ప్రాంతీయతా భేదాలను చూపుటకుదాహరణలనిమ్ము.

2) భారతదేశంలోని భిన్న ప్రాంతాలలో అభివృద్ధి చెందిన నవీన శిలాయుగ సంస్కృతుల శాస్త్ర ఆర్థిక వ్యవస్థల పరిణామక్రమాన్ని సమీక్షించుము.

3) శిలాయుగంలోని సాంకేతిక శాస్త్ర, ఆర్థిక వ్యవస్థల పరిణామక్రమాన్ని సమీక్షించుము.

**II క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయుము.**

1) శిలాయుగ సంస్కృతుల స్థూల కాల నిర్ణయాన్నెట్లు చేస్తారు?

2) భౌగోళిక శిలా పరిణామ లేక భూగర్భ యుగాన్ని గురించి రాయుము.

3) ఎగువ పాత రాతియుగానికి చెందిన పనిముట్లను వర్ణించుము.

4) మధ్య శిలాయుగ పనిముట్ల స్థావరాల గురించి రాయండి.

5) శిలాయుగం నాటి కళాభివృద్ధిని పరిశీలించుము.

## 5.22 ఉపయుక్త గ్రంథాలు


1. Alkhin B.R. : *The Birth of Indian Civilization*
2. Basham A.L. : *The Wonder that was India.*
3. Jha D.N : *Ancient India – A introduction outline*
4. Kosambi D.D. : *The Culture and Civilization of Ancient India: An Historical Outline*
5. Majumdar R.C.
   Pusalkar A.D. (eds) : *The Vedic Age, Bharatiya Vidya Bhavan series volume I*
6. Majumder R.C., Raychaudhari H.C.& Datta K.K. Advanced History of India
7. Romila Thapar : *History of India Vol.I*
8. Romila Thapar : *Studies in Ancient Indian Social History*
9. Sankalia H.D. : *An Introduction of Indian Archaeology*
10. Sharma R.S. : *Ancient India.*
11. Wheeler R.F.M. : *The Indus Civilization and Beyond*
12. వారణాసియశోదాదేవి & బి.యస్.యల్.హాను భారతదేశ చరిత్ర-సంస్కృతి, ప్రథమ భాగం,తెలుగు అకాడమి ప్రచురణ


— అలోకా పరాషర్ సేన్

BRAOU

# భాగం - 6 హరప్పా నాగరికత

విషయక్రమం


6.0 లక్ష్యాలు

6.1 పరిచయం

6.2 ప్రారంభం, వ్యాప్తి, కాలం

6.3 నాగరికత ప్రాంతాల్లో సాంస్కృతిక సమైక్యత.

6.4 నిర్మాణావశేషాలు.

6.4.1 కోటస్థలాలు.

6.4.2 గొప్పస్నాన వేటికలో ధాన్యాగారాలు.

6.4.3 పట్టణ నిర్మాణ ప్రణాళిక.

6.5 రాజకీయ వ్యవస్థ.

6.6 ఆర్థిక పరిస్థితులు.

6.6.1 వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ.

6.6.2 సాంకేతిక విజ్ఞానం. వృత్తులు.

6.6.3 వ్యాపారం.

6.7 మతజీవనం.

6.8 కళ.

6.9 నాగరికత క్షీణత.

6.10 భారతదేశంలో ఇతర లోహ-రాతి యుగ సంస్కృతులు

6.11 సంగ్రహంగా.

6.12 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు

6.13 పరీక్ష నమూనా ప్రశ్నలు

6.14 ఉపయుక్త గ్రంథాలు.


## 6.0 లక్ష్యాలు.

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాల గురించి తెలియాలి.

1) హరప్పా నాగరికత ప్రారంభం, వ్యాప్తి, కాలం.

2) ఆ నాగరికత కట్టడ అవశేషాలు.

3) ఆనాటి రాజకీయ వ్యవస్థ.

4) ఆనాటి ఆర్థిక సాంఘిక పరిస్థితులు.

5) ఆనాటి మతం, కళ.



BRAOU

# విషయ సూచిక

పరిచయం

## ఖండం 1 : అనాది నుండి క్రీ.పూ. 6వ శతాబ్దం వరకు.

భాగం - 1 : చరిత్ర అంటే ఏమిటి, నిర్వచనం, పరిధి. 1

భాగం - 2 : చరిత్ర ప్రాధాన్యత, ఇతర సామాజిక శాస్త్రాలతో దానికున్న సంబంధం. 11

భాగం - 3 : భారత దేశ భౌగోళికాంశాలు, దేశ చరిత్ర పై వాటి ప్రభావం. 20

భాగం - 4 : భారతదేశచారిత్రకాధారాలు, చరిత్ర పూర్వ యుగం, ప్రాచీన చరిత్ర. 28

భాగం - 5 : శిలాయుగ సంస్కృతులు. 37

భాగం - 6 : హరప్పా నాగరికత 50

భాగం - 7 : ఆర్యులు జన్మస్థానం, వైదికవాజ్ఞయం. 63

భాగం - 8 : వేదకాలంలోని పరిస్థితులు. 70

భాగం - 9 : జైన బౌద్ధమతాల పుట్టుక,సూత్రాలు 80

భాగం - 10 : ఉత్తర భారతదేశంలో క్రీ.పూ. 6 వ శతాబ్దం నుండి క్రీ.పూ. 4 వ శతాబ్దం వరకు రాజకీయ పరిస్థితులు. 93

## ఖండం 2 : మౌర్యయుగం నుండి క్రీ.పూ. 7 వ శతాబ్దం వరకు భారతదేశం.

భాగం - 11 : మౌర్యులు 101

భాగం - 12 : మౌర్యుల పరిపాలన, సాంఘిక, మత, ఆర్థిక పరిస్థితులు. 111

భాగం - 13 : సంగంయుగం - సాహిత్యం, దాని ప్రాముఖ్యత 119

భాగం - 14 : కుషాణులు, కనిష్కుడు 124

భాగం - 15 : సాతవాహనులు, చేదిరాజులు 132

BRAOU

భాగం - 16 : గుప్తకాలంలో, రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరిస్థితులు 143

భాగం - 17 : గుప్తయుగంలో సాంస్కృతిక పరిస్థితులు 156

భాగం - 18 : హర్షుడు, రాజకీయ ఘనకార్యాలు, పరిపాలన 166

భాగం - 19 : క్రీ. పూ. 7 వ శతాబ్దిలో ఆర్థిక సాంస్కృతిక పరిస్థితులు 172

భాగం - 20 : పల్లవ, చోళ, చాళుక్య, రాష్ట్రకూటులు. 180

భాగం - 21 : దక్కన్, దక్షిణ భారతదేశంలో క్రీ.పూ. 7 నుండి 13 వ శతాబ్దాలలో పరిస్థితులు. 197

భాగం - 22 : దక్షిణ భారత పరిపాలనా వ్యవస్థ. 219

**ఖండం 3:** క్రీ.పూ. 650 నుండి క్రీ.పూ. 1200 వరకు ఉత్తర భారతదేశం.

భాగం - 23 : రాజపుత్రులు, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులు. 231

భాగం - 24 : అరబ్బు, గజ్నీ, ఘోరి దండయాత్రలు. 243

భాగం - 25 : ఢిల్లీ సల్తనత్ పటిష్టత, విస్తరణ. 250

భాగం - 26 : ఢిల్లీ సల్తనత్ కాలంనాటి పరిపాలన, ఆర్థిక, సాంఘిక పరిస్థితులు. 264

భాగం - 27 : మతోద్యమాలు, వాటి ప్రాముఖ్యత. 274

**ఖండం 4:** దక్షిణ భారత దేశం

భాగం - 28 : కాకతీయులు, హోయసాలులు 285

భాగం - 29 : విజయనగర సామ్రాజ్య పరిస్థితులు. 296

భాగం - 30 : బహ్మనీ రాజ్యోద్భవం, విచ్ఛిన్నత. 313

పదకోశం

పాఠ్యప్రణాళిక


BRAOU

6) నాగరికత క్షీణతకు కారణాలు.

6.1 పరిచయం

మొట్టమొదటి లోహాల వాడకం, లిపి, రాతలకు సంబంధించిన సమాచారం గల, భారతీయ చరిత్ర పూర్వయుగాన్ని గూర్చి ఈ పాఠంలో మనం అధ్యయనం చేస్తాం అంటే, శిలలతోను, కొయ్యలతోను, ఎముకలతోను తయారైన వస్తువులను ఈనాడు వాడలేదనిగాదు. లోహం యొక్క వాడకం, సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధిని సాధించింది. భారత ఉపఖండంలోని కొన్ని ప్రాంతాలలో, వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ యొక్క అభివృద్ధిపై ఎంతో ప్రభావాన్ని చూపింది. ఈ ప్రాంతంలో మొట్టమొదటిగా పట్టణ నాగరికత అభివృద్ధి చెందడానికి ఇదే పునాది అయింది. హరప్పా సంస్కృతిని కేవలం లోహ సంస్కృతిగా పరిగణించడం సబబుకాదు. క్రీ.పూ. 3,000 సంవత్సరాలనాటి దక్షిణాసియాలోని మొట్టమొదటి పట్టణ నాగరికతగా దీనికి విశిష్ట స్థానముంది.

హరప్పా నాగరికతతో సమకాలీనంగాను, ఆ తర్వాత కూడా విలసిల్లిన అనేక లోహ శిలా సంస్కృతులు మనకు తెలుసు. వాటి ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ వ్యవసాయ రంగంపై ఆధారపడివుంది. పట్టణ నాగరికత వారికి తెలియదు. ఈ విధమైన స్థావరాలన్నింటి లక్షణాలను బట్టి, ఈ సంస్కృతిని తామ్ర – శిలాయుగ సంస్కృతి అన్నారు. భారతదేశంలో మనకు తెలిసినంత వరకు హరప్పా సంస్కృతి అతి ప్రాచీనమైనట్టిది. అంతేగాక, ఇది తామ్ర – శిలాయుగ సంస్కృతులలో బాగా పరిణతి చెందిన సంస్కృతి కూడా. హరప్పా సంస్కృతి ఆవిర్భావం, తీరుతెన్నులూ, పతనాలను వర్ణించడమే ఈ పాఠం ముఖ్యోద్దేశ్యం.

## 6.2 ప్రారంభం, వ్యాప్తి, కాలం.

హరప్పా పూర్వయుగ సంస్కృతులకు చెందిన స్థావరాలు కొన్ని చరిత్రగతమైన తర్వాత, దాదాపు 3వ సహస్రాబ్ది ఆరంభంలో, సింధులోయ నాగరికత లేదా, హరప్పా నాగరికత అని పిలువబడే ఈ నాగరికత ఆరంభమైంది. ఇది ముఖ్యంగా, పట్టణ నాగరికత. ఈనాగరికతలో రాగి, కంచు లోహాలు ఎక్కువగా ఉపయోగింపబడ్డాయి. 1921 నాటి త్రవ్వకాలలో, పంజాబ్‌లోని 'మాంట్ గోమరీ' జిల్లాలోని 'హరప్పా'లో ఈ నాగరికతా స్థావరాలు బయల్పడడం వల్ల, ఈ నాగరికత హరప్పా నాగరికత' అని పిలువబడింది. ఈ నాగరికత పంజాబ్‌లోని ఇంకా అనేక ప్రాంతాలలోనే గాక, సింధు, బెలుచిస్థాన్, గుజరాత్, రాజస్థాన్, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలోగూడా బయల్పడింది. హరప్పా నాగరికతను పోలిన నాగరికతా స్థావరాలు, ఉపఖండంలోని వాయువ్య ప్రాంతంలో వ్యాపించిన ఈ లక్షణాలుగల సంస్కృతిని, హరప్పా సంస్కృతిగా పరిగణించడం జరిగింది. పురావస్తు శాస్త్రజ్ఞులచేత కనుగొనబడిన మరో ముఖ్యమైన హరప్పా నాగరికతా స్థావరం 'మొహంజొదారో.' ఇది హరప్పాకు 483 కి.మీ దూరంలో వుంది. ఇప్పుడు ఈ రెండు ప్రాంతాలు పాకిస్తాన్‌లో ఉన్నాయి.

భారతదేశంలోని ఈ లోహ యుగ సంస్కృతి స్వభావాన్ని గ్రహించడానికి, ఈ రెండు ప్రాంతాలలోని వస్తు అవశేషాలు (పనిముట్లు, భవన శిథిలాలు) ఎంతో అవశ్యకమైనవి. పురావస్తు శాస్త్రజ్ఞుల నిరంతర కృషివల్ల, హరప్పా నాగరికతా వ్యాప్తి మనకు తెలియవస్తోంది. ఇది, ఉత్తరాన జమ్మునుండి దక్షిణాన నర్మదాలోయ వరకు, తూర్పున ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్‌వరకు, పశ్చిమాన బెలూచిస్తాన్ యొక్క మక్రాన్ తీరము వరకు విస్తరించి వుంది. ఈ విస్తృత ప్రాంతంలో హరప్పా మొహంజదారోలలోనే కాకుండా, ఇతర ప్రాంతాలలో సైతం, పట్టణ నాగరికత అభివృద్ధి చెందింది. అమ్రి (Amri) చన్హుదారో, కోట్‌డిజి (Kot Digi) కాలిబంగన్, లోథాల్, బన్‌వాలీ మొదలగునవి ఇట్టివానిలో ముఖ్యమైనవి.

వాయువ్య భారతాన వెలసిన ఈ నాగరికతా ఆవిర్భావాన్ని గూర్చి, ఇటీవలి వరకు వివాదాస్పదంగానే ఉంది. కొందరు పురావస్తు శాస్త్రజ్ఞులు ఈ నాగరికతను సుమేరియన్లు, సింధులోయకు వ్యాపింపజేశారని అభిప్రాయపడ్డారు. సుమేరియన్లు 'టైగ్రిస్'యూఫ్రటిస్' లోయలో, అంటే ప్రస్తుత ఇరాక్‌లో నివసించేవారు. కానీ ఇటీవల సింధు, పంజాబు ముఖ్యంగా బెలుచిస్థాన్‌లో అనేకచోట్ల జరిగిన త్రవ్వకాలవల్ల, హరప్పా నాగరికత స్వదేశీయమైనదనే విషయం ఋజువవుతుంది. అంటే, ఈ నాగరికతపై బాహ్య ప్రభావాలు బొత్తిగా లేవని కాదు. పైగా మరో ముఖ్య విషయమేమంటే, సింధు నాగరికతలోని ప్రజలు 'మెసపుటేమియా'లోని 'సుమేరియన్ల'తో ఎక్కువగా వాణిజ్య సంబంధాలు సాగించారు. అంటే, ఈ రెండు నాగరికతల మధ్య వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు బాగా నడచాయన్నమాట.

BRAOU

9. Sankalia H.D. : *An Introduction to Indian Archaeology.*

10. Sharma R.S : *Ancient India.*

11. Wheeler R.F.M. : *The Indus Civilization and Beyond.*

12. వారణాసియశోదా దేవి& బి.ఎస్.ఎల్.హనుమంతరావు. : భారతదేశచరిత్ర-సంస్కృతిప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ

– అలోకా పరాషర్ సేన్

BRAOU

# భాగం-7 ఆర్యుల జన్మస్థానం, వేద వాఙ్మయం

విషయక్రమం

7.0 లక్ష్యాలు

7.1 పరిచయం

7.2 ఆర్యుల భాషా సంబంధాలు

7.3 ఆర్యుల జన్మ స్థానాన్ని గురించి సిద్ధాంతాలు

7.4 భారత – ఐరోపా సంస్కృతులలో సామీప్య లక్షణాలు

7.5 భారతదేశంలో మొదటి ఆర్యుల స్థావరాలు

7.6 వేద వాఙ్మయం – నాలుగు వేదాలు

7.6.1 ఇతర వేద వాఙ్మయం

7.6.2 వేద వాఙ్మయ కాల నిర్ణయానికి పురావస్తు ఆధారాలు

7.7 భారతీయ సంస్కృతికి ఆర్యుల సేవ

7.8 సంగ్రహంగా

7.9 మీ అవగాహన అంచనా వేసుకోండి – జవాబులు

7.10 పరీక్ష నమూనా ప్రశ్నలు

7.11 ఉపయుక్త గ్రంథాలు

## 7.0 లక్ష్యాలు

ఈ పాఠం ఈ క్రింది విషయాలను గురించి తెలియజేస్తుంది.

1) ఆర్యుల జన్మ స్థానాన్ని గురించిన సిద్ధాంతాలు

2) తొలి, మలి వేద సాహిత్య స్వరూపం, అందులోని విషయాలు

3) వేద వాఙ్మయ కాల నిర్ణయానికి సంబంధించిన సిద్ధాంతాలు

B R A O U

## 7.1 పరిచయం

ఇంతకు ముందు ఖండంలో చరిత్ర పూర్వ యుగం గురించీ, సింధు లోయలో విలసిల్లిన తొలి భారతీయ నాగరికత గురించి వివరించబడింది. ప్రస్తుత భాగంలో, గంగానదీ లోయ వైపు దృష్టిని ప్రసరించి, వలస వచ్చిన ఇండో–ఆర్యన్లు భారతదేశంలో చేసిన సేవల గురించి తెలుసుకుందాం. ఇండో–ఆర్యన్లు భారతదేశంలో స్థిరపడడానికి చాలా కాలం పట్టింది. కాని, ప్రస్తుత సందర్భంలో ఇండో-ఆర్యుల జీవన విధానం సంస్కృతి వివిధాంశాల ముఖ్య లక్షణాల గురించ పరిశీలిద్దాం.

## 7.2 ఆర్యుల భాషా సంబంధాలు

ఇండో-యూరోపియన్ భాష మాట్లాడే వారిలో కొందరు భారతదేశానికి తరలివచ్చి నివాసమేర్పరచు కొన్నారు. వీరిని ఆర్యులన్నారు. ఆర్యుల జాతి గురించి ఖచ్చితంగా తెలుసుకొనడం సాధ్యం కానందున, వారిని

ఇండో - ఆర్య భాషా వ్యవహర్తలుగా గుర్తించడం సరియైనదని విద్వాంసుల అభిప్రాయం. పశ్చిమాసియా భాగాలకు వలస వెళ్ళిన ఇండో-ఐరోపా భాషలు మాట్లాడే తెగలతో, ఇండో-ఆర్యన్లకున్న భాషా సంబంధాన్ని ఇది గట్టిగా చెబుతున్నది. ఆర్యులు భారతదేశానికి ఒకేసారిగా రావడం జరగలేదు. వారి వలసలూ, స్థిర నివాసమేర్పరచుకొనడం, సుమారు క్రీ.పూ. 2000 ప్రాంతంలో మొదలై, దాదాపు వేయి సంవత్సరాలు పట్టింది. ఒకే ఆర్య దండయాత్ర జరిగిందని విశ్వసించడం తప్పు.

## 7.3 ఆర్యుల జన్మ స్థానాన్ని గురించి సిద్ధాంతాలు

ఆర్యుల జన్మ స్థానాన్ని గురించి తెలుసుకోవాలంటే, ముందు ఇండో- యరోపియన్ల జన్మ స్థలం గురించి తెలుసుకోవడం అవసరం. క్రీ.శ. 1786లో, బెంగాల్ ఆసియా సంఘ సమావేశంలో, సర్ విలియమ్ జోన్స్ చేసిన ప్రసిద్ధ ఉపన్యాసంలో గ్రీక్, లాటిన్, గోథిక్, సెల్టిక్, సంస్కృతం, పారశీకం, మొదలైన అనేక భాషలు ఒకే మూల భాష నుండి జన్మించి ఉంటాయని సూచించాడు. అప్పటి నుండి, ఈ భాషలను ఇండో-యూరోపియన్ భాషలని పిలుస్తున్నారు. 18, 19 శతాబ్దాలలో పరిశోధనలు సాగించిన భాషా శాస్త్రవేత్తలు, ఇండో-యూరోపియన్లలో కనిపించే సమాన లక్షణం వారి జాతి కాదనీ, వారి భాషేననీ, నొక్కి చెప్పారు. ఈ భాషలు ఏయే దేశాలకు వ్యాపించాయో తెలుసుకోవడానికి, భాషా శాస్త్రవేత్తలు ఈ భాషల పరస్పర సంబంధాలకూ, భౌగోళిక విస్తరణకూ, ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయంలో భేదాభిప్రాయాలున్నప్పటికీ, ఇండో-యూరోపియన్ల ఏకతకు భాషే మూలమన్న వాదాన్ని, నేడు పలువురు విద్వాంసులు అంగీకరిస్తున్నారు. అందువల్లనే, ప్రఖ్యాత భారతీయ తత్వ విషయాల విద్వాంసుడు మాక్స్‌ముల్లర్, "శాస్త్రీయ పరిభాషలో 'ఆర్య' అన్న మాట, జాతికి అన్వయించే అన్వయించదు ఇది కేవలం 'భాష' అన్న అర్థాన్నే ఇస్తుంది." అని, నొక్కి వక్కాణించాడు. ఇండో-యూరోపియన్ భాషల్లో శైలీ, మాండలిక భేదాలెన్నో ఉన్నప్పటికీ, వీటన్నిటికీ ఒక మూల మాతృభాష ఉందనడంలో సందేహమేమీ లేదు. ఇండో-యూరోపియన్లు వలస పోవడం ప్రారంభం కాక ముందు, వారి సంస్కృతీ మూలం కూడా ఒక్కటేనన్న సత్యాన్ని, ఈ విషయం నిరూపిస్తుంది.

ఇండో-యూరోపియన్ల జన్మస్థానం గురించి, వారి సంస్కృతి గురించీ, ఎన్నో సిద్ధాంతాలు ప్రచారంలో ఉన్నాయి. వలస దేశాలలోనూ, ఇతర ప్రాంతాలలోనూ కూడా, తమ జాతీయ వారసత్వం గురించిన అహంకారం తీవ్రమై, 19వ శతాబ్దంలో ఇండో-యూరోపియన్ల జన్మస్థానం గురించిన వివాదాలెక్కువయ్యాయి. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుండి వచ్చారని, బాల గంగాధర తిలక్ అభిప్రాయం. ఆర్యులు 'అగ్ని'కి ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చినందున, బహుశా వీరుఏదైనా చలి ప్రదేశం నుండి వచ్చి ఉండవచ్చునన్న అభిప్రాయం, ఇందుకు కారణం. క్రీ.పూ. 6000 సం. ప్రాంతంలో, ఆర్యులు భారత దేశానికి వచ్చి ఉంటారని కూడా, తిలక్ అభిప్రాయపడ్డాడు. ఐరోపాలోని అనేక ప్రాంతాలలో లభించిన బీకర్ (Beaker) ఆకారపు మృణ్మయ పాత్రల ఆధారంగా, సర్ లియోనార్డ్ వూలీ, వారి జన్మస్థానం ఉత్తర ఐరోపా మైదానాలని, వాదించాడు. ఈ విధంగా, ప్రత్యేక విషయాలను ఆధారం చేసుకొని రూపొందించిన వ్యక్తిగత సిద్ధాంతాలెన్నో ఉన్నప్పటికీ, ఇండో-యరోపియనుల వలస హేతువులనూ, పద్ధతులనూ, సమగ్రంగా విశ్లేషించిన వివరణ ఏదీ లేనందున, ఇక్కడ పలువురు అంగీకరించిన, అన్నిటికంటే హేతుబద్ధమైన సిద్ధాంతాన్ని గురించి చర్చిద్దాం.

ఆల్ప్సు పర్వత శ్రేణులకు తూర్పున ఉన్న యురేసియా అనబడే ప్రాంతంలో, ఆర్యులు నివసించే వారని ఒక అభిప్రాయం. పోలండ్‌కూ, మధ్య ఆసియాకు నడుమ ఉన్న ప్రాంతాన్ని యురేసియా అంటారు. యురేసియాకు చెందిన వృక్ష, జంతు జాతులను తెలిపే పదజాలం, ఇండో-ఐరోపియన్ భాషలన్నింటిలోనూ, సమానంగా కనిపిస్తుంది. వీరు గుంపులు గుంపులుగా, పశ్చిమ దిశకు వలసపోయి ఉంటారు. భాషా, పురావస్తు సాక్ష్యాల ఆధారంగా, దక్షిణ రష్యా స్టెప్పీలు, కాస్పియన్ సముద్ర తూర్పు ప్రాంతం, ఇండో-ఐరోపియుల వలసలు ప్రారంభమైన ప్రాంతాలు కావచ్చునని, కొందరి అభిప్రాయం. ఆర్యులు వలస పోవడం బహుశా, క్రీ.పూ. 2000 ప్రాంతంలో మొదలై ఉంటుందని చాలా మంది భావిస్తున్నారు. వలసలు సంభవించటానికనేక కారణాలు తెల్పబడ్డాయి. ఈ వలసలకు, జనాభా పెరుగుదల, భూమికై పోటీ, ప్రధాన కారణమని కొందరి విద్వాంసుల అభిప్రాయం. పశుపోషణ, సంచార జీవనం, ప్రధానంగా గల వీరు, అశ్వాన్ని అధీనం చేసుకొని, తేలికగా ఉండే రథాలను నిర్మించుకొని, వేగంగా పయనిస్తూ, పశ్చిమాసియాలోని అనేక ప్రాంతాలను ఆక్రమించారు. వారితో పాటు, వారి ప్రకృతి దేవతల ఆరాధన, తెగల వ్యవస్థలు కూడా, వచ్చాయి. ఇటీవల దక్షిణ రష్యాలోని కొన్ని వెలికితీయబడ్డ సమాధుల కారణంగా, అచ్చట ఒక గట్టి చిన్నదైన స్థావరమున్నట్లుగా సూచించబడుతున్నది. వారికి రాయి, రాగితో బాటు, ఇనుము గురించి కూడా తెలుసునని, వారి సమాధులు చెప్తున్నాయి.

వలసల గురించి లభిస్తున్న చాల సమాచారం సమగ్రంగా లేకున్నప్పటికీ, ఒక అవగాహనేర్పరచుకోవడం జరిగింది. వాఙ్మయ, శాసన పురావస్తు సాక్ష్యాల రూపంలో ఇండో-ఐరోపీయుల లక్షణాలు ఐరోపా అంతటా, ఆసియా మైనర్, ఇరాన్, ఇండియాలలో లభిస్తున్నాయి. ఇండో - యూరోపియన్ భాష మాట్లాడే ఒక వంశం గురించిన అతి ప్రాచీన చారిత్రక ఆధారం, అనటోలియా లేక నేటి టర్కీలో లభించింది. ఇక్కడ హిట్టైట్లు, క్రీ.పూ. 2000 నాటికే, తమ అధికారాన్ని స్థాపించారు. క్రీ.పూ. 1800 ప్రాంతంలో, బాబిలోనియాను జయించడానికి కాస్సైట్లు, (Kassites) ఇండో - యూరోపియన్ భాషను ఉపయోగించుకొన్నారు. ఇండో-ఐరోపీయ వలసలతో సంబంధమున్న బూడిద రంగు మట్టి పాత్రలు (Grey ware), ఇరాన్‌లో క్రీ.పూ. 1900 నుండి లభిస్తున్నాయి. ఈ వరసలో, భారత దేశానికి ఆర్యుల రాక క్రీ.పూ. 1600 ప్రాంతంలో జరిగిందని చెప్పడమైంది. ఈ దేశాలన్నిటిలోనూ, కంచునుపయోగిస్తూ ఉండిన పట్టణ నాగరికతల మీద, ఆర్యులు తమ అధికారాన్ని స్థాపించారు. పశ్చిమ ఆసియాలో వలె, కొన్ని సందర్భాలలో నూతన పరిపాలకులు, పాత లక్షణాలను కూడా స్వీకరించారు. ఈ ప్రాంతాలలో కొంత కాలం వరకు, సింధు లోయలో విలసిల్లిన కాంస్య యుగ పట్టణ నాగరికత (Bronze age civilization), సుమారు, క్రీ.పూ. 1750లో పతనమైంది. వలస వచ్చిన కొంతమంది ఇండో - ఆర్యన్లు, ఈ నాగరికతకు చెందిన మొహంజొదారో, హరప్పా మొదలైన ఉత్తర నగరాలతో, పరిచయాన్ని పొందడమే కాకుండా సంఘర్షించి ఉంటారు. మొదట్లో, పంజాబ్ ప్రాంతంలో కేంద్రీకృతమైన వీరు, తూర్పుకు, గంగానదీ లోయవైపుకు విస్తరించారు.

## 7.4 భారత, ఐరోపా సంస్కృతులలో సామీప్య లక్షణాలు

క్రీ.పూ. 2000 ప్రాంతంలో ప్రారంభమైన ఇండో-యూరోపియన్ల వలసలు, క్రీ.పూ. 1500 నాటికి, కొత్త ప్రాంతాలలో బాగా స్థిరపడ్డాయి. ఈ వలసలు, సమాన సంస్కృతీ లక్షణాలను, సమాన పూర్వగాథలను, దగ్గర సంబంధం ఉన్న మాండలికాలను కలిగి ఉన్నట్లు నాటి, వాఙ్మయాధారాలను బట్టి చెప్పవచ్చు. ఉదాహరణకు, క్రీ.పూ. 15, 14 శతబ్దాలలో హిట్టైట్‌లకూ, మితానియన్‌లకూ మధ్య నడిచిన పత్రాలలో మిత్ర, వరుణ, ఇంద్ర వంటి ఇండో-యూరోపియన్ పేర్లు కనిపిస్తాయి. ప్రాచీన భారతీయ మతాన్ని వివరించే ఋగ్వేదం వంటి అతి ప్రాచీన సంస్కృత మత గ్రంధాల్లోని తొలి భారతీయ దేవతల పేర్లు ఇవే. ఇండో-యూరోపియన్ల మత గ్రంథమైన అవెస్తాకు ఋగ్వేదానికీ, భాషా శాస్త్రరీత్యా చాలా పోలికలున్నాయి. ఇండో-యూరోపియన్లు, ఇండియా, ఇరాన్, ఇరాక్, టర్కీ, గ్రీస్ మొదలైన దేశాలకు వలసపోయిన తర్వాత కూడా, తమ మూలమౌళిక సాంప్రదాయాన్ని కొనసాగించారని దీనిని బట్టి తెలుస్తుంది.

భారతదేశంలోని ఆర్య తెగలు మాట్లాడే సంస్కృత భాషకూ, గ్రీక్, లాటిన్ భాషలకూ నిర్మాణంలో పోలిక ఉన్నట్లు, భారతదేశం విదేశాలలోని చారిత్రక పరిశోధకులందరూ అంగీకరించారు. ఈ విధంగా ఆర్యులు ఇండో-యూరోపియన్ల సంతతివారని పరిగణించబడ్డారు. సింధులోయ నాగరికత పతనం, ఆర్యులు భారతదేశ వాయువ్య దిశ నుండి వచ్చుట ఒకేసారి జరిగినట్లు కూడా ఊహించవచ్చు. వీరు కొంతకాలం బాక్ట్రియా మరియు ఉత్తర ఇరానియన్ పీఠభూమిలో నుండి, క్రీ.పూ. 1500 నాటికి హిందూకుష్ కనుమల నుండి ఉత్తర హిందుస్థాన్‌లోకి వలస వచ్చి వుండవచ్చు. ఆర్యుల వలసలు, ఋగ్వేదాది మత గ్రంథాల రూపకల్పన, మొదట పంజాబులో ప్రారంభమైనాయి. ఇంతకు ముందు వివరించినట్లుగా వివిధ తెగలు విభిన్న కాలాల్లో, విభిన్న ప్రాంతాలలో వలసలేర్పరచుకొన్నాయి. తొలి వేద గ్రంథాలలో సూచించబడిన తెగల మధ్య నిరంతర పోరాటాలు ఈ విషయాన్ని తెలుపుతున్నాయి.

మధ్య, భారతీయ గ్రంథాల్లో వర్ణించిన ప్రాచీన ఇండో-ఆర్య సంస్కృతిని, పురావస్తు సాక్ష్యాలతో పోల్చి చూసే ప్రయత్నం జరుగుతున్నది. పాకిస్తాన్, ఉత్తర భారతదేశాలలో కనిపించే గాంధార సమాధులు, బూడిద రంగు మట్టి పాత్రల సంస్కృతిని, తొలి, మలివేద యుగపు ప్రజలకు సంబంధించినవిగా భావిస్తున్నారు. గాంధార సమాధులు, బూడిద రంగు మట్టి పాత్రలను నిర్మించిన వారు, ఋగ్వేదార్యులంటున్నారు. అనాడు శవదహనమే సాంప్రదాయమైనప్పటికీ, ఋగ్వేదంలో సమాధుల ప్రసక్తి ఉండడమే దీనికి కారణం. పైగా, ఈ మృణ్మయ పాత్రల సంస్కృతి, పశ్చిమ ఉత్తరప్రదదేశ్‌లో, గంగా-యమునా సంగమ ప్రాంతంలో, కేంద్రీకృతమై ఉంది. ఈ సంస్కృతి క్రీ.పూ. 1100-500 నాటికి చెందినట్లుగా భావించబడుతున్నది. ఇటీవల, సంస్కృతికి చెందిన కొన్ని తొలి స్థావరాలలో ఇనుము కనుగొనబడింది. దీని కారణంగా, భారతదేశంలో ఇనుము వాడిన తొలి తేదీని, సాధారణంగా అంగీకరించబడుతున్న క్రీ.పూ. 800 కంటె ముందుగా తీసుకోవలసిరావచ్చు. ఈ నాగరికతా స్థావరాలు, పశువులు, గుర్రాల పెంపకం తెలిసిన వ్యవసాయిక ప్రజా సమూహాలను సూచిస్తున్నాయి. వీరికి, రాగి వాడకం కూడా తెలుసు. హరప్పా నాగరికతా స్థావరాలలో గుర్రం పూర్తిగా కనిపించదు కావున, పైన

B R A O U

కల్పించాయి. భారత చరిత్రలో అన్ని కాలాల్లోనూ బలమైన అన్ని మత వర్గాలూ సత్యాన్ని, ధర్మాన్ని, వెల్లడించే ప్రమాణంగా వేదాన్ని స్వీకరించడమే దీనికి హేతువు. ప్రాంతీయ భేదాలు లేకుండా దేశ సాంస్కృతిక వారసత్వాన్ని తరువాతి తరాలకు అందించే వాహికగా సంస్కృతభాష ఒకేసారి దేశమంతటా వ్యాపించింది. సమాజంలోని అగ్రవర్ణాలు, సంస్కృత భాష ఉపయోగాన్ని తమ అధీనంలో ఉంచుకోవడంతో వలసలు, వారి సంస్కృతి, మొదటి దశలో భారతీయ సాంప్రదాయ నిర్మాణంలో బలమైన పాత్ర నిర్వహించినప్పటికీ, భారతీయ సంస్కృతీ సమగ్ర నిర్మాణంలో, అనేక ఇతర చిన్న శక్తులు కూడా తోడ్పడ్డాయనే అభిప్రాయంతో మనం ముగించాలి.

## I. మీ అవగాహన పరీక్షించుకోండి

1) వేద వాఙ్మయం గురించి సంగ్రహంగా రాయండి

2) భారతీయ సంస్కృతికి ఆర్యులు చేసిన గణనీయమైన సేవ గురించి క్లుప్తంగా రాయండి

______________________________________

______________________________________

______________________________________

______________________________________

______________________________________

## 7.8 సంగ్రహంగా

1) భారతదేశానికి ఆర్యులు సుమారు క్రీ.పూ. 2000 సంవత్సరాల కాలంలో, ప్రారంభమయి దాదాపు 1000 సంవత్సరాల వరకు అనేక దశలలో వలస వచ్చినారు

2) ఆర్యులు, గ్రీకు, లాటిన్, సంస్కృతం, పర్షియన్ తదితర భాషలకు చెందిన ఒకే భాషా వర్గానికి చెందిన వారు.

3) బాలగంగాధర తిలక్, ఆర్యుల జన్మ స్థానం, ఆర్కిటిక్ ప్రాంతమని సూచించినారు.

4) ఉత్తర ఐరోపా మైదానాలు ఆర్యుల జన్మ స్థానమని లియోనార్డ్ వూల్‌సీ సూచించినాడు.

5) యూరేసియా, మరియు రష్యాలోని స్టెప్పీ ప్రాంతాలు కూడా ఆర్యుల జన్మ స్థానమయి వుండవచ్చుననే సిద్ధాంతాలున్నాయి.

6) భారతదేశంలో ఆర్యుల వలస పంజాబులో ప్రారంభమయి, గంగానదీ లోయ వరకు వ్యాపించింది.

7) చతుర్వేదాలు, సమ్‌హిత, బ్రాహ్మణ, ఆరణ్యక, ఉపనిషత్తులు, వేద వాఙ్మయం.

8) వేద వాఙ్మయం, సుమారు క్రీ.పూ. 1500 నుండి క్రీ.పూ. 500 కాలం నాటిది.

BRAOU

## 7.9 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు

I 1) ఆర్యులు భారతదేశానికి ఒకేసారి ఒక దండయాత్రలో రాలేదు. క్రీ.పూ. 2000 నుండి క్రీ.పూ. 1000 కాలంలో అనేక దశలల్లో వారు భారతదేశానికి వలస వచ్చినారు.

2) సర్ విలియమ్ జోన్స్

3) ఆర్యులు అగ్నికి చాలా ప్రాముఖ్యత ఇవ్వడం వల్ల వారి జన్మస్థానం, అతి శీతల ప్రాంతమయిన ఆర్కిటిక్ ధృవ ప్రాంతమయి వుండవచ్చునని తిలక్ భావించినాడు.

4) ఇంద్ర, వరుణ, మిత్ర.

II 1) చతుర్వేదాలు, సమ్‌హిత, బ్రాహ్మణ, ఆరణ్యక, ఉపనిషత్తులు, వేద వాఙ్మయం, వేద వాఙ్మయంలో సామీప్య లక్షణాలు లేనందున ఆ వాఙ్మయమంతా ఒకే కాలంలో రూపొందలేదని చెప్పవచ్చును.

వేద వాఙ్మయంలో అతి ప్రాచీనమయినది ఋగ్వేదం. సాహిత్య, పురావస్తు ఆధారాల అనుగుణంగా, వేద వాఙ్మయం, క్రీ.పూ. 1500 నుండి 500 సం.ల మధ్య కాలంలో ఏర్పడి వుండవచ్చునని భావిస్తున్నారు.

2) వైదిక సాహిత్యము, సంస్కృత భాష, భారతీయ సంస్కృతికి పటిష్టమయిన పునాదిగా వున్నాయి. అదే భారతీయ సంస్కృతికి ఆర్యులు చేసిన ముఖ్యమయిన సేవ.

## 7.10 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I.** క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో సమాధానాన్ని రాయండి.

1. ఆర్యుల తొలి నివాసం గురించి చెప్పిన భిన్న సిద్ధాంతాలను పరిశీలించుము.
2. వైదిక వాఙ్మయ వస్తువు, కాల నిర్ణయాన్ని వర్ణించండి

**II.** క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంకులలో జవాబు రాయుము.

1. ఆర్యుల భాషాపర సంబంధాలను తెలుపుము.
2. భారతదేశంలో తొలి ఆర్య స్థావరం, వారి భౌగోళిక విస్తరణను క్లుప్తంగా వర్ణించుము.
3. వైదిక సాంప్రదాయ కాల నిర్ణయాన్ని చేయుటలో పురావస్తు సమాచారమెట్లుపకరించింది?

## 7.11 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Basham A.L. | : | *The wonder that was India.* |
| 2. Jha D.J. | : | *Ancient India-An Introductory outline.* |
| 3. Kosambi D.D. | : | *The Culture and Civilization of Ancient India-A Historical outline.* |
| 4. Majumdar R.C. (ed) | : | *The Vedic Age, Bharatiya Vidya Bhavan Series, Vol. I.* |
| 5. Majumdar R.C. , Raychaudhari H.C. & Datta K. | : | *Advanced History of India* |
| 6. Nilakanta Sastry K.A. | : | *History of India, Vol. I.* |
| 7. Romila Thapar | : | *History of India, Vol. I.* |
| 8. Sathianatha Aiyar R. | : | *History of India, Vol. I.* |
| 9. Sharma R.S. | : | *Aspects of Political Ideas and Institutions in Ancient India.* |
| 10. Sir Leonard Wooley (ed) | : | *History of Mankind Series, UNESCO, Vol. I.* |
| 11. వారణాశి యశోదాదేవి & బి.యస్.యల్.హనుమంతరావు | : | భారతదేశ చరిత్ర-సంస్కృతి, ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ |


– అలోకా పరాషర్ సేన్

BRAOU

# భాగం - 8 వేద కాలంలో జీవనపరిస్థితులు

విషయక్రమం


8.0 లక్ష్యాలు

8.1 పరిచయం

8.2 ఋగ్వేదకాలం - ఆర్యులు - అనార్యుల మధ్య సంబంధాలు

8.2.1 ఆర్థిక వ్యవస్థ

8.2.2 రాజకీయ వ్యవస్థ

8.2.3 సాంఘిక వ్యవస్థ

8.2.4 మత విశ్వాసాలు

8.3 మలివేదకాలం - ఆర్యుల విస్తరణ

8.3.1 ఇనుము ఉపయోగము

8.3.2 గంగా లోయలోని తెగలు

8.3.3 ఆర్థిక పరిస్థితులు

8.3.4 సాంఘిక పరిస్థితులు

8.3.5 రాజకీయ వ్యవస్థ

8.3.6 మత భావాలు

8.4 సంగ్రహంగా

8.5 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

8.6 పరీక్ష నమూనా ప్రశ్నలు

8.7 ఉపయుక్త గ్రంథాలు


## 8.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) తొలి, మలి వేద కాలంలో భారతదేశంలో ఆర్యుల స్థావరాలు.

2) తొలి వేద కాలంలో రాజకీయ, సాంఘిక, ఆర్థిక, పరిస్థితులు.

3) మలి వేద కాలంలో రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరిస్థితులు.

## 8.1 పరిచయం

ఈ పాఠంలో, భారతదేశ చరిత్ర మొదటి దశలోని ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, మత జీవితానికి సంబంధించిన ప్రధాన లక్షణాలను తెలుసుకుందాం. వేద యుగంలో అంతటా ఏకధర్మం లేకపోవటం వల్ల, ఆ యుగంలో వచ్చిన రకరకాల మార్పుల్ని అర్థం చేసుకోవటానికి, దాన్ని రెండు దశలుగా విభజించవలసి వుంటుంది. అందువల్ల, ఈ పాఠంలోని మొదటి భాగంలో క్రీ.పూ. 1500-1000 మధ్య కాలం, అంటే ఋగ్వేద

BRAOU

లేక తొలివేదకాలపు పరిస్థితులను గూర్చిన చర్చ వుంటుంది. ఈ కాలంలోనే మిగిలిన వేదాలు, బ్రాహ్మణాలు ఆవిర్భవించాయి. ఇది క్రీ.పూ. 1000-600 మధ్య జరిగింది.

పైన చెప్పిన రెండు దశల్లోనూ, భారతదేశంలో ఆర్యుల వ్యాప్తి జరిగిందనేది ప్రధానంగా గమనించవలసిన విషయం. అంటే, ఋగ్వేద మంత్రాలలో కన్పించే భౌగోళిక పరిధికీ, మలియుగపు వేదాలలో కన్పించే భౌగోళిక పరిధికీ, చాల భేదముంది. అందువల్ల, ఋగ్వేద కాల జీవిత విధానానికీ, మలివేద కాలజీవన విధానానికి ఎంతో తేడా వుంది. అయితే, యివి రెండూ ఏమాత్రం సంబంధం లేని రెండు భిన్న ధ్రువాలని వర్ణించడం కూడ సమంజసం కాదు. ఎందువల్లనంటే, రెండు దశల్లోనూ ఒకే సాంస్కృతిక లక్షణాలూ, జీవిత విలువలూ కొనసాగాయి. ఈ రెండు యుగాలను వేరు చేయడం ఎందువల్ల సమంజసం అంటే, క్రీ.పూ. 1000 ప్రాంతంలో ఉపయోగంలోకి వచ్చిన ఇనుము, ఋగ్వేద కాలం నుండి మలి వేదకాలం వేరు కావడానికి కారణమయింది.

## 8.2 ఋగ్వేద కాలం-ఆర్యులు-అనార్యుల మధ్య సంబంధాలు

ఋగ్వేదంలో వర్ణింపబడిన ఆర్యసమాజ జీవితం, మలివేదయుగంలో కనిపించే దానికంటె చాలా నిరాడంబరమైంది. గత పాఠంలో చెప్పినట్లుగా ఈ కాందిశీకులైన ఆర్యులు ఏడునదుల పరీవాహ ప్రాంతంలో జీవనం సాగించారు. ఈ నదులు సింధు, దాని ఉపనదులు. ఋగ్వేదార్యుల భౌగోళిక జ్ఞానం తూర్పున యమున నదిని దాటి వెళ్ళలేదు. కనుక వారి నివాస స్థానం నేటి తూర్పు ఆఫ్ఘనిస్తాన్, పంజాబ్ మరియు ఉత్తరప్రదేశ్‌లోని పశ్చిమ ప్రాంతాలు. ఋగ్వేద ఋక్కుల ముఖ్యలక్షణం ఇండో-ఆర్య తెగల మధ్య జరిగిన యుద్ధాలకు ప్రముఖమైన ఉదాహరణ దశరాజ్ఞ యుద్ధం లేక పదిరాజుల యుద్ధం. చాలా ఋక్కులలో యుద్ధ దేవతైన ఇంద్రుణ్ణి, అనార్య నివాసాలనూ, అనార్యులనూ నాశనం చేయవలసిందిగా ప్రార్థించడం కన్పిస్తుంది. ఋగ్వేదంలో ఆర్యులకు శత్రువులైన అనార్యులను, దస్యులన్నారు. ఈ పరస్పర సంఘర్షణలు భారతదేశంలోని ఆర్యుల సామాజిక వ్యవస్థలో చాలా మార్పులు తీసుకొని వచ్చాయి. ఇవి ఇండో-ఆర్య తెగల మధ్య కొత్త సంబంధాలకు దారి తీస్తాయి. ఉదాహరణకు, భరతులు పురులతో కలిసి, కొత్త తెగ అయిన కురులుగా ఏర్పడ్డారు. మలివేద కాలంలో ఈ కురుతెగ ఉత్తర గంగా మైదానంలో, ముఖ్యపాత్ర వహించింది.

### 8.2.1 ఆర్థిక వ్యవస్థ

ఋగ్వేదం, ఈ మొదటి తెగల పాక్షిక సంచార జీవనాన్ని గూర్చిన సమాచారాన్నిస్తుంది వారి ఆర్థిక జీవితం ప్రధానంగా పశుపోషణ అయినప్పటికీ, వారికి వ్యవసాయం కూడా తెలుసు. గోవును గూర్చిన ప్రసక్తి ఋగ్వేదంలో చాలాసార్లు వస్తుంది. వాస్తవానికి ఈ తెగల మధ్య యుద్ధాలు పశు సంపాదన కోసం జరిగాయి. ఋగ్వేదంలో యుద్ధాన్ని 'గవిష్ఠి' అని వర్ణించారు. అంటే గోవుల అన్వేషణ. ఆవు ఒక ప్రధాన సంపద. అందుకే పురోహితులకిచ్చే దానం గోవుల రూపంలో వుండేది. సంపదను గోవుల సంఖ్యతో కొలిచేవారు. ఆవులతో బాటుగా మేకలు, గొర్రెలు, గుర్రాలు కూడా పెంపుడు జంతువులయ్యాయి. వాస్తవానికి చాలా మంది పండితులు భారతదేశంలో ఆర్యుల విజయానికి అశ్వాలు, రథాలు కారణమని భావించారు. ఋగ్వేదంలో ఆర్యులు ఎద్దులు నాగలితో దున్నారని పేర్కొనడం వల్ల వారికి భూమి సేద్యం చేయడం తెలుసునని అర్థమౌతుంది. ఋగ్వేదం చివరి భాగాలలో 5 ఋతువుల వర్ణన, వ్యవసాయ పద్ధతులయిన విత్తడం, కోయడం, మార్చడం ఉన్నాయి. పశు సంపదవలె కాక, భూమి బహుశా తెగలోని సభ్యులందరికీ ఉమ్మడిగా చెంది ఉండేదని భావించవచ్చు. ఋగ్వేదంలో వడ్రంగి, రథకారుడు, సాలె, చర్మకారుడు, కుమ్మరి మొదలైన వృత్తి పనివారిని పేర్కొనడంవల్ల అవి ప్రధానమైన వృత్తులని తెలుస్తున్నది. ఋగ్వేదంలో లోహాన్ని సూచించడానికి 'అయస్' అనే మాట వాడబడింది. బహుశా, దాని అప్పటి అర్థం రాగి కాని, కంచు కాని అయి ఉండాలి.

### 8.2.2 రాజకీయ వ్యవస్థ

ఈ భౌతిక పరిస్థితుల నేపథ్యంలో పరిశీలించినట్లయితే ఆర్యుల పరిపాలనా యంత్రాంగం, రాజకీయ వ్యవస్థా నిర్మాణం, తెగల ప్రకృతిని సూచిస్తుంది. ఒక తెగ ముఖ్యుణ్ణి 'రాజన్' అని పిలిచేవాళ్ళు. ఎందువల్లనంటే, తెగల మధ్య జరిగే యుద్ధాలలో సైనిక, ఆర్థికపరమైన విజయాలు, ఇతని నైతృత్వం మీద ఆధారపడి ఉంటాయి కాబట్టి, తెగలో రాజు ప్రధాన వ్యక్తి. అతని సార్వభౌమాధికారం తెగకు మాత్రమే పరిమితం; కాని, ఒక స్పష్టమైన సీమకు చెందదు. ఋగ్వేదపు చివరి కాలంలో రాచరికం వారసత్వమైంది. ఏమైనప్పటికీ, అనేక

తెగల సభలు ఋగ్వేదంలో పేర్కొనబడడం వల్ల, రాజు అధికారం పరిమితమైందని తెలుస్తుంది. సభ, సమితి, విధాత, గణ, అనేవి ప్రధాన సంస్థలు. ఇవి సైనిక, ధార్మిక కార్యకలాపాలను నిర్వహించేవి. ఉదాహరణకు, సభ తెగలోని అనుభవజ్ఞులైన వృద్ధుల కూటమి. బహుశా దీనిలో స్త్రీలు కూడా పాల్గొని ఉండేవారు. సభ, సమితి, న్యాయసంబంధమైన, రాజకీయ సంబంధమైన కార్యకలాపాలను నిర్వహించడం గుర్తింపదగినది. దైనిక పరిపాలనా కార్యక్రమాలలో రాజుకు పురోహితుడు, సేనాని, ఇంకా కుటుంబ పెద్దలు, తెగల యుద్ధ నాయకులు, మిగతా అధికారులు తోడ్పడేవారు. వారిని ప్రజాపతి, గ్రామణి మొదలైన పేర్లతో పిలిచేవారు. 'బలి' లేక స్వచ్ఛంద దానం రాజు గ్రహించేవాడు. యుద్ధంలో చేజిక్కించుకున్న సంపదను, వైదిక సమావేశాలలో పంచేవాళ్ళు. ఇంతకు చెప్పవచ్చేదేమిటంటే, ఒక స్థిరమైన పరిపాలనా వ్యవస్థగానీ, నిమితమైన రాజ్యం గాని, స్థిరమైన సైన్యం కాని ఉండేవి కావు.

### 8.2.3 సాంఘిక వ్యవస్థ

ఋగ్వేదంలో 'జన' అనే మాట చాలాసార్లు కనిపిస్తుంది. కాని 'జనపదం' అనేది పేర్కొనబడలేదు. ఈ దశలో తొలి ఆర్యుల సాంఘిక వ్యవస్థ ప్రధానంగా తెగ స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఒక 'జన' అనేక 'విష్'లుగా విభజింపబడింది. ఒక 'విష్' బహుశా అనేక గ్రామాలాను కలిగిఉండవచ్చు. అయితే, సాక్ష్యాలు స్పష్టంగా లేవు. తరువాతి కాలంలో కంటే, ఈ కాలంలో సమాజంలో స్త్రీల స్థానం, మెరుగ్గా ఉన్నప్పటికీ, ముఖ్యంగా కుటుంబ లక్షణం పితృస్వామికమైంది. ఋగ్వేదంలో స్త్రీలు భర్తలతో బాటు యజ్ఞయాగాదుల్లో పాల్గొనవచ్చునని చెప్పడంవల్ల ఈ విషయం మనకు స్పష్టమౌతుంది. కొంతమంది స్త్రీలు, ఋక్కులను రచించినట్లు కూడా కనిపిస్తుంది. తెగల పోరాటాలు ప్రముఖ స్థానం వహించడం వల్ల, చాలా ఋక్కుల్లో పిల్లలకై ముఖ్యంగా యుద్ధంలో పాల్గొనగలిగే మగ పిల్లల కోసం అర్థించడం గోచరిస్తుంది.

ఈకాలంలో సమాజం మూడు తరగతులుగా చీలినట్లు కనిపిస్తుంది- యోధులు, పురోహితులు, సామాన్యజనం. ఆర్య సమాజంలోకి అనార్యులను స్వీకరించిన సూచనలు, కొన్ని కనిపిస్తాయి. పురోహితుడైన విశ్వామిత్రుడు, మునులైన అగస్త్య, అంగీరసులు, అనార్య జాతికి సంబంధించిన వారుగా భావించబడుతున్నారు. పరాజితులైన కొంత మంది అనార్య నాయకులు కూడా, ఆర్య సమాజంలో కలిసిపోయారు. అయితే ఋగ్వేద కాలాంతానికి తెగల మధ్య గల భేదాలు స్పష్టమూ, తీవ్రమూ అయి, అగ్ర, నిమ్న, సాంఘిక వర్గాల మధ్య భేదం స్థిరపడసాగింది. సమాజం బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులని, నాలుగు వర్ణాలతో ఏర్పడిందని, ఋగ్వేదంలో పేర్కొనబడిన 'వర్ణం' అనేమాట, నాలుగు తరగతుల పుట్టుకలను సూచిస్తుంది. ఈ విభజనకు మతపరమైన రంగును పూయడం జరిగింది. అయితే వివాహాలకు సంబంధించిన కులాల పట్టింపులు, వారసత్వంతో వచ్చే వృత్తులు కులాంతర్గత భోజనాలు మొదలైనవి, ఇంకా సమాజంలోకి రాలేదు. అందువల్ల అప్పటి సాంఘిక వ్యవస్థ ఇంకా ప్రాథమికావస్థలోనే ఉన్నదని చెప్పవచ్చు.

BRAOU

### 8.2.4 మత విశ్వాసాలు

అదే విధంగా ఋగ్వేద కాలంలో మత విశ్వాసాలు కూడా చాలా వరకు సులభంగానే ఉన్నాయి. వారు ప్రకృతి దేవతలకు ముఖ్యంగా మగదేవతలను పూజించే వాళ్ళు. చాలా ఆదరణ కల దేవుడు ఇంద్రుడు. అయన రాక్షసులకు వ్యతిరేకంగా పోరాడాడు. ఆర్యులు యుద్ధంలో గెలవడానికి అయన్ను ప్రార్థించేవారు. వాయుదేవుడైన వరుణుడు ఆ తరువాత మొక్కలకు అదినాథుడైన సోముడు, పశువులను, పశువుల కాపర్లను కాపాడే పూష ణుడు, గాయత్రీ మంత్రాధిష్ఠ దేవతైన సావిత్రి మరియు అనేక ఇతర చిన్న చిన్న దేవతలను ఋగ్వేదార్యులు పూజించేవాళ్ళు. దేవతలలో అగ్నిస్థానం అద్వితీయం. ప్రజలు ఇంట్లో ఈయనను కొలిచేవాళ్ళు. అందువల్ల, దేవతలకు, మనుష్యులకూ అగ్ని మధ్యవర్తి అయ్యాడు. విభిన్న ప్రయోజనాల కోసం, గృహ క్రతువులలోనూ, సామాజిక క్రతువులలోనూ అగ్ని వహించే పాత్రవల్ల అయన ప్రాముఖ్యత చాలా పెరిగింది. ప్రజాపతి లేక బ్రహ్మ, మొట్టమొదటి యాగాన్ని నిర్వహించాడు. ఆ తరువాతి కాలంలో యజ్ఞయాగాదులు విపరీతంగా పెరిగపోయాయి. ఐతే అనార్యుల మతాభిప్రాయాలనూ, వాటి ప్రభావాలనూ మనం స్పష్టంగా సూచించలేకపోయి నప్పటికీ, రుద్రుడు, త్వష్టి మొదలైన దేవతలు అనార్యులనుండే గ్రహించబడిన వారు కావచ్చు. ఇండో-యూరోపియన్ మతాభిప్రాయాలను చాల వరకు పోలియున్న సామాన్యమైన విశ్వాసాలు కలిగిన ఆర్యులు క్రమంగా ప్రాంతీయ ధార్మికాభిప్రాయాల ప్రభావంలో పడ్డారు. ఆ విధంగా ఋగ్వేద సమాజ ముఖ్య లక్షణం ప్రకృతి ఆరాధనతో ముడిపడి ఉండెను.

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

1) ఋగ్వేదంలో అనార్యులను --------- అని సంబోధించినారు.

2) ఋగ్వేద కాలంలో ఆర్థిక వ్యవస్థ ---------- చుట్టూ కేంద్రీకృతమయింది.

3) రాజుకు సహాయపడిన ముగ్గురు అధికారులు ఎవరు?

a) --------------

b) --------------

c) --------------

4) తొలి వేదకాలంలో ఎక్కువగా పూజింపబడ్డ దేవతలు.

a) --------------

b) --------------

## 8.3 మలి వేదకాలం-ఆర్యుల విస్తరణ

ఇప్పుడు మనం ఇండో-ఆర్యుల వలసలకు చెందిన రెండవ దశ లేక మలివేద కాలంలోని జీవన విధానం గురించి తెలుసుకుందాం. ఈ కాలంలో (క్రీ.పూ. 1000-500) ప్రజల జీవిత విధానం మనకు మిగతా మూడు వేదాలు, సంహితం, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, తొలి ఉపనిషత్తుల వల్ల తెలుస్తుంది. అప్పటికి, ఆర్యులు గంగానదీ లోయతో పూర్తిగా పరిచితులైనారు. గంగానదీలోయ పశ్చిమ ప్రాంతమైన గంగా-యమునా తీరభూముల్లో దొరికే పురావస్తు అవశేషాల వల్ల, బ్రాహ్మణ మతస్థుల కీలక పాత్ర తెలుస్తున్నది. గ్రంథాల్లో కూడా ఈ ప్రదేశాన్ని చాలా పవిత్రమైందని పేర్కొనడం, ఈ ప్రదేశాల్లో నివసించిన కురు, పాంచాల ప్రజలను పేర్కొనడం కనిపిస్తుంది. కాని, ఋగ్వేదకాలపు ఆర్యుల నివాస స్థలమయిన పంజాబ్ గురించి పేర్కొనడమైంది. ఆర్యుల విస్తరణ హిమాలయ పాదపీఠం మీదుగా, గంగానదికి ఉత్తరంగా, గంగా నదీ లోయ వైపు పూర్వదిశాభిముఖంగా జరిగింది. శతపథబ్రాహ్మణంలో, గంగానదికి దక్షిణాన ఆర్య విస్తరణకు సంబంధించిన ప్రసిద్ధ గాథ ఒకటి ఉన్నది. అందులో అగ్ని, భూమిని దగ్ధం చేస్తూ, సదానీరనది వరకు తూర్పు వైపు సాగాడట. తరువాత విదేహ మాధవుడనే నాయకుడు అగ్నిని నది దాటించాడు. అడవుల్ని కొట్టివేసి, కొత్త నివేశన స్థలాలను ఆర్యులు ఆక్రమించుకోవడాన్ని సూచిస్తున్నందువల్ల, ఈ గాథకు ప్రాముఖ్యం వచ్చింది. గంగానదీలోయలో జరిగిన పురావస్తు త్రవ్వకాలలో కనీసం మూడు రకాలైన పురావస్తు సంస్కృతులు బయల్పడ్డాయి. బొమ్మలు చిత్రించిన బూడిద రంగు మట్టిపాత్రల సంస్కృతి (Painted Grey ware culture) కలిగిన ప్రజలు ఇనుమును ఉపయోగించినట్లు తెలుస్తుంది. దీనివల్లే, దట్టమైన అడవులతో నిండిన లోయ ప్రాంతం నివాసయోగ్యంగా చేసుకోగలిగారు.

### 8.3.1 ఇనుము ఉపయోగం

మలివేదకాలపు గ్రంథాలు ఎటువంటి భౌతిక పరిస్థితులలో రాయబడిందీ తెలుసుకుంటూ పాఠంలోని ఈ భాగాన్ని ప్రారంభిద్దాం. ఇది ఆ కాలపు సామాజిక, రాజకీయ జీవితానికి సంబంధించిన స్పష్టమైన అవగాహనను కల్గిస్తుంది. రాగి నెక్కువగా ఉపయోగించే కొన్ని పురావస్తు సంస్కృతులు ఆర్యుల స్థలపూర్వదికి ముందే కన్పిస్తాయి. ఇది క్రీ.పూ. 1700-1000 మధ్య జరిగింది. వీటిని తామ్ర సంచయ సంస్కృతు (Copper Hoard Cultures)లంటారు. ఈ సంస్కృతికి సంబంధించిన కాషాయరంగు పాత్రా విశేషాలు కూడా బయటపడ్డాయి. బహుశా ఆర్యులు రాగిని ఉపయోగించే ప్రజలమీద దాడి చేసి ఉంటారు. ఉత్తర గంగా మైదానంలో 500 ప్రదేశాలలో క్రీ.పూ. 1000-600ల మధ్య కాలానికి చెందిన యుగంలో బొమ్మలు చిత్రించిన బూడిద రంగు మట్టి పాత్రల సంస్కృతులు, ఈ మధ్య జరిగిన పురావస్తు త్రవ్వకాలలో బయటపడ్డాయి. ఈ సంస్కృతులకు సంబంధించిన ప్రజలు మలివేదకాలపు ఆర్యులన్న అభిప్రాయం విద్వాంసులలో ప్రబలంగా ఉంది. హస్తినాపురంలో జరిగిన ముఖ్యమైన త్రవ్వకాలలో బయల్పడిన ఆధారాలను బట్టి, మొట్టమొదటిసారిగా ఇనుమును క్రీ.పూ. 800 ప్రాంతంలో ఉపయోగించినట్లు తెలుస్తుంది. మిగతా ప్రదేశాలలో బాణపు ములుకులు, బల్లెపు కొనలు లాంటి



B R A O U

ఇనుప ఆయుధాలు దొరికాయి. బహుశా ఆర్యులు తమ శత్రువుల మీద వీటిని ఉపయోగించి ఉండవచ్చు. ఈ తొలి దశలో ఆర్యుల ప్రధాన వృత్తి వ్యవసాయమని గ్రంథాల వల్ల మనకు తెలుస్తున్నప్పటికీ, ఉత్తర ప్రదేశ్ పశ్చిమ భాగంలో ఇనుముతో చేసిన వ్యవసాయిక పనిముట్లు కొన్నే కనిపించాయి. ఇనుప సామాగ్రితో బాటు చిత్రించిన బూడిద రంగు మట్టి పాత్రలు ముఖ్యంగా మట్టి గిన్నెలు, వంట పాత్రలు అధిక సంఖ్యలో దొరికాయి. ఇవి, ఇంక సామాన్యమైన గృహ నిర్మాణాలలాంటి వస్తు సంచయం, ఆర్యులప్పుడు సంచార జాతులు కాదన్న అభిప్రాయాన్ని ధృవపరుస్తాయి. మలివేద కాలాంతంలో అంటే మమారు క్రీ. పూ. 600 ప్రాంతంలో ఆర్యులు ఇంకా తూర్పువైపుకు సాగిపోయారు. ఉత్తరప్రదేశ్ తూర్పు భాగంలో బీహార్ ఉత్తర ప్రాంతంలో నివాసాలేర్పరచుకొన్నారు. వారికి ఇక్కడ రాగి పని ముట్లనూ నలుపూ-ఎరుపూ రంగు కలిగిన మట్టి పాత్రలనూ ఉపయోగించే ప్రజలు కనిపించారు. ఆర్యులు, వారి ఉన్నతమైన సాంకేతిక పరిజ్ఞానం చూపించే ఇనుప ఆయుధాలు అశ్వాలు పూన్చిన రథాలు ఉపయోగించడంవల్ల అక్కడి ప్రజలను కూడా జయించారు.

### 8.3.2 గంగా లోయలోని తెగలు

గంగానదీ లోయలో నివసించిన తెగలు వారి కార్యకలాపాల గురించి సమాచారం, ఆ కాలపు వాఙ్మయాధారల నుండి లభిస్తాయి. ఆకాలంలో భరతులు, పురులు రెండు ముఖ్యతెగలు, ఆ రెండు తెగలు కలిసి కురు ప్రజలేర్పడ్డారు. నేటి ఢిల్లీ ప్రాంతంలో గంగా యమునల ఉత్తర ప్రాంతంలోనూ, కురు తెగ ప్రజలు నివసించేవారు. ప్రసిద్ధికెక్కిన భారత యుద్ధంలో ప్రముఖ పాత్ర వహించిన వాళ్ళు వీళ్ళే. మహాభారత కథ వీరిదే, ఈ పరీవాహక ప్రాంతంలో నివసించిన మరొక ప్రముఖ తెగ పాంచాలురు. వైదిక కర్మలను చక్కగా పాటించిన వారిగా వీరిని పేర్కొనటం జరిగింది. వీరు నివసించిన ప్రదేశంలోనే ప్రఖ్యాతులైన తత్వవేత్తలు మరియు మత బోధకులు వెలశారు. నేటి ఉత్తరప్రదేశ్ తూర్పు భాగంలో విలసిల్లిన ముఖ్య రాజ్యాలు కోసల, విదేహ. కోసలకు రామ కథకు ఎంతో సంబంధమున్నా వేదసాహిత్యంలో రాముని పేరు లేదు.

### 8.3.3 ఆర్థిక పరిస్థితులు

వైదిక జీవితాన్ని ఎక్కువ భాగం రూపొందించడంలో, మలివేదకాలపు ప్రజలు ప్రముఖ పాత్ర వహించారనడంలో సందేహం లేదు. ఋగ్వేదకాలం నుండి మలివేదకాలానికి అకస్మాత్తుగా వచ్చిన భౌతిక మార్పులు ఆర్యుల జీవిత విధానంలో ఎక్కువ ప్రభావాన్ని చూపెట్టాయి. వీరి సామాజిక-ఆర్థిక భూమిక, పశుపోషణ, పాక్షిక వ్యావసాయిక ఆర్థిక స్థితి నుండి, పూర్తిగా వ్యావసాయికమై, స్థిర నివాసాలతో కూడుకున్నదయింది. అప్పటి గ్రంథాలు 6 నుండి 24 వరకు ఎద్దులను పూన్చిన నాగళ్ళను గూర్చి ప్రస్తావిస్తాయి. ఈ సంఖ్య అతిశయోక్తి అనిపించినా, నాగలితో వ్యవసాయం చేయడం మాత్రం, బాగా ఉపయోగంలో ఉండేదనేది సత్యం, శతపథ బ్రాహ్మణంలో ఒక విభాగం పూర్తిగా దున్నడం, ఇతర వ్యావసాయిక పనులకు సంబంధించిన విషయాలతో నిండి ఉంది. బార్లీ, గోధుమలతో బాటు తిలలు కూడా ముఖ్యమయిన పంటగా ఉండింది. బియ్యాన్ని 'వ్రీహి' అని పిలవడం మనకు మొదట ఈ కాలంలోనే కనిపిస్తుంది. వ్యావసాయికాభివృద్ధి వల్ల, అంతకు ముందున్న పశుపోషణాధార ఆర్థిక వ్యవస్థ క్షీణించినా, పశువులను ఆస్తిగా పరిగణించడం కొనసాగుతూనే ఉంది. భూమిని వ్యక్తిగతమైన ఆస్తిగా పరిగణించడం, ఇప్పుడే మొదలైంది.

వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థ పెరిగిన కొద్దీ, దానికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం, కొత్త పద్ధతులూ వృద్ధి చెందాయి. ఋగ్వేదంతో పోలిస్తే, మలివేద సాహిత్యంలో పేర్కొనబడ్డ వృత్తులు, ఎన్నో ఎక్కువగా ఉన్నాయి. ఈ అభివృద్ధికి కారణం, నూతన లోహ సాంకేతిక పరిజ్ఞానం ఆయుధాల తయారీకే కాక, వ్యావసాయక పనిముట్ల తయారీకి కూడా వినియోగించడం. అప్పటి వాఙ్మయాధారాల్లో కమ్మరి, వడ్రంగి, సాలె, చర్మకారుడు, స్వర్ణకారుడు, కుమ్మరి, మొదలగు వృత్తులవారిని గూర్చిన ఉదహరింపులు తరచుగా దొరుకుతాయి. నేయడం వంటి పనులు, బహుశా స్త్రీలకు మాత్రమే పరిమితమై యుండవచ్చు. అయితే, ఈ వృత్తుల వరుస క్రమాన్ని సరిగా చెప్పడం కష్టం. కాని వారి ఆర్థిక విధులు మాత్రం భిన్నమైనవని స్పష్టంగా చెప్పవచ్చు. ఋగ్వేదకాలంలో వలెకాక, ఈ కాలంలో అధికమైన వస్తూత్పత్తి జరిగింది. వేదకాలానికి సంబంధించిన త్రవ్వకాలలో ఎలాంటి నాణాలు దొరకలేదు గాని, శతపథ బ్రాహ్మణంలో డబ్బు అప్పివ్వడాన్ని గూర్చి, ఉటంకించబడింది. కొత్త వృత్తులు, కళలు అభివృద్ధి గాంచడం, ప్రాథమిక వ్యాపార దశకు దారి తీసింది. మలివేద కాలపు గ్రంథాలలో, పట్టణానికి 'నగర' అనే మాటను వాడటం కనిపిస్తుంది. అయితే, చిత్రించిన బూడిదరంగు మట్టి పాత్రలు దొరికిన స్థలాల్లో జరిగిన త్రవ్వకాలలో, సమగ్రమైన నగరావశేషాలు ఏమీ కనిపించవు. మలివేద దశలో, ప్రజల భౌతిక జీవితంలో ఆర్థికపరంగా కొంత అభివృద్ధి కనిపించినా, పట్టణ ఆర్థిక వ్యవస్థ ఈ కాలంలో ప్రారంభం కాలేదనే చెప్పవచ్చు.

## 8.5. మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

I 1) దాస్యులు

2) గోవు.

3) a) పురోహిత్

b) సేనాని.

c) గ్రామణి

4) a) ఇంద్రుడు

b) వరుణుడు

II 1) గంగానది లోయ.

2) మలివేదకాలంలో ఇనుము ఉపయోగం.

3) గార్గి

4) a) అశ్వమేధ

b) రాజసూయ

5) a) ప్రజాపతి.

b) రుద్ర

c) విష్ణు.

## 8.6. పరీక్ష నమూనా ప్రశ్నలు

I క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. తొలి ఆర్యుల కాలంనాటి రాజకీయ వ్యవస్థను పేర్కొనండి.
2. మలివేద ఆర్యుల కాలంనాటి ఆర్థిక వ్యవస్థలో వచ్చిన ముఖ్య మార్పుల నుదహరించుము.
3. మలివేద ఆర్యుల కాలంలో సాంఘిక వ్యవస్థలో కలిగిన పరిణామాన్ని వర్ణించండి.
4. మలివేద ఆర్యుల కాలంలో రాజకీయ వ్యవస్థలో వచ్చిన ముఖ్య పరిణామాలేవి?
5. మలివేద ఆర్యుల కాలంలో మతవ్యవస్థలో కలిగిన ముఖ్య మార్పులను సూచించుము.

II ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయుము.

1. ఋగ్వేదంలో వర్ణించబడిన తొలి ఆర్యుల ఆర్థిక వ్యవస్థా లక్షణాలను తెలుపండి.
2. తొలిఆర్యుల కాలంలోని సాంఘిక వ్యవస్థను సూచించండి.
3. ఋగ్వేద కాలంలో నెలకొనిన ఆర్యుల మత నమ్మకాలను గురించి క్లుప్తంగా రాయుము.
4. మలివేద ఆర్యుల లౌకిక జీవితం గురించి పురావస్తు సంస్కృతులు చెబుతున్నదేమిటి?
5. మలివేద ఆర్యుల కాలంలో కులవిధానం ఎందుకు కఠినమైందో కారణాలు రాయండి.
6. ఉపనిషత్తుల వేదాంత తత్వ ముఖ్య లక్షణాలను పేర్కొనండి.



BRAOU

### 9.3.3 బౌద్ధమతం - గౌతమ బుద్ధుడు, జీవితం - బోధనలు.

గౌతమ బుద్ధుడు బౌద్ధమత స్థాపకుడు. ఇతడు క్రీ.పూ. 563లో జన్మించాడు. జ్ఞానోదయ పొందటానికి పూర్వం అతని పేరు సిద్ధార్థుడు. కపిలవస్తుకు చెందిన క్షత్రియకులంవాడు. శాక్యజాతి పరంపరగా వస్తున్న గణతంత్ర సాంప్రదాయానికి వారసుడు. మహావీరుని వలె గృహస్థ జీవితాన్ని గడిపాడు. ఈ ప్రపంచంలో ప్రజలు అనుభవించే కష్టాలను చూచి, కరిగిపోయి, ఇరువది తొమ్మిది సంవత్సరాల ప్రాయంలో ఇల్లువిడిచి, సత్యాన్వేషణకై కుటుంబ జీవితానికి స్వస్తి చెప్పి, మోక్షప్రాప్తికి సాధనంగా సన్యాసాశ్రమాన్ని స్వీకరించి, నిరర్థకమని వదిలివేశాడు. ఆ పిమ్మట, ధ్యాననిమగ్నుడైనాడు. దీనిద్వారా ప్రపంచంలోని దుఃఖానికి గల కారణాలను అర్థం చేసుకోడానికి ప్రయత్నించాడు. చిట్టచివరికి అతనికి జ్ఞానోదయమైంది. సారనాథ్ వద్ద ఐదుగురు శిష్యులకు తన మొట్టమొదటి ప్రవచనాన్ని అందించాడు. ఈ మొట్టమొదటి ప్రవచనాన్ని ధర్మచక్ర ప్రవర్తనమని లేదా, ధర్మం అనే చక్రాన్ని త్రిప్పుట అని అంటారు. బౌద్ధ బోధనల సారాంశమంతా ఇందులో నిక్షిప్తమైవుంది. 'నాలుగు ఉన్నత సత్యాలు, అష్టాంగమార్గం ఇందులోనేపొందుపరచబడి ఉన్నాయి. దుఃఖ భూయిష్టమైన ఈ భౌతిక ప్రపంచంనుండి విముక్తి సాధించడం కోసం, బౌద్ధమతం మధ్యే మార్గాన్ని ఆశ్రయించాలని సూచిస్తుంది. ఇతని బోధనలు అతి సామాన్యమైనవి. వాటిని అర్థం చేసుకోవటానికి, ఏరకమైన జోక్యాన్ని కల్పించలేదు. కాబట్టి ఆత్మ, దాని స్వరూపానికి సంబంధించినటువంటి ఎట్టి వివాదాస్పదమైన విషయాలను గూర్చి చర్చలు జరుపలేదు. ఇదే విషయాన్ని గూర్చి బ్రాహ్మణాలు ఎంతో చర్చించినాయి. అతడు ప్రాపంచిక సమస్యలను గూర్చి, వాటికి సమాధానాలను గూర్చే ఎక్కువగా చర్చించినాడు. మహావీరునివలెనే బుద్ధుడు కూడా తన అనుచరులకు ప్రవర్తనా నియమావళిని ఏర్పరచినాడు: (1) ఇతరుల ఆస్తికి ఆశపడుకండా ఉండుట, (2) అహింసాయుతుడై ఉండుట, (3) సత్యమే పలుకుట, (4) అవినీతి మార్గాలనుండి వైదొలగి ఉండుట ముఖ్యమైనవి. బౌద్ధమత ధ్యేయాలలో చివరి దానికి ముందుగా ఉండేది, నిర్వాణసాధన అనగా పునర్జన్మ నుండి విముక్తి. ఈ సందర్భంలో బౌద్ధచింతనలో కర్మ సిద్ధాంతానికి సంబంధం కనబడుతుంది. ఈ విశ్వాంతరాళంలో అవతరణ, పతనాలు, ప్రకృతి సహజమైనట్టివి కాబట్టి, వీరి ఆలోచనా మార్గంలో భగవంతుడనే వానికి రెండవ స్థానమే లభించింది.

ఈ విశ్వంలోని మానవుల బాధలకు ప్రధాన కారణం అజ్ఞానం ద్వారా కలిగే కోరికనే. ఈ అజ్ఞానాన్ని రూపుమాపటానికి మధ్యేమార్గంగా పిలువబడే బుద్ధమార్గమే శరణ్యమని వారి అభిప్రాయం. కాబట్టి, బౌద్ధమత అభిప్రాయాలు, విలువలు, నిస్సంకోచంగా బ్రాహ్మణులు నిర్దేశించిన కర్మకాండలను, బలిక్రతువులను తిరస్కరించాయి. వాస్తవంలో బుద్ధుడు తన పర్యటనా కాలంలో అనేకమంది బ్రాహ్మణ శాస్త్రకారులతో తాత్విక చర్చలుజరిపి వారిని పరాభవించినాడు.

BRAOU

### 9.3.4 సామాన్య ప్రజలకు బౌద్ధమత ఆకర్షణ

అనేక కారణాల వల్ల బౌద్ధమతం సామాన్య ప్రజానీకానికి ప్రీతిపాత్రమైంది. బహుళ ప్రచారంలో ఉన్న సామాజిక పూజావిధానాలను ఉదాహరణకు చెట్లను పూజించుటవంటి అనేకమైన వాటిని బౌద్ధమతం ఆమోదించింది. తేలికగా అర్థమయ్యే భావాలను కలిగి ఉండటంచేత ప్రేమ, సౌహార్ద్రతను కదలించే రీతిలో వాటిని బుద్ధుడు బోధించిన విధానాలవలన బౌద్ధమతం ప్రజలకు సన్నిహితమవటానికి ప్రధాన కారణాలు. ఈ విషయంలో బుద్ధుని వ్యక్తిత్వం, మూర్తిమత్వం ప్రధానపాత్ర వహించినాయని చెప్పవచ్చు. ప్రత్యర్థులతో వ్యవహరించునప్పుడు ప్రశాంతతో, విస్పష్టమైన మనస్సుతో, నిండు కుండవలె, నిశ్చలవర్తనుడై ఉండే వాడు. ప్రత్యర్థి ఎంత ప్రయత్నించినా ఉద్రిక్తత చెందక, వారిని నైపుణ్యంతో ఎదుర్కొనేవాడు. బ్రాహ్మణ మతంతోపోల్చిచూస్తే, బౌద్ధమతం ఎంతో ఉదారమైనటువంటి, సార్వజనికమైన చింతనలా కనబడుతుంది. బౌద్ధ సన్యాసుల సంఘంలో స్త్రీకి కూడా ప్రవేశార్హతను కల్పించినాడు. ఒక రకంగా ఇది విప్లవాత్మకమైనటువంటిది. ఎందుచేతనంటే, బ్రాహ్మణ మత కాలంనుంచి స్త్రీల పరిస్థితి పారంపర్యంగా అధోగతిలో పడివుంది. అధమ తరగతులకుచెందిన పురుషులు కూడా ఒకసారి సంఘంలో చేరి, తమ పాత అధమ కుల ఉనికిని పోగొట్టుకున్నారు. గణతంత్ర రాజ్యంలోని 'సభ' సాంప్రదాయాలననుసరించి సంఘాన్ని స్థాపించడం జరిగింది. ప్రజాస్వామ్య విధానంలో 'సంఘం'ను రూపొందించడం చేతను, ప్రజాభాష అయిన పాళీభాషను బోధనా భాషగా స్వీకరించడం చేతను, సమాజంలోని అన్ని తరగతులలోనూ బౌద్ధమత సిద్ధాంతాలను వ్యాప్తిలోనికి తీసుకరావటానికి అనుకూల పరిస్థితి ఏర్పడింది. స్త్రీ, పురుషులిరువురూ సన్యాసం స్వీకరించి, సంఘంలో చేరిన తోడనే దాని నియమనిబంధనలను తు.చ తప్పక పాటించాలి. ఆశ్రమ నివాసం కొనసాగిస్తానని, దారిద్ర్యాన్ని స్వీకరిస్తానని, విశ్వాసాన్ని కలిగివుంటానని ఈ మూడు ప్రమాణాలను ప్రతి ఒక్కరు తీసుకొనాలి. బౌద్ధమత మూల ప్రధాన లక్షణాలైన బుద్ధ, సంఘ, ధర్మాలతో ఒకటవుతారు. బుద్ధుడు జీవించివున్న కాలంలోనే అతడి మతం రాజరికపు

రాజ్యాలలో గణతంత్ర రాజ్యాలలో రెండు చోట్లా వ్యాప్తి చెందింది. ప్రధానంగా భారతదేశ ఈశాన్య భాగంలో ఉన్న మగధ. కోసల, కోశాంబి రాజ్యాలలో లిచ్ఛవి, శాక్య రాజ్యాలలో అది త్వరగా వ్యాపించింది. తరువాతి యుగాలలో మధ్యఆసియాకు పడమటి ఆసియాకు, శ్రీలంకకు, బర్మా, టిబెట్, చైనా, జపాన్‌వంటి దేశాలకు విస్తరించింది. జన్మనిచ్చిన భారతదేశంలో బౌద్ధమతం అదృశ్యమైనా, ఇరుగుపొరుగు దేశాల్లో అది ఈనాటికీ కొనసాగుతూ వచ్చింది. ప్రస్తుతానికి బౌద్ధమత పతనానికి గల కారణాలను చర్చించటం సాధ్యంకాదు. కాని ఒక్కటి మాత్రం తెలుసుకోవాలి. క్రమక్రమంగా తరువాతి యుగాలలో బౌద్ధమతం కూడా విగ్రహారాధనకు, కర్మకాండలకు దిగజారిపోయింది. సమాజపరంగా కూడా కుల విధానానికి పూర్తి వ్యతిరేకతను వ్యక్తీకరింపలేక పోయింది.

## 9.3.5 జైన బౌద్ధమతాల ప్రాముఖ్యత ప్రభావం

జైన, బౌద్ధమతాలకుఆధారభూతాలైన సూత్రాలు, భావనలు, వాటి ప్రాముఖ్యత, ప్రభావాలను గూర్చి మనం ఇప్పుడు పరిగణిద్దాం. బ్రాహ్మణ సూత్రాలైన పశుబలి మొదలైన వాటిని ఖండిస్తూ, అసమ్మతిని తెలియబరచడం దృష్ట్యా మాత్రమే వాటి ప్రాధాన్యతను గూర్చి ప్రశంసించడం పొరపాటవుతోంది. విజ్ఞానానికి మౌలికమైనదిగా ప్రమాణ గ్రంథంగా, వేదాన్ని తిరస్కరించడం అనేది మొట్టమొదటి సారిగా భారతదేశంలో జరిగింది. దానివలన శాస్త్రీయ బ్రాహ్మణులు ఆదిపత్యానికి ముప్పు సంభవించిందనే విషయం నిర్వివాదాంశమే. అయినప్పటికీ, ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమిటంటే జైన, బౌద్ధమతాలు రెండూ తమ దృష్టిని ప్రధానంగా సమాజం వైపుకు మరలించారన్నది. క్రీ.పూ. 6వ శతాబ్దంలో జరిగిన చారిత్రిక మార్పులను, ఈ మతోద్యమాలు ఏ దృక్పథంతో స్వీకరించాయి అనే విషయం తెలుసుకొనడానికి, వారిద్దరు చేసిన సామాజికపరమైన ప్రకటనలను చూసి చెప్పవచ్చును. మరొక రకంగా చెప్పాలంటే, ఈ రెండు సిద్ధాంతాల స్థాపకులు తమ తమ చారిత్రిక ఉనికికి సంబంధించినంతవరకు అన్ని ప్రశ్నలకు జవాబులు సూచించారు. ఇనుముయొక్క సాంకేతిక విజ్ఞాన ప్రవేశంతో ఏర్పడిన నాగలి, దాని వలన విస్తరించిన వ్యవసాయం, తత్ఫలితంగా తలెత్తిన పట్టణ నాగరికత, దానికెదురైన అత్యవసర పరిస్థితులకు సమాధానంగా జైన, బౌద్ధమతాలు వెలసినాయనేది అందరూ అంగీకరించిన విషయం. ఈ రకమైన సాంకేతిక మార్పులవలన, ఎంతో ప్రముఖమైన రాజకీయ మార్పులు చొచ్చుకొని వచ్చాయి. సమిష్టిజీవన విధానాన్ని విచ్ఛిన్నం చేసి, సామ్రాజ్యాల స్థాపనకు దారులు తీసినాయి. సరికొత్తగా ఏర్పడిన సాంఘిక-ఆర్థిక పద్ధతి, దాని విభిన్న సమస్యలు, రాజకీయ పద్ధతులు - ఇవన్నీ సమకాలీన, సామాజిక సంబంధాలను కల్లోలితం చేశాయి. ఇలా మారుతున్న పరిస్థితులలో తమలో తాము పరాయివారైనట్లుగా, పదవిచ్యుతులైనట్లుగా భావించుకొన్నారు. ముఖ్యంగా బుద్ధుడు, మహావీరుడు, బుద్ధత్వం, కైవల్యం సాధించిన తరువాత, తమతమ మతాలను బోధించటానికి లెక్కలేనన్ని గ్రామాలు, పట్టణాలగుండా ప్రయాణం చేశారు. కొత్త ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఏర్పడిన దురాచారాలను బహిష్కరించవలసిందిగా ప్రజలకు వీరు విన్నవించుకొన్నారు. బౌద్ధ సంఘాలలో, జైన మఠాలలో చేరిన వారి సంఖ్య అల్పమే అయినా, వారి బోధనల ద్వారా వివరించిన సాంఘిక ప్రబోధం చెరగని ముద్రలను వేశాయి. అంతులేని ధనసంపదకు నిలయంగా వెలసిన ఈ యుగంలో ప్రధానంగా నగరాలు ద్రవ్యోత్పత్తి కేంద్రాలుగా మారిన కాలంలో, వాటివలన ఏర్పడబోయే అతిపేద, అతి భాగ్యవంతి, సాంఘిక అసమానతలలాంటి దుష్ఫలితాలను దృష్టిలో ఉంచుకొని బుద్ధుడు, మహావీరుడు కూడా ధనార్జనకు వ్యతిరేకంగా తమ తమ ప్రబోధాలను చేశారు. ద్వేషానికి, క్రూరత్వానికి, హింసకు, పేదరికమే ప్రధాన కారణమని, కాబట్టి దానిని నిర్మూలించే ప్రయత్నం చేయమని బుద్ధుడు పదే పదే సలహాలనిచ్చాడు. పేదవారు సన్యాసులకు భిక్షవేసినట్లైతే, మరో ప్రపంచంలో వారు గొప్పవారుగా జన్మిస్తారని బుద్ధుడు కూడా బోధించాడు. లైంగిక అలవాట్లలో ఆహార, ఆహార్య విషయాలలో పరిమితులను విధించుకొని, మితంగా వ్యవహరించమని, ఖండితమైన సూచనలను సన్యాసులకిచ్చాడు. ఈ చర్యలన్నీ కూడా క్రీ.పూ. 6వ, 5వ శతాబ్దాలలో కొనసాగుతున్న భోగభూయిష్టమైన జీవన విధానాన్ని నిరోధించటానికి, ప్రతిఘటించటానికి చేసినటువంటివి. కరుడుకట్టిన సాంఘిక తరగతులు, కొట్టవచ్చేటట్లు కన్పించే ఆర్థిక వ్యత్యాసాలు లేకుండా సర్వమానవ సౌభ్రాతృత్వపు భావనతో వెలుగొందిన సమిష్టి జీవన విధానాన్ని, తిరిగి రాజులకు వినిపించేటట్లుగా చెబుతున్నాడా అన్నట్లు సన్యాసులకు బుద్ధుడు నిర్దేశించిన ప్రవర్తనా నియమావళిలో మనకు స్పష్టంగా ప్రతిబింబిస్తుంది.

పైన చెప్పిన బౌద్ధ భావ వైఖరి, సమాజానికి ఏకమొత్తంగా వర్తించదు. కాబట్టి, జైన, బౌద్ధమత సూత్రాలను చూస్తే క్రీ.పూ. 6వ శతాబ్దపు కొత్త ఆర్థిక జీవన విధానం వలన ఏర్పడిన సాంఘిక, ఆర్థిక మార్పులను పటిష్టం చేయాలనే ధ్యేయం ఉన్నట్లుగా కనపడుతుంది. సాంఘిక జీవితంలోని వాస్తవిక సమస్యలకు పరిష్కారంగా, మధ్యే మార్గాన్ని బుద్ధుడు ప్రత్యేకంగా ప్రబోధించాడు. ఈ మార్గంలో అతి అన్నది ఎందునా ఉండదు. ఉదాహరణకు, అహింసనే తీసుకుందాం. నాగలి వ్యవసాయం బాగా వాడుకలోనికి రావడంతో, పశుసంపద

BRAOU

అనివార్యమైంది. దీనివలన మలివేద కాలపు బలి సంబంధమైన మతం, చట్టబద్ధంచేసిన అనవసరపు జంతుబలులు, కొత్త ఆర్థిక విధానంతో పోటీపడినాయి. ఈ సందర్భంలో అహింసా సిద్ధాంతం అంటే, ఏ జీవిని గాయపరచకుండా ఉండటం అనేది వ్యవసాయ పనులకుపయోగకరమైన పశుసంపదను రక్షించుకొనే విషయంలో ప్రత్యక్షంగా సహాయపడింది. అహింసా సిద్ధాంతాన్ని ప్రవచించడంలో జైనులు అతిగా వ్యవహరించడం చేత, అది వ్యవసాయదారులకు వ్యతిరిక్తమైనదగుటచేత, ఈ వర్గం నుండి జైనమతం తొలి రోజులలోకూడా అనుచరులను గ్రహించలేక పోయింది. అహింసా సిద్ధాంతంలోని నైతిక విలువలు, భిన్న తెగల వారి మధ్య అంతర్యుద్ధాలను నిరుత్సాహపరచి, నిలకడగల సామ్రాజ్య స్థాపనకు దోహదం చేశాయి. ఈ విషయంలో క్షత్రియ రాజులు, ప్రభువులు, గహపతులు, వర్తకులు, భూస్వాములందరూ లాభపడినారు. ముఖ్యంగా వర్తకులు, భూస్వాములు, బౌద్ధమత వైఖరివల్ల సాంఘిక పరపతిని పెంచుకొన్నారు. బౌద్ధమత గ్రంథాలలో క్షత్రియులకు బ్రాహ్మణులకంటే అగ్రస్థానమివ్వడం జరిగింది. వైశ్యులు ధన, భూదానలతో బౌద్ధ, జైనమతాలను పోషించి, వాటి వ్యాప్తికి తోడ్పడ్డారు. రుణగ్రస్థులు, బానిసలు సన్యాసాశ్రమాన్ని స్వీకరించడానికి వీలు లేదన్న సంఘ సూత్రాలు, వడ్డీ వ్యాపారస్థులకు, సమాజంలోని ధనిక వర్గానికి ఎంతో మేలు కూర్చినాయి. ఈ రెండు మతోద్యమాలు, వర్ణ పద్ధతిలోని పాత్రక్రమాన్ని వ్యతిరేకించారు. కాని, కుల పద్ధతిని మాత్రం నిషేధించలేదు. ఏ కులానికి చెందిన వ్యక్తయినా సన్యాసాశ్రమానికి అర్హత కలిగింపబడినా, సాంఘిక వ్యవస్థలో అంతర్లీనమైవున్న సామాజిక అసమానతలు మాత్రం తొలగించబడలేదు. వాస్తవానికి, సాంఘిక అసమానతలను గూర్చి వివరించుటకు, కర్మ సిద్ధాంతం బాగా ఉపయోగపడింది. అస్పృశ్యతను నివారించలేకపోయినా చండాలురు, ఇతర బడుగు తరగతుల వారు, జ్ఞానసముపార్జన ద్వారా, నిర్వాణం లేదా కైవల్యాన్ని పొందవచ్చని బుద్ధుడు, మహావీరుడు, ఇద్దరూ నొక్కి వక్కాణించారు. ఇంతేకాక, సన్యాసులు, సన్యాసినులు భిక్షకు వెళ్లు విషయంలో ఎటువంటి నిషేధాలను విధించకపోగా, నాల్గు వర్ణాల సభ్యులనుండి ఆహారం స్వీకరించడానికి, వారితో కలసి మెలసి తిరగడానికి అంగీకరించబడ్డారు. బౌద్ధ, జైన మతాలు ప్రబోధించిన జీవన విధానం, మహోత్కృష్టమైనది. అటువంటి పరిస్థితిలో, సన్యాసులు వారి నిత్యజీవితంలో ఆచరించిన అలవాట్లు, ఈ మతాల సామాన్యమైన అనుచరులను ఎంతవరకు ప్రభావితం చేసినాయో మనమూహించుకొనవచ్చు. ఈ విషయంలో పట్టణ జీవిత విధానానికి సంబంధించినంతవరకు, బౌద్ధులు నూతన సాంఘిక మార్పులను ఆమోదించారు. ఉదాహరణకు, నగరాలలో వెలసిన భోజన శాలలను వీరు పోషించారు. నగరాల్లో వడుపువృత్తి బాహాటంగా కొనసాగేది. అనేక వేశ్యాగృహాలుండేవి. బౌద్ధ, జైనమతాలు రెండూ కూడా సన్యాసాశ్రమ స్వీకరణ విషయంలో వేశ్యలను వెలివేయలేదు. ఎంతో ప్రసిద్ధురాలైన అంబపాలి అనే పుంపుడుగత్తె బౌద్ధమతాన్ని స్వీకరించింది. అలాగే, వ్యాపార విషయంలో కూడా, ఇతర మతాల వారు ఒకేరకమైన వైఖరిని ప్రదర్శించారు. ఈ విషయంలో బ్రాహ్మణులు, తత్సంబంధమైన న్యాయశాస్త్ర గ్రంథాలు, వ్యాపార వ్యవహారాలను హేయమైనవిగా భావించడంచేత, బౌద్ధ, జైన మతాలు వర్తకులనుండి విరివిగా విరాళాలను పుచ్చుకోగలిగారు. చివరికి సంఘంలోని బ్రాహ్మణేతర వర్గాలను మంచి చేసుకోవడానికే, రెండు మతాలవారు ప్రయత్నించారు. అన్ని సాంఘిక తెగలవారికి మొట్టమొదటిసారిగా, జీవిత విధానానికి సంబంధించిన వైజ్ఞానిక భావాలు, సంస్కృతులను అందుబాటులోనికి తీసుకురావటం జరిగింది. పూజావిధానంలో ఏ రకమైన ఖర్చు లేకపోవడం చేత, బౌద్ధ, జైన సిద్ధాంతాలవైపుకు ప్రజలు ఆకర్షితులైనారు.

గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు ఇద్దరు కూడా సృష్టిలో మానవ ఉనికి, స్వభావాలకు సంబంధించిన తాత్వికాన్వేషణకు సమాధానాలను వెదకడానికే బయల్దేరారు. వారి బోధనల రూపంలో, వారిచ్చిన సమాధానాలు అతీతమైన నైతికాధిపత్యాన్ని సృష్టించాయి. ఏ సాంఘిక మత విధానాన్ని వీరు ప్రశ్నించారో, వేటికి వ్యతిరేకంగా వీరు తమ అసమ్మతిని తెలిపారో, అవే, ఈ సంస్కరణాభిలాష, భావోద్వేగం వలన ఎదురైన పోటీలో, చివరకు లాభాన్ని పొందాయి. తర్వాతికాలపు భారతీయ చింతనలలో కనబడే అహింస, శాఖాహారాల భావనలు బౌద్ధమత బోధనలనుండి వచ్చినటువంటివే. భారతదేశంలో మానవ ప్రతిమలను పూజించే విధానం మొదటిసారిగా, బహుశా బుద్ధుని ప్రతిమలతోనే ప్రారంభమై ఉండొచ్చు. బౌద్ధమఠాలు తర్వాతి యుగాలలో ప్రసిద్ధమైన విద్యాకేంద్రాలైనాయి. బౌద్ధులు, జైనులు ఇద్దరు కూడా, తమ తమ మఠాలను వ్యవస్థీకరించటంలో సౌభ్రాతృత్వ, ప్రజాస్వామ్య సిద్ధాంతాలను పొందుపరచినప్పటికీ వారు సాంఘిక, రాజకీయ వ్యవస్థలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడంలో కృతకృత్యులు కాలేకపోయారు. ఎందుచేతననగా ఆనాటి అన్ని సాంఘిక, రాజకీయ వ్యవస్థలలోను, అంతస్థులు ఆధిక్యత కొనసాగుతూనే వచ్చింది. మారుతున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, కొత్తగా తలెత్తిన వ్యాపార వర్గం, తన సాంఘిక ఉన్నతిని నిలబెట్టుకొనే యత్నాలను బౌద్ధ, జైన మతాలు వాస్తవంలో సమర్థించాయనే మాట తరచుగా వినవస్తుంది. ఈ విషయాలన్నీ ఎలావున్నా ఈ మతోద్యమాలు భారతదేశపు వైజ్ఞానిక, సాంస్కృతిక సంప్రదాయాలకు తగినంత దోహదాన్ని చేకూర్చినాయని గుర్తించకుండా ఉండటానికి వీలులేదు.

BRAOU

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

1) బౌద్ధమతం సామాన్యప్రజలను ఆకర్షించడానికి కారణములు తెలుపుము.
2) భారతీయ సంస్కృతికి బౌద్ధమత సేవను గురించి క్లుప్తంగా తెలుపుము.

## 9.4 సంగ్రహంగా

1) అభివృద్ధి చెందిన పనిముట్లతో వ్యవసాయం చేయడంవల్ల, ఎక్కువ భూమిని సాగుచేయడంవల్ల, వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెరిగింది. అందువల్ల సంపద పెరిగింది.
2) సమాజంలో బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని ప్రశ్నించడం జరిగింది. ముఖ్యంగా ఆర్థిక, సాంఘిక మార్పుల వల్ల క్షత్రియులు, బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని వ్యతిరేకించారు.
3) మతరంగంలో క్రీ.పూ. 6వ శతాబ్దము, ప్రాచీన సనాతన ఆచార, విశ్వాసాలను ప్రతిఘటించిన యుగం.
4) క్రీ.పూ. 6వ శతాబ్దములో ప్రసిద్ధి చెందిన మతాల్లో జైనమతం ముఖ్యమైనది. వర్ధమాన మహావీరుడు అహింసా సిద్ధాంతానికి ప్రాముఖ్యత ఇచ్చాడు.
5) క్రీ.పూ. 6వ శతాబ్దంలోనే బౌద్ధమతం కూడా ఏర్పడింది. గౌతమ బుద్ధుడు మధ్యమార్గాన్ని ప్రవచించాడు.
6) సాంస్కృతిక, ఆధ్యాత్మిక రంగాలల్లో భారతీయ సాంప్రదాయ సంపద అభివృద్ధికి జైనబౌద్ధమతాలు ఎంతో తోడ్పడ్డాయి.

## 9.5 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు.

I. 1) భూస్వామ్య వర్గాలు

2) మకవల్లి గోసాలి.

3) జైనమతం బోధించిన తక్కువ వ్యయం, అహింస, వ్యాపారస్థులను ఆకర్షించడంవల్ల వీరు ఎక్కువగా ఆ మతాన్ని పోషించారు. అహింసా సిద్ధాంతానికి అత్యంత ప్రాముఖ్యత ఇవ్వడం వల్ల వ్యవసాయదారులు ఎక్కువగా జైనమతాన్ని స్వీకరించలేదు.

II. 1) ఆచరణయోగ్యమైన బౌద్ధమత భావాలు, సామాన్య ప్రజల్ని ఆకర్షించాయి. గౌతమ బుద్ధుని వ్యక్తిగత ఆకర్షణవల్ల కూడా సామాన్య ప్రజలు ఆ మతంపట్ల ఆకర్షించబడ్డారు. బౌద్ధ సంఘంలో స్త్రీలను, నిమ్న కులాలవారిని చేర్చుకోనడంవల్ల కూడా బౌద్ధమతం ఎక్కువమందిని ఆకర్షించింది. సామాన్య ప్రజలు ఉపయోగించిన పాలీభాషను బౌద్ధమత ప్రచారానికి ఉపయోగించడంవల్ల కూడా ఆ మతం ఎక్కువ మందిని ఆకర్షించింది.

2) భారతీయ సంస్కృతి అభివృద్ధికి బౌద్ధమతం విశేషంగా తోడ్పడింది. బౌద్ధమతంవల్ల భారతీయ కళ అభివృద్ధి చెందింది. బహుశా మన దేశంలో మొట్టమొదట మానవాకారంలో పూజించిన విగ్రహాలు బుద్ధుని విగ్రహాలే. బౌద్ధస్థూపాలు, వాని చిత్రలేఖనం, భారతీయ సంస్కృతిని సంపన్నవంతం చేశాయి. బౌద్ధ ఆశ్రమాలు, గొప్ప విద్యా కేంద్రాలుగా విలసిల్లాయి. అక్కడ భారతీయ సాహిత్య, విజ్ఞాన రంగాల్లో విశేషంగా అభివృద్ధి జరిగింది.

BRAOU

## 9.6 పరీక్ష నమూనా ప్రశ్నలు:

I. క్రింది ప్రశ్నలకుసుమారు 30 పంక్తులలో జవాబులు రాయుము.

1. మహావీరుని సూత్రాలేవి? వాటి వ్యాప్తికొరకు అతను ఏమిచేసెను?
2. బుద్ధుని బోధనలను పరిశీలించి అవి సామాన్య ప్రజలనాకర్షించుటకు కారణాలు తెలుపండి.
3. జైన, బౌద్ధమతాల ప్రాముఖ్యతను, ప్రచారమును అంచనా వేయండి.

II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. జైన బౌద్ధమతాలు ఏర్పడటానికి దోహదపడిన పరిస్థితులను తెలుపండి.
2. అహింసా సూత్రాన్ని పాటించుటలో జైన, బౌద్ధమతాల మధ్యగల భేదాలను తెలుపండి.
3. మధ్యమార్గాన్ని గురించి రాయండి.

## 9.7 ఉపయుక్త గ్రంథాలు


1. Basham A.L. : *The wonder that was India.*
2. Jha D.N. : *Ancient India-An Introductory outline.*
3. Kosambi D.D. : *The Culture &Civilization of Ancient India - A Historical outline.*
4. Majumdar (ed) : *The Classical Age, Bharatiya Vidya Bhavan Series, Vol.II.*
5. Majumdar R.C. Rayachaudhari H.C. & Datta.K.K. : *Advanced History of India.*
6. Nilakanta Sastri K.A. : *History of India, Vol.I.*
7. Romilla Thapar : *History of India, Vol.I.*
8. Sathianatha Aiyar R. : *History of India, Vol.I.*
9. Sharma R.S : *Aspects of political Ideas and Institutions in Ancient India.*
10. Sir Leonard Wooley (ed) : *History of Mankind Series, UNESCO, Vol.I.*
11. వారణాసి యశోదాదేవి & బి.ఎస్.ఎల్.హనుమంతరావు : భారతదేశ చరిత్ర - సంస్కృతి, ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ.


— ఆలోకా పరాషర్ సేన్

BRAOU

BRAOU

## ఖండం— 2

# మౌర్యయుగం నుండి క్రీ.పూ. 7వ శతాబ్దివరకు భారతదేశం

ఈ ఖండంలో 13 భాగాలు (10 నుండి 22 వరకు) వున్నాయి.

ఉత్తర దేశంలో వెలసిన మౌర్య, కుషాన్, గుప్త, హర్షుని రాజ్యాల గురించి, ఆ కాలంలో వున్న సాంఘిక, ఆర్థిక పరిస్థితుల గురించి, దక్షిణ దేశంలో సంగం యుగం నుండి, శాతవాహన, చేరి, పల్లవ, చోళ, చాళుక్య, రాష్ట్రకూటులను గురించి వారి కాలంనాటి సాంఘిక ఆర్థిక పరిస్థితుల గురించి వివరించడం జరిగింది.

BRAOU

BRAOU

# భాగం-10 క్రీ.పూ. 6 నుండి 4వ శతాబ్ద కాలంలో ఉత్తర హిందుస్థానంలో రాజకీయ పరిణామాలు.

విషయక్రమం


10.0 లక్ష్యాలు

10.1 పరిచయం

10.2 16 మహాజన పదాలు ఏర్పడటం

10.3 మగధ ఆధిక్యత

10.3.1 బింబిసారుడు

10.3.2 అజాత శత్రువు

10.3.3 అజాతశత్రు తరువాత పరిపాలించిన వారు-శిశునాగ వంశము

10.3.4 నందులు

10.4 అలెగ్జాండర్ దండయాత్ర

10.4.1 అలెగ్జాండర్ దండయాత్ర ఫలితాలు

10.5 మగధ ఆధిక్యతకు కారణాలు

10.6 సంగ్రహంగా

10.7 మీ అవగాహన పరీక్షించుకోండి-జవాబులు

10.8 పరీక్ష నమూనా ప్రశ్నలు

10.9 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

## 10.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) 16 మహాజన పదాల గురించి

2) బింబిసార, అజాత శత్రు, నందుల కాలంలో మగధ ఉన్నతి గురించి, మగధ ఔన్నత్యానికి కారణాల గురించి

3) భారతదేశంపై అలెగ్జాండర్ దండయాత్ర ప్రాముఖ్యత, కారణాలు, ఫలితాల గురించి

## 10.1 పరిచయం .

ఉత్తర హిందూస్థానంలో మొట్టమొదటి రాజ్యాల అవతరణ, క్రీ.పూ. 6వ శతాబ్దంలో జరిగింది. భారతదేశ చరిత్రకు సంబంధించిన తొలి సాంప్రదాయిక గ్రంథాలలో, ఈ యుగాన్ని 'బౌద్ధయుగ'మన్నారు. ఈ పద ప్రయోగానికి కారణం ఏమిటంటే, అనాటి రాజకీయ సంఘటనలను గురించి ధృవీకరణ అయిన తేదీలు, రాజ్యాల, రాజుల పేర్లు, మనకు బౌద్ధ వాఙ్మయం నుండి లభించుటయే. కాని, ఇటీవలి కాలంలో, ఈ యుగాన్ని మహాజన పదాలు విరాజిల్లిన యుగమని, నామకరణం చేయటం జరిగింది. 'జనపదం' అంటే, ఒక నిర్దిష్టమైన భూభాగం. 'మహాజనపదం' అంటే, ఒక రాజ్యం. ఇది, రాజరిక ప్రభుత్వం కావచ్చు. లేదా, గణరాజ్య ప్రభుత్వం కావచ్చు. ఇవి భారతదేశంలో, ఈ యుగంలో వెలసినాయి. ఈ పదహారు మహాజనపదాలు, లేక పెద్ద రాజ్యాల

నిర్వచనం మనకు అందించింది కూడా, బౌద్ధ సాహిత్యమే. క్రీ.పూ. 6వ, 5వ శతాబ్దాలలో, మహాజనపదాల రాజకీయ వ్యక్తిత్వాన్ని గురించి వివరించడమే, ఈ పాఠంలోని ముఖ్యమైన విషయం. అంతే కాకుండా, ఎట్టి కారణాల చేత మగధ రాజ్యం వ్యాప్తి చెందిందే, తరువాత ఎట్టి కారణాలచేత, ఉత్తర హిందూదేశమంతటా, ఆధిపత్యాన్ని వహించిందే, తెలుసుకోవడం కూడా మన ఆశయం. ఈ సందర్భంలో, అలెగ్జాండర్ దండయాత్ర మనకు మొట్టమొదటి చారిత్రక తేదీని అందిస్తోంది. కాబట్టి, అలెగ్జాండర్ దండయాత్రకు ముందే, భారతదేశంలో తొలి భారత రాజ్యానికి పునాదులు పూర్తయినవి. రాజకీయపరంగా, అంతగా స్థిరత్వం లేకపోయినప్పటికీ, రాజ్యపాలనా విధానాన్ని గురించి సంపూర్ణమైన భావాలు మాత్రం ఏర్పడ్డాయి. ఈ రాజకీయ పరిణామాలను, భారతదేశ చరిత్రలోని ఈ దశలో నెలకొనిన సాధారణ పరిస్థితుల దృష్ట్యా వివరించడమే, ప్రస్తుత పాఠం ముఖ్యోద్దేశం.

## 10.2 16 మహాజనాలు ఏర్పడటం

ఈ రకంగా, నిర్దిష్టమైన సరిహద్దులతో రాజ్యాల స్థాపనారంభానికి శతాబ్దాల పూర్వం వున్న రాజకీయ వ్యవస్థ, తెగ సంబంధమైన పద్ధతిలో వుండేది. తెగరాజ్యాల మధ్య తరచూ, అనేక తగాదాలు జరుగుతూ వుండేవి. ఈ తగాదాలు, అనాటి అనిశ్చయ రాజకీయ పరిస్థితులను ప్రతిబింబించినవి. ఇంతకు ముందు పాఠంలో, ఈ తెగలలో చాలా మంది, నదీలోయ పడమటి భాగంలో నివాసాలను ఎలా ఏర్పరచుకోవటం ప్రారంభించారో, వివరించడమైంది. కాని, అనేక రాజకీయ వైరుధ్యాలు కొనసాగుతూనే వచ్చాయి. ఈ రకమైన రాజకీయ వైరుధ్యాలను అధిగమించటానికి, క్రీ.పూ. 6వ శతాబ్దపు భౌతిక పరిస్థితులను పరిగణనలోనికి తీసికోవటానికి, సరిక్రొత్త రాజకీయ వ్యవస్థ అవసరమైంది, రాజకీయ వైరుధ్యం, తెగ జీవిత విధానం నుండి స్థిర నివాస పద్ధతికి మారు సంప్రదాయానికి సంబంధించినదై యుండును. మొట్టమొదటిసారిగా, ప్రాదేశిక గుర్తింపనే భావనకు, పూర్తిగా అభివృద్ధి చెందిన పరిపాలన విధానమనే రూపంలో, గట్టి రాజకీయ పర్యవేక్షణావశ్యకత అనే అర్థం గోచరించింది. మారిన భౌతిక పరిస్థితుల దృష్ట్యా ఇనుము ఆయుధాల రూపంలో ప్రవేశపెట్టబడిన ఉన్నత సాంకేతిక పరిజ్ఞాన ఫలితంగా, యోధుల తరగతి సమాజంలో ముఖ్యపాత్ర వహించదొడగింది. ఇంతే కాకుండా, కొత్తగా వచ్చిన ఇనుప వ్యవసాయ పనిముట్లు, రైతులకు ఎక్కువ పంటను పండించటానికుపకరించినాయి. పెరుగుతున్న సైనిక, పరిపాలనా ఖర్చులకోసం, ఈ అధిక ఉత్పత్తిని, సైనిక, పరిపాలనాధికారులు సమీకరించవలసి వచ్చింది. కాబట్టి, సంపూర్ణమైన ప్రభుత్వ యంత్రాంగం అవసరమైంది. మారిన పరిస్థితుల కారణంగా ఏర్పడిన సమస్యనధిగమించుటకూ, ఒక ప్రత్యేక తెగ, అది సంపాదించిన ప్రదేశంపై ఆధిపత్యాన్ని కొనసాగించటానికి కూడా, ఒక రాజకీయ విధానం అవతరించింది. దీనిలో, సమాజంలోని కొన్ని వర్గాలు, ఈ రాజ్య సరిహద్దుల మీద, క్రీ.పూ. 6వ శతాబ్దంలో అభివృద్ధి చెందిన అనేక పట్టణాలమీద, ఆధిపత్యం సాగించమొదలిడినారు. మొట్టమొదటిసారిగా, బౌద్ధ గ్రంథాలు 16 మహాజనపదాలను పేర్కొన్నాయి. ఇవన్నీ చాలామటుకు, వింధ్యకు ఉత్తర భాగాన, అందునా ఎక్కువగా, గంగానదీలోయ ప్రాంతంలో, నెలకొని ఉన్నాయి. అవి 1) అంగ, 2) మగధ, 3) వృజ్జి, 4) మల్ల, 5) కాశి, 6) కోసల, 7) వత్స, 8) పాంచాల, 9) మత్స్య, 10) శూరసేన, 11) కురు, 12) కాంభోజ, 13) గాంధార, 14) చేది, 15) అవంతి, 16) అస్మక. వీటిలో, మగధ, కోసల, వత్స, అవంతి, విశేష ప్రాముఖ్యత కలిగినటువంటివి. మల్ల తెగవారు, గణతంత్ర ప్రభుత్వ పద్ధతిననుసరించారు. వృజ్జి తెగవారిదికూడా, గణతంత్ర పద్ధతే. కాని, వారు తమ తెగలను ఒక సమాఖ్యగా ఏర్పరచుకొన్నారు. పైనుదహరించిన 'మహాజనపదాలలో' చాలా భాగం, రాచరిక ప్రభుత్వ విధానాన్నే అనుసరించాయి. గమనించదగిన విషయం ఏమిటంటే, రాచరికపు రాజ్యాలన్నీ గంగా మైదాన ప్రాంతాలలో కేంద్రీకరించబడి వుండటం; గణతంత్ర రాజ్యాలన్నీ, పర్వత పాదాల వద్ద ఏర్పడడం. ఈ విభేదం గురించి గమనించవలసిన ఒక ముఖ్య విషయమేమనగా, రాచరిక రాజ్యాలు సారవంతమైన ప్రాంతంలో కేంద్రీకృతం కాగా, గణతంత్ర రాజ్యాలు పరిమాణంలో చిన్నవిగా వుండడమే కాక, తక్కువ సారవంతమైన, కొండ ప్రదేశాలలో ఏర్పడ్డాయి. ఈ రాజ్యాల ప్రాదేశిక భూమిక, భౌతిక ప్రాతిపదిక తోడ్పాటుతో బలపడిందనే విషయం, పురావస్తు పరిశోధనల ద్వారా తూర్పువ ఉత్తరప్రదేశ్, బీహార్‌లోని రాజ్‌ఘాట్, ఛిరాంజ్, రాజ్‌గిర్, వైశాలి, కౌసాంబి, హస్తినాపుర మొదలగు ప్రదేశాలలో బయల్వెడలిన ముఖ్య పట్టణ స్థావరాల ద్వారా, సూచింపబడుతుంది. రాజరికపు రాజ్యాలలో సైన్యం, పన్నులు, ఉద్యోగవర్గం వంటి ప్రభుత్వ యంత్రాంగాల ఏర్పాటుకు మంచి అవకాశం ఏర్పడగా, గణతంత్ర రాజ్యాలలో మాత్రం, తెగజీవన విధానపు సంప్రదాయాలే అనేకం కొనసాగాయి. కాకపోతే, యిక్కడ కూడా ఒక మార్పు వచ్చింది. పూర్వం రోజులలో వలె, ప్రజలు ఒక ప్రత్యేక తెగకు కాకుండా, తమ రాజ్య ప్రదేశానికి బద్ధులై వుండసాగారు.

ఉత్తరప్రదేశ్ పడమటి ప్రాంతంలో నెలకొన్న రాజ్యాల రాజకీయ వ్యవహారాల గురించి, బౌద్ధ వాఙ్మయం మౌనముద్ర వహించటం అనే విషయం, కొంతవరకు గమనించవలసిన విషయం. క్రీ.పూ. 6వ శతాబ్దానికి పూర్వం, మలివేద కాలంలో కురు, పాంచాల ప్రదేశం ప్రసిద్ధమైన పాత్రను వహించింది. దీనికి బదులుగా,



BRAOU

మొదటి అంటియోకస్‌ను తనకు సిరియానుండి మధువు, అత్తిపండ్లు, వేదాంతిని పంపమని బిందుసారుడు

బౌద్ధ వాఙ్మయం ఉత్తరప్రదేశ్ తూర్పు ప్రాంతం, బీహార్ ప్రాంతంలోని రాజ్యాలను గురించి వర్ణించడంలో, నిమగ్నమైంది. పైగా, మిక్కిలి, కొన్ని క్రొత్త రాజ్యాలను గూర్చి మొదటిసారిగా ప్రస్తావించింది. అన్నిటికంటె తూర్పుగానున్న రాజ్యం, అంగ రాజ్యం. చంపా నగరం, దీని రాజధాని. చివరకు ఈ రాజ్యం, మగధరాజ్య సార్వభౌమాధికారం క్రిందికి వచ్చింది. క్రమంగా, మగధ మిక్కిలి ప్రాధాన్యత గల రాజ్యంగా రూపొందింది. గంగకు ఉత్తర భాగాన, వృజ్జి (లేదా వజ్జి) తెగవారి రాజ్యముండింది. ఇందులో, ఎనిమిది ఉప తెగల వారున్నారు. వీరిలో లిచ్ఛవులు, చాలా బలవంతులు. వైశాలి, వీరి రాజధాని. ఈ యుగం మొదటి భాగంలో, కాశి రాజ్యం ముఖ్యమైనదిగావుండింది. కాశి దీని రాజధాని. కాని తరువాతి కాలంలో, కాశిరాజ్యం కోసలరాజ్య బలానికి లొంగిపోవలసి వచ్చింది. శ్రావస్తి నగరం, కోసల రాజ్యానికి రాజధాని. రామాయణంలో అభివర్ణితమైన కథతో, కోసల జతపరచబడింది. గణతంత్ర రాజ్యాతెగ అయిన శాక్యుల భూభాగం కూడా, ఈ రాజ్యంలోని ప్రాంతమే. కోసల రాజ్యానికి సమీపంలోనే, కుశినర నగరం రాజధానిగా గల మల్ల తెగవారి గణతంత్ర రాజ్యం కూడా కలదు. వీటికి పడమరగా, వత్స రాజ్యం వుంది. కౌశాంబి దీని రాజధాని. పురాతన రాజ్యాలైన కురు, పాంచాల ప్రాంతాలు ఇంకా పడమరగా వున్నాయి. ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఈయుగంలో ఆ రాజ్యాలు ఎక్కువ రాజకీయ ప్రాముఖ్యతను వహించలేదు. మాళ్వా మధ్య భాగంలోను, మాళ్వా మధ్యప్రదేశ్‌ల మధ్యనున్న భాగాలలోను, అవంతిరాజ్యం వుంది. ఉజ్జయిని దీని రాజధాని. కాంభోజ, గాంధార, ఈ రెండు రాజ్యాలు, వాయువ్య ప్రాంతంలో ఉన్నాయి. ఈ రాజ్యాలలో చాలా వాటికి ఒకటికంటె ఎక్కువ రాజధానీ నగరాలున్నాయి. ఈ యుగపు రాజకీయ చరిత్రంతా, ఆధిక్యత కోసం ఈ రాజ్యాల మధ్య అవిరామంగా కొనసాగిన యుద్ధాలతో నిండి వుండింది. ఇతర రాజ్యాలపై దెబ్బతీసి, తన రాజకీయ విస్తరణను సాధించాలని ప్రతి రాజ్యం ప్రయత్నించింది. గణతంత్ర రాజ్యాలలో తెగసంబంధమైన విధేయత పటిష్ఠంగా వుండి, యీ చిన్న గణరాజ్యాలు, ప్రత్యేకించి బాగా పని చేయుటకవకాశమేర్పడింది. కానీ, తగాదాలు ఏర్పడినప్పుడు, ముఖ్యంగా రాచరిక ప్రభుత్వాలతో వైరం ఏర్పడినప్పుడు, రాచరిక ప్రభుత్వాలే ఎక్కువగా విజయం సాధించాయి. ఈ విధంగా ఆధిక్యత కోసం జరిగిన పోరాటంలో, ప్రధానంగా గంగాలోయ ప్రాంతంలో ఎక్కువగా రాచరికపు రాజ్యాలే పాల్గొన్నాయి. కాశి రాజ్య ప్రభావం అంతరించిన తర్వాత, అధికారం కోసం నిజమైన పోరాటు కోసల, మగధ రాజ్యాల మధ్య ఉండేది. గంగానది లోయలోని మైదానాలలో వున్న ఆర్థిక కీలక ప్రాంతాలపై అధికారం కోసం, వారిద్దరూ ప్రధాన ప్రత్యర్థులుగా నిలబడ్డారు. మగధ రాజ్యం, గణతంత్ర రాజ్యమైన వృజ్జి మీద కూడా వైరం పూనింది. ఎంతోకాలం పోరాడి, చివరకు వీరిని అణచివేయగలిగింది. ఆధిక్యతకోసం మగధ సాగించిన పోరాటం దాదాపుగా 400 సంవత్సరాలు కొనసాగింది.

## 10.3 మగధ ఆధిక్యత

### 10.3.1 బింబిసారుడు

రమారమి క్రీ.పూ. 6వ శతాబ్దం మధ్య కాలం నాటికి, మగధ రాజకీయ కార్యకలాపాలకు కేంద్రమైంది. అనగా (క్రీ.పూ. 542-490 ప్రాంతంలో) బింబిసారుడు సింహాసనాన్ని అధిష్ఠించిన తరువాతన్నమాట. ఇతడు బుద్ధునికి సమకాలీనుడు. ఇతడి నాయకత్వం క్రింద మగధ, దండయాత్రలు, రాజ్యవిస్తరణ విధానానికి నాంది వాచకం పలికింది. ఈ విధంగా ప్రారంభమైన సామ్రాజ్య విస్తరణ విధానం స్థిరమై, చిరకాలంగా మగధ రాజకీయ చరిత్రలో ప్రాధాన్యత సంతరించుకొని, చివరకు మౌర్యసామ్రాజ్య స్థాపనతో పరిణమించింది. బింబిసారుడు ప్రారంభించి, తాను సంపాదించిన మగధ రాజ్యాన్ని, తన కుమారుడైన అజాతశత్రువు అధీనంలో వుంచాడు. వివాహాల ద్వారా, వంశపారంపర్యపు బంధుత్వాలనాధారంగా చేసుకొని, బింబిసారుడు తన అధికారాన్ని పటిష్ఠం చేసుకొన్నాడు. కోసల రాజవంశంతో వివాహ బంధం ఏర్పరచుకొని, దానిద్వారా 10,000లకు పైగా ఆదాయం వచ్చే గ్రామాన్ని వరకట్నంగా పుచ్చుకొన్నాడు. కోసలరాజా సోదరినే కాక, వైశాలి నుంచి లిచ్ఛవీ రాజకుమార్తెను, పంజాబ్ ప్రాంతంలోని మద్ర తెగ నాయకుని కుమార్తెను కూడా, పెండ్లి చేసుకొన్నాడు. ఇవన్నీ అతడి విస్తరణ విధానానికి పటిష్ఠతను చేకూర్చడమేగాక, మగధ రాజకుటుంబ ప్రతిష్ఠను ఇనుమడింపచేసినాయి. దీనితోపాటు, బింబిసారుడు సాటి వారితో స్నేహ సంబంధాలను పెంపు చేసుకొనే యత్నాలను కూడా చేశాడు. అవంతి రాజైన ప్రద్యోతుడు, బింబిసారుని పాలన తొలి భాగంలో, మగధతో వైరం పూనినా, బింబిసారుడు అతడితో స్నేహసంబంధాల స్థాపనకు ప్రయత్నం చేసినాడు. బింబిసారుని దౌత్యనీతి విధానం, గాంధార రాజ్యానికి ఆవలినున్న సుదూర రాజ్యాలకు కూడా విస్తరించింది. మగధ రాజ్య తొలి రాజధానిని, బింబిసారుడు రాజ్‌గిర్ వద్ద నెలకొల్పాడు.

BRAOU

### 10.3.2 అజాత శత్రువు

బింబిసారుని పాలనా కాలంలో, మగధ రాజ్యం అనుసరించిన ఆక్రమణ విధానం, దాని స్థిరత్వం సాధించబడటానికి, కొంతవరకు మగధ, కోసల రాజ్యాల మధ్య స్నేహసంబంధాలే కారణం. ఏది ఏమైనా, అతని కుమారుడు అజాతశత్రువు రాజ్యకాంక్షచే పితృహంతకుడై, సింహాసనాన్ని అధిష్ఠించాడు. బౌద్ధ సంప్రదాయన్ననుసరించి, బింబిసారుడు 52 సంవత్సరాలు పాలించాడు. అజాతశత్రువు క్రీ.పూ. 492-460 మధ్య కాలంలో పాలించినట్లుగా భావించబడుతూంది. దాని ఫలితంగా, కోసల రాజైన ప్రసేనజిత్తునితో ఇతడి సంబంధాలు క్షీణించడమేకాక, ఇరువురి మధ్య యుద్ధం మొదలైంది. మంత్రిచేత వంచితుడైన ప్రసేనజిత్తు కాందిశీకుడయ్యాడు. ఈవిధంగా ఎట్టి పోరు లేకుండా, కోసల మగధలో కలిపివేయబడింది. వైశాలి లిచ్ఛవుల నాయకత్వంలో నడుస్తున్న వృజ్జి తెగల సమాఖ్యతో కూడా, అజాతశత్రువు యుద్ధానికి దిగాడు. కోసల రాజులతో వీరికి మైత్రి వుండడమే, ఈ యుద్ధానికి కారణమైంది. వృజ్జి సమాఖ్య ప్రభుత్వ స్వభావం తెగ సంబంధమై వుండింది. అదే సమయంలో, రాచరిక ప్రభుత్వాన్ని కలిగిన మగధ రాజ్యానికి, చక్కగా వ్యవస్థీకరించిన స్థిర సైన్యముండింది. అయినప్పటికి, వైశాలిని నేలమట్టం చేయటానికి, దానికి 16 సంవత్సరాలు పట్టింది. ఈ విజయం కూడా, భేదోపాయం చేత సాధ్యమైంది. పరాధీనులను చేయటానికి తగినంతగా లిచ్ఛవీలను బలహీనపరచటానికి, వారి సంఘటిత శక్తిని విచ్ఛిన్నం చేయటానికి, అజాతశత్రువు వస్సఖ అను బ్రాహ్మణుని, లిచ్ఛవీలలో భేద బీజాలు నాటటానికి నియోగించాడు. వారిలో చెలరేగిన విభేదాల వలననే, వారిని జయించగలిగాడు. మల్ల అనే మరొక గణతంత్ర తెగను కూడా ఇతడు జయించగలిగాడు. ఇక్కడ ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయమొకటి వుంది. అంతరంగిక విభేదాలు, బలిష్ఠమైన సైనిక వ్యవస్థ లేకపోవటం అనేవి మాత్రమే కాకుండా, అనేక యితర కారణాల వలన కూడా, తెగ జీవితం పతన దశలో చేరింది. ఆ రోజుల్లో ధనం బాగా పెరిగింది. దానితోపాటు, ప్రాముఖ్యత నొందిన 'స్వంత ఆస్తి' అనే భావావతరణ వలన, తెగ జీవన వ్యవస్థకు ప్రాణప్రదమైన 'సర్వభ్రాతృత్వ' భావన, క్రమంగా అట్టడుగుకు దిగజారి పోయింది.

---

I మీ అవగాహన పరీక్షించుకోండి

---

1) 16వ మహాజనపదాల్లో, ముఖ్యమయిన జనపదాల పేర్లు రాయండి

2) మగధ రాజ్య విస్తరణకు, బింబిసారుడు అవలంబించిన పద్ధతులేవి?

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

### 10.3.3 అజాత శత్రువు తరువాత పరిపాలించినవారు – శిశునాగవంశము

గణతంత్ర రాజ్యాలతోడి చక్కబర్చుకొన్న తర్వాత, మరొక శత్రువైన అవంతి రాజును అజాత శత్రువెన్నాడాడు. కౌశాంబి రాజధానిగా గల వత్స తెగ వారిని జయించిన అవంతి రాజు, మగధపై దండెత్త తలపోసినాడని, బౌద్ధ సంప్రదాయం తెలియజేస్తుంది. అతని దండయాత్రను ప్రతిఘటించే ప్రయత్నంలో భాగంగా, అజాత శత్రువు రాజ్‌గిర్‌కోట నిర్మాణాలను పటిష్టపరచాడు. కాని, ఈ దాడి జరగలేదు. అజాత శత్రువు క్రీ.పూ. 461లో మరణించాడు. ఇతని తర్వాత రాజ్యానికి వచ్చిన ఉదయనుడు క్రీ.పూ. 461-444 మధ్య కాలంలో



B R A O U

పాలించారు. సింహళ బౌద్ధ సంప్రదాయాన్ని బట్టి, ఉదయనుడు, అతని తర్వాత సింహాసన మధిష్ఠించిన నలుగురు రాజులు కూడా, పితృ హంతకులేనని భావించబడుతూంది. వీరిలో కడపటి వాడు, క్రీ.పూ. 413లో పదవీచ్యుతుడైనాడు. ఆ పిమ్మట, శిశునాగవంశం వారు అర్ధ శతాబ్దం పరిపాలించారు. వీరి కాలంలో, తాత్కాలికంగా రాజధాని వైశాలికి మార్చబడింది. వీరు సాధించిన ముఖ్య కార్యం, అవంతి రాజ్యాధికారాన్ని తుదముట్టించడం. చివరకు, ఈ రాజ్యం కూడా మగధ సామ్రాజ్యంలో భాగమైంది. వత్సరాజ్యం మగధలో కలవటాన్ని గురించి, ఏమి తెలియదు. శూరసేన, మత్స్య వంటి ఇతర తెగ రాజ్యాలు క్రీ.పూ. 4వ శతాబ్దం తర్వాత మనలేదు.

### 10.3.4 నందులు

మగధరాజ్య సరిహద్దులను విస్తరించటంలో విజయం పొందినవాడు, తర్వాత సామ్రాజ్యంగా ఏర్పడిన దానికి పునాదులు వేసినవాడు, అజాతశత్రువే. శిశునాగ వంశం తర్వాత నందవంశం పాలించింది. నందవంశంలో మొదటివాడైన మహాపద్మనందుడు సింహాసనాన్ని చేజిక్కించుకొన్నాడు. మగధరాజులందరిలో నందరాజులు అతి శక్తివంతులనిపించుకొన్నారు. వారు కళింగను, రాజ్యానికి కలిపారు. పాలితులుగావున్న రాజకుమారులనందరను నిర్మూలించుటచేత, మహాపద్మనందుడు ఏకైక సార్వభౌమత్వం (అనగా ఏకరాట్) అనే హోదాను గట్టిగా కాంక్షించాడు. వాస్తవంలో, పురాణాలలో మహాపద్మనందుడు సర్వక్షత్రియ విధ్వంసకుడుగా పేర్కొనబడ్డాడు. కొన్ని ఆధారాలు, మహాపద్మనందుని శూద్ర స్త్రీ కుమారుడని పేర్కొనడంచేత, అసలు నందులు క్షత్రియులేనా అన్నవిషయం స్పష్టంకావడం లేదు. ఏది ఏమైనప్పటికి, మగధసామ్రాజ్యాన్ని వారసత్వంగా పొందిన నందులను, మొట్టమొదటి సామ్రాజ్య నిర్మాతలుగా వర్ణించవచ్చు. వారి సామ్రాజ్య విస్తీర్ణం ఖచ్చితంగా తెలియకపోయినప్పటికీ, వారికి పెద్ద సైన్యం కలదని, అందులో 60,000 అశ్వాలు, 200,000 పదాతులు, 6000 యుద్ధగజాలు కలవని చెప్పబడింది. వారి అతి పెద్ద సైన్యం, తమ సరిహద్దుల విస్తరణ కోసం అవిరామకృషి చేసిందని, మగధను అతిబలమైన రాజ్యంగా రూపొందించటంలో విజయాన్ని సాధించిందని, సూచిస్తూంది.

## 10.4 అలెగ్జాండర్ దండయాత్ర

పైన చెప్పినరీతిలో, మధ్యభారతం, తూర్పు భారతంలో మగధ సామ్రాజ్యం తన అధికారాన్ని సంఘటితం చేసికొంటుండగా, భారతదేశపు వాయవ్యప్రాంతంపైకి మాసిడోనియా రాజైన అలగ్జాండర్ దండెత్తి వచ్చాడు. నందులకు ఉన్న విశేష ధనరాసులు, సైనిక బలాలను గుర్తించి, వారిపైకి అలెగ్జాండర్ దండెత్త సాహసించలేదని చెప్పబడుతూంది. భారతదేశానికి బయట అఖమేనియన్ వంశజుడైన ఇరాన్ రాజు 3వ దరయస్‌ను ఓడించి, అలెగ్జాండర్ అప్పటికే తన అధికారాన్ని పటిష్ఠం చేసుకొన్నాడు. క్రీ.పూ. 516 నాటికే, అఖమేనియన్ రాజులే భారతదేశపు వాయవ్య ప్రాంతంలోకి చొచ్చుకొని వచ్చారు. అయినప్పటికీ, అలెగ్జాండర్ విజయం పర్షియావారి ఆధిక్యాన్ని అంతమొందించింది. బాక్ట్రియాపై దాడుల అనంతరం, అలెగ్జాండర్ హిందూకుష్ పర్వతాలను దాటి, క్రీ.పూ. 327లో భారతదేశపు వాయువ్య ప్రాంతంలో పాదం మోపాడు. ఆ సమయంలో, ఆ ప్రాంతపు రాజకీయ పరిస్థితులు అంతగా స్థిరంగా లేవు. అక్కడ అనేక స్వతంత్ర రాచరిక గణతంత్ర రాజ్యాలుండినాయి. ఈ రాజులలో, ఇద్దరు ముఖ్యులు. వీరిలో మొదటివాడైన అంభి, తక్షశిల రాజుగా ఎట్టి ప్రతిఘటన చేయకుండా, అలెగ్జాండర్‌కు లొంగిపోయాడు. జీలమ్, చీనాబ్ నదుల మధ్యలోనున్న రాజ్యాన్ని ఏలుతున్న పోరస్ (పురుషోత్తముడు) మాత్రం, అలెగ్జాండర్ ఆగమనాన్ని ఎదుర్కొన్నాడు కాని, పరాభూతుడై, బందీయైనాడు. పోరస్ శౌర్యపరాక్రమాలకు అచ్చెరువొంది, అలెగ్జాండర్ అతని రాజ్యాన్ని తరిగి అతనికిచ్చివేసి, తన పక్షంవాడిగా చేసికొన్నాడు. ఇంకా తూర్పు దిక్కుగా అలెగ్జాండర్ కొంత దూరం వచ్చినాడు గాని, భారతదేశంలోని శీతోష్ణస్థితిలో, అతడి సేనకు యుద్ధం చేయటానిక సాధ్యపడకుండెను. భారతీయులు బాగా యుద్ధం చేశారని, యుద్ధ కళలో ఈ ప్రాంతంలోని ఇతర దేశాల వారికంటే వీరధికులని, చరిత్రకారులు పేర్కొన్నారు. మాల్వ, క్షుద్రక, శివి వంటి అనేక ఇతర తెగ రాజ్యాల వారు, అతడిని తీవ్రంగా ప్రతిఘటించారు. మాల్వ సేనలతో పోరాడు సమయంలోనే, అలెగ్జాండర్ గాయపడ్డాడు కూడా. క్రీ.పూ. 327-325 అనగా రెండు సంవత్సరాలు, భారతదేశపు వాయవ్య ప్రాంతంలో దండయాత్రలు జరిపిన అలెగ్జాండర్, చివరకు బలవంతంగా వెనుదిరిగి వెళ్ళవలసి వచ్చింది. ఈ విధంగా, భారతదేశంలో అలెగ్జాండర్ దండయాత్రలు అసంపూర్ణంగా మిగిలిపోయాయి. భారతదేశపు వాయవ్య ప్రాంతంలో, గ్రీక్ గవర్నర్లు పెక్కు నగరాలను తమ అధికార కొనసాగింపునకై స్థాపించి, ఈ ప్రాంతాన్నంతా తమలో తాము విభజించుకొన్నారు.

BRAOU

## 10.4. అలెగ్జాండర్ దండయాత్ర ఫలితాలు

భారతదేశపు వాయువ్య ప్రాంతంలో అనేక గ్రీకు స్థావరాలున్నప్పటికీ గంగానదీ లోయ ప్రాంతంలో అధిక భాగం విదేశీ దండయాత్రా ప్రభావానికి గురి కాలేదు. అయినప్పటికీ, వాయువ్య ప్రాంతంలోనున్న చిన్న చిన్న తెగరాజ్యాలను తుదముట్టించిన అలెగ్జాండర్, మౌర్యుల కాలం నాటి రాజకీయైక్యతకు దోహదకారుడయ్యాడు. అలెగ్జాండర్ తిరిగి వెళ్ళడం వలన ఏర్పడిన శూన్య పరిస్థితి, అనతి కాలంలోనే మౌర్య చంద్రగుప్తుని ద్వారా భర్తీ ఐంది. మౌర్యుల కాలంలో, ఆ తర్వాత కూడా, భారతదేశానికి గ్రీస్ దేశానికి మధ్య, సన్నిహిత సంబంధం కొనసాగింది. పైన చెప్పినట్లుగా, నంద సామ్రాజ్య బలపరాక్రమాలను విని దిగ్భ్రాంతుడైన అలెగ్జాండర్, ఏరకమైన సైనిక సన్నాహాలను దానికి వ్యతిరేకంగా, చేయలేదు. ఈవిధంగా మగధ ఔన్నత్యం, ఎదురు లేనిదిగా నిలిచింది. భారతదేశంలో అది అతిపెద్ద రాజ్యంగా మారింది. అయినప్పటికీ నందులు, బలహీనులుగ ప్రజాభిమానం కోల్పోయిన వారు కాగా, క్రీ.పూ. 321లో, మౌర్యులు వీరిని పదవీభ్రష్టులను చేశారు.

## 10.5 మగధ ఆధిక్యతకు కారణాలు

మగధ విజయానికి, దాని సైనిక బలమే ప్రధాన కారణమని చెప్పటానికి, వీలుపడదు. పైన చెప్పినట్లుగా, తమ సామ్రాజ్య విస్తరణను పటిష్టం చేయడంలో, బింబిసారుడు, అజాతశత్రువు, మహాపద్మనందుడు వంటి మగధరాజులు, అక్రమ మార్గాలనుపయోగించారు. అజాత శత్రువు, మహాపద్మనందుని తర్వాత , సింహాసనం అధిష్టించిన బలహీనులయిన రాజులకాలంలో కూడా, మగధరాజ్యం బలపడసాగింది. కాబట్టి, మగధ రాజ్యం విజయానికి పండితులనేక కారణాలనివ్వనారంభించారు. అనుకూలమైన భౌగోళిక పరిస్థితిని కలిగి వున్నందు వలన, గంగానదీ లోయ దిగువ మైదానంలో, తన అధికారాన్ని నెలకొల్పగలిగిందని చెప్పబడింది. అక్కడ మట్టిలో అధికంగా ఒండ్రు వుండటం చేత, అది పటిష్టమైన వ్యావసాయిక భూమికగా ఏర్పడింది. అంతేకాక, మగధ తొలి రాజధానియైన రాజ్‌గిర్ సమీపంలో విలువైన ఇనుప లోహ నిధులున్నట్లుగా చెప్పబడుతూంది. ఇనుము సమృద్ధిగా దొరకడం చేత, మగధ రాజులకు ముడి ఇనుము మీద సర్వాధికారాలు సంక్రమించాయి. దక్షిణ బీహార్ ప్రాంతంలోని దట్టమైన అడవులు, భవన నిర్మాణానికవసరమైన కలపను, సైన్యానికి కావలసిన ఏనుగులను అందచేశాయి. ఇనుప సాధనాలను వాడుటతో బాటు, మగధరాజులు ఇనుప ఆయుధాల ద్వారా, తమ సైనిక సాంకేతిక శక్తిని పెంపు చేసికొనుటకవకాశమేర్పడింది. మగధరాజ్య ముఖ్యనగరాలైన రాజ్‌గిర్, పాటలీపుత్రాలు కూడా, కీలకమైన భౌగోళిక స్థావరాలు. వర్తక వ్యాపారాలను కొనసాగించడానికి అనువైన ముఖ్య రవాణా సౌకర్య సాధనమైన గంగానది, మగధరాజు సులభ అధీనంలోనే వుండేది. ఇన్ని లాభసాటి సదుపాయలుండుట చేత, మగధ సంఘమైశ్వర్య వంతమై, తుదకు విశాల సామ్రాజ్యానికి ఆయువు పట్టయింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, తొలి వేద కాలం నాటి సాహిత్యంలో, మగధ ప్రజలు చిన్నచూపుతో చూడబడ్డారు. అయినప్పటికీ క్రీ.పూ.6-3 శతాబ్దాల కాలంలో, ఉత్తర భారతదేశంలోని ఆ ప్రాంతం రాజకీయాధిపత్యాన్ని వహించడమే కాక, ఆర్థిక, సాంస్కృతిక, వైజ్ఞానిక జీవితానికి కూడా కేంద్రమై విలసిల్లింది.

## II మీ అవగాహన పరీక్షించుకోండి

1) అలెగ్జాండర్, దండెత్తినప్పుడు, భారతదేశపు వాయువ్య ప్రాంతంలోని ఇద్దరు ముఖ్యమయిన రాజులెవరు?

2) భారతదేశంపై అలెగ్జాండర్ దండయాత్ర వలన కలిగిన ముఖ్యమయిన ఫలితమేమి?

BRAOU

## 10.6 సంగ్రహంగా

1) క్రీ.పూ. 6వ శతాబ్దంలో ముఖ్యమయిన రాజకీయ పరిణామం, 16 మహాజనపదాలు ఏర్పడటం.

2) మగధ రాజ్య విస్తరణ బిందుసారుడి కాలంలో ప్రారంభమయింది.

3) అజాత శత్రువు, మగధ రాజ్యాన్ని విస్తరించి, మగధ సామ్రాజ్యానికి పునాది వేసినాడు

4) మగధ రాజ్యాన్ని పరిపాలించిన వారిలో అత్యంత శక్తివంతమయిన వారు నందరాజులు

5) క్రీ.పూ. 327లో భారతదేశంపై జరిగిన అలెగ్జాండర్ దండయాత్ర భారతదేశ చరిత్రలో ముఖ్యమయిన ఘట్టం. భారతదేశపు వాయువ్య ప్రాంతంలో అతని దండయాత్రలు, చంద్రగుప్త మౌర్యుని కాలంలో భారతదేశం రాజకీయ సమైక్యతకు తోడ్పడినాయి.

## 10.7 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు

I 1) మగధ, కోసల, అవంతి, వత్స.

2) మగధ రాజ్య విస్తరణకు, బింబిసారుడు, వివాహ సంబంధాలు, రాజకీయ దౌత్యమూ, దండయాత్రల విధానాలను పాటించినాడు.

II 1) అంభి, పురుషోత్తం

2) అలెగ్జాండర్ దండయాత్ర వల్ల వాయువ్య ప్రాంతంలోని చిన్న రాజ్యాలు ఐక్యమయినాయి. దానివలన మౌర్యుల కాలంలో రాజకీయ ఐక్యత ఏర్పడింది. అదే అలెగ్జాండర్ దండయాత్రకు కలిగిన ముఖ్యమయిన పరిణామం.

## 10.8 పరీక్ష నమూనా ప్రశ్నలు.

**I దిగువ ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1) రాజ్య, పాలనా సంబంధంగా, పదహారు జనపదాల ఏర్పాటును వర్ణించండి.

2) మగధరాజ్య ఔన్నత్యానికి బింబిసారుడు ఏమి చేసెను?

3) అలెగ్జాండర్ దంతయాత్రా సంఘటనలు వాటి ఫలితాల గురించి రాయండి?

**II ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి**

1) నంద రాజుల కార్యకలపాలను వర్ణించండి

2) మగధరాజ్య విజృంభణకు తోడ్పడిన సైనికేతర కారణాలేవి?

## 10.9 ఉపయుక్త గ్రంథాలు


1. Basham A.L. : *The wonder that was India*
2. Jha D.N : *Ancient India – An Introductory*
3. Kosmbi D.D. : *The Culture and Civilization of Ancient India A Historical outline*
4. Majumdar R.C(ed) : *The Classical Age, Bharatiya Vidya Bhavan Series, Vol.II*


BRAOU

5. Majumdar R.C., Rayachaudhari H.C. & . Datta K. : *Advanced History of India, Vol. I.*

6. Nilakanta Sastri K.A. : *History of India, Vol.I*

7. Romila Thapar : *History of India, Vol.I*

8. Sathianatha Aiyar R. : *History of India, Vol.I*

9. Sharma R.S. : ***Aspects of political Ideas and Institutions in Ancient India***

10. Sir. Leonard Wooley (ed) : *History of Mankind Series, UNESCO, Vol I.*

11. వారణాశి యశోదాదేవి & బి.యస్.యల్.హనుమంతరావు : భారతదేశ చరిత్ర-సంస్కృతి, ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ


– అలోకా పరాషర్ సేన్

BRAOU

## 6.3 నాగరిక ప్రాంతాలల్లో సాంస్కృతిక సమైక్యత

దక్షిణ బెలూచిస్థాన్, సింధుప్రాంతాలలో బయల్పడిన ప్రాచీన వ్యవసాయాధార గ్రామాల అవశేషాలను క్రీ.పూ. 4000 - 5000 మధ్యకాలంనాటి హరప్పా పూర్వయుగ నాగరికతకు సంబంధించినవిగా భావిస్తున్నారు. ఈ స్థావరాలలో నివసించిన ప్రజలు సమాజాలుగా ఏర్పడ్డారు. లోహాన్ని వాడారు. మట్టి ఇటుకలతో ఇండ్లను, భవనాలను, దుర్గాలను నిర్మించుకున్నారు. బెలూచిస్థాన్‌లోని 'కులి,' రాణాఘుండై, ఆఫ్ఘనిస్తాన్‌లోని క్వెట్టా, సిధులోయలోని అమ్రి, కోట్‌డిజి, రాజస్థాన్‌లోని కాలీ బంగన్ లలోని నాగరికతా అవశేషాలు, హరప్పా నాగరికత పూర్వదశకు చెందినవి. మట్టి ఇటుకలతో నిర్మించిన వేదికలు, తీరైన భవనాలు, మురుగునీటి పారుదల సౌకర్యాలవంటి పరిణతి చెందిన నాగరికతా లక్షణాలు ఎన్నడు అరంభమయ్యాయో అనాడే, హరప్పా నాగరికత అరంభమైంది. చాలాచోట్ల, క్రీ.పూ 2,500 సంవత్సరాల ప్రాంతంలో ఈ నాగరికత స్థిరపడిందని అంచనా. ఈ నాగరికత విస్తరణ కాలం గురించి పురావస్తు శాస్త్రజ్ఞులలో విభిన్న అభిప్రాయాలున్నాయి. హరప్పా నాగరికత మొట్టమొదటగా కనుగొన్నప్పుడు, అప్పటి పురావస్తు శాస్త్రజ్ఞులు ఈ నాగరికత క్రీ.పూ 3,250 - 2,750 సంవత్సరాల మధ్యకాలంలో విలసిల్లిందని అభిప్రాయపడ్డారు. ఇటీవలి కాలంలో ఎన్నోచోట్ల త్రవ్వకాలు జరిగి క్రొత్త విషయాలు బయల్పడి, కాలనిర్ణయంలో కొంత మార్పు జరిగింది. ఈ ఆధునిక పరిశోధనల ఫలితంగా, ఈ నాగరికత క్రీ.పూ 2,300 - 1,750 సంవత్సరాల మధ్యకాలం నాటిదని ఖచ్చితమైన అభిప్రాయం వెలువడింది. హరప్పా నాగరికతకు, దాని పూర్వయుగ నాగరికతకు, ఒక ఇదమిత్థమైన తేడావుంది. హరప్పా సంస్కృతి బహువిస్తృతంగా విస్తరించినప్పటికీ, సాంస్కృతిక ఐక్యత నెలకొని ఉండడం ఇక్కడ విశిష్టమైన అంశం. నాటి అనేక నగరాలలో కన్పించే కట్టడాల సాధన సామాగ్రుల అవశేషాలలో, అనాటి జీవన సరళిలోని స్థిరత్వ లక్షణం స్పష్టంగా గోచరిస్తుంది. ఇది వారి పట్టణ నిర్మాణ పథకంలోను, ప్రమాణకొలతలు గల ఇటుకల వాడంలోను, మట్టిపాత్రల తయారీవంటి సాంకేతిక నైపుణ్యానికి సంబంధించిన అంశాలలోనూ, పూసల తయారీ, వ్రాతవిధానం, ప్రమాణాత్మకమైన కొలతల, తూనికల పద్ధతులలోను ద్యోతకమవుతుంది. ఒక నగరంలో బయల్పడిన సాధన సామాగ్రి, ఒకే రకంగా ఉండకపోవచ్చు. అదే విధంగా, నగరాల నిర్మాణం ఖచ్చితంగా ఒకే తీరుగా ఉండకపోవచ్చు. కాని, నాటి నాగరికత సాంకేతికాభివృద్ధిలో ఏకత్వం సాధించినదనేది మాత్రం స్పష్టం. ఇది నాటి రాజకీయ, సాంఘిక, ఆర్థిక వ్యవస్థలలోని సుస్థిరతను సూచిస్తుంది. చిన్న చిన్న గ్రామాల సముదాయాలు, చిన్న చిన్న పట్టణాలు అనేకం కలిసి, ఒకే ఆర్థిక విధానంలో వ్యవస్థీకృతమవడం వల్ల, హరప్పా నాగరికతలోని పట్టణ నాగరికత ఏర్పడింది. పైన పేర్కొనబడ్డ హరప్పా నాగరికతలోని విశిష్ట లక్షణాలు ఏర్పడడానికి ఇదే ముఖ్య కారణం.

### I. మీ అవగాహన పరీక్షించుకోండి.

1) Chaicolithic అనగా ఏమి?

2) హరప్పా నాగరికత ఎక్కడ ప్రారంభమైంది?

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

## 6.4 నిర్మాణావశేషాలు

### 6.4.1 కోటస్థలాలు

ఇక హరప్పా నాగరికతలోని నగరాల లక్షణాలను పరిశీలిద్దాం. ముందుగా, అతిపెద్ద కట్టడాలతో బయల్పడిన హరప్పా, మొహంజదారో నగరాలగూర్చి చూద్దాం. అనాటివారి నగర నిర్మాణ నమూనాయే ముఖ్యంగా మనకు వారి నగర జీవిత విశేషాలను గూర్చి తెలుసుకోవడానికి తోడ్పడుతూంది. ఈ రెండు నగరాలలోను, పశ్చిమాన కోట నిర్మించబడ్డ దుర్గ ప్రదేశాలున్నాయి. దుర్గ ప్రాంతంలోనే, అతి ముఖ్యమైన ప్రభుత్వ భవనాలు

BRAOU

నిర్మించారు. కోటగోడలు హరప్పాలో 45-50 అడుగుల ఎత్తులోను, అదే మొహంజదారోలో 26 అడుగులు దక్షిణాన, 40 అడుగుల ఎత్తు ఉత్తరాన ఉండేలా నిర్మించారు. ఇక్కడ ఇటుకలతో నిర్మితమైన గృహాలు, క్రమబద్ధమైన తీరులో, విభక్తమై, బారులు తీర్చి నిర్మింపబడ్డాయి. ఇక్కడి వీధులను దూరంనుండి పరిశీలిస్తే, నగరమంతా అడ్డపూచల చట్రంతో బిగింపబడిందా అన్నట్లుంటుంది. ఇండ్లసముదాయాలను సమాన బ్లాకులుగా విభజిస్తూ, ఇక్కడ వీధులు తిన్నగా ఉన్నాయి. కొన్ని వీధులు విశాలమై 30 అడుగుల వెడల్పు గలవిగా ఉన్నాయి. ఇవిగాక, నగరంలోని మురికినీరు బయటకు వెళ్లడానికి ఇటుకలతో కట్టిన మురికినీటి కాలువ (డ్రయినేజ్)లను పైకి కన్పించకుండా, ప్రధాన వీధుల క్రిందుగా పోయేలా ఏర్పాట్లు చేశారు. పెద్ద, చిన్న తేడాలేకుండా అన్ని పట్టణాలలోను నిర్మాణ నమూనా ఇదే విధంగా ఉంది. హరప్పాలోలానే, కాలిబంగన్‌లోను, ఇదే విధమైన కోట నిర్మాణం, దిగువన నివాస గృహాల సముదాయం ఉన్నాయి. కాని, చన్హుదారోలో మాత్రం దుర్గం లేదు. ఈ రెండు నగరాలలోను మురికినీటి కాలువల నిర్మాణం, కాల్చిన ఇటుకలతో నిర్మితమైన నివాస గృహాలున్నాయి. హరప్పా నగర త్రవ్వకాలలో కృత్రిమమైన వేదికపై క్రమబద్ధంగా నిర్మించిన ఇండ్ల సముదాయం బయల్పడింది. అంతేగాక, ఇక్కడ ఇటుకలతో నిర్మింపబడిన ద్వారప్రాంగణాన్ని కనుగొన్నారు. ఇది ఓడరేవుగా ఉండి ఉంటుందని, ఆనాటి నగర జీవితానికిది తార్కాణమని భావిస్తున్నారు. విశిష్ట స్నానవాటిక, ధాన్యాగారాలు దుర్గ ప్రాంతంలో నిర్మితమైన భవనాల స్వరూపాన్ని గమనించినట్లయితే, అవి మత, రాజకీయ కార్యకలాపాలకోసం ఉపయోగించిన భవనాలనిపిస్తోంది.

### 6.4.2 గొప్ప స్నానవేటిక, ధాన్యాగారాలు

మొహంజొదారోలో బయల్పడిన 39 అడుగుల పొడవు, 23 అడుగుల వెడల్పు, 9 అడుగుల లోతుగల పెద్ద స్నానవాటిక విశిష్టమైనది. దీనిని బహుశా, ఉత్సవ లేదా పండుగ సందర్భాలలో వాడేటందుకు నిర్మించి ఉంటారు. దీనికి పశ్చిమాన, తూర్పు పడమరలుగా 150 అడుగుల (43.71 మీటర్లు) పొడవు, 75 అడుగుల (51.23 మీటర్లు) వెడల్పు కలిగిన పెద్ద ధాన్యాగారం ఉంది. హరప్పాలో ఒక్కొక్కటి 50 అడుగుల పొడవు, 20 అడుగుల వెడల్పు (15.23 మీ.X6.09 మీటర్లు) కొలతలు గల 6 ధాన్యాగారాలకు దక్షిణాన ఎత్తైన ఇటుక వేదికలపై నిర్మితమైన వర్తులాకారపు కళ్ళములు వరుసలు బయల్పడినాయి (బహుశా వీటిని ధాన్యాన్ని నూర్పడానికి లేదా, బాగుచేయడానికి ఉపయోగించి ఉంటారు.) రెండు గదులతో ఏర్పాటైన ఇండ్ల వరుసలు కూడా కనుగొన్నారు. బహుశా, వీటిలో కూలీలునివసించి ఉంటారు. కాలీ బంగన్‌లో కూడా ధాన్యాగారాల పునాదులుగా భావించబడే ఎత్తైన వేదిక నిర్మాణం ఉంది. లోథాల్‌లో ఓడరేవుగాక, ఇతర నగరాల దుర్గ ప్రాంతాలలో బయల్పడిన వేదికల వంటి వేదికను కనుగొన్నారు. ఈ వేదిక ఒక గిడ్డంగికి సంబంధించినదని అంచనా. ఈ గిడ్డంగుల పరిమాణం, ఆనాటి ధాన్యపు నిల్వల ప్రాధాన్యతను తెలియజేస్తుంది. ముఖ్యంగా ధాన్యపు పంపిణీ ప్రభుత్వాధీనంలో ఉండియుండవచ్చునని ఊహిస్తున్నారు.

BRAOU

### 6.4.3 పట్టణ నిర్మాణ ప్రణాళిక

నగరాలలోని ఇండ్లు రకరకాల సైజులలో నిర్మింపబడ్డాయి. సాధారణంగా, దీర్ఘచతురస్రాకారపు ఆవరణ చుట్టూ గదులు ఉండేలా ఇండ్లను కట్టుకునేవారు. కొన్ని ఇండ్లను రెండు, అంత కంటే ఎక్కువ అంతస్థులుగా నిర్మించారు. ఇళ్లలో స్నానపు గదులు, మురికినీటి కాలువలు, చెత్తకుండీలు మొదలైన వాటిని అమర్చుకున్నారు. సమాజంలో ధనికులు పెద్ద పెద్ద భవనాలు నిర్మించుకోగా, సామాన్యులు తమ స్తోమతను బట్టి చిన్న ఇండ్లను మాత్రమే నిర్మించుకున్నారు. భారీ గృహనిర్మాణం, కాల్చిన ఇటుకల వాడకం, హరప్పా ప్రజల నాగరికతాభివృద్ధికి నిదర్శనం. హరప్పా నాగరికతలోని పట్టణ వాసులు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇచ్చారు.

## 6.5 రాజకీయ వ్యవస్థ

ఈ నాగరికతకు సంబంధించి అనేక నగరాల్లో ఇంకా త్రవ్వకాలు పూర్తిగా జరుపకపోయినప్పటికినీ, లభ్యమైన వాటినిబట్టి, నాటి మానవుల జీవన విధానాన్ని మనం కొంతవరకు గ్రహించవచ్చు. ఉదాహరణకు, కోట ప్రాంతంలో నివసించిన ప్రజలంతా దాదాపుగా మేధావి వర్గానికి చెందిన వారైవుండాలి. ప్రభుత్వంలో ఏదో ఒక పదవిని నిర్వహిస్తూ ఉండివుంటారు. ఈ త్రవ్వకాలలోని పురావస్తు ఆధారాలవల్ల, నాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో పట్టణపాలన చక్కగా జరిగినట్లు తెలుస్తుంది. కాని లిఖితపూర్వక ఆధారాలు లేకపోవడం వల్ల, ఆర్థిక, మత, రాజకీయ వ్యవస్థలు ఎవరి అధీనంలో ఉండేవో తెలుసుకోవడం కష్టంగా ఉంది. పురావస్తు శాస్త్రజ్ఞులు హరప్పా

నాగరికతకు చెందిన సుమారు 2,500 ముద్రికలను కనుగొన్నారు. కాని, వాటిపైవున్న లిపిని చదవడం కష్టంగా ఉంది. అందువల్ల, ఈ నాగరికతలోని పట్టణ ప్రజల జీవన విధానాలను గాని, ఆనాటి ప్రభుత్వ యంత్రాంగాన్ని గూర్చిగాని, ఊహించి చెప్పడం తప్ప, ఖచ్చితంగా ఇలా ఉందని చెప్పలేం. ఇక, నాటి సాంఘిక, ఆర్థిక విధానాలలోని ఏ అంశాలు, ఈ నగరాల నాగరికత దాదాపు వేయి సంవత్సరాలు మనగలిగేటట్లు చేశాయి అనేది పరిశీలిద్దాం.

## ॥ మీ అవగాహన పరిక్షించుకోండి

1) హరప్పా నాగరికతలో పట్టణ నిర్మాణ ప్రణాళికను గురించి రాయండి.


2) గొప్ప స్నానవేటికను గురించి రాయుము.

## 6.6 ఆర్థిక పరిస్థితులు

### 6.6.1 వ్యవసాయ, ఆర్థిక వ్యవస్థ

హరప్పా నాగరికతా స్థావరాలలో కట్టడాల అవశేషాలేగాక, ఇతర పనిముట్లు కూడా లభ్యమయ్యాయి. ఆనాటి ప్రజలు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిపరచి, గోధుమ, బార్లీ వంటి ధాన్యాలను పండించారు. రెండు రకాల గోధుమలను వారు పండించారు. ఇవిగాక నువ్వులు, ఆవాలు, ఖర్జూరాలు, బఠాణీలు మొదలగు వాటిని పండించారు. లోథాల్‌లోని వరిపొట్టుతో కూడిన మట్టి పెళ్ళలను బట్టి, వరి ధాన్యాన్ని గూడా సాగు చేశారని తెలుస్తుంది. ఈ నగరాలలో బయల్పడిన పెద్ద పెద్ద ధాన్యపు గిడ్డంగులను బట్టి ధాన్యోత్పత్తి బాగుందని, మిగులు ధాన్యాన్ని వీటిలో భద్రపరచారని భావిస్తున్నారు.

బహుశా, పన్నులను ధాన్య రూపంలో వసూలుచేసి, ఈ గిడ్డంగులలో భద్రపరిచి యుండవచ్చు. హరప్పా నాగరిక స్థావరాలలోని చాలా ప్రాంతం, అత్యల్ప వర్షపాతం గల ప్రాంతం అవడంవల్ల, ఆ ప్రజలు తమ వ్యవసాయ సాగుకు నీటి పారుదల సౌకర్యాలకు సింధునదీ వరద నీటిపై ఎక్కువగా ఆధారపడి ఉండాలి. మెసపుటోమియాలో కనిపించినట్లు, హరప్పా నాగరికతా స్థావరాలలో నీటిపారుదల కాలువల ఆనవాళ్లు కనిపించలేదు. హరప్పా నాగరికతలోని ప్రజలు, నదీ తీరాలలో కాల్చిన ఇటుకలతో గోడలనునిర్మించుకున్నారు. తరచుగా వచ్చే వరదల బారినుండి తమ నగరాలను కాపాడుకునేందుకు, వీటిని నిర్మించివుంటారు. నాగళ్లుగాని, పారలుగాని త్రవ్వకాలలో బయల్పడలేదు. ఇటీవల 'కాలీబంగన్'వద్ద హరప్పా పూర్వయుగ నాగరికత అవశేషాలలో ఉన్న నాగలి చాళ్ల ఆనవాలుని బట్టి, వారు పొలాలను, నాగలితో దున్నే వారని తెలుస్తోంది. దీన్నిబట్టి, హరప్పా నాగరికతలోని గ్రామీణ ప్రజలు నాగళ్ళను వాడి ఉంటారని భావించబడుతుంది. పంటల కోతకు రాతి కొడవళ్లు వాడారు. వరద నీటిపై సేద్యం ఆధారపడేదిగాబట్టి, అట్టి ప్రాంతాలలోనే గ్రామాలు వెలిశాయి. ఈ గ్రామాల ఆహారోత్పత్తిపైన వర్తకులు, వృత్తి పనివారు, పాలకులు, మత ప్రవక్తలు, ఇత్యాది పట్టణవాసులు ఆధారపడేవారు.



Modern plaster impressions of steatite seals, with undeciphered script, from Mohenjo-daro. (A) Bull; (B) rhinoceros; (C) 'lord of beasts'. Harappa or Indus Valley Civilization, c. 2300–1750 B.C.

BRAOU

దీన్నిబట్టి, హరప్పా నాగరికతలోని ప్రజలు కేవలం వ్యవసాయం మీదనే ఆధారపడి జీవించారని చెప్పడానికి ఆధారంలేదు. వ్యవసాయంతో పాటు పశుపోషణను కూడా చేపట్టి, భూస్వామ్య ఆర్థిక వ్యవస్థకు దోహదపడ్డారు. కొన్ని ప్రదేశాలలో, ముఖ్యంగా కొండ ప్రాంతంలో, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అమలుపరచబడిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఆవులు, దున్నలు, మేకపోతులు, గొర్రెలు, గంగిరెద్దులు, మొదలగు జంతువుల బొమ్మలనుబట్టి, హరప్పా నాగరికతలోని ప్రజలకు ఆ జంతువులగూర్చి బాగా తెలుసనేది అర్థమవుతుంది. కుక్కలు, ఏనుగులు, కొంత వరకు ఒంటె, గుర్రంకూడా వారికి తెలుసు. హరప్పా ప్రజలు గుర్రాన్ని ఉపయోగించినట్లు, ఇంకా సరైన ఆధారం లభ్యంకాలేదు. ముద్రికలపై క్రూర జంతువుల బొమ్మలు చిత్రించబడ్డాయి. ఆహారం కొఱకు వారు ఈ జంతువులను వేటాడి ఉండొచ్చు.

## 6.6.2 సాంకేతిక విజ్ఞానం, వృత్తులు.

అనాడు వ్యవసాయ రంగంలోను, వర్తక వాణిజ్య రంగాలలోను వారు సాధించిన ప్రగతికి సాంకేతికాభివృద్ధే ముఖ్యకారణం. ఈ లోహయుగ నాగరికతలో సైతం రాతి పనిముట్లకు ప్రాధాన్యత ఉంది. కాని, లోహ పరిశ్రమలో సాంకేతికాభివృద్ధి సాధనకోసం ఎక్కువ ప్రయత్నాలు జరిగాయి. ఈ కాలంలో రాగి సమృద్ధిగా లభించినట్లున్నది. గొడ్డళ్ళు, కత్తులు, అంపాలు, ఈటెలు, మొదలగు రాగి పరికరాలు ఈ త్రవ్వకాలలో లభించాయి. రాగి పరిశ్రమకు సంబంధించిన ఇటుకల పేర్పు కనుగొనబడింది. రాగి, తగరాలను కలిపి కంచు తయారు చేయబడింది. హరప్పా నాగరికతా అవశేషాల్లో కంచు పాత్రలలో తగరం పాలు చాలా తక్కువగా ఉంది. బహుశా, ఈ లోహం తక్కువ పరిమాణంలో లభించి ఉండి ఉంటుంది. కంచును తయారు చేయడం చాలా క్లిష్టమైన పనికావడం వల్ల, ఆ పని చేసేవారికి కూడా, వృత్తిపరంగా ప్రముఖ స్థానం ఉండి ఉండాలి. కంచు వంటసామాగ్రిగానే కాకుండా, ఆయుధ పరికరాల రూపంలో కూడా బయల్పడింది.

హరప్పా నాగరికత వెలసిల్లిన పట్టణాలలో అనేక రకాల వృత్తుల వాళ్ళు, కళాకారులు ఉండేవారు. ముద్రికలు తయారుచేసే పని ఎక్కువగా సాగింది. వీటిని మత సంబంధంగాను, వాణిజ్యపరంగాను కూడా వాడారు. ఆనాటి ప్రజలలో బాగా విస్తరించిన మరో చేతి పరిశ్రమ, పూసల తయారీ. పూసల తయారీలో హరప్పా నాగరికతకు చెందిన ప్రజలు బహునేర్పరులు. చన్హుదారో, లోథాల్‌లో ఈ పరిశ్రమ విస్తారంగా ఉంది. ఈ రెండు స్థావరాలలో ఉన్న కట్టడాలల్లో అసంఖ్యాకంగా పూసలు బయల్పడ్డాయి. బంగారం, వెండి, మట్టి, శిలలు, దంతాలతో పూసలు తయారుచేశారు. వారు తయారుచేసిన కెంపులు, ఆనాటి సాంకేతికాభివృద్ధికి నిదర్శనం. బట్టలపై అద్దకం, ఆనాటి నేతపని నైపుణ్యాన్ని తెలియజేస్తున్నది. వస్త్రపరిశ్రమలో నూలు దారాలను ఉపయోగించారు.

చేతి పరిశ్రమలన్నింటిలోను బహువిస్తృతమైనది ఇటుకల తయారీ. ఈ నాగరికతకు చెందిన స్థావరాలలో ఇటుకలబట్టీలు చాలా ఎక్కువగా బయల్పడ్డాయి. రాతిని ఎక్కువగా శిల్పాలు చెక్కడానికి ఉపయోగించారు. ఇటువంటి శిల్పాల్లో పదకొండు మొహంజొదారోలోను, రెండు హరప్పాలోను దొరికాయి. నృత్యభంగిమలో ఉన్న యువతి ప్రతిమ, వారి శిల్పకళానైపుణ్యానికి తార్కాణం. మట్టి బొమ్మలను, పాత్ర సామాగ్రిని తయారుచేసే పరిశ్రమలు బాగా అభివృద్ధిలో ఉన్నాయి. వీటిని చాలావరకు చేతితోనే తయారు చేసేవారు. మట్టి పాత్రలను మామూలుగా ఇంట్లో వాడుకునే సామాగ్రిగాను, మత కార్యకలాపాలలో పనికి వచ్చే పనిముట్లుగాను కూడా వాడారు. అందుకే, ఈ పరిశ్రమకు ఎక్కువ ఆదరణ ఉండేది.

## 6.6.3 వ్యాపారం

వారికి కావలసిన అన్ని రకాల ముడిపదార్థాలు సింధూలోయ ప్రాంతంలో లభించడం కష్టం. అయినప్పటికి కూడా వారి పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందాయి. అంటే, బహుశా వారు విదేశీ వాణిజ్యాన్ని బాగా సాగించి, కావలసిన ముడి సరుకులను దిగుమతి చేసికొని ఉండవచ్చు. ఉదాహరణకు భరత ఉపఖండంలోనే దక్షిణ ఇండియా నుండి - ముఖ్యంగా మైసూరు నుండి - బంగారాన్ని దిగుమతి చేసుకున్నారు. ఆఫ్ఘనిస్తాన్ నుండి వెండిని, బెలుచిస్తాన్ నుండి రాగిని దిగుమతి చేసుకొని ఉంటారు. ఇవేగాకుండా పశ్చిమ భారతదేశం నుండి టర్క్వాయిస్, అమెథిస్ట్ మరియు కార్నీలియన్, అగేట్‌వంటి విలువైన రాళ్లను తెచ్చుకున్నారు. హరప్పా నాగరికతకు చెందిన ప్రజలు లోహపు నాణాలను వాడలేదు. కాబట్టి, బహుశా వస్తు మార్పిడి విధానాన్ని వర్తకంలో సాగించి ఉంటారు.

BRAOU

చక్రం ఉపయోగం తెలుసుకుని రవాణా సౌకర్యాలను అభివృద్ధి పరచుకున్నారు. మట్టితో చేసిన ఎడ్లబండ్ల బొమ్మలనేకం బయల్పడడం వల్ల ఆరోజుల్లో రవాణాకు ఎడ్లబండ్లను ఎక్కువగా వాడారని తెలుస్తుంది. పడవలను నిర్మించి నదులద్వారా కూడా రవాణా సాగించారు. వీరు భారత దేశంలోని వివిధ ప్రాంతాలతోనే గాక, ఇరాక్, మెసపుటోమియా మొదలైన ప్రదేశాలతో సైతం వర్తకం సాగించారు. హరప్పా నగరాలలో స్వదేశీయమైన హరప్పా నాగరికతకు చెందిన ముద్రికలేగాక, మెసపుటోమియాకు చెందినవి కూడా దొరికాయి. ఈ రెండు దేశాల మధ్య వర్తక వాణిజ్యాలు కొనసాగినట్లు, మెసపుటోమియాకు చెందిన వాఙ్మయాధారాలవల్ల తెలుస్తుంది. అయితే, దానిలో సింధూ ప్రాంతం మెలుహ (Meluhha) అనే పేరుతో పిలువబడింది. ఈ వాణిజ్య సంబంధంవల్ల ఆ రోజుల్లో సముద్రందద్వారా విదేశాలకు సరకుల రవాణా జరిగిందని భావించవచ్చు. హరప్పా, మొహంజొదారోలలో బయల్పడిన ముద్రికలపై ఓడల బొమ్మలున్నాయి. ద్రవ్య ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందకపోయినప్పటికినీ, వ్యాపార వాణిజ్యాలలో కొలతలు, తూనికలు చాలా ముఖ్యమైన పాత్రను నిర్వహించాయి. కొలతల్లో వారువయోగించిన వస్తువుల్ని బట్టి, 16 వస్తువులను ఒక ప్రమాణంగా ఉపయోగించినట్లు తెలుస్తుంది. మొత్తం ఈ హరప్పా నాగరికతలోని పట్టణాలు, వర్తక వాణిజ్యాలకు కేంద్రాలుగా ఉన్నాయి. వస్తువుల తయారీలో ప్రయోజకత్వం, సౌందర్య దృష్టి రెండూ ప్రాముఖ్యం కలిగివున్నాయి.

## 6.7 ప్రజల మతజీవితం

అహోషాలలో నగ్నంగా ఉండే స్త్రీ దేవతామూర్తి ప్రతిమలు దొరకడంవల్ల అక్కడి ప్రజలు అమ్మతల్లిని కొలిచివుంటారని చరిత్రకారులు విశ్వశిస్తున్నారు. దిగువనున్న నగరంలో తామరతంపరగా బయల్పడిన ఈ విగ్రహాలను బట్టి దేవి ఆరాధన విశిష్ట ప్రచారంలో ఉందని చెప్పవచ్చు. తలపై కొమ్ములు కలిగిన ఒక పురుష దేవత పద్మాసనం వేసుకుని కూర్చున్నట్లుగా చిత్రమైన ఒక రాతి ముద్రిక కూడా దొరికింది. ఈ పురుష దేవత చుట్టూ ఏనుగు, పులి, దున్నపోతు, ఖడ్గమృగం ఉన్నాయి. దీన్నిబట్టి, ఈ ప్రతిమను పశుపతి లేదా శివుని విగ్రహంగా పండితులు భావిస్తున్నారు. రాతితో తయారుచేసిన లింగాకృతి, యోని, చిహ్నాలు అనేకం హరప్పా నగరంలో దొరికాయి. చాలా ముద్రికలపై కొమ్ములు, తోకలు గల మానవాకృతులు చిత్రితమై ఉన్నాయి. బహుశా, ఇవి వారి మత విశ్వాసాలకు సంబంధించినవై ఉండాలి. చెట్లను, జంతువులను సైతం ఆరాధించారు. సగభాగం మనిషి, సగభాగం జంతువాకృతిగల చిత్రాలు వీరి ముద్రికలపై కన్పిస్తున్నాయి. ఇలాంటి బొమ్మలే తాయెత్తులపై కూడా ఉన్నాయి. వీటిని దుష్టశక్తుల నుండి, రోగాల నుండి తమను కాపాడుకోవడానికి ఉపయోగించి ఉంటారు. నగర ప్రాంతానికి వెలుపలగా, స్మశాన వాటికలను ఏర్పాటు చేసుకున్నారు. రాజ కుటుంబాల వారికి ప్రత్యేక స్మశాన వాటికలు ఉన్నట్లు కనిపించదు.

BRAOU

## 6.8 కళ

హరప్పా ప్రజల కళకు, వారి దైనందిన జీవితానికి దగ్గర సంబంధం ఉంది. రాతి, లోహ, మట్టి వస్తువులపైగాని, ముద్రికలపైగాని, చిత్రితమైన కళారీతులు, ప్రజా జీవన కార్యకలాపాలను ప్రతిబింబిస్తున్నాయి. ఉదాహరణకు, అనాడు వారు వాడిన ముద్రికలు ఆర్థికంగా వాటి ప్రాధాన్యతకు మతపరంగా అనాటి హరప్పా కళారీతులకు నిదర్శనంగా నిలిచి ఉన్నాయి. జంతువుల బొమ్మలను ప్రత్యేక శ్రద్ధతో చిత్రించారు. రాతిపై చెక్కిన నృత్య భంగిమలో ఉన్న యువతి బొమ్మలు, గడ్డపు మనిషి బొమ్మ మొదలగునవి వారి సున్నితమైన పనితనానికి నిదర్శనాలు.

## 6.9 నాగరికత క్షీణత

త్రవ్వకాలలో బయల్పడిన హరప్పా నాగరికతా స్థావరాలన్నింటిలో ఒకే విధమైన జీవన సరళి ఉందని, ఈ నాగరికత ముఖ్యంగా పట్టణ నాగరికత అని, చరిత్ర పూర్వయుగంలో ఇది విశిష్టమైందని, ఇంతవరకూ తెలుసుకున్నాం. ఈ నాగరికత, లోహ వాడకం తెలిసిన హరప్పా పూర్వయుగ నాగరిక స్థావరాల నుండే పరంపరాగతంగా అభివృద్ధిచెంది, హరప్పా నాగరికత (క్రీ.పూ. 2,202 - 2,000)గా ఆవిర్భవించింది. కాబట్టి, ఈ నాగరికత అభివృద్ధి నిర్విరామంగా కొనసాగింది అని చెప్పాలి. హరప్పా, మొహంజొదారో వంటి కొన్ని నగరాలు, క్రీ.పూ. 1,750 ప్రాంతంలో ధ్వంసంకాగా, సింధులోయ దక్షిణ ప్రాంతంలోని మరికొన్ని కాల్రకమంలో పతనమైనవి. రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లలోని అహోషాలు, హరప్పా నాగరికత పతన దశకు చెందినవిగా కన్పిస్తున్నాయి. అవి అంతవైభవోపేతంగా లేనప్పటికిన్నీ, హరప్పా నాగరికతా లక్షణాలు మాత్రం కల్గివున్నాయి.

దాదాపు అన్ని హరప్పా స్థావరాలలోనూ, పట్టణ ప్రణాళికా ప్రమాణాలు తగ్గి, మట్టి పాత్రల తయారీ మాత్రం కొత్త తీరుతెన్నుల్లో అభివృద్ధి చెందింది. మొహంజొదారో నగరాల్లో తరచు వరదలు సంభవించడంవల్ల, అక్కడి ప్రజలు ఆ ప్రాంతం వదలి వేరే ప్రాంతం వలస పోవలసి వచ్చింది. హరప్పా నగరం, అటవికుల దాడులకు గురై ధ్వంసం చేయబడింది. ఈ రెండు నగరాలలో బయల్పడిన మానవ కళేబరాలను పరిశీలించినట్లయితే ఈ విషయాలు మనకు స్ఫురణకు వస్తాయి. హరప్పా నాగరికతకు చెందిన పట్టణాలన్నీ ఒకే విధంగా నాశనమైనాయనడానికి వీలులేదు. కోట్‌డిజి (Kot Dizi) కాలీబంగన్, లోథాల్‌లలోని నగరాలు మాత్రం హఠాత్తుగా నాశనమైన సూచనలులేవు. దిగువ సింధూప్రాంతంలో ఈ విధంగా వరదలు సంభవించడం వల్ల, వ్యవసాయ నీటిపారుదల వసతులు దెబ్బతిని, ఆ నగరాల ఆర్థిక క్షీణతకు దోహదపడ్డాయి. క్రీ.పూ. 1,750 ప్రాంతంలో సుమేర్‌లో కాస్సైట్ (Kassite) దండయాత్ర వల్ల, వర్తక వాణిజ్యాలు నాశనమయ్యాయి. దానితో హరప్పానగరాలలోని ఆర్థిక వ్యవస్థ కూడా దెబ్బతిన్నది. హరప్పా నాగరికతలో ఉత్తర ప్రాంతానవున్న నగరాలలో పతనం హఠాత్తుగా సంభవించగా, ఇతర ప్రాంతాల్లో పతన లక్షణాలు పొడచూపి, కాల్రకమంలో జరిగింది. కాబట్టి, హరప్పా నాగరికతా పతన కారణాలు అనేకం ఉన్నాయని చెప్పాలి. క్రీ.పూ. 3వ సహస్రాబ్ది నాగరికత, కొన్ని మార్పులతో ఆ తరువాత భారతదేశ నాగరికతలో కొనసాగింది.

## 6.10 భారతదేశంలోని ఇతర లోహ-శిలాయుగ సంస్కృతులు

హరప్పా నాగరికత మలిదశతో సమకాలీనంగాను, ఆ తరువాత కూడా కొనసాగిన తామ్రశిలా సంస్కృతులు ఎన్నో ఉన్నాయి. వీటిని కూడా హరప్పా నాగరికతతోపాటు, భారతదేశ చరిత్ర పూర్వయుగ సంస్కృతులుగ మనం గుర్తించాలి. ఎగువ గంగా తీరంలోనూ, ఛోటా నాగపూర్ మైదానంలోను విస్తరించిన నాగరికతకు చెందిన 40 రాగి వస్తువుల, నిక్షేపాలు బయల్పడ్డాయి. వాటిని క్రీ.పూ 2000-1800 మధ్యకాలం నాటివిగా కనుగొన్నారు. గంగా-యమునా అంతర్వేదికి చెందిన అనేక ప్రాంతాలలో జేగురు రంగులో ఉన్న మట్టి పాత్రలతో పాటుగా అనేక రాగి పరికరాలను, ఆయుధాలను కనుగొన్నారు. వీటికి సంబంధించిన ఈ సంస్కృతుల గురించి మనకు అంతగా తెలియక పోయినప్పటికీ అవి హరప్పా నాగరికతననుసరించి వచ్చినవి మాత్రం కాదు. గంగా లోయలో నివసించిన అతి పురాతన వ్యవసాయ వర్గానికి చెందిన అవశేషాలు దక్షిణ రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, పశ్చిమ మహారాష్ట్ర, తూర్పు భారత ప్రాంతాల త్రవ్వకాలలో బయల్పడ్డాయి. ఇవి క్రీ.పూ. 1,000 సంవత్సరాల లేదా 800 సంవత్సరాల ప్రాంతానికి చెందినవి. ఇవి ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడిన నాగరికతకు చెందినవైనప్పటికీ రాగిని కరిగించడం, కాల్చిన ఇటుకల తయారీ, ఇళ్ల నిర్మాణం మొదలగునవి వీరికి తెలుసు. కొన్ని ప్రాంతాలలో (మాళ్వా) నూలు వడికే మట్టి కదుళ్లను కూడా కనుగొన్నారు. ఈ విధంగా, వివిధ లక్షణాలు గల ఈ సంస్కృతులను సమన్వయపరచి, వాటి లక్షణాలను చెప్పడం కష్టం. ఒక సాధారణ లక్షణం ఏమంటే ఈ నాగరికతలన్నింటిలోనూ నల్లని, ఎఱ్ఱని మట్టి పాత్రలను వాడారు. ఈ పాత్రల వాడకంవంటి ఏదో ఒక లక్షణాన్ని బట్టి, ఈ సంస్కృతులన్నీ ఒకే విధంగా ఉన్నాయని చెప్పలేం. తామ్రశిలా సంస్కృతులన్నీ మెట్ట ప్రాంతంలోనూ, వండలి నేల (Aduvial) మైదానాలలోనూ, దట్టమైన అటవీ ప్రాంతాలలోనూ విలసిల్లాయి. ఉత్తర దక్కన్ పీఠభూమి మధ్య భారతదేశంలోని పరిసరాల ప్రభావానికి సుగుణంగా వారి సాంఘిక, ఆర్థిక జీవన విధానాలు రూపొందాయి.

భారతదేశ చరిత్ర పూర్వయుగంతోపాటుగా, అందలి తామ్రశిలా సంస్కృతుల్లో అతి విశిష్టమైన హరప్పా నాగరికతను గురించి అధ్యయనం చేశాం. ఈ నాగరికత, వాయువ్య భారతం నుండివచ్చిన ముఖ్యంగా ఆర్యుల దాడులవల్ల కొంత ధ్వంసంకాగా, మిగిలిన రాజస్థాన్, గుజరాత్‌వంటి ప్రాంతాలలో నాగరికత కొంతవరకు కొనసాగి, ఇతర భారతీయ సంస్కృతులలో విలీనమై హరప్పా, మొహంజొదారో నగరాల పతనానంతరం చాలా కాలం మనగల్గింది.

## II. మీ అవగాహనను పరీక్షించుకోండి

1) హరప్పా ప్రజల మతం, కళ గురించి రాయండి.

2) ఆ నాగరికత క్షీణించుటకు కారణాలేవి?

## 6.11 సంగ్రహంగా

1) దక్షిణ ఆసియాలో హరప్పా నాగరికత, మొట్టమొదటి పట్టణ లోహ-శిలాయుగ నాగరికత.

2) ఆ నాగరికత సింధు ప్రాంతానిక పరిమితం కాలేదు. ఉత్తరాన చాలా ప్రాంతంలో ఆ నాగరికత వ్యాపించింది.

3) క్రీ.పూ. 2300 – 1750 ఆ నాగరికతా కాలంగా పరిగణించబడుతూంది.

4) మొత్తం నాగరికతా ప్రాంతంలో ప్రస్ఫుటమైన సాంస్కృతిక సమైక్యత ఉండింది.

5) ప్రణాళికా బద్ధంగా పట్టణ నిర్మాణం ఆ నాగరికత ముఖ్య లక్షణాల్లో ఒకటి.

6) వ్యవసాయమే కాకుండా లోహపు పని, చెక్కపని, ఇటుకలు తయారీ, బట్టలనేత మొదలైన వృత్తులు కూడా ఉండేవి. ఇతర దేశాలతో కూడా వ్యాపార సంబంధాలుండేవి.

7) అమ్మతల్లి దేవత ఆరాధన ఎక్కువగా ఉండేది. శివుడిని కూడా పూజించారు.

8) శిల్పకళ, చిత్రకళ ఉండినాయి

9) వరదలు, దండయాత్రల వలన నాగరికత క్షీణించి ఉండవచ్చు.

## 6.12 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు.

I. 1) (Chalcolithic) అనగా లోహ– శిల.

2) కొంతమంది చరిత్రకారులు, హరప్పా నాగరికత మన దేశానికి సుమేరియా నుండి వచ్చిందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. కానీ త్రవ్వకాలల్లో దొరికిన అవశేషాలవల్ల, ఆనాగరికత భారతదేశంలోనే ప్రారంభమైందన్న విషయం ఋజువు అయింది.

II. 1) ప్రణాళికా బద్ధంగా పట్టణాలను నిర్మించడం, హరప్పా నాగరికత ముఖ్యలక్షణాల్లో ఒకటి. హరప్పా, మొహంజొదారో త్రవ్వకాల వల్ల, ఆ ప్రాచీన పట్టణాలు ఒక ప్రణాళిక ప్రకారం కట్టబడ్డాయన్న విషయం ఋజువవుతూంది. అక్కడ కోటలు కూడాఉండేవి. రోడ్లు విశాలంగా ఉండేవి. కొన్ని రోడ్లు 30 అడుగుల వెడల్పు రోడ్లు. రోడ్లు నేరుగా ఉండి పట్టణాన్ని దీర్ఘచతురస్రాలుగా విభజించినాయి. భూగర్భ మురికి కాలువలు కూడా ఉండేవి. ఆ నాగరికతా కాలంలోని అన్ని పట్టణాలల్లో ఒకే రకమైన పట్టణ నిర్మాణ ప్రణాళిక ఉండడం గమనార్హం. ప్రణాళిక బద్ధంగా పట్టణాల నిర్మాణం జరగడంవల్ల ఆ నాగరికతలో ఒక రకమైన పురపాలక వ్యవస్థ ఉండి ఉండవచ్చును.

2) హరప్పా నాగరికత అవశేషాల్లో అత్యద్భుతమైనవి గొప్ప స్నాన వేదిక. అది చతురస్రాకారంలో 39' పొడవు, 23' వెడల్పు, 8' లోతు కలిగి ఉంది. కాల్చిన ఇటుకలతో దానిని నిర్మించారు. స్నాన వేదికకు అన్నివైపులా గదులుండేవి. స్నాన వేదికను బహుశా మతపరమైన స్నానాల కొరకు ఉపయోగించి ఉండవచ్చు.

III. 1) అమ్మ-తల్లి దేవత ఆరాధన ఆ నాగరికత ముఖ్య అంశము. శివుని ఆరాధన కూడా ఉండేది. శివలింగాన్ని, 'యోని'ని కూడా పూజించారు. ప్రకృతి ఆరాధన, జంతు ఆరాధన కూడా ఉన్నట్లు తెలుస్తుంది.

నాట్యం చేస్తున్న స్త్రీ శిల్పము, గడ్డపు మనిషి శిల్పమూ వారి కళకు ముఖ్య ఉదాహరణలు. వారి కుండలపై చిత్రించిన చిత్రాలు కూడా వారి కళా ప్రాభవానికినిదర్శనాలు.

2) తరచూ వచ్చిన వరదలు ఆ నాగరికతను ధ్వంసంచేసి ఉండవచ్చు. కొన్ని ప్రాంతాల్లో త్వరితంగాపూడ్చబడిన అస్తిపంజరాలు దొరకడంవల్ల, దండయాత్ర ఆ నాగరికత అస్తమయానికి కారణమై ఉండవచ్చును.

## 6.13 పరీక్ష నమూనా ప్రశ్నలు.

I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1) హరప్పా నాగరికత ముఖ్య లక్షణాలను వివరింపుము.

2) హరప్పా నాగరికత పట్టణాల్లోని నిర్మాణావిశేషాలను వర్ణించండి.

3) సింధుప్రజల ఆర్థిక జీవన ముఖ్య లక్షణాలను తెలుపండి.

II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయుము.

1) హరప్పా నాగరికత పుట్టుకను, కాలమును వివరించండి.

2) హరప్పా నాగరికత స్థలాల సాంస్కృతిక సమైక్యతను గురించి రాయండి.

3) హరప్పా నాగరికతలో రాజకీయ వ్యవస్థ ఎట్లు ఉండి ఉండవచ్చును.

4) సింధు నాగరికత ప్రజల మతాచారాలను తెలుపుము.

5) మధ్య భారతం, గంగానదీలోయ వాయువ్య రాజస్థాన్, దక్కన్ ప్రాంతాలలోని లోహ-రాతి సంస్కృతుల ముఖ్య లక్షణాలేవి?

## 6.14 ఉపయుక్త గ్రంథాలు.


1. Alkhin B.&R. : *The Birth of Indian Civilization.*
2. Basham A.L. : *the Wonder that was India.*
3. Jha D.N. : *Ancient India - An Introductory outline.*
4. Kosambi D.D. : *The Culture and Civilization of Ancient India: An Historical Outline.*
5. Majumdar R.C. Pusalkar A.D.(eds) : *The Vedic Age, Bharatiya Vidya Bhavan series. Volume I.*
6. Majumder, R.C. Raychaudhari H.C & Datta K.K. : *Advanced History of India.*
7. Romila Thapar : *History of India, Vol.I.*
8. Romila Thapar : *Studies in Ancient Indian Social History.*


BRAOU

| | | |
|---|---|---|
| 9. Sankalia H.D. | : | *An Introduction to Indian Archaeology.* |
| 10. Sharma R.S | : | *Ancient India.* |
| 11. Wheeler R.F.M. | : | *The Indus Civilization and Beyond.* |
| 12. వారణాసియశోదా దేవి& బి.ఎస్.ఎల్.హనుమంతరావు. | : | భారతదేశ చరిత్ర-సంస్కృతి ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ. |


– అలోకా పరాషర్ సేన్

BRAOU

ఈ వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థ, వారు జీవించడానికి కావలసినంత సంతరించి పెట్టింది. రాజకీయ, మత అధికారులు, అంటే రాజులు, పురోహితుల పోషణకు కొంత ఆదాయాన్ని వెచ్చించే వారు.

### 8.3.4 సాంఘిక పరిస్థితులు

మొత్తానికి స్థిరవాస జీవితావిర్భావం, మలివేద యుగంలో సాంఘికవర్గ విభేదాల పెరుగుదలకు దారి తీసింది. చాతుర్వర్ణ వ్యవస్థ ప్రాతిపదికగా, సమాజ విభజన, పూర్వం కంటే ఎక్కువ బలపడింది. బ్రాహ్మణులు సాంఘిక హోదానేకాక, సామాజికమైన హక్కులను కూడా పొందటం జరిగింది. యజ్ఞయాగాది, క్రతువుల ఆచరణవల్ల వచ్చిన ప్రాముఖ్యత కారణంగా, మతపరమైన శక్తేగాక, ఆర్థికపరమైన లాభాలు కూడా వారికి చేకూరాయి. ఉత్సవాలలో, పట్టాభిషేకంలాంటి కార్యక్రమాల్లో వారు ప్రధానస్థానం వహించారు. రెండో వర్ణమైన క్షత్రియులతో కలిసిమెలిసి బ్రాహ్మణులు పనిచేసేవారు. ఈ క్షత్రియులు ముఖ్యంగా యోధులు. వీరు ప్రజా రక్షణ కార్యాన్ని నిర్వహించేవారు. వీరిలో నుండే రాజు ఎన్నుకోబడేవాడు. కొన్నిసార్లు, అనేక రాజకీయపరమైన విషయాల్లో బ్రాహ్మణులకు, క్షత్రియులకు విభేదాలు వచ్చేవి. వైశ్యులు మూడవ వర్ణం. వీరు వర్తక వాణిజ్యాలు నిర్వహించే మామూలు ప్రజలు. వ్యవసాయం, పశుపోషణ వీరి ముఖ్యవృత్తి. వీరు క్షత్రియులకు కప్పం చెల్లించేవారు. పైమూడు వర్ణాలవారికి, యజ్ఞోపవీత ధారణార్హత ఉండేది. వారిని ద్విజులు అనేవారు. వారు వైదిక యజ్ఞ యాగాదులను కూడా నిర్వహించేవారు. వేద మంత్రోచ్చరణ చేసేవారు. నాలుగవ వర్ణమైన శూద్రులు యజ్ఞోపవీతధారణ కనర్హులు. అనేక ఇతర నిర్బంధాలు వారిపై ఉంచబడ్డాయి. కార్మిక తరగతులలో అధికభాగం వీరిదే. అయితే, అగ్రవర్ణాల వారిలో ఎవరూ అధిక సంఖ్యలో బానిసలను కలిగివుండే వారనడానికి సాక్ష్యమేమిలేదు. వారిని ఇంటి పనివారుగాను, వ్యావసాయిక కార్మికులుగాను ఉపయోగించుకొనేవారు.

ఒకసారి ఇండో-ఆర్యన్‌లు స్థిరవాస జీవనాన్ని ఆరంభించిన తర్వాత, సమాజంలో వర్ణవిభేదాలేర్పడిన తర్వాత, వివాహానికి సంబంధించిన నియమాలూ, కుల నియమాలూ దృఢమయ్యాయి. ధర్మసూత్రాలు, సమాజానికి సంబంధించిన నియమాలను నిర్వచించాయి. ఆ విధంగా వర్ణవిభేదాలకు బలాన్ని ప్రసాదించినదే. ప్రత్యేక సదుపాయాల వలన బ్రాహ్మణ, క్షత్రియుల స్థాయి పెరిగింది. ఇండో-ఆర్యుల వలన చరిత్రలో మొట్టమొదటి సారిగా ఈ నియమాల రూపకల్పన జరిగింది కాబట్టి, సంచార జీవితం నుండి వచ్చిన మార్పులు, ఈ నియమాలలో ప్రతిఫలిస్తాయి. ఉదాహరణకు అగ్రవర్ణులు శూద్ర వనితలను వివాహమాడవచ్చు. కాని, తక్కువ వర్ణపు పురుషులు అగ్రవర్ణ స్త్రీలను వివాహమాడుట కనుమతి లేకుండెను. గోత్ర వ్యవస్థ ఈ కాలంలోనే రూపొందింది. పితృస్వామ్య కుటుంబ వ్యవస్థ కొనసాగింది. పుత్రిక కంటే పుత్రుని స్థాయి పెరిగింది. అంటే, పుత్రికలు దుఃఖ కారణంగా పరిగణింపబడటం వలన, పుత్ర సంతానాన్నే ఎక్కువగా వాంఛించే వాళ్లు. రాజులు ఎక్కువ మంది స్త్రీలను వివాహమాడవచ్చు. బహుభర్తృకత ఇంకా తెలియదు. ఈ యుగంలో స్త్రీల ప్రవర్తన గురించిన నిబంధనలు పెరిగాయి. బహుశా, స్త్రీలింకా ఆలస్యంగానే వివాహమాడుతూ ఉండవచ్చు. గ్రంథాల్లో విద్యావతులైన స్త్రీలు, తమ గురువులతో చర్చల్లో పాల్గొనడం కనిపిస్తుండటంవల్ల, ఆ విధంగా భావించే అవకాశం ఉంది. దీనికి ప్రఖ్యాతమైన ఉదాహరణ గార్గి. ఆమె, తన నిశితమైన ప్రశ్నలతో యాజ్ఞవల్క్యుని చికాకు పెట్టింది. కొంత మంది రాణులు పట్టాభిషేకోత్సవాలలో పాల్గొనేవారు. ఏమైనప్పటికీ మొత్తం మీద ఆకాలపు సమాజంలో స్త్రీల స్థానం పురుషులకు లోబడి ఉన్నట్లుగా భావించబడ్డది.

### 8.3.5 రాజకీయ వ్యవస్థ

ఇనుప సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టుటవలన వచ్చిన ఆర్థిక భౌతికాభివృద్ధివలన మలివేదకాలంలో కలిగిన రాజకీయ మార్పులను స్పష్టంగా చూడనగును. ముఖ్యమైన మార్పు రాజరిక వ్యవస్థ తెగలక్షణాన్ని (Tribal feature) పూర్తిగా విసర్జించడం. రాజు అధికారం వృద్ధిపొందగా, సభల అధికారం క్షీణించింది. వాటిలో విధాత అనేదొకటి పూర్తిగా అంతరించిపోయింది. మిగతావి కొనసాగినా, వాటి ప్రభావం విశేషంగా తగ్గింది. స్త్రీలు వాటిలో పాల్గొనడం నిషేధింపబడింది. ప్రభువులు, బ్రాహ్మణులు వాటిపై ఆధిక్యత వహించదొడగారు. ఇంకొక పెద్ద మార్పు, సీమిత (Territorial) రాజ్యాలేర్పడడం. అంటే, తెగల అధికారం బలహీనమైందని, ప్రజలభక్తి రాష్ట్ర (ప్రాంత), పరమైందనీ అర్థం. అధర్వణవేదంలాంటి గ్రంథాల్లో ఈ విషయం స్పష్టమౌతుంది. ఆ గ్రంథాలు, రాజరికం యొక్క సీమిత లక్షణాలు. దేశంలోని భిన్నభాగాలలోగల భిన్న ప్రభుత్వ విధానాలను వర్ణిస్తాయి. తెగలపేరు మీదుగా రాజ్యాలకు పేరుపెట్టడం జరిగంది. పైనుదహరించిన ఈ రెండు మార్పులూ సంపూర్ణ రాజకీయ వ్యవస్థ లక్షణాన్ని నిర్ణయించాయి.

Dr. BRAOU
LIBRARY
Acc. No: T-3462
Class No:

పాలనా వ్యవస్థలో, రాజుకు ప్రాధాన్యం కలదు. అయన నిర్వర్తించాల్సిన విధులెన్నో ఉన్నాయి. సైనిక నాయకత్వంతోపాటు ప్రజలను రక్షించడం, వారి సంక్షేమం కొరకు పాటుపడటం రాజు బాధ్యతలే. పురోహితవర్గ సహకారంతో రాజు అధికారం బలపడింది. రాజులు యజ్ఞాలను చేసేవారు రాజు అత్యంతాధికారాన్ని పొందడానికి, రాజసూయ యాగాన్ని, ప్రాదేశిక సార్వభౌమాధికారాన్ని సూచించడానికి అశ్వమేధాన్ని నిర్వహించేవారు. వాజపేయం, తన దాయాదులమీద అధిక్యతను సంపాదించే రథాలపోటీ. ఈ క్రతువులన్నిటి ముఖ్యోద్దేశం రాజు అధికారాన్ని, గౌరవాన్ని పెంచడమే. రాజు వసూలుచేసే పన్నులవల్ల అయన వాస్తవ అధికారం బలపరచబడింది. ఒక గ్రంథంలో రాజును 'విషానత్త' (ప్రజలను భక్షించేవాడు) అని వర్ణించారు. పన్నులేకాక, రకరకాల కప్పాలు, కానుకలు కూడా సమర్పించబడేవి. అధికార యంత్రాంగపు ప్రథమదశ ఈ కాలంలోనే కనిపిస్తుంది. వీరు, రాజుయొక్క విద్యుక్త ధర్మ నిర్వహణలో తోడ్పడేవారని తెలుస్తుంది. ద్వాదశరత్నిన్‌ల గురించి మనం వింటాం. బహుశా, వీరు పురోహితుడు, సైన్యాధిపతి, పట్టమహిషిలాంటి పెద్ద అధికారులై ఉంటారు. 'సంగ్రాహిత్రి' అనే అధికారి, బహుశా పన్నులు వసూలు చేసేవాడు. ఈ విధంగా, రాజు తనచుట్టూ ఒక ప్రత్యేకమైన మద్దతుదార్ల తరగతిని సృజించుకొని, రాజ్యంలో తన గౌరవాన్ని పెంచుకున్నాడు. బహుశా, స్థానిక పరిపాలనను గ్రామసభలే నిర్వహించేవి. వీరిలో, తెగల పెద్దలుకొంత రాజకీయాధికారం కలిగి ఉండేవారు. మలివేద కాలంలో క్షత్రియులైన రాజులు, బ్రాహ్మణులైన పురోహితులు రాజ్యపాలనా యంత్రాంగాన్ని హస్తగతం చేసుకున్నారనీ, సమాజాన్ని కూడా నియతం చేసే వారని స్పష్టమౌతుంది.

### 8.3.6 మతభావాలు

మతరంగంలో ఈయుగ ముఖ్యలక్షణం, యజ్ఞయాగాదులను నిర్వహించటం. వీటి ననుసరించి పలుకర్మకాండ, మంత్రాలు ప్రబలాయి. బ్రాహ్మణాలు ముఖ్యంగా, యజ్ఞయాగాదులెట్లా నిర్వహించాలో తెలిపే గ్రంథాలు. ఇవి నిర్వహించడానికి, వీటికి సంబంధించిన ప్రత్యేక జ్ఞానమవసరం. పురోహిత వర్గానికే అట్లాంటి జ్ఞానముండేది. గోవులు, ఇతర జంతువులు అధిక సంఖ్యలో ముఖ్యంగా రాజు నిర్వహించే యజ్ఞాలలో వధింపబడేవి. అటు తర్వాత, ఋగ్వేద దేవతల ఆరాధన, ప్రత్యేకంగా ఇంద్రుడు, అగ్ని ఆరాధన తగ్గుముఖం పట్టింది. అపైన, ఋగ్వేద కాలంలోని చిన్న దేవతల ఆరాధన ప్రబలమైంది. ఉదాహరణకు సృష్టికర్త అయిన ప్రజాపతి, పశుపతి అయిన రుద్రుడు, రక్షకుడైన విష్ణువు ప్రముఖులయ్యారు. సమాజంలోని నాలుగు వర్ణాల వారు, సామాజిక విభజన ఎక్కువ దృఢమవటంతో తమ తమ ప్రత్యేక దేవతల్ని ఆరాధించడం మొదలు పెట్టారు. ఉదాహరణకు, పశురక్షకుడైన పూషన్ శూద్రదేవతయ్యాడు. ఋగ్వేదకాలపు దశలో జనులు ఏ భౌతిక కారణాల దృష్ట్యా దేవతల నారాధించారో అవే అవసరాలకు ఇప్పటి ప్రజలు కూడా దేవతలను ఆరాధించినా వారి అరాధనా పద్ధతుల్లో చాలా మార్పులొచ్చాయి. మంత్రోచ్చారణ, ప్రార్థనలు సాగినప్పటికీ, యజ్ఞయాగాదులు ప్రముఖ ఆరాధనా పద్ధతి కావడం వలన బ్రాహ్మణులు ఆధిక్యతను సంతరించుకొన్నారు. ఈ క్రతువులవల్ల, వారు ఎక్కువ లాభం, అధికారాన్ని పొందారు. మలివేద యుగపు చివరి కాలంలో కర్మ, పునర్జన్మ సిద్ధాంతాలు ఉపనిషత్తుల్లో తలెత్తాయి. బ్రాహ్మణాధిక్యతకు, కర్మకాండకు, యజ్ఞాలకు వ్యతిరేకంగా వచ్చిన సిద్ధాంతాలివి. ఉపనిషత్తులు దార్శనిక శాస్త్రాలు. అవి కర్మకాండను, యజ్ఞయాగాలను నిరసిస్తూ, సమ్యక్ విశ్వాసాన్ని, జ్ఞానాన్ని ప్రబోధించాయి. ఆత్మజ్ఞాన ప్రాముఖ్యం పెరిగింది. సన్యాసులు కాగోరేవారు సమాజాన్ని వదిలిపెట్టాల్సి లేదా, జీవిత చరమ దశలో సన్యాసత్వాన్ని స్వీకరించే వారు. ఆర్యుని వ్యక్తిగత జీవితాన్ని నాలుగు భాగాలుగా ధర్మసూత్రాలు వర్గీకరించాయి. మొదట్టిది, బ్రహ్మచర్యాశ్రమం (విద్యార్థి జీవితం), రెండవది గృహస్థాశ్రమం, మూడవదైన వానప్రస్థాశ్రమంలో వ్యక్తి సమాజం నుండి దూరంగా తొలగిపోతాడు. నాలుగవదైన సన్యాసాశ్రమంలో కుటుంబాన్ని కూడా త్యజిస్తాడు. శూద్రులకు ఈ నాలుగు ఆశ్రమాలతో ప్రసక్తి లేదు.

పైపుటలలో ఋగ్వేద కాలంలనూ, మలివేదకాలంలోనూ, ఆర్యుల జీవితపు వాస్తవిక సంపూర్ణ చిత్రణను ఇచ్చాం. వేదకాలంలో వ్యక్తి జీవితం ఆటంకరహితంగా, సుఖంగా గడిచేదని అనుకుంటారు. అయితే, పురావస్తు శాస్త్రంవల్ల లభ్యమైన వస్తువుల సాక్ష్యంతో, వాఙ్మయాధారాల పునర్వ్యాఖ్యానాలతో, శతాబ్దాల గతచరిత్రను, పునర్నిర్మించగలిగాం. గ్రంథాల కాలనిర్ణయం, రాజకీయ సంఘటనల కాలనిర్ణయం, ఖచ్చితంగా చేయలేనప్పటికీ, స్థూలంగా సామాజిక, ఆర్థిక జీవితాన్ని, వ్యవస్థలను, స్పష్టంగా చిత్రీకరించటం జరిగింది. మొట్టమొదటసారిగా, భారతదేశపు తొలిమత, సాంస్కృతిక బాషా విషయాలపై స్పష్టమైన ఆధారాలతో, నిరూపించగలిగే మాటలతో చెప్పగలిగాం. ఇలా ఆర్యజీవిత విధానం తరువాతి శతాబ్దిలో ఆధిక్యతను సంతరించుకున్నప్పటికీ, ఆర్యులకు పూర్వం లేక అనార్యుల భావాలు, వ్యవస్థలు, ఆర్య సంస్కృతిని మార్చాయనీ ఆవిధంగ వైదికమత విలువలను నిరంతరం పునరాలోచించుకొనే అవకాశాన్ని కలిగించాయని చెప్పవచ్చు.

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

1) మలి వేదకాలంలో భారతదేశంలో ఆర్యుల జీవన కేంద్రప్రాంత మేది ? ____________

2) తొలి వేదకాలానికి, మలివేదకాలానికి ముఖ్యమయిన భేదమేమి ?

3) వేదకాలంలో, వైదిక విజ్ఞానానికి ప్రసిద్ధిచెందిన ఒక మహిళ పేరు రాయండి. ____________

4) మలివేదకాలంలో రాజులు చేసిన రెండు యజ్ఞముల పేర్లు రాయండి.

a) ________

b) ________

5) మలివేదకాలంలో ఎక్కువగా పూజింపబడిన ముగ్గురు దేవతల పేర్లు రాయండి

a) ________

b) ________

c) ________

## 8.4. సంగ్రహంగా

1) క్రీ.పూ. 155 నుండి 1000 వరకు తొలి వేదకాలం. క్రీ.పూ. 1000 నుండి 600 వరకు మలి వేదకాలం.

2) తొలివేదకాలంలో ఆర్యులు సప్తసింధు ప్రాంతానికి - అంటే, ప్రస్తుతపు తూర్పు అఫ్ఘనిస్తాన్, పంజాబు, ఉత్తర ప్రదేశ్ లోని పశ్చిమ ప్రాంతాలకు, పరిమితమయినారు.

3) వేదకాలంలో గోవుముఖ్యమయిన సంపద. ఆనాటి ఆర్థిక వ్యవస్థ, ఎక్కువగా పశుపోషణ మీద ఆధారపడింది. అయితే వ్యవసాయం గురించి కూడా వాళ్ళకు తెలుసు.

4) తొలి వేదకాలంలో రాజకీయ వ్యవస్థ ఆనాటి తెగలపై ఆధారపడింది. రాజన్ రాజకీయ అధిపతి. సభ, సమితి రాజుకు సహాయపడినాయి.

5) తొలివేదకాలంలో వర్ణవ్యవస్థ తొలిదశలో వుండింది. ఆరోజుల్లో కఠినమైన వర్ణనియమాలు లేవు.

6) వేదకాలం నాటి ప్రజలు, మగదేవతలైన ఇంద్ర, వరుణ, రుద్రులను పూజించారు.

7) మలివేదకాలంలో గంగానదీలోయలోకి ఆర్యులు విస్తరించారు.

8) తొలివేదకాలానికి, మలివేదకాలానికి ముఖ్యమయిన భేదం, మలివేదకాలంలో ఇనుము ఉపయోగించారు.

9) మలివేదకాలానికి ఆర్థిక వ్యవస్థ వ్యవసాయ ప్రాధాన్యమయి, ప్రజలు స్థిరనివాసులయినారు.

10) మలివేదకాలంలో వర్ణవ్యవస్థ నియమాలు కఠినమయినాయి.

11) మలివేదకాలంలో రాజు అధికారాలు ఎక్కువయినాయి.

12) మలివేదకాలంలో మతపరమైన బలి ఎక్కువయింది. ఆకాలంలో ఇంద్ర, వరుణులకంటే, విష్ణు, రుద్రలకు ప్రాముఖ్యత పెరిగింది.

BRAOU

## 8.5. మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

I 1) దాస్యులు

2) గోవు.

3) a) పురోహిత్

b) సేనాని.

c) గ్రామణి

4) a) ఇంద్రుడు

b) వరుణుడు

II 1) గంగానదీ లోయ.

2) మలివేదకాలంలో ఇనుము ఉపయోగం.

3) గార్గి

4) a) అశ్వమేధ

b) రాజసూయ

5) a) ప్రజాపతి.

b) రుద్ర

c) విష్ణు.

## 8.6. పరీక్ష నమూనా ప్రశ్నలు

I క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. తొలి ఆర్యుల కాలంనాటి రాజకీయ వ్యవస్థను పేర్కొనండి.
2. మలివేద ఆర్యుల కాలంనాటి ఆర్థిక వ్యవస్థలో వచ్చిన ముఖ్య మార్పుల నుదహరించుము.
3. మలివేద ఆర్యుల కాలంలో సాంఘిక వ్యవస్థలో కలిగిన పరిణామాన్ని వర్ణించండి.
4. మలివేద ఆర్యుల కాలంలో రాజకీయ వ్యవస్థలో వచ్చిన ముఖ్య పరిణామాలేవి?
5. మలివేద ఆర్యుల కాలంలో మతవ్యవస్థలో కలిగిన ముఖ్య మార్పులను సూచించుము.

II ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయుము.

1. ఋగ్వేదంలో వర్ణించబడిన తొలి ఆర్యుల ఆర్థిక వ్యవస్థా లక్షణాలను తెలుపండి.
2. తొలిఆర్యుల కాలంలోని సాంఘిక వ్యవస్థను సూచించండి.
3. ఋగ్వేద కాలంలో నెలకొనిన ఆర్యుల మత నమ్మకాలను గురించి క్లుప్తంగా రాయుము.
4. మలివేద ఆర్యుల లౌకిక జీవితం గురించి పురావస్తు సంస్కృతులు చెబుతున్నదేమిటి?
5. మలివేద ఆర్యుల కాలంలో కులవిధానం ఎందుకు కఠినమైందో కారణాలు రాయండి.
6. ఉపనిషత్తుల వేదాంత తత్వ ముఖ్య లక్షణాలను పేర్కొనండి.

BRAOU

## 8.7. ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Basham A.L. | : | *The wonder that was India,* |
| 2. Jha D.N. | : | *Ancient India- An Introductory outline.* |
| 3. Kosambi D.D. | : | *The Culture and Civilization of Ancient India - A Historical outline.* |
| 4. Majumdar R.C. (ed) | : | *The Vedic Age, Bharatiya Vidya Bhavan Series, Vol. I.* |
| 5. Majumdar, R.C. Raychaudhari H.C.& Datta K | : | *An Advanced History of India.* |
| 6. Nilakanta Sastry K.A. | : | *History of India, Vol. I.* |
| 7. Romila Thapar | : | *History of India Vol. I* |
| 8. Sathianatha Aiyar R. | : | *History of India, Vol. I.* |
| 9. Sharma R.S. | : | *Aspects of Political Ideas and Institutions in Ancient India.* |
| 10. Sir. Leonard Wooley (ed) | : | *History of Mankind Series, UNESCO, Vol. I.* |
| 11. వారణాశి యశోదాదేవి & బి.యస్.యల్.హనుమంతరావు | : | భారతీయ చరిత్ర -సంస్కృతి, ప్రథమభాగం, తెలుగు అకాడమి ప్రచురణ |


– అలోకా పరాషర్ సేన్

BRAOU

# భాగం - 9 జైన, బౌద్ధమతాలు.

విషయక్రమం

9.0 లక్ష్యాలు.

9.1 పరిచయం.

9.2 క్రీ.పూ. 6వ శతాబ్దంలో పరిస్థితులు

9.2.1 నూతన భౌతిక పరిస్థితులు, వాటి ప్రభావం.

9.2.2 సాంఘిక పరిస్థితులు.

9.2.3 మతరంగములో మార్పులు.

9.3 కొత్త మతాలు ఏర్పడుట.

9.3.1 జైనమతం - వర్ధమాన మహావీరుడు - జీవితం, బోధనలు.

9.3.2 జైన సంఘం, జైనమతవ్యాప్తి.

9.3.3 బౌద్ధమతం - గౌతమ బుద్ధుడు - జీవితం, బోధనలు.

9.3.4 సామాన్య ప్రజలకు బౌద్ధమత ఆకర్షణ.

9.3.5 జైన, బౌద్ధమతాల ప్రాముఖ్యత, ప్రభావం.

9.4 సంగ్రహంగా.

9.5 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు.

9.6 పరీక్ష నమూనా ప్రశ్నలు.

9.7 ఉపయుక్త గ్రంథాలు.

## 9.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) క్రీ.పూ. 6వ శతాబ్దములో ఏర్పడిన ఆర్థిక, సాంఘిక, మత పరిస్థితులు.

2)వర్థమాన మహావీరుని జీవితం, బోధనలు.

3). గౌతమ బుద్ధుని జీవితం, బోధనలు.

4) జైన, బౌద్ధమతాల ప్రాముఖ్యత, ప్రభావం.

## 9.1 పరిచయం.

క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి ఇండో-ఆర్యులు గంగామైదానంలోని తూర్పు ప్రాంతానికి వలస వెళ్లారు. ఈ కాలంలోనే ఉత్తరప్రదేశ్ తూర్పు ప్రాంతంలోని మైదానాలలో, బీహార్ ప్రాంతంలో రాచరిక సామ్రాజ్యాలకు సుస్థిరస్థాపన జరిగింది. అదే సమయంలో అధిక స్థాయిలో జరిగిన ఇనుము వాడకం, ఆ ప్రాంతపు ఆర్థిక జీవనాన్ని పూర్తిగా మార్చివేసింది. ఈ రకమైన మౌలిక మార్పులు జరుగుతున్న సమయంలోనే బౌద్ధ, జైనమతాలు అవతరించాయి. అందుచేత, కేవలం జైన, బౌద్ధమతాల మతభావాలను, నమ్మకాలను, తత్వశాస్త్రాలను అర్థం చేసుకొన్నంత మాత్రాన మన బాధ్యత తీరదు. ప్రధానంగా నిరసనను వ్యక్తపరుస్తూ, తలెత్తిన ఈ రెండు మతాలు



BRAOU

అవతరించడానికి దారితీసిన, మౌలికమైన భౌతిక, సాంఘిక, ఆర్థిక పరిస్థితులను అవగాహన చేసుకోవడమే. ఈ పాఠం యొక్క ప్రధానాశయం. దీనివలన, ఈ పాఠం రెండో భాగాన్ని అర్థం చేసుకోవడం సులభమౌతుంది. ఎందుచేతనంటే క్రీ.పూ. 6వ శతాబ్దంలో భారతదేశపు ఈశాన్య ప్రాంతంలో మారుతున్న పరిస్థితులకనుగుణంగా తలెత్తిన జైన, బౌద్ధమతాలను అవి ఎంతో ఉన్నతంగా భావించి ఎంచిన ఆదర్శాలు అక్కడ విశదీకరించడం జరిగింది. మరొక విషయం కూడా ముఖ్యంగా తెలుసుకోవలసి ఉంది. అది ఏమంటే, జైన, బౌద్ధమతాలు ఆనాడు తలెత్తిన పెక్కు మతోద్యమాలలో భాగమేకాని, ప్రత్యేకంగా ఆ రెండు మాత్రమే ఏర్పడినటువంటివి కావు. వాస్తవానికి ఈ మత తెగలలో అనేకం వాటి తత్వబోధనలు, ఈశాన్య భారతలో నివసిస్తున్న పెక్కుమంది ప్రజలనుసరిస్తున్న మత సంప్రదాయాలు, కర్మకాండలననుసరించి రూపొందించినటువంటివే. అందుచేత, వాటికి వీరు రుణపడి ఉన్నారని అనడంలో అతిశయోక్తిలేదు. కాబట్టి, ఈ పాఠంలో జైన, బౌద్ధమతాల అవతరణ, వాటి బోధనలతోపాటు అన్ని మతోద్యమాలలో ఈ రెండు మత శాఖలే ఎందుకు విజయవంతమైనాయో కూడా వివరించడం జరిగింది.

## 9.2 క్రీ.పూ. 6వ శతాబ్దములో పరిస్థితులు

క్రీ.పూ. 600 మరియు క్రీ.శ. తొలి శతాబ్దాల మధ్యకాలంలో జైన, బౌద్ధ సంప్రదాయాలు గ్రంథరూపం దాల్చాయి. క్రీ.పూ. 6వ శతాబ్దం తర్వాత చాలాకాలానికి గ్రంథస్థం అయినప్పటికీ ఆ కాలపు సంఘటనలు, సంప్రదాయాలు భద్రంగా పదిలపరచబడినాయి. అందుచేత, 'బ్రాహ్మణాలతో' పోల్చిచూస్తే బౌద్ధ, జైన సాహిత్యం ఎక్కువ ప్రామాణికమైంది. 'త్రిపిటకాలు,' 'పంచనికాయములు,' 'జాతక కథలు' చాలినంత సమాచారాన్ని కలిగి ఉండటంతోబాటు ఆనాటి సాంఘిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితుల గురించి ఒక అభిప్రాయానికి రావడానికి ఉపకరిస్తాయి. జైన సంప్రదాయాలు, జైన సూత్రాలలో లభ్యమౌతున్నాయి. వీటిలో 'అకరనాగ,' 'సూత్రకృతాంగ' మొట్టమొదటివి. గంగాతీర ప్రాంతంలో జరిగిన పురావస్తు శాస్త్ర పరిశోధనలవలన ఈ ప్రాంతంలోనే ఇనుము లోహ సాంకేతిక విజ్ఞానం మొదటగా, ముఖ్యంగా వ్యాప్తిచెందినట్లు తెలుస్తోంది. ఇనుప లోహ తూర్పుదిశ వ్యాప్తి రమారమి క్రీ.పూ. 700 నుండి క్రీ.పూ. 300 వరకు గల మధ్యకాలంలో వెలసిన పురావస్తు సంస్కృతులలో ప్రతిబింబించింది. ఉత్తరప్రదేశ్ తూర్పు భాగం, బీహార్‌లలో ఇనుప లోహ సంస్కృతి విస్తృతంగా వ్యాపించింది. ఆ ప్రాంతంలో చిన్న పట్టణాలు, పెద్ద నగరాలు ఉన్నట్లు జైన, బౌద్ధసాహిత్యంవల్ల కూడా తెలిసింది. ఏ రకపు తెరమరుగున బౌద్ధ, జైన మతాలు తలెత్తినాయో స్పష్టంగా తెలుసుకోవడానికి పురావస్తు శాస్త్ర పరిశోధనలు, వాఙ్మయాధారాలు మనకు దోహదం చేస్తాయి.

### 9.2.1 నూతన భౌతిక పరిస్థితులు, వాటి ప్రభావం.

తూర్పు గంగాలోయ ప్రాంతంలో ఇనుపలోహ సాంకేతిక పరిజ్ఞానం వ్యాప్తిచెందడంచేత నూతన భౌతిక పరిస్థితులు వెలసినాయి. అంటే, సరిక్రొత్త వ్యవసాయ పనిముట్లు, పరికరాలు వాడకంలోనికిరావడం కాకుండా, ఆ పనిముట్లతో బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్ ప్రాంతాలలోని దట్టమైన అడవులను మైదానాలుగా మార్చడం జరిగింది. దీనితో, సారవంతమైన విస్తార భూములు వ్యవసాయానికి అనుకూలమైనాయి. ఈ విధంగా ఏర్పడిన నూతన వ్యవసాయ భూములు, అభివృద్ధి చెందిన వ్యవసాయ రీతుల వలన వ్యవసాయ పంగడాలకు సంబంధించిన విజ్ఞానం పెంపొందింది. తిరిగి ఈ మూడు కలసి, అనగా (1) వ్యవసాయానికనువైన భూమిలో పెరుగుదల, (2) అభివృద్ధి చెందిన సాంకేతిక నిపుణత, (3) వ్యవసాయానికి సంబంధించిన విజ్ఞానం, రైతులు ఎక్కువ ఫలసాయాన్ని పొందటానికుపకరించినాయి. భారతదేశ ఈశాన్య ప్రాంతంలో, వ్యాపారం, పట్టణాభివృద్ధి, క్రీ.పూ. 6వ శతాబ్దిలో గమనించదగిన లక్షణం. బౌద్ధ వాఙ్మయంలో ఇరవై పట్టణాల పేర్లను పేర్కొనడమేగాక పురావస్తు శాస్త్రం కూడా పెక్కు నగర కేంద్రాలు ఈ కాలంలో విరాజిల్లినట్లు తెలియజేస్తోంది. వ్యవసాయ రంగంలో పెరిగిన అధిక దిగుబడి, దానితోబాటు విస్తృతంగా వృద్ధి చెందిన వ్యాపారం, పట్టణ నాగరికత పెరుగుదలకు తోడ్పడినాయి. వర్తక, వాణిజ్యాలలోని పెరుగుదల, ద్రవ్య ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుటకు అనేక రకాల కళలు, వృత్తులభివృద్ధి చెందుటకు ప్రత్యక్ష ప్రభావం కలుగజేసింది. ఇది, వస్తూత్పత్తి రంగంలోని ప్రత్యేకీకరణను సూచిస్తుంది. ఎప్పుడైతే చేతిపనులలో ప్రత్యేకతలు ఏర్పడినాయో, ఆ వెంటనే వృత్తిపనుల వారు, చేతిపనులవారు ప్రత్యేకమైన సంఘాలనేర్పరచుకొన్నట్లు మనం వింటాం. ఈ విధంగా ఏర్పడిన సంఘాలలో చెక్కపనివారు, కమ్మరి మొదలగు వారికి చెందినవి పట్టణాలలో కేంద్రీకృతమైనాయి. ఈ సంఘాలు, అవి సంపాదించిన ధన విశేషంచేత సమాజంలో గౌరవాన్ని సంపాదించుకొన్నాయి. ఆ విధంగా, సరిక్రొత్త సాంఘిక తరగతి ఏర్పడింది.

BRAOU

ఇదిలా ఉండగా గ్రామీణ ప్రాంతంలో మార్పు మరొక రకంగా జరిగింది. ఇక్కడ సిరిసంపదలకు, వ్యవసాయ భూమి ప్రధాన ప్రమాణంగా ఏర్పడింది. అంటే, ఒక వ్యక్తి యొక్కగాని, సంఘం యొక్కగాని సిరిసంపదలను పేర్కొనటానికి, వారి వారి ఆధీనంలోవున్న భూమిని బట్టి నిర్ణయించడం జరిగింది. బౌద్ధ సాహిత్యంలో గహపతి అనే పేరుతో వ్యవహరించబడిన సమూహాలు (groups లేదా గుంపులు), వ్యవసాయ భూములలో ఎక్కువ భాగాన్ని తమ ఆధీనంలో ఉంచుకొనే వారు. వీరు ప్రధానంగా స్వంత యాజమాన్యం గల రైతులు. ధనవంతులైన గహపతులు బాగా విస్తరించడంచేత తొలినాటి గిరిజన భావాలైన, సోదరత్వం, సమానత్వం విచ్ఛిన్నమై, ఆర్థికపరమైన అనేక అసమానతలు తొంగిచూచాయి. అంతకు ముందునుండి కొనసాగుతూ వచ్చిన వైదిక విలువలతో క్రొత్తగా అభివృద్ధి చెందిన ఆర్థిక జీవన లక్షణాలు కలువలేకపోయాయి. పట్టణాలలో ఉండే వ్యాపారస్తులు, వర్తకుల ప్రధాన ఆధారం గ్రామీణ ప్రాంతంలో ఉండుటవలన సాంకేతిక ఆర్థిక రంగాలలో వచ్చిన మార్పులు అన్ని రకాల సామాజిక వర్గాలను ప్రభావమొనరించినాయి.

### 9.2.2 సాంఘిక పరిస్థితులు

'ధర్మసూత్రాల'ననుసరించి క్రీ.పూ. 6వ శతాబ్దంలో వ్యవస్థీకరించబడిన సమాజాన్ని చూచినచో 1)బ్రాహ్మణులు, 2) క్షత్రియులు, 3) వైశ్యులు, 4) శూద్రులు అను నాలుగు వర్ణాలు కనబడుతాయి. వీనినే చాతుర్వర్ణాలన్నారు. వర్ణం అనేది పుట్టుకనుబట్టి నిర్దేశింపబడింది. కాని, పై రెండు అగ్రవర్ణాల వారికి కొన్ని ప్రత్యేక హక్కులనిచ్చారు. కాబట్టి, వారు సమాజంలో ఉన్నత స్థానాన్ని పొందడమైంది. వర్ణం ఎంత ఉన్నతమైందో మనిషి అంత స్వచ్ఛమైన వాడుగా పరిగణింపబడ్డాడు. మలివేద కాలంలో ఏర్పడిన ఈ రకపు వర్ణపరమైన సమాజం ఎన్నో ఉద్రిక్తతలను రగిల్చింది. మతపరమైన వైదిక కర్మకాండలలో బ్రాహ్మణులు వహించిన ఆధిపత్యానికి వైశ్యులు, దిగువ వర్ణాల వారు ఏ విధమైన ప్రతి చర్యలకు పూనుకొన్నదీ గుర్తించడం కష్టమైన విషయమే అయినా, క్షత్రియులు ఏ విధంగా ప్రతి చర్యకు పూనుకొన్నారో, అనాటి మతోద్యమాల నాయకులిద్దరినీ చూస్తే తెలుస్తుంది. వర్ధమాన మహావీరుడు, గౌతమ బుద్ధుడు ఇద్దరు కూడా క్షత్రియ తెగకు చెందినటువంటి వారే. మనం ముందు తెలుసుకోబోయే జైన, బౌద్ధమతాల సూత్రాలు, బ్రాహ్మణాలలో నిర్దేశింపబడినటువంటి యాగ, యజ్ఞ, క్రతు సహితమైన మతానికి వ్యతిరేకమైనటువంటివి. అంతేకాక, వారు బ్రాహ్మణుల అధికారాన్ని ప్రశ్నించారు. ఇది కాకుండా, క్రొత్తగా ప్రవేశపెట్టబడిన నూతన వ్యవసాయార్థిక వ్యవస్థ కారణంగా ఆవిర్భవించిన సాంఘిక తెగల మూలంగా సంప్రదాయబద్ధమైన సాంఘిక విభాగాలు నిర్దేశించబడిన విధంగా తమ తమ విధులను నిర్వహించలేకపోయాయి. మొదటగా, పట్టణ ప్రాంతాలలో నివసిస్తూ, అప్పుడప్పుడే పైకి వస్తున్న వర్తక తరగతుల వారు, పైపైకి ఎదగాలన్న తమ కోర్కెలను, ఆశలను, సంప్రదాయ వ్యవస్థలో పోగొట్టుకోవలసి వచ్చింది. మారుతూ వస్తున్న ఆర్థిక వ్యవస్థాక్రమంలో అటు పట్టణాలలో, ఇటు పల్లెలలో, రెండుచోట్ల కూడా ఎక్కువగా లాభపడినవారు వైశ్య తెగవారే అయినప్పటికీ, వైశ్యులు మూడవ వర్ణం వారుగానే ధృవీకరించబడినారు. ఈ మార్పులలో క్షత్రియులు కూడా లాభపడ్డారు. ఎందుచేతనంటే, వీరు భూమినే ఆధారంగా కలిగియుండటం చేతను, వ్యవసాయ ఫలసాయంలో అధిక దిగుబడిని, పన్నుల రూపంలో పొందడంవలన వారు తమ వర్ణంయొక్క స్థాయిని నిలుపుకొన్నారు. ఈ విధంగా క్షత్రియులు, బ్రాహ్మణుల యొక్క మితిమీరిన ఆధిపత్యాన్ని ప్రతిఘటించగా, వైశ్యులు మాత్రం తమ సాంఘిక స్థితిని మెరుగుపరచుకొనడానికి మార్గాన్ని వెదకడానికి పూనుకొన్నారు.

### 9.2.3 మతరంగంలో మార్పులు

ఈ మార్పులన్ని అనగా వ్యవసాయాధార విస్తరణ, పట్టణాల పెరుగుదల, ధనవంతులు, బలవంతులైన భూస్వామ్యవర్గ అవతరణ, వృత్తి పనివారల సంఖ్యలో పెంపుదల మొదలైనవి మత, తాత్వికచింతనా రంగాలలో ఏర్పడిన మార్పులతో చాలా సన్నిహితంగా ముడివడి ఉన్నాయి. పరిమితవాదం (Determinism) నుండి, భౌతికవాదం (Materialism ) వరకు వ్యాపించెందిన తాత్విక చింతనకు క్రీ.పూ. 6వ శతాబ్దం నిలయమైంది. 'ఉపనిషత్తుల' ననుసరించి వస్తున్న సంప్రదాయ సిద్ధాంతాలలో, అశాస్త్రీయమైన ఆలోచనా దృష్టి ఏర్పడింది. శాస్త్రకారులు కర్మకాండల ఎడల, బలుల ఎడల, అంతకు ముందున్న ప్రాముఖ్యతను తిరస్కరించారు. జైన, బౌద్ధ మతాల వ్యాప్తి గూర్చి తెలుసుకొనే ముందు ఆ కాలంనాటి సర్వసాధారణంగా ఆచరణలోనున్న నైతిక మతోద్యమాలను దృష్టిలో ఉంచుకోవాలి. గౌతమ బుద్ధుని వర్ధమాన మహావీరుని పేర్లు మనకు సుపరిచతాలే అయినా, వారాచరించిన సన్యాసత్వం, అనాడు బహుళ వ్యాప్తంలో ఉన్నటువంటి దృగ్విషయం. ఇది, భావగర్భితమైన ప్రతిభా విశేషం కలిగినటువంటిది. ఎందుచేతనంటే, మతపరమైన నిరసనను వెలిబుచ్చిన ఈ అన్ని ఉద్యమాలు ఏకగ్రీవంగా వేదాన్ని విజ్ఞానాధారంగా అంగీకరించడాన్ని తిరస్కరించాయి. ఈ విధంగా నూతన సాంఘిక, మత

భావాలను ప్రదర్శించడమే కాకుండా, తమ అసమ్మతిని వెలిబుచ్చటంలో వీరందరికీ ఒక బలమైన భూమిక ఉంది. దీనివలన ఏర్పడిన ఫలితాలు మతరంగంలోకంటే, సాంఘిక రంగంలో ఎక్కువగా కన్పడతాయి. వీనిలో కొన్నింటిని ఈ పాఠం చివరిలో చదువుదాం. ప్రస్తుతానికి ఏ సూత్రాల కారణంగా మతపరమైన అసమ్మతి ఉద్యమాలస్థాపన జరిగిందో వాటిని గూర్చి చర్చించుదాం.

## 9.3 కొత్త మతాలు ఏర్పడుట

బౌద్ధులు, జైనులతోబాటు అజీవికులు అన్న పేరుగల మరో మేధావి వర్గంకూడా క్రీ.పూ. 6వ శతాబ్దంలో భారతదేశ ఈశాన్య ప్రాంతంలో మతబోధనలు చేసింది. దీని ప్రధాన ప్రచారకుడు ముఖల్లి గోసల. ఇతడు నిబంధనలు లేని జీవితాన్ని గడిపాడు. అంటే, ఇతడు త్రాగుబోతుగా, దిగంబరిగా సంచరించేవాడు. ఇతడు ఒకరకమైన తీవ్రవాదాన్ని ప్రవచించినందున అతనికి జనాదరణ లభించలేదు. ఈ శాఖవారు జీవిత గమనం ముందే నిర్ణయింపబడింది అనే సిద్ధాంతం (Predetermination)లో, నమ్మిక కలిగినటువంటివారు. వీరి అభిప్రాయం ప్రకారం ఆత్మ అనేది శారీరక చర్యలతో నిమిత్తం లేకుండా, అంతకు ముందే నిర్ణయించబడిన పునర్జన్మల వృత్తంద్వారా పయనించవలసి ఉంటుంది. మరొక రకంగా చెప్పాలంటే మనిషి యొక్క ప్రతి చర్య విధివిలాసంచేత నడుపబడుతుంది. ఏదీకూడా దీన్ని మార్చలేదు. అజీవికులు ఒక సన్యాసిగణంగా వ్యవస్థీకరించబడ్డారు. ఇలా రూపొందించుకొనడం కూడా పూర్వ నిశ్చితమనే వారి అభిప్రాయం. మరో విధంగా ఇదే తాత్విక చింతనకు చెంది, సంపూర్ణ భౌతిక సిద్ధాంత తత్వాన్ని ప్రబోధించిన వారు చార్వాకులు. చార్వాకులను లోకాయతులు అని కూడా వ్యవహరిస్తారు. సిద్ధాంతపరంగా వీరు చాలమటుకు తమ మూలసూత్రాలను, అజిత కేశకంబలిన్ బోధనల నుండి స్వీకరించారు. మనిషి ప్రధానంగా నాలుగు మూల పదార్థాలతో చేయబడినాడని, అతని మరణంతో ఆ నాలుగు పదార్థాలు తిరిగి అసలు మూలపదార్థమైన ధూళితో కలిసిపోతాయని అజితుడు అభివర్ణించాడు. ఈ విధంగా ప్రతి వస్తువు క్షయకరమనే ఈ సిద్ధాంత ప్రచారాన్ని సశాస్త్రీయ బ్రాహ్మణులు తిరస్కార భావనతో చూచారు. అదే విధంగా భౌతిక వాదులు కూడా, వైదిక బ్రాహ్మణులు ఆచరించే అన్ని కర్మకాండలను పూర్తిగా అర్థరహితమైనవిగా తిరస్కరించారు. మూలాధారాలు ఏవిధమైనటువంటి ప్రత్యక్ష సమాచారాన్ని అందించకపోవడంచేత, ఈ రెండు సిద్ధాంతాలు ఎంత ప్రజామోదాన్ని పొందినవో చెప్పటం అసాధ్యమైన పని. ఈ కాలంలోని ఇతర ప్రబోధకులలో ఒకరు పకుధకాత్యాయన. ఇతడు భారతీయ తత్వశాస్త్రంలో వైశేషిక సిద్ధాంతానికి చెందిన వాడు. మరొకరు పురాణకస్సప. ఇతడు సాంఖ్య సిద్ధాంత ప్రవచకుడు. ఒక్కొక్క సిద్ధాంతం, జీవన విధానంలోని ఒక్కొక్క భాగాన్నే విశ్లేషించి అనంత విశ్వానితో దానికి గల సంబంధాన్ని పేర్కొంది.

### 9.3.1 జైనమతము - వర్ధమాన మహావీరుడు - జీవితము - బోధనలు.

పైన చెప్పబడిన అన్ని తెగలలోను, అతి నిరాడంబరమైన జైన, బౌద్ధ మతాలు రెండునూ యుగయుగాలుగా భారతదేశ ప్రజల జీవితాన్ని మాత్రమే కాకుండా, యావత్ ప్రపంచాన్ని కూడా గాఢంగా ప్రభావితం చేశాయి. రెండూ స్వతంత్ర మతాలు. క్రీ.పూ. 540లో మహావీరుడు జన్మించి, జైన మతాన్ని స్థాపించి, తన బోధనలను ప్రచారం చేయడానికి ముందే పార్శ్వనాథుడు మొదలైన అతని పూర్వీకులు జైన సిద్ధాంతాలను ప్రచారం చేశారు. మహావీరుడు వాటికి రూపకల్పన చేసి, తన బోధనలద్వారా జైన మతాన్ని త్వరితగతిలో వ్యాప్తిలోకి తీసుకొని రావటమేకాక, దాన్ని వ్యవస్థీకరించినాడు. ఉత్తర బీహార్‌లోని వైశాలికి చెందిన క్షత్రియ కుటుంబంలో వర్ధమాన మహావీరుడు జన్మించాడు. ఇతనికి ముప్పది సంవత్సరాలు వచ్చు వరకు, అనగా క్రీ.పూ 570 వరకు గృహస్థ జీవితాన్ని గడిపిన పిదప, సత్యాన్వేషణ కొరకు కుటుంబ జీవితాన్ని పరిత్యజించినాడు. దాదాపుగా పన్నెండు సంవత్సరాల తర్వాత, ఇతనికి జ్ఞానోదయమై, కైవల్య ప్రాప్తి లభించి, తద్వారా అతడు సుఖదుఃఖాలను జయించిన వాడైనాడు. తన మొట్టమొదటి అనుచరులకు జైన మతానికి చెందిన ఐదు ప్రధాన సూత్రాలను మహావీరుడు బోధించాడు. అవి: 1) అహింస, 2) సత్యం పలుకుట, 3) దొంగతనం చేయకుండుట, 4) ఇతరుల ఆస్తిని అపహరించుకుండా ఉండుట, 5) బ్రహ్మచర్యాన్ని పాటించుట. ఈ ఐదింటిలో ఎక్కువ ప్రాధాన్యతను అహింసకిచ్చినాడు. దానిని ఎంత తీవ్రతకు తీసుకొని వెళ్లడం జరిగిందంటే, తనకు తెలియకుండానే, లేదా ముందు అనుకోకుండా ఏ రకమైన అతిచిన్న పురుగును కూడా చంపినట్లైతే, అది మహాపాపంగా తీసికొనబడింది. తన అనుచరులు దిగంబరులుగా ఉండాలని మహావీరుడు ప్రబోధించాడు. దీనివలన, తన అనుచరులు కఠోర నియమమైన జీవితాన్ని గడుపవలసిందిగా మహావీరుడు నిర్దేశించినటుల తోస్తుంది. జైనమత

వ్యాప్తి మలిఘట్టాలలో ఈ మతం రెండుగా చీలింది. వీరిలో 'శ్వేతాంబరులు', తెల్లని దుస్తులను ధరించగా,
'దిగంబరులు' వివస్త్రులుగా మిగిలిపోయారు.

జైనమతం దేవుళ్ల ఉనికిని గుర్తించింది. కాని ఆ దేవుళ్లకు, 'జిన'- జయించిన వాడు - అయిన
మహావీరుని తరువాతనే స్థానమిచ్చింది. కాబట్టి, దేవుడున్నాడనే విషయం జైన సిద్ధాంత దృష్ట్యా, నిష్ప్రయోజన
మైనటువంటిది. సుదీర్ఘమైన ఉపవాస వ్రతదీక్ష చేతను, కఠోరమైన అహింసాచరణ ద్వారా, ఆత్మను పునీతం
చేసుకోవచ్చనే సిద్ధాంతాన్ని నమ్మి ఆచరించినట్లయితే, ప్రతి మానవజీవి, ప్రవక్త లేదా తీర్థంకరుడవటానికి, తగిన
శక్తిని పొంది ఉన్నాడని, ప్రవచిస్తుంది. జీవించడం యొక్క పరమార్థం, ఈ పరిశుద్ధత్వాన్ని సాధించటమే
ముక్తిమార్గానికి అలవికానటువంటివి. ఈ విషయాన్ని జైన సిద్ధాంతాలు సుస్పష్టంగా వివరించాయి. ఎందుచేతనంటే
ప్రతి మనిషి కూడ ఆ సత్‌జ్ఞానం లేదా నిజమైన జ్ఞానంలో ఒక భాగం మాత్రమే కాగలడు. జ్ఞానమనేది
సాపేక్షణీయమైనటువంటిది. కావున, మోక్ష సాధనకు అది ఎంత మాత్రం సరైన మార్గం కాజాలదు. ఈ
విషయంలో మహావీరునికి, ఉపనిషత్తుల బోధనలకు ఎంతో విభేదం గోచరిస్తుంది. ఉపనిషత్తుల ప్రకారం ఆత్మశుద్ధిని
జ్ఞానం ద్వారా సాధించవచ్చు. జైన మతం ముఖ్యంగా భవబంధ సాధన విషయం పైననే ఎక్కువగా కేంద్రీకరించింది.
ఈ ధ్యేయ సాధనలో జైన మతం కర్మకాండల ఉపయోగాన్ని తిరస్కరించిన కారణంగా, బ్రాహ్మణులతో విరోధం
పెంచుకొంది. ఏది ఎలా ఉన్నా జైన మతం వర్ణ పద్ధతిని మాత్రం ఖండించలేదు. ఈ విషయంలో మహావీరునికి
కొన్ని నిర్దిష్టమైన భావాలున్నాయి. ఏ మనిషి అయినా అగ్ర లేదా అధమ వర్ణంలో జన్మించటానికి, అతని
పూర్వజన్మ పాపపుణ్యాలే ప్రధాన కారణాలని, అధమ తరగతుల సభ్యులకు కూడా విమోచన కావాలంటే,
పునీతం, పుణ్యసహితమైన జీవిత గమనమే మార్గదర్శకం కాగలదని, మహావీరుని భావన.

## 9.3.2 జైన సంఘం - జైనమతవ్యాప్తి

తన బోధనలను వ్యాప్తిచేయడంలో దోహదం చేయడానికి అనువుగా ఉండునట్లుగా మహావీరుడు తన
అనుచరులను ఒక సంఘంగా రూపొందించాడు. స్త్రీ, పురుషులిరువురకు ఇందులో ప్రవేశార్హతలను కల్పించినాడు.
ఈ సంఘమే జైన బోధనలను కంఠస్థం చేసి పదిలపరచింది. క్రీ.పూ. 3వ శతాబ్దంలో కంఠస్థంగా వస్తూ
వచ్చిన సంప్రదాయాన్ని పరిశీలించి, పిమ్మట గ్రంథస్థం చేశారు. సంప్రదాయాను గతంగా వస్తున్న వినికిడి
ప్రకారం, మగధలో ఏర్పడిన క్షామం, భద్రబాహు నాయకత్వంలో జైన సన్యాసులు దక్షిణ భారతానికి వలస
వెళ్లుటకు దారితీసింది. ఆ తర్వాత జైన సన్యాసులలో ఏర్పడిన భేదాభిప్రాయాలను తొలగించుటకోసం, పాటలీపుత్రం
వద్ద ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. కాని, దీనిని దక్షిణాది జైన సన్యాసులు బహిష్కరించారు. క్రమక్రమంగా
జైనమతం కర్ణాటక, ఒరిస్సా, తమిళనాడు, తుదకు మాళ్వా, గుజరాత్, రాజస్థాన్ ప్రాంతాలలో వ్యాప్తిలోకి
వచ్చింది. ప్రధానంగా వర్తక, వ్యాపార వర్గాలవారు దీనిని పోషించారు. అహింసనే అతి ప్రధానమైనదిగా
వక్కాణించడం చేత, వ్యవసాయదారుల ప్రవేశానికి అడ్డుగోడై వుండి ఉండవచ్చు. జైనమతంలోని కొన్ని భావనలైన
పొదుపుచేయుట, భూసంబంధ ఆస్తుల సముపార్జనలో పరిమితులుండటం వంటి విషయాలు, నగర ప్రాంతాలలో
కేంద్రీకృతమైయున్న వృత్తుల కనుకూలంగా వుండినాయి.

BRAOU

### మీ అవగాహన పరీక్షించుకోండి

1) గహపతులెవరు?

2) అజీవిక మతాన్ని స్థాపించిన దెవరు?

3) జైనమతాన్ని ఏ వర్గాలవారు పోషించినారు? ఏ వర్గాలు పోషించలేదు కారణములతో తెలుపుము?

### 9.3.3 బౌద్ధమతం - గౌతమ బుద్ధుడు, జీవితం - బోధనలు.

గౌతమ బుద్ధుడు బౌద్ధమత స్థాపకుడు. ఇతడు క్రీ.పూ. 563లో జన్మించాడు. జ్ఞానోదయ మవటానికి పూర్వం అతని పేరు సిద్ధార్థుడు. కపిలవస్తుకు చెందిన క్షత్రియకులంవాడు. శాక్యజాతి పరంపరగా వస్తున్న గణతంత్ర సాంప్రదాయానికి వారసుడు. మహావీరుని వలె గృహస్థ జీవితాన్ని గడిపాడు. ఈ ప్రపంచంలో ప్రజలు అనుభవించే కష్టాలను చూచి, కరిగిపోయి, ఇరువది తొమ్మిది సంవత్సరాల ప్రాయంలో ఇల్లువిడిచి, సత్యాన్వేషణకై కుటుంబ జీవితానికి స్వస్తి చెప్పి, మోక్షప్రాప్తికి సాధనంగా సన్యాసాశ్రమాన్ని స్వీకరించి, నిరర్థకమని వదిలివేశాడు. ఆ పిమ్మట, ధ్యాననిమగ్నుడైనాడు. దీనిద్వారా ప్రపంచంలోని దుఃఖానికి గల కారణాలను అర్థం చేసుకోడానికి ప్రయత్నించాడు. చిట్టచివరికి అతనికి జ్ఞానోదయమైంది. సారనాథ్ వద్ద ఐదుగురు శిష్యులకు తన మొట్టమొదటి ప్రవచనాన్ని అందించాడు. ఈ మొట్టమొదటి ప్రవచనాన్ని ధర్మచక్ర ప్రవర్తనమని లేదా, ధర్మం అనే చక్రాన్ని త్రిప్పుట అని అంటారు. బౌద్ధ బోధనల సారాంశమంతా ఇందులో నిక్షిప్తమైవుంది. 'నాలుగు ఉన్నత సత్యాలు, అష్టాంగమార్గం ఇందులోనేపొందుపరచబడి ఉన్నాయి. దుఃఖ భూయిష్టమైన ఈ భౌతిక ప్రపంచంనుండి విముక్తి సాధించడం కోసం, బౌద్ధమతం మధ్యే మార్గాన్ని ఆశ్రయించాలని సూచిస్తుంది. ఇతని బోధనలు అతి సామాన్యమైనవి. వాటిని అర్థం చేసుకోవటానికి, ఏరకమైన జోక్యాన్ని కల్పించలేదు. కాబట్టి ఆత్మ, దాని స్వరూపానికి సంబంధించినటువంటి ఎట్టి వివాదాస్పదమైన విషయాలను గూర్చి చర్చలు జరుపలేదు. ఇదే విషయాన్ని గూర్చి బ్రాహ్మణాలు ఎంతో చర్చించినాయి. అతడు ప్రాపంచిక సమస్యలను గూర్చి, వాటికి సమాధానాలను గూర్చే ఎక్కువగా చర్చించినాడు. మహావీరునివలెనే బుద్ధుడు కూడా తన అనుచరులకు ప్రవర్తనా నియమావళిని ఏర్పరచినాడు: (1) ఇతరుల ఆస్తికి ఆశపడుకండా ఉండుట, (2) అహింసాయుతుడై ఉండుట, (3) సత్యమే పలుకుట, (4) అవినీతి మార్గాలనుండి వైదొలగి ఉండుట ముఖ్యమైనవి. బౌద్ధమత ధ్యేయాలలో చివరి దానికి ముందుగా ఉండేది, నిర్వాణసాధన అనగా పునర్జన్మ నుండి విముక్తి. ఈ సందర్భంలో బౌద్ధచింతనలో కర్మ సిద్ధాంతానికి సంబంధం కనబడుతుంది. ఈ విశ్వాంతరాళంలో అవతరణ, పతనాలు, ప్రకృతి సహజమైనట్టివి కాబట్టి, వీరి ఆలోచనా మార్గంలో భగవంతుడనే వానికి రెండవ స్థానమే లభించింది.

ఈ విశ్వంలోని మానవుల బాధలకు ప్రధాన కారణం అజ్ఞానం ద్వారా కలిగే కోరికనే. ఈ అజ్ఞానాన్ని రూపుమాపటానికి మధ్యేమార్గంగా పిలువబడే బుద్ధమార్గమే శరణ్యమని వారి అభిప్రాయం. కాబట్టి, బౌద్ధమత అభిప్రాయాలు, విలువలు, నిస్సంకోచంగా బ్రాహ్మణులు నిర్దేశించిన కర్మకాండలను, బల్యకతువులను తిరస్కరించాయి. వాస్తవంలో బుద్ధుడు తన పర్యటనా కాలంలో అనేకమంది బ్రాహ్మణ శాస్త్రకారులతో తాత్విక చర్చలుజరిపి వారిని పరాభవించినాడు.

### 9.3.4 సామాన్య ప్రజలకు బౌద్ధమత ఆకర్షణ

అనేక కారణాల వల్ల బౌద్ధమతం సామాన్య ప్రజానీకానికి ప్రీతిపాత్రమైంది. బహుళ ప్రచారంలో ఉన్న సామాజిక పూజావిధానాలను ఉదాహరణకు చెట్లను పూజించుటవంటి అనేకమైన వాటిని బౌద్ధమతం ఆమోదించింది. తేలికగా అర్థమయ్యే భావాలను కలిగి ఉండటంచేత ప్రేమ, సౌహార్ద్రతను కదలించే రీతిలో వాటిని బుద్ధుడు బోధించిన విధానాలవలన బౌద్ధమతం ప్రజలకు సన్నిహితమవటానికి ప్రధాన కారణాలు. ఈ విషయంలో బుద్ధుని వ్యక్తిత్వం, మూర్తిమత్వం ప్రధానపాత్ర వహించినాయని చెప్పవచ్చు. ప్రత్యర్థులతో వ్యవహరించునప్పుడు ప్రశాంతతో, విస్పష్టమైన మనస్సుతో, నిండు కుండవలె, నిశ్చలవర్తనుడై ఉండే వాడు. ప్రత్యర్థి ఎంత ప్రయత్నించినా ఉద్రిక్తత చెందక, వారిని నైపుణ్యంతో ఎదుర్కొనేవాడు. బ్రాహ్మణ మతంతోపోల్చిచూస్తే, బౌద్ధమతం ఎంతో ఉదారమైనటువంటి, సార్వజనికమైన చింతనలా కనబడుతుంది. బౌద్ధ సన్యాసుల సంఘంలో స్త్రీకి కూడా ప్రవేశార్హతను కల్పించినాడు. ఒక రకంగా ఇది విప్లవాత్మకమైనటువంటిది. ఎందుచేతనంటే, బ్రాహ్మణ మత కాలంనుంచి స్త్రీల పరిస్థితి పారంపర్యంగా అధోగతిలో పడివుంది. అధమ తరగతులకుచెందిన పురుషులు కూడా ఒకసారి సంఘంలో చేరి, తమ పాత అధమ కుల ఉనికిని పోగొట్టుకున్నారు. గణతంత్ర రాజ్యంలోని 'సభ' సాంప్రదాయాలననుసరించి సంఘాన్ని స్థాపించడం జరిగింది. ప్రజాస్వామ్య విధానంలో 'సంఘం'ను రూపొందించడం చేతను, ప్రజాభాష అయిన పాళీభాషను బోధనా భాషగా స్వీకరించడం చేతను, సమాజంలోని అన్ని తరగతులలోనూ బౌద్ధమత సిద్ధాంతాలను వ్యాప్తిలోనికి తీసుకరావటానికి అనుకూల పరిస్థితి ఏర్పడింది. స్త్రీ, పురుషులిరువురూ సన్యాసం స్వీకరించి, సంఘంలో చేరిన తోడనే దాని నియమనిబంధనలను తు.చ తప్పక పాటించాలి. ఆశ్రమ నివాసం కొనసాగిస్తానని, దారిద్ర్యాన్ని స్వీకరిస్తానని, విశ్వాసాన్ని కలిగివుంటానని ఈ మూడు ప్రమాణాలను ప్రతి ఒక్కరు తీసుకొనాలి. బౌద్ధమత మూల ప్రధాన లక్షణాలైన బుద్ధ, సంఘ, ధర్మాలతో ఒకటవుతారు. బుద్ధుడు జీవించివున్న కాలంలోనే అతడి మతం రాజరికపు



BRAOU

రాజ్యాలలో గణతంత్ర రాజ్యాలలో రెండు చోట్లా వ్యాప్తి చెందింది. ప్రధానంగా భారతదేశ ఈశాన్య భాగంలో ఉన్న మగధ, కోసల, కౌశాంబి రాజ్యాలలో లిచ్ఛవి, శాక్య రాజ్యాలలో అది త్వరగా వ్యాపించింది. తరువాతి యుగాలలో మధ్యఆసియాకు పడమటి ఆసియాకు, శ్రీలంకకు, బర్మా, టిబెట్, చైనా, జపాన్‌వంటి దేశాలకు విస్తరించింది. జన్మనిచ్చిన భారతదేశంలో బౌద్ధమతం అదృశ్యమైనా, ఇరుగుపొరుగు దేశాల్లో అది ఈనాటికీ కొనసాగుతూ వచ్చింది. ప్రస్తుతానికి బౌద్ధమత పతనానికి గల కారణాలను చర్చించటం సాధ్యంకాదు. కాని ఒక్కటి మాత్రం తెలుసుకోవాలి. క్రమక్రమంగా తరువాతి యుగాలలో బౌద్ధమతం కూడా విగ్రహారాధనకు, కర్మకాండలకు దిగజారిపోయింది. సమాజపరంగా కూడా కుల విధానానికి పూర్తి వ్యతిరేకతను వ్యక్తీకరింపలేక పోయింది.

### 9.3.5 జైన బౌద్ధమతాల ప్రాముఖ్యత ప్రభావం

జైన, బౌద్ధమతాలకుఆధారభూతాలైన సూత్రాలు, భావనలు, వాటి ప్రాముఖ్యత, ప్రభావాలను గూర్చి మనం ఇప్పుడు పరిగణిద్దాం. బ్రాహ్మణ సూత్రాలైన పశుబలి మొదలైన వాటిని ఖండిస్తూ, అసమ్మతిని తెలియబరచడం దృష్ట్యా మాత్రమే వాటి ప్రాధాన్యతను గూర్చి ప్రశంసించడం పొరపాటవుతోంది. విజ్ఞానానికి మౌలికమైనదిగా ప్రమాణ గ్రంథంగా, వేదాన్ని తిరస్కరించడం అనేది మొట్టమొదటి సారిగా భారతదేశంలో జరిగింది. దానివలన శాస్త్రీయ బ్రాహ్మణులు అధిపత్యానికి ముప్పు సంభవించిందనే విషయం నిర్వివాదాంశమే. అయినప్పటికీ, ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమిటంటే జైన, బౌద్ధమతాలు రెండూ తమ దృష్టిని ప్రధానంగా సమాజం వైపుకు మరలించారన్నది. క్రీ.పూ. 6వ శతాబ్దంలో జరిగిన చారిత్రిక మార్పులను, ఈ మతోద్యమాలు ఏ దృక్పథంతో స్వీకరించాయి అనే విషయం తెలుసుకొనడానికి, వారిద్దరు చేసిన సామాజికపరమైన ప్రకటనలను చూసి చెప్పవచ్చును. మరొక రకంగా చెప్పాలంటే, ఈ రెండు సిద్ధాంతాల స్థాపకులు తమ తమ చారిత్రిక ఉనికికి సంబంధించినంతవరకు అన్ని ప్రశ్నలకు జవాబులు సూచించారు. ఇనుముయొక్క సాంకేతిక విజ్ఞాన ప్రవేశంతో ఏర్పడిన నాగలి, దాని వలన విస్తరించిన వ్యవసాయం, తత్ఫలితంగా తలెత్తిన పట్టణ నాగరికత, దానికెదురైన అత్యవసర పరిస్థితులకు సమాధానంగా జైన, బౌద్ధమతాలు వెలసినాయనేది అందరూ అంగీకరించిన విషయం. ఈ రకమైన సాంకేతిక మార్పులవలన, ఎంతో ప్రముఖమైన రాజకీయ మార్పులు చొచ్చుకొని వచ్చాయి. సమిష్టిజీవన విధానాన్ని విచ్ఛిన్నం చేసి, సామ్రాజ్యాల స్థాపనకు దారులు తీసినాయి. సరికొత్తగా ఏర్పడిన సాంఘిక-ఆర్థిక పద్ధతి, దాని విభిన్న సమస్యలు, రాజకీయ పద్ధతులు - ఇవన్నీ సమకాలీన, సామాజిక సంబంధాలను కల్లోలితం చేశాయి. ఇలా మారుతున్న పరిస్థితులలో తమలో తాము పరాయివారైనట్లుగా, పదవీచ్యుతులైనట్లుగా భావించుకొన్నారు. ముఖ్యంగా బుద్ధుడు, మహావీరుడు, బుద్ధత్వం, కైవల్యం సాధించిన తరువాత, తమతమ మతాలను బోధించటానికి లెక్కలేనన్ని గ్రామాలు, పట్టణాలగుండా ప్రయాణం చేశారు. కొత్త ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఏర్పడిన దురాచారాలను బహిష్కరించవలసిందిగా ప్రజలకు వీరు విన్నవించుకొన్నారు. బౌద్ధ సంఘాలలో, జైన మతాలలో చేరిన వారి సంఖ్య అల్పమే అయినా, వారి బోధనల ద్వారా వివరించిన సాంఘిక ప్రబోధం చెరగని ముద్రలను వేశాయి. అంతులేని ధనసంపదకు నిలయంగా వెలసిన ఈ యుగంలో ప్రధానంగా నగరాలు ద్రవ్యోత్పత్తి కేంద్రాలుగా మారిన కాలంలో, వాటివలన ఏర్పడబోయే అతిపేద, అతి భాగ్యంవంటి, సాంఘిక అసమానతలలాంటి దుష్ఫలితాలను దృష్టిలో ఉంచుకొని బుద్ధుడు, మహావీరుడు కూడా ధనార్జనకు వ్యతిరేకంగా తమ తమ ప్రబోధాలను చేశారు. ద్వేషానికి, క్రూరత్వానికి, హింసకు, పేదరికమే ప్రధాన కారణమని, కాబట్టి దానిని నిర్మూలించే ప్రయత్నం చేయమని బుద్ధుడు పదే పదే సలహాలనిచ్చాడు. పేదవారు సన్యాసులకు భిక్షవేసినట్లైతే, మరో ప్రపంచంలో వారు గొప్పవారుగా జన్మిస్తారని బుద్ధుడు కూడా బోధించాడు. లైంగిక అలవాట్లలో ఆహార, ఆహార్య విషయాలలో పరిమితులను విధించుకొని, మితంగా వ్యవహరించమని, ఖండితమైన సూచనలను సన్యాసులకిచ్చాడు. ఈ చర్యలన్నీ కూడా క్రీ.పూ. 6వ, 5వ శతాబ్దాలలో కొనసాగుతున్న భోగభూయిష్టమైన జీవన విధానాన్ని నిరోధించటానికి, ప్రతిఘటించటానికి చేసినటువంటివి. కరుడుకట్టిన సాంఘిక తరగతులు, కొట్టవచ్చేటట్లు కన్పించే ఆర్థిక వ్యత్యాసాలు లేకుండా సర్వమానవ సౌభ్రాతృత్వపు భావనతో వెలుగొందిన సమిష్టి జీవన విధానాన్ని, తిరిగి రాజులకు వినిపించేటట్లుగా చెబుతున్నాడా అన్నట్లు సన్యాసులకు బుద్ధుడు నిర్దేశించిన ప్రవర్తనా నియమావళిలో మనకు స్పష్టంగా ప్రతిబింబిస్తుంది.

పైన చెప్పిన బౌద్ధ భావ వైఖరి, సమాజానికి ఏకమొత్తంగా వర్తించదు. కాబట్టి, జైన, బౌద్ధమత సూత్రాలను చూస్తే క్రీ.పూ. 6వ శతాబ్దపు కొత్త ఆర్థిక జీవన విధానం వలన ఏర్పడిన సాంఘిక, ఆర్థిక మార్పులను పటిష్ఠం చేయాలనే ధ్యేయం ఉన్నట్లుగా కనపడుతుంది. సాంఘిక జీవితంలోని వాస్తవిక సమస్యలకు పరిష్కారంగా, మధ్యే మార్గాన్ని బుద్ధుడు ప్రత్యేకంగా ప్రబోధించాడు. ఈ మార్గంలో అతి అన్నది ఎందునా ఉండదు. ఉదాహరణకు, అహింసనే తీసుకుందాం. నాగలి వ్యవసాయం బాగా వాడుకలోనికి రావడంతో, పశుసంపద

ఈ వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థ, వారు జీవించడానికి కావలసినంత సంతరించి పెట్టింది. రాజకీయ, మత అధికారులు, అంటే రాజులు, పురోహితుల పోషణకు కొంత ఆదాయాన్ని తెచ్చించే వారు.

### 8.3.4 సాంఘిక పరిస్థితులు

మొత్తానికి స్థిరవాస జీవితావిర్భావం, మలివేద యుగంలో సాంఘికవర్గ విభేదాల పెరుగుదలకు దారి తీసింది. చాతుర్వర్ణ వ్యవస్థ ప్రాతిపదికగా, సమాజ విభజన, పూర్వం కంటే ఎక్కువ బలపడింది. బ్రాహ్మణులు సాంఘిక హోదానేకాక, సామాజికమైన హక్కులను కూడా పొందటం జరిగింది. యజ్ఞయాగాది, క్రతువుల ఆచరణవల్ల వచ్చిన ప్రాముఖ్యత కారణంగా, మతపరమైన శక్తిగాక, ఆర్థికపరమైన లాభాలు కూడా వారికి చేకూరాయి. ఉత్సవాలలో, పట్టాభిషేకంలాంటి కార్యక్రమాల్లో వారు ప్రధానస్థానం వహించారు. రెండో వర్ణమైన క్షత్రియులతో కలిసిమెలిసి బ్రాహ్మణులు పనిచేసేవారు. ఈ క్షత్రియులు ముఖ్యంగా యోధులు. వీరు ప్రజా రక్షణ కార్యాన్ని నిర్వహించేవారు. వీరిలో నుండే రాజు ఎన్నుకోబడేవాడు. కొన్నిసార్లు, అనేక రాజకీయపరమైన విషయాల్లో బ్రాహ్మణులకు, క్షత్రియులకు విభేదాలు వచ్చేవి. వైశ్యులు మూడవ వర్ణం. వీరు వర్తక వాణిజ్యాలు నిర్వహించే మామూలు ప్రజలు. వ్యవసాయం, పశుపోషణ వీరి ముఖ్యవృత్తి. వీరు క్షత్రియులకు కప్పం చెల్లించేవారు. పైమూడు వర్ణాలవారికి, యజ్ఞోపవీత ధారణార్హత ఉండేది. వారిని ద్విజులు అనేవారు. వారు వైదిక యజ్ఞ యాగాదులను కూడా నిర్వహించేవారు. వేద మంత్రోచ్ఛరణ చేసేవారు. నాలుగవ వర్ణమైన శూద్రులు యజ్ఞోపవీతధారణ కనర్హులు. అనేక ఇతర నిర్బంధాలు వారిపై ఉంచబడ్డాయి. కార్మిక తరగతులలో అధికభాగం వీరిదే. అయితే, అగ్రవర్ణాల వారిలో ఎవరూ అధిక సంఖ్యలో బానిసలను కలిగివుండే వారనడానికి సాక్ష్యమేమిలేదు. వారిని ఇంటి పనివారుగాను, వ్యావసాయిక కార్మికులుగాను ఉపయోగించుకొనేవారు.

ఒకసారి ఇండో-ఆర్యన్‌లు స్థిరవాస జీవనాన్ని ఆరంభించిన తర్వాత, సమాజంలో వర్ణవిభేదాలేర్పడిన తర్వాత, వివాహానికి సంబంధించిన నియమాలూ, కుల నియమాలూ దృఢమయ్యాయి. ధర్మసూత్రాలు, సమాజానికి సంబంధించిన నియమాలను నిర్వచించాయి. ఆ విధంగా వర్ణవిభేదాలకు బలాన్ని ప్రసాదించినది. ప్రత్యేక సదుపాయాల వలన బ్రాహ్మణ, క్షత్రియుల స్థాయి పెరిగింది. ఇండో-ఆర్యుల వలన చరిత్రలో మొట్టమొదటి సారిగా ఈ నియమాల రూపకల్పన జరిగింది కాబట్టి, సంచార జీవితం నుండి వచ్చిన మార్పులు, ఈ నియమాలలో ప్రతిఫలిస్తాయి. ఉదాహరణకు అగ్రవర్ణులు శూద్ర వనితలను వివాహమాడవచ్చు. కాని, తక్కువ వర్ణపు పురుషులు అగ్రవర్ణ స్త్రీలను వివాహమాడుట కనుమతి లేకుండెను. గోత్ర వ్యవస్థ ఈ కాలంలోనే రూపొందింది. పితృస్వామ్య కుటుంబ వ్యవస్థ కొనసాగింది. పుత్రిక కంటే పుత్రుని స్థాయి పెరిగింది. అంతే, పుత్రికలు దుఃఖ కారణంగా పరిగణింపబడటం వలన, పుత్ర సంతానాన్నే ఎక్కువగా వాంఛించే వాళ్లు. రాజులు ఎక్కువ మంది స్త్రీలను వివాహమాడవచ్చు. బహుభర్తృకత ఇంకా తెలియదు. ఈ యుగంలో స్త్రీల ప్రవర్తన గురించిన నిబంధనలు పెరిగాయి. బహుశా, స్త్రీలింకా ఆలస్యంగానే వివాహమాడుతూ ఉండవచ్చు. గ్రంథాల్లో విద్యావతులైన స్త్రీలు, తమ గురువులతో చర్చల్లో పాల్గొనడం కనిపిస్తుండటంవల్ల, ఆ విధంగా భావించే అవకాశం ఉంది. దీనికి ప్రఖ్యాతమైన ఉదాహరణ గార్గి. ఆమె, తన నిశితమైన ప్రశ్నలతో యాజ్ఞవల్క్యుని చికాకు పెట్టింది. కొంత మంది రాణులు పట్టాభిషేకోత్సవాలలో పాల్గొనేవారు. ఏమైనప్పటికీ మొత్తం మీద ఆకాలపు సమాజంలో స్త్రీల స్థానం పురుషులకు లోబడి ఉన్నట్లుగా భావించబడ్డది.

### 8.3.5 రాజకీయ వ్యవస్థ

ఇనుప సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టుటవలన వచ్చిన ఆర్థిక భౌతికాభివృద్ధివలన మలివేదకాలంలో కలిగిన రాజకీయ మార్పులను స్పష్టంగా చూడనగును. ముఖ్యమైన మార్పు రాజరిక వ్యవస్థ తెగలక్షణాన్ని (Tribal feature) పూర్తిగా విసర్జించడం. రాజు అధికారం వృద్ధిపొందగా, సభల అధికారం క్షీణించింది. వాటిలో విధాత అనేదొకటి పూర్తిగా అంతరించిపోయింది. మిగతావి కొనసాగినా, వాటి ప్రభావం విశేషంగా తగ్గింది. స్త్రీలు వాటిలో పాల్గొనడం నిషేధింపబడింది. ప్రభువులు, బ్రాహ్మణులు వాటిపై ఆధిక్యత వహించదొడగారు. ఇంకొక పెద్ద మార్పు, సీమిత (Territorial) రాజ్యాలేర్పడడం. అంటే, తెగల అధికారం బలహీనమైందని, ప్రజలభక్తి రాష్ట్ర (ప్రాంత), పరమైందని అర్థం. అధర్వణవేదంలాంటి గ్రంథాల్లో ఈ విషయం స్పష్టమౌతుంది. ఆ గ్రంథాలు, రాజరికం యొక్క సీమిత లక్షణాలు. దేశంలోని భిన్నభాగాలలోగల భిన్న ప్రభుత్వ విధానాలను వర్ణిస్తాయి. తెగలపేరు మీదుగా రాజ్యాలకు పేరుపెట్టడం జరిగింది. పైనుదహరించిన ఈ రెండు మార్పులూ సంపూర్ణ రాజకీయ వ్యవస్థ లక్షణాన్ని నిర్ణయించాయి.

Dr. BRAOU
LIBRARY
Ass. No: T-3462
Class No:

పాలనా వ్యవస్థలో, రాజుకు ప్రాధాన్యం కలదు. ఆయన నిర్వర్తించాల్సిన విధులెన్నో ఉన్నాయి. సైనిక నాయకత్వంతోపాటు ప్రజలను రక్షించడం, వారి సంక్షేమం కొరకు పాటుపడటం రాజు బాధ్యతలే. పురోహితవర్గ సహకారంతో రాజు అధికారం బలపడింది. రాజులు యజ్ఞాలను చేసేవారు రాజు అత్యంతాధికారాన్ని పొందడానికి, రాజసూయ యాగాన్ని, ప్రాదేశిక సార్వభౌమాధికారాన్ని సూచించడానికి అశ్వమేధాన్ని నిర్వహించేవారు. వాజపేయం, తన దాయాదులమీద ఆధిక్యతను సంపాదించే రథాలపోటీ. ఈ క్రతువులన్నిటి ముఖ్యోద్దేశం రాజు అధికారాన్ని, గౌరవాన్ని పెంచడమే. రాజు వసూలుచేసే పన్నులవల్ల ఆయన వాస్తవ అధికారం బలపరచబడింది. ఒక గ్రంథంలో రాజును 'విషానత్త' (ప్రజలను భక్షించేవాడు) అని వర్ణించారు. పన్నులేకాక, రకరకాల కప్పాలు, కానుకలు కూడా సమర్పించబడేవి. అధికార యంత్రాంగపు ప్రథమదశ ఈ కాలంలోనే కనిపిస్తుంది. వీరు, రాజుయొక్క విధ్యుక్త ధర్మ నిర్వహణలో తోడ్పడేవారని తెలుస్తుంది. ద్వాదశరత్నిన్‌ల గురించి మనం వింటాం. బహుశా, వీరు పురోహితుడు, సైన్యాధిపతి, పట్టమహిషిలాంటి పెద్ద అధికారులై ఉంటారు. 'సంగ్రాహిత్రి' అనే అధికారి, బహుశా పన్నులు వసూలు చేసేవాడు. ఈ విధంగా, రాజు తనచుట్టూ ఒక ప్రత్యేకమైన మద్దతుదార్ల తరగతిని సృజించుకొని, రాజ్యంలో తన గౌరవాన్ని పెంచుకున్నాడు. బహుశా, స్థానిక పరిపాలనను గ్రామసభలే నిర్వహించేవి. వీరిలో, తెగల పెద్దలుకొంత రాజకీయాధికారం కలిగి ఉండేవారు. మలివేద కాలంలో క్షత్రియులైన రాజులు, బ్రాహ్మణులైన పురోహితులు రాజ్యపాలనా యంత్రాంగాన్ని హస్తగతం చేసుకున్నారనీ, సమాజాన్ని కూడా నియతం చేసే వారని స్పష్టమౌతుంది.

### 8.3.6 మతభావాలు

మతరంగంలో ఈయుగ ముఖ్యలక్షణం, యజ్ఞయాగాదులను నిర్వహించటం. వీటి ననుసరించి పలుకర్మకాండ, మంత్రాలు ప్రబలాయి. బ్రాహ్మణాలు ముఖ్యంగా, యజ్ఞయాగాదులెట్లా నిర్వహించాలో తెలిపే గ్రంథాలు. ఇవి నిర్వహించడానికి, వీటికి సంబంధించిన ప్రత్యేక జ్ఞానమవసరం. పురోహిత వర్గానికే అట్లాంటి జ్ఞానముండేది. గోవులు, ఇతర జంతువులు అధిక సంఖ్యలో ముఖ్యంగా రాజు నిర్వహించే యజ్ఞాలలో వధింపబడేవి. అటు తర్వాత, ఋగ్వేద దేవతల ఆరాధన, ప్రత్యేకంగా ఇంద్రుడు, అగ్ని ఆరాధన తగ్గుముఖం పట్టింది. ఆపైన, ఋగ్వేద కాలంలోని చిన్న దేవతల ఆరాధన ప్రబలమైంది. ఉదాహరణకు సృష్టికర్త అయిన ప్రజాపతి, పశుపతి అయిన రుద్రుడు, రక్షకుడైన విష్ణువు ప్రముఖులయ్యారు. సమాజంలోని నాలుగు వర్ణాల వారు, సామాజికవిభజన ఎక్కువ దృఢమవటంతో తమ తమ ప్రత్యేక దేవతల్ని ఆరాధించడం మొదలు పెట్టారు. ఉదాహరణకు, పశురక్షకుడైన పూషన్ శూద్రదేవతయ్యాడు. ఋగ్వేదకాలపు దశలో జనులు ఏ భౌతిక కారణాల దృష్ట్యా దేవతల నారాధించారో అవే అవసరాలకు ఇప్పటి ప్రజలు కూడా దేవతలను ఆరాధించినా వారి ఆరాధనా పద్ధతుల్లో చాలా మార్పులొచ్చాయి. మంత్రోచ్చారణ, ప్రార్థనలు సాగినప్పటికీ, యజ్ఞయాగాదులు ప్రముఖ ఆరాధనా పద్ధతి కావడం వలన బ్రాహ్మణులు ఆధిక్యతను సంతరించుకొన్నారు. ఈ క్రతువులవల్ల, వారు ఎక్కువ లాభం, అధికారాన్ని పొందారు. మలివేద యుగపు చివరి కాలంలో కర్మ, పునర్జన్మ సిద్ధాంతాలు ఉపనిషత్తుల్లో తలెత్తాయి. బ్రాహ్మణాధిక్యతకు, కర్మకాండకు, యజ్ఞాలకు వ్యతిరేకంగా వచ్చిన సిద్ధాంతాలివి. ఉపనిషత్తులు దార్శనిక శాస్త్రాలు. అవి కర్మకాండను, యజ్ఞయాగాలను నిరసిస్తూ, సమ్యక్ విశ్వాసాన్ని, జ్ఞానాన్ని ప్రబోధించాయి. ఆత్మజ్ఞాన ప్రాముఖ్యం పెరిగింది. సన్యాసులు కాగోరేవారు సమాజాన్ని వదిలిపెట్టాల్సి. లేదా, జీవిత చరమ దశలో సన్యాసత్వాన్ని స్వీకరించే వారు. ఆర్యుని వ్యక్తిగత జీవితాన్ని నాలుగు భాగాలుగా ధర్మసూత్రాలు వర్గీకరించాయి. మొదటిది, బ్రహ్మచర్యాశ్రమం (విద్యార్థి జీవితం), రెండవది గృహస్థాశ్రమం, మూడవదైన వానప్రస్థాశ్రమంలో వ్యక్తి సమాజం నుండి దూరంగా తొలగిపోతారు. నాలుగవదైన సన్యాసాశ్రమంలో కుటుంబాన్ని కూడా త్యజిస్తారు. శూద్రులకు ఈ నాలుగు ఆశ్రమాలతో ప్రసక్తి లేదు.

పైపుటలలో ఋగ్వేద కాలంలనూ, మలివేదకాలంలోనూ, ఆర్యుల జీవితపు వాస్తవిక సంపూర్ణ చిత్రణను ఇచ్చాం. వేదకాలంలో వ్యక్తి జీవితం ఆటంకరహితంగా, సుఖంగా గడిచేదని అనుకుంటారు. అయితే, పురావస్తు శాస్త్రంవల్ల లభ్యమైన వస్తువుల సాక్ష్యంతో, వాఙ్మయాధారాల పునర్వ్యాఖ్యానాలతో, శతాబ్దాల గతచరిత్రను, పునర్నిర్మించగలిగాం. గ్రంథాల కాలనిర్ణయం, రాజకీయ సంఘటనల కాలనిర్ణయం, ఖచ్చితంగా చేయలేనప్పటికీ, స్థూలంగా సామాజిక, ఆర్థిక జీవితాన్ని, వ్యవస్థలను, స్పష్టంగా చిత్రీకరించటం జరిగింది. మొట్టమొదటసారిగా, భారతదేశపు తొలిమత, సాంస్కృతిక బాషా విషయాలపై స్పష్టమైన ఆధారాలతో, నిరూపించగలిగే మాటలతో చెప్పగలిగాం. ఇలా ఆర్యజీవిత విధానం తరువాతి శతాబ్దిలో ఆధిక్యతను సంతరించుకున్నప్పటికీ, ఆర్యులకు పూర్వం లేక అనార్యుల భావాలు, వ్యవస్థలు, ఆర్య సంస్కృతిని మార్చాయనీ ఆవిధంగ వైదికమత విలువలను నిరంతరం పునరాలోచించుకొనే అవకాశాన్ని కలిగించాయని చెప్పవచ్చు.

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

1) మలి వేదకాలంలో భారతదేశంలో ఆర్యుల జీవన కేంద్రప్రాంత మేది ? ____________

2) తొలి వేదకాలానికి, మలివేదకాలానికి ముఖ్యమయిన భేదమేమి ?

3) వేదకాలంలో, వైదిక విజ్ఞానానికి ప్రసిద్ధిచెందిన ఒక మహిళ పేరు రాయండి. ____________

4) మలివేదకాలంలో రాజులు చేసిన రెండు యజ్ఞముల పేర్లు రాయండి.

   a) ________

   b) ________

5) మలివేదకాలంలో ఎక్కువగా పూజింపబడిన ముగ్గురు దేవతల పేర్లు రాయండి

   a) ________

   b) ________

   c) ________

## 8.4. సంగ్రహంగా

1) **క్రీ.పూ. 155 నుండి 1000 వరకు తొలి వేదకాలం. క్రీ.పూ. 1000 నుండి 600 వరకు మలి వేదకాలం.**

2) తొలివేదకాలంలో ఆర్యులు సప్తసింధు ప్రాంతానికి - అంటే, ప్రస్తుతపు తూర్పు అఫ్ఘనిస్తాన్, పంజాబు, ఉత్తర ప్రదేశ్ లోని పశ్చిమ ప్రాంతాలకు, పరిమితమయినారు.

3) వేదకాలంలో గోవుముఖ్యమయిన సంపద. ఆనాటి ఆర్థిక వ్యవస్థ, ఎక్కువగా పశుపోషణ మీద ఆధారపడింది. అయితే వ్యవసాయం గురించి కూడా వాళ్ళకు తెలుసు.

4) తొలి వేదకాలంలో రాజకీయ వ్యవస్థ ఆనాటి తెగలపై ఆధారపడింది. రాజన్ రాజకీయ అధిపతి. సభ, సమితి రాజుకు సహాయపడినాయి.

5) తొలివేదకాలంలో వర్ణవ్యవస్థ తొలిదశలో వుండింది. ఆరోజుల్లో కఠినమైన వర్ణనియమాలు లేవు.

6) వేదకాలం నాటి ప్రజలు, మగదేవతలైన ఇంద్ర, వరుణ, రుద్రులను పూజించారు.

7) మలివేదకాలంలో గంగానదీలోయలోకి ఆర్యులు విస్తరించారు.

8) తొలివేదకాలానికి, మలివేదకాలానికి ముఖ్యమయిన భేదం, మలివేదకాలంలో ఇనుము ఉపయోగించారు.

9) మలివేదకాలానికి ఆర్థిక వ్యవస్థ వ్యవసాయ ప్రాధాన్యమయి, ప్రజలు స్థిరనివాసులయినారు.

10) మలివేదకాలంలో వర్ణవ్యవస్థ నియమాలు కఠినమయినాయి.

11) మలివేదకాలంలో రాజు అధికారాలు ఎక్కువయినాయి.

12) మలివేదకాలంలో మతపరమైన బలి ఎక్కువయింది. ఆకాలంలో ఇంద్ర, వరుణులకంటే, విష్ణు, రుద్రలకు ప్రాముఖ్యత పెరిగింది.

BRAOU

## 8.5. మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

I 1) దాస్యులు

2) గోవు.

3) a) పురోహిత్

b) సేనాని.

c) గ్రామణి

4) a) ఇంద్రుడు

b) వరుణుడు

II 1) గంగానది లోయ.

2) మలివేదకాలంలో ఇనుము ఉపయోగం.

3) గార్గి

4) a) అశ్వమేధ

b) రాజసూయ

5) a) ప్రజాపతి.

b) రుద్ర

c) విష్ణు.

## 8.6. పరీక్ష నమూనా ప్రశ్నలు

I క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. తొలి ఆర్యుల కాలంనాటి రాజకీయ వ్యవస్థను పేర్కొనండి.
2. మలివేద ఆర్యుల కాలంనాటి ఆర్థిక వ్యవస్థలో వచ్చిన ముఖ్య మార్పుల నుదహరించుము.
3. మలివేద ఆర్యుల కాలంలో సాంఘిక వ్యవస్థలో కలిగిన పరిణామాన్ని వర్ణించండి.
4. మలివేద ఆర్యుల కాలంలో రాజకీయ వ్యవస్థలో వచ్చిన ముఖ్య పరిణామాలేవి?
5. మలివేద ఆర్యుల కాలంలో మతవ్యవస్థలో కలిగిన ముఖ్య మార్పులను సూచించుము.

II ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయుము.

1. ఋగ్వేదంలో వర్ణించబడిన తొలి ఆర్యుల ఆర్థిక వ్యవస్థా లక్షణాలను తెలుపండి.
2. తొలిఆర్యుల కాలంలోని సాంఘిక వ్యవస్థను సూచించండి.
3. ఋగ్వేద కాలంలో నెలకొనిన ఆర్యుల మత నమ్మకాలను గురించి క్లుప్తంగా రాయుము.
4. మలివేద ఆర్యుల లౌకిక జీవితం గురించి పురావస్తు సంస్కృతులు చెబుతున్నదేమిటి?
5. మలివేద ఆర్యుల కాలంలో కులవిధానం ఎందుకు కఠినమైందో కారణాలు రాయండి.
6. ఉపనిషత్తుల వేదాంత తత్వ ముఖ్య లక్షణాలను పేర్కొనండి.

BRAOU

## 8.7. ఉపయుక్త గ్రంథాలు


1. Basham A.L. : *The wonder that was India,*
2. Jha D.N. : *Ancient India- An Introductory outline.*
3. Kosambi D.D. : *The Culture and Civilization of Ancient India - A Historical outline.*
4. Majumdar R.C. (ed) : *The Vedic Age, Bharatiya Vidya Bhavan Series, Vol. I.*
5. Majumdar, R.C. Raychaudhari H.C.& Datta K : *An Advanced History of India.*
6. Nilakanta Sastry K.A. : *History of India, Vol. I.*
7. Romila Thapar : *History of India Vol. I*
8. Sathianatha Aiyar R. : *History of India, Vol. I.*
9. Sharma R.S. : *Aspects of Political Ideas and Institutions in Ancient India.*
10. Sir. Leonard Wooley (ed) : *History of Mankind Series, UNESCO, Vol. I.*
11. వారణాశి యశోదాదేవి & బి.యస్.యల్.హనుమంతరావు : భారతీయ చరిత్ర -సంస్కృతి, ప్రథమభాగం, తెలుగు అకాడమి ప్రచురణ.


— అలోకా పరాషర్ సేన్

BRAOU

# భాగం - 9 జైన, బౌద్ధమతాలు.

విషయక్రమం

9.0 లక్ష్యాలు.

9.1 పరిచయం.

9.2 క్రీ.పూ. 6వ శతాబ్దంలో పరిస్థితులు

9.2.1 నూతన భౌతిక పరిస్థితులు, వాటి ప్రభావం.

9.2.2 సాంఘిక పరిస్థితులు.

9.2.3 మతరంగములో మార్పులు.

9.3 కొత్త మతాలు ఏర్పడుట.

9.3.1 జైనమతం - వర్ధమాన మహావీరుడు - జీవితం, బోధనలు.

9.3.2 జైన సంఘం, జైనమతవ్యాప్తి.

9.3.3 బౌద్ధమతం - గౌతమ బుద్ధుడు - జీవితం, బోధనలు.

9.3.4 సామాన్య ప్రజలకు బౌద్ధమత ఆకర్షణ.

9.3.5 జైన, బౌద్ధమతాల ప్రాముఖ్యత, ప్రభావం.

9.4 సంగ్రహంగా.

9.5 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు.

9.6 పరీక్ష నమూనా ప్రశ్నలు.

9.7 ఉపయుక్త గ్రంథాలు.

BRAOU

## 9.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) క్రీ.పూ. 6వ శతాబ్దములో ఏర్పడిన ఆర్థిక, సాంఘిక, మత పరిస్థితులు.

2)వర్ధమాన మహావీరుని జీవితం, బోధనలు.

3) గౌతమ బుద్ధుని జీవితం, బోధనలు.

4) జైన, బౌద్ధమతాల ప్రాముఖ్యత, ప్రభావం.

## 9.1 పరిచయం.

క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి ఇండో-ఆర్యులు గంగా మైదానంలోని తూర్పు ప్రాంతానికి వలస వెళ్లారు. ఈ కాలంలోనే ఉత్తరప్రదేశ్ తూర్పు ప్రాంతంలోని మైదానాలలో, బీహార్ ప్రాంతంలో రాచరిక సామ్రాజ్యాలకు సుస్థిరస్థాపన జరిగింది. అదే సమయంలో అధిక స్థాయిలో జరిగిన ఇనుము వాడకం, ఆ ప్రాంతపు ఆర్థిక జీవనాన్ని పూర్తిగా మార్చివేసింది. ఈ రకమైన మౌలిక మార్పులు జరుగుతున్న సమయంలోనే బౌద్ధ, జైనమతాలు అవతరించాయి. అందుచేత, కేవలం జైన, బౌద్ధమతాల మతభావాలను, నమ్మకాలను, తత్వశాస్త్రాలను అర్థం చేసుకొన్నంత మాత్రాన మన బాధ్యత తీరదు. ప్రధానంగా నిరసనను వ్యక్తపరుస్తూ, తలెత్తిన ఈ రెండు మతాలు

## 8.7. ఉపయుక్త గ్రంథాలు


1. Basham A.L. : *The wonder that was India,*
2. Jha D.N. : *Ancient India- An Introductory outline.*
3. Kosambi D.D. : *The Culture and Civilization of Ancient India - A Historical outline.*
4. Majumdar R.C. (ed) : *The Vedic Age, Bharatiya Vidya Bhavan Series, Vol. I.*
5. Majumdar, R.C. Raychaudhari H.C.& Datta K : *An Advanced History of India.*
6. Nilakanta Sastry K.A. : *History of India, Vol. I.*
7. Romila Thapar : *History of India Vol. I*
8. Sathianatha Aiyar R. : *History of India, Vol. I.*
9. Sharma R.S. : *Aspects of Political Ideas and Institutions in Ancient India.*
10. Sir. Leonard Wooley (ed) : *History of Mankind Series, UNESCO, Vol. I.*
11. వారణాశి యశోదాదేవి & బి.యస్.యల్.హనుమంతరావు : భారతీయ చరిత్ర - సంస్కృతి, ప్రథమభాగం, తెలుగు అకాడమి ప్రచురణ.


– అలోకా పరాశర్ సేన్

BRAOU

# భాగం - 9 జైన, బౌద్ధమతాలు.

విషయక్రమం

9.0 లక్ష్యాలు.

9.1 పరిచయం.

9.2 క్రీ.పూ. 6వ శతాబ్దంలో పరిస్థితులు

9.2.1 నూతన భౌతిక పరిస్థితులు, వాటి ప్రభావం.

9.2.2 సాంఘిక పరిస్థితులు.

9.2.3 మతరంగములో మార్పులు.

9.3 కొత్త మతాలు ఏర్పడుట.

9.3.1 జైనమతం - వర్ధమాన మహావీరుడు - జీవితం, బోధనలు.

9.3.2 జైన సంఘం, జైనమతవ్యాప్తి.

9.3.3 బౌద్ధమతం - గౌతమ బుద్ధుడు - జీవితం, బోధనలు.

9.3.4 సామాన్య ప్రజలకు బౌద్ధమత ఆకర్షణ.

9.3.5 జైన, బౌద్ధమతాల ప్రాముఖ్యత, ప్రభావం.

9.4 సంగ్రహంగా.

9.5 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు.

9.6 పరీక్ష నమూనా ప్రశ్నలు.

9.7 ఉపయుక్త గ్రంథాలు.

BRAOU

## 9.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) క్రీ.పూ. 6వ శతాబ్దములో ఏర్పడిన ఆర్థిక, సాంఘిక, మత పరిస్థితులు.

2)వర్ధమాన మహావీరుని జీవితం, బోధనలు.

3) గౌతమ బుద్ధుని జీవితం, బోధనలు.

4) జైన, బౌద్ధమతాల ప్రాముఖ్యత, ప్రభావం.

## 9.1 పరిచయం.

క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి ఇండో-ఆర్యులు గంగామైదానంలోని తూర్పు ప్రాంతానికి వలస వెళ్లారు. ఈ కాలంలోనే ఉత్తరప్రదేశ్ తూర్పు ప్రాంతంలోని మైదానాలలో, బీహార్ ప్రాంతంలో రాచరిక సామ్రాజ్యాలకు సుస్థిరస్థాపన జరిగింది. అదే సమయంలో అధిక స్థాయిలో జరిగిన ఇనుము వాడకం, ఆ ప్రాంతపు ఆర్థిక జీవనాన్ని పూర్తిగా మార్చివేసింది. ఈ రకమైన మౌలిక మార్పులు జరుగుతున్న సమయంలోనే బౌద్ధ, జైనమతాలు అవతరించాయి. అందుచేత, కేవలం జైన, బౌద్ధమతాల మతభావాలను, నమ్మకాలను, తత్వశాస్త్రాలను అర్థం చేసుకొన్నంత మాత్రాన మన బాధ్యత తీరదు. ప్రధానంగా నిరసనను వ్యక్తపరుస్తూ, తలెత్తిన ఈ రెండు మతాలు

ఇదిలా ఉండగా గ్రామీణ ప్రాంతంలో మార్పు మరొక రకంగా జరిగింది. ఇక్కడ సిరిసంపదలకు, వ్యవసాయ భూమి ప్రధాన ప్రమాణంగా ఏర్పడింది. అంటే, ఒక వ్యక్తి యొక్కగాని, సంఘం యొక్కగాని సిరిసంపదలను పేర్కొనటానికి, వారి వారి ఆధీనంలోవున్న భూమిని బట్టి నిర్ణయించడం జరిగింది. బౌద్ధ సాహిత్యంలో గహపతి అనే పేరుతో వ్యవహరించబడిన సమూహాలు (groups లేదా గుంపులు), వ్యవసాయ భూములలో ఎక్కువ భాగాన్ని తమ ఆధీనంలో ఉంచుకొనే వారు. వీరు ప్రధానంగా స్వంత యాజమాన్యం గల రైతులు. ధనవంతులైన గహపతులు బాగా విస్తరించడంచేత తొలినాటి గిరిజన భావాలైన, సోదరత్వం, సమానత్వం విచ్ఛిన్నమై, ఆర్థికపరమైన అనేక అసమానతలు తొంగిచూచాయి. అంతకు ముందునుండి కొనసాగుతూ వచ్చిన వైదిక విలువలతో క్రొత్తగా అభివృద్ధి చెందిన ఆర్థిక జీవన లక్షణాలు కలువలేకపోయాయి. పట్టణాలలో ఉండే వ్యాపారస్తులు, వర్తకుల ప్రధాన ఆధారం గ్రామీణ ప్రాంతంలో ఉండుటవలన సాంకేతిక ఆర్థిక రంగాలలో వచ్చిన మార్పులు అన్ని రకాల సామాజిక వర్గాలను ప్రభావమొనరించినాయి.

### 9.2.2 సాంఘిక పరిస్థితులు

'ధర్మసూత్రాల'ననుసరించి క్రీ.పూ. 6వ శతాబ్దంలో వ్యవస్థీకరించబడిన సమాజాన్ని చూచినచో 1) బ్రాహ్మణులు, 2) క్షత్రియులు, 3) వైశ్యులు, 4) శూద్రులు అను నాలుగు వర్ణాలు కనబడుతాయి. వీనినే చాతుర్వర్ణాలన్నారు. వర్ణం అనేది పుట్టుకనుబట్టి నిర్దేశిపబడింది. కాని, పై రెండు అగ్రవర్ణాల వారికి కొన్ని ప్రత్యేక హక్కులనిచ్చారు. కాబట్టి, వారు సమాజంలో ఉన్నత స్థానాన్ని పొందడమైంది. వర్ణం ఎంత ఉన్నతమైందో మనిషి అంత స్వచ్ఛమైన వాడుగా పరిగణింపబడ్డాడు. మలివేద కాలంలో ఏర్పడిన ఈ రకపు వర్ణపరమైన సమాజం ఎన్నో ఉద్రిక్తతలను రగిల్చింది. మతపరమైన వైదిక కర్మకాండలలో బ్రాహ్మణులు వహించిన అధిపత్యానికి వైశ్యులు, దిగువ వర్ణాల వారు ఏ విధమైన ప్రతి చర్యలకు పూనుకొన్నదీ గుర్తించడం కష్టమైన విషయమే అయినా, క్షత్రియులు ఏ విధంగా ప్రతి చర్యకు పూనుకొన్నారో, అనాటి మతోద్యమాల నాయకులిద్దరినీ చూస్తే తెలుస్తుంది. వర్ధమాన మహావీరుడు, గౌతమ బుద్ధుడు ఇద్దరు కూడా క్షత్రియ తెగకు చెందినటువంటి వారే. మనం ముందు తెలుసుకోబోయే జైన, బౌద్ధమతాల సూత్రాలు, బ్రాహ్మణాలలో నిర్దేశింపబడినటువంటి యాగ, యజ్ఞ, క్రతు సహితమైన మతానికి వ్యతిరేకమైనటువంటివి. అంతేకాక, వారు బ్రాహ్మణుల అధికారాన్ని ప్రశ్నించారు. ఇది కాకుండా, క్రొత్తగా ప్రవేశపెట్టబడిన నూతన వ్యవసాయార్థిక వ్యవస్థ కారణంగా ఆవిర్భవించిన సాంఘిక తెగల మూలంగా సంప్రదాయబద్ధమైన సాంఘిక విభాగాలు నిర్దేశించబడిన విధంగా తమ తమ విధులను నిర్వహించలేకపోయాయి. మొదటగా, పట్టణ ప్రాంతాలలో నివసిస్తూ, అప్పుడప్పుడే పైకి వస్తున్న వర్తక తరగతుల వారు, పైపైకి ఎదగాలన్న తమ కోర్కెలను, ఆశలను, సంప్రదాయ వ్యవస్థలో పోగొట్టుకోవలసి వచ్చింది. మారుతూ వస్తున్న ఆర్థిక వ్యవస్థాక్రమంలో అటు పట్టణాలలో, ఇటు పల్లెలలో, రెండుచోట్ల కూడా ఎక్కువగా లాభపడినవారు వైశ్య తెగవారే అయినప్పటికీ, వైశ్యులు మూడవ వర్ణం వారుగానే ధృవీకరించబడినారు. ఈ మార్పులలో క్షత్రియులు కూడా లాభపడ్డారు. ఎందుచేతనంటే, వీరు భూమినే ఆధారంగా కలిగియుండటం చేతను, వ్యవసాయ ఫలసాయంలో అధిక దిగుబడిని, పన్నుల రూపంలో పొందడంవలన వారు తమ వర్ణంయొక్క స్థాయిని నిలుపుకొన్నారు. ఈ విధంగా క్షత్రియులు, బ్రాహ్మణుల యొక్క మితిమీరిన అధిపత్యాన్ని ప్రతిఘటించగా, వైశ్యులు మాత్రం తమ సాంఘిక స్థితిని మెరుగుపరచుకొనడానికి మార్గాన్ని వెదకడానికి పూనుకొన్నారు.

### 9.2.3 మతరంగంలో మార్పులు

ఈ మార్పులన్నీ అనగా వ్యవసాయాధార విస్తరణ, పట్టణాల పెరుగుదల, ధనవంతులు, బలవంతులైన భూస్వామ్యవర్గ అవతరణ, వృత్తి పనివారల సంఖ్యలో పెంపుదల మొదలైనవి మత, తాత్వికచింతనా రంగాలలో ఏర్పడిన మార్పులతో చాలా సన్నిహితంగా ముడివడి ఉన్నాయి. పరిమితవాదం (Determinism) నుండి, భౌతికవాదం (Materialism ) వరకు వ్యాప్తిచెందిన తాత్విక చింతనకు క్రీ.పూ. 6వ శతాబ్దం నిలయమైంది. 'ఉపనిషత్తుల' ననుసరించి వస్తున్న సంప్రదాయ సిద్ధాంతాలలో, అశాస్త్రీయమైన ఆలోచనా దృష్టి ఏర్పడింది. శాస్త్రకారులు కర్మకాండల ఎడల, బలుల ఎడల, అంతకు ముందున్న ప్రాముఖ్యతను తిరస్కరించారు. జైన, బౌద్ధ మతాల వ్యాప్తి గూర్చి తెలుసుకొనే ముందు ఆ కాలంనాటి సర్వసాధారణంగా ఆచరణలోనున్న నైతిక మతోద్యమాలను దృష్టిలో ఉంచుకోవాలి. గౌతమ బుద్ధుని వర్ధమాన మహావీరుని పేర్లు మనకు సుపరిచితాలే అయినా, వారాచరించిన సన్యాసత్వం, ఆనాడు బహుళ వ్యాప్తంలో ఉన్నటువంటి దృగ్విషయం. ఇది, భావగర్భితమైన ప్రతిభా విశేషం కలిగినటువంటిది. ఎందుచేతనంటే, మతపరమైన నిరసనను వెలిబుచ్చిన ఈ అన్ని ఉద్యమాలు ఏకగ్రీవంగా వేదాన్ని విజ్ఞానాధారంగా అంగీకరించడాన్ని తిరస్కరించాయి. ఈ విధంగా నూతన సాంఘిక, మత

అవతరించడానికి దారితీసిన, మౌలికమైన భౌతిక, సాంఘిక, ఆర్థిక పరిస్థితులను అవగాహన చేసుకోవడమే. ఈ పాఠం యొక్క ప్రధానాశయం. దీనివలన, ఈ పాఠం రెండో భాగాన్ని అర్థం చేసుకోవడం సులభమౌతుంది. ఎందుచేతనంటే క్రీ.పూ. 6వ శతాబ్దంలో భారతదేశపు ఈశాన్య ప్రాంతంలో మారుతున్న పరిస్థితులకనుగుణంగా తలెత్తిన జైన, బౌద్ధమతాలను అవి ఎంతో ఉన్నతంగా భావించి ఎంచిన ఆదర్శాలు అక్కడ విశదీకరించడం జరిగింది. మరొక విషయం కూడా ముఖ్యంగా తెలుసుకోవలసి ఉంది. అది ఏమంటే, జైన, బౌద్ధమతాలు ఆనాడు తలెత్తిన పెక్కు మతోద్యమాలలో భాగమేకాని, ప్రత్యేకంగా ఆ రెండు మాత్రమే ఏర్పడినటువంటివి కావు. వాస్తవానికి ఈ మత తెగలలో అనేకం వాటి తత్వబోధనలు, ఈశాన్య భారతలో నివసిస్తున్న పెక్కుమంది ప్రజలనుసరిస్తున్న మత సంప్రదాయాలు, కర్మకాండలననుసరించి రూపొందించినటువంటివే. అందుచేత, వాటికి వీరు రుణపడి ఉన్నారని అనడంలో అతిశయోక్తిలేదు. కాబట్టి, ఈ పాఠంలో జైన, బౌద్ధమతాల అవతరణ, వాటి బోధనలతోపాటు అన్ని మతోద్యమాలలో ఈ రెండు మత శాఖలే ఎందుకు విజయవంతమైనాయో కూడా వివరించడం జరిగింది.

## 9.2 క్రీ.పూ. 6వ శతాబ్దములో పరిస్థితులు

క్రీ.పూ. 600 మరియు క్రీ.శ. తొలి శతాబ్దాల మధ్యకాలంలో జైన, బౌద్ధ సంప్రదాయాలు గ్రంథరూపం దాల్చాయి. క్రీ.పూ. 6వ శతాబ్దం తర్వాత చాలాకాలానికి గ్రంథస్తం అయినప్పటికీ ఆ కాలపు సంఘటనలు, సంప్రదాయాలు భద్రంగా పదిలపరచబడినాయి. అందుచేత, 'బ్రాహ్మణాలతో' పోల్చిచూస్తే బౌద్ధ, జైన సాహిత్యం ఎక్కువ ప్రామాణికమైంది. 'త్రిపిటకాలు,' 'పంచనికాయములు,' 'జాతక కథలు' చాలినంత సమాచారాన్ని కలిగి ఉండటంతోబాటు ఆనాటి సాంఘిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితుల గురించి ఒక అభిప్రాయానికి రావడానికి ఉపకరిస్తాయి. జైన సంప్రదాయాలు, జైన సూత్రాలలో లభ్యమౌతున్నాయి. వీటిలో 'అకరనాగ,' 'సూత్రకృతాంగ' మొట్టమొదటివి. గంగాతీర ప్రాంతంలో జరిగిన పురావస్తు శాస్త్ర పరిశోధనలవలన ఈ ప్రాంతంలోనే ఇనుము లోహ సాంకేతిక విజ్ఞానం మొదటగా, ముఖ్యంగా వ్యాప్తిచెందినట్లు తెలుస్తోంది. ఇనుప లోహ తూర్పుదిశ వ్యాప్తి రమారమి క్రీ.పూ. 700 నుండి క్రీ.పూ. 300 వరకు గల మధ్యకాలంలో వెలసిన పురావస్తు సంస్కృతులలో ప్రతిబింబించింది. ఉత్తరప్రదేశ్ తూర్పు భాగం, బీహార్‌లలో ఇనుప లోహ సంస్కృతి విస్తృతంగా వ్యాపించింది. ఆ ప్రాంతంలో చిన్న పట్టణాలు, పెద్ద నగరాలు ఉన్నట్లు జైన, బౌద్ధసాహిత్యంవల్ల కూడా తెలిసింది. ఏ రకపు తెరమరుగున బౌద్ధ, జైన మతాలు తలెత్తినాయో స్పష్టంగా తెలుసుకోవడానికి పురావస్తు శాస్త్ర పరిశోధనలు, వాఙ్మయాధారాలు మనకు దోహదం చేస్తాయి.

### 9.2.1 నూతన భౌతిక పరిస్థితులు, వాటి ప్రభావం.

తూర్పు గంగాలోయ ప్రాంతంలో ఇనుపలోహ సాంకేతిక పరిజ్ఞానం వ్యాప్తిచెందడంచేత నూతన భౌతిక పరిస్థితులు వెలసినాయి. అంటే, సరిక్రొత్త వ్యవసాయ పనిముట్లు, పరికరాలు వాడకంలోనికిరావడం కాకుండా, ఆ పనిముట్లతో బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్ ప్రాంతాలలోని దట్టమైన అడవులను మైదానాలుగా మార్చడం జరిగింది. దీనితో, సారవంతమైన విస్తార భూములు వ్యవసాయానికి అనుకూలమైనాయి. ఈ విధంగా ఏర్పడిన నూతన వ్యవసాయ భూములు, అభివృద్ధి చెందిన వ్యవసాయ రీతుల వలన వ్యవసాయ వంగడాలకు సంబంధించిన విజ్ఞానం పెంపొందింది. తిరిగి ఈ మూడు కలసి, అనగా (1) వ్యవసాయానికనువైన భూమిలో పెరుగుదల, (2) అభివృద్ధి చెందిన సాంకేతిక నిపుణత, (3) వ్యవసాయానికి సంబంధించిన విజ్ఞానం, రైతులు ఎక్కువ ఫలసాయాన్ని పొందటానికుపకరించినాయి. భారతదేశ ఈశాన్య ప్రాంతంలో, వ్యాపారం, పట్టణాభివృద్ధి, క్రీ.పూ. 6వ శతాబ్దిలో గమనించదగిన లక్షణం. బౌద్ధ వాఙ్మయంలో ఇరవై పట్టణాల పేర్లను పేర్కొనడమేగాక పురావస్తు శాస్త్రం కూడా పెక్కు నగర కేంద్రాలు ఈ కాలంలో విరాజిల్లినట్లు తెలియజేస్తోంది. వ్యవసాయ రంగంలో పెరిగిన అధిక దిగుబడి, దానితోబాటు విస్తృతంగా వృద్ధి చెందిన వ్యాపారం, పట్టణ నాగరికత పెరుగుదలకు తోడ్పడినాయి. వర్తక, వాణిజ్యాలలోని పెరుగుదల, ద్రవ్య ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుటకు అనేక రకాల కళలు, వృత్తులభివృద్ధి చెందుటకు ప్రత్యక్ష ప్రభావం కలుగజేసింది. ఇది, వస్తూత్పత్తి రంగంలోని ప్రత్యేకీకరణను సూచిస్తుంది. ఎప్పుడైతే చేతిపనులలో ప్రత్యేకతలు ఏర్పడినాయో, ఆ వెంటనే వృత్తిపనుల వారు, చేతిపనులవారు ప్రత్యేకమైన సంఘాలనేర్పరచుకొన్నట్లు మనం వింటాం. ఈ విధంగా ఏర్పడిన సంఘాలలో చెక్కపనివారు, కమ్మరి మొదలగు వారికి చెందినవి పట్టణాలలో కేంద్రీకృతమైనాయి. ఈ సంఘాలు, అవి సంపాదించిన ధన విశేషంచేత సమాజంలో గౌరవాన్ని సంపాదించుకొన్నాయి. ఆ విధంగా, సరిక్రొత్త సాంఘిక తరగతి ఏర్పడింది.

భావాలను ప్రదర్శించడమే కాకుండా, తమ అసమ్మతిని వెలిబుచ్చటంలో వీరందరికీ ఒక బలమైన భూమిక ఉంది. దీనివలన ఏర్పడిన ఫలితాలు మతరంగంలోకంటే, సాంఘిక రంగంలో ఎక్కువగా కన్పడతాయి. వీనిలో కొన్నింటిని ఈ పాఠం చివరిలో చదువుదాం. ప్రస్తుతానికి ఏ సూత్రాల కారణంగా మతపరమైన అసమ్మతి ఉద్యమాలస్థాపన జరిగిందో వాటిని గూర్చి చర్చించుదాం.

## 9.3 కొత్త మతాలు ఏర్పడుట

బౌద్ధులు, జైనులతోబాటు అజీవికులు అన్న పేరుగల మరో మేధావి వర్గంకూడా క్రీ.పూ. 6వ శతాబ్దంలో భారతదేశ ఈశాన్య ప్రాంతంలో మతబోధనలు చేసింది. దీని ప్రధాన ప్రచారకుడు ముఖల్లి గోసల. ఇతడు నిబంధనలు లేని జీవితాన్ని గడిపాడు. అంటే, ఇతడు త్రాగుబోతుగా, దిగంబరిగా సంచరించేవాడు. ఇతడు ఒకరకమైన తీవ్రవాదాన్ని ప్రవచించినందున అతనికి జనాదరణ లభించలేదు. ఈ శాఖవారు జీవిత గమనం ముందే నిర్ణయింపబడింది అనే సిద్ధాంతం (Predetermination)లో, నమ్మిక కలిగినటువంటివారు. వీరి అభిప్రాయం ప్రకారం ఆత్మ అనేది శారీరక చర్యలతో నిమిత్తం లేకుండా, అంతకు ముందే నిర్ణయించబడిన పునర్జన్మల వృత్తంద్వారా పయనించవలసి ఉంటుంది. మరొక రకంగా చెప్పాలంటే మనిషి యొక్క ప్రతి చర్య విధివిలాసంచేత నడుపబడుతుంది. ఏదీకూడా దీన్ని మార్చలేదు. అజీవికులు ఒక సన్యాసిగణంగా వ్యవస్థీకరించబడ్డారు. ఇలా రూపొందించుకొనడం కూడా పూర్వ నిశ్చితమనే వారి అభిప్రాయం. మరో విధంగా ఇదే తాత్విక చింతనకు చెంది, సంపూర్ణ భౌతిక సిద్ధాంత తత్వాన్ని ప్రబోధించిన వారు చార్వాకులు. చార్వాకులను లోకాయతులు అని కూడా వ్యవహరిస్తారు. సిద్ధాంతపరంగా వీరు చాలమటుకు తమ మూలసూత్రాలను, అజిత కేశకంబలిన్ బోధనల నుండి స్వీకరించారు. మనిషి ప్రధానంగా నాలుగు మూల పదార్థాలతో చేయబడినాడని, అతని మరణంతో ఆ నాలుగు పదార్థాలు తిరిగి అసలు మూలపదార్థమైన ధూళితో కలిసిపోతాయని అజితుడు అభివర్ణించాడు. ఈ విధంగా ప్రతి వస్తువు క్షయకరమనే ఈ సిద్ధాంత ప్రచారాన్ని సశాస్త్రీయ బ్రాహ్మణులు తిరస్కార భావనతో చూచారు. అదే విధంగా భౌతిక వాదులు కూడా, వైదిక బ్రాహ్మణులు ఆచరించే అన్ని కర్మకాండలను పూర్తిగా అర్థరహితమైనవిగా తిరస్కరించారు. మూలాధారాలు ఏవిధమైనటువంటి ప్రత్యక్ష సమాచారాన్ని అందించకపోవడంచేత, ఈ రెండు సిద్ధాంతాలు ఎంత ప్రజామోదాన్ని పొందినవో చెప్పటం అసాధ్యమైన పని. ఈ కాలంలోని ఇతర ప్రబోధకులలో ఒకరు పకుధకాత్యాయన. ఇతడు భారతీయ తత్వశాస్త్రంలో వైశేషిక సిద్ధాంతానికి చెందిన వాడు. మరొకరు పురాణకస్సప. ఇతడు సాంఖ్య సిద్ధాంత ప్రవచకుడు. ఒక్కొక్క సిద్ధాంతం, జీవన విధానంలోని ఒక్కొక్క భాగాన్ని విశ్లేషించి అనంత విశ్వానితో దానికి గల సంబంధాన్ని పేర్కొంది.

### 9.3.1 జైనమతము - వర్ధమాన మహావీరుడు - జీవితము - బోధనలు.

పైన చెప్పబడిన అన్ని తెగలలోను, అతి నిరాడంబరమైన జైన, బౌద్ధ మతాలు రెండునూ యుగయుగాలుగా భారతదేశ ప్రజల జీవితాన్ని మాత్రమే కాకుండా, యావత్ ప్రపంచాన్ని కూడా గాఢంగా ప్రభావితం చేశాయి. రెండూ స్వతంత్ర మతాలు. క్రీ.పూ. 540లో మహావీరుడు జన్మించి, జైన మతాన్ని స్థాపించి, తన బోధనలను ప్రచారం చేయడానికి ముందే పార్శ్వనాథుడు మొదలైన అతని పూర్వీకులు జైన సిద్ధాంతాలను ప్రచారం చేశారు. మహావీరుడు వాటికి రూపకల్పన చేసి, తన బోధనలద్వారా జైన మతాన్ని త్వరితగతిలో వ్యాప్తిలోకి తీసుకొని రావటమేకాక, దాన్ని వ్యవస్థీకరించినాడు. ఉత్తర బీహార్‌లోని వైశాలికి చెందిన క్షత్రియ కుటుంబంలో వర్ధమాన మహావీరుడు జన్మించాడు. ఇతనికి ముప్పది సంవత్సరాలు వచ్చు వరకు, అనగా క్రీ.పూ 570 వరకు గృహస్థ జీవితాన్ని గడిపిన పిదప, సత్యాన్వేషణ కొరకు కుటుంబ జీవితాన్ని పరిత్యజించినాడు. దాదాపుగా పన్నెండు సంవత్సరాల తర్వాత, ఇతనికి జ్ఞానోదయమై, కైవల్య ప్రాప్తి లభించి, తద్వారా అతడు సుఖదుఃఖాలను జయించిన వాడైనాడు. తన మొట్టమొదటి అనుచరులకు జైన మతానికి చెందిన ఐదు ప్రధాన సూత్రాలను మహావీరుడు బోధించాడు. అవి: 1) అహింస, 2) సత్యం పలుకుట, 3) దొంగతనం చేయకుండుట, 4) ఇతరుల ఆస్తిని అపహరించుకుండా ఉండుట, 5) బ్రహ్మచర్యాన్ని పాటించుట. ఈ ఐదింటిలో ఎక్కువ ప్రాధాన్యతను అహింసకిచ్చినాడు. దానిని ఎంత తీవ్రతకు తీసుకొని వెళ్లడం జరిగిందంటే, తనకు తెలియకుండానే, లేదా ముందు అనుకోకుండా ఏ రకమైన అతిచిన్న పురుగును కూడా చంపినట్లైతే, అది మహాపాపంగా తీసికొనబడింది. తన అనుచరులు దిగంబరులుగా ఉండాలని మహావీరుడు ప్రబోధించాడు. దీనివలన, తన అనుచరులు కఠోర నియమమైన జీవితాన్ని గడుపవలసిందిగా మహావీరుడు నిర్దేశించినటుల తోస్తుంది. జైనమత

BRAOU

వ్యాప్తి మలిఘట్టాలలో ఈ మతం రెండుగా చీలింది. వీరిలో 'శ్వేతాంబరులు', తెల్లని దుస్తులను ధరించగా, 'దిగంబరులు' వివస్త్రులుగా మిగిలిపోయారు.

జైనమతం దేవుళ్ల ఉనికిని గుర్తించింది. కాని. ఆ దేవుళ్లకు, 'జిన'- జయించిన వాడు - అయిన మహావీరుని తరువాతనే స్థానమిచ్చింది. కాబట్టి, దేవుడున్నాడనే విషయం జైన సిద్ధాంత దృష్ట్యా, నిష్ప్రయోజనమైనటువంటిది. సుదీర్ఘమైన ఉపవాస వ్రతదీక్ష చేతను, కఠోరమైన అహింసాచరణ ద్వారా, ఆత్మను పునీతం చేసుకోవచ్చునే సిద్ధాంతాన్ని నమ్మి ఆచరించినట్లయితే, ప్రతి మానవజీవి, ప్రవక్త లేదా తీర్థంకరుడవటానికి, తగిన శక్తిని పొంది ఉన్నాడని, ప్రవచిస్తుంది. జీవించడం యొక్క పరమార్థం, ఈ పరిశుద్ధత్వాన్ని సాధించటమే ముక్తిమార్గానికి అలవికానటువంటివి. ఈ విషయాన్ని జైన సిద్ధాంతాలు సుస్పష్టంగా వివరించాయి. ఎందుచేతనంటే ప్రతి మనిషి కూడ ఆ సత్‌జ్ఞానం లేదా నిజమైన జ్ఞానంలో ఒక భాగం మాత్రమే కాగలడు. జ్ఞానమనేది సాపేక్షణీయమైనటువంటిది. కావున, మోక్ష సాధనకు అది ఎంత మాత్రం సరైన మార్గం కాజాలదు. ఈ విషయంలో మహావీరునికి, ఉపనిషత్తుల బోధనలకు ఎంతో విభేదం గోచరిస్తుంది. ఉపనిషత్తుల ప్రకారం ఆత్మశుద్ధిని జ్ఞానం ద్వారా సాధించవచ్చు. జైన మతం ముఖ్యంగా భవబంధ సాధన విషయం పైననే ఎక్కువగా కేంద్రీకరించింది. ఈ ధ్యేయ సాధనలో జైన మతం కర్మకాండల ఉపయోగాన్ని తిరస్కరించిన కారణంగా, బ్రాహ్మణులతో విరోధం పెంచుకొంది. ఏది ఎలా ఉన్నా జైన మతం వర్ణ పద్ధతిని మాత్రం ఖండించలేదు. ఈ విషయంలో మహావీరునికి కొన్ని నిర్దిష్టమైన భావాలున్నాయి. ఏ మనిషి అయినా అగ్ర లేదా అధమ వర్ణంలో జన్మించటానికి, అతని పూర్వజన్మ పాపపుణ్యాలే ప్రధాన కారణాలని, అధమ తరగతుల సభ్యులకు కూడా విమోచన కావాలంటే, పునీతం, పుణ్యసహితమైన జీవిత గమనమే మార్గదర్శకం కాగలదని, మహావీరుని భావన.

### 9.3.2 జైన సంఘం - జైనమతవ్యాప్తి

తన బోధనలను వ్యాప్తిచేయడంలో దోహదం చేయడానికి అనువుగా ఉండునట్లుగా మహావీరుడు తన అనుచరులను ఒక సంఘంగా రూపొందించాడు. స్త్రీ, పురుషులిరువురకు ఇందులో ప్రవేశార్హతలను కల్పించినాడు. ఈ సంఘమే జైన బోధనలను కంఠస్థం చేసి పదిలపరచింది. క్రీ.పూ. 3వ శతాబ్దంలో కంఠస్థంగా వస్తూ వచ్చిన సంప్రదాయాన్ని పరిశీలించి, పిమ్మట గ్రంథస్థం చేశారు. సంప్రదాయాను గతంగా వస్తున్న వినికిడి ప్రకారం, మగధలో ఏర్పడిన క్షామం, భద్రబాహు నాయకత్వంలో జైన సన్యాసులు దక్షిణ భారతానికి వలస వెళ్లుటకు దారితీసింది. ఆ తర్వాత జైన సన్యాసులలో ఏర్పడిన భేదాభిప్రాయాలను తొలగించుటకోసం, పాటలీపుత్రం వద్ద ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. కాని, దీనిని దక్షిణాది జైన సన్యాసులు బహిష్కరించారు. క్రమక్రమంగా జైనమతం కర్ణాటక, ఒరిస్సా, తమిళనాడు, తుదకు మాల్వా, గుజరాత్, రాజస్థాన్ ప్రాంతాలలో వ్యాప్తిలోకి వచ్చింది. ప్రధానంగా వర్తక, వ్యాపార వర్గాలవారు దీనిని పోషించారు. అహింసనే అతి ప్రధానమైనదిగా వక్కాణించడం చేత, వ్యవసాయదారుల ప్రవేశానికి అడ్డుగోడై వుండి ఉండవచ్చు. జైనమతంలోని కొన్ని భావనలైన పొదుపుచేయుట, భూసంబంధ ఆస్తుల సముపార్జనలో పరిమితులుండటం వంటి విషయాలు, నగర ప్రాంతాలలో కేంద్రీకృతమైయున్న వృత్తుల కనుకూలంగా వుండినాయి.

---

### మీ అవగాహన పరీక్షించుకోండి

---

1) గహపతులెవరు?

2) అజీవిక మతాన్ని స్థాపించిన దెవరు?

3) జైనమతాన్ని ఏ వర్గాలవారు పోషించినారు? ఏ వర్గాలు పోషించలేదు కారణములతో తెలుపుము?

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

BRAOU

# భాగం - 11 మౌర్యరాజులు

విషయక్రమం


11.0 లక్ష్యాలు

11.1 పరిచయం

11.2 చంద్రగుప్త మౌర్యుడు

11.3 బిందుసారుడు

11.4 అశోకుడు

11.4.1 జీవిత విశేషాలు

11.4.2 కళింగ యుద్ధం

11.4.3 రాజ్య వైశాల్యం

11.4.4 మత విధానం

11.5 మౌర్య సామ్రాజ్య విచ్ఛిన్నం

11.6 సంగ్రహంగా

11.7 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు.

11.8 పరీక్ష నమూనా ప్రశ్నలు

11.9 ఉపయుక్త గ్రంథాలు


## 11.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వలన ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి

1) మొదటి మౌర్య రాజులు, చంద్రగుప్త మౌర్యుని గురించి, బిందుసారుని గురించి

2) అశోకుని గురించి

3) మౌర్య సామ్రాజ్య వైశాల్యం గురించి

4) మౌర్య సామ్రాజ్య విచ్ఛిన్నానికి కారణాలు

## 11.1 పరిచయం

భారతదేశ చరిత్రలో, మౌర్య యుగానికి చాలా ప్రాముఖ్యత వుంది. ఈ కాలంలోనే, భారతదేశంలో సువిశాలమైన సామ్రాజ్యం ఏర్పడింది. మౌర్యుల కాలంలో బాగా అభివృద్ధి చెందిన పరిపాలనా వ్యవస్థ కూడా దేశమంతటా నెలకొల్పబడింది.

మౌర్యుల చరిత్ర రాయడానికి ఆధారాల కొదవలేదు. బౌద్ధ, జైన గ్రంధాలైన మహావంశ, దీపవంశ, జస్టిన్, స్ట్రాబో, ప్లూటార్క్, తదితర గ్రీకుల రచనలు, మెగస్తనీస్ రచించిన ఇండికా, కౌటిల్యుడి అర్ధశాస్త్రం, అశోకుని శిలా శాసనాలు, మౌర్యుల కాలంనాటి చరిత్రకు ప్రముఖమైన ఆధారాలు

BRAOU

## 11.2 చంద్రగుప్త మౌర్యుడు

మౌర్య సామ్రాజ్య స్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు. అతనిని "భారతదేశపు మొదటి చారిత్రక చక్రవర్తి" అని రాధాకుముద్ ముఖర్జీ వర్ణించాడు. క్రీ.పూ. 324వ సంవత్సరంలో మగధను పాలించిన చివరి నందవంశపు రాజు ధననందుని ఓడించి, చంద్రగుప్త మౌర్యుడు మౌర్యసామ్రాజ్యానికి పునాది వేశాడు.

చంద్రగుప్తుని పుట్టు, పూర్వోత్తరాల గురించి అనేక అభిప్రాయాలున్నాయి. పురాణాలు, గ్రీకుల రచనలు, అతనిని శూద్రునిగా పేర్కొన్నాయి. బౌద్ధ గ్రంథాలైన మహావంశ. దివ్యవదనల ప్రకారం, చంద్రగుప్తుడు క్షత్రియుడు. చంద్రగుప్తుని తల్లి పేరు 'ముర' కావడం వల్ల, ఆ వంశానికి 'మౌర్యవంశ'మనే పేరు వచ్చిందని కొంతమంది చరిత్రకారుల అభిప్రాయం. కానీ, మరికొందరు ఆ అభిప్రాయం సరికాదని, చంద్రగుప్తుని పూర్వీకులు పిపలివన ప్రాంతంలో నివసించిన 'మోరియా' అనే తెగకు చెందిన వారు కావడం వల్ల, అతని వంశానికి మౌర్య వంశమనే పేరు వచ్చిందని తెలియజేస్తున్నారు.

చంద్రగుప్త మౌర్యుడు మొదట భారతదేశపు వాయవ్య దిశలో పరిపాలిస్తున్న అలెగ్జాండర్ వారసులనోడించి, తర్వాత ధననందుని జయించాడని రాధాకుముద్ ముఖర్జీ రాశాడు. కానీ, నీలకంఠ శాస్త్రి, సుధాకర్ చటోపాధ్యాయుల అభిప్రాయం ప్రకారం, చంద్రగుప్తుడు క్రీ.పూ. 324వ సంవత్సరంలో, మగధలో, తన అధిపత్యాన్ని నెలకొల్పిన తర్వాతనే, అంటే క్రీ.పూ. 317వ సంవత్సర ప్రాంతంలో, వాయవ్య ప్రాంతంలోని గ్రీకు రాజులనోడించాడు. భారతదేశపు సరిహద్దు ప్రాంతంలో పాలిస్తున్న గ్రీకు పరిపాలకులను జయించి, చంద్రగుప్తుడు దేశానికి విదేశీ పరిపాలన నుండి, విముక్తిని కలిగించాడు.

సెల్యూకస్‌ను ఓడించడం, చంద్రగుప్తుడు సాధించిన ఘన విజయాలల్లో ముఖ్యమైంది. సెల్యూకస్, వాయువ్య ప్రాంతంలో చంద్రగుప్తుడు జయించిన ప్రాంతాలల్లో తిరిగి గ్రీకు పాలన నెలకొల్పడానికి ప్రయత్నించడం వల్ల, వారిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. క్రీ.పూ. 305వ సంవత్సరంలో వారిద్దరి మధ్య యుద్ధం జరిగింది. సెల్యూకస్ పరాజయం పొందిన తర్వాత చంద్రగుప్తునితో ఒక ఒడంబడిక కుదుర్చుకుని, కాబూల్, హీరట్. కాందహార్, బెలూచిస్తాన్ ప్రాంతాలను మౌర్య చక్రవర్తికి దత్తం చేశాడు. అందుకు బదులుగా అతనికి 500 ఏనుగులు లభించాయి. సెల్యూకస్ తన కుమార్తెను చంద్రగుప్తునికిచ్చి వివాహం చేసినట్లు కూడా తెలుస్తుంది. సెల్యూకస్, చంద్రగుప్తుని ఆస్థానానికి మెగస్తనీస్‌ను రాయబారిగా పంపాడు.

చంద్రగుప్తుడు అవంతి, సౌరాష్ట్ర ప్రాంతాలను కూడా జయించాడు. అతని కాలంలో బ్రహ్మపుత్రా నదీ ప్రాంతం, దక్షిణాదిన చిట్టచివరి భాగంలోవున్న చోళ, పాండ్య, కేరళపుత్ర, సత్యపుత్ర రాజ్యాలు మినహా యావద్భారతదేశం మౌర్య సామ్రాజ్యంలో ఉండింది.

BRAOU

దేశంలోని ఒక ప్రాంతాన్ని విదేశీ పాలన నుండి, ఇంకొక ప్రాంతాన్ని నిరంకుశుడు, ప్రజావ్యతిరేకియైన ధననందుని పరిపాలననుండి విముక్తిగావించిన చంద్రగుప్తుడు గొప్ప పరిపాలకుడు కూడా. ఇతని కాలంలోనే మౌర్య పరిపాలనావ్యవస్థ అభివృద్ధి చెందింది.

చంద్రగుప్తుడు తన వార్ధక్యంలో జైనమతస్తుడైనాడని, రాజ్యాన్ని త్యజించి తన కుమారుని పట్టాభిషిక్తునిచేసి, జైనమతాచార్యుడు భద్రబాహుతోసహా మైసూర్ ప్రాంతంలోని శ్రావణ బెళగోళకు వెల్లి అక్కడ అన్నంటిని త్యజించి ప్రాయోపవేశం చేశాడని జైన సాంప్రదాయం వల్ల తెలుస్తుంది. చంద్రగుప్త మౌర్యుడు 24 సంవత్సరాలు పరిపాలించాడు. అతని పరిపాలన క్రీ.పూ. 324లో ప్రారంభమై క్రీ.పూ. 301లో అంతమొందింది.

## 11.3 బిందుసారుడు

చంద్రగుప్తుని కుమారుడైన బిందుసారుడు, మౌర్యసామ్రాజ్యానికి రెండవ చక్రవర్తి. గ్రీకులు అతనిని 'అమిత్రఖేట్స్' అన్నారు. బహుశా అది 'అమిత్ర ఘాత' అనే పదానికి వికృత రూపమై ఉండవచ్చు. 'అమిత్ర ఘాత' బిందుసారుని బిరుదు. అంటే, అతను శత్రుసంహారి అని అర్థం. బిందుసారుడు, తన తండ్రి నెలకొల్పిన సామ్రాజ్యాన్ని సంరంక్షించడమేకాక దానిని ఇంకా విస్తరించాడు.

బిందుసారుడు కూడా గ్రీకు రాజులతో సత్సంబంధాలు కొనసాగించాడు. సిరియా రాజు బిందుసారుని ఆస్థానానికి, డైమాకస్ అనే రాయబారిని పంపినట్లు స్ట్రాబో రచనల వలన తెలుస్తుంది. సిరియా రాజైన

మొదటి అంటియోకస్‌ను తనకు సిరియానుండి మధువు, అత్తిపండ్లు, వేదాంతిని పంపమని బిందుసారుడు కోరినాడట. బిందుసారుని కోరిక మేరకు సిరియారాజు, మధువు, అత్తిపండ్లను పంపి, వేదాంతిని అమ్మే ఆచారం తమ దేశంలో లేదని, అందువల్ల వేదాంతిని పంపడంలేదని తెలియజేసినాడట. గ్రీకులతో సన్నిహిత సంబంధాలు పెంపొందించుకోవడమే కాకుండా, గ్రీకుల సంస్కృతి, తత్వాలను గురించి తెలుసుకోవాలనే బింబిసారుని కుతూహలం, పైన ఉదహరించిన కథనం నిరూపిస్తూంది.

## 11.4 అశోకుడు

బిందుసారుని వారసుడైన అశోకుడు ప్రపంచ చరిత్రలోని గొప్ప చక్రవర్తులలో ఒకడు. హెచ్.జి.వెల్స్ అశోకుని గురించి ఇలా ప్రశంసించాడు. "ప్రపంచ చరిత్ర పుటల్లో అగుపడే వందలాది, వేలాది రాజుల్లో అశోకుని పేరు ఆకాశంలో తారలాగా మెరుస్తూంది. వోల్గానుండి జపాన్‌వరకూ, ఇప్పటికీ అశోకునికి గౌరవం ఉంది. చార్లమేన్, కాన్‌స్టాంటీన్‌ను గురించి తెలిసిన వారి సంఖ్య కంటే, అశోకుని గురించి తెలిసిన వారి సంఖ్య ఎక్కువ"

కానీ, దాదాపు ఒక శతాబ్దం క్రితంవరకూ అశోకుని గురించి ఎక్కువ విషయాలు తెలియవు. అశోకుని శాసనాలపైన ఉన్న లిపిని పురావస్తు శాస్త్రజ్ఞులు చదవగల్గిన తర్వాత అశోకుని గురించి మనకు చాలా విషయాలు తెలిశాయి.

### 11.4.1 జీవిత విశేషాలు


అశోకుడు, బ్రాహ్మణ స్త్రీయైన సుభద్రాంగి కుమారుడని కొన్ని గ్రంథాలలో రాయబడింది. కాదు, క్షత్రియ కులానికి చెందిన బిందుసారుని పట్టపురాణి దమ్మ కుమారుడని ఇంకొక వాదన. టిబెట్ చరిత్రకారుడు తారానాథ్ ప్రకారం అశోకుడు వైశ్య స్త్రీకి జన్మించాడట. బిందుసారుని తల్లి మరణానంతరం, సంతాప దినాలు ముగిసిన తరువాత జన్మించడంవల్ల అతనికి అశోకుడు (శోకించలేని వాడు) అని నామకరణం చేశారని తారానాథ్ రాశాడు. మస్కి, గుజర శాసనాలల్లోనే అశోకుని 'అశోక' అనే పేరు ఉంది. ఇతర శాసనాల్లో అతనిని 'దేవానాంప్రియ,' 'ప్రియదర్శిని' అని సంబోధించడం జరిగింది.

యువరాజుగా ఉన్నప్పుడు అశోకుడు అవంతి, తక్షశిల రాష్ట్రాలకు రాజప్రతినిధిగా వ్యవహరించాడు. అవంతిలో ఉండగా అశోకుడు విదిశాదేవిని వివాహం చేసుకున్నాడు. ఆమె బౌద్ధ మతస్థురాలు. బహుశా అశోకుడు బౌద్ధమతాన్ని స్వీకరించడానికి అతనిని ప్రభావితం చేసిన వారిలో ఆమె మొదటి వ్యక్తి అయివుండవచ్చు. సింహళ ద్వీపానికి వెళ్లి అక్కడ బౌద్ధ మతాన్ని ప్రచారం చేసిన మహేంద్ర, సంఘమిత్రలు ఆమె సంతానమే.

అశోకుడు 99 మంది సోదరులను చంపి రాజ్యాన్ని తన కైవశం చేసుకున్నాడని బౌద్ధమత గ్రంథాలల్లో రాయబడింది. రాజ్యాధికారం చేజిక్కించుకున్న 4 సంవత్సరాల వరకూ అతని పట్టాభిషేకం జరుగలేదని కూడా ఆ గ్రంథాల ద్వారా తెలుస్తూంది. కానీ, భండార్కర్, రాధాకుముద్ ముఖర్జీ, జయస్వాల్ మొదలగు వారు అశోకుడు 99 మంది సోదరులను చంపి, రాజ్యానికి వచ్చినాడన్న వాదనను ఖండించారు. అశోకని 5వ శిలాశాసనం వల్ల అశోకుని సోదరులు, అశోకుడు చక్రవర్తి అయిన తర్వాత కూడా జీవించి ఉన్నట్లు తెలుస్తూందని, అందువల్ల అశోకుడు సోదరుల హత్యచేసి రాజ్యాన్ని కబళించాడనడం సమంజసం కాదన్నది పైన పేర్కొనబడిన చరిత్రకారుల అభిప్రాయం. అయితే, అశోకుడు క్రీ.పూ. 273లో రాజైతే, క్రీ.పూ. 269 వరకూ అతని పట్టాభిషేకం జరుగలేదు. ఆ నాలుగు సంవత్సరాల అంతరాయం ఎందుకు ఏర్పడింది? ఆ ప్రశ్నకు జవాబు బహుశా, ఆ కాలంలో వారసత్వ యుద్ధం జరిగి ఉండవచ్చు. అందులో అశోకుడు కొంతమంది సోదరులను హతమార్చి పట్టాభిషిక్తుడైనాడేమో!

### 11.4.2 కళింగయుద్ధం

అశోకుని చరిత్రలో కళింగ యుద్ధానికి చాలా ప్రాముఖ్యత ఉంది. అతని జీవితంలో అదొక ముఖ్యమైన మలుపు. ఆ యుద్ధానికి కొన్ని శాశ్వత పరిణామాలున్నాయి. ఆధునిక కాలంలో ఒరిస్సా అని పిలవబడుతున్న కళింగ రాజ్యానికి అశోకుని కాలంలో చాలా సైనిక, ఆర్థిక ప్రాముఖ్యత ఉండింది. అందువల్ల ఆ రాజ్యాన్ని జయించాలని అశోకుడు నిర్ణయించుకున్నారు. తన 13వ శిలా శాసనంలో అశోకుడు కళింగ యుద్ధాన్ని గురించి




BRAOU

తెలియజేసినాడు. తన రాజ్యకాలం 8వ సంవత్సరంలో ఆ యుద్ధం జరిగిందట. కళింగ యుద్ధంలో జరిగిన మారణకాండను గురించి అశోకుడే స్వయంగా శిలాశాసనం ద్వారా, భావితరాల వారికి తెలియజేశాడు. లక్షాయాభైవేల మంది నిరాశ్రయులైనారని, లక్షమంది చనిపోయినారని, అంతకంటే ఎన్నో రెట్లమంది గాయపడ్డారని, అశోకుడు యుద్ధం తర్వాత విలపించాడు. ఆ యుద్ధంలో జరిగిన ఘోరమైన విధ్వంసకాండ, అశోకుని హృదయాన్ని తీవ్రంగా కదిలించింది. అప్పటి నుండి అశోకుని విధానాల్లో, ఆలోచనా సరళిలో పూర్తి మార్పు వచ్చింది. ఇక యుద్ధాలు చేయనని, పూర్తిగా శాంతియుతవిధానానికి, అహింసా సిద్ధాంతానికి కట్టుబడి వుంటానని, ఆయుధాలు పట్టనని, ధర్మ విజయాన్ని సాధించటానికి ప్రయత్నిస్తానని అశోకుడు ప్రకటించాడు. కళింగయుద్ధం, అశోకుని జీవితంలో దండయాత్రలకు స్వస్తి చెప్పింది. యుద్ధంలో ఘనవిజయం సాధించిన తర్వాత, ఇక యుద్ధాలు చేయను అని ప్రకటించిన రాజు ప్రపంచ చరిత్రలో బహుశా అశోకుడు తప్ప ఇంకెవరూ లేరు. కళింగ యుద్ధం అశోకుడిని బౌద్ధమతానికి సన్నిహితుడిగా కూడా మార్చింది.

### 11.4.3 రాజ్య వైశాల్యం

అశోకని సామ్రాజ్యం ఇంచుమించు యావద్భారత దేశమంతా వ్యాపించింది. కానీ దక్షిణాగ్రంలో ఉన్న స్వతంత్ర రాజ్యాలైన చోళ, పాండ్య, సత్యపుత్ర, కేరళపుత్ర రాజ్యాలు అశోకని సామ్రాజ్యంలో లేవు. ఆఫ్ఘనిస్థాన్, బెలూచిస్థాన్‌లోని చాలా భాగం కూడా అశోకని రాజ్యంలో భాగంగా ఉండింది. కాశ్మీరు ప్రాంతం, అశోకుని రాజ్యంలో అంతర్భాగంగా ఉండింది. తూర్పున సమతాత, ఉండ్రవర్ధన అనే ప్రదేశాలల్లో అశోకుని శిలా, స్తంభ శాసనాలు దొరకడంవల్ల , బెంగాల్ కూడా సామ్రాజ్యంలో భాగంగా ఉండిందని చెప్పవచ్చు. అయితే కామరూప (ఆధునిక అస్సామ్) ప్రాంతం మాత్రం అతని రాజ్యంలో ఉన్నట్లు చెప్పడానికి ఆధారాలు లేవు.

### I. మీ అవగాహన పరీక్షించుకోండి.

1) చంద్రగుప్త మౌర్యుడు సాధించిన ముఖ్యమైన ఘనకార్యాలేవి?

2) కళింగ యుద్ధ ప్రాముఖ్యత గురించి రాయుము.

BRAOU

### 11.4.4 మతవిధానం

అశోకుడు బౌద్ధమతాన్ని స్వీకరించకముందు సాంప్రదాయ హిందుమతాన్ని పాటించాడు. అశోకుడు శివభక్తుడని, కల్హణుడు 'రాజతరంగిణి' అనే గ్రంథంలో పేర్కొన్నాడు. అశోకుని అన్న కుమారుడైన నిగ్రోధుని ప్రభావంవల్ల అశోకుడు బౌద్ధ మతస్థుడైనాడని, దీపవంశ, మహావంశ, తెలియజేస్తున్నాయి. కళింగ యుద్ధానికి పూర్వమే అంటే రాజ్యాన్ని చేపట్టిన 4వ సంవత్సరంలోనే అశోకుడు బౌద్ధమతస్థుడైనాడని, ఆ గ్రంథాలల్లో రాయబడింది. అయితే, ఇతర సమకాలీన చరిత్రాధారాలు ఆ విషయాన్ని సమర్థించడం లేదు. కళింగ యుద్ధం ముగిసిన వెంటనే, అశోకుడు పశ్చాత్తాపంతో బౌద్ధమతాన్ని స్వీకరించినాడని చాలా మంది సామాన్యులు అనుకుంటారు. కానీ, అటువంటి అభిప్రాయం నిరాధారమైంది. అశోకుని మతం మార్పు హటాత్తుగా జరిగింది కాదు.

స్థానిక శాఖగా ఉన్న బౌద్ధమతాన్ని అశోకుడు ప్రపంచ మతస్థాయికి పెంపొందించగలిగాడు. బౌద్ధమత ప్రచారానికి అశోకుడు అనేక పద్ధతుల నవలంబించాడు. స్వయంగా తాను ఆ మతాన్ని ఆదర్శప్రాయంగా పాటించి ఇతరులు కూడా ఆ మతాన్ని స్వీకరించడానికి మార్గదర్శకుడైనాడు. అహింసా సిద్ధాంతాన్ని పాటించి జంతు సంహారాన్ని నిరోధించాడు. ఒకటవ శిలాశాసనంలో పూర్వం తన వంటశాలలో వందలాది, వేలాది సంఖ్యలో జీవరాసులను చంపేవారని శాసనం ప్రకటించే నాటికి, అటువంటి హింస మూడు ప్రాణాలకు మాత్రమే పరిమితమైందనీ, భవిష్యత్తులో ఆ జీవహింస కూడా ఉండదని అశోకుడు ప్రకటించాడు. పూర్వం జంతువేట, విలాసాలతో కూడిన వినోదయాత్రలు జరిపేవాడని, ఇప్పుడు ఆ వినోద యాత్రలు మాని ధర్మయాత్రలు జరుపుతానని అశోకుడు తన 8వ శిలాశాసనంలో ప్రకటించాడు. బుద్ధగయ, లుంబినీవనం మొదలైన బౌద్ధమత పవిత్ర క్షేత్రాలను సందర్శించినట్లు తన శాసనాల్లో అశోకుడు ప్రకటించుకున్నాడు. బుద్ధుని జన్మ స్థలానికి వెళ్లినప్పుడు అక్కడ పన్నులను రద్దుచేసినట్లు కూడా అశోకుడు ప్రకటించాడు.

అశోకుని కాలంలో రాజధానీ నగరమైన పాటలీపుత్రంలో మూడవ బౌద్ధ సంఘం ఏర్పాటైంది. అశోకుని రాజ్యకాలంలోని 17వ సంవత్సరంలో ఆ సమావేశం జరిగింది. ఆ సమావేశానికి ప్రముఖ బౌద్ధ పండితుడు, మొగలిపుతతిస్స అధ్యక్షత వహించాడు. బౌద్ధమతంలో చీలిక ఏర్పడకుండా ఉండటానికి అశోకుడు ఆ సమావేశంలో చాలా కృషిచేశాడు కానీ, అతని కృషి ఫలించలేదు. హీనయాన, మహాయాన అనే రెండు చీలికలు బౌద్ధమతంలో ఏర్పడ్డాయి.

బౌద్ధమత ప్రచారానికి అశోకుడు ఇతర దేశాలకు కూడా ప్రచారకులను పంపినాడు. సింహళానికి, మహేంద్ర, సంఘమిత్రలు వెళ్లారు. బర్మా, సుమిత్ర, సిరియా, ఈజిప్ట్, మాసిడోనియా, ఇపిరస్‌లకు కూడా మత ప్రచారకులను అశోకుడు పంపినాడు. వారి ప్రచారం వల్ల బౌద్ధమతం ప్రపంచంలోని అనేక దేశాలకు వ్యాపించింది. అశోకుడు ధర్మాన్ని కూడా ప్రజల్లో ప్రచారం చేశాడు. అతని ధర్మం కేవలం బౌద్ధ మతానికి సంబంధించింది కాదు. అది విశ్వజనీనమైన మానవత్వానికి సంబంధించింది. అశోకుని ధర్మం, మానవుల ప్రవర్తన, నీతికి సంబంధించిన నియమావళి. తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించడం, సత్యవాక్పరిపాలన, చెడుపనులను చేయకుండా ఉండడం, ఇతరుల పట్ల దయ, దాక్షిణ్యం, సహనం కలిగివుండడం అశోకుని ధర్మంలోని ముఖ్య సూత్రాలు. ఎఱ్ఱగుడి శాసనంలో తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలనీ, సాటిమానవుల పట్ల దయ కలిగి ఉండాలని, సత్యాన్ని పలకాలనీ అశోకుడు బోధించాడు. 7వ శిలాశాసనంలో ఆత్మనిగ్రహానికి, పవిత్రతకు అశోకుడు ప్రాముఖ్యతనిచ్చాడు. నౌకర్లను, బానిసలను దయతో చూడాలని, 11, 13 శాసనాల్లో ప్రబోధించాడు. సాటి మానవుల పట్లనే కాకుండా జంతువులు, ఇతర జీవుల పట్లకూడా దయ కలిగి వుండాలన్న నియమం కూడా అశోకుని ధర్మంలో ఒక ముఖ్య సూత్రం. కోపం, కౄరత్వం, గర్వం, అసూయ మొదలైన దుష్టశక్తులకు లోనుకాకూడదని ఆ శక్తుల ప్రభావం వల్ల చెడుపనులను చేయకూడదని అశోకుడు ప్రజలను వారించాడు. వ్యక్తిగత సత్ప్రవర్తనకు అశోకుడు అధిక ప్రాధాన్యాన్నిచ్చినట్లు పైనుదహరించిన విషయాలను బట్టి, విదితమవుతుంది. అహింస, సహనం, మంచి పనులు చేయడం ద్వారా ప్రజలు, ధర్మసూత్రాలను నిత్యజీవితంలో పాటించవచ్చునని అశోకుడు బోధించాడు.

బౌద్ధమత ప్రచారానికి విశేషమైన కృషి చేసినప్పటికీ అశోకుడు ఇతర మతాలపట్ల పూర్తి సహనాన్ని, గౌరవాన్ని ప్రకటించడమే కాకుండా, ఆచరించి చూపించాడు. బ్రాహ్మణుల పట్ల దుష్ప్రవర్తనను ఖండించడమే కాకుండా, వారికి ఎన్నో దానాలు కూడా చేశాడు. ఆజీవకుల పట్ల గౌరవాన్ని చూపి వారికి కూడా దానాలుచేశాడు. బారబార్‌లో రెండు గుహలను ఆజీవకులకు అంకితం చేశాడు. అశోకుని 12వ శిలాశాసనంలో అతని మతసహన భావాలు విశదీకరింపబడ్డాయి. ఈ శాసనం మానవ చరిత్రలో ఒక ప్రముఖమైన, చారిత్రాత్మకమైన ప్రకటన. తమ మతాన్ని పొగడడంకానీ, ఇతరుల మతాన్ని దూషించడం కానీ తగదని ఈ శాసనంలో అశోకుడు ప్రకటించాడు. తమ మతాన్ని గురించే కాకుండా, ఇతర మతాల గురించి కూడా తెలుసుకోవాలని, అన్ని మతాలను గౌరవించాలని అశోకుడు తన అభిప్రాయాన్ని వివరించాడు.

మూఢనమ్మకాలను, అనవసరమైన వేడుకలను అశోకుడు విమర్శించాడు. వివాహాలు, శిశుజననం, ప్రయాణ, తదితర సందర్భాలలో ముఖ్యంగా స్త్రీలు పాటించే వేడుకలు అనవసరమైనవని అశోకుడు వ్యాఖ్యానించాడు. 9వ శిలాశాసనంలో అటువంటి వేడుకలకు విలువలేదని, వాటిని వదలి ధర్మసూత్రాలను పాటించాలని అశోకుడు బోధించాడు..

మానవాళికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలను అశోకుడు తన సామ్రాజ్యంలోనే కాకుండా ఇతర ప్రాంతాలలో కూడా అమలుపరిచాడు. మానవులకే కాకుండా జంతువులకు కూడా వైద్య సదుపాయాలను

BRAOU

ఏర్పాటుచేశానని అశోకుడు తన రెండవ శిలా శాసనంలో ప్రకటించాడు. మూలికలతో వైద్య సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రతి 9 మైళ్ల దూరంలో ఒక బావిని త్రవ్వించినట్లు, బాటల కిరువైపుల నీడనిచ్చే చెట్లనునాటించినట్లు అశోకుడు తన శాసనాలలో ప్రకటించాడు.

భారతదేశ చరిత్రలోనే కాకుండా ప్రపంచ చరిత్రలో కూడా ఒక గొప్ప చక్రవర్తిగా ప్రముఖమైన స్థానానికి అశోకుడు అర్హుడు. బౌద్ధమతానికి అతను చేసిన సేవ, అతని కృషి, యుద్ధంలో ఘనవిజయాన్ని సాధించిన తర్వాత యుద్ధాలను త్యజించడం, అశోకుని ప్రపంచ విఖ్యాతికి కారణాలై అతనికి ప్రపంచ చరిత్రలో అద్వితీయమైన స్థానాన్ని లభింపచేశాయి.

## 11.5 మౌర్యసామ్రాజ్య పతనం

37 సంవత్సరాలు పరిపాలించి అశోకుడు క్రీ.పూ. 232వ సంవత్సరంలో పరమపదించాడు. అతని తర్వాత మౌర్యసామ్రాజ్యం బలహీనమై, విచ్ఛిన్నమైంది. అశోకుని తర్వాత మౌర్యుల చరిత్ర చాలా వివాదాస్పదంగా ఉంది. పురాణాల ప్రకారం అశోకుని వారసుడు కుణాలుడు. కానీ, బౌద్ధమత గ్రంథమైన 'దివ్యవదన'లో అశోకుని తర్వాత సంప్రధి పరిపాలించాడని పేర్కొనబడింది. కల్హణుడు, 'రాజతరంగిణి'లో, అశోకుని వారసుడు జలౌకుడని రాశాడు. టిబెట్ చరిత్ర కారుడు తారానాథ్, అశోకుని వారసుల గురించి ఇంకొక రకంగా రాశాడు. అతని రచన ప్రకారం వీరసేన, సుభగసేన అనే వారిరువురు అశోకుని తర్వాత మౌర్య సామ్రాజ్యానికి వారసులైనారు. అశోకుని తర్వాత మౌర్యసామ్రాజ్యం విచ్ఛిన్నమైందని చెప్పడానికి అతని వారసుల గురించి ఉన్న భిన్నాభిప్రాయాలు నిదర్శనం.

అశోకుని మరణానంతరం 47 సంవత్సరాలకు అంటే, క్రీ.పూ. 187వ సంవత్సరంలో మౌర్య సామ్రాజ్యం అంతమొందింది. బృహద్రధుని సేనాధిపతి, పుష్యమిత్ర శుంగుడు, బృహద్రధుని హత్యచేసి మౌర్య రాజ్యాన్ని అంతమొందించాడు.

మౌర్య సామ్రాజ్య పతనానికి అనేక కారణాలున్నాయి. హెచ్.పి.శాస్త్రి, తదితర పండితులు అశోకుని బౌద్ధమతాభిమానం, బ్రాహ్మణుల్లో తిరుగుబాటు భావాలను రేకెత్తించిందని, అందువల్లనే బృహద్రధుడిని, బ్రాహ్మణుడైన అతని సేనాపతి హత్యచేశాడని వాదిస్తున్నారు. ఇంకా భండార్కర్, తదితర చరిత్రకారులు అశోకుని శాంతియుత విధానాలవ్ల, అహింసా పద్ధతులవల్ల మౌర్య సామ్రాజ్య సైన్యం పరిపాలనా వ్యవస్థ బలహీనమైందనీ, అందువల్లనే, ఆ సామ్రాజ్యం పతనమైందనీ అభిప్రాయపడుతున్నారు. కానీ, వారి అభిప్రాయాలతో ఏకీభవించడం కష్టం. బ్రాహ్మణులను తాను స్వయంగా గౌరవించడమే కాకుండా, ప్రజలందరూ వారిని గౌరవించాలని అశోకుడు బోధించినట్లు అతని శాసనాలవల్ల తెలుస్తుంది. అశోకుడు బ్రాహ్మణ వ్యతిరేక విధానాలు పాటించినాడని చెప్పడానికి ఆధారాలు లేవు. అందువల్ల మౌర్యసామ్రాజ్య పతనానికి బ్రాహ్మణులలో అసంతృప్తి, తిరుగుబాటు కారణం అనుకోవడం సమంజసం కాదు. అలాగే అశోకుని శాంతియుత విధానాలు మౌర్య సామ్రాజ్యాన్ని బలహీనపరచాయని భావించడం కూడా సమంజసం కాదు. అశోకుని వారసుడైన జలౌకుడు, 'మ్లేచ్ఛులను' (గ్రీకులను) పారద్రోలినాడని ఆకరి మౌర్యరాజు సేనాధిపతిగా పుష్యమిత్ర శుంగుడు, డెమిట్రియస్ అనే గ్రీకురాజు పాటలీపుత్రాన్ని స్వాధీనం చేసుకోవడాన్ని నిరోధించగలిగినాడని చరిత్రవల్ల మనకు తెలుస్తుంది. విదేశీ సైన్యాలను విజయవంతంగా అశోకుని వారసులు ఎదుర్కొనగలిగినప్పుడు అశోకుని అహింస, శాంతియుత విధానాలు ఆ సామ్రాజ్య పతనానికి కారణమని చెప్పడం సహేతుకంగా ఉండదు.

ఆర్థిక దివాలాకోరుతనం వల్ల మౌర్య సామ్రాజ్యం అంతరించిందని డి.డి.కోసంబి అభిప్రాయం. చివరి రాజుల కాలంలో మౌర్యుల నాణేలు తక్కువ విలువ కలిగివుండడం ఆనాటి మౌర్య సామ్రాజ్య దివాలా తనానికి నిదర్శనంగా కోసంబి ఉదహరిస్తున్నాడు. ప్రజలపై మోపిన తీవ్రమైన పన్నుల భారం కూడా మౌర్య సామ్రాజ్యాన్ని కృంగదీసిందని కోసంబి అభిప్రాయం.

మౌర్య సామ్రాజ్య పతనానికి బహుశా అన్నిటికంటే ముఖ్యకారణం అశోకుని వారసులు బలహీనులుకావడం, వంశపారంపర్యంగా రాజులుపరిపాలించే సామ్రాజ్యాలు శక్తివంతంగా ఉండడానికి ఒకరి తర్వాత ఒకరు ఆ రాజ్యాన్ని పరిపాలించే రాజులు శక్తివంతులుగా ఉండడం చాలా అవసరం. అయితే, అశోకుని తర్వాత మౌర్య రాజులందరూ బలహీనులే. సువిశాలమైన రాజ్యాన్ని పరిపాలించడానికి కానీ, పరిరక్షించడానికి కానీ అవసరమైన శక్తి సామర్థ్యాలు వారెవరిలో లేవు. అందువల్లనే అశోకుని తర్వాత అచిరకాలంలోనే మౌర్య సామ్రాజ్యం అదృశ్యమైంది.



BRAOU

అశోకుని వారసులు తమలో తాము కలహిస్తూ సోదరులైనప్పటికీ, ఒకరిపై ఇంకొకరు యుద్ధం చేయడానికి కూడా వెనుదీయలేదు. సోదరులైన కుణాల, సంప్రదిల మధ్య యుద్ధం జరిగింది. అలాగే, జలౌకుడు గ్రీకులను పారద్రోలడానికి ప్రయత్నించినప్పుడు అతని సోదరుడు సుభగసేనుడు గ్రీకులకు సహాయం చేశాడు. మౌర్యవంశంలో చెలరేగిన ఆ అంతఃకలహాలు మౌర్యసామ్రాజ్య పతనానికి కారణమయ్యాయి.

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

(1) అశోకుడు సాధించిన ముఖ్యమైన ఘనకార్యాలేవి?

(2) మౌర్య సామ్రాజ్య విచ్ఛిన్నానికి ముఖ్యకారణాలేవి?

## 11.6 సంగ్రహంగా

1) క్రీ.పూ. 314లో చంద్రగుప్త మౌర్యుడు, మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించాడు.

2) అశోకుడు (269 – 232 క్రీ.పూ) మౌర్యరాజులలో అందరికంటే గొప్పవాడు.

3) అతని జీవితంలో కళింగయుద్ధం ఒక ముఖ్యమైన మలుపు.

4) అశోకుడు బౌద్ధమతాన్ని భారతదేశాన్ని అనేక ప్రాంతాలకు, ఇతర దేశాలకు వ్యాపింపచేశాడు. కానీ అతను మతసహన విధానాన్ని పాటించాడు.

5) అశోకుని తర్వాత మౌర్య సామ్రాజ్యం విచ్ఛిన్నమైంది. కొంత మంది చరిత్రకారులు మౌర్య సామ్రాజ్య పతనానికి అశోకుడే కారకుడనే అభిప్రాయం వ్యక్తంచేశారు. కానీ, ఆ సామ్రాజ్య పతనానికి, అశోకుని తర్వాత బలహీనరాజులు, ఆర్థిక దివాలాకోరుతనం, విదేశీదండయాత్రలు మొదలైన పరిస్థితులు ముఖ్య కారణాలు.

## 11.7 మీ అవగాహన పరీక్షించుకోండి– జవాబులు.

I. (i) ధననందుని ఓడించి మౌర్యసామ్రాజ్యాన్ని స్థాపించడం చంద్రగుప్త మౌర్యుడు సాధించిన ఘనకార్యాలలో ముఖ్యమైంది. వాయువ్య ప్రాంత ప్రజల్ని విదేశీ పాలననుండి విముక్తి చేయడం కూడా అతని ఘనకార్యాలల్లో ఒకటి. అతను సాధించిన ఇంకొక ఘనకార్యం సెల్యూకస్ నికేటర్‌ను ఓడించడం. చంద్రగుప్త మౌర్యుడు గొప్ప పరిపాలకుడు కూడా.

(ii) కళింగ యుద్ధం అశోకుని జీవితంలో, భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపు. ఆయుద్ధం తర్వాత అశోకుడు యుద్ధాలు చేయనని ప్రతిజ్ఞచేసి, శాంతియుత విధానాన్ని పాటించాడు. కళింగ యుద్ధం తర్వాత, అశోకుడు తన జీవితాన్ని బౌద్ధమత ప్రచారానికి నియోగించాడు.

II (i) అశోకుడు మౌర్య సామ్రాజ్యాన్ని విస్తరించాడు. కళింగ యుద్ధం తర్వాత అతను శాంతియుత విధానాన్ని పాటించి, బౌద్ధమతాన్ని దేశంలోని అనేక ప్రాంతాల్లో, ఇతర దేశాల్లో ప్రచారం చేశాడు. అతను మత సహన విధానాన్ని పాటించాడు. అతని కాలంలో మౌర్యుల కళ కూడా అభివృద్ధి చెందింది.

(ii) అశోకుని బౌద్ధమత ప్రచారం, అతని అహింసా విధానం, మౌర్య సామ్రాజ్య పతనానికి కారణాలైనా యని కొంతమంది చరిత్రకారుల అభిప్రాయం. కానీ ఆ అభిప్రాయంతో చాలామంది చరిత్రకారులు అంగీకరించడంలేదు. అశోకుని తర్వాత వచ్చిన మౌర్యరాజులు బలహీనులు కావటం, వారిలో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, గ్రీకుల దండయాత్రలు మౌర్యసామ్రాజ్య పతనానికి కారణాలు.

## 11.8 పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి.

1. చంద్రగుప్త మౌర్యుని జీవిత విశేషాలు, అతడు సాధించిన కార్యాలను వివరించండి.
2. అశోకుని గొప్ప చక్రవర్తిగా ఎందుకు పరిగణించవచ్చో విశదీకరించండి.
3. అశోకుని మతవిధాన ప్రాముఖ్యతను, ఫలితాలను పరిశీలించండి.
4. మౌర్యసామ్రాజ్య పతనానికి దారితీసిన కారణాలను విమర్శనాత్మకంగా సమీక్షించండి.

II. దిగువ ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. చంద్రగుప్త మౌర్యునికి సంబంధించి కాల నిర్ణయం (chronology) వంశావళి (ancestry) గురించి రాయండి.
2. బిందుసారుడు సాధించిన కార్యాలను వర్ణించండి.
3. అశోకుని పుట్టుక, సింహాసనాగమనం గురించి ప్రతిపాదించబడిన వాదనలను తెలుపండి.
4. అశోకుని పాలనలో కళింగయుద్ధ ప్రాముఖ్యతను పరిశీలించండి.

BRAOU

## 11.9 ఉపయుక్త గ్రంథాలు:


1. Basham A.L. : *The wonder that was India.*
2. Bhandarkar D.R. : *Asoka*
3. Dikshitar V.R. : *Mauryan polity.*
4. Kosambi D.D. : *The Culture and Civilization of Ancient India – an Historical outline.*
5. Mookerjee R.K. : *Chandragupta Maurya and his times.*
6. Majumdar R.C. (ed) : *The Age of Imperial Unity, Bharatiya Vidya Bhavan Series, Vol.II.*
7. Majumdar R.C., Rayachaudhari H.C. & Datta K.K. : *An Advanced History of India.*
8. Nilakanta Sastri K.A. (ed) : *The Age of Nandas and the Mauryas.*

9. Rapson (ed) : *Cambridge History of India, Vol.I.*

10. Raychaudhari H.C. : *Political History of Ancient India.*

11. Romila Thapar : *History of India, Vol.I.*

12. Romila Thapar : *Asoka and the decline of the Mauryas.*

13. Sircar D.C. : *Inscriptions of Asoka.*

14. Vincent Smith : *Asoka*

15. వారణాసి యశోదాదేవి & బి.ఎస్.ఎల్.హనుమంతరావు : భారతదేశ చరిత్ర – సంస్కృతి, ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ.

– కే. సుబ్రమణ్యం

BRAOU

# భాగం - 12 మౌర్యుల పరిపాలన, మౌర్యయుగంలో సాంఘిక, ఆర్థిక పరిస్థితులు

విషయక్రమం


12.0 లక్ష్యాలు

12.1 పరిచయం

12.2 పరిపాలన

12.2.1 రాజు

12.2.2 మంత్రిపరిషత్

12.2.3 పౌర, జనపద

12.2.4 ఉద్యోగ సిబ్బంది

12.2.5 రాజ్య విభాగాలు

12.2.6 పాటలీపుత్ర పరిపాలన

12.2.7 ఆదాయ, వ్యయాలు

12.2.8 న్యాయపాలన

12.2.9 సైన్యం

12.2.10 గూఢచారి వ్యవస్థ

12.3 సాంఘిక పరిస్థితులు

12.3.1 మతపరిస్థితులు

12.3.2 ఆర్థిక పరిస్థితులు

12.4 సంగ్రహంగా

12.5 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు

12.6 పరీక్ష నమూనా ప్రశ్నలు

12.7 ఉపయుక్త గ్రంథాలు


B R A O U

## 12.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) మౌర్యుల పరిపాలన ముఖ్య లక్షణాలు.

2) మౌర్యుల కాలంలో సాంఘిక, ఆర్థిక పరిస్థితులు.

## 12.1 పరిచయం

భారతదేశ చరిత్రలో మౌర్యయుగం ఒక ముఖ్యమైన కాలం. మౌర్య పరిపాలన బాగా అభివృద్ధి చెందిన పరిపాలన. మొగల్ పరిపాలన కంటే మౌర్యుల పరిపాలనా వ్యవస్థ బాగా అభివృద్ధి చెందినదన్న అభిప్రాయాన్ని విన్సెంట్ స్మిత్ వ్యక్తంచేశారు. ఆనాటి సాహిత్య, పురావస్తు ఆధారాలవల్ల మౌర్యులకాలం నాటి సాంఘిక, ఆర్థిక పరిస్థితుల గురించి మనకు తెలుస్తుంది. ఆవిషయాలు ఈ పాఠంలో వివరించడం జరిగింది.

## 12.2 పరిపాలన

### 12.2.1 రాజు

మౌర్యులకాలంలో రాజుకు అనేక అధికారాలున్నాయి. మంత్రులను, ముఖ్య అధికారులను నియమించి వారిని అజమాయిషీ చేయడం, ప్రభుత్వ నియమాలను, చట్టాలను రూపొందించడం, న్యాయపరిపాలన, రాజుకున్న ముఖ్యమైన అధికారాలు. రాజుకు అపారమైన అధికారాలున్నప్పటికీ అతను నిరంకుశుడు కాదు. మౌర్యుల కాలంనాటి రాజు 'రాజ్యాంగ బద్ధమైన రాజు' అని రామచంద్ర దీక్షితార్ వ్యాఖ్యానించాడు. రాజు తండ్రివంటివాడనే అభిప్రాయం ఆ రోజుల్లో ఉండేది. కళింగ శాసనంలో అశోకుడు, "ప్రజలందరూ నా పిల్లలే" అని ప్రకటించాడు. "తల్లిదండ్రులు తమ పిల్లలను సరైన సంరక్షకులకు అప్పజెప్పినట్లు, నేను నా ప్రజల యోగక్షేమాల బాధ్యత, 'రాజుక'వంటి అధికారులకు అప్పజెప్పినాను" అని అశోకుడు నాల్గవ స్తంభ శాసనంలో ప్రకటించాడు. తను ఏ పని చేసినా, అది ప్రజలపట్ల తనకున్న బాధ్యత నిర్వర్తించుకొనడానికని, ప్రజలు సుఖంగా జీవించి స్వర్గాన్ని చేరుకోవాలన్నదే తన ఆకాంక్ష అని కూడా అశోకుడు ఆరవ శిలాశాసనంలో ప్రకటించాడు. తనను ఎల్లవేళలా, ఎక్కడ ఉన్నప్పటికీ, ప్రజలు కలుసుకోవచ్చని కూడా అశోకుడు ప్రకటించాడు. అశోకుడు తన ప్రజలయెడ తండ్రివంటి వాడనని విశ్వసించినాడని చెప్పటానికి, పైనుదహరించిన అశోకుని ప్రకటనలే నిదర్శనాలు. రాజు ప్రజల పట్ల తండ్రివలె వ్యవహరించాలన్న ఆదర్శం, కౌటిల్యుని 'అర్థశాస్త్రం'లో కూడా పేర్కొనబడింది. ప్రజల సుఖమే రాజు సుఖం, వారి సంక్షేమమే రాజు సంక్షేమం, రాజు క్షేమం తన సుఖం వల్లకాకుండా ప్రజల సుఖంవల్ల లభిస్తుంది' అని 'అర్థశాస్త్రం'లో కౌటిల్యుడు వ్యాఖ్యానించాడు.

### 12.2.2 మంత్రిపరిషత్

రాజుకు అనేక బాధ్యతలుండడంవల్ల వాటి నిర్వహణలో అతనికి సహాయపడటానికి మంత్రిపరిషత్ ఉండేది. మంత్రి పరిషత్‌లోని సభ్యులను రాజే నియమించేవాడు. రాజు ఇష్టానుసారం, వారిసంఖ్య మారుతూ ఉండేది. మంత్రిపరిషత్ ముఖ్యంగా సలహా సంఘంగా వ్యవహరించేది. రాజు నిర్ణయాలను, విధానాలను చర్చించి వాటికి సంబంధించిన ఉత్తరువులను వాటిని అమలుపరిచే అధికారులకు, మంత్రిపరిషత్ తెలియజేసేది. మంత్రి పరిషత్‌కు 'యుక్త' అనే అధికారుల పనిని పర్యవేక్షించే అధికారం ఉందని అశోకుని శిలాశాసనాల ద్వారా మనకు తెలుస్తుంది.

### 12.2.3 పౌర, జనపద

మౌర్యుల కాలంలో 'పౌర,' 'జనపద' అనే సభలున్నట్లు అశోకుని శాసనాల (4వ స్తంభశాసనం. 8వ శిలాశాసనం) ద్వారా తెలుస్తుంది. బహుశా, రాజ్యంలోని ప్రముఖ వ్యక్తులు ఆ సభలో సభ్యులుగా ఉండేవారు. 'పౌర' అనేది పట్టణాలకు సంబంధించిన సభ. అదేవిధంగా 'జనపద' గ్రామీణ ప్రాంతాలకు సంబంధించింది. రాజు విధానాలను చర్చించి ఆమోదించే అధికారం ఈ సభలకుండేది.

### 12.2.4 ఉద్యోగ సిబ్బంది

మౌర్యుల కాలంలో అనేకమంది ఉద్యోగులున్నట్లు 'అర్థశాస్త్రం,' 'ఇండికా,' అశోకుని శాసనాలద్వారా తెలుస్తుంది. 'సమాహర్త' అనే అధికారి మొత్తం రాజ్యంలో శిస్తు వసూలు పర్యవేక్షించేవాడు. ప్రభుత్వ ఖర్చును అజమాయిషీ చేసే అధికారం కూడా అతనికుండేది. ప్రతి ప్రభుత్వ విభాగానికి 'అధ్యక్షుడు' అనే శాఖాధిపతి ఉండేవాడు. ఈ క్రింద పేర్కొనబడిన ముఖ్యమైన విభాగాలు మౌర్యుల కాలంలో ఉన్నట్లు 'అర్థశాస్త్రం'లో రాయబడింది.

ఖజానా, గనులు, నాణేల ముద్రణ, బంగారం, వ్యాపారం, అడవులు, ఉత్పత్తి, ఆయుధాల నిల్వ, తూనికలు, కొలతలు, చేనేత, వ్యవసాయం, సైన్యం, విదేశీయులకు అనుమతి పత్రాలు (pass ports), గూఢచారులు, మత సంస్థలు, జూదం, వేశ్యలు, 'రేవుపట్టణాలు ఆనాటి విభాగాలు. శాఖాధిపతులైన అధ్యక్షులకు విశేషమైన అధికారాలుండేవి. 'యుక్త,' 'ప్రదేశిక,' 'రాజుక,' 'మహామాత్ర,' 'ధర్మమహామాత్ర,' 'ప్రతివేదిక' అనే అధికారుల గురించి అశోకుని శాసనాలలో ప్రస్తావించబడింది. 'యుక్త,' అనే అధికారి గణాంకాధికారి. 'ప్రదేశిక,' 'ప్రదేశ'

అనే ప్రాంతానికి అధికారి. 'రాజుక' ప్రజాసంక్షేమ అధికారిగా ఉంటూ, న్యాయాధిపతిగా కూడా వ్యవహరించేవాడు. 'మహామాత్రులు' ఉన్నత శ్రేణికి చెందిన అధికారులు. 'ధర్మమహామాత్రులు' ధర్మ ప్రచారం కొరకు నియుక్తులైన అధికారులు. 'ప్రతివేదిక' అనే అధికారి రాజుకుపయోగపడే సమాచారాన్ని ప్రోగుచేసి, దానిని రాజుకు అందజేసేవాడు. ఆ రోజుల్లో అధికారులకు జీతాలు ఉండేవి. 'సేనాపతి' జీతం 48,000 పానలని, ఖజానాధికారి జీతం 24,000 పానలని, గణాంకులకు, గుమస్తాలకు 500 పానలు జీతమని 'అర్థశాస్త్రం'లో పేర్కొనబడింది. అయితే, ఆ జీతాలు నెలకో, సంవత్సరానికో తెలియదు. పానవిలువ కూడా తెలియదు.

### 12.2.5 రాజ్య విభాగాలు

రాజ్యం, రాష్ట్రాలుగా విభజించబడింది. ప్రతి రాష్ట్రానికి ఒక రాజప్రతినిధి ఉండేవాడు. సామాన్యంగా రాజవంశానికి చెందిన వారే రాజప్రతినిధిగా నియమితులయ్యేవారు. అశోకుని కాలంలో కనీసం 3 రాష్ట్రాలకు రాజు కుటుంబ సభ్యులే రాష్ట్రాధిపతులుగా ఉన్నట్లు అశోకుని శాసనాల ద్వారా తెలుస్తూంది. పంజాబ్, ఆఫ్ఘనిస్తాన్, కాశ్మీర్ ప్రాంతాలు, ఉత్తరాపథ రాష్ట్రంలో ఉండేవి. తక్షశిల ఆ రాష్ట్రానికి రాజధాని. పడమటి ప్రాంతంలోనున్న గుజరాత్, సౌరాష్ట్ర, మాళ్వప్రదేశాలన్నీ ఒక రాష్ట్రంగా ఏర్పాటైనాయి. ఆ రాష్ట్రానికి ఉజ్జయిని రాజధాని. వింధ్య పర్వతాల దక్షిణానవున్న ప్రాంతాలన్నీ ఒక రాష్ట్రంగా ఏర్పాటైనాయి. దక్షిణ రాష్ట్రానికి సువర్ణగిరి రాజధాని. కళింగ రాజ్యం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటై ఉండొచ్చు.

ప్రతి రాష్ట్రంలో 'అహార,' 'విషయ,' 'ప్రదేశ' అనే విభాగాలుండేవి. 'అహార'కు అధిపతి 'రాజుక.' 'ప్రదేశ'కు అధిపతి 'ప్రదేశిక.' 'స్థానిక' అనే ఒక అధికారి విభాగానికి అధికారిగా ఉండేవాడు. 5 నుండి 10 గ్రామాల కూటమికి 'గోప' అనే అధికారి ఉండేవాడు. గ్రామానికి అధిపతి 'గ్రామణి.' గ్రామవృద్ధుల సహాయంతో అతను గ్రామాన్ని పరిపాలించేవాడు.

### 12.2.6 పాటలీపుత్ర పరిపాలన

నగర పాలనకు ప్రత్యేక ఏర్పాటు వుండడం, మౌర్యుల పరిపాలనలో ఒక ప్రత్యేకత. ప్రతి నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు, 'నగరక' అనే అధికారి వుండేవాడు. రాజధాని నగరమైన పాటలీపుత్రం కొరకు ప్రత్యేక ఏర్పాటు చేయబడింది. మెగస్తనీస్ రచించిన 'ఇండికా'లో, పాటలీపుత్ర పరిపాలన గురించి చాలా వివరాలున్నాయి. పాటలీపుత్ర పరిపాలన కొరకు, మొత్తం 30 సభ్యులుండే 6 కమిటీలుండేవి. ప్రతి కమిటీలో 5గురు సభ్యులుండేవారు. ఈ క్రింద పేర్కొనబడిన విషయాలను గురించి, ఒక్కొక్క కమిటీ బాధ్యత వహించేది: (1) పరిశ్రమలు (2) విదేశీయుల సంక్షేమం (3) జనన మరణాల నమోదు (4) వర్తక, వ్యాపారం (5) ఉత్పత్తి చేయబడిన సరకులపై పర్యవేక్షణ (6) అమ్మిన వస్తువులపై పన్ను వసూలు చేయడం.

B R A O U

### 12.2.7 ఆదాయ, వ్యయాలు

భూమిశిస్తు ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం సమకూర్చింది. సామాన్యంగా పంటల్లో నాల్గవ వంతు భూమి శిస్తుగా వసూలు చేసేవారు. కానీ, భూమిశిస్తు కాక, నీటిపన్ను, వన్య సంపద పన్ను, గనులు, పరిశ్రమలు చెల్లించే పన్ను, సరిహద్దు ప్రాంతంలో ఎగుమతులు, దిగుమతులపై వసూలుచేసే పన్ను, న్యాయ స్థానాలు విధించే జరిమానాలు, ప్రభుత్వం జారీ చేసే అనుమతి పత్రాలకు వసూలు చేసే రుసుం వల్ల కూడా, ప్రభుత్వానికి తగినంత ఆదాయం సమకూరేది.

రాజు కొరకు, రాజ భవనంలోని వారి పోషణకు, ప్రభుత్వపు ఆదాయంలో ఎక్కువ భాగం ఖర్చు అయ్యేది. అధికారుల జీతాలకు, సైన్య పోషణకు కూడా, ఎక్కువ డబ్బు ఖర్చు అయ్యేది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలుపరచడానికి కూడా, మౌర్య రాజులు ప్రభుత్వ ఆదాయాన్ని ఖర్చు చేసేవారు. వైద్యశాలల నిర్వహణకు, తోటలు, బాటలు, మొదలైన ప్రజాసౌకర్యాల ఏర్పాటుకు కూడా, ప్రభుత్వం డబ్బు ఖర్చు చేసేది.

### 12.2.8 న్యాయపాలన

రాజు అత్యున్నత న్యాయాధికారి, గ్రామాల్లో, వివిధ స్థాయిలకు చెందిన న్యాయ స్థానాలుండేవి. ఆస్తి హక్కు, తదితర వివాదాలను ధర్మ స్థానాలలో నిర్ణయించేవారు. దొంగతనం, హత్య, తదితర నేరాలను 'కంటకశోధనశాల'ల్లో విచారించే వారు. శిక్షలు కఠినంగా వుండేవి. జరిమానాలు విధించడం, కొరడాలతో కొట్టడం, కారాగారవాసం, ఉరి తీయడం వంటి శిక్షలు విధించేవారు.

### 12.2.9 సైన్యం

మౌర్య చక్రవర్తులు పెద్ద శాశ్వత సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. చంద్రగుప్త మౌర్యుని కాలంలో, 60,0000 కాల్బలం, 30,000 అశ్వదళం, 9000 గజదళాలుండేవని, 'ప్లినీ' అనే గ్రీకు చరిత్రకారుడు రాశాడు.

సైన్యంలో రథబలం కూడా వుండేది. సైన్యానికి అధిపతి 'సేనాధిపతి'. సైన్యానికి సంబంధించిన విషయాలను పర్యవేక్షించడానికి 6 కమిటీలుండేవి. ఒక్కొక్క కమిటీలో 5గురు సభ్యులుండేవారు. ఆ 6 కమిటీలు ఈ క్రింద పేర్కొనబడిన విషయాలకు బాధ్యత వహించేవి. 1. రవాణా ఏర్పాటు 2. కాల్బలం 3. అశ్వదళం 4. రథబలం 5. గజదళం 6. నౌకాదళం.

### 12.2.10 గూఢచారి వ్యవస్థ

మౌర్యుల కాలంలో ప్రభుత్వం చాలా మంది గూఢచారులను నియమించింది. ఆ రాజుల్లో, గూఢచారుల వ్యవస్థకు చాలా ప్రాముఖ్యత వుండేది. గూఢచారులద్వారా రాజ్యంలోని విశేషాలను, రాజులు తెలుసుకోవాలని కౌటిల్యుడు 'అర్థశాస్త్రం'లో రాశాడు. సమాచార సేకరణ కొరకు, గూఢచారులు మారువేషంలో ప్రజలలో తిరగాలని, భిక్షగాళ్ళుగా, వర్తకులుగా, విద్యార్థులుగా, వేశ్యలుగా, వేషధారణ చేయాలని 'అర్థశాస్త్రం'లో సలహా ఇవ్వబడింది.

మౌర్యుల పరిపాలనా వ్యవస్థలో, ఆధునిక పరిపాలనా లక్షణాలు చాలా వుండేవి. ఆనాటి పరిపాలనా వ్యవస్థ బాగా అభివృద్ధి చెందిన వ్యవస్థ. అయితే, అందులో కొన్ని లోపాలు కూడా లేకపోలేదు. విశేష అధికార కేంద్రీకరణ, మౌర్యుల పరిపాలనలోని ముఖ్యమైన లోపం. రాజధానికి చాలా దూరంగా వున్న స్థానిక అధికారుల నియామకం కూడా, చక్రవర్తి చేతుల్లోనే వుండేది. చిన్నచిన్న నిర్ణయాలకు కూడా, స్థానిక అధికారులు కేంద్ర ప్రభుత్వ అనుమతి కొరకు, ఎదురు చూడవలసిన అవసరం వుండేది. అటువంటి పూర్తిగా కేంద్రీకృతమైన ప్రభుత్వం, రాజు శక్తివంతుడైనప్పుడు సక్రమంగానే వుండేది. కానీ, రాజు బలహీనుడైనప్పుడు ఆ వ్యవస్థ కుంటుపడింది.

## 12.3 సాంఘిక పరిస్థితులు

మౌర్యుల కాలంలో 7 కులాలున్నట్లు, మెగస్తనీస్ 'ఇండికా'లో రాశాడు. అతడు పేర్కొనిన 7 కులాలు: (1) వేదాంతులు (2) రైతులు (3) సైనికులు (4) పశు కాపరులు (5) కార్మికులు (6) న్యాయాధికారులు (7) సలహాదారులు. మెగస్తనీస్ మన దేశంలోని పరిస్థితులను సరిగ్గా అర్థం చేసుకోనందువల్ల, సమాజంలో 7 కులాలుండేవని రాశాడు. అతడు కులానికి, వృత్తికి వున్న వ్యత్యాసాన్ని గమనించలేదు. వాస్తవంగా ఆ రోజుల్లో కూడా 4 కులాలే వుండేవి. సమాజంలో అగ్రకులాలైన బ్రాహ్మణ, క్షత్రియులకు ప్రాముఖ్యత వుండేది. వ్యాపారస్తులైన వైశ్యులు కూడా, సమాజంలో ప్రాముఖ్యత కొరకు తాపత్రయపడ్డారు. కానీ వారికి, బ్రాహ్మణ క్షత్రియులతో సమాన స్థానముండేది కాదు. సమాజంలో అట్టడుగున వున్న శూద్రులకు, అనేక ఇబ్బందులు వుండేవి. కులాంతర వివాహాలు నిషేధింపబడ్డాయి. వృత్తి మార్పిడి జరిగేది కాదు. ఎక్కువ మంది కులవృత్తినే పాటించేవాళ్ళు. కానీ, విదేశీయుల్లు మన సమాజంలో కలిసిపోవడం వల్ల, బౌద్ధ, జైన, మతాల ప్రభావం వల్ల, కుల వ్యవస్థ కట్టుబాట్లు కొంత సడలినాయి.

సమాజంలో బానిసలు వుండేవారు. అశోకుని శాసనాలలో, 'అర్థశాస్త్రం'లో బానిసల ప్రస్తావన వుంది. కానీ, 'ఇండికా'లో మెగస్తనీస్, 'భారతదేశంలో ఒక్క బానిస కూడా లేడు' అని రాశాడు. అది నిజంకాదు. బహుశా, మనదేశంలోని బానిసల పరిస్థితి, గ్రీకు దేశాల్లో కంటే చాలా మెరుగ్గా వుండడంవల్ల, మెగస్తనీస్ మన దేశంలో బానిసలు అసలే లేరని అపోహ పడ్డాడేమో!

సమాజంలో స్త్రీలకు గౌరవం ఉండేది. కాని, వారికి పురుషులతో సమాన హక్కులు లేవు. రాజులు, సంపన్నులు, బహుభార్యత్వాన్ని పాటించినారు. స్త్రీ సంక్షేమం కొరకు, మౌర్యుల కాలంలో ప్రత్యేక అధికారులుండేవారు. స్త్రీలు అనేక రంగాలలో, పురుషులు చేసే పనిని కూడా చేసినట్లు, గ్రీకుల రచనలవల్ల తెలుస్తుంది. వేదాంతం, లలిత కళలలో ప్రావీణ్యత సంపాదించినవారేకాక, రాజుకు రక్షక భటులుగా కూడా స్త్రీలు వుండేవారు.

భారతీయులు, నిరాడంబరంగా, ఉన్నత ఆశయాలతో జీవించేవారని, గ్రీకు రచయితలు ప్రశంసించారు. దొంగతనాలు లేవని, ప్రజలు అసత్యం పలికేవారు కాదని, ఆస్తికి సంబంధించిన వ్రాతపూర్వకమైన ఒప్పందాలు వుండేవి కావని, అన్ని లావాదేవీలు నోటి మాటలతోనే జరిగేవని, గ్రీకు రచయితలు వ్యాఖ్యానించారు. ఇండ్లకు తాళాలు వేసుకునే అవసరం వుండేది కాదని. ఆస్థి సంరక్షణకు ఎటువంటి అవరోధాలు లేవని కూడా, గ్రీకు రచయితలు రాశారు. వారు రాసిన విషయాలల్లో కొంత అతిశయోక్తి వుంది. అయితే వారి రచనల వల్ల, ఆ రోజుల్లో, భారతీయుల్లో మంచి సంస్కృతి వుండేదన్న సత్యాన్ని మనం గ్రహించవచ్చు. 'ఉత్సవ' 'సమాజ' అనే సామూహిక కార్యక్రమాలు ఆ రోజుల్లో వున్నట్లు, అశోకుని శాసనాల వల్ల తెలుస్తుంది. శివ, బ్రహ్మ, సరస్వతి, దేవతల గౌరవార్థం 'సమాజ' ఉత్సవాలు జరిగేవి. వినోద కార్యక్రమాలు, ఆ ఉత్సవాల సందర్భంగా, ఏర్పాటు చేసేవారు. అటువంటి కార్యక్రమాల్లోని కొన్ని సందర్భాలలో, తీవ్ర ప్రమాదాలు జరిగి, ప్రాణ నష్టానికి కూడా దారితీసేవి. బహుశా, అందువల్లనే అశోకుడు కొన్ని 'సమాజ' కార్యక్రమాలను రద్దు చేసినట్లు, ఒక శాసనంలో ప్రకటించాడు.

---

I. మీ అవగాహనను పరీక్షించుకోండి

---

1) మౌర్యరాజు నిరంకుశుడా?

2) పాటలీపుత్ర నగరం పరిపాలనా విధానాన్ని వివరించండి?

BRAOU

## 12.3.1 మత పరిస్థితులు

ప్రజాజీవన విధానంలో, మతానికి చాలా ప్రాముఖ్యత వుండేది. బౌద్ధమతం, జైన మతం, వైదికమతం, ఆనాటి ముఖ్యమైన మతాలు. పురోహితులకు, సమాజంలో చాలా పలుకుబడి వుండేది. 'శ్రమణులు' అనే సన్యాసులకు కూడా, సమాజంలో గౌరవం ఉండేది. వారిలో జ్యోతిష్యులు, వైద్యులు, వేదాంతులు కూడా వుండేవారు.

జంతుబలి, నరబలి కూడా, కొన్ని సందర్భాలలో జరిగేవి. అశోకుడు, అటువంటి బలి జరుగకుండా వుండడానికి, ప్రయత్నించాడు. "అజీవకులు" "నిర్గ్రంధులు", అనే మత వర్గాలు కూడా, మౌర్యుల కాలంలో వున్నారు. వారిలో బ్రాహ్మణ, బ్రాహ్మణేతర" సాంప్రదాయాలను కూడా, పాటించేవారున్నారు. "అజీవకులు", "నిర్గంధులు" కూడా, సన్యాసులే. నిర్గంధులు నగ్నంగా తిరగడం వల్ల, వారిని 'నగ్న సన్యాసులని' పిలిచేవారు. అశోకుడు బౌద్ధమత ప్రచారం చేయడంవల్ల, అతని కాలంలో బౌద్ధమతానికి చాలా ప్రాముఖ్యత లభించింది. అయితే ఆ రోజుల్లో కూడా, దేశంలో అధిక సంఖ్యాకులు, హిందువులే. హిందూ దేవతల్లో 'ఇంద్ర, వరుణ,

[illegible], [illegible], వాసుదేవు'లను, ప్రజలెక్కువగా పూజించేవారు. కొన్ని ప్రాంతాలలో, జైన మతాన్ని ఆచరించేవారు, ఎక్కువగా వుండేవారు. చంద్రగుప్త మౌర్యుని కాలంలో, జైనమతానికి రాజపోషణ లభించింది.

### 12.3.2 ఆర్థిక పరిస్థితులు

మౌర్యుల కాలంలో కూడా ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా వ్యవసాయం మీదనే, ఆధారపడింది. జనాభాలో అధిక సంఖ్యాకులు, వ్యవసాయం మీద ఆధారపడ్డారు. సమాజంలో ఎక్కువమంది గ్రామాలలో నివసించేవారు. కొత్త ప్రాంతాలను వ్యవసాయ యోగ్యంగా చేయడానికి జరిగే కార్యక్రమాన్ని, 'అర్థశాస్త్రం'లో కౌటిల్యుడు వర్ణించినాడు. అధిక జనాభా వున్న ప్రాంతాల నుండి రైతులను అధిక సంఖ్యలో, కొత్త ప్రాంతాలకు తరలించి, అక్కడ వ్యవసాయానికి వారిని నియోగించేవారు. వ్యవసాయానికి అవసరమైన నీటి పారుదల వసతులను, ప్రభుత్వమే ఏర్పాటు చేసేది.

పరిశ్రమల వల్ల కూడా ప్రజలకు జీవనాధారం లభించేది. నేత పరిశ్రమ, చెక్క సామాను తయారు చేయడం, ఆయుధాల పరిశ్రమ, గృహోపకరణాల ఉత్పత్తి, వ్యవసాయ పనిముట్ల తయారీ, మొదలగు పరిశ్రమల వల్ల అనేక మందికి జీవనాధారం లభించేది. ఉత్పత్తి అయిన ప్రతి వస్తువు మీద పన్ను విధించేవాళ్ళు. ప్రతి వస్తువు మీద, ఆ వస్తువు తయారైన తేదీని కూడా ముద్రించేవారు. అందువలన, ప్రజలకు పాత, కొత్త వస్తువుల వ్యత్యాసం తెలిసేది. సరుకుల అమ్మకాన్ని ప్రభుత్వాధికారులు పర్యవేక్షించారు.

ఆ కాలంలో బ్యాంకులు లేవు. కానీ, వడ్డీ వ్యాపారం అభివృద్ధి చెందినట్లు, సమకాలీన రచనల ద్వారా తెలుస్తూంది. రాజ్యంలోని చక్కని పరిపాలన, వ్యాపారాభివృద్ధికి తోడ్పడింది. సిరియా, ఈజిప్ట్, తదితర దేశాలతో, భారతీయ వర్తకులు వ్యాపారం చేశారు. ముఖ్యంగా, నాణ్యమైన చేనేత వస్త్రాలను, ఇతర దేశాలకు ఎగుమతి చేసేవారు. ఎక్కువగా, విలాస వస్తువులను, మత్తు పానీయాలను దిగుమతి చేసుకునేవారు. స్వదేశీ, విదేశీ వ్యాపారం మీద, ప్రభుత్వ పర్యవేక్షణ వుండేది. మన దేశం నుండి గ్రీక్ దేశాలు చాలా విలువైన వస్తువులను దిగుమతి చేసుకోవడం వల్ల, రోమన్ బంగారం ఎక్కువగా భారతదేశానికి చేరుతుండిందని, 'ప్లినీ' అనే చరిత్రకారుడు విచారించాడు. 'కర్షపన' అనే రాగి నాణెం, ఆ రోజుల్లో చెలామణిలో వుండేది. 'కకాని' అనే చిన్న రాగి నాణేలు కూడా, వాడుకలో వుండేవి.

"శ్రేణులు" ఆర్థిక రంగంలో ముఖ్యమైన పాత్ర వహించాయి. చాలా వృత్తులకు, "శ్రేణులుం'డేవి. నేతపని వారికి, వడ్రంగి పనివారికి, నూనె గానుగల్లో పని చేసే వారికి, మేదరి వాళ్ళకు, ఇంకా ఇతర వృత్తుల వాళ్లకు, ప్రత్యేక 'శ్రేణు'లుండేవి.

B R A O U

### III. మీ అవగాహనను పరీక్షించుకోండి

1) మౌర్యుల కాలంలో, వర్ణ వ్యవస్థ, స్త్రీల పరిస్థితి, సామాన్య ప్రజల స్వభావం గురించి రాయండి
2) మౌర్యుల కాలం నాటి ఆర్థిక వ్యవస్థ గురించి రాయండి

## 12.4 సంగ్రహంగా

మౌర్యుల పరిపాలనా వ్యవస్థ బాగా అభివృద్ధి చెందింది. అనేక అధునిక పరిపాలనా లక్షణాలు, మౌర్యుల పరిపాలనా వ్యవస్థలో వుండినాయి. రాజు, ప్రజలకు తండ్రి వంటి వాడు అనే అభిప్రాయం ఆ రోజుల్లో వుండింది. పాటలీపుత్రంలో వున్నట్లు, నగర పాలనకు ప్రత్యేక పరిపాలనా ఏర్పాట్లు, మౌర్యుల పరిపాలనలోని విశిష్ట లక్షణాలల్లో ఒకటి. మెగస్తనీసు, మౌర్యుల కాలంలో 7 కులాలున్నాయని రాశాడు. కానీ మౌర్యయుగంలో కూడా 4 ముఖ్యమయిన కులాలుండేవి. ఆ రోజుల్లో బౌద్ధమతాన్ని చాలామంది ప్రజలు అవలంబించారు. మౌర్యుల అర్థిక వ్యవస్థ ఎక్కువగా వ్యవసాయం మీద అధారపడింది. వ్యాపారం అభివృద్ధి చెందింది. మొత్తంమీద దేశం సుసంపన్నంగా వుండింది.

## 12.5 మీ అవగాహనను పరీక్షించుకోండి – జవాబులు

I 1) మౌర్యుల కాలం నాటి రాజుకు, అనేక అధికారాలున్నప్పటికీ, అతను నిరంకుశుడు కాదు. రాజు ప్రజలకు తండ్రి వంటివాడు అనే అభిప్రాయం ఆ రోజుల్లో వుండేది. రాజుకు మంత్రి పరిషద్ సలహాలిచ్చేది. పుర, జానపద, ఆ రోజుల్లో వుండడం వల్ల కూడా, మౌర్య రాజు నిరంకుశుడు కాదు అన్న విషయం, ఋజువవుతూంది.

2) పాటలీపుత్ర పరిపాలనకు 5 గురు చొప్పున సభ్యులుండే 6 కమిటీలుండేవి. ఒక్కొక్క కమిటీ ఒక్కొక్క విషయం గురించి పర్యవేక్షించేది.

II 1) మౌర్యుల కాలంలో కూడా సమాజంలో నాలుగు ముఖ్యమయిన కులాలువుండేవి. సమాజంలో 7 కులాలుండేవి అన్న మెగస్తనీస్ వ్యాఖ్యానం నిజంకాదు. విదేశీయుల (గ్రీకుల) ప్రభావం వల్ల, బౌద్ధ మత ప్రభావం వల్ల, కుల వ్యవస్థ కట్టుబాట్లు సడలి వుండవచ్చు. బానిసలుండేవారు. వారి వట్ల యజమానులు కఠినంగా ప్రవర్తించలేదు. స్త్రీలను సమాజంలో గౌరవించారు. కానీ వారిని పురుషులతో సమానంగా చూడలేదు. బహు భార్యత్వము వుండింది. స్త్రీలు అనేక వృత్తులలో వుండేవారు. అరోజుల్లో స్త్రీలలో వేదాంతినులు, అంగరక్షకులు కూడా వున్నారు.

2) సమాజంలో అధిక సంఖ్యాకులు వ్యవసాయంపై అధారపడినారు. బట్టల తయారీ, పడవల నిర్మాణం, వ్యవసాయ పని ముట్ల తయారీ, నిత్యావసర వస్తువుల తయారీ, చెక్కపని, మొదలయిన ఇతర వృత్తులు కూడా, ప్రజలకు జీవనాధారాన్ని కలిగించాయి. స్వదేశీ, విదేశీ వ్యాపారం, అభివృద్ధి చెందినాయి. విదేశీయులు అనేక భారతీయ వస్తువులను దిగుమతి చేసుకున్నారు. నాణేలు ఉపయోగించేవారు. శ్రేణులు వుండేవి.

BRAOU

## 12.6 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. మౌర్య పరిపాలనా విధాన ముఖ్య లక్షణాలను వివరించి అందులోని మంచి లక్షణాలను లోపాలను తెలుపుము
2. మౌర్యుల కాలంలో సాంఘిక అర్థిక పరిస్థితులను వివరింపుము

**II క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయుము**

1. మౌర్యుల కాలంలో వ్యాపార పరిస్థితిని తెలుపుము
2. మౌర్యుల కాలంలో మత పరిస్థితులను వివరింపుము

## 12.7 ఉపయుక్త గ్రంథాలు:


| | | | |
|---|---|---|---|
| 1. | Basham A.L | : | *The Wonder that was India* |
| 2. | Bhandarkar D.R | : | *Asoka* |
| 3. | Dikshitar V.R | : | *Mauryan Polity* |
| 4. | Kosambi D.D | : | *The Culture and Civilization of Ancient of India – An Historical Outline* |
| 5. | Majumdar R.C (ed) | : | *The Age of Imperial Unity, Bharatiya Vidya Bhavan Series, Vol. II.* |
| 6. | Majumdar R.C. H.C. Raychaudhari H.C & Datta K.K. | : | *An Advanced History of India* |
| 7. | Mookerjee R.K. | : | *Chandragupta Maurya and his times* |
| 8. | Nilakanta Sastri K.A (ed) | : | *The Age of Nandas and the Maouryas* |
| 9. | Rapson (ed) | : | *Cambridge History of India, Vol.I.* |
| 10. | Raychaoudhari H.C | : | *political History of Ancient India* |
| 11. | Romila Thapar | : | *History of India, Vol.I.* |
| 12. | Romila Thapar | : | *Asoka and the Decline of the Mayryas* |
| 13. | Sircar D.C | : | *Inscriptions of Asoka* |
| 14. | Vincent Smith | : | *Asoka* |
| 15. | వారణాశి యశోదాదేవి & బి.యస్.యల్.హనుమంతరావు | : | భారతదేశ చరిత్ర-సంస్కృతి, ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ |


—కె.సుబ్రహ్మణ్యం.

BRAOU

# భాగం - 13 సంగం యుగం - సాహిత్యం, దాని ప్రాముఖ్యత

విషయక్రమం


13.0 లక్ష్యాలు

13.1 పరిచయం

13.2 కాలం, అర్థం

13.3 మొదటి సంగం

13.4 రెండవ సంగం

13.5 మూడవ సంగం

13.6 సంగం సాహిత్యం

- 13.6.1 శిలప్పదికారం
- 13.6.2 మణిమేఖలై
- 13.6.3 సాహిత్య ప్రాముఖ్యత

13.7 సంగ్రహంగా

13.8 మీ అవగాహనను పరీక్షించుకోండి జవాబులు

13.9 పరీక్ష నమూనా ప్రశ్నలు

13.10 ఉపయుక్త గ్రంథాలు


## 13.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వలన ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి

1) సంగం అర్థం, సంగం కాలం

2) మూడు సంగంల గురించి

3) సంగం సాహిత్యంలోని ముఖ్యమయిన గ్రంథాల గురించి

4) సంగం సాహిత్యం విలువ గురించి

## 13.1 పరిచయం

తమిళుల చరిత్రలో సంగం యుగం చాలా ముఖ్యమైంది. కొంతమంది చరిత్ర కారులు, తమిళుల చరిత్ర సంగం యుగంతోనే ప్రారంభమవుతుందని విశ్వశిస్తున్నారు. సంగం యుగ ప్రాముఖ్యత గురించి, చరిత్రకారుల్లో ఏకాభిప్రాయం వున్నప్పటికీ, యుగకాల నిర్ణయాన్ని గురించి, వారిలో ఏకాభిప్రాయం లేదు. సంగం యుగం క్రీ.పూ. 6వ శతాబ్దం నుండి, క్రీ.శ. 5వ శతాబ్దం వరకు, అంటే దాదాపు 1000 సంవత్సరాలు వుండిందని, వి.ఆర్.రామచంద్ర దీక్షితార్ అభిప్రాయం. క్రీ.శ. 1వ శతాబ్దం నుండి 3వ శతాబ్దం మధ్య కాలమే, సంగం యుగమని, నీలకంఠ శాస్త్రి అభిప్రాయం. క్రీ.పూ. 4వ శతాబ్దం నుండి, క్రీ.శ. 3వ శతాబ్దం వరకూ, సంగం యుగ కాలమని ఎన్.సుబ్రమణ్యం సిద్ధాంతీకరించినారు.

BRAOU

## 13.2 కాలం, అర్థం

సంగం అంటే, సాహిత్య సమావేశం. తమిళ సాహిత్యంలో సంగం అనే పదం మొట్టమొదట, క్రీ.శ. **7వ శతాబ్దపు, అప్పర్**, కృతులైన "**తేవారం గీతాల**"ల్లో వాడబడింది. క్రీ.శ. 8వ శతాబ్దానికి చెందిన "ఇరైయనార్ **అహప్పొరుల్**"పై రాయబడిన వ్యాఖ్యానంలో, సంగం సాహిత్యం గురించి అనేక వివరాలున్నాయి.

కానీ, సంగం సాహిత్యంలో 'సంగం' అనే పదమే లేదు. "అహప్పొరుల్"లో సంగం గురించి రాయబడిన వివరాలు నమ్మశక్యంగా లేవు. అందువల్ల కొంతమంది, సంగం లేనే లేదని, అది ఒక అభూత కల్పన అని విమర్శిస్తున్నారు. కానీ, అటువంటి విమర్శ సహేతుకమైంది కాదు.

## 13.3 మొదటి సంగం

"అహప్పొరుల్"పై వ్యాఖ్యానం రాసిన నక్కీరార్, సంగంలున్నట్లు రాసాడు. మొదటి సంగంను, పాండ్యరాజు మకీర్తి నెలకొల్పాడట, కన్యాకుమారికి దక్షిణాన వున్న దక్షిణ మదురైలో, మొదటి సంగం జరిగిందట. ఆ సమావేశం 4,400 సంవత్సరాలు కొనసాగిందని, అందులో 4,449 మంది కవులు పాల్గొన్నారని, శివుడు, మురుగ, కుబేర దేవతలు, అగస్త్య మహర్షి కూడా అందులో పాల్గొన్నారని వివరించబడింది.

## 13.4 రెండవ సంగం

రెండవ సంగం, పాండ్యుల రెండవ రాజధాని ఐన కపతపురంలో జరిగిందట. ఈ సంగం 3,700 సంవత్సరాలు జరిగిందని, అందులో 3,700 మంది కవులు పాల్గొన్నారని, "అహప్పొరుల్"లో ప్రస్తావించబడింది.

## 13.5 మూడవ సంగం

చివరి సంగం అయిన మూడవ సంగం, ప్రస్తుతపు తమిళనాడు రాష్ట్రంలోని మదురై పట్టణంలో జరిగిందట. ఈ సమావేశం 1,850 సంవత్సరాలు కొనసాగిందని, అందులో 449 మంది కవులు పాల్గొన్నారని "అహప్పొరుల్"లో రాయబడింది. తమిళ సాహిత్యంలో సుప్రసిద్ధమైన తిరుక్కురళ్ ఈ సంగంలోనే తయారయిందట.

పైన పేర్కొనబడిన వివరాల్లో, ఎంతో అతిశయోక్తి వుంది. సంగం యుగం 9,950 సంవత్సరాల కాలం కొనసాగిందన్న విషయం, నమ్మడం కష్టం. అయితే, భారతీయ సాహిత్యంలో అటువంటి అతిశయోక్తి వర్ణనలు చాలా వున్నాయి. అతిశయోక్తి వున్నందువల్ల, సంగంకు సంబంధించిన విషయాలన్నీ, అసత్యం అనుకోవడం పొరపాటు.

## I. మీ అవగాహనను పరీక్షించుకోండి

1) ఏ కాలాన్ని సంగం యుగంగా పరిగణించవచ్చు?

2) మొదటి సంగాన్ని ఎవరు స్థాపించినారు?

______________________________

______________________________

______________________________

______________________________

3) రెండవ సంగం ------------------------------లో ఏర్పాటయింది.

4) మూడవ సంగం ------------------------------లో ఏర్పాటయింది.

5) సంగంల గురించి ------------------------------లో వివరించడం జరిగింది.



BRAOU

## 13.6 సంగం సాహిత్యం

సంగం యుగంలో చాలా మంది గొప్ప కవులు ఉండడంవల్ల, ఆ కాలంలో గొప్ప సాహిత్యం వెలువడడం వల్ల, తమిళ సాహిత్య చరిత్రలో సంగం యుగాన్ని, స్వర్ణ యుగమంటారు. "ఎట్టాగై" అనబడే 8 కావ్యసంపుటాలే, "పత్తుపాట్టై" అని ప్రసిద్ధి చెందిన 10 పాటలు, 18 లఘువృత్తాలలో రచించిన కావ్యాలు, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మహాకావ్యాలు, "శిలప్పధికారం", "మణిమేఖలై", సంగం సాహిత్యంలోని భాగాలు. "కపిలర్, నక్కీరర్", పరనర్, మోసి, సంగం యుగానికి చెందిన గొప్ప కవులు. బ్రాహ్మణుడైన కపిలర్, పాండ్యరాజైన "పరి"కి సన్నిహితుడు. ఇతడు సంగం యుగానికి చెందిన కవులందరికంటే, గొప్ప సాహిత్యాన్ని, ఎక్కువ సాహిత్యాన్ని సృష్టించాడట. ఆనాటి కవులలో, అవ్వైయార్ కూడా ప్రసిద్ధి చెందిన కవయిత్రి. ఆమెకు అదిగమాన్ రాజు ఎంతో ప్రోత్సాహాన్నిచ్చాడు.

"తొల్‌కప్పియమ్" సంగం యుగానికి చెందిన వ్యాకరణ గ్రంథం. సంగం కాలం నాటి సాహిత్యమంతా, "తొల్‌కప్పియమ్" మీద ఆధారపడింది. ప్రధానంగా వ్యాకరణ గ్రంథమైనప్పటికీ, "తొల్‌కప్పియమ్"లో ఆనాటి సమాజ పరిస్థితులు వర్ణించబడ్డాయి. ప్రేమ, యుద్ధం, తదితర సాంఘిక విషయాల వర్ణనలు, ఆ గ్రంథంలో వున్నాయి.

### 13.6.1 శిలప్పదికారం

"శిప్పదికారం" అనే మహాకావ్యాన్ని, ఇలంగో అదిగల్ సృష్టించాడు. ఇలంగో అదిగల్, చేరరాజు సెంగుట్టవాన్ తమ్ముడు. ఒక పతివ్రత తన భర్తకొరకు పడిన పాట్లు, ఈ కావ్యంలోని కథా వస్తువు. చేరరాజు సెంగుట్టవాన్, ఈ కావ్య నాయిక కన్నగి పేర ఒక దేవాలయాన్ని కట్టించాడు. కోవిలన్, ఈ కావ్యంలోని కథానాయకుడు. అతను ఒక సంపన్న వర్తక కుటుంబానికి చెందినవాడు. యౌవనంలో అతను రాజభవనంలోని వేశ్య, మాధవి పట్ల వ్యామోహానికి లోనై, తన భార్య కన్నగికి అన్యాయం చేస్తాడు. అయితే, కన్నగి తన భర్తపట్ల భక్తిశ్రద్ధలతో వ్యవహరించి, చివరికి అతని కష్టాలన్నింటిని భరించి, ఆదర్శ పతివ్రతగా వ్యవహరిస్తుంది. చివరికి కోవిలన్, మాధవి, కన్నగి, మరణిస్తారు. అయితే, స్వర్గంలో కోవిలన్, కన్నగి, తిరిగి భార్యాభర్తలై సుఖంగా జీవిస్తారు.

### 13.6.2 మణిమేఖలై

"మణిమేఖలై" రచయిత సిత్తలాయి సత్తనార్. అతను మదురై పట్టణంలో వర్తకుడు. "మణిమేఖలై"లోని ఇతివృత్తం బౌద్ధ మతానికి సంబంధించింది. ఈ కావ్యంలోని కథానాయిక మణిమేఖల, ఆమె కోవిలన్ కుమార్తె. ఆమె సాధు అరవణుని ప్రభావం వల్ల బౌద్ధమతం స్వీకరించి. బౌద్ధ సన్యాసిగా, మతానికి తన జీవితాన్ని అంకితం చేస్తుంది.

### 13.6.3 సాహిత్య విశిష్టత - ప్రాముఖ్యత

తమిళుల ప్రాచీన చరిత్ర రచనకు, సంగం సాహిత్యం ఎంతో వుపయోగపడుతుంది. ముఖ్యంగా వారి సాంఘిక చరిత్ర రచనకు సంగం సాహిత్యం వుపయోగపడుతుంది. సంగం సాహిత్యంలో, ఆర్య, తమిళ, సంస్కృతుల సమ్మిళితం, ప్రతిబింబించిందని నీలకంఠశాస్త్రి అభిప్రాయం.

చరిత్ర రాయడానికి ఉపయోగపడడమే కాకుండా, సంగం సాహిత్యం, తమిళులను ఎంతో ప్రభావితం చేసింది. ఇప్పటికీ తమిళులకు సంగం సాసిత్యం పట్ల, అత్యంత అభిమాన గౌరవాలున్నాయి. తమిళుల జీవన విధానాన్ని రూపొందించడంలోను, తమిళ సాహిత్యంలో అనేక నూతన పోకడలకు మార్గదర్శకం కావడంలోను, సంగం సాహిత్యం గొప్ప పాత్ర వహించింది.

BRAOU

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

1) శిలప్పధికారం గ్రంధకర్త -------------

2) మణిమేఖలై ------------ మత ప్రభావాన్ని సూచిస్తుంది.

3) సంగం సాహిత్య విలువ తెలుపండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## 13.7 సంగ్రహంగా

సంగం యుగం బహుశా క్రీ.పూ. 6వ శతాబ్దం నుండి క్రీ.శ. 5వ శతాబ్దాంతం వరకు, అనగా దాదాపు 1000 సంవత్సరాలు వుండుంది. కాని సంగం కాలం గురించి చరిత్రకారుల్లో ఏకాభిప్రాయం లేదు. సంగం అనగా సాహిత్య సమావేశం. మూడు సంగంలు జరిగినాయి. వాటిని గురించి అహప్పొరుల్‌లో వివరించడం జరిగింది.

8 కావ్య సంపుటాలు (ఎట్టుగై, 10 పాటలు (పత్తుపాట్టై) 18, చిన్న కావ్యాలు, శిల–పప్పధికారం, మణిమేఖలై సంగం సాహిత్యంలో భాగాలు. తమిళుల చరిత్ర రచనకు, సంగం సాహిత్యం చాలా ఉపయోగపడుతుంది. సంగం సాహిత్యం. తమిళుల సాహిత్యాన్ని, తమిళుల జీవన విధానాన్ని ప్రభావితం చేసింది.

## 13.8 మీ అవగాహనను పరీక్షించుకోండి – జవాబులు

I 1) సంగం కాలాన్ని గురించి పండితులలో ఏకాభిప్రాయం లేదు. రామచంద్ర దీక్షితర్ అభిప్రాయం ప్రకారం క్రీ.పూ. 6వ శతాబ్దం, క్రీ.శ 5వ శతాబ్దం మధ్య కాలాన్ని సంగం యుగంగా పరిగణించవచ్చును. నీలకంఠశాస్త్రిగారు, సంగం యుగం క్రీ.శ. ఒకటవ శతాబ్దం నుండి మూడవ శతాబ్దం వరకు వుండిందని రాశారు. సంగం యుగం, క్రీ.పూ. 4వ శతాబ్దం నుండి క్రీ.శ. 3వ శతాబ్దం వరకు వుండిందనే అభిప్రాయాన్ని ఎన్.సుబ్రమణ్యన్ వ్యక్తం చేశారు.

2) పాండ్య రాజు మకీర్తి

3) కపాతపురం

4) మదురై

5) అహప్పురల్

II 1) ఇలంగో అదిగళ్

2) బౌద్ధ మతం

3) సంగం సాహిత్యం, తమిళుల చరిత్ర రచనకు విలువైన ఆధారాలు. సంగం సాహిత్యం, తమిళుల సాహిత్యాన్ని జీవన విధానాన్ని విశేషంగా ప్రభావితం చేశాయి.

## 13.9 పరీక్ష నమూనా ప్రశ్నలు

I దిగువ ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి:

1. దక్షిణ భారతదేశ చరిత్రలో సంగం యుగం ప్రాధాన్యతను విశదకరించుము.

BRAOU

2. "సంగం" అనే పదానికి అర్థమేమి? నిర్వహించబడిన సంగంల గురించి రాయుము.

3. తమిళ సారస్వత చరిత్రలో సంగం యుగం స్వర్ణయుగంగా ఎందుకు పరిగణించబడింది.?

**II క్రింది వానికి 15 పంక్తులలో సమాధనములు రాయండి:**

1. శిలప్పదికారం

2. మణిమేఖల

3. సంగం సాహిత్య ప్రాముఖ్యత

## 3.10 ఉపయుక్త గ్రంథాలు


1. Kanaka Sabhai V. : *The Tamils Eighteen Hundred years Ago*
2. Krishna Swami A. : *Topics in South Indian History*
3. Nilakanta Sastry K.A. : *A History of South India*
4. Subramanian N. : *History of Tamilnadu*


— కె.సుబ్రమణ్యం.

B R A O U

# ఖండం-10: విదేశీ దండయాత్రలు

## భాగం – 14 కుషాణులు, కనిష్కుడు

విషయక్రమం


14.0 లక్ష్యాలు

14.1 పరిచయం

14.2 ఇండో–గ్రీకుల పరిపాలన

14.3 సిథో–పార్థియన్ల పరిపాలన

14.4 కుషాణుల ఆగమనం

14.5 కాడ్ఫైసిస్ వంశజుల పరిపాలన

14.6 కనిష్క వంశ రాజుల పరిపాలన

14.6.1 కనిష్కుడు

14.6.2 హువిష్కుడు

14.6.3 వాసుదేవుడు

14.7 కుషానుల క్షీణత

14.8 కుషానుల పరిపాలనా వ్యవస్థ

14.9 సంగ్రహంగా

14.10 మీ అవగాహనను అంచనా వేసుకోండి – జవాబులు

14.11 పరీక్ష నమూనా ప్రశ్నలు

14.12 ఉపయుక్త గ్రంథాలు


B R A O U

### 14.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వలన ఈ క్రింది విషయాలు తెలియాలి.

1) ఇండో-గ్రీకు, ఇండో–పార్థియన్ల కుషానుల దండయాత్రల గురించి

2) కనిష్కుని పరిపాలన అతను సాధించిన ఘనకార్యాలు

3) విదేశీయుల పరిపాలన వలన భారతదేశంపై ప్రభావం

### 14.1 పరిచయం

10వ భాగం అలెగ్జాండర్ దండయాత్ర గురించి, దాని పర్యవసానం గురించి వివరింపబడింది. మౌర్యుల ప్రాబల్యం పెరుగుట, వారి సామ్రాజ్యం, శక్తిమంతులగు చంద్రగుప్తుడు, అతని మనుమడు అశోకుని పాలనలో సుప్రతిష్ఠమగుటయు, ఆ దాడి ఫలితాలలో ఎన్నదగినవి. అశోకుడు క్రీ.పూ. 232లో మరణించాడు. అతని మృతికి పూర్వమే, సెల్యూకస్ స్థాపించిన సామ్రాజ్యంలోని బాక్ట్రియా, పార్థియా అను రెండు రాజ్యాలు స్వతంత్రత ప్రకటించుకున్నాయి. చివరి మౌర్య రాజుల కాలంలోను, అటు పిమ్మట, అవి భారతదేశంపై

విజృంభించి, తమ అధికారాన్ని స్థిరపరచుకొన్నాయి. మౌర్యుల అనంతరం ఉత్తర, వాయవ్య భారత భూభాగాల చరిత్ర అంటే, ఇండో-గ్రీక్‌లు, సిథో-పార్థియన్లు, కుషాణులు అను వంశజాల పాలనా చరిత్రయే కాగలదు. అయితే, భారతీయ రాజ వంశజాలగు శుంగులు, కాణ్వులు, శాతవాహనులు, దేశీయోన్నతికి పాటుపడిన విషయం నిర్వివాదాంశమే. కానీ, ప్రస్తుతం మన పరిశీలనా పరిధిలో, విదేశీయ రాజవంశజాల పాలన, అందు ముఖ్యంగా కుషాణులు, వారు భారతీయ మతాలకు, కళలకొనరించిన సేవ, ప్రస్తావింపబడు విషయాలు.

## 14.2 ఇండో – గ్రీకుల పరిపాలన

హిందూకుష్ పర్వతశ్రేణికి, అక్సస్ నదికి మధ్యగల ప్రదేశంలో బాక్ట్రియన్ గ్రీక్‌లు, క్రీ.పూ. మూడవ శతాబ్దిలో, తమ రాజ్యాన్ని స్థాపించుకొన్నారు. వారిలో మొట్టమొదటి స్వతంత్ర పరిపాలకుడు, దయోడోటస్. అతని తర్వాత సింహాసనాధిష్ఠితులైన వారిలో ఒకడైన డెమెట్రియస్, తన సేనలతో సాకేతపురం (అయోధ్య) వరకేగాక, పాటలీపుత్రం వరకు గూడా దిగ్విజయ యాత్ర జరిపినట్లు తెలుస్తూంది ఈ సంఘటన క్రీ.పూ. రెండవ శతాబ్ది మొదటి పాదంలో జరిగింది. కానీ, ఈ విజయాన్ని స్థిరపరచుకొనే వ్యవధి లేక పోయింది. ఎందుకనగా, బాక్ట్రియాలో యూక్రటైడ్స్ అనునాతడు, తనకెదురు తిరుగుట వలన, డెమెట్రియస్ వెంటనే తన దేశానికి తిరిగి వెళ్ళవలసి వచ్చింది. యూక్రటైడ్స్ కుటుంబం కొంతకాలం పాలించిన తర్వాత, వారి రాజ్యం సిథియన్ – పార్థియన్ల వశమైంది. ఈ వంశజాలు వాయవ్య భారతాన్ని, క్రీ.పూ. మొదటి శతాబ్ది వరకు అనగా, వంద సంవత్సరాలపై చిలుకు పరిపాలించారు. ఈ కాలంలో అనేక రాజులు పాలించినట్లు, వారి నాణేల వల్ల తెలుస్తూంది. వీరిలో, మినాండర్ వంటి ప్రముఖులు కూడ ఉన్నారు. మినాండర్ రాజ్యం, కాబూల్ నుండి ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల వరకు, విస్తరించింది. అతడు బౌద్ధమత పోషకుడు. క్రీ.పూ. తొంబై సంవత్సర ప్రాంతాన తక్షశిల రాజ్యాన్ని పాలించిన అంటియాల్కిడాస్ అనునాతడు, మరొక ప్రముఖుడైన ప్రభువు. బెస్‌నగర్‌లో వాసుదేవ దేవాలయం ముంగిట, గరుడ స్తంభాన్ని నెలకొల్పిన హీలియోడోరస్, శుంగ రాజ్యాస్థానంలో, ఈ ప్రభువు యొక్క దౌత్య ప్రతినిధి. కాలగమనంలో, ఇండో-గ్రీక్ సామ్రాజ్యంలోని భూభాగాలు, క్రమంగా సిథియన్ల పార్థియన్ల, కుషాణుల వశమయ్యాయి. మధ్య ఆసియాలోని శకులను తరిమివేసి, కాబూల్ నది వరకు గల ప్రాంతాలను యూచీ తెగవారు ఆక్రమించారు. తర్వాత క్రీ.పూ. మొగటి శతాబ్దిలోనే, లేదా క్రీ.శ. మొదటి శతాబ్దిలోనే సిస్తాన్‌లో స్థిరనివాసమేర్పరుచుకొని, తమ అధికారాన్ని పశ్చిమ భారతానికి సింధులోయకు విస్తరింప జేసినారు.

## 14.3 సిథో పార్థియన్ల పరిపాలన

అనేక మంది సిథో-పార్థియన్ లేక శక-పహ్లవ రాజుల ఉదంతాలు, వారి వారి శాసనాలు, నాణేల వల్ల తెలియవస్తున్నాయి. వారిలో మావుస్, మొదటి అజీస్, అజిలిసెస్, రెండవ అజీస్, ముఖ్యంగా పేర్కొనదగినవారు. క్రీ.పూ. 58వ సంవత్సరం నుండి ప్రారంభమైన విక్రమశకాన్ని దేశీయ ప్రభువగు విక్రమార్కుడు స్థాపించాడని అనవాయితీగా వచ్చిన నమ్మకం ఉన్నా, అది సరికాదని మొదటి అజీస్‌కే, ఆ శక స్థాపక గౌరవం చెందాలనే అభిప్రాయం ఉంది. రెండవ అజీస్ అనంతరం, శకరాజుల భూభాగాలన్నియు, పార్థియన్ ప్రభువగ గండోఫెర్నిస్ అధిపత్యంలోనికి పోయాయి. శక-పహ్లవ రాజవంశములోని మరొక శాఖ, వొనోనెస్ కాలం నుండి దక్షిణ ఆఫ్ఘనిస్తాన్‌ను పరిపాలించుచుండింది. తన సోదరుడు స్పాలహోర, అతని పుత్రుడు స్పలగదమ, భాగస్వాములుగా వొనోనెస్ రాజ్యపాలన చేసాడు. గండోఫెర్నిస్ అనంతరం, పహ్లవులు ఐక్యత కోల్పోయి, ఒకరినొకరు తొలగించుకొనుటకు పూనుకొన్నారు. బాక్ట్రియాను ఆక్రమించుకొనిన యూచీ తెగవారు, పహ్లవుల అంతర్గత కలహాలను అదనుగా చూచుకొని, స్వప్రయోజనం పొందారు. ఐదు శాఖలుగా ఏర్పడ్డ యూచీ తెగలో ఒకరైన కుషాణులు, కుజుల కాడ్‌ఫిసెస్ నాయకత్వంలో పహ్లవుల రాజ్యాన్ని ఆక్రమించుకొన్నారు.

## 14.4 కుషాణుల ఆగమనం

కుషాణులు ఏ జాతికి చెందినవారనే విషయం చాలా క్లిష్ట సమస్యగా పరిణమించింది. దీనిపై పండితుల అభిప్రాయాలలో వైవిధ్యం కనిపిస్తున్నది. కొంతమంది పండితులు, కుషాణులు తురుష్క జాతికి చెందినవారని, అభిప్రాయపడుతున్నారు. కుషాణుల పేర్లు, వారి హోదాలు, తురుష్క భాషతో సన్నిహిత సంబంధం కలిగి ఉండటం వారి ముఖ కవళికలు తురుష్క వంశీయుల వన్నెచిన్నెలను పోలియుండడం వల్ల పండితులు, ఈ అభిప్రాయం వెల్లడించారు. చైనీయులైన ఫాన్-కు వ్రాసిన 'మొదటి హాన్ రాజవంశగాథలు', ఫాన్-ఏ వ్రాసిన 'తరువాతి హాన్ వంశ రాజవంశ గాథలు' ఆధారంగా మరికొందరు పండితులు, కుషాణులు మంగోల్ జాతికి

BRAOU

చెందిన వారనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. వీరి కథనం ప్రకారం, కుషాణులు బాక్ట్రియాను ఆక్రమించిన యూచీ తెగవారి శాఖలలో అతి బలవంతులైన శాఖ. ఈ రెండు అభిప్రాయాలు గాక, మరొక దృఢ విశ్వాసాన్ని వేరొకొంత మంది పండితులు వ్యక్తపరిచారు. దాని ప్రకారం, కుషాణులు శకజాతికి చెందినవారు. ప్రప్రథమంగా, బాక్ట్రియా వారి స్వస్థలం. వారిని తొఖారియన్లు, లేక తుఖారులని పిలిచేవారు. వారినే భారతీయులు తుషారులని వ్యవహరించేవారు. చైనాకు చెందన తురుష్క భూభాగంలో, వాడుకలో ఉన్న ఇరాన్ లేక శక, భాషలలో కుషాణుల పేర్లు, వారి హోదాలు సరిపడతాయి. కుషాణులు యూచీ తెగవారి ఆధిక్యతకు కొంతకాలం తలయొగ్గి, తర్వాత తమ బలాన్ని వృద్ధి చేసికొని స్వతంత్రత ప్రకటించి, ఆగ్నేయంగా చొచ్చుకొనిపోయి, కాబూల్‌ను పాలించే ఆఖరి గ్రీక్ రాజు నేడించి, అచ్చట స్థావరమేర్పరచుకొన్నారు. ఈ ఘనకార్యాన్ని వారు కుజుల కాడ్‌ఫిసెస్ అనే ప్రముఖుని నాయకత్వంలో సాధించగలిగారు. ఈ విధంగా, కుజుల కాడ్‌ఫిసెస్, తన కుమారుడైన వీమా కాడ్‌ఫిసెస్ సాధించిన భారతదేశ విజయానికి ప్రాతిపదిక వేసినవాడయ్యాడు. తండ్రి, కుమారులైన ఇరువురు కాడ్‌ఫిసెస్ కుషాణ రాజులు, తమ తర్వాత రానున్న మరొక కుషాణ కుటుంబానికి చెందిన కనిష్క ప్రభువుకు మార్గదర్శకులయ్యారు.

## 14.5 కాడ్‌ఫిసెస్ వంశజుల పాలన

బాక్ట్రియాలో స్థిరపడిన నాలుగు కూటాలను తన ఆధీనంలోకి తెచ్చుకొనిన కుషాణ నాయకుడగు కుజుల, అన్సీ (పార్థియా) దేశంపై దండెత్తి, రాజు గండోఫెర్నిస్ బలహీనతను ఆసరాగా తీసుకొని, క్రీ.శ. 45-64 మధ్య, కాబూల్ (కోఫూ) ప్రాంతమంతయు స్వాధీనపరచుకొన్నాడు. గండోఫెర్నిస్ తర్వాత సింహాసనమధిష్ఠించిన రాజులు, తన ఆధిక్యతను గౌరవించిన సామంతులగుటవలన, కుజుల కొంతకాలం వేచియుండుట తటస్థించింది. కాని, వారిలో ఒకడైన అబ్దగాసెస్ అనేవాడు, 'రాజాదిరాజు' అనే బిరుదు వహించి తన స్వతంత్రాన్ని ప్రకటించటంతో, కుజుల తన జైత్రయాత్ర ద్వితీయ ఘట్టాన్ని ప్రారంభించి, పూ-ట (తక్షశిల) కి-పిన్ (గాంధార) రాజ్యాలను స్వాధీనపరచుకొని, కుషాణ సామ్రాజ్యాన్ని విస్తరింపజేసాడు.

తన నాణేలలో కొన్నింటి మీద ముద్రింపబడిన రోమన్ చక్రవర్తి బొమ్మకు, రోమన్‌ల బంగారు నాణేలపై ముద్రింపబడిన అగస్టస్, క్లాడియస్ బొమ్మలకు, సన్నిహితమైన పోలికలను గమనించినచో, ఆ కాలంలో రోమన్ సామ్రాజ్యంతో కుషాణులకు గల వాణిజ్య, వ్యాపార సంబంధాలు సూచించబడుచున్నాయి.

ఎనుబది వసంతాలు గడచిన కుజుల తర్వాత అతని కుమారుడు, వీమా కడ్‌ఫిసెస్ సింహాసనమధిష్ఠించాడు. శక సామ్రాజ్యానికి మొదటి నుండి పట్టుగొమ్మగా ఉన్న సింధూ రాష్ట్రాన్నాక్రమించి, తండ్రి ద్వారా సంక్రమించిన సామ్రాజ్యాన్ని విస్తరింపచేసాడు.

ప్రాచీన శక శకం 136వ సంవత్సరాన, అనగా, క్రీ.శ. 78వ సంవత్సరాన, అతడు రాజ్యానికి వచ్చినట్లు భావించవచ్చు. క్రీ.శ. 78వ సంవత్సరంలో. నూతన శకాన్ని కనిష్కుడు స్థాపించాడని వాదించారు, అతనిముందు పరిపాలించిన ఇద్దరు కాడ్‌ఫిసెస్ రాజుల పాలనాకాలాన్ని క్రీ.శ. 45 నుండి 78 వరకు కుదించి, వీమా కాడ్‌ఫిసెస్ పదునాల్గు సంవత్సరాల కాలం మాత్రమే పాలించెనని చెప్పన్నారు. కానీ, వీమా ఒనరించిన విస్తృతమైన విజయాలను, వివిధ ప్రాంతాలలో సమృద్ధిగా దొరికిన అతని నాణేలను పరిగణలోకి తీసికొనిన, అతనికిచ్చిన పద్నాలుగు సంవత్సరాల పాలనా వ్యవధి చాలా స్వల్పమని తోస్తుంది. మరొక విషయం, వీమా అనంతరం కనిష్కుడు వెంటనే సింహాసన మధిష్ఠించలేదు. వీరి నడుమ కొన్ని సంవత్సరాల వ్యవది గలదనేది, విస్మరించరాదు. కావున, క్రీ.శ. 78వ సంవత్సరంలో స్థాపించిన శక కారకుడు వీమా అనుట, సమంజసంగా కనబడుతుంది. ఐతే వీమాయే శకకారుడైనచో, తన శాసనాలలో అతడు ఎందుకు పాత శక సంవత్సరాలుదహరించెనని, ఎదురు ప్రశ్న వుంది. కానీ, తక్షశిల శాసనకర్తయిన కుషాణ రాజు వీమాయే అని చెప్పుటకు, నిశ్చయమైన ఆధారాలు లేవు. పాంజ్‌తర్, తక్షశిల శాసనాలలో బిరుదులను గమనిస్తే, ఆ రెండు ఒక వ్యక్తికే సంబంధించినవని, ఆ వ్యక్తి గాంధారను జయించిన తన తండ్రి కుజుల కాడ్‌ఫిసెస్‌కే ఆ బిరుదులు సహజంగా వర్తిస్తాయని గ్రహించుట న్యాయమని తోస్తుంది.

శకులను పేర వ్యవహరింపబడి, శక సంవత్సరాలనే తమ శాసనాలలో ఉదహరించిన, పశ్చిమ భారతదేశాన్ని ఏలిన సహపాన, చష్టన వంశాలు రెండు ఉన్నాయి. వీరిరువురు వీమ కాడ్‌ఫిసెస్‌కు మొదటి సామంతులుగా (క్షత్రపులుగ) ఉండి, క్రమంగా హోదా పెరిగి మహాసామంతులైె (మహాక్షత్రపులై) వీమా యొక్క సార్వభౌమత్వాన్నంగీకరించి, ఏలుబడి సాగించారు. క్రీ.శ. 78 నుండి క్రీ.శ. 125 వరకు, అనగా నలభై అయిదు సంవత్సరాలకు పైబడి సాగించిన పాలనా కాలంలో, వీమా కాడ్‌ఫిసెస్‌కు సహపాన, చష్టన, నెబుతి భారత

భూభాగాలలో ప్రతినిధులుగనూ, సోటర మేగస్ ఉత్తర భారత ప్రతినిధిగనూ, ప్రవర్తించిరి. వీమా సామ్రాజ్యం మధ్య భారతం వరకు విస్తరించి వుండింది. పెషావర్ నుండి మథుర వరకు గల ప్రాంతం, తన ప్రతినిధియగు సోటర్ మేగస్ అధికారంలో ఉండింది. స్వమాట్టు వీమా యొక్క పేరు, మొదటి అక్షరమగు వీ. సాంకేతికముగ గల నాణేలెన్నో, పుష్కలంగా ఈ ప్రాంతాన కనుగొనబడ్డవి. బహుశః యివన్నియు అనామకుడగు సోటర్ మేగస్ తనకు దత్తమైన స్వపరిపాలనాధికారంలో జారీచేసిన నాణేలు కావచ్చును. తన ప్రభువు మరణానంతరం, తాను పూర్ణ స్వతంత్రుడై జారీ చేసిన నాణేలపై వీ అను సంకేతాక్షరం కానరాదు. వీమా మరణానికి, కనిష్కుని ఆగమనానికి మధ్య కొన్ని సంవత్సరాల వ్యవధి ఏర్పడడం వలన, స్థానిక సామంతరాజులు స్వతంత్రులై, తమ స్థానం సుస్థిరపరచుకొనుటకు, తమ అధికార ప్రాబల్యాలను విస్తృత పరచుకొనుటకు, యత్నించారు.

వీమాకాడ్ ఫిసెస్ కాలమున కుషాణుల సామ్రాజ్యం పశ్చిమాన గల పార్థియా నుండి, తూర్పున వారణాసి వరకు విస్తరించి యుండుటవలన, రష్యన్ టర్కిస్థాన్‌లో కొంత భాగం, బుఖారా, టర్కిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, సింధు, మాళ్వా మొదలయిన దేశాలన్ని ఆ సామ్రాజ్యంలో ఇమిడి యున్నవే. ఈ ప్రాంతంలో దొరికిన అనేక రోమన్ నాణేలు, రోమను నాణెమునకున్న తూకం తన బంగారు నాణెమునకు కూడ వీమా అనువర్తించుట గమనించినచో, ఈ కుషాణ చక్రవర్తికి రోమ్‌తో గల వర్తక వ్యాపార సంబంధాలు తెలుస్తాయి. చైనీయ రాకుమార్తెను తనకిచ్చి వివాహం జరుపమని వీమా చేసిన అభ్యర్థన నిరాకరించడంతో, తనకు చైనాతో గల సత్సంబంధాలకు అవరోధం ఏర్పడింది. చైనాపై పంపిన తన సైన్యాన్ని చైనా సైన్యాధిపతియగు పాన్-చో చిత్తుగ ఓడించుట వలన, తాను కప్పం చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడింది. పిమ్మట కొంతకాలానికి కనిష్కుడు, మధ్య ఆసియాలోని చైనా సామంతరాజునోడించి, అతను మరల తిరుగుబాటు చేయకుండునట్లు, అతని కుమారులను బందీలుగ తీసికొని పోయాడు. అప్పటికిగాని, వీమా పొందిన అవమానానికి ప్రతీకార చర్య జరుగలేదు.

క్రీ.శ. 125లో వీమా మరణం సామ్రాజ్య విచ్ఛిన్నతకి దారి తీసింది. ఉత్తర భారతాన, మధ్యదేశాన, నైఋతి ప్రాంతంలో ఏలుబడి సాగించుచున్న క్షత్రపులు స్వతంత్ర్యాన్ని ప్రకటించారు. తక్షశిలలోని జయోన్‌సెస్, మథురలోని సోటర్ మేగస్, పశ్చిమ ప్రాంతంలోని చష్టన, రుద్రదాముని వంశీయులైన శకక్షత్రపులు, తమతమ యిష్టానుసారం అధికారం చెలాయించుచుండేవారు. కనీసం పది సంవత్సరాల గడువు తర్వాత గాని, కనిష్కుని నాయకత్వంలో టర్కిస్థాన్ కుషాణులు భారతదేశానికి తరలిరావడం వారొక నూతన సామ్రాజ్యాన్ని స్థాపించడం జరుగలేదు.

## 14.6 కనిష్క వంశ రాజుల పరిపాలన

కుషాణ వంశజాలైన మరో కుటుంబం, కనిష్కుని ఆగమనంతో అనేక నూతన లక్షణాలతో పరిపాలన ప్రారంభించింది. ఇప్పటినుండి జారీ చేయబడిన శాసనాలు, నూతన శకం మొదటి సంవత్సరంలో గణన చేయబడినాయి. టంకశాలలో తయారుచేయబడిన బంగారు నాణేలపై వివిధ మతాలకు చెందిన దేవతల విగ్రహాలు, చిత్రించబడినాయి. వానిపై చెక్కబడిన గ్రీక్, ఖరోష్ఠి లిపులలోని అక్షరాలు, చాలవరకు తగ్గించబడినాయి. దుస్తులలో, చాల దగ్గరి పోలికలుండుటవలన, వారిరువురు వివిధ జాతులకు చెందిన వారనుటకు ఆస్కారం లేదు. కనిష్కుడు యూచీ తెగకు చెందినవాడని నిర్ణయించుటలో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. యూచీ తెగలోని చిన్న యూచీ వారు ఆగ్నేయ చైనాలోని మొరటుజాతుల సంకరం వలనను, వారిలోని పెద్ద యూచీ అనువారు తుఖారులతో కలిసిమెలసి పోవటవలననూ, తమ గుర్తింపును కోల్పోయారు. పైగా కుషాణులు, యూచీ, వివిధములగు రెండు జాతులకు ప్రతీకలు. కుషాణులు ఇరానియన్ శకజాతి, యూచీలు మంగోలియన్ జాతికి చెందినవారు.

### 14.6.1 కనిష్కుడు

కనిష్కుని విజయపరంపరలు, అంచెలవారీగా సాధింపబడ్డాయి. విశాలమైన భూభాగంపై ఆధిపత్యం చెలాయించాడని, ఆయన శాసనాలు దొరికిన ప్రాంతాలవల్ల, నిరూపిస్తున్నాయి. అలహాబాద్ జిల్లాలోని కోశం వద్ద రెండవ సంవత్సరంలోనూ, సారనాథ్ వద్ద మూడవ సంవత్సరంలోనూ, మథుర వద్ద నాల్గవ సంవత్సరంలోను, ఆ తర్వాత స్యూవిహార్ (భవల్‌పూర్) వద్ద పదకొండవ సంవత్సరంలోనూ, మాణిక్యాల (రావల్‌పిండి) వద్ద పద్దెనిమిదవ సంవత్సరంలోను, జారీ చేయబడిన శాసనాల వల్ల అతని సామ్రాజ్య విస్తీర్ణం తెలుస్తూంది. ఉత్తర భారతాన్ని ఆక్రమించడం, పెషావర్‌లో అధికారాన్ని స్వీకరించడం, కనిష్కశకాన్ని ప్రారంభించడం, తన అధికారాన్ని మధ్యదేశం వరకు విస్తరించడం మొదలైనవి, ప్రథమ దశలో కనిష్కుడు సాధించిన విజయాలు. తాను ప్రారంభించిన శకాన్ని, అతని అనంతరం వచ్చిన రాజులు కూడ పాటించారు. దక్షిణ పంజాబ్, సింధూ

రాష్ట్రాలను స్వాధీనపరచుకొనుట, రెండవ దశలో అతడు చేసిన ఘనకార్యాలు. కనిష్కుని విజయాల మూడవ దశలో, కాశ్మీర్, ఖోటాన్ రాజ్యాలు తన అధికారం క్రిందికి తీసికొని రాబడినాయి. దీని పర్యవసానంగా, అంతవరకు చాల బలహీనంగానున్నను, మధ్య ఆసియాఅ రాజ్యాలు సంఘటితపడుటకు అవకాశం కల్గింది. టిబెటన్ ఆధారాలు సూచించినట్లు, సాకేత రాజ్యాన్ని పడగొట్టుటలో కనిష్కుడు, ఖోటాన్ రాజగు విజయకీర్తి యొక్క సహాయం తీసికొని ఉండవచ్చు. కానీ, అటుపిమ్మట తన సహాయకులందరినీ, తన అదుపులోనే ఉంచుకున్నాడు.

శాసనాలు, నాణేలు, అవి దొరికిన ప్రదేశాలు, త్రవ్వకాలలో వెలికితీసిన సామాగ్రి, వాఙ్మయాధారాలు, ఖగోళ శాస్త్ర ప్రామాణికాలు. మున్నగునవి పరిశీలించిన పిమ్మట, పండితులు, కనిష్కుడు సింహాసనాధిష్ఠుడైన సంవత్సరం గురించి అతనిపేర కొనసాగు శక స్థాపనం గురించి, వివిధమగు భేదాభిప్రాయాలను వెలిబుచ్చినారు. కనిష్కుడు క్రీ.శ. 78వ సంవత్సరంలో రాజ్యపాలనకు వచ్చినట్లు, అప్పటి నుండియే అతని పేరనున్న శకం ప్రథమ సంవత్సరంగా ప్రారంభమైనట్లు, కొందరు పండితులు నిర్ణయించారు. మరికొందరు క్రీ.శ. 144వ సంవత్సరాన్ని లేక క్రీ.శ. రెండవ శతాబ్దంలో ఇంకా దిగువ కాలం కానీ సూచించారు. కానీ క్రీ.శ. 78వ సంవత్సరం గురించి ఎక్కువ ఏకాభిప్రాయం వుంది.

కనిష్కుని సామ్రాజ్యం సారనాద్ దాటి, తూర్పు కొంత భూభాగం వరకు విస్తరించింది. కనిష్కుడు బీహార్ (పాటలీపుత్రం)ను జయించినట్లు, అతని, అతని తరువాతి రాజుల నాణేలు, ఋజువు చేస్తున్నాయి. పాటలీపుత్ర విజయం కనిష్కుని జీవితంలో ఒక ప్రత్యేకమైన మలుపును తీసికొని వచ్చింది. అంటే, అశ్వఘోషుని సాహచర్యం వల్ల బౌద్ధమతమునందతని విశ్వాసం బలపడింది. హువిష్కుని కాలంలో కూడా, ఈ ప్రాంతంపై కుషాణుల ఆధిపత్యం కలదని, బుద్ధ గయలోని ఫలకం వల్ల స్పష్టమగుతూంది. మధ్యఆసియాపై కనిష్కుని అధికారం, బాల్క్, ఖోటన్ (అఫ్ఘనిస్తాన్), వరకు విస్తరించింది. హువిష్కుని కాలంలో వాఖన్, ఖరసపేర ప్రభువు మథురను దర్శించుటకు వచ్చాడని చెప్పుట వలన, అంతవరకు ఆ ప్రాంతాలపై కుషాణుల ఆధిపత్యం పాటింపబడుచున్నదని ఊహించవచ్చు. తన తండ్రి వద్దనుండి వారసత్వంగా తనకు లభించిన కాశ్మీర రాజ్యంపై హువిష్కుడు పరిపాలించాడని కల్హణుని రాజతరంగిణి, కాబూల్‌కు పశ్చిమంగా 30 మైళ్ల దూరానగల వార్డక్ శాసనం, చాటి చెప్తున్నాయి. కనిష్క శకం 11వ సంవత్సరాన జారీ చేయబడిన స్యూవిహార్ శాసనం వలన, కనిష్కుడు పశ్చిమ భారతాన్ని, సింధూలోని కొన్ని భూభాగాలను జయించినట్లు వెల్లడవుతూంది. కుషాణుల అధికారం బెలూచిస్థాన్‌కు కూడా విస్తరించింది. కనిష్కుడు తన శకంలో 27 సంవత్సరాల పాటు పాలించాడు. అతని అనంతరం అతని కుమారుడు హువిష్కుని 28 నుంచి 62 వరకు పరిపాలన సాగించాడు. హువిష్కుడు తన తండ్రి సామ్రాజ్యాన్నంతను పొల్లు పోకుండ కాపాడుకొని, పాలన సాగించాడు. కపిశ నుండి బీహార్ వరకు గల కొన్ని ప్రాంతాలలో అతని నాణేలు దొరుకుట వలన, ఈ విషయం ధృవపడుతూంది.

### 14.6.2 హువిష్కుడు

కుషాణుల చరిత్రలో హువిష్కుని పాలనా కాలం, స్వర్ణఘట్టంగ సెంచదగింది. కపిశ మొదలు బీహార్ వరకు గల సామ్రాజ్యం అన్ని భూభాగాలలోనూ, హువిష్కుని శాసనాలు, నాణేలు లభించుచున్నాయి. ఖరస లేక వాఖన, లేక బదక్షాన్ భోజన ఏర్పాట్లు చేయుటకు, పేదలకు భోజన సామగ్రిని పంచుటకు ఖర్చుల నిమిత్తం, ఒక దాననిధిని ఏర్పాటు చేసినట్లు, కనిష్క శకం 28వ సంవత్సరాన జారీ చేయబడిన మథుర శాసనం ప్రకటించుచున్నది. దీనినిబట్టి, హువిష్కుని అధికారం బదక్షాన్ రాజ్యం వరకు విస్తరించినట్లు విశదమౌతుంది. కుషాణ చక్రవర్తులలో అగ్రగణ్యునిగా 'రాజతరంగిణి' పరిగణించుట వలన, అతడే కాశ్మీర విజేతని అనుకొనవచ్చును. సాధారణ ప్రజలిచ్చిన శాసనాలలో రాజులకు చెందినవని ఉదహరించెడి చిన్న బిరుదుల ఆధారంగా తీసికొని, వారి హోదాలను అవి నిరూపించునని భావించడం తగదు. మథురలో ఉన్న శాసనాలలోనే వివిధమగు బిరుదులతో హువిష్కుడు పరిగణింపబడుచున్నాడు. 40వ సంవత్సరానికి చెందిన శాసనంలో హువిష్కుని 'మహారాజ రాజాధిరాజ' అని, 44వ సంవత్సరానికి చెందిన దానిలో "మహారాజ" అని, 45వ సంవత్సరానికి చెందిన దానిలో "మహారాజ దేవపుత్ర", 47వ సంవత్సరానికి చెందిన దానిలో "మహారాజ రాజాధిరాజ దేవపుత్ర" బిరుదులను, హువిష్కునికి చేర్చినారు. హువిష్కుని కాలం నాటి శాసనాలన్ని, ఏమాత్రం విరామం లేకుండ, కనిష్క శకం 28 నుండి 60 వరకు లిఖింపబడి వున్నాయి. ఆఖరి శాసనం 62వ సంవత్సరంలోనిది.

### 14.6.3 వాసుదేవుడు

కనిష్క వంశపు సామ్రాజ్యాధిపతులలో చివర ప్రభువు వాసుదేవుడు. అతని పేరును బట్టియే, అతడు పూర్తిగ భారతీకరణకు లోనైనట్టు గమనింపగలం. కనిష్క శకం 67 నుండి 98, లేక 99వ సంవత్సరం వరకు అతడు పరిపాలించాడు. అన్ని ప్రాంతాలలోనూ అతని నాణేలు విరివిగా లభించుట వలన, తూర్పున వారణాసి నుండి, ఉత్తరాన తక్షశిల, ఆఫ్ఘనిస్తాన్, కాశ్మీర్‌ల వరకు, అనగా తనకు వారసత్వంగా సంక్రమించిన విశాల భూభాగమంతయూ, అతని పరిపాలన క్రిందనే సుస్థిరంగా ఉన్నట్లు భావించవచ్చు. క్రీ.శ. 230వ సంవత్సరంలో చైనా సామ్రాజ్యాధినేతకు రాయబారం పంపి, 'యూచీల రాజు' అనే బిరుదంతో సన్మానింపబడిన ప్రభువితడే. కుషాణ శకం 67వ సంవత్సరం నుండి 98, లేక 99 సంవత్సరం వరకు గల పరిధిలో, ఇతని శాసనాలు కానవస్తాయి.

---

! మీ అవగాహనను అంచనా వేసుకోండి

---

1) మినాండర్ పోషించిన మతం------------

2) కుషానులు ----------- తెగకు చెందిన వారు

3) కనిష్కుడు ----------- సంవత్సరంలో సింహాసనమధిష్ఠించెను

---

### 14.7 కుషాణుల క్షీణత

కనిష్క శకం 99వ సంవత్సరం (క్రీ.శ. 234) నండి బాక్ట్రియాలోను, వాయవ్య భారతంలోనూ, కుషాణుల ఆధిపత్యానికి గ్రహణం పాటిల్లింది. కానీ, వాయువ్య ప్రాంతంలో జరిగిన సంఘటన, సామ్రాజ్య పూర్వ భాగాలపై తన ప్రభావం చూపలేదు. సాంచీ, మథురలలో లభించిన శాసనసముదాయం పరిశీలించిన, కుషాణ ప్రభువుల అధికారం ఈ తూర్పు భాగాలపై కొనసాగినట్లు తెలియవస్తుంది. యౌధేయులు, కుణిందులు, మాళ్వులు, నాగులు, మాఘులు, కుషాణుల అధికారాన్ని సమూలంగా ఛేదించి, వారి విచ్ఛిత్తికి కారణభూతులై ఉండవచ్చు.

### 14.8 కుషాణులు పరిపాలనా వ్యవస్థ

విదేశీయ దురాక్రమణ నుండి, అంతర్గత సంక్షోభం నుండి రక్షణ కల్పించడం యథాతథ స్థితిని సాగించు శక్తులకు, సాంఘిక మార్పులను ప్రోత్సహించు శక్తులకు సమన్వయం కుదర్చగలుగుట, పటిష్ఠమైన పరిపాలనా వ్యవస్థయొక్క లక్షణాలు. పశ్చిమాన బాల్క్, ఖోటన్‌ల నుండి తూర్పున బీహార్ వరకు, ఉత్తరాన కాశ్మీర్ నుండి, ఆగ్నేయాన ఎగువ సింధులోయ వరకు విస్తరించిన సామ్రాజ్యాన్ని పరిపాలించుటకు, సమర్థవంతమైన వ్యవస్థను రూపొందించుట ఎంతో కష్టమయిన పని. ఆ వ్యవస్థలో అవశ్యకంగ వికేంద్రీకరణ వుండింది. అధికారాలు అనేక స్థాయిలలో వున్న అధికారుల చేతులలో వున్నాయి. ఈ వ్యవస్థలో ప్రభువు నిరంకుశాధికారం కల్గియుండినాడు. వేర్వేరు భూభాగాల అధిపతులైన 'క్షత్రపులు', 'మహాక్షత్రపులు' సార్వభౌముని ఆధిపత్యానికి లోబడి, విశ్వాసపాత్రులైన సామంతులుగ ఎలుబడి సాగించేవారు. నాణేల మీదనున్న అక్షులు, శాసనాలలో ఉదహరించిన బిరుదులు, ప్రభువు హోదాను సూచించుటయే కాక, చైనా చక్రవర్తి 'దేవపుత్ర', రోమన్ చక్రవర్తి 'కైజరు'లతో సరితూగిన ప్రభువుగా గుర్తింపు పొందవలెనను వారి అభిలాష వ్యక్తమౌతూంది. రాజునకు సలహా సంప్రతింపుల నిమిత్తం, మంత్రిమండలి అమలులో నుండెనని బౌద్ధ వాఙ్మయంలో ప్రస్తావనలున్ననూ, కుషాణ శాసనాలలో దేనిలోనూ, ఈ విషయం ఉటంకింపబడలేదు. 'మహాక్షత్రపులు' రాష్ట్రానికధిపతులు. వారికి స్వయంగా నాణేలను జారీ చేయుటకు పూర్ణాధికారం కలదు. వారిలో వారు సార్వభౌముని పేరు ఉటంకించిననూ, లేకపోయిననూ, అతని సర్వభౌమాధికారాన్ని గౌరవంగా గుర్తించిరనుట మాత్రం నిస్సందేహం. కనిష్కుని సారనాథ్ శాసనం, మథుర రాజధానిగ ఏలుచున్న ఖరపల్లాన 'మహాక్షత్రపుడ'నియు, వారణాసికి అధిపతి అయిన వనస్పరను 'క్షత్రపుడ'నియు పేర్కొంది. బహుశః దీనికి కారణం వారి వారి హోదాలలో ఉన్న అధిక్యతా భేదాలు తెలుపుటయే. యిట్టి విభాగాలు, కపిశ (ఆఫ్ఘనిస్థాన్), తక్షశిల (వాయవ్యరాష్ట్రం), కాశ్మీర్ (ఉత్తర భారతం), సింధులో ఎచ్చటనో ఒకచోట, స్థాపించబడినట్లు, కుషాణ శాసనాల వలన తెలుస్తూంది. పౌర విధులలోను, సైనిక వ్యవహారాలలోనూ, సహాయ మొనర్చుటకు, 'మహాదండనాయకులు', 'దండనాయకులు' అనే రెండు శ్రేణులకు చెందిన సామంతనాయకులు, సామ్రాట్టుచే నియమితులయ్యారు. న్యాయమూర్తులు, 'దండనాయకులు'గనే, లేక



BRAOU

సైన్యదళ నాయకులు, పౌరరక్షక దళాధిపతులుగనో, లేక ఈ రెండు విధాలైన హోదాలతో, వీరికి పరిపాలన వ్యవస్థతో సంబంధం కలదు. 'దండనాయక' శ్రేణి ఉద్యోగంతో, సైనిక, పౌరరక్షక, న్యాయ విచారణ పరమైన విద్యుక్త ధర్మాలు ముడిపడివున్నాయి. ఈ నాయకుల కప్పుడప్పుడు పదవోన్నతినిచ్చి, అమాత్యులుగ (సంధి విగ్రహకులుగ) ఎంపిక చేయుట గలదు. రెండు శ్రేణులలోని 'క్షత్రపులు', 'దండనాయకులు' చాలా వరకు విదేశీయులే.

క్రింది స్థాయిలో పరిపాలన 'గ్రామిక' లేక 'పద్రపాల' అనే స్థానిక ప్రముఖుల చేతులలో ఉండింది. వీరిలో చాలమంది గ్రామపెద్దలు. వీరు కొన్ని ప్రత్యేక హక్కులను పొంది, సదుపాయాలను అనుభవించుచుండిరి. ఈ ఉద్యోగాలు వంశపారంపర్యంగా ఉన్నట్లు తేచును. వారు నిర్వహించు విద్యుక్త ధర్మాలు, వారు పొందెడి ప్రతిఫలం, మున్నగు విషయాల గురించి, కుషాణ శాసనాలలో సమాచారం కానరాదు. అమలులో ఉన్న పరిపాలనా వ్యవస్థ ఎట్టిదైనను, ఒక్క విషయం మాత్రం స్పష్టం. ప్రజలలో అన్ని వర్గాల వారి భద్రతకు, రక్షణకు పరిపాలనలో కట్టుదిట్టమైన ఏర్పాట్లుండుట వలన, శాంతి సౌభాగ్యాలకు చక్కని దోహదం కల్గింపబడింది.

## I మీ అవగాహనను పరీక్షించుకోండి

1) క్షత్రప ______________ పేరు.

2) కనిష్కునితో సంబంధమున్న బౌద్ధమత పండితుడెవరు?

3) చైనా రాజు, పో-టియానో ఆస్థానానికి రాయబారిని పంపిన కుషాణ రాజెవరు?

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## 14.9 సంగ్రహంగా

1) క్రీ.పూ. మూడవ శతాబ్దం నుండి ఒకటవ శతాబ్దం వరకు బాక్ట్రియన్ గ్రీకులు, ఉత్తర హిందూ స్థానంలో కొన్ని ప్రాంతాలలో పరిపాలించిరి

2) సిథో-పార్థియనులు, శక-పహ్లవులు కూడా, ఉత్తర హిందూ స్థానంలోని కొన్ని ప్రాంతాలల్లో, మౌర్య సామ్రాజ్యం క్షీణించిన తరువాత పరిపాలించారు.

3) భారతదేశానికి కుషాణులు క్రీ.శ. ఒకటవ శతాబ్దంలో వచ్చారు. వారిలో కనిష్కుడు అందరికంటే గొప్ప రాజు. కుషాణుల కాలంలో, వ్యాపారం, కళలు బాగా అభివృద్ధి చెందాయి.

## 14.10 మీ అవగాహనను పరీక్షించుకోండి: జవాబులు

I 1) బౌద్ధ మతం

2) యూచీ

3) క్రీ.శ. 78

II 1) పరిపాలనా – విభాగపు అధిపతి

2) అశ్వఘోష

3) వసుదేవ

## 14.11 పరీక్ష నమూనా ప్రశ్నలు

I ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1) వీమా కాడ్‌ఫిసెస్ కాలంనాటి కుషాణ పరిపాలనను వివరించుము
2) కనిష్కుడు సాధించిన కార్యాలు, అతని పాలనా ప్రాముఖ్యతను వర్ణించుము
3) కుషాణుల కాలంలో గల పాలన విధాన ముఖ్య లక్షణాలెవ్వి?

II ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయుము.

1) ఇండో-గ్రీక్‌ల పాలనా కాలం నాటి ముఖ్య సంఘటనలను పేర్కొనుము
2) సిథో-పార్థియన్ల పాలనను వివరించండి
3) కుషాణుల జాతి గురించి నీకేమి తెలియును?
4) హువిష్కుని పాలనా ప్రాముఖ్యతను గురించి రాయండి

## 14.12 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Rapson E.J. (ed) | : | *The Cambridge History of India, Vol.I.* |
| 2. .Majumdar R.C& Pusalkar A.D. (eds) | : | *The Age of Imperial Unity, Bharatiya Vidya BhavanSeries, (Chapters on Yavanas, Saka-Pahlavas and Kushans)* |
| 3. Puri B.N. | : | *India under the Kushans* |
| 4. Sharma R.S. | : | *Aspects of Political Ideaas and Institutions in Ancient India.* |
| 5. Smith V.A. | : | *Early History of India* |
| 6. Smith V.A. | : | *Oxford History of India* |


— పి. సోమసుందరరావు.

BRAOU

# భాగం - 15 శాతవాహనులు, చేది పాలకులు

విషయక్రమం


15.0 లక్ష్యాలు

15.1 పరిచయం 15.2 శాతవాహనులు

15.2.1 శాతవాహనుల పుట్టు పూర్వోత్తరాలు, కాల నిర్ణయం.

15.2.2 రాజకీయ చరిత్ర

15.2.3 పరిపాలనా వ్యవస్థ

15.2.4 సాంఘిక పరిస్థితులు

15.2.5 ఆర్థిక పరిస్థితులు

15.2.6 కుటుంబము

15.2.7 ఆహారము, దుస్తులు, ఆభరణాలు.

15.2.8 వ్యాపారము.

15.2.9 మతం.

15.2.10 కళ

15.2.11 సాహిత్యము

15.3 కళింగ ఖారవేలుడు సాధించిన ఘనకార్యాలు

15.4 సంగ్రహంగా

15.5 మీ అవగాహన పరీక్షించుకోండి జవాబులు.

15.6 పరీక్ష నమూనా ప్రశ్నలు.

15.7 ఉపయుక్త గ్రంథాలు.


## 15.1 పరిచయం

దక్కన్‌లో మొట్టమొదటి సామ్రాజ్య స్థాపకులు శాతవాహనులు. దక్కన్‌లో రాజకీయ, సాంఘిక సాంస్కృతిక జీవనం వారితోనే ప్రారంభమైంది. వర్ణరాహిత్యాన్ని బోధించి, వ్యక్తుల నైతిక ధర్మావలంబనకే ప్రాముఖ్యతనిచ్చిన బౌద్ధమతం, వీరికాలమందు సంపూర్ణ వికాసంతో శోభిల్లింది. దక్కన్‌లో కళకు బీజములు నాటింది వీరికాలంలోనే. బౌద్ధమతం ఈ కళోద్దీపనమునకు ఆధారమైంది.

## 15.2 శాతవాహనుల

### 15.2.1 పుట్టుపూర్వోత్తరాలు, రాజ్యకాల నిర్ణయం.

శాతవాహనులెవరు? వారి పాలన ఎప్పటినుండి ప్రారంభమైంది? అన్న ప్రశ్నలకు ఇదమిత్థంగా సమాధానమింతవరకు దొరకలేదు. అయితే, దీనికి సంబంధించిన అనేక సిద్ధాంతాలలో ఉపయుక్తమైన దాన్ని ఎంపికచేసుకోవలసియుంది. 'శాతవాహన' అనుపదానికి చిత్రమైన అర్థాలు కల్పించారు. కొందరి ఉద్దేశం ప్రకారం ఈ పదం 'సప్తవాహన'కి అంటే సూర్యునకు పర్యాయపదం. అందుచేత ఈ వంశపు రాజులు సూర్యోపాసకులుగా పరిగణింపబడినారు. 'శాతవాహన' అంటే శత (వంద) వాహనాలు పొందినవాడని, అది అతనికి పరిపాలనా వ్యవస్థలోగల ఉన్నత లేక ముఖ్యమైన స్థానం లేక హోదాను సూచించునని మరికొందరి అభిప్రాయం. 'సాత' అను యక్షుని వాహనంగా గలవాడగుటచే సాతవాహనుడయ్యెనని 'కథాసరిత్సాగరము'లోని ఒక కథ చెప్తుంది.



BRAOU

ఈ విధమగు విశదీకరణలు సరైనవి కాకపోవచ్చు. కాని, నాణేలవల్ల శాతవాహనుడనెడి రాజొకడు కలడని తెలుస్తూంది. ఈ ప్రాచీన ప్రభువు యొక్క పేరు తమ వంశం నుండి సంక్రమించి యుండవచ్చు.

'పురాణాల'లో చెప్పబడిన ఆంధ్రులు - శాతవాహనులు ఒకరేనని చెప్తారు. ఈ రాజాలను శాతవాహనులని వ్యవహరించినను, 'పురాణాల'లో మాత్రమీ పేరులేదు. కాని, 'పురాణాల'లో ప్రస్తావించిన ఆంధ్రరాజాల పేర్లు శాసనాలలో ఉల్లేఖించిన శాతవాహనుల పేర్లు ఒక్కటే అయినందున, వారొక్కరే అని పండితుల అభిప్రాయం. 'శాతవాహన' రాజవంశం పేరు; 'ఆంధ్ర' అనెడిది జాతి లేక తెగ పేరు. అయితే, 'ఐతరేయ బ్రాహ్మణం'లోను, అశోకుని శాసనాలలోను ప్రస్తావింపబడిన ఆంధ్రులకు, ఈ శాతవాహనులకు గల సంబంధమెట్టిదో స్పష్టంగా తెలియుట లేదు. పై సాహిత్య గ్రంథం ఆంధ్రుల నుదహరించి, వారు అనార్యజాతులలో ఒకరని వర్ణీకరించింది. కావున, వారు వింధ్యకు దక్షిణానవున్న భూభాగంలో నివసించెడివారని అనుకొనవచ్చు. కాలక్రమాన వారు మహారాష్ట్ర దేశానికి వచ్చి, అచ్చటినుండి ఆంధ్రప్రాంతానికి విస్తరించి యుండవచ్చు. ఆ విధంగా ఆంధ్రజాతికి చెందిన శాతవాహనులకు, ఈ రాష్ట్రాలతో సంబంధమేర్పడి యుండవచ్చు. దక్కన్‌కు చెందిన వారితో ఆంధ్రులనుదహరించి, మౌర్య సామ్రాజ్యాధిపత్యాన్ని వారు శిరసావహించినట్లు అశోకుని శాసనాలు తెలుపుచున్నాయి.

శాతవాహనుల వంశావళి, వారు ఎప్పటినుండి ఎంతవరకు పరిపాలన సాగించారు అను విషయాన్ని గమనింతము. ఒకదాని కొకటి అతకని రెండు ముఖ్యమైన సిద్ధాంతాలు పండితులు వెలువరించారు. క్రీ.పూ. 3వ శతాబ్దిలో శాతవాహన పరిపాలన ప్రారంభమైందని కొందరు, క్రీ.పూ. 1వ శతాబ్దిలో ప్రారంభమైందని మరికొందరు తమ వాదాలను వివరించారు.

'పురాణాల'లో శాతవాహనుల పాలనకు 450 సంవత్సరాలు కేటాయింపు చేయబడిన విషయాన్ని ఆధారంగా మొదటివర్గం వారు తీసికొనుటచే శాతవాహనుల పాలన క్రీ.పూ. మూడవ శతాబ్దిలో ప్రారంభం కావలసియుండును. కాణ్వుల అనంతరం ఆంధ్రులు పాలకులైరని 'పురాణాలు' ప్రకటించుట వలన, రెండవ వర్గంవారు క్రీ.పూ. 28వ సంవత్సరం నుండి ఆంధ్రుల పాలన ప్రారంభమైనట్లు వాదించారు. ఈ రెండింటిలో ప్రతి ఒక్క సిద్ధాంతానికి వివిధ వివరణలను చేయుచూ అనేక పండితులు వారి వాదానికి బలం చేకూర్చుటకై శాసనాల నుండి, నాణేల నుండి విషయాలను గ్రహించియున్నారు. క్రీ.పూ. 3వ శతాబ్దిలోనే శాతవాహనులు పరిపాలన ప్రారంభించిరను సిద్ధాంతం, 'పురాణాల'లోని అంతర్గత విభేదాలను పరిష్కరించుటకు ఎక్కువ ఉపయుక్తంగా ఉంది. అశోకుని సమకాలీనులుగా క్రీ.పూ. 271లోనా, లేక అశోకుని మరణానంతరం క్రీ.పూ. 230లోనా, ఎప్పుడు శాతవాహనులు అధికారంలోకి వచ్చిరను విషయంలో గూడా భేదాభిప్రాయాలున్నాయి. అయితే, ఇందులోని రెండవ అభిప్రాయమే అనుసరించబడింది.

## 15.2.2 రాజకీయ చరిత్ర

'పురాణాల'లో ఉటంకింపబడిన ముప్పది రాజులలో, వారు సాధించిన ఘనకార్యాల కారణంగా, ముఖ్యంగా పది మందిని పేర్కొనవచ్చు. సిముక, లేక శిశుక, లేక సింధుక అనునతడు వంశస్థాపకుడుగ అన్ని పురాణాలు ప్రకటించుచు అతడు కాణ్వ వంశీయుడైన సుశర్మను చంపి, తన వంశ పరిపాలన స్థాపించెనని చెప్తారు. అయితే, దక్కన్‌లో ఎక్కడో తన వంశాన్ని స్థాపించిన ఒక చిన్న నాయకుడు, అప్పుడే దూరంలో నున్న కాణ్వరాజ్యాన్ని పతనమొందించుట ఎట్లు సాధ్యమని విద్వాంసులు సంశయాన్ని వ్యక్తీకరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కరీంనగర్ జిల్లాలో, ఈమధ్య 'చిముక' పేరు గల నాణేలు దొరికాయి. ఈ నాణేలు సిముకు నివిగ పరిగణింపబడుచున్నాయి. ఈ వంశంలో ఒకడు అగు రెండవ శాతకర్ణి కాలంలో, నానాఘాట్ గుహల్లో సిముకుని విగ్రహం చిత్రితమైంది. సిముకుడు 28 సంవత్సరాలు పరిపాలన సాగించాడు. తర్వాత అతని తమ్ముడు కృష్ణుడు రాజ్యాధిపతియై, 18 సంవత్సరాలు ఏలుబడి సాగించాడు. ఇతడు శాసనాలు జారీ చేయుటలో ప్రథముడు. నాసిక్ గుహలోని శాసనం బౌద్ధ భిక్షువుల కొరకు గుహను తొలచినట్లు తెలిపింది. విచిత్రమేమిటంటే, 'మహామాత్రు'డొకడు నాసిక్‌లోని భిక్షువులకు అధిపతిగానుండుట. ఈ 'మహామాత్ర' పదం మన మనస్సులకు అశోకుని కాలం నాటి 'ధర్మ మహాత్ముల'ను గుర్తుకు తెస్తుంది. ఆకాలాంనాటి బౌద్ధ మతం, అశోకుని ధర్మం, కృష్ణునిపై ప్రభావం చూపియుండవచ్చు.

ఈ రాజ కుటుంబంలో తర్వాత చెప్పుకోదగిన ప్రముఖుడు, రెండవ శాతకర్ణి. అతడు 56 సంవత్సరాలు సుదీర్ఘ పరిపాలన గావించాడు. ఇతడు రాజ్యాభిషిక్తుడైన వెంటనే కొన్ని సంవత్సరాల తరువాత, కళింగ భూపతియగు ఖారవేలుని దాడులను ఎదుర్కొనవలసి వచ్చింది. శాతకర్ణి రాజ్యంపై ఖారవేలుడు దండెత్తి విజయం సాధించినట్లు, హాథిగుంఫ శాసనం చాటుతూంది. కాని, తర్వాత కొంత కాలానికి శాతకర్ణి తన శక్తి సామర్థ్యాలను

నిరూపించుకొని, 'దక్షిణాపథపతి' (దక్కన్‌కు ప్రభువు) అను బిరుదును పొందుటకు అర్హుడయ్యాడు. మహారథి త్రణకయిరో కుమార్తె నాగానికను వివాహం చేసికొని అతనితో మైత్రిని పొందాడు. నానాఘాట్ గుహలో శాతకర్ణి, నాగానిక, త్రణకయిరో విగ్రహాలు చెక్కబడినాయి. శాతకర్ణి నాణేలు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో దొరికినాయి. దీనినిబట్టి, అతని పాలనా కాలంలోని సామ్రాజ్యమెంత విస్తీర్ణమైందో తెలిసికొనవచ్చు. తన విజయోత్సావాల సందర్భంగా శాతకర్ణి, 'అశ్వమేధ', 'రాజసూయ', 'అగ్న్యాధేయ', 'గార్గత్రిరాత్ర' మున్నగు యజ్ఞాలనెన్నింటినో నిర్వహించాడు. యజ్ఞ నిర్వాహకులకు గోవులను, గుఱ్ఱాలను, ఏనుగులను, వేలకొలది 'కర్షపణ' నాణేలను (బహుశః సీసపు నాణేలు) దానముగా ఇచ్చాడు.

శాతకర్ణి తర్వాత 15వ రాజైన పులుమావి వరకు పేరు పొందిన రాజులేడు. సుశర్మను చంపి, కాణ్వ అధిపత్యాన్ని తుదముట్టించిన వాడితడే అని, చాలామంది. పండితుల అభిప్రాయం. మౌర్య, శుంగ, మున్నగు రాజ వంశాల రాజధానిగ కొనసాగిన పాటలీపుత్రాన్ని కూడ అతడు ఆక్రమించెనని చెప్తారు. కాని, మగధపై శాతవాహనులు అధికారం చెలాయించినట్లు, స్పష్టమైన దాఖలాలు లేవు. పులుమావి అనంతరం, బలహీనులగు రాజులు సింహాసనాన్నధిష్ఠించారు. 23వ రాజైన గౌతమీపుత్ర శాతకర్ణి రాజకీయ క్షేత్రంపై అవతరించెడి వరకు, ఈ పరిస్థితి కొనసాగింది. కాని. యీ మధ్యకాలంలో హాలప్రభువు ప్రాకృత సాహిత్యానికి తాను చేసిన సేవ వలన, అది ఒక ప్రత్యేకత సంతరించుకొన్నది.

గౌతమీపుత్ర శాతకర్ణికి ముందు శాతవాహన సామ్రాజ్యంలో భాగాలైన మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మాళ్వ సౌరాష్ట్రలు, మూడు శతాబ్దాలుగ పాలించిన పశ్చిమ 'క్షత్రపుల' అధీనంలోనుండేవి. క్రీ.శ. ఒకటి, రెండుశతాబ్దాలలో ఉత్తర భారతాన్ని పరిపాలించిన శక-పహ్లవ రాజులకు వీరు లోబడి, మొదట రాష్ట్ర పాలకులుగా నున్నవారే. కాని తర్వాత, వీరు శక్తివంతులై స్వతంత్ర పరిపాలకులైనారు. ఈ పశ్చిమక్షత్రపులు 'క్షహరాతులు', 'కార్దమకులు' అను రెండు కుటుంబాలుగ విడిపోయారు. భూమక, నహపానులు మొదటి కుటుంబానికి చెందినవారు. వారు గౌతమీపుత్ర శాతకర్ణికిని, అంతకుముందు పాలించిన మరికొద్ది మందికిని, సమకాలీనులు. 'కార్దమక' రాజులైన చష్టన, రుద్రదాములకు, శాతవాహనులతో సంబంధాలు గలవు. రుద్రదాముని తర్వాతివారు, రెండవ చంద్రగుప్తుని కాలం వరకు పరిపాలన సాగించారు. కాని, ఆపైన వారి వంశం చీలిపోయింది.

భూమకుడు, అతని తర్వాత రాజ్యపాలన చేసిన నహపానుడు, క్రీ.పూ. మొదటి శతాబ్ది చివరి భాగంలో గాని, రెండవ శతాబ్ది ఆరంభంలోగాని, సౌరాష్ట్రలో తమ అధికారాన్ని సంఘటిత పరచుకొన్నట్లు తోస్తుంది. వీరు శాతవాహన సామ్రాజ్యంలోని కొన్ని భాగాలను వశపరచుకొన్నారు. ఆ ప్రాంతంలో తన శాసనాలను, నాణేలను, జారీ చేసిన ప్రతిష్ఠ నహపానునికి చెందుతుంది. నహపానుడు 20వ రాజైన సుందర శాతకర్ణిని ఓడించి, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లోని కొన్ని భాగాలను వశపరచుకొని, పశ్చిమ సముద్ర తీర వ్యాపార, వాణిజ్య సంపదను బలవంతంగా చేజిక్కించుకొన్నాడు. గౌతమీపుత్ర శాతకర్ణి సింహాసనాధిష్ఠితుడైనప్పటి పరిస్థితులిట్టివి.

గౌతమీపుత్ర శాతకర్ణి నహపానుని ఎదుర్కొనుటకు 17 సంవత్సరాల పాటు ఎంతో కృషి చేసి తగిన సాధనసంపత్తిని సమకూర్చుకొన్నాడు. తన పాలనాకాలంలోని 17వ సంవత్సరంలో, నహపానునిపై విజయం సాధించి, నహపానుని నాణేలను తన పేరున పునర్ముద్రణ గావించాడు. శాతవాహనులు అంతకుపూర్వం కోల్పోయిన భూఖండమంతయు, మరల స్వాధీనపరచుకొని, దక్కన్‌లో పూర్తిగ శాతవాహనాధికారం, ఆధిక్యతను నెలకొల్పాడు. తెలంగాణా ప్రాంతాలైన అసిక, ఆసకలు, పైఠాన్ రాజధానిగాగల మలకరాజ్యం, సురఠ (దక్షిణ కఠియవార్)ను, కుకుర (సురఠకి ఉత్తర ప్రాంతం), అపరాంత (ఉత్తర కొంకణ్, సొపార, నాసిక్ సమీప ప్రాంతం) అనుప (దక్షిణ మాళ్వా), అకర (తూర్పు మాళ్వా), అవంతి (పశ్చిమ మాళ్వా), విదర్భ (బీరార్)-ఇంత విశాల, విస్తృత సామ్రాజ్యానికి గౌతమీపుత్ర శాతకర్ణి ప్రభువని, అతని తల్లి బాలశ్రీ కాలంనాటి నాసిక్ శాసనం చాటుతూంది. గౌతమీపుత్ర శాతకర్ణి యీ సంపద, ఐశ్వర్యం ఆరేండ్లపాటు అనుభవించాడు. తర్వాత అతని కుమారుడు వాసిష్ఠీపుత్ర పులుమావి సింహాసనాన్నధిష్ఠించాడు.

వాసిష్ఠీపుత్ర పులుమావి, కార్దమక కుటుంబానికి చెందిన చష్టనకు మాళ్వా ప్రాంతాన్ని కోల్పోయాడు. ఆంధ్రదేశంలోని మొట్టమొదటి శాతవాహన శాసనం, అమరావతిలో కనుగొనబడింది. అది, యీ పులుమావి పాలనా కాలానికి చెందినదే. వాసిష్ఠీపుత్ర శాతకర్ణి బహుశః, పులుమావి సోదరుడై యుండవచ్చు. అతడు శాతవాహనుల నుండి విడిపోయి, చష్టనకు మనుమడైన రుద్రదామునితో మైత్రి కోరినాడు. అతడు రుద్రదాముని కుమార్తెను వివాహమాడి, శాతవాహన రాజ్యభాగమైన అపరాంతను ఆక్రమించుటలో, రుద్రదామునికి సహాయమొనర్చి యుండవచ్చు. రుద్రదామునకు శాతవాహన ప్రత్యర్థి, యజ్ఞశాతకర్ణి అయియుండవచ్చు. అతనిని,

రుద్రదాముడు రెండు పర్యాయాలు ఓడించి, తన అల్లునికి సంబంధించిన వాడని కాబోలు విడిచిపెట్టినాడు. రుద్రదాముడు తాను జయించిన అపరాంతను తన అల్లుని వశం చేసి యుండవచ్చు.

శాతవాహన రాజవంశంలో ఎన్నదగిన ప్రముఖులలో ఆఖరివాడు యజ్ఞ శాతకర్ణి. అతని శాసనాలు మహారాష్ట్రలోను, ఆంధ్రప్రదేశ్‌లో కూడ, కానవస్తాయి. ఈ రాజవంశంలోని చివరి ముగ్గురు రాజులు, తలా ఒక శాసనం జారీ చేసినారు. వానిని బట్టి వారి అధీనంలో ఉజ్జాయింపుగ ఎంత భూభాగముందో తెలుస్తుంది. విజయ శాతకర్ణి శాసనం నాగార్జునకొండవద్ద, చండశాతకర్ణి శాసనం పిఠాపురం సమీపానున్న కొడవలివద్ద, పులుమావి శాసనం బళ్ళారిలోని మ్యాకదోనివద్ద లభ్యమయినాయి. దక్కన్‌పై పూర్తిగ విస్తరించిన శాతవాహనుల విశాల సామ్రాజ్యం ఛిన్నాభిన్నమై, తూర్పు ప్రాంతం ఇక్ష్వాకులకు, పశ్చిమ నైఋతి ప్రాంతాలు చూటులకు, ఉత్తర వాయువ్య ప్రాంతాలు అభీరులుకు, పశ్చిమ ప్రాంతాలు క్షత్రపులకు వశమైపోయాయి.

## 15.2.3 పరిపాలనా వ్యవస్థ

శాతవాహన సామ్రాజ్యపాలనా వ్యవస్థలో, మౌర్యవిధానం ఆదర్శంగా తీసుకోబడింది. ప్రభువు రాజ్యాధినేత. వారసత్వం వలన, అతనికా అధికారం సంక్రమించేది. రాజు చట్ట నిర్మాత కాడు. దేశంలో ఉన్న చట్టాలను, శాసనాలను, సాంప్రదాయాలను, ఆచారాలను అమలు చేయవలసిన వాడు. విదేశీ ఒత్తిడుల నుండి, అంతర్గత సంక్షోభాల నుండి, ప్రజలను రక్షించువాడు. రాజుకున్న విధ్యుక్త ధర్మాలన్నియు పూర్తిగా, సమర్థవంతంగా నిర్వహించిన శాతవాహన రాజులలో, గౌతమీపుత్ర శాతకర్ణి ఎన్నదగినవాడు. క్షహరాతరాజు నహపానుని నుండి తన పూర్వీకులు పోగొట్టుకొన్న భూభాగాన్ని మరల రాబట్టుకొని, వంశ గౌరవాన్ని నిలబెట్టిన మహాయోధుడితడు. అదేవిధంగా పవిత్ర మతగ్రంథాలను క్షుణ్ణంగా పఠించిన విద్వాంసుడు. సాటిలేని మేటి విలుకాడు. వీరుడు. ఇతనికి నాభాగుడు, నహుడు, జనమేజయుడు, సగరుడు, అంబరీషుడు మున్నగు రాజర్షులు, ఐతిహాసిక వీరులగు రాముడు, కేశవుడు, అర్జునుడు, భీముడు ఆదర్శప్రాయులు, అనుసరణీయులు. ప్రజల సుఖదుఃఖాలలో పాలుపంచుకునే సహృదయుడితడు.

తమ అత్యున్నత స్థితిలో శాతవాహన రాజులు పూర్వ, పశ్చిమ సముద్రాలను తాకిన విశాల దక్కన్ సామ్రాజ్యాన్ని పాలించారు. రెండవ శాతకర్ణి, వాసిష్ఠీపుత్ర పులుమావి వంటి ప్రభువులు, దక్షిణాపథేశ్వరులుగా కూడ వర్ణింపబడినారు. గౌతమీపుత్రశాతకర్ణి అశ్వాలు మూడు సముద్రాల నీరు త్రాగినవని, ఉత్ప్రేక్ష కూడ కలదు. అనగా, అతని సామ్రాజ్యం ద్వీపకల్ప మంతయు విస్తరించియుండెనని చెప్పుట. కాని, వాస్తవమేమనగా, శాతవాహన సామ్రాజ్యంలో తమిళనాడు ఉత్తర సముద్ర తీర ప్రాంతం మాత్రమే ఉండింది. మిగిలిన తమిళనాడు, యావత్ కేరళ, ఈ సామ్రాజ్యంలో చేరలేదు. అయితే కర్ణాటక, ఆంధ్ర, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు, శాతవాహన సామ్రాజ్యంలో ఎప్పుడో ఒకప్పుడు చేరియున్నవనే విషయం నిర్ధారించి చెప్పవచ్చు.

పరిపాలనా సౌలభ్యం కొరకు శాతవాహన సామ్రాజ్యం, 'అహార' (జిల్లా)ల క్రింద విభజింపబడింది. గోవర్ధన, సోపార, మామల మొదలైనవి అట్టి విభాగాలే. 'అమాత్యు'లనే ప్రభుత్వ ఉద్యోగులు, వీని ఆధిపత్యాన్ని వహించారు. సాధారణంగా, 'అమాత్యు'లనగ మంత్రులు, సలహాదారులు. కాని, శాతవాహనుల కాలంలో ఈ 'అమాత్యులు' జిల్లాలకు అధిపతులుగా తమ విధ్యుక్త ధర్మాలను నిర్వహించారు. అయితే, వారిని జిల్లాల నుండి మంత్రి మండలికి, మంత్రి మండలి నుండి జిల్లాలకు, బదిలీచేసేవారా, లేదా అనే విషయం స్పష్టంగా తెలియదు. గౌతమీపుత్ర శాతకర్ణి, అతని కుమారుడు పులుమావి నాసిక్ శాసనాలు గమనించినట్లైతే, అట్టి బదిలీలు తరచుగ ఉండేవని తోస్తుంది. వీరుగాక, మరికొందరు ఉద్యోగులు కూడ ఉండేవారు. వీరు, దాననిధులపై అధికారి, 'మహామాత్ర', దస్తావేజులు నమోదు చేయు ఉద్యోగి, 'నిబంధకర', వస్తుసామాగ్రిపై పర్యవేక్షణాధికారి, 'భాండాగారిక' మున్నగు వారు. సర్వసైన్యాధికారి, 'మహాసేనాపతి'. ఒక్కొక్కపుడు, 'మహాసేనాపతి' జిల్లా పరిపాలకుడుగా నుండుట కద్దు. 'గ్రామిణి', గ్రామానికి పెద్ద. ఈ ఉద్యోగులందరు రాజు కొలువులోని వారై, ఆయనకు సేవలు చేసే వారు. వీరుగాక చక్రవర్తికి, 'మహాభోజులు', 'మహారథులు', అను సామంతులు కూడ కలరు. వారు శాసనాలను, నాణేలను స్వతంత్రంగా జారీ చేయుటకు, అధికారం కలిగినవారు. 'మహారథి' కుటుంబానికి చెందిన త్రణకయిరో కుమార్తెయగు నాగానికను, రెండవ శాతకర్ణి వివాహమాడినాడు.

సిద్ధాంతపరంగా భూమి యంతయు రాజుసొత్తు. కాని, కొంత మంది భూస్వాములు కూడ ఉండినారు. వారి ఆస్తులు మినహాయించగా, మిగిలిన భూమి యంతయు ప్రభుత్వానిదే. రాజులకు వారి వారి స్వంత మాన్యాలు కూడ ఉండేవి. బౌద్ధ భిక్షువులకు రాజులు భూదానమొసంగినపుడు, ఆ భూములపై ప్రభుత్వానికి చెల్లించవలసిన అన్ని పన్నులను మినహాయించినట్లు, దాన పట్టాలలో ఉదహరించెడివారు. భారత చరిత్రలో

మొట్టమొదటిసారిగా, గౌతమీపుత్ర శాతకర్ణి దానంచేసిన భూములపై పరిపాలనాధిక్యతను, నియంత్రణను వదలుకొనుటయే గాక, అనేక రాయితీలను కూడ యిచ్చాడు. అట్టి భూములను ఉప్పుకొరకు త్రవ్వరాదు; ప్రభుత్వోద్యోగులు ఆ భూములపై అడుగిడరాదు. దీన్ని బట్టి అట్టి రాయితీలు పొందని ఇతర గ్రామాలన్నియు, అన్ని పన్నులను చెల్లించి ప్రభుత్వోద్యోగులా గ్రామాలకు విచ్చేసినపుడు, ప్రభుత్వం యెడల వారి బాధ్యతలను నిర్వహించాలి. పన్నులు నగదు రూపంలో గాని, వస్తురూపంలోగాని చెల్లించబడేవి. తాము చేయు సేవలకు, ప్రభుత్వోద్యోగులకు భూములు గాని, గ్రామాలు గాని ప్రతిఫలంగా అనుగ్రహించు పద్ధతి, ఈ కాలంలో కానరాదు. సర్వసాధారణంగా, నగదు రూపంలోనే వారికది ముట్టుచుండవచ్చు. శాతవాహనుల కాలంలో, నాణేలు పుష్కలంగా వాడబడుచుండేవి.

## I మీ అవగాహనను పరీక్షించుకోండి

1) శాతవాహనులెవరు? వారికి ఆ పేరు ఎట్లు వచ్చింది.

2) శాతవాహనులు ఏ కాలంలో పరిపాలించినారు?

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## 15.2.4 సాంఘిక పరిస్థితులు

శాతవాహనుల కాలంలో సమాజంలో, సాంప్రదాయ సిద్ధంగా ఉన్న బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య శూద్ర కులాలతో కూడిన చాతుర్వర్ణ వ్యవస్థ కలదు. ప్రతి కులం సాంప్రదాయకంగా ఉన్న వృత్తినవలంబించేది. బ్రాహ్మణులు వేదాలను, పవిత్ర మత గ్రంథాలను అధ్యయనం చేయుట, యజ్ఞాయాగాది కర్మలు నిర్వర్తించెడివారు. క్షత్రియులు రాజ్యపరిపాలనకు కావలసిన విద్యను అభ్యసించుట, వైశ్యులు వర్తక, వ్యాపారాలు నిర్వహించుటలోని మెళుకువ గ్రహించుట, శూద్రులు వివిధ వ్యవసాయ సంబంధిత పద్ధతులను ఆకళింపు చేసుకొనుట, తమ విద్యుక్త ధర్మాలుగా స్వీకరించి, తగిన శిక్షణ పొందెడివారు. ప్రజలలో అధిక సంఖ్యాకులు, శాస్త్రాలు నిర్దేశించిన ప్రకారం తమతమ విధులను నిర్వర్తించినను, శాతవాహనుల కాలంలోని విధానానికి విఘాతాలు కలుగకపోలేదు. అసలు శాతవాహనులు క్షత్రియులో, కారో స్పష్టంగా తెలియదు. కొందరు చరిత్రకారులు వారు బ్రాహ్మణులని, మరికొందరు వారు శూద్రులని భావించారు. అయితే, వారిది ఈ కులాలలో ఏదైనా, క్షత్రియ ధర్మాన్ని వారుపాటించారు గదా! ఇరువురు క్షత్రియ సోదరులు వర్తక వ్యాపారాన్ని తమ వృత్తిగా కొనసాగించినట్లు, ఒక శాసనంలో చెప్పబడింది. దీన్నిబట్టి, కుల నిబంధనలంత దృఢంగా పాటించలేదని తెలుస్తుంది.

గ్రీకులు, శకులు, పహ్లవులు, కుషాణులు మున్నగు విదేశీయులు భారతదేశంలో అడుగిడింది, శాతవాహన రాజ్య కాలమందే. ఈ విదేశీయులలో చాల మంది, భారతీకరణ పొందినవారే. వారు హిందూ మతాన్ని, లేదా బౌద్ధ మతాన్ని గాని స్వీకరించారు. కొంత మంది, హిందువుల పేర్లను స్వీకరించారు. మరికొందరు బౌద్ధ విహారాలకు దాన ధర్మాలొసంగారు. హిందూ సమాజంలోనికి విదేశీయుల ప్రవేశాన్ని గౌతమీపుత్ర శాతకర్ణి కొంత కాలం అరికట్టినని చెప్తారు. నాలుగు వర్ణాలలోని కాలుష్యాన్నంతరిమంజేసిన వాడని, అతనిని వర్ణించారు.

BRAOU

దక్కన్‌లో బౌద్ధమతం వ్యాప్తి చెందుటచే, సమాజ వ్యవస్థలో కొన్ని మార్పులు వచ్చాయి. బౌద్ధమతం కులానికి ప్రాముఖ్యమీయదు. శాతవాహనుల కాలంలో బౌద్ధ మతానికొచ్చిన ప్రజాదరణను గమనించిన, కుల వ్యవస్థ కొంత సడలించినట్లు గోచరిస్తుంది.

### 15.2.5 ఆర్థిక పరిస్థితులు

ప్రజలు వివిధ స్థాయిలలో సమిష్టి కార్యక్రమాలు చేపట్టినట్లు, కనిపిస్తుంది. ఈ కాలంలో వివిధ వృత్తి సంఘాలుద్భవించాయి. వ్యవసాయదారులు, కుమ్మరులు, సాలెవారు, కమ్మరులు, కంచరులు, వడ్రంగులు, శిల్పులు, వారి వారి వృత్తి రక్షణ కొరకు సంఘాలుగా ('శ్రేణులుగ') ఏర్పడ్డారు. కొన్ని సందర్భాలలో ఈ 'శ్రేణులు', డిపాజిట్లు సేకరించడం, అప్పులు మంజూరు చేయడం, మున్నగు బ్యాంకింగ్ పనులు కూడ చేసేవి. అవి నిజాయితీకి పేరు పొంది, బహు సమర్థవంతంగా పని చేయడం వల్ల రాజులు, వారి తాబేదారులు, వారి నిధులను ఈ 'శ్రేణుల' ధర్మకర్తృత్వానికి అప్పగించి, వానిపై వచ్చు వడ్డీలను, వారు నిర్దేశించిన బౌద్ధ భిక్షువులకు అందజేయమని అర్థించెడివారు.

### 15.2.6 కుటుంబం

శాతవాహనుల కాలంలో వంశానుగతంగా వస్తున్న ఉమ్మడి కుటుంబ పద్ధతియే కొనసాగింది. కుటుంబంలో పురుషులకే ఆధిక్యతుండేది. అయితే, స్త్రీలకు కూడ సముచితమగు ప్రాధాన్యం లేకపోలేదు. తండ్రి గాని భర్తగాని అనుమతి పొందకనే, ఆనాటి స్త్రీలు దానధర్మాలు చేసినట్లు ఆధారాలున్నాయి. గౌతమీపుత్ర శాతకర్ణి కాలం నుండి చిత్రమైన విశేషమొకటి కనిపిస్తుంది. అదేమన, తల్లి గోత్రాన్ని తన పేరుతో ప్రకటించుకొను అలవాటు. ప్రాచీన భారతంలో కొంతమంది స్త్రీలు వివాహమైన పిమ్మట కూడ, తమ తండ్రుల గోత్రంతోనే వ్యవహరింపబడుచూ వచ్చారు. కొందరు స్త్రీలు పరిపాలనా విషయాల్లో కూడా పాల్గొంటుండేవారు. రెండవ శాతకర్ణి భార్య నాగానిక, తన కుమారుడు వేదిశ్రీకి, సంరక్షకురాలిగ రాజ్యభారాన్ని వహించింది. గౌతమీపుత్ర శాతకర్ణి పాలన చివరి భాగాన, అతని తల్లి బాలశ్రీ, రాజ్య కార్యకలాపాలు నడిపించేది

### 15.2.7 ఆహారం, దుస్తులు, ఆభరణాలు

గోధుమలు, వరి, జొన్న, ప్రజలకు ముఖ్యమైన ఆహారధాన్యాలు, త్రవ్వకాలలో లభించిన మేకలు, గొర్రెలు, పందులు మున్నగు జంతువుల, చేపల, పక్షుల ఎముకలు ఆనాటి మాంసాహార మెట్టిదో సూచిస్తున్నాయి. దేశంలో తయారైన సారాయి, విదేశాల నుండి దిగుమతైన మత్తుపానీయాలను ప్రజలు వాడేవారు.

పురుషులు మొలచుట్టు ధోవతి, ఊర్ధ్వ భాగాన ఉత్తరీయం, తలకు పాగ ధరించే వారు. స్త్రీలు శరీరమంతయు కప్పుటకు ఒకే వస్త్రాన్ని ఉపయోగించేవారు. ఉంగరాలు, జూకాలు (కర్ణాభరణాలు), మురుగులు, గాజులు, వడ్డాణం, హారాలు మున్నగునవి, స్త్రీలు ధరించు ఆభరణాలు. వీనిలో కొన్ని ఆభరణాలు, పురుషులు కూడా ధరిచేవారు. ఆనాటి శిల్పాలలో స్త్రీలను చాల తక్కువ దుస్తులతో చిత్రించినను, ముమ్మరమైన నగలతో అలంకరించేవారు.

### 15.2.8 వ్యాపారం

విదేశీ వాఙ్మయ గ్రంథాలలోని ప్రస్తావన వలన, దక్కన్‌లో ఆనాటి వాణిజ్య, వ్యాపార సరళి గురించి మనకు చక్కగా తెలుస్తుంది. పైఠాన్, తగర, జున్నార్, నాసిక్, బనవాసి ప్రసిద్ధిగాంచిన ఆంతరంగిక వ్యాపార కేంద్రాలు. తూర్పు ప్రాంతాలలో ధనకటక, విజయపురి, వాణజ్య కేంద్రాలుగా ప్రముఖ పాత్ర నిర్వహించాయి.

క్రీ.శ. ఒకటి, రెండు శతాబ్దాలలో దక్కన్ నిర్వహించిన ప్రముఖ పాత్రేమనగా, రోమన్ సామ్రాజ్యంతో వాణిజ్య సంబంధాలను నెలకొల్పుటయే. దీని వలన, భారతదేశానికి ఎంతో మేలు జరిగింది; వాణిజ్య సమతౌల్యం భారతం వైపు మొగ్గు చూపింది. మన దేశం వివిధమైన సన్నని వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, మందులకుపయుక్తమగు వన మూలికలు, ఇతర దేశాలకెగుమతి చేసేది. దానికి బదులు మత్తు పానీయాలు, రాగి, తగరం, సీసం, పగడం, గోమేధికం దిగుమతి చేసుకొనేది. లోహ స్వచ్ఛతకు, బరువులో ఏమాత్రం తరుగు లేకుండుటకు, పేరుపొందిన రోమన్‌ల బంగారు, వెండి నాణేలను రోమనులు భారతదేశం నుండి దిగుమతి

చేసుకున్న సరుకులకు బదులు ఇచ్చేవారు. రోమన్‌ల బంగారు, వెండి నాణేలు దక్షిణ భారతంలో పుష్కలంగా లభించుట వలన, ఆనాటి రాజులు వీనిని మామూలు వినిమయ సాధనాలుగా, తమ నాణేల వలె వాడుకొన్నారని, తెలుస్తుంది.

పశ్చిమ ప్రాంతాన వాణిజ్య వ్యాపారాలు నడపిన వారిలో అతిముఖ్యమైంది. భరుకచ్ఛ రేవుపట్టణం. సోపారో, కళ్యాణ్ రేవులు కూడ ముఖ్యమైనవే గాని, వాని స్థానం భరుకచ్ఛ తర్వాతనే. తూర్పు ప్రాంతన, సముద్ర సంగమం చేయుచున్న కృష్ణానదీ ముఖాల చెంతనున్న గూడూరు, ఘంటశాల రేవుపట్టణాలు గణతికెక్కినాయి. అటులనే, పుదుచ్చేరి సమీపాననున్న అరికమేడు, రోమన్‌ల విపణి వీధిగా పేరెన్నికగన్నది.

భారతదేశం పశ్చిమదేశాలతో ఏర్పరచుకున్న సంబంధాలకు తోడు, తూర్పు దక్కన్, ఆగ్నేయాసియా దేశాలతో సత్సంబంధాలు కలిగి యుండింది. ఈ వాణిజ్య వ్యాపారాల ఫలితంగానే, ఈ కాలాన ఆగ్నేయాసియాలో బౌద్ధ మతం పూర్ణ వికాసం పొంది ప్రజ్వలింపగలిగింది.

### 15.2.9 మతం

శాతవాహన కాలంలో బౌద్ధ మతం పతాక స్థాయిని చేరుకుంది. కొంతమంది రాజులు హిందూమతంపై మొగ్గు చూపినను, బౌద్ధం మాత్రం ప్రజానురంజకమై నిలిచింది. రెండు మతాల మధ్య సయోధ్య ఏర్పడింది. గౌతమీపుత్ర శాతకర్ణి వర్ణ వ్యవస్థలో నమ్మకం కలవాడు. అయినను, నాసిక్, కార్లేలలో, బౌద్ధ స్తూపాలకు, విహారాలకు భూరి విరాళాలొసంగినాడు. రెండవ శాతకర్ణి గావించిన వివిధ యజ్ఞయాగాదుల జాబితా చాల పెద్దదే. దీనివల్ల, వేదవిహిత కర్మలందు ప్రజలకుగల మొగ్గు విదితమౌతుంది. ఇంద్రుడు, వరుణుడు, మున్నగు వేద ప్రబోధిత దేవతల ఉపాసన, విస్తృతంగా అమలులో ఉండింది. ప్రజలు వాసుదేవుని పూజించేవారు. బెస్‌నగరంలో ఒక విదేశీయుడు గరుడ స్తంభాన్ని స్థాపించాడు. ఆ కాలంనాటి హిందూ దేవాలయాలు, ఇప్పుడేమీ లేవు. మనకు గల సమాచారాధారంగా శాతవాహన కాలంలో బౌద్ధమతం ప్రముఖ స్థానం వహించిందని చెప్పగలం.

దక్కన్ అన్ని ప్రాంతాలలోను, బౌద్ధమత సంబంధమైన కట్టడాలు ముమ్మరంగా కానవస్తున్నాయి. మహారాష్ట్రలోని భాజ, కార్లే, నాసిక్, కన్హేరి, మధ్యప్రదేశ్‌లోని సాంచి, ఆంధ్రలోని అమరావతి, నాగార్జునకొండ, భట్టిప్రోలు, శాలిహుండం, కొండాపురం, చాల ప్రశస్తిగన్న బౌద్ధ కేంద్రాలు.

అశోకుని శాసనాలు దక్కన్‌లో అన్ని ప్రాంతాలలోను కనబడుతున్నాయి. దానిని బట్టి, బౌద్ధమతం అశోకుని కాలంలోనే దక్కన్‌లో విస్తరించిందని చెప్పవచ్చు. గౌతమీ శాతకర్ణితో ప్రారంభమైన కడపటి శాతవాహనులలో చాలామంది, బౌద్ధమత పోషకులే. ప్రసిద్ధిగన్న బౌద్ధ సిద్ధాంతి నాగార్జునుడు యజ్ఞశాతకర్ణి సంవర్ధకత్వంలోని వాడేనని చెప్తారు.

ఈ కాలాన వివిధ బౌద్ధ మతశాఖలు ఉచ్చదశలోనుండెనని, నాటి శాసనాలు చాటుచున్నాయి. బౌద్ధ మత సంస్థ 'థేరవాదులు', 'మహాసాంఘికులు' అను రెండు విభాగాలుగ చీలిపోయినట్లు శాసనాలలో పేర్కొనబడింది. నాసిక్, కన్హేరి శాసనాలలో, 'భద్రయానీయుల' ప్రసక్తి వుంది. సోపారలో 'ధర్మోత్తరీయులు', తూర్పుగనున్న కార్లేలో 'మహాసాంఘికులు' ఉండినారు. వీరిలో 'పూర్వశైలీయులు', 'అపరశైలీయులు', మున్నగు 'మహాసాంఘిక' శాఖలకు, అత్యుత్తమ ప్రాముఖ్యమున్నట్లు ఆధారాలున్నాయి. కొంతకాలమైన తర్వాత 'థేరవాదులు' 'హీనయాను లు'గను, 'మహాసాంఘికులు' 'మహాయానులు'గను పిలువబడ్డారు. బౌద్ధమతంలో 'మాధ్యమిక' సిద్ధాంతాన్ని ప్రవచించినవాడు నాగార్జునుడు.

### 15.2.10 కళ

శాతవాహనుల కాలంలోని బౌద్ధవాస్తు కళను రెండు విభాగాలుగా చేయవచ్చు. 1) పశ్చిమ దక్కన్ ప్రాంతంలోని శిలలను తొలిచి ఏర్పాటు చేసిన కట్టడాలు లేక గుహాలయాలు 2) తూర్పు దక్కన్ ప్రాంతాలలోని, ఇటుకలతో నిర్మించిన కట్టడాలు. శిలలను తొలిచి ఏర్పాటు చేసిన గుహలలో ఒక 'చైత్యం', ఒక 'విహారం', లేక అనేక 'విహారాలు' నిర్మితమై వున్నాయి. చైత్య'మనగా, ప్రార్థనామందిరం. 'హీనయానుల' కాలంలో, బౌద్ధ ప్రతీకలగు ఖాళీ సింహాసనం, బుద్ధపాదాలు మున్నగు వానిని అర్చన చేయటానికి, ఈ మందిరం ఉపయోగపడేది. కమానుకప్పు కల విశాలమగు గది, దాని చివర గజ పృష్ఠాకారం గల ఒక చిన్న గది, 'చైత్యం'లోని భాగాలు. పెద్ద గదిని అర్చనలకు, ప్రార్థనలకు ఉపయోగించేవారు. రేఖాంశ స్తంభాల వరుసలు ఈ పెద్ద గదిని విభజన

చేసేవి. 'చైత్యం'కు సమీపాన, 'విహారం' లేక మఠం నిర్మింపబడేది. ఇది, సన్యాసుల నివాసానికుపయోగపడేది. శిలలు దొలిచిన కట్టడాలన్నింటిలో, కార్లే చైత్యం ఎక్కువ ప్రాశస్త్యాన్ని పొందింది.

ఇంక, తూర్పున ఇటుకలతో నిర్మించిన 'స్తూపాల'లో అమరావతి 'స్తూపం' మంచి నమూనాగా తీసికొనవచ్చు. అశోకుని కాలంలో ప్రారంభింపబడిన ఈ 'స్తూపం', కాలగతిలో వాస్తుకళలో వచ్చిన పరిణామాలన్నిటికి లోనైంది. క్రీ.శ. ఒకటి, రెండు శతాబ్దాలలో, ఈ 'స్తూపా'నికి రూపురేఖలు దిద్దబడినాయి. నలుదిక్కులూ వేదిక మీద ఐదు స్తంభాలు నిర్మింపబడినాయి. బుద్ధుని జీవితంలో ఐదు ముఖ్యమైన సంఘటనలు, శిల్పంలో కొన్ని ప్రతీకల ద్వారా సూచింపబడ్డాయి. కమలం అతని పుట్టుకకు, గుఱ్ఱం అతని 'మహాభినిష్క్రమణము'ను, బోధివృక్షం అతని జ్ఞాన జ్యోతి, దర్శనాన్ని, 'ధర్మచక్రం' అతని దివ్యసందేశాన్ని, 'స్తూపం' అతని 'పరినిర్వాణము'ను తెలుపు ప్రతీకలు.

భారతకళలకు, శాతవాహనులు తమ శిల్పకళావైభవాన్ని కానుకగా నొసంగినారు. ఈ శిల్పాలలో మతపరమైన విషయాలకు, లౌకికమైన విషయాలకు, రెండింటికి కూడ రూపకల్పన చేయబడింది. బుద్ధునికి ప్రాతినిధ్యం వహించెడి ప్రతీకలు చిత్రించుటయేగాక, బుద్ధుని మానవ స్వరూపునిగా తీర్చిదిద్దుట కూడ, ఈ శిల్పాలలో కనబడుతుంది. అమరావతి శిల్పరచనా విధానానికి సరియైన నమూనాగా, అతి సున్నితమైన కళతో విరాజిల్లు, నిలుచున్న బుద్ధ విగ్రహాన్ని పేర్కొనవచ్చు.

### 15.2.11 సాహిత్యం

ప్రాకృత భాషకు, వాఙ్మయానికి, శాతవాహనుల పోషణ లభించింది. శాతవాహనుల శాసనాలు చాలా వరకు, ప్రాకృతముననే లిఖించబడ్డాయి. బౌద్ధులు ప్రాకృత భాషకు, తత్సంబంధమైన భాషలకు, లేదా మండలికాలకు, ప్రాముఖ్యమిచ్చుటలోని రహస్యమేమనగా, వాని ద్వారా! తమ మత సిద్ధాంతాలు సామాన్య ప్రజానీకం అర్థం చేసికొనుట సులభతర మగునని భావించుటయే. వేద విహిత యజ్ఞ యాగాదుల నిర్వహణ గురించి ముఖ్యంగా తెలిపే నానాఘాట్ శాసనం కూడ, ప్రాకృతంలోనే ఉండటాన్ని బట్టి శాసనాలు రాయటంలో ప్రాకృతానికెట్టి ప్రాచుర్యం కలదో స్పష్టమవుతుంది.

శాతవాహన వంశ రాజులలో 17వ వాడైన హాలుడు, 'గాథాసప్తశతిని', మహారాష్ట్ర ప్రాకృతంలో రచించాడు. అవి, 700 శృంగార పద్యాల సంకలనం. దీనితో పాటు, హాలుడు సంస్కృత రచనలను, పరిశోధనలను, ప్రోత్సహించాడు. అతని మంత్రి శరవర్మ 'కాతంత్ర' అను పేర సంస్కృత వ్యాకరణాన్ని రచించాడు. గుణాఢ్యుడు పైశాచి ప్రాకృత భాషలో, 'బృహత్కథ'ను రాశాడు. కాని, ఈ మూల గ్రంథం లుప్తమైంది. కాని, దానిలోని కథలు, తర్వాత రచింపబడిన 'కథా సరిత్సాగరం' వంటి గ్రంథాలలో, మరల చెప్పబడినాయి.

ప్రాకృత భాషను తమ శాసనాలకు, గ్రంథ రచనలకు విరివిగ వాడుకొన్న బౌద్ధులు, కాలక్రమేణ తమ పద్ధతిని మార్చుకొని, సంస్కృత భాషనుపయోగించారు. యజ్ఞశాతకర్ణి సమకాలీనుడగు నాగార్జునుడు సంస్కృతంలోనే తన గ్రంథ రచనలను సాగించాడు.

## 15.3 కళింగ ఖారవేలుడు సాధించిన ఘనకార్యాలు

శాతవాహన వంశజుడైన శాతకర్ణికి, ఖారవేలుడు సమకాలికుడు. కళింగరాజ్యాధిపతి. ఒరిస్సాలోని, పూరీ, కటక్, గంజాం జిల్లాలు, ఉత్తరాంధ్రలోని కొన్ని ప్రాంతాలు కలిసిన భూభాగమే, ఆ నాటి కళింగ రాజ్యం. హాథీగుంఫ శాసనం ఆరాజు గురించి, అతడు సాధించిన ఘనకార్యాలను గురించి, వక్కాణించుచున్నది. ఈ శాసనం ఒక విధంగా అద్వితీయమైందని చెప్పవచ్చు. ఖారవేలుడు సింహాసనం నధిష్ఠించింది మొదలు అతని 13వ రాజ్యపాలనా సంవత్సరం వరకు అతని రాజకీయమైన, తదితరములైన కార్యకలాపాలన్నీ, ఒకదాని తర్వాత మరొకటి పూసగుచ్చినట్లు జాబితా ఈయబడింది, ఈ శాసనంలోనే. ఈ శాసనం అతని 13వ రాజ్యపాలనా వత్సరంలో జారీ అయి ఉండవచ్చు.

కళింగపై నందుల విజయం, పిమ్మట అశోకుని విజయం గురించి, తెలియజేయు ఆధారాలున్నాయి. కళింగదేశంపై దాడి, విజయం, అశోకుని మనస్సుపై గాఢమైన ముద్రవేశాయి. దాని ప్రభావం వల్లనే, అతడు బౌద్ధ మతంపై మొగ్గుచూపి, ఆ ధర్మాన్ని వ్యాపింపజేయుటకు పూనుకొన్నాడు. అశోకుని విజయం తర్వాత ఖారవేలుని ఉద్భవం వరకు, కళింగదేశ చరిత్ర ఎట్టిదో స్పష్టంగా తెలియరాదు.



BRAOU

ఖారవేలుడు 'చేది', లేక 'చేతి' రాజకుటుంబానికి చెందినవాడు. అతడు, ఆ కుటుంబంలో మూడవవాడు. అతనికి, మహామేఘ వాహనుడని పేరు కూడ కలదు. మహామేఘ వాహనుడు ఈ రాజవంశ స్థాపకుడై ఉండవచ్చునని, అతని సంతతివాడే ఖారవేలుడనవచ్చు.

ఖారవేలుడు బాల్యదశ అంతయు, అనగా మొదటి 15 సంవత్సరాలు ప్రాథమిక విద్యగఱచుట యందును, క్రీడలయందును, గడిపాడు. తన 16వ ఏట, యువరాజుగ ప్రతిష్ఠితుడైనాడు. 24వ సంవత్సరంలో అతడు పట్టాభిషిక్తుడయ్యాడు. 'మహారాజు' అని, 'కళింగాధిపతి' అని, అతనిని వర్ణించినారు. అతడు, 'జిన' భక్తుడు. అయినను, ఇతర మతాలన్నిటియందు గౌరవభావం కలవాడు.

సింహాసనమధిష్ఠించిన రెండవ సంవత్సరంలో, శాతవాహనరాజు శాతకర్ణిని నిర్లక్ష్యం చేసి, పెద్ద సైన్యాన్ని పశ్చిమ దేశానికి పంపాడు. ఆసైన్యం, కృష్ణానదీ ప్రవాహ గమనాన్ననుసరించిపోయి, ఋషిక నగరాన్ని లేక ముసిక నగరాన్ని ముట్టడించింది. అయితే, శాతకర్ణితో ముఖాముఖి యుద్ధం జరిగినట్లు చెప్పలేదు. తన 4వ రాజ్య సంవత్సరంలో, ఖారవేలుడు బీరార్‌కు చెందిన రాష్ట్రికులను, భోజకులను జయించి, వారి రాజ్యాలను ఆక్రమించుకొన్నాడు. 8వ సంవత్సరంలో రాజగృహను ముట్టడించి, దాని పరిపాలకుడగు యవన రాజ డెమిట్రియస్, పలాయనమగునట్లు చేశాడు. మరి మూడేండ్ల పిమ్మట, కృష్ణానదీ సమీపాన గల పిథుండ పట్టణంపై దాడి చేశాడు. తదుపరి సంవత్సరంలో, మగధరాజగు బహుసమితనోడించాడు. మగధ పరిపాలకులలో మిత్రవంశపు రాజగు బృహస్పతిమిత్ర, ఈ బహుసతిమిత ఒకరే అని కొందరు; శుంగవంశపు రాజగు పుష్యమిత్రుడు, అతడూ ఒకరే అని మరి కొందరు వ్యాఖ్యానం చేస్తారు. నందరాజు పూర్వమెప్పుడో కళింగదేశం నుండి తీసుకొని పోయిన జైన విగ్రహాలను, ఖారవేలుడు తిరిగి తన దేశానికి తీసుకొని వచ్చినట్లు చెప్తారు.

రాజకీయపరమైన యీ ఘనకార్యాలను వివరించుటకు తోడు, హాతిగుంఫ శాసనం ఖారవేలుడు సాధించిన ఇతర విషయాలను కూడ ముచ్చటించింది. నందరాజు మొట్టమొదట త్రవ్వించిన పంటకాలువను, విస్తరింపజేసెను. తుఫాను దెబ్బ వలన పాడైన రాజధాని నగరాన్ని పునర్నిర్మించెను. జైనుల కుపయుక్తమగునట్లు, కొండగుహలను దొలిపించెను.

ఖారవేలుడు సింహాసనాన్నెప్పుడధిష్ఠించెననేది వివాదాస్పదమైన విషయం. శాతవాహన వంశకాలక్రమ విషయం వలెనే, ఖారవేలుని సింహాసనమధిష్ఠాన విషయంలో కూడ, పండితులలో ఏకాభిప్రాయం కుదురుట కష్టతరంగా వుంది. క్రీ.పూ. మూడవ శతాబ్దిలో దక్కన్‌లో శాతవాహనులు ప్రతిష్ఠితులైయుండిరని నమ్ము చరిత్రకారులు, రెండవ శాతకర్ణి, ఖారవేలులు క్రీ.పూ. 180-150 సంవత్సరాలలో సమకాలికులని చెప్పారు. శాతవాహనుల పాలన క్రీ.పూ. ఒకటవ శతాబ్దంలో ప్రారంభమైందని వాదించు చరిత్రకారులు, క్రీ.పూ. 1వ శతాబ్ది చివర భాగానగాని, క్రీ.శ. 1వ శతాబ్ది ప్రారంభదశలో గాని, వీరిరువురను సమకాలికులనుగా చేస్తారు.

ఖారవేలుని అనంతరం కళింగ చరిత్ర తెలియదు. బహుశా ఖారవేలుని అనంతరం ఒకే ఒక్క ప్రభువు వడుంక అనునతని పేరు ఒక శాసనంలో కానవస్తుంది. క్రీ.శ. 4 లేక 5వ శతాబ్ది నుండి మరల కళింగ రాజుల ప్రస్తావన వుంది. వారు వాసిష్ఠులని, మాఠరులని, వ్యవహరింపబడ్డారు.

## II మీ అవగాహనను పరీక్షించుకోండి

1) శాతవాహనుల కాలంలో కళను గురించి క్లుప్తంగా రాయండి

2) శాతవాహనుల కాలంలో సాహిత్య అభివృద్ధిని గురించి క్లుప్తంగా రాయండి

## 15.4 సంగ్రహంగా

1) పురాణాల్లో పేర్కొనబడిన ఆంధ్రులే శాతవాహనులు
2) శాతవాహనులు క్రీ.పూ. 3వ శతాబ్దం నుండి క్రీ.శ. మూడవ శతాబ్దం వరకు పరిపాలించినారు
3) వారిలో అందరికంటే గొప్పవాడు గౌతమీపుత్ర శాతకర్ణి
4) శాతవాహనుల పరిపాలన మౌర్యుల పరిపాలన వంటిది
5) భారతదేశానికి వచ్చిన గ్రీకు, శక, పహ్లవ, కుషానులు, శాతవాహనుల కాలంలో భారతీయతను అలవరచుకున్నారు.
6) శాతవాహనుల కాలంలో బౌద్ధ మతం ఉచ్ఛదశలో వుండింది.
7) శాతవాహనులు, కళ, సాహిత్యాలను ఎక్కువగా పోషించారు
8) రెండవ శాతకర్ణి సమకాలీనుడైన కళింగ ఖారవేలుడు, గొప్ప సైనిక విజయాలను సాధించడమే కాకుండా, చక్కని పరిపాలన కూడా నెలకొల్పినాడు.

## 15.5 మీ అవగాహనను పరీక్షించుకోండి: జవాబులు

I 1) పురాణాల్లో పేర్కొనిన ఆంధ్రులే శాతవాహనులు. వారికి శాతవాహనులు అనే పేరు ఎట్లా వచ్చింది అనే విషయం గురించి అనేక సిద్ధాంతాలున్నాయి. బహుశా వారి వంశంలో మొదటి రాజుల్లో ఒకరి పేరు శాతవాహనుడు కావడం వల్ల వారి వంశానికి ఆ పేరు వచ్చి వుండవచ్చు.

2) శాతవాహనుల కాలాన్ని గురించి అనేక సిద్ధాంతాలున్నాయి. ఎక్కువమంది ఆమోదించిన సిద్ధాంతం ప్రకారం వారు క్రీ.పూ. 3వ శతాబ్దం నుండి క్రీ.శ. 3వ శతాబ్దం వరకు పరిపాలించారు.

II 1) శాతవాహనుల కాలంనాటి కళ, బౌద్ధ మతకళ. ఆనాటి వాస్తు సంపదను 1) గుట్టల నుండి తొలచిన కట్టడాలు, ఇటుకలతో నిర్మించిన కట్టడాలుగా విభజించవచ్చు. కార్లే చైత్యం ఆనాటి అతి ముఖ్యమయిన గుట్ట నుండి తొలచిన కట్టడం. అమరావతిలోని స్తూపం, రెండవ వర్గానికి చెందిన కట్టడాల్లో అతి ముఖ్యమైంది.

2) శాతవాహనులు ప్రాకృత భాషను, సాహిత్యాన్ని పోషించినారు. శాతవాహన వంశంలో 17వ రాజైన హాలుడు గాథా సప్తశతిని సంకలనం చేశాడు. అతని మంత్రి శరవర్మ, సంస్కృతంలో కాతంత్ర అనే వ్యాకరణాన్ని రాశాడు. గుణాఢ్యుడి బృహత్కథ కూడా ఆనాటి సాహిత్యంలో ముఖ్యమయిన గ్రంథం.

BRAOU

## 15.6 పరీక్ష నమూనా ప్రశ్నలు

I ఈ క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.

1) శాతవాహనులు రాజకీయ రంగంలో సాధించిన కార్యాలనుదహరింపుము
2) శాతవాహనుల కాలంలో గల పాలనా వ్యవస్థ గురించి తెలుపుము
3) శాతవాహనుల కాలంలో ప్రజల సాంఘిక, ఆర్థిక పరిస్థితిని గురించి క్లుప్తంగా వివరించుము.

4) శాతవాహనుల సాంస్కృతిక సేవ ఎట్టిది?

5) కళింగ ఖారవేలుడు సాధించిన కార్యాల గురించి క్లుప్తంగా రాయండి.

II దిగువనిచ్చిన ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు వ్రాయండి

1) శాతవాహనుల పుట్టుపూర్వోత్తరాలు, రాజ్య కాలనిర్ణయం

2) గౌతమీపుత్ర శాతకర్ణి

3) శాతవాహనుల కాలంలో వ్యాపారం

4) అమరావతి స్థూపం

5) హాథిగుంఫా శాసనం

## 15.7 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Gopalachari K. | : | Early History of the Andhra Country |
| 2. Majumdar R.C & Pusalkar A.D (eds) | : | The Age of Imperial Unity, Bharatiya Vidya Bhavan Series |
| 3. Nilakanta Sastri K.A | : | History of South India |
| 4. Rapson E.J. (ed) | : | The Cambridge History of India, Vol.I. |
| 5. Sharma R.S. | : | Aspects of Political Ideas and Institutions in Ancient India |
| 6. Smith V.S. | : | Early History of India |
| 7. Smith V.A | : | Oxford History of India |
| 8. Sircar D.C. | : | "The Satavahanas and the Chedis" (Chapter) in The Age of Imperial Unity, Bharatiya Vidya Bhavan Seires |
| 9. మల్లంపల్లి సోమశేఖర శర్మ | : | తెలుగు సంస్కృతి, తెలుగు విజ్ఞానసర్వస్వం, ప్రథమ భాగం (శాతవాహనుల గురించి వున్న అధ్యాయం) |
| 10. వారణాసి యశోదాదేవి & బి.యస్.యల్.హనుమంతరావ్ | : | భారతదేశ చరిత్ర-సంస్కృతి, ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ |


– సి.సోమసుందరరావు.

BRAOU

# భాగం-16 రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరిస్థితులు

విషయక్రమం

16.0 లక్ష్యాలు

16.1 పరిచయం

16.2 ఆధారాలు

16.3 రాజకీయ చరిత్ర

16.3.1 తొలి రాజులు

16.3.2 మొదటి చంద్రగుప్తుడు

16.3.3 సముద్రగుప్తుడు

16.3.4 రెండవ చంద్రగుప్తుడు

16.3.5 కుమారగుప్తుడు, స్కందగుప్తుడు

16.3.6 స్కందగుప్తుని వారసులు గుప్త సామ్రాజ్య పతనం

16.4 పరిపాలన

16.5 ఆర్థిక పరిస్థితులు

16.5.1 భూదానాలు

16.5.2 వ్యాపారం-శ్రేణులు

16.5.3 నాణేలు

16.5.4 జీవన పరిణామం.

16.6 సాంఘిక పరిస్థితులు

16.6.1 కుల వ్యవస్థ

16.6.2 బ్రాహ్మణుల అంతస్తు

16.6.3 కర్మసిద్ధాంతం

16.6.4 కుటుంబం

16.6.5 సమాజంలో స్త్రీల పరిస్థితి

16.7 మతం

16.7.1 భాగవత మతం

16.7.2 శైవమతం-పాశుపతులు

16.7.3 బౌద్ధమతం

BRAOU

16.7.4 జైన మతం

16.7.5 షడ్దర్శనాలు

16.8 సంగ్రహంగా

16.9 మీ అవగాహనను పరీక్షించుకోండి: జవాబులు

16.10 పరీక్ష నమూనా ప్రశ్నలు

16.11 ఉపయుక్త గ్రంథాలు

## 16.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి

1) గుప్త యుగానికి చరిత్ర ఆధారాలు

2) గుప్తుల రాజకీయ చరిత్ర, ముఖ్యంగా సముద్రగుప్త, రెండవ చంద్రగుప్తుల గురించి

3) గుప్త సామ్రాజ్య పతనానికి కారణాలు.

4) గుప్త పరిపాలన ముఖ్య లక్షణాలు

5) గుప్త యుగంలో సాంఘిక ఆర్థిక పరిస్థితులు

## 16.1 పరిచయం

భారతదేశ చరిత్రలో గుప్త యుగం ఒక ముఖ్యమయిన యుగం. ఆ కాలంలో భారతదేశంలో ఒక పెద్ద సామ్రాజ్యం ఏర్పడింది. గుప్తరాజులు గొప్ప సైనిక విజయాలు సాధించారు. వీరు గొప్ప పరిపాలకులు. నిర్మాతలు కూడా. ఈ పాఠంలో గుప్తరాజుల గురించి, వారి పరిపాలన, సాధించిన ఘన కార్యముల గురించి వివరించడం జరిగింది. వీరి కాలంలో సాంఘిక, ఆర్థిక పరిస్థితుల గురించి కూడా ఈ పాఠంలో వివరించడం జరిగింది.

## 16.2 ఆధారాలు

ఆధారాలలో ముఖ్యంగా, గుప్తులు వేయించిన శాసనాలు, సమకాలీన రాజుల శాసనాలు ముఖ్యమైనవి. ఇందులో, హరిసేనునిచే సంకలనం చేయబడిన సముద్రగుప్తుని అలహాబాదు ప్రశస్తి శాసనం ప్రధానమైంది. ఈ శాసనం వల్ల, సముద్రగుప్తుని విజయాలు, వాటి ద్వార ఉత్తర, దక్షిణ భారతదేశ రాజకీయ సంబంధమైన భౌగోళిక విషయాలు తెలుస్తున్నాయి. ఉదయగిరి వద్ద బయల్పడిన శాసనం వల్ల, చంద్రగుప్తుడు మాల్వాలో ఉండి, శకులపై దండయాత్రలు సాగించినాడని విశదమగుచున్నది. గుప్తుల కాలం నాటి సాహిత్యం కూడ ముఖ్యమైన ఆధారం. సముద్రగుప్తుని తర్వాత సంఘటనలను తెలిసకొనుటకు విశాఖదత్తుని 'దేవీ చంద్రగుప్తం' ముఖ్యమైంది. రామగుప్తుని శకులు చుట్టుముట్టినప్పుడు, ఆత్మరక్షణార్థం తన భార్యను శకరాజుకివ్వడానికంగీకరించినాడు. వీరుడు, అభిమానవంతుడు, రామగుప్తుని సోదరుడైన చంద్రగుప్తుడు, ధృవాదేవి వేషంలో వెళ్ళి, రామగుప్తుని చంపి, శకరాజును పారద్రోలి, గుప్తుల గౌరవాన్ని నిలిపినాడు. కాళిదాసుని రచనలలో ముఖ్యమైన 'రఘువంశం' 'కుమార సంభవం' మొదలయిన కావ్యాలు కూడ ముఖ్యమైన ఆధారాలు. ఇవి కాకుండా, విష్ణు, వాయు, మత్స్య పురాణాల వల్ల, వంశక్రమం, సంఘం, ఆర్థిక, మత పరిస్థితులు తెలుసుకోవచ్చు. ధర్మశాస్త్రాల వల్ల, ఆనాటి న్యాయం, న్యాయ సంస్థలను గూర్చి, తెలిసికొనవచ్చు. 'కాత్యాయనస్మృతి' ఈ కాలంలోని ముఖ్య గ్రంథం. వరాహమిహిరుని విజ్ఞాన సర్వస్వమైన 'బృహత్ సంహిత' వల్ల అనేక విషయాలు బోధపడుచున్నాయి. వైశాలి వద్ద దొరికిన మట్టి ముద్రలు, శ్రేణులు గూర్చి సమాచారాన్ని అందిస్తున్నాయి.

శాసనాలు, కళాఖండాలు, ఆలయాలు, మత పరిస్థితి గురించి సమాచారాన్నిచ్చుచున్నాయి. సాంచి, సారనాథ్, నలందాలలోని శాసనాలు, బౌద్ధమత పరిస్థితిని వర్ణించుచున్నాయి. గుప్తుల శాసనాలు, ముఖ్యంగా,



BRAOU

మాండసర్, ఉదయగిరి శాసనాలు, వైష్ణవ మతాన్ని గురించి, గుప్తుల నాణేలు, వారి మత వ్యవహారాలు, ఆర్థిక వ్యవస్థ గురించి, ముఖ్య సమాచారాన్నిస్తున్నాయి. రెండవ చంద్రగుప్తుని కాలంలో, గుప్తుల సామ్రాజ్యాన్ని దర్శించిన చైనా యాత్రికుడు ఫాహియాన్, తన గ్రంథమైన 'ఫాహియాన్ యాత్ర' లేక 'రికార్డ్ ఆఫ్ బుద్ధిష్ట్ కింగ్‌డమ్స్'లో ప్రజాజీవితాన్ని గురించి క్లుప్తంగా వివరించాడు.

### 16.3.1 రాజకీయ చరిత్ర

శతాబ్దాల తరబడి విదేశీ పాలనానంతరం, ఉత్తర భారతావనిలో గుప్తులుద్భవించి, క్రీ.శ. 319లో చిన్న రాజ్యాన్ని స్థాపించారు. గుప్తుల పుట్టుక, జన్మస్థలం గురించి తెలియచెప్పే ఖచ్చితమైన ఆధారాలు దొరుకుటలేదు. వారు మగధ ప్రాంతంలో సంపన్న భూస్వాములుగా యుండి, తర్వాత రాజ్యాధికారం చేపట్టి ఉండవచ్చు. గుప్తుల శాసనాలలో, 'మహారాజ' శ్రీగుప్తుని నుండి వంశానుక్రమణిక పేర్కొనబడింది. ఇతని కుమారుడు, అనంతర సింహాసనాధీశుడైన ఘటోత్కచుని గూర్చి ఎక్కువ వివరాలు తెలియడం లేదు. వీరిద్దరు 'మహారాజ' అనే బిరుదం ధరించుటచే, వారి యొక్క సామంత ప్రతిపత్తిని చాటుచున్నది.

### 16.3.2 మొదటి చంద్రగుప్తుడు

ఘటోత్కచుని కుమారుడైన మొదటి చంద్రగుప్తుడు 'మహారాజాధి రాజ' బిరుదాంకితుడగుట వలన, మొదటి స్వతంత్ర రాజుగా గుర్తింపబడ్డాడు. వివాహాది సంబంధాల ద్వారా, తన స్థానాన్ని సుస్థిరంచేసుకొన్నాడు. లిచ్ఛవీ రాకుమార్తె కుమారదేవిని పెళ్ళాడి, వారి సహాయంవల్ల, గుప్తరాజ్యోన్నతికి సోపానంవేసినాడు. చంద్రగుప్తుడు గంగా నదీ తీర ప్రాంతాలను, ప్రయాగ వరకు జయించాడు. కాని, వైశాలి మాత్రం స్వతంత్రంగానే వుంది. మొదటి చంద్రగుప్తుడు క్రీ.శ. 319లో కొత్త శకాన్ని ప్రారంభించాడు.

### 16.3.5 సముద్ర గుప్తుడు

మొదటి చంద్రగుప్తుని తర్వాత సింహాసనమునకై జరిగినటువంటి పెనుగులాటలో సముద్ర గుప్తుడు తన కన్న పెద్ద వాడైన 'కచ' అనువాణ్ణి ఓడించి, క్రీ.శ. 335లో సింహాసనమునధిష్ఠించినాడు. సముద్రగుప్తుని సేనాని అయిన హరిసేనునిచే సంకలనం చేయబడిన 'అలహాబాదు ప్రశస్తి శాసనం' సముద్రగుప్తుని సైనిక విజయాలను, సమకాలీన రాజకీయ పరిస్థితులను గురించి తెలియజేస్తున్నది. సముద్రగుప్తుడు అనేక దండయాత్రలను జరిపి, తన సామ్రాజ్యాన్ని విశాలపరిచాడు. ఈ దండయాత్రలలో అహిచ్ఛత్ర రాజు అచ్యుతనాగ, పద్మావతిని పాలించే నాగసేనుడు (నేటి మధ్యప్రదేశ్‌లోని పదమ్‌పావా ప్రాంతం, మథుర నేలుచున్న గణపతినాగులనోడించాడు. ఇంకా, బులంద్‌షహర్ నేలుచున్న కోటా వంశం వారిని జయించాడు. ఈ దిగ్విజయం వల్ల, సముద్ర గుప్తుడు తన సామ్రాజ్యాన్ని విస్తరించి, ఉత్తర భారతదేశంలో గుప్తుల స్థానాన్ని సుస్థిరం చేశాడు.

'అలహాబాద్ ప్రశస్తి'లో, సముద్రగుప్తుని దక్షిణభారతదేశ దండయాత్రలను గురించి వివరాలున్నాయి. ఈ క్రింది పట్టికలో సముద్రగుప్తుడు ఓడించిన రాజ్యాలు, రాజుల వివరాలివ్వబడ్డాయి.

| రాజు | రాజ్యం | ప్రాంతం |
|---|---|---|
| మహేంద్ర | కోసల | మధ్యప్రదేశ్ తూర్పు, దక్షిణ భాగాలు |
| వ్యాఘ్రరాజు | మహాకాంతార | సంబల్‌పూర్ రాజధానిగా నుండిన గోండ్వానా ప్రాంతం |
| మంతరాజు | కౌరాల | కులూట (నేటి చాందా జిల్లా) |
| మహేంద్ర | పిష్టపురం | తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురం |
| స్వామిదత్త | కొత్తూర | విశాఖపట్టణం జిల్లాలోని కొండల దిగువనున్న ప్రాంతం |
| దమన | ఎరండపల్లి | శ్రీకాకుళం జిల్లాలోని ఆముదాలవలస |

BRAOU

| | | |
|---|---|---|
| విష్ణుగోపుడు | కంచి | కంచి |
| నీలరాజు | అవముక్త | గోదావరి నది ఒడ్డునున్న వేంగి సమీపంలో |
| హస్తివర్మ | వేంగి | వేంగి |
| ఉగ్రసేనుడు | పాలక | పలక్కడ లేక పులికాట్, నెల్లూరు జిల్లాలో |
| ధనుంజయుడు | కుశస్థల | కులట్టూరు, ఉత్తర ఆర్కాట్ జిల్లాలో |

ఈ ప్రశస్తి, సముద్రగుప్తుడు దక్షిణ భారతదేశరాజులను జయించి బంధించినాడని, కాని, తన సార్వభౌమాధికారమునంగీకరించిన వీరందరిని విముక్తులను చేసి, తిరిగి వారి రాజ్యాలకు అధినేతలుగా చేసినాడని తెల్పుతూంది. ఈ దక్షిణభారతదేశ విజయం శాశ్వత రాజ్య విస్తరణకు దారి తీయలేదు. పరిపాలకులు సముద్రగుప్తునికి కేవలం కప్పం చెల్లించేడివారు.

దక్షిణ భారతదేశ దిగ్విజయ యాత్ర ముగిసిన వెంటనే, సముద్రగుప్తుడు ఉత్తరభారతదేశంలో మతిల, నాగదత్త, చంద్రవర్మ, గణపతినాగ, నాగసేన, అచ్యుత, నంది, బలవర్మ మొదలైన రాజులు, వాకాటక రాజైనరుద్రదేవుని (రుద్రసేన) నాయకత్వంలో కూటమిగా ఏర్పడగా, వారితో తలపడ్డాడు. వీరిని సముద్రగుప్తుడు కౌసాంబివద్ద ఓడించాడు. ఈ విజయం ఆర్యావర్తం మీద, సముద్రగుప్తునికి ఆధిపత్యాన్నిచ్చింది.

సముద్రగుప్తుడా తర్వాత, తన దృష్టిని ఆటవిక రాజ్యాలవైపు మరల్చాడు. ఇతడు సమతత (త్రామలిప్తికి తూర్పు), దావక (అస్సాంలోని ఇప్పటి దవోక్), కామరూప (గౌహతి ప్రాంతం), నేపాల్, కర్త్రిపురం (గర్వాల్, రోహిల్ ఖండ్ అను హిమాలయ ప్రాంతాలు)ల పరిపాలకులను, సామంతులుగా చేసుకొన్నాడు. రాజ్యానికి దక్షిణ, నైరుతి సరిహద్దులలోనున్న గణరాజ్యాలైన అర్జునాయనులు (భరత్‌పూర్, అల్వార్ ప్రాంతం), యౌధేయులు (తూర్పు పంజాబ్), మద్రకులు (రావి,చీనాబ్ నదుల మధ్య ప్రాంతం), మాళ్వులు ( మాళ్వా), అభీరులు (పశ్చిమ రాజస్థాన్), ప్రార్జునులు (మధ్యప్రదేశ్‌లోని నర్సిపూర్ జిల్లా), సనకానికులు (తూర్పు మాల్వా), కాకలు (సాంచీప్రాంతం), ఖరపరికలు (మధ్య భారతం) కూడ, సముద్రగుప్తునికి లోబడ్డారు.

సముద్రగుప్తుని దిగ్విజయాలను గాంచిన అనేక విదేశీ పరిపాలకులు, సముద్రగుప్తునితో మైత్రిని ఆకాంక్షించి, కానుకలు సమర్పించారు. అందు- 'దైవపుత్ర' 'షాహిషాహన్‌షాహి', కాబూల్ లోయలోని కుషాన్ పాలకుడు-పశ్చిమ భారత్‌లోని శకులు, సింహళరాజు ముఖ్యులు. కాని, వీరు సముద్రగుప్తునికి లోబడ లేదు. సింహళ రాజైన మేఘవర్ణుడు బుద్ధగయలో బౌద్ధ విహారం నిర్మించుటకు సముద్రగుప్తుని అంగీకారం కోరినాడని, చైనా ఆధారం వల్ల తెలియుచున్నది.

సముద్రగుప్తుడు ఈ అద్వితీయమైన విజయాల సూచకంగా, 'అశ్వమేధయాగం' కావించి, సామ్రాజ్య స్థాపన చేశాడు. 'అశ్వమేధయాగ పరాక్రమ' అని లిఖించియున్న బంగారు నాణేలను జారీ చేశాడు.

అలహాబాదు ప్రశస్తి ప్రకారం, సముద్రగుప్తుడు సునిశితమైన మేధాప్రజ్ఞ కలవాడు. 'కవిరాజ' బిరుదాంకితుడు. వీణవాయించే ప్రతిమగల బంగారు నాణేలు, ఇతని సంగీత అభిమాన, అభినివేశాలను చాటుచున్నాయి. గొప్ప కవిగా, సంగీత విద్వాంసుడుగా, సాహిత్య పోషకుడుగా, అనన్య చక్రవర్తిగా సముద్రగుప్తుడు పేరొందినాడు. ఇతడితర మతాల ఎడ, ఉదార భావాన్ని చూపాడు. ప్రఖ్యాత బౌద్ధ విద్వాంసుడైన వసుబంధుడు ఇతని ఆదరణపొందాడు.


సముద్రగుప్తుని తర్వాత, అతని జ్యేష్ఠ పుత్రుడైన రామగుప్తుడు సింహాసనమధిష్టించాడు. దుర్బలుడైన ఇతడు, శకుల చేతిలో ఓడి, తన భార్య ధ్రువాదేవిని వారి వశం చేయుటకంగీకరించాడు. ఈ అవమానాన్ని సహించక, అతని సోదరుడైన చంద్రగుప్తుడు రామగుప్తుని హత్యగావించి శకులను పారద్రోలి ధ్రువాదేవిని రక్షించాడు.

### 16.3.4 రెండవ చంద్రగుప్తుడు

రెండవ చంద్రగుప్తుడు (క్రీ.శ. 376-415) నలుబది సంవత్సరాలు రాజ్యపాలన చేసి, విక్రమాదిత్యుడిగా పేరుగాంచాడు. శకుల బారినుండి రాజ్యాన్ని, ధ్రువాదేవిని కాపాడిన ఉదంతంతో, వీరునిగా కీర్తిని పొందాడు. ఈ వృత్తాంతమంతా, విశాఖదత్తుడు 'దేవీ చంద్రగుప్త'మను రమణీయ కావ్యంగా మలచాడు. చంద్రగుప్తుడు శకులనోడించి,



BRAOU



గుప్త సామ్రాజ్యము
సముద్రగుప్తుని సామ్రాజ్యము
రెండవ చంద్రగుప్తుడు జయించిన రాజ్యము
సముద్రగుప్తుని దక్షిణ దిగ్విజయ యాత్ర
దైవపుత్ర షాహిలు
మాళవులు
శకులు
గుజరాతు
ఆటవిక రాజ్యములు
కామరూప
దేవక
సమతట
ఎరండపల్లి
దేవరాష్ట్రము
కొత్తూర
అవముక్త
పల్లవులు
పాలక్క
పాండ్యులు

పశ్చిమ భారతాన్ని తన రాజ్యంలో కలుపుకున్నాడు. ఈయన నాగవంశానికి చెందిన 'కుబేరనాగ'ను పెళ్ళాడినాడు. వీరిద్దరికి జన్మించిన ప్రభావతిగుప్తను వాకాటక రాజైన రెండవ రుద్రసేనునికిచ్చి వివాహం జరిపించాడు. ఈమె తన భర్త మరణం తర్వాత, రాజ్య నిర్వాహకురాలిగా పరిపాలించింది. దీనివల్ల, వాకాటక రాజ్యం, గుప్త సామ్రాజ్యంలో అంతర్భాగమైంది. ఈతని పాలన, కళలు, సాహిత్యానికి అతడొసంగిన ఆదరణ కారణంగా, విశేష ఖ్యాతినొందింది. ప్రఖ్యాతకవి, నాటకకర్తయిన కాళిదాసు, ఈతని ఆస్థాన సభ్యుడిగా ఉండినాడు. చంద్రగుప్తుని కాలంలోనే, ఫాహియాన్ అను చైనా బౌద్ధ యాత్రికుడు, భారతదేశాన్ని సందర్శించాడు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1) సముద్రగుప్తుని గురించి రాయండి

2) రెండవ చంద్రగుప్తుని గురించి రాయండి

### 16.3.5 కుమారగుప్తుడు, స్కందగుప్తుడు

కుమారగుప్తుని (క్రీ.శ. 415-455) కాలంలో, మధ్య ఆసియాకు చెందిన హూణులు, బాక్ట్రియాను వశపర్చుకొన్న తర్వాత, హిందూకుష్ పర్వతాలు దాటి, భారతదేశంపై దాడి చేసే ప్రమాదమెదురైంది. కాని, కుమారగుప్తుని పాలనా కాలం మాత్రం, ప్రశాంతంగా సాగింది. స్కందగుప్తుని కాలంలో (క్రీ.శ.455-467), హూణులదాడి త్రిప్పి కొట్టబడింది. సామంతులు స్వతంత్రులగుట ప్రారంభించారు. తక్కువలోహ విలువ కలిగిన నాణేల ద్వారా వ్యక్తమైన సామ్రాజ్య ఆర్థిక క్షీణత, దాని యొక్క బలహీనతను బట్టబయలు చేసింది. స్కందగుప్తుని గురించి మనకు సమాచారం లభిస్తున్న తుది సంవత్సరం క్రీ.శ. 467.

### 16.3.6 స్కందగుప్తుని వారసులు, గుప్త సామ్రాజ్య పతనం

స్కందగుప్తుని తర్వాత, పురుగుప్తుడు కొద్ది కాలం పరిపాలించాడు. పురుగుప్తుని తర్వాత, అతని కుమారులు పాలించినా, గుప్తులలో సింహాసనానికై పోటీ జరిగినట్లు తెలుస్తుంది. క్రీ.శ. 474 ప్రాంతంలో, రెండవ కుమారగుప్తుడు పాలించాడు. ఈ విధంగా, స్కందగుప్తుడు, బుధగుప్తుల మధ్యకాలంలో, మొదటి కుమారగుప్తుని కుమారునకు స్కందగుప్తుని కుమారునకు మధ్య పోరాటం జరిగింది.

పురుగుప్తుని కుమారుడైన బుధగుప్తుడు క్రీ.శ. 477లో సింహాసనమధిష్ఠించి, క్రీ.శ. 500ల ప్రాంతంలో మరణించాడు. సామంతులైన జయనాథుడు, మహారాజ లక్ష్మణుడు, ఇతరులు, చక్రవర్తి అధికారానికి విధేయత కనబర్చలేదు. వాకాటకులు నరేంద్రసేన నాయకత్వంలో, గుప్తసామ్రాజ్య దక్షిణప్రాంతాలను ఆక్రమించారు. హూణుల ప్రమాదం కూడ, ఈ యుగంలో గణనీయ విషయంగా ఉండింది. ఇవి అన్నియు, గుప్త సామ్రాజ్యం అనేక చిన్న అర్ధ స్వతంత్ర రాజ్యాలుగా చీలిపోవడానికి దారితీశాయి. బుధగుప్తుని మరణం తర్వాత, గుప్తవంశంలో చీలికేర్పడి, రాజుల క్రమావళిలో ఇదమిద్ధత లోపించింది. హూణులు తోరమానుని నాయకత్వంలో, పంజాబ్,

పశ్చిమభారత దేశంలో ఎరాన్ వరకు, చాలా భాగాలను జయించారు. నరసింహగుప్తుడు, కుమారగుప్తుడు, విష్ణుగుప్తుడు, మనకు తెలిసిన గుప్తరాజులలో ఆఖరివారు. వీరి అధికారం నామమాత్రంగా ఉండింది.

## 16.4 పరిపాలన

గుప్తుల కాలంలో రాజే సర్వాధికారి. రాజపదవి వంశపారంపర్యంగా ఉండేది. గుప్తులు వైభవోపేతమైన 'మహారాజాధిరాజ,' 'పరమభట్టారక' అను బిరుదులు ధరించారు. భిన్నహోదాలు కలిగిన అనేకమంది సామంతులుండేవారు. ముఖ్యులైన వల్లభిని పాలించే మైత్రకులు, కనోజ్‌ను పాలించే మౌఖరీలు, స్థానేశ్వరాన్ని పాలించే వర్ధనులు, మగధను పాలించే చివరి గుప్తులు, బెంగాల్‌ను పాలించే చంద్రవంశం వారు, బలహీన రాజులు సింహాసనానికి వచ్చుటతో స్వతంత్రత ప్రకటించుకొని, సామ్రాజ్య క్షీణతకు కారకులైనారు. గుప్తులు పెద్ద సైన్యాన్ని పోషించక, చాలా వరకు సామంతులపై ఆధారపడేవారు కావున వీరు సమయాన్ని కనిపెట్టి స్వతంత్రులు కావడానికి అవకాశమేర్పడింది.

రాజు సర్వాధికారైనా, అయనకు సలహాలిచ్చుటకు మంత్రి పరిషత్తు ఉంది. మంత్రుల పదవులు చాలావరకు వంశపారంపర్యంగా ఉండేవి. మంత్రిమండలి సభ్యులు 'కుమార మాత్యులు' అనగా, అమాత్యుల కుమారులుగాని, యువరాజులుగాని లేక మంత్రులనుండిగాని నియమించబడేవారు. 'మంత్రి,' 'సేనాపతి,' 'మహాదండనాయక,' 'సంధివిగ్రహ' మొదలగు అధికారుల పేర్లు, శాసనాలవల్ల తెలుస్తున్నాయి. మంత్రులు కాకుండా 'వినయస్థితి స్థాపకుడు' (క్రమబద్ధతా స్థాపకుడు) (Censor) 'మహాప్రతీహారి' (Chamberlain) 'భటాశ్వపతి' (అశ్వదళ నాయకుడు), 'రణభండాగారిక' (సైనిక భాండాగారాధిపతి) మొదలగు అధికారులు ఉండేవారు.

సామ్రాజ్యం అనేక 'భుక్తులు' లేక రాష్ట్రాలుగా విభజింపబడి, ఇవి 'ఉపరిక,' 'మహారాజ' లేదా 'గోప' అనబడు అధిపతుల క్రింద ఉండేవి. తర్వాత విభాగం 'విషయ'గాను, 'విషయపతి' అధికారిగాను ఏర్పాటైంది. తరచుగా ఈ పదవిని 'నగరశ్రేష్ఠి' (పట్టణశ్రేణి అధిపతి), 'సార్థవాహుడు' (వర్తక సంఘాధ్యక్షుడు), 'ప్రథమ కులికుడు' (కార్మిక శ్రేణియొక్క అధ్యక్షుడు), 'ప్రథమకాయస్తుడు' (లేఖకుల పెద్ద), 'పుస్తపాలుడు' (పత్రసంరక్షకుడు) మొదలగువారు నిర్వహించారు. ప్రతి 'విషయ' గ్రామాలుగా విభజింపబడింది. గ్రామపరిపాలనలో 'గ్రామాధ్యక్షు'నికి 'గ్రామవృద్ధులు' లేక పెద్దలతో కూడిన 'పంచమండల సభ' సహాయపడేది.

## 16.5 ఆర్థిక పరిస్థితులు

ప్రభుత్వంచేత వ్యవసాయం ప్రోత్సహించబడింది. వ్యక్తుల కృషి కారణంగా విశాలభూభాగాలు సాగు క్రిందికి తీసికొని రాబడినాయి. సాగు విధానం గురించి, 'బృహత్ సంహిత' రెండు ముఖ్య పంటలను పేర్కొన్నది. వ్యవసాయ భూములకు నీరందించుటకు, పారశీక నీటి చక్రం వాడుకలో ఉండింది. బియ్యం, గోధుమలు పండించబడేవి. పంచదార, చెఱకు, పండ్లు, ఇతర పంటలు పండించబడినాయి. గుప్తుల కాలంలో భూదానాలు బ్రాహ్మణులకు, దేవాలయాలకు పన్నులు లేకుండా ఎక్కువగా ఇవ్వటం, ఉద్యోగులకు పాలనా హక్కులతో గ్రామాలు దానమియ్యడం, కేంద్ర ప్రభుత్వాధికారాన్ని బలహీనపరచాయి. ఇది రైతులను పీడించే అధిక పన్నులకు గురిచేయటమే కాకుండా, భూస్వామ్య వ్యవస్థాభివృద్ధికి దారి తీసింది. భూములను ఉద్యోగస్తులకు, బ్రాహ్మణులకు లేక దేవాలయాలకు దానంగా ఇచ్చినా రైతులు మాత్రం, తాము సేద్యంచేసే భూములనంటిపెట్టుకొని ఉండేవారు. భూగ్రహీత తన ఇష్టం వచ్చిన కౌలుదార్లకు భూమిని కౌలుకిచ్చే హక్కును పొంది ఉండడంచేత రైతుల పరిస్థితి భద్రతలేనిదిగా ఉండింది. నిర్బంధ చాకిరిని, అన్ని వర్గాల ప్రజలపై అమలు జరిపారు. ఇంతేగాక గ్రామంలోని ప్రజలునిర్బంధంగా, సైనికులకు, ప్రభుత్వోద్యోగులకు అవసరమైన సరుకులను రవాణాకు తమ పశువులను ఇవ్వవలసి వచ్చేది. ఈ విధంగా భూస్వాములు, ప్రభుత్వోద్యోగులు, గ్రామీణ వనరులను సాధ్యమైనంత ఎక్కువ మేరకు దోచుకొన్నారు; పన్ను విధింపు కూడా దుర్భరంగా ఉండింది.

### 16.5.1 భూదానాలు

భూదానాలలో పెరుగుదల, సాగు క్రిందికి అధిక భూములను తీసుకరావటాన్ని సూచిస్తుంది. గోధుమ పంట పశ్చిమ ప్రాంతంలో, బియ్యం పంట మగధ తూర్పు భాగాలలో పండించబడేవి. చెరువులు, బావులు, కాల్వలనుండి నీరుతోడడానికి, నీటి చక్రాలు వాడబడినాయి.



BRAOU

### 16.5.2 వ్యాపారం - శ్రేణులు

కుషాణులు, శాలివాహనుల కాలంలో వృద్ధిపొందిన వర్తకం, తద్వారా ఏర్పడిన శ్రేణులు, వాటి ప్రాముఖ్యత, గుప్తుల కాలంలో తగ్గింది. భారతదేశం, రోమ్ దేశాల మధ్య వర్తకం, ముందు యుగంలో ముఖ్యంగా సిల్క్, సుగంధ ద్రవ్యాలపై ఆధారపడి ఉండేది. క్రీ.శ. 6వ శతాబ్ది మధ్యభాగం నాటికి 'బైజాంటైన్' సామ్రాజ్యంలో సిల్కు ఉత్పత్తి తగ్గుట వలన, మధ్య ఆసియాద్వారా భూమార్గాలు, భారతదేశం నుండి సముద్ర మార్గాన్ని విరివిగా వాడుటవలన, భారత్-రోమన్ వర్తకంలో సిల్క్, మస్లిన్ వస్తువుల ఎగుమతి తగ్గిపోయింది. గంగ, యమున, నర్మద నదులమీద వ్యాపార నిమిత్తమై నౌకాయానమభివృద్ధి చెందసాగింది. ఆగ్నేయాసియా దేశాలలో గంగానదీలోయ ప్రాంత వ్యాపారం, బెంగాల్‌లో ఉన్న 'తామ్రలిప్తి' ఓడరేవుల ద్వారా సాగింది. లోహపరిశ్రమ బాగా వృద్ధి చెందింది. కంచును విరివిగా వాడేవారు. విదేశీ వర్తకం తగ్గిపోవటంవల్ల, గంగాలోయ ప్రాంతంలోని అనేక పట్టణాలు ఎక్కువ దెబ్బతిన్నాయి. వైశాలి, పాటలీపుత్రం, సోనేపూర్, సోహగ్‌పూర్ మొదలగు పట్టణాలప్పటికే పతనదశను పొందాయి. అయినప్పటికీ భాగ్యవంతమైన పట్టణాలుండినాయి. చేతిపనివారు, వర్తకుల వృత్తి సంఘాలు, పట్టణ కేంద్రాలలో ముఖ్యపాత్ర వహించాయి. పరిశ్రమలలో పాల్గొనే 'కులికు'లనేవారు 'నిగమ' అనే వ్యవస్థగా ఏర్పడ్డారు. వ్యాపారస్థులైన 'శ్రేష్ఠి'లకు వారి 'నిగమ' ఎగుమతి, దిగుమతులలో నిమగ్నులైన 'సార్థవాహ' వ్యాపారస్తులకు కూడా వాళ్ల 'నిగమ' ఉండినాయి. వైశాలి ముద్రలు 'శ్రేష్ఠి' 'సార్థవాహ,' 'కులిక,' 'నిగమ' అనే కూటములున్నట్లు తెలుపుతున్నాయి. అయితే, ఈ గొప్పశ్రేణి వైశాలిలో లేదు. ఈ ముద్రలు వైశాలిలోగాక బయట దొరికాయి.

### 16.5.3 నాణేలు

ఈ శ్రేణులే గాకుండా ఈ యుగంలో సంపదతో కూడిన బౌద్ధ సంఘం కూడా వాణిజ్య కార్యక్రమాలలో పాల్గొనేది. ఇది వర్తకులకు వడ్డీపై ఋణాలిచ్చేది. ఈ యుగంలో అప్పుపై వడ్డీ సంవత్సరానికి ఇరువది శాతం ఉండెడిది. గుప్తులు అధిక సంఖ్యలో బంగారు నాణేలు చెలామణి చేసినా రాగి, వెండినాణేలే రోజువారీ మారకంగా (Exchange) వాడేవారు. గుప్తులకాలంనాటి బంగారు నాణేలకు 'రూపక' అని పేరు. వెండి నాణేలు ఎక్కువగా సామ్రాజ్య పశ్చిమ ప్రాంతంలో, బంగారు నాణేలు తూర్పుభాగాలలో బయల్పడినాయి. రాగినాణేల సంఖ్య తక్కువ. రాగి నాణేలు తక్కువగా ఉన్నాయంటే, తక్కువ శ్రేణి ఉద్యోగస్తులను ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వం తీసికోలేదన్నట్లుగా తెలుస్తున్నదని ఆర్.ఎస్.శర్మ అభిప్రాయపడ్డాడు. ఒక బంగారు నాణెం విలువ 15 వెండి నాణేలు. ఫాహియాన్ ప్రకారం 'కౌరీలు' (గవ్వలు) కూడా మారకపు ద్రవ్యం (Medium of Exchange)గా వాడబడేవి.

### 16.5.4 జీవన పరిమాణం

ప్రజల జీవన ప్రమాణమున్నతంగా ఉండేదని, సమకాలీన సాహిత్యం వలన తెలుస్తూంది. త్రవ్వకాలలో దొరికిన గుప్తుల కాలంనాటి తామ్ర, అయోవస్తువులు, మృణ్మయ పాత్రలు (Pottery), నగలు, మేలైన దుస్తులు ఈ అంశాన్ని బలపరుచుచున్నాయి. బహుశా ఇవి పట్టణ కేంద్రాలలో నివసించే ఉన్నత వర్గాల వారికి పరిమితమై ఉండవచ్చు. జీవన ప్రమాణంలో గొప్ప వ్యత్యాసముండింది. అయినప్పటికీ గ్రామీణులు సాధారణంగా సంపదను కల్గివున్నారని విదేశీ యాత్రికుల రచనలు సూచిస్తున్నాయి.

## 16.6 సాంఘిక పరిస్థితులు

### 16.6.1 కులవ్యవస్థ

సాంప్రదాయక సాంఘిక వ్యవస్థ, బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులతో కూడి పరుసంగా లేకున్నప్పటికీ సాంఘిక జీవితంలో వర్ణభేదం పొడసూప దొడంగింది. సాంప్రదాయిక సాంఘిక వ్యవస్థలో లీనమైన భారతీయ సమాజంలోని విదేశీ శక్తులు, బ్రాహ్మణీయ ధర్మశాస్త్ర రచనలు, పురాణ వాఙ్మయంలో స్పష్టమైన మార్పును కలిగించినాయి. శకులు, యవనులు మొదలైన వారిని 'మ్లేచ్ఛులు'గా పేర్కొంటున్నది. హూణులు, శకులు మొదలైన పాలకవర్గం వారిని క్షత్రియులుగా స్వీకరించినా వీరు అంతస్థు తగ్గిన క్షత్రియులుగానే పరిగణింపబడ్డారు. ఆ తర్వాత కాలంలో ఈ హూణులు, ఘూర్జరులు, రాజపుత్రులుగా చెలామణి అయినారు. ఈ

కాలంలోనే శూద్రులు, అంటరాని కులాలవారు ఎక్కువైనట్లు తెలుస్తుంది. ఇది ఎక్కువగా అటవిక తెగల విలీనం, క్రొత్త భూముల సాగువలన వ్యవసాయ విస్తరణ, కారణంగా జరిగింది.

కులాలు, వృత్తుల మధ్య సంబంధం పాటించబడినప్పటికీ ధర్మశాస్త్రాల నిబంధనల ప్రకారం కఠిన నిబంధనలు ఏర్పడలేదు. వృత్తిపనివారల సంఘాలు, తమ కులానికి చెందని వృత్తుల ననుసరించేవారు. పశ్చిమ భారతంలోని సిల్క్ నేత పనివారు, ఇదే భాగంలోని మరొక ప్రాంతానికి వలసపోయి, విలుకాండ్రుగా, సైనికులుగా, కవులుగా, విద్యాంసులుగా వృత్తులను చేపట్టారు. వారు మొదటికంటే ఎక్కువ హోదాను పొందినట్లుగా, ఇది తెలుపుతుంది. క్రొత్త భూముల పర్యవేక్షణ (Management), ఎక్కువ హోదాను కోరే 'కాయస్థు' (లేఖకులు)లను, నూతన కులావిర్భావానికి దారితీసింది.

### 16.6.2 బ్రాహ్మణుల అంతస్తు

ఈ కాలంలో బ్రాహ్మణ మతం, గుప్తరాజుల ఆదరణతో, సరికొత్త హైందవమతంగా రూపొంది విజృంభించుటతో బ్రాహ్మణులకు ఆచార, కర్మకాండలలో ప్రాధాన్యం హెచ్చింది. 'ద్విజ' అనుపదం హెచ్చుగా వాడబడింది. ఈ యుగంలో క్రోడీకరించబడిన శాస్త్రాలలో బ్రాహ్మణుల పవిత్రతను నొక్కి చెపుతూ, తక్కువ కులాల వారి అపవిత్రతను సూచించడమైంది. బ్రాహ్మణులు లేక 'ద్విజు'లకు 'చండాలురు' (Out castes) ఎదురుపడితే దోషమని, ఆ దోషనివారణకు ప్రత్యేక కర్మలను చేసేవారని పాహియాన్ పేర్కొన్నాడు. ఈ తారతమ్యాలు, ఇతర రంగాలకు కూడా ప్రాకినాయి. శూద్రుల నుండి వంటకాలను బ్రాహ్మణులు స్వీకరించకూడదు. ఇటువంటి వర్ణవ్యవస్థ కొనసాగుటకు అనేక పక్షపాత సూత్రాలు, చట్టాలలో ప్రవేశపెట్టబడినాయి. ఆస్తి వారసత్వంలో అగ్రవర్ణానికి చెందిన తండ్రియొక్క శూద్ర కుమారునికి, అతి తక్కువ వాటా కేటాయించబడేది. శూద్ర స్త్రీకి 'ద్విజు'ని ద్వారా కల్గిన సంతానానికైతే ఆస్తిలో ఎట్టి హక్కు లేకుండా చేయబడింది. ఇదే విధంగా శూద్రులు 'చండాలుల'మధ్య సంబంధాలు కట్టుదిట్టం చేయబడ్డాయి. శూద్రుడు 'చండాల' స్త్రీని వివాహమాడితే అతడికి 'చండాలుని'హోదా మాత్రమే ఇవ్వబడేది.

### 16.6.3 కర్మ సిద్ధాంతం

ఇతిహాస, పురాణ వాఙ్మయం, సాంఘిక వ్యవస్థను కాపాడుటలో కర్మసిద్ధాంతానికి ప్రాధాన్యత నిచ్చింది. ప్రజలేకులానికి చెందినా, తమ తమ వృత్తులను, విధులను పాటించవలసినావశ్యకత, ఈ యుగపు వాఙ్మయంలో నొక్కిచెప్పబడింది.

### 16.6.4 కుటుంబం

స్త్రీకి తక్కువ హోదానిచ్చి నాటి చట్టం పైతృక సమాజ వ్యవస్థను పటిష్టం చేసింది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, ఆనాటి సమాజ ముఖ్య లక్షణం. పూర్వీకులనుండి సంక్రమించిన ఆస్తిలో తండ్రికి, అతని కుమారులకు, వారసత్వ చట్టాల ప్రకారం, సమాన హక్కు ఉండేది. తండ్రి సంపాదించిన ఆస్తిలో, పుత్రులకు సమాన హక్కులుండేవి.

### 16.6.5 సమాజంలో స్త్రీల పరిస్థితి

సంఘంలో స్త్రీల ప్రాధాన్యత తగ్గి, వారికి తక్కువ స్థానమివ్వబడింది. బాల్యవివాహాలు అనగా రజస్వల కాకముందే వివాహాలు ప్రోత్సహింపబడుట ఆచరణలో ఉండింది. క్రీ.శ. 510కి చెందిన ఎరన్ (Eran) శాసనం, సతీసహగమనాచారం గురించి ప్రస్తావించింది. స్త్రీలకు విద్య పరిమితంగా మాత్రమే ఒసంగబడేది. ముఖ్యంగా నగర, పట్టణ కేంద్రాల జీవితంలో నాట్యకత్తెలు సమాజంలో ఒక భాగంగా అంగీకరించబడ్డారు. 'దేవదాసి' వ్యవస్థ కూడా ఈ యుగంలో అమలులో ఉన్నట్లు తెలుస్తుంది. ఉజ్జయినిలోని మహాకాళి ఆలయంలో 'దేవదాసీ'లున్నట్లు, కాళిదాసు రచనల ద్వారా తెలుస్తుంది.

BRAOU

## 16.7 మతం

### 16.7.1 భాగవత మతం

గుప్తుల కాలంలో బౌద్ధమతం క్షీణదశకు చేరుకొని బ్రాహ్మణమతం అధిక్యత నొందింది. భక్తిమతం ప్రజాదరణను పొందింది. విగ్రహారాధన జరిగింది. 'పంచవీరులు' లేక 'ఐదుగురు వృష్ణి వీరుల' మతం ప్రాముఖ్యత తగ్గి 'భాగవత'మతం విస్తృత ప్రచారంలో ఉండింది. 'పంచవీర' లేక 'భాగవత' మతాలతో ముడిపడ్డ 'వ్యూహ,' 'అవతార' సిద్ధాంతాలు ప్రజాదరణ పొందాయి. విష్ణువు 'దశావతారముల' కధిక గౌరవం లభించింది. వీటిలోని 'వరాహ,' 'వామన' అవతారాలు గుప్తుల అభిమానాన్ని పొందాయి. కారణం విష్ణువు అనేక అవతారములు ఎత్తి అసురుల బారి నుండి ప్రపంచాన్ని కాపాడినట్లుగా తాము కూడా అలాంటి వారమని పోల్చుకొనుట కవకాశం కల్గింది. గుప్తుల కాలాంతానికి బుద్ధుడు కూడా విష్ణుమూర్తి 'దశావతారముల'లో ఒకడిగా భావింపబడినాడు. రామాయణేతిహాసమునకు ప్రజలనుండి మెప్పు లభించడమేగాక, దానిలోని ఘట్టాలు తరచుగా కళద్వారా చూపించబడేవి. ఈ విధంగా 'దశావతారముల' సిద్ధాంతం ప్రచారంచేసిన దేమనగా, ప్రతి అవతారంలో విష్ణువు ప్రాపంచిక కష్టాలనుండి భక్తులను కాపాడెనను భావం. 'మ్లేచ్ఛు'లను నాశనం కావించి 'ధర్మము'ను పునఃప్రతిష్ఠించుటకై విష్ణువు 'కలికి' అను అవతారంతో జన్మించి, పంచకళ్యాణి (గుఱ్ఱం)పై వచ్చునని, ప్రజలలో నమ్మకముండింది. ఈ కాలంలోని రాజులు భూమండలాన్ని ఎట్లా పాలించేవారో, అట్లానే విష్ణువు స్వర్గాన్ని పాలించునని, రాజు భూమండలంపై విష్ణువుయొక్క అంశమనే భావం ప్రబలింది. వైష్ణవ మతం గుప్తుల ఆదరణ పొందింది.

### 16.7.2 శైవమతం - పాశుపతులు

శైవమతం కూడా సమాన ప్రజాదరణ పొందింది. శైవమతభాగమైన 'పాశుపత'శాఖ, అనేక పూజాకేంద్రములాధిపత్యాన్ని కల్గివుండింది. క్రీ.శ. 380-81 నాటి మధుర శాసనంలో 'లకులీసపాశుపతు'లను గూర్చి ప్రస్తావన ఉంది. అయోధ్య బ్రాహ్మణులు శాఖానంబంధమైన క్రతువులు, మత సాహిత్యంలో నిష్ణాతులుగా పేరు వహించారని, ఉత్తర ప్రదేశ్‌లోని 'కరీమదండ' ప్రాంతంలో లభించిన ఒకటవ కుమారగుప్తుని శాసనంవల్ల తెలుస్తూంది. దుర్గ, స్కంద, గణేశుడు మొదలైన దేవతలకు కూడా మంచి ప్రజాదరణ ఉండేది. సూర్యారాధకులు అనేకమంది ఉండిరి. వీరి మతగురువులను 'మాఘులు' అని పిలిచేవారని, వీరు జన్మతః ఇరానీయులని తెలుస్తూంది.

### 16.7.3 బౌద్ధమతం

గుప్తుల కాలంలో బౌద్ధమతం రాజాదరణ ఎక్కువ పొందకున్నను, అది అభివృద్ధి చెందసాగింది. మహాయానం, దాని అనేక శాఖలతో వ్యాప్తిలో ఉన్నట్లు తెలియుచున్నది. భక్తి, బోధిసత్వ సిద్ధాంతం, విగ్రహారాధనకు ప్రాధాన్యతనిస్తున్న మహాయానం, ప్రజలకు సంబంధించినంతవరకు బ్రాహ్మణమతాన్ని పోలియుండింది. హీనయాన శాఖ కూడా వర్ధిల్లింది. మగధ ప్రాంతంలో హీనయానశాఖ నెలకొనియున్నట్లు, పాహియాన్ రచనలవల్ల తెలుస్తూంది. నలందా, సారనాథ్, మధుర, పాటలీపుత్రం, వల్లభి గమనించదగిన కేంద్రాలు.

నలందా బౌద్ధ అధ్యయన కేంద్రంగా క్రీ.శ.5వ శతాబ్దిలో ఆవిర్భవించింది. గుప్తయుగంలో వల్లభి వద్ద బౌద్ధ అధ్యయనానికి బౌద్ధమఠాలు ముఖ్య కేంద్రాలుగా నుండినాయి. ఏదిఏమైనప్పటికీ ఈ యుగంలో కాశ్మీర్, దాని బౌద్ధ కేంద్రాలకు పేరుగాంచి టిబెట్, చైనా మొదలగు దేశాలలో బౌద్ధమత వ్యాప్తికై ప్రముఖపాత్ర వహించింది. మహాయాన తత్వానికి చెందిన 'విజ్ఞానవాద' స్థాపకుడు, 'అభిధర్మకోశ' గ్రంథకర్తయిన వసుబంధుడు, సముద్రగుప్తుని కాలంలో వర్ధిల్లాడు.

### 16.7.4 జైనమతం

జైనమతం అభివృద్ధి చెందుటయేగాక దాని మత గ్రంథాలు క్రీ.శ. 453లో వల్లభివద్ద లిఖించినారు. మధుర, వల్లభి 'శ్వేతాంబర' శాఖకు కేంద్రాలైతే, పుండ్రవర్ధన 'దిగంబర' శాఖకు కేంద్రంగా ఉండింది.

B R A O U

### 16.7.5 షడ్దర్శనాలు

భారతతత్వశాస్త్ర ముఖ్య లక్షణమైన 'షడ్దర్శనాలు' గుప్తుల కాలంలో ఆవిర్భవించాయి. ఈ ఆరు శాఖలు ఏవనగా 'న్యాయ' (విశ్లేషణ), 'వైశేషిక' (వ్యక్తిగత లక్షణాలు), 'సాంఖ్య' (వివరణ), 'యోగ' (అంకితమగుట), 'మీమాంస,' 'వేదాంతాలు.

పురాణాలు ధర్మశాస్త్రాలు చిట్టచివరిగా వ్రాయబడుట, సాంఘిక చట్టాలను పవిత్రంగా చేయుటలో సహకరించింది. మానవుని నాలుగు జీవిత లక్ష్యాలు 'ధర్మ' (మతం, సాంఘిక చట్టాలు), 'అర్థ' (ఆర్థిక సామ్యత), 'కామ' (సుఖం), 'మోక్షం' (ఆత్మమోక్షం)లు.

'న్యాయం'లో జ్ఞానానికి ప్రత్యేక ప్రాముఖ్య మివ్వడమేగాక, తర్కం ముఖ్యపాత్రను వహించింది. 'వైశేషిక' ప్రకారం అనేక అణువుల నుండి ప్రపంచముద్భవించింది. ఆత్మ అణువుల నుండి వేరుచేయబడింది. కాబట్టి ఆత్మ, విషయ జగత్తులు కలవని తెలుస్తూంది. 'సాంఖ్య'లో, ప్రపంచంలో 25 మూల వస్తువులు ఉన్నాయని, ఆత్మ, పదార్థ, ద్వంద్వ ప్రకృతి, వ్యక్తం చేశారు. 'యోగ'లో, భౌతిక క్రమశిక్షణ ధ్యానానికి అవసరమని గుర్తించారు. శరీరం, ఇంద్రియాలపై అధీనముంటే అంతిమ జ్ఞానోదయానికి దారితీయగలదు. వేదాలు జ్ఞానానికి మూలాధారాలనియు, సర్వతత్వ చింతనకు పునాదులనియు, 'మీమాంస' గుర్తిస్తుంది. 'వేదాంత'మీ విధంగా అధిక్యతనొంది, అన్ని బ్రాహ్మణేతర వ్యవస్థలు తిరస్కరించబడినాయి. ఆత్మ శాశ్వతత్వం అని నొక్కి చెప్పబడింది. మరణం తర్వాత వ్యక్తి ఆత్మతో లీనమగుట, జీవిత లక్ష్యంగా ప్రకటించారు.

---

### II. మీ అవగాహన పరీక్షించుకోండి

---

1) గుప్త సామ్రాజ్యంలో ఆర్థిక పరిస్థితులు వర్ణింపుము.

2) గుప్త సామ్రాజ్యంలో సాంఘిక పరిస్థితులు వర్ణింపుము.

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

---

### 16.8 సంగ్రహంగా

---

1) మొదటి చంద్రగుప్తుడు, మొట్టమొదటి స్వతంత్ర గుప్తరాజు.

2) సముద్ర గుప్తుడు ఇంచుమించు ఉత్తర హిందూ స్థానాన్నంతా జయించి, దక్షిణ భారతంలోని అనేక రాజులను కూడా ఓడించాడు.

3) గుప్త రాజులలో అందరికంటే గొప్పరాజు రెండవ చంద్రగుప్తుడు.

4) క్రీ.శ. 5వ శతాబ్దంలో స్కందగుప్తుని తర్వాత గుప్త సామ్రాజ్యం క్షీణించింది.

5) గుప్తయుగంలో దేశం, ఆర్థిక సంపదతో తులతూగింది. ఆరోజుల్లో ప్రజల జీవన ప్రమాణం కూడా ఎక్కువగా ఉండింది.

BRAOU

6) బ్రాహ్మణులు, సమాజంలో అత్యున్నత స్థాయిలో ఉన్నారు. స్త్రీల పరిస్థితి దిగజారింది.

7) బ్రాహ్మణమతం ఉచ్ఛదశలో ఉండింది. బౌద్ధమతం క్షీణిస్తూ ఉండింది.

## 16.9 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

I i) అలహాబాద్ శాసనంలో సముద్ర గుప్తుని దండయాత్రలు వర్ణించబడినాయి. అచ్చిచత్ర రాజైన అచ్యుత నాగరాజును, మధుర రాజైన గణపతి నాగరాజును ఓడించి, ఉత్తర హిందూస్థానంలో సముద్ర గుప్తుడు తన ఆధిపత్యాన్ని పెంచుకున్నాడు. వాకాటక రాజైన రుద్రసేనుని ఆధిపత్యంలో ఉన్న రాజులందరినీ కూడా సముద్ర గుప్తుడు జయించినాడు. ఆ విజయం వల్ల అతనికి ఉత్తర హిందూ స్థానంలో ఆధిపత్యం ఏర్పడింది. అరణ్య రాజ్యాలైన సమతాత, దవక, కామరూపలను కూడా సముద్రగుప్తుడు జయించినాడు. ఉత్తర హిందూ స్థానంలోని గణరాజ్యాలన్నీ కూడా సముద్రగుప్తుని ఆధీనంలోకి వచ్చాయి. దక్షిణ దేశంలో కూడా, సముద్రగుప్తుడు అనేక రాజులను ఓడించి అక్కడ కూడా తన ఆధిపత్యాన్ని నెలకొల్పినాడు.

ii) గుప్త రాజులందరిలో రెండవ చంద్రగుప్తుడు చాలా గొప్పవాడు. అతనిని చంద్రగుప్త విక్రమాదిత్య అని కూడా అంటారు. అతను శకులను జయించి పశ్చిమ భారతాన్ని గుప్తరాజ్యంలో విలీనం చేశాడు. అతని కాలంలో వాకాటక రాజ్యం కూడా గుప్త సామ్రాజ్యంలో విలీనమైంది. చైనా యాత్రీకుడు, ఫాహియాన్ చంద్రగుప్తుని కాలంలో భారతదేశాన్ని సందర్శించాడు. చంద్రగుప్తుడు కళ, సాహిత్యాలను పోషించాడు. ప్రసిద్ధి చెందిన కాళిదాసు, చంద్రగుప్తుని ఆస్థానంలో ఉన్నాడని పండితులు చెబుతున్నారు.

II. i) సాగుకాని అనేక ప్రాంతాల్లోని భూములను ఈ కాలంలో సాగులోకి తీసుకరావడం జరిగింది. పన్నుల భారం అధికంగా ఉండింది. వ్యాపారం ఎక్కువైంది. ఆర్థిక వ్యవస్థలో శ్రేణులు ముఖ్యమైన పాత్రవహించాయి. సరుకుల కొనుగోలుకు నాణేలు ఉపయోగించేవారు. ప్రజల జీవన ప్రమాణం ఎక్కువగా ఉండేది.

ii) వర్ణ వ్యవస్థలో చాలా కఠిన నియమాలు ఏర్పడ్డాయి. కొంత మందిని అస్పృశ్యులుగా పరిగణించారు. బ్రాహ్మణులకు అత్యున్నత స్థానం ఉండింది. స్త్రీల పరిస్థితి దిగజారింది.

## 16.10 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సముద్ర గుప్తుని ఘనకార్యములను అంచనా వేయుము.
2. గుప్తుల పరిపాలనలో ఆర్థిక పరిస్థితులను వివరింపుము.
3. గుప్త కాలంలో సాంఘిక పరిస్థితులను వివరింపుము.
4. గుప్త కాలంలో మతం, వేదాంతం అభివృద్ధిలో జరిగిన ముఖ్య లక్షణాలను తెలుపుము.

**II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. గుప్తుల చరిత్ర అధ్యయనానికి, పునర్నిర్మాణానికి లభించే ఆధారాలను తెలుపుము.
2. రెండవ చంద్రగుప్తుని పాత్రను గురించి రాయండి.
3. గుప్తుల పరిపాలనా వ్యవస్థలోని ముఖ్య లక్షణాలను విశదీకరింపుము.
4. గుప్తరాజుల కాలములో ఉన్న భూదానాల తీరును గురించి వాటి ప్రభావమును గురించి రాయండి.
5. గుప్త సమాజంలోని వర్ణవ్యవస్థను వివరింపుము.
6. గుప్త పరిపాలనలో భాగవత మతం ఎట్లు అభివృద్ధి చెందింది.



BRAOU

7. గుప్తకాలంలో బౌద్ధమత పరిస్థితిని తెలుపుము.

8. గుప్త కాలంలోని వర్ణములను గురించి వివరింపుము.

## 16.11 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Gopal S.R. | : | *A History of the Imperial Guptas.* |
| 2. Jha D.N.: Ancient India | : | *An Introductory Outline.* |
| 3. Krishna Deva | : | *Tmeples of North India.* |
| 4. Majumdar R.C. (ed) | : | *The Age of Imperial Unity, Bharatiya Vidya Bhavan Series, VoL.II* |
| 5. Majumdar R.C. (ed) | : | *The Classical Age, Bharatiya Vidya Bhavan Series, Vol.III.* |
| 6. Majumdar R.C. (ed) | : | *A Comprehensive, History of India, Vol III, Parts I & II.* |
| 7. Majumdar R.C., H.C. | : | *Advanced History of India.* |
| 8. Mookerji R.K. | : | *The Gupta Empire.* |
| 9. Nilakanta Sastri K.A. (ed) | : | *Comprehensive History of India.* |
| 10. Nilakanta Sastri K.A. (ed) | : | *A History of South India from prehistoric times to the fall of Vijayanagar.* |
| 11. Romila Thapar | : | *A History of India, Vol.I.* |
| 12. Sathiyanatha Aiyar R. | : | *History of India, Vol.I.* |
| 13. వారణాశి యశోదాదేవి & బి.ఎస్.ఎల్.హనుమంతరావు | : | భారతదేశ చరిత్ర - సంస్కృతి, ప్రథమభాగం, తెలుగు అకాడమీ ప్రచురణ. |


– రాజేంద్రప్రసాద్.

B R A O U

పేరుగాంచింది. ప్రకృతి వర్ణనలో కాళిదాసు కౌశలం 'మేఘసందేశ' కావ్యం ద్వారా గోచరిస్తుంది. ఇందులోని ఇతివృత్తం యక్షుడు తన ప్రియురాలి వియోగం భరించలేక రామగిరినుండి తన ఆవేదనను తన ప్రియురాలు ఉండే అలకానగరానికి చేరవేయుమని మేఘాన్ని అభ్యర్థించే సందేశమే. ఇన్ని ప్రజ్ఞాపాటవాలున్నందువలనే, కాళిదాసు భారతీయ కావ్యరచయితలలో అగ్రగామిగా పరిగణింపబడుతున్నాడు.

### 17.3.2 విశాఖదత్తుడు

గుప్తుల కాలంలోని మరొక పేరుగాంచిన నాటక రచయిత విశాఖదత్తుడు. 'దేవీచంద్రగుప్తం,' 'ముద్రారాక్షసం' ఆయన రచనలుగా తెలియవచ్చుచున్నాయి. 'ముద్రారాక్షసం' మౌర్యచంద్రగుప్తుడు ఎలా నందులను పదవీ భ్రష్టులను గావించింది ఆధారంగా చేసుకొని రూపొందించబడింది. ఇందులో రాజకీయ వ్యూహాలు, రాజ్యతంత్రం వివరంగా చర్చించపబడినాయి. 'దేవీచంద్రగుప్తం,' రామగుప్తుని కాలమందలి సంఘటనలను పునశ్చరణ చేసింది. శకుల దండయాత్రలో రామగుప్తుడు ఓడి, ప్రతిఫలంగా తన భార్య ధృవాదేవిని వారికి ఇవ్వబూనడం, అది సహించని రెండవ చంద్రగుప్తుడు ధృవాదేవి వేషంలో శత్రుశిబిరంలో ప్రవేశించి వారిని హతమార్చి గుప్తుల గౌరవం కాపాడిన ఉదంతం ఇందలి మూలవృత్తాంతం.

శూద్రకుడు మరొక ప్రసిద్ధ నాటకకర్త. అతడు రచించిన 'మృచ్ఛకటికం'లో చారుదత్తుడు, ఆస్థాన నాట్యకత్తె వసంతసేనల ప్రేమవృత్తాంతమే ఇందలి ఇతివృత్తం. ఇందలి పాత్రల పోషణ ప్రాపంచికంగా జీవం ఉట్టిపడే విధంగా మలచినాడు.

### 17.3.3 పురాణాలు

తొలి యుగాలలో ఋషులచేత రాయబడిన పురాణాలు గుప్తయుగంలో సంస్కరించబడ్డాయి. అవి, విజ్ఞానసర్వస్వాలుగా వ్యవహరిస్తూ జగత్సృష్టి, వంశపారంపర్య చరిత్ర, మతం, సంఘం, ఆచారవ్యవహారాలు, కళ, వాస్తుశిల్పాలకు సంబంధించిన విషయాల గురించి సమాచారాన్నిస్తున్నాయి. మార్కండేయ పురాణం, బ్రహ్మాండ పురాణం, వాయుపురాణం, విష్ణుపురాణం, మత్స్య పురాణం మొదలగునవి ప్రాచీనమైనవని, గుప్తుల కాలానికి చెందినవని భావించబడుతూంది. ఈ విధంగా గుప్తుల కాలంలో తిరిగి రాయబడ్డ పురాణాలు, గతాన్ని బ్రాహ్మణ సాంప్రదాయాన్ననుసరించి వ్యాఖ్యానించుటలో ప్రాధాన్యాన్ని వహిస్తున్నాయి.

మహాభారతం కూడా సంస్కరించబడింది. మొదట దీనిలో 24,000 శ్లోకాలుండగా క్రమేణా అవి 10,00,000 శ్లోకాలలవరకు పెరిగాయి. విష్ణుశర్మ 'పంచతంత్రం' కూడా సేకరించబడిన కథలతో రాయబడిన గ్రంథం. ఇది బాగా ప్రజాదరణ పొందటమేగాక క్రీ.శ. 6వ శతాబ్దంలో పహ్లావి (Pahlavi)లోకి అనువదింపబడింది.

ధర్మశాస్త్రాలు కూడా ఈ కాలంలో తిరిగి రాయబడ్డాయి. 'నారదస్మృతి,' 'కాత్యాయన,' 'బృహస్పతి,' 'స్మృతులు'కూడా గుప్తుల కాలానికే ఆపాదించబడినాయి. స్మృతులు, ఆచార వ్యవహారాలు, పౌరచట్టాలు, చట్టసంబంధమైన పద్ధతుల గురించి ప్రస్తావిస్తున్నాయి. పౌర ప్రభుత్వపాలనా వ్యవస్థమీద ముఖ్య గ్రంథమైన 'కాత్యాయనస్మృతి' ఇతర రచనలతో ఇవ్వబడిన ఉదహరింపులద్వారా మాత్రమే నేడు చాలావరకు లభ్యమవుతూంది.

'బృహత్సంహిత'లో సంస్కృత, ప్రాకృత భాషల చందస్సును గూర్చిన ఒక అధ్యాయముంది.

---

**I మీ అవగాహన పరీక్షించుకోండి**

---

i) రెండవ చంద్రగుప్తుని ఆస్థానంలో అందరి కంటే ముఖ్యమైన కవి ఎవరు?

ii) విశాఖదత్తుడు రాసిన రెండు నాటకముల పేర్లు రాయుము.

______________________________

______________________________

______________________________

______________________________

BRAOU

## 17.4 వాస్తుశిల్పం

ఇంతకుముందువలె ఈ యుగంలో కూడా రాతిగుహలలో దేవాలయాలు చెక్కడం కొనసాగింది. 'బాగ్'లోని '9'విహారాలు క్రీ.శ. 6వ శతాబ్దానికి చెందినవి. ఇవి అజంతా గుహలను పోలినప్పటికీ బుద్ధుని విగ్రహానికి బదులు 'చైత్య'ముండుట ముందరతప్ప, మిగతా అన్ని వైపుల గదులతో పరివేష్టితమై యున్న మధ్యచావడి (hall)ని చూపించే నమూనా (plan), వీటిని ప్రత్యేక వాస్తుశిల్ప సంప్రదాయంలో భాగంగా చేస్తున్నాయి. అన్ని బౌద్ధదేవాలయాలు, అలంకరణ లేకుండా సహజంగా ఉన్నాయి. బ్రాహ్మణ సాంప్రదాయానికి చెందిన రాతితో చెక్కబడిన దేవాలయాలు (Rock-cut temples), ఉదయగిరిలో ఉన్నాయి. ఇవి కొంత భాగం రాతితో చెక్కబడి, ముందరి మండపం మాత్రం మామూలుగా నిర్మించబడివుంది. ఇవి క్రీ.శ. 5వ శతాబ్దికి చెందినవిగా భావించవచ్చు. ఎందుచేతననగా రెండు దేవాలయాలలో రెండవ చంద్రగుప్తుని శాసనాలు ఉన్నాయి. వీనిలోనొకటి క్రీ.శ. 401కి చెందినది. గర్భగుడి రాతితో చెక్కబడి, రెండు స్తంభాల మండపం సాధారణ కట్టడంగా ఉంది.

### 17.4.1 కట్టడ దేవాలయాలు

గుప్తుల కాలంలో దేవాలయాలను పూర్తిగా రాళ్లతో సాధారణ రీతిలో నిర్మించే సాంప్రదాయం స్థిరపడసాగింది. ప్రస్తుతం చాలా దేవాలయాలు ఊర్ధ్వ నిర్మాణాలు లేకుండా ఉన్నప్పటికీ, గుప్తయుగంలో వివిధ రకాల చదరపు (flat) కప్పు కలిగిన దేవాలయాలున్నవని భావించుటకు వీలులేదు. మామూలు అంచెల (tiered)తో కూడిన ఊర్ధ్వ నిర్మాణాలు (Superstructures)గాని, లేక అంతస్తులతో కూడిన అంచెల ఊర్ధ్వ నిర్మాణాలుగాని కట్టబడినాయి.

గుప్తుల కాలంనాటి దేవాలయాలు చిన్నవేగాక వాస్తుశిల్ప రీత్యా రమణీయంగా లేవు. సాంచిలోని 17వ నంబర్ దేవాలయం, గర్భగుడి, నాలుగు స్తంభాల మండపంతో కూడివుంది. స్తంభాలు, గంటాకారములో ఉన్న శిఖరాలను (Capitals)చూపించుచున్నాయి. నిరాడంబరమైన గోడలు ఈ దేవాలయ లక్షణంగా ఉన్నాయి. ఈ దేవాలయం క్రీ.శ. 5వ వతాబ్దానికి చెందినది. 'తిగవా'లోని దేవాలయం; పైదేవాలయ నమూనా (plan)ను కల్గివున్నప్పటికీ, ద్వారబంధం నగిషీతో ఉండటమేగాక, స్తంభాల పైభాగం 'పూర్ణఘటం' కూర్చున్న సింహాలతో మలచబడింది. ఎరన్ (Eran)లోని విష్ణుదేవాలయం, నాల్గు ముఖ్యదిశలవైపు కేంద్రాభిముఖాల (Central offsets)ను కల్గివుంది. పైదేవాలయాలన్నీ క్రీ.శ. 5వ శతాబ్దానికి చెందుతాయి.

### 17.4.2 నాచన, భుమ్‌పుర దేవాలయాలు

నాచనవద్దగల పార్వతి దేవాలయం, భూమ్రావద్దగల శివదేవాలయం క్రీ.పూ. 5వ శతాబ్దియొక్క రెండవ భాగానికి చెందినవని భావించబడుతూంది. ఈ దేవాలయాలలో గర్భగుడి చుట్టూ చతురస్రాకారంలో పెద్ద నిర్మాణం, ప్రదక్షిణకొరకు ఏర్పాటు చేయమడింది. చిన్న దీర్ఘచతురస్రాకార ప్రవేశద్వారం, మెట్లు కలవు. భూమ్రావద్ద మెట్లకిరువైపుల రెండు చిన్న దేవాలయాలు ఉన్నాయి. నాచన దేవాలయ గోడలు గుహలతో (niches) నిండివున్నాయి. భూమ్రా దేవాలయం సాదాగావున్నా అనేక దేవతా విగ్రహాలు, 'గుణాలు,' 'కీర్తిముఖాలు' మొదలగు శిల్పాలు అర్ధచంద్రాకారపు (Semi-Circular)ద్వారాలతో చెక్కబడ్డాయి. గుప్తకాలంనాటి నమూనా స్తంభంవలె ఈ రెండు దేవాలయాలలో స్తంభాలు మొదలు, మధ్యభాగంపైన పూర్ణఘట్టాన్ని, అగ్రాన హస్తాకారపు (palmette) శిఖరాన్ని, (Capital) కల్గి వున్నాయి. 'T' ఆకారంలోనున్న ద్వారాలపై గంగాయమునల, మైథునాల, ఆకుల (arabesques) శిల్పాలు వైభవంగా మలచబడి ఉండుట, ఈ దేవాలయాల లక్షణంగా ఉంది. మొదట్లోవున్న అంచెలతో కూడిన అంతస్థుల ఊర్ధ్వ నిర్మాణాలు ఇప్పుడు లేవు. నాచన దేవాలయంలో గర్భగుడిపై చదరపు కప్పుగల గది ఉంది.

### 17.4.3 దేవగడ్ దేవాలయము

క్రీ.శ. 6వ శతాబ్ది దేవాలయాలలో దేవగడ్‌లోని దశావతార దేవాలయం, భిటార్గాన్‌లోని ఇటుకలచే నిర్మింపబడిన దేవాలయం ముఖ్యమైనవి. విశాల వేదిక మధ్యలో మూడు అభిముఖాలు (offsets), రెండు భాగాలతో కూడిన చదరపు గర్భగుడి, దేవగడ్ దేవాలయంలో ఉంది. వేదికపై రామాయణ, భాగవత దృశ్యాలు

బోధిసత్వులు, పుష్ప, వృక్ష, రేఖాగణిత సంబంధమైన ఆభరణాలతో కూడిన నమూనాలు అజంతాలోని 17, 19, 215 గుహలలని గోడలు, స్తంభాలు, ద్వారబంధాలు, లోకప్పులపై (Cielings) ఉన్నాయి. గుప్తయుగ సంస్కృతిలో ప్రతిబింబించబడిన మానసిక భౌతికైక్యతకు, అజంతా చిత్రలేఖనాలు సంకేతాలుగా ఉన్నాయి. వివిధ ఇతివృత్తాలను చూపించటంలో, మతగాథలు, నగరజీవితం కలుపబడ్డాయి.

### 17.4.7 సంగీతం

కాళిదాసుని 'మాళవికాగ్నిమిత్రం'ద్వారా. సంగీత పద్ధతిని తెల్పుకోవచ్చు. సంగీత పదజాలమైన 'తాళ,' 'లయ,' 'స్వరాలు,' 'లలిత,' 'సారంగ' మొదలగు రాగాల గూర్చి, ఈ నాటకంలో ప్రస్తావించబడింది. సంగీత వాద్యాలైన 'వీణ' 'పిల్లనగ్రోవి,' 'వల్లకి,' 'తంత్రి,' 'మర్దల' (మద్దెల), 'భేరి,' 'స్థూల' మొదలైనవి సమకాలీన సాహిత్యంలో ఉదహరించబడ్డాయి. శిల్ప ఫలకాలు సంగీత, నృత్యాలకు సంబంధించిన అహ్లాదకర దృశ్యాలను చూపించుతాయి. సముద్రగుప్తుని, కుమారగుప్తుని నాణేలమీద వీరు వీణవాయించుచున్నట్లు చూడవచ్చు.

### 17.4.8 నృత్యం

రంగస్థలం బాగా ప్రజాదరణ పొందింది. నాటకాలను వేయుట, దానికిగల ప్రజాదరణ, నాటి నాటిక రచయితలు, వారి రచనలబట్టి తెలుసుకోవచ్చు. పాటలు, మాటలు (dialogues) వినడానికి అందుబాటులో ఉండేటట్లు రంగస్థలవేదిక ఏర్పాటు చేయబడేది. వేదికముందు మెట్ల పద్ధతిలో కూర్చొనుటకు ఆసనాలేర్పాటు చేయబడేవి. ముందుయుగానికి చెందిన భరతుని 'నాట్యశాస్త్రం' రంగస్థలం గురించి చేసిన అనేక నిబంధనలు ఈ యుగంలో పాటించబడినట్లు తెలుస్తూంది.

## 17.5 విజ్ఞాన - సాంకేతిక శాస్త్రాలు

సాంకేతిక, విజ్ఞాన శాస్త్ర రచనలుకూడా ఈ కాలంలో వెలువడ్డాయి. గ్రీకులతో సంబంధ కారణంగా, ఖగోళ శాస్త్రంలో సంభవించిన పరిణామాలను ప్రసిద్ధ ఖగోళ శాస్త్రజ్ఞుడైన ఆర్యభట్టు, తన 'ఆర్యభట్టీయం' అను గ్రంథంలో వివరించాడు. గణితశాస్త్రం నుండి ఖగోళశాస్త్రాన్ని విడదీసి, ఒక ప్రత్యేక విషయంగా ఇతడు రూపొందించాడు. ఇతడు Π అనగా 3.1416 అనియు, సూర్య సంవత్సర కాలము 365.3586805 రోజులనియు చేసిన అంచనాలు, ఇటీవలి అంచనాలకు చాలా దగ్గరగా ఉన్నాయి. గ్రహణాలు రావడాన్ని శాస్త్రీయంగా వివరించాడు. భూమి తన కక్ష్యలో తాను తిరుగుటవలన, దాని నీడ చంద్రునిపైబడి గ్రహణం వస్తుందని పేర్కొన్నాడు. ఈయన సిద్ధాంతాలు శాస్త్రయుక్తంగా ఉండుటచే, వాటిని మత, సాంప్రదాయ పద్ధతిని పాటించేవారు వ్యతిరేకించారు. ఆర్యభట్టు, దశాంశ పద్ధతినుపయోగించాడు.

BRAOU

### 17.5.1 వరాహమిహిరుడు

వరాహమిహిరుడు ఈ కాలపు మరొక ఖగోళ శాస్త్రజ్ఞుడు. ఇతడు క్రీ.శ. 5వ శతాబ్దాంతంలో నివసించి 'పంచసిద్ధాంతిక' అను గ్రంథాన్ని రాసాడు. ఇది అయిదు ఖగోళ పద్ధతుల గూర్చి చర్చించుతుంది. వీటిలో రెండు సిద్ధాంతాలు, గ్రీక్ ఖగోళశాస్త్ర నిశిత విజ్ఞాన సంపదను తెల్పుతాయి. ఇతడు రచించిన 'లఘు,' 'బృహత్ జాతకాలు'లో జాతకచక్రాన్ని గూర్చి వివరించాడు. ఇతని అతి ప్రాముఖ్యమైన గ్రంథం 'బృహత్ సంహితం.' ఇదొక విజ్ఞాన సర్వస్వం. ఇది సాంకేతిక విషయాలైన వాస్తుశిల్ప, విగ్రహ శాస్త్రాలను (Iconography) గూర్చి వివరించుతుంది.

### 17.5.2 వైద్యశాస్త్రం

వైద్యశాస్త్రం ఈ యుగంలో క్రమబద్ధంగా అనుసరించబడింది. భారత వైద్యశాస్త్రం మీద ఉద్గ్రంథమైన 'అష్టాంగ సంగ్రహాన్ని' వాగ్భటుడు రచించాడు. శుశ్రుతుడు కూడా ఈ యుగంలో ఉన్నట్లు తెలుస్తున్నది. పశువైద్యశాస్త్రానికి ప్రాముఖ్యత ఇవ్వబడి, గుఱ్ఱాలకు, ఏనుగులకు సంబంధించినంతవరకు అనేక రచనలు వచ్చాయి. పాశ్చాత్యదేశాలతో ఈ విషయమై సంబంధాలు కలవు.

### 17.5.3 లోహపని

లోహాలతో పనిచేయుట ఈ యుగంలో తెలుసు. బంగారు, వెండి నాణేలు, రాగి పతకాల (plates)కు అమర్చిన శాసనాలు (Seals), పనిలోని నైపుణ్యతను తెలుపుతాయి. నాణేల కళకు గుప్తుల నాణేలే గొప్ప నిదర్శనం. నెమళ్ళుగాగల జంతువుల విగ్రహాలు, జీవితాన్ని సూచించే విధంగా ఉన్నాయి. మానవ విగ్రహాలలో చక్కటి పొందికలు, సన్నని దేహం, చక్కని వంపులు, ముఖ కవళికలు, ఈ కళా లక్షణాలుగా ఉన్నాయి. సింహాన్ని చంపుతున్నట్లు, పెద్దపులిని చంపుతున్నట్లు ముద్రించిన నాణేల మీది జంతువుల బొమ్మలు, చక్కటిదేహదారుఢ్యం, ఆరోగ్యలక్షణాన్ని సూచించుచున్నాయి. గుప్తకళా లక్షణాలు, నాణేల కళతో పోలికలు కల్గివున్నాయి. ఇనుము, కంచు లోహాలను కరిగించి పోతపోయుటలో ఉన్నతమైన నిపుణత ఉంది. ఢిల్లీలోని ప్రసిద్ధమైన ఇనుప స్తంభం దాదాపు 23 అడుగుల ఎత్తుంది, అనేక కాలాలనుండి త్రుప్పు పట్టకుండా ఉంది. దీనిపైనున్న శాసనంలో చంద్ర విజయాలు వర్ణించబడ్డాయి. ఆ చంద్రను, రెండవ చంద్రగుప్తుడిగా గుర్తించారు. దానేసర్ ఖేరా, సుల్తాన్‌గంజ్ మొదలగు ప్రాంతాలలో దొరికిన బుద్ధుని కంచు విగ్రహాలు, సారనాథ్ కళాశైలిని సూచిస్తాయి. అంతేగాక కంచును కరిగించి పోతపోయుటలో చూపబడిన విశేష నైపుణ్యం తెలుస్తుంది.

పై కార్యాలన్నీ భారతీయులైన గుప్తులకు ఆపాదించబడుటయేగాక అంతకు ముందు శతాబ్దాలలో పాలించిన విదేశీయులనుండి దేశానికి విముక్తి కలిగించడం గర్వకారణం. శాసనాలు, వాఙ్మయం, కళలలోని వస్తువులు గుప్తరాజులు సాధించిన కార్యాలను వివరిస్తాయి. వాఙ్మయం, కళ, విజ్ఞానశాస్త్ర రంగాలలో గుప్తుల కాలం పరిపూర్ణతను సాధించింది. విక్రమాదిత్యుడు ఒక ఆదర్శ రాజుగా ఉన్నట్లు పైనపేర్కొన్న కార్యాలు కూడా ఆదర్శాలే. బహుశా, విక్రమాదిత్య గాథ(legend)ఖివృద్ధి గుప్త పాలనతో ముడిపడి ఉండుటచే దీనిని ఆదర్శయుగంగా భావించడమైంది. అదేవిధంగా గుప్తకళ, కాళిదాసు గ్రంథాలు, సాంకేతిక శాస్త్రాల అభివృద్ధి ఈ ఆదర్శయుగ భాగాలే.

---

### మీ అవగాహన పరీక్షించుకోండి

---

i) గుప్తకాలంనాటి ముఖ్యమైన దేవాలయములేవి?

ii) గుప్తకాలంనాటి ఇద్దరు ముఖ్యమైన ఖగోళ శాస్త్రజ్ఞుల పేర్లు రాయుము.

iii) ఢిల్లీలోని ఇనుప స్తంభం ప్రాముఖ్యత తెలుపుము.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

---

### 17.6 సంగ్రహంగా

---

1) గుప్త కాలంలో సంస్కృత భాష సాహిత్యం అభివృద్ధి చెందాయి. అయితే ప్రాకృత భాష ప్రజల భాషగా కొనసాగింది.

2) ఈ కాలంనాటి గొప్ప కవి కాళిదాసు

3) విశాఖదత్త, శూద్రకులు కూడా ఈ కాలంనాటివారే.

4) గుప్తకాలంలో పురాణాలు, మహాభారతం, ధర్మశాస్త్రాలు తిరిగి రాయబడ్డాయి. పంచతంత్రం ఈ కాలంలోనే రచియించబడింది.

BRAOU

# భాగం - 18 హర్షుని ఘనత, పరిపాలన

విషయక్రమం

18.0 లక్ష్యాలు
18.1 పరిచయం
18.2 ఆధారాలు
18.3 క్రీ.శ. 6వ శతాబ్దంలో రాజకీయ పరిస్థితులు
18.4 హర్షుడు రాజు కావడానికి దారితీసిన పరిస్థితులు.
18.5 హర్షుని దండయాత్రలు
18.6 హర్షుని సామ్రాజ్య వైశాల్యం
18.7 హర్షని వ్యక్తిత్వం
18.8 పరిపాలన
18.9 సామ్రాజ్య విభాగాలు
18.10 సంగ్రహంగా
18.11 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు
18.12 పరీక్ష నమూనా ప్రశ్నలు
18.13 ఉపయుక్త గ్రంథాలు

## 18.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) హర్షుడు రాజ్యానికి వచ్చిన తీరు

2) అతని విజయాలు, ఘనత

3) అతని పరిపాలన

BRAOU

## 18.1 పరిచయం

వర్ధమాన వంశానికి చెందిన ఘనత వహించిన హర్షవర్ధనుడు క్రీ.శ. 606లో రాజ్యానికి వచ్చి క్రీ.శ. 647 వరకు పాలించాడు. రాజకీయరంగంలో అతడు సాధించిన కార్యాలు, అతని పరిపాలనా పద్ధతి ఈ పాఠంలో వివరించబడినాయి.

## 18.2 ఆధారాలు

క్రీ.శ. 6వ శతాబ్ది ద్వితీయార్థ భాగం, 7వ శతాబ్దాల చరిత్ర పునర్నిర్మాణానికి ముఖ్య ఆధారాలు, చివరి గుప్తులు, మౌఖరులు, మైత్రకులు, చాళుక్యులు, బెంగాల్, ఒరిస్సా రాజుల శాసనాలు ఈ కాలానికి ఆధారాలుగా ఉపయోగపడతాయి. సాహిత్య రచనలు, యాత్రికుల వివరణలు కూడా ముఖ్యమైన ఆధారాలుగా ఉన్నాయి. హర్షుని ఆస్థాన కవి బాణుడు, 'హర్షచరిత్ర' అనే జీవిత చరిత్రను రాసాడు. చైనా యాత్రికుడైన హ్యూయాన్‌త్సాంగ్ రాసిన 'సి-యు-కి' లేక 'పశ్చిమ ప్రపంచ రికార్డులు' బౌద్ధ సన్యాసి హులి రచించిన 'ది లైఫ్ ఆఫ్ ది మాస్టర్ ఆఫ్ ది లా' (The Life of the Master of the Law) కూడా ముఖ్యమైన ఆధారాలు. నలందా విశ్వవిద్యాలయ అవశేషాలు, హర్షుని నాణేలు కూడా ఆధారాలుగా ఉపకరిస్తున్నాయి.

## 18.3 క్రీ.శ. 6వ శతాబ్దంలోని రాజకీయ పరిస్థితులు

క్రీ.శ. 6వ శతాబ్దం రెండవపాదంలో హూణుల దండయాత్ర ఫలితంగా గుప్తసామ్రాజ్యం పతనమైన తర్వాత, ఉత్తర భారతదేశంలో అనేక విచ్ఛిన్నకర శక్తులు బయలుదేరి, దేశ రాజకీయైక్యత నాశనం చేయబడింది. చివరి గుప్తులు, మౌఖరులు, గౌడశశాంకుడు, వల్లభిమైత్రకులు, తమ తమ రాజ్యాలలో యధేచ్ఛగా పరిపాలిస్తూ ఎటువంటి కేంద్ర ప్రభుత్వాధికారానికి లోబడకుండిరి.

తూర్పు పంజాబ్ రాష్ట్రంలోని స్థానేశ్వర ప్రాంతంలో ఆవిర్భవించిన చిన్న అధికార వంశమే వర్ధన వంశం. వంశ వృక్షంలో ప్రథముడైన పుష్యభూతి, బాణుని 'హర్షచరిత్ర'లో కనిపించే ఊహాగాన వ్యక్తి మాత్రమే. కాని, శాసనాలలో హర్షవర్ధనునికి ముందు ఈ వంశంలో నలుగురు రాజులు పాలించినట్లు పేర్కొనబడింది. వారు, మహారాజ నరవర్ధనుడు, మహారాజ రాజ్యవర్ధనుడు, మహారాజాదిత్యవర్ధనుడు, ప్రభాకరవర్ధనుడు, నరవర్ధనుని పరిపాలన క్రీ.శ. 505లో మొదలైంది. వర్ధనులు చివరి గుప్తరాజులతో వివాహ సంబంధం కల్గియుండిరి. మహాసేన గుప్తుని సోదరి, అదిత్య వర్ధనుని రాణి హర్షుని తండ్రైన ప్రభాకర వర్ధనుడు 'హూణులనే జింకలకు సింహ'మని, బాణుడు వర్ణించాడు.

ప్రభాకర వర్ధనుని కాలంలో రాజ్యవిస్తరణ క్రమేణ జరిగింది. సింధురాజైన రెండవ రాయ్‌సిహ్‌రాన్‌ను ఓడించిన తర్వాత, ప్రభాకర వర్ధనుడు రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ ప్రాంతంలోని ఘూర్జర రాజ్యంపై దాడి జరిపాడు. గాంధార ప్రాంతంమీద విజయవంతంగా దాడిచేశాడు. చివర గుప్తరాజులల నొకడైన మహాసేనుని, కాలచుర్యులు ఓడించారు. దేవగుప్తుడు మాళ్వాను పాలించుచుండేవారు. మగధ ప్రాంతాన్ని, కనోజ్‌ను, మౌఖరి రాజైన గ్రహవర్మ పాలించుచుండినాడు. ఇది ప్రభాకర వర్ధనుని పరిపాలనా కాలంలోని ఉత్తర భారతదేశ రాజకీయ పరిస్థితి.

## 18.4 రాజు కావడానికి దారితీసిన సంఘటనలు

ప్రభాకర వర్ధనునకు రాజ్యవర్ధనుడు, హర్షవర్ధనుడను ఇరువురు కుమారులు, కుమార్తె రాజ్యశ్రీ కలరు. క్రీ.శ. 603-4లో రాజ్యశ్రీ వివాహం మౌఖరి రాజైన గ్రహవర్మతో జరిగింది. దీని వెంటనే, రాజ్యవర్ధనుని నాయకత్వంలో వర్ధన సైన్యాలు హూణులపై విజయం సాధించాయి. ఈ సమయంలోనే ప్రభాకర వర్ధనుడు జబ్బుతో మరణించాడు. ఈ సంఘటన అవకాశంగా తీసికొని మాల్వారాజు గ్రహవర్మ మౌఖరి రాజ్యంపై దండయాత్ర జరిపి, మౌఖరి రాజును చంపి, రాజ్యశ్రీని బందీగా కన్యాకుబ్జకు తీసికొని పోయాడు. ఈ వార్త విన్నంతనే, రాజ్యవర్ధనుడు కనోజ్‌పై దండయాత్ర జరిపాడు. యుద్ధంలో గెలిచినా, దేవగుప్తుని పక్షం వహించిన గౌడ రాజు శశాంకుడు, కుటిల నీతితో రాజ్యవర్ధనుని చంపివేశాడు. దీనితో, రాజ్యశ్రీని వెతకవలసి వచ్చింది. ఇట్టి ప్రయత్నంలో హర్షుడు కనోజ్‌ను ఆక్రమించి, రాజ్యశ్రీని బౌద్ధసన్యాసి దివాకర మిత్రుని ఆశ్రమంలో కనుగొనగలిగాడు.


హర్షుని రాజ్యాభిషేకానికి దారితీసిన ఈనాటకీయ సంఘటనలు 'హర్షచరిత్ర'లో, హ్యూయన్‌త్సాంగ్ రచనలో వర్ణింపబడినాయి. కనోజ్ ఆక్రమణ హర్షుని గౌరవాన్ని పెంచుటయేగాక, తన రాజ్యం గంగా లోయప్రాంతంలో ఒక కేంద్రంగా ఏర్పడడానికి దోహదం చేసింది.

## 18.5 హర్షుని దండయాత్రలు

హర్షుడు క్రీ.శ. 606లో రాజ్యాభిషిక్తుడై, కనోజ్‌ను ముఖ్య పట్టణంగా చేసికొని, దిగ్విజయానికి పూనుకొన్నాడు. తొలుత హర్షుడు పూర్ణవర్మను ఓడించి మగధ ప్రాంతానికి గవర్నరుగా నియమించాడు. పుండ్రవర్ధన వద్ద, గౌడ రాజైన శశాంకునితో తారసిల్లి ఓడించాడు. శశాంకుడు తూర్పు బెంగాల్‌కు పారిపోవడంతో హర్షుడు ఉత్తరప్రదేశ్, బీహార్‌లను పూర్తిగా తన ఆధ్వర్యం క్రిందకు తీసికొనివచ్చాడు. హర్షుడు తన దిగ్విజయ యాత్రలో రెండవ భాగంగా సట్లేజ్ వరకు దండయాత్రచేసి, సన్‌కీస, అత్రంజఖేర, గోవిసాన, బ్రహ్మపుర, మతిపుర, సృఘ్న, స్థానీశ్వర, మధుర, జైపూర్, సర్హింద్, కుల్లు, జలంధర, చీనభుక్తి, తక్కవరకు తన అధికారాన్ని క్రీ.శ. 612 వరకు పటిష్ఠం చేసికొన్నాడు. క్రీ.శ. 620లో శశాంకుని మరణానంతరం మొత్తం బెంగాల్‌ను తన సామ్రాజ్యంలో విలీనం చేశాడు.



BRAOU




B R A O U

ధ్రువసేను బాలాదిత్యను ఓడించి క్రీ.శ. 629లో రాజ్యాన్ని జయించాడు. ఈ విజయంతో తపతీనది మైదానం వరకు రాజ్యవిస్తరణ కలిగివున్న చాళుక్యరాజు రెండవ పులకేశితో హర్షుడు యుద్ధానికి తలపడవలసి వచ్చింది. పులకేశి అయ్యవేలు శాసనం, హర్షుని ఓటమిని తెలుపుచున్నది. మాళ్వా ప్రాంతంలోనికి హర్షుడు దాడిని కొనసాగించినప్పుడు బహుశా, ఈ ఓటమి సంభవించి ఉండాలి. దీనితో నర్మదా నదిని రెండు సామ్రాజ్యాలమధ్య సరిహద్దుగా హర్షుడు అంగీకరించవలసి వచ్చింది. సరస్వతి, గంగానదుల మధ్యనున్న రాజ్యాలు హర్షుని అధిపత్యమును అంగీకరించాయి. హర్షుని అధికారం కాశ్మీరులో కూడా గుర్తింపబడింది. క్రీ.శ. 642 నాటికి ఒరిస్సాలోని ఓఢ్ర ప్రాంతాన్ని కూడా హర్షుడు జయించాడు.

## 18.6 హర్షుని సామ్రాజ్య వైశాల్యం

హర్షుని సామ్రాజ్యం ఉత్తరాన హిమాలయము, దక్షిణాన నర్మదానది వరకు, ఆగ్నేయాన కొంగోద నుండి, వాయువ్యాన సట్లెజ్ వరకు విస్తరించింది. హర్షుని రాజ్యం విశాలమైనదైనా దృఢవర్యవేక్షణలేక, భూస్వామ్య వ్యవస్థయొక్క సరళ బంధాలను కలిగియుండింది.

## I. మీ అవగాహన పరీక్షించుకోండి

1) హర్షుడు – సం.లో సింహాసనమధిష్ఠించాడు.

2) హర్షుడిని ఎవరు ఓడించిరి?

## 18.7 హర్షుని వ్యక్తిత్వం

హర్షుని సామర్థ్యం, సైనికవరమైన నాయకత్వంవలన ఒక చిన్న రాజ్యం బలమైన సామ్రాజ్యంగా ఏర్పడటం జరిగింది. హూణుల దండయాత్రలు, ప్రభాకర వర్ధనుడు, రాజ్యవర్ధనుల మరణంతో ఏర్పడిన అస్థిరత దృష్ట్యా విజృంభించి ఉత్తర భారతంలోని చాలా మంది స్వతంత్ర రాజులనోడించాడు. ఉత్తర భారతదేశ చక్రవర్తిగా హర్షుడు రెండవ పులకేశి చేత గుర్తించబడ్డాడు. హర్షుడు సాహిత్య పోషకుడేగాక, నాటక రచయితకూడా. 'నాగానంద,' 'రత్నావళి,' 'ప్రియదర్శిక' అనే గ్రంథాలను హర్షచక్రవర్తి రచించాడు. హర్షుని కవిగా బాణుడు పొగడినాడు. 'నాగానంద' నాటక ప్రదర్శన గురించి ఇత్సింగ్ ప్రస్తావించాడు. బాణభట్టు, మయూర మొదలగు కవులను హర్షుడు పోషించాడు. బన్‌సఖేరా శాసనంలో చేసిన సంతకం ద్వారా మనకు చక్రవర్తి దస్తూరి నాణ్యత తెలుస్తూంది. హర్షుడు బౌద్ధమతం వైపు ఆకర్షించబడ్డా అన్ని మతాల పట్ల ఉదార, సహన భావాన్ని చూపాడు. ఇతడు దానధర్మాలకు ప్రఖ్యాతి పొందాడు. హ్యూయన్‌త్సాంగ్ వ్రాసిన దానినిబట్టి, హర్షుడు ప్రతి ఐదు సంవత్సరములకొకసారి ప్రయాగలో "మహామోక్షపరిషత్" అనే మహాసభను ఏర్పరచి, తన అపార సంపదను బౌద్ధులకు, పండితుల, బ్రాహ్మణులకు, సన్యాసులకు, పేదలకు పంచిపెట్టెడివాడు. ప్రయాగ మత సమావేశాలను ప్రత్యేకంగా కనోజ్‌లో జరిగిన సమావేశాన్ని గూర్చి పేర్కొనుటలో హ్యూయన్‌త్సాంగ్ అతిశయోక్తి కనబర్చినా మొత్తంమీద హర్షుడు గొప్ప రాజుగా, సాహిత్య పోషకుడుగా, పేరుగాంచిన నాటక రచయితగా, ప్రాజ్ఞుడిగా చరిత్రలో ప్రసిద్ధి చెందాడు.

BRAOU

## 18.8 పరిపాలన

రాచరిక ప్రభుత్వంలో రాజే సార్వభౌముడు. సామంతులను 'రాజ' అని, 'భూపాల'అని పిలచినా, మొత్తంపై సామంతులు కూడా 'మహారాజ' అనుబిరుదులను కూడా స్వీకరించారు. వీరు అధికారులుగా కూడా పనిచేశారు. వారి సేవలకుగాను గ్రామాలు, ప్రదేశాలు ఇవ్వడం జరిగింది. సామంతులు యుద్ధకాలంలో సైనిక సహాయం చేస్తూ, కప్పం చెల్లించెడివారు. అధికారులకు జీతం బదులు భూములు ఇవ్వటం ఎక్కువ అవటంవలన, కేంద్ర ప్రభుత్వాధికారం బలహీనమగుటయేగాక, భూస్వామ్య వ్యవస్థా సంబంధమైన పద్ధతులు నెలకొనసాగాయి. రాజుకు, మంత్రిమండలి సహాయపడేది. 'మంత్రి,' 'మహాసంధివిగ్రహాధికృత,' (యుద్ధశాంతి, వ్యవహారాల మంత్రి), సామంతులతో ఆస్థానం కూడియుండేది. 'మహాదండనాయకుడు' పోలీసు విధులను నిర్వర్తించెడివాడు.

# భాగం–19 క్రీ.శ. 7వ శతాబ్దములో ఆర్థిక సాంస్కృతిక పరిస్థితులు

విషయక్రమం


19.0 లక్ష్యాలు
19.1 పరిచయం
19.2 ఆధారాలు
19.3 ఆర్థిక పరిస్థితులు
19.3.1 వ్యవసాయం
19.3.2 పరిశ్రమలు
19.3.3 వ్యాపారం
19.4 సాంస్కృతిక పరిస్థితులు
19.4.1 మతం
19.4.2 నలందా ఆశ్రమం
19.4.3 జైనమతం
19.4.4 వైష్ణవమతం
19.4.5 శైవమతం
19.4.6 సూర్యారాధన మతం
19.4.7 కళలు
19.4.8 సాహిత్యం
19.5 కులవ్యవస్థ
19.6 విదేశీయాత్రికుల రచనలు
19.6.1 హ్యూయన్‌త్సాంగ్
19.6.2 ఇత్సింగ్
19.7 సంగ్రహంగా
19.8 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు
19.9 పరీక్ష నమూనా ప్రశ్నలు
19.10 ఉపయుక్త గ్రంథాలు


## 19.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల ఈక్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) క్రీ.శ. 7వ శతాబ్దములో భారతదేశంలోని ఆర్థిక వ్యవస్థ.

2) ఆనాటి సాంస్కృతిక పరిస్థితులు - ముఖ్యంగా మతం, సాహిత్యం గురించి.

3) భారతదేశాన్ని గురించి హ్యూయన్‌త్సాంగ్ రాసిన విషయాలు.

B R A O U

## 19.1 పరిచయం

ఈ పాఠంలో ఆర్థిక వ్యవస్థ, మత, సాహిత్య రంగాలలో సంభవించిన పరిణామాల గూర్చి తెలుపబడింది. ఆ కాలంలోని జీవన విధానం, మతాన్ని గూర్చి వివరింపబడింది. భారతదేశాన్ని సందర్శించిన చైనా రాయబారాల గురించి, చైనాను దర్శించిన భారత బౌద్ధభిక్షువుల గురించి కూడా పరిశీలన చేయబడింది.

## 19.2 ఆధారాలు

పురావస్తు ఆధారాలైన శాసనాలు, కట్టడాలు, నలందా త్రవ్వకాల అవశేషాలు ముఖ్యాధారాలుగా ఉన్నాయి. సమకాలీన జీవితాన్ని యదార్థంగా చిత్రించిన బాణుని 'హర్షచరిత్ర' సాహిత్యాధారాలలో ముఖ్యమైంది. పురాణ, ధర్మశాస్త్ర వాఙ్మయం కూడా ఈ యుగ చరిత్రకు ముఖ్యాధారం. 7వ శతాబ్దినాటి జీవనం, మతం, దేశ భౌగోళిక పరిస్థితుల గురించి ఆ సాహిత్యం ద్వారా తెలుసుకోవచ్చు.

## 19.3 ఆర్థిక పరిస్థితులు

### 19.3.1 వ్యవసాయం

క్రీ.శ. 7వ శతాబ్దిలో భూదానాలు తరచుగా చేయబడేవి. ఉద్యోగులకు జీతాలకు బదులుగా భూములు ఇవ్వబడేవి. మత విద్యావేత్తలకు కూడా భూములు ఇవ్వబడినాయి. ఇది భూమి, చిన్న, చిన్న ముక్కలుగా విభజింపబడుటకు, సంఘం, ఆర్థిక వ్యవస్థలో భూస్వామ్య వర్గాల ఏర్పాటుకు దారితీసింది. ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం ముఖ్యాధారంగా ఉండింది.

60 రోజులలో కోతకొచ్చే వరిపంట, 'పరియాత్ర' (భైరట్)లో సాగుచేయబడినట్లుగా హ్యూయాన్‌త్సాంగ్ పేర్కొన్నాడు. మగధ ప్రాంతంలో సువాసననిచ్చే బియ్యాన్ని పండించారు. స్థానేశ్వర్ ప్రాంతం చాలా సారవంతమైందని, అచట వరి, గోధుమ, చెరకును పండించినట్లు బాణుడు తెలిపాడు. పూంచ్, మధుర ఒఢ్ర ప్రాంతాలలో పండ్ల తోటలు పురస్కరించుకొని రెండు ముఖ్య పంటలను పండించేవారని 'బృహత్ సంహిత' తెలుపుతుంది. నీటితో నడచు పారశీక చక్రాలను, వ్యవసాయ భూములకు నీరు అందించుటకు వాడినట్లుగా హ్యూయాన్‌త్సాంగ్ తెలిపాడు. ప్రతి గ్రామానికి సగటుగా 1,333 ఎకరముల భూమి ఉన్నట్లు బాణుడు తెలిపినాడు.

### 19.3.2 పరిశ్రమలు

ఈ కాలపు పరిశ్రమల రంగంలో వస్త్రపరిశ్రమ ముఖ్యమైంది. నారబట్టలు (linen), ప్రత్తి (Cotton), బార్క్ సిల్క్ (bark silk), మస్లిన్ (muslin), షాట్ సిల్క్ (Shot silk)తో తయారుచేయబడిన వస్త్రాలను రాకుమారి రాజ్యశ్రీ వాడినట్లు బాణుడు ప్రస్తావించాడు. హ్యూయాన్‌త్సాంగ్ కూడా వస్త్రాలలో పైరకాలను పేర్కొన్నాడు. రంగుబట్ట, పూలతో కూడిన సిల్క్ గురించి కూడా బాణుడు తెలిపాడు. నూలు వడుకు పద్ధతులు, బంగారు, వెండి జరీబట్టలు (brocades), రంగు అద్దకం, చుక్కల మస్లిన్ మొదలగు వాటి గురించి సాహిత్యం, చిత్రలేఖనాలలో మనకు కనిపిస్తాయి. ముఖ్యమైన నూలు పరిశ్రమల కేంద్రాలు వారణాసి, మధుర, కామరూప నగరాలలో నెలకొని ఉండినాయి.

లోహ పరిశ్రమ కూడా వృద్ధి చెందింది. బంగారం, వెండి, వాయువ్య ప్రాంతాలైన ఉదయన, తక్కాలలో లభించినట్లు హ్యూయన్‌త్సాంగ్ పేర్కొన్నాడు. సట్లెజ్, బియాస్ నదుల మధ్య ప్రాంతంలో రాగి, వెండి పుష్కలంగా ఉన్నట్లు తెలుపబడింది. ఇత్తడిని దేశంలో విరివిగా వాడినట్లు హ్యూయన్‌త్సాంగ్ పేర్కొన్నాడు. నలందాలో పెద్ద పరిమాణంలో ఉన్న బుద్ధుని ఇత్తడి దేవాలయమున్నట్లు హ్యూయన్‌త్సాంగ్ తెలియపర్చాడు. నగల తయారీ వృత్తి విస్తృతంగా చేపట్టబడింది.

### 19.3.3 వ్యాపారం

దేశ, విదేశీయ వ్యాపారమభివృద్ధి చెందింది. తామ్రలిప్తి, కొంగోడ, బరుకచ్చ ముఖ్యమైన ఓడరేవులు. గంగానదీలోయ ప్రాంతానికి, గంగానది దేశీయ వ్యాపార మార్గంగా తామ్రలిప్తి ఓడరేవు ఆగ్నేయాసియా చైనాలతో వ్యాపారానికి ఒక ద్వారంగా ఉండేవి. చైనా నుండి ఓడలు ఇండోనేషియాను తాకి, భారతదేశ తూర్పు తీరం, సింహళాన్ని చేరుతుండేవి. ఆ ఓడలు పశ్చిమ తీరాన్నిదాటి పర్షియా, అరేబియా ప్రాంతాలు చేరేవి. పట్టు వ్యాపారంలో పర్షియన్ల ఆధిపత్యమేర్పడుట వలన, భారతదేశంలో పట్టుపరిశ్రమ క్షీణించింది. సుగంధద్రవ్యాలు, కుంకుమ పువ్వు ముఖ్య ఎగుమతులు. రాగి, దంతం, గుర్రాలు, వజ్రాలు, మరకతాలు ముఖ్యమైన దిగుమతులు.

## 19.4 సాంస్కృతిక పరిస్థితులు

క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతదేశంలోని సాధారణ పరిస్థితులను గురించి హ్యూయాన్‌త్సాంగ్ పరిశీలనలు చాలా ముఖ్యమైనవి. గాంధార ప్రాంతాలో ఉన్న గ్రామాలు, పట్టణాలు, హిమాలయ పర్వతాల దిగువ భాగాలు, శ్రావస్తి, కపిలవస్తు, కుశినగర, రామగ్రామ మొదలగు నగరాలు పాటలీపుత్రం కూడా నిర్జీవమైనాయని హ్యూయాన్‌త్సాంగ్ రాశాడు. అయితే, ఇతర ప్రాంతాలు, నగరాలు సిరిసంపదలతో ఉన్నవి.

### 19.4.1 మతం

క్రీ.శ. 7వ శతాబ్దంలో బౌద్ధమతం క్షీణదశలో ఉండింది. నాగర్‌కోట, గాంధార, ఉదయన, తక్షశిల ప్రాంతాలలోని బౌద్ధ మఠాలు క్షీణించి వదలివేయబడినవని హ్యూయాన్‌త్సాంగ్ తెలిపాడు. శ్రావస్తి, వైశాలి, తూర్పు భారతంలోని ఇతర కేంద్రాలలో కూడా బౌద్ధ మతం ఇదే పరిస్థితిలో ఉంది.

హీనయానలో భాగమైన 'సమ్మతీయ' శాఖ ప్రోత్సాహం పొందింది. వాయువ్య ప్రాంతం, ఆఫ్ఘనిస్తాన్, దాని అవలి భాగాలలో ఈ మతం ప్రత్యేకంగా ప్రజాదరణ పొందింది. చంపా, తక్షశిల, కుల్లు, మగధ, ఒరిస్సా, విదర్భ ప్రాంతాలలో కేవలం మహాయాన శాక అనుచరులే ఎక్కువగా ఉండినారు. హర్షుడు 'సమ్మతీయ' శాఖను ప్రోత్సహించాడు. మహాయాన మతంకూడా బాగా వ్యాప్తిలో ఉండేది. అయితే, అనేక బౌద్ధమఠాలలో మహాయాన, హీనయాన భిక్షువులు కలసి జీవించేవారు. 'మాధ్యమిక' సిద్ధాంత ప్రవక్తలుగా చంద్రకీర్తి, ధర్మపాలుడు, సంతిదేవుడు ప్రసిద్ధులు.

ఆరాధన విధానం గురించి చెప్తూ ధ్యాన బుద్ధుని, బోధిసత్వుని ప్రత్యేకంగా అవలోకితేశ్వరుని, మైత్రేయ, తారాదేవతని బాగా పూజించేవారని హ్యూయాన్‌త్సాంగ్ తెలిపాడు. స్థూపాలకు కానుకలివ్వటమేగాక బుద్ధుని, బోధిసత్వుని విగ్రహాలను ఊరేగించేవారు. రథాలలో క్రీ.శ. 7వ శతాబ్దంలో 'వజ్రయాన' బౌద్ధమతం ఆవిర్భవించింది. మంత్రతంత్రాలతో కూడిన పూజల ఆధిక్యత, తారని పూజించడం ఈ మత ముఖ్య లక్షణం. తూర్పు భారతదేశం దీని జన్మస్థలం.

### 19.4.2 నలందా ఆశ్రమం

ఈ కాలంలో బౌద్ధమతంలో గమనించవలసిన లక్షణమేమిటంటే, బౌద్ధ ఆరామాలు గొప్ప విద్యాకేంద్రాలుగా విలసిల్లాయి. నలందా, విక్రమశిల, వల్లభి మఠాలు ఈ విషయంలో పేర్కొనదగినవి. నలందా ఆరామం గుప్తుల కాలంలోనే స్థిరపడింది. నలందా ప్రాముఖ్యంలోకి రావడానికి కారణం బౌద్ధ సన్యాసుల ఉన్నతశీలం, వారి పరిజ్ఞానమేనని హ్యూయాన్‌త్సాంగ్ పేర్కొన్నాడు. నలందా ఒక గొప్ప కళాశాలతో పాటు, 8 చావడులున్న భవనాలుండి, 10,000 మంది బౌద్ధసన్యాసులు నివసిస్తున్నట్లు చెప్పబడింది. నూరు గ్రామాలనుండి వచ్చే ఆదాయం, దీని పోషణకు ఏర్పాటు చేయబడింది. కఠిన పరీక్షపెట్టి విద్యార్థులను చేర్చుకొనేవారు. బౌద్ధ మతంలోగల 18 వాదాలకు సంబంధించిన గ్రంథాలు, వేదాలు, తర్కశాస్త్రం, వ్యాకరణం, వైద్యం, అధర్వవిద్య, సాంఖ్య మొదలగునవి ఇచట బోధించబడ్డాయి. 'మూలమాధ్యమిక' అను గొప్ప గ్రంథానికి భాష్యమైన 'ప్రసన్నపద'ను రాసిన చంద్రకీర్తి, ఇచట పేరుగాంచిన మఠాధికారి. క్రీ.శ. 635లో చంద్రకీర్తి తరువాత ధర్మపాలుడు మఠాధికారి అయ్యాడు. అతని తరువాత వచ్చిన వారే, జయదేవ, శాంతిదేవులు. ధర్మపాలుడు, ధర్మకీర్తి, శీలభద్రుడు మొదలగువారు నలందాకు చెందిన ఇతర మఠాధికారులు.

### 19.4.3 జైనమతం

కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకించి గుజరాత్‌లో జైనమతం ప్రచారంలో ఉంది. 'శ్వేతాంబర,' 'దిగంబర'శాఖలకు చెందిన సన్యాసులు తక్షశిల, విపుల, పుండ్రవర్ధన, సమతట సమీపంలో ఉన్నట్లు హ్యూయాన్‌త్సాంగ్ కనుగొన్నాడు.

### 9.4.4 వైష్ణవ మతం

వైష్ణవమతం కూడా ఈ కాలంలో స్థిరపడి ఉంది. రాజులు "పరమ భాగవతులుగా" పిలువబడినారు. విష్ణుగాథలు, దశావతారాల విశేషప్రచారం, హరిహర పూజలు, స్త్రీ దేవతలపై తాంత్రిక పూజా విధాన ప్రభావం ఈ యుగపు ముఖ్య లక్షణాలు.

### 19.4.6 సూర్యారాధన

ఇంతకు ముందువలె సూర్యదేవుని ఆరాధనకూడా అమలులో ఉంది. హర్షుని పూర్వీకులను పరమాదిత్య భక్తులనేవారు. హర్షుడు శైవుడైనా, సూర్యభగవానుని ఆరాధించుట మానలేదు. ప్రతి ఐదు సంవత్సరములకొకమారు జరిగే ప్రయాగ సమావేశాలలో బుద్ధుడు, శివుని ప్రతిమలతో పాటు సూర్యుని ప్రతిమ కూడా హర్షచక్రవర్తి ప్రతిష్ఠించేవాడని హ్యూయాన్‌త్సాంగ్ తెలిపాడు. సూర్యారాధన వ్యాప్తి చేసిన వారు శకద్వీప బ్రాహ్మణులు.

---

**I. మీ అవగాహన పరీక్షించుకోండి.**

---

1) క్రీ.శ. 7వ శతాబ్దం నాటి ఆర్థిక పరిస్థితులు వివరింపుము.

2) క్రీ.శ. 7వ శతాబ్దం నాటి మత పరిస్థితులను వివరింపుము.

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

BRAOU

### 19.4.7 కళలు

క్రీ.శ. 7వ శతాబ్దంలో ప్రసిద్ధిచెందిన వాస్తు, శిల్ప కళాకేంద్రాలు మాహువ, ముండేశ్వరి, గ్యారాస్‌పూర్, సారనాథ్, తాజ్‌పూర్, మండోర్‌లలో ఉన్నాయి. ముండేశ్వరి అన్నింటిలోను ముఖ్యమైంది. క్రీ.శ. 636కు చెందిన హర్షుని శాసనం ద్వారా వినీతేశ్వరుని, శ్రీమండలేశ్వర దేవాలయాన్ని గూర్చి తెలుస్తూంది. క్రీ.శ. 7వ శతాబ్ది ప్రథమార్థభాగానికి చెందిన ఈ దేవాలయం అష్టముఖి ఆకారంతో ప్రత్యేకతను గోచరింపచేస్తూంది. వాస్తుశాస్త్రం క్లిష్టతరమై, ఉత్తరదేశ శైలికి ఉదాహరణగా నిలచి, వక్రరేఖావృతమైన శిఖరం (Curvilinear Sikhara) ఈ యుగంలో ఆవిర్భవించింది.

### 19.4.8 సాహిత్యం

పూర్వయుగంలోవలె సంస్కృత, ప్రాకృత భాషలలో సాహిత్యోత్పత్తి జరిగింది. పురాణాలను విశ్లేషించి చూస్తే, క్రీ.శ. 6వ శతాబ్దం నుండే దానాలు, పవిత్ర స్థలాలను గూర్చిన పొగడ్తలు, వ్రతాలు, పూజలు, విగ్రహప్రతిష్ఠాపన, గ్రహాలకు బలి ఇవ్వడం మొదలైన ఆచారాలు ఉండేవని తెలుస్తూంది.

'కాత్యాయనీ స్మృతి,' కామందకుని 'నీతిసారం,' 'నారదస్మృతి'పై అష్యని (Ashaya's) వ్యాఖ్యానం మొదలగు ధర్మశాస్త్ర వాఙ్మయం క్రీ.శ. 450-650 మధ్య కాలానికి చెందినట్లు గుర్తించబడింది. కామందుకుని 'నీతిసారం' పౌర పాలనా వ్యవస్థపై, అత్యంతాదరణ పొందిన రచనగానుండి, రాజనీతి సంబంధమైన వివిధాంశాలను వివరిస్తున్నది. క్రీ.శ. 7వ శతాబ్దంలో వేదాంతానికి సంబంధించి కుమారిలుడు, గౌడపాదుడు ప్రఖ్యాతి చెందినవారు. మీమాంస సిద్ధాంత ప్రవక్త అయిన కుమారిలుడు 'శ్లోకవర్తిక,' 'తంత్రవర్తిక,' 'తుప్తిక' అను గ్రంథాలను రాశాడు. శంకరుని గురువైన గౌడపాదుడు, అద్వైత (Monistic) వేదాంతాన్ని విశదీకరించిన (exponent) వారిలో మొదటివాడు.

హర్షవర్ధనుడు గొప్పసాహిత్య పోషకుడు. హర్షుని ఆస్థాన వాఙ్మయ సృష్టి, సముద్రగుప్తుడు లేక చంద్రగుప్తుని ఆస్థానంతో పోల్చదగినది. బాణుడు, మయూరుడు, దివాకరుడు అనే గొప్ప పండితులు ఇతని ఆస్థానంలో ఉండేవారు. హర్షుని జీవిత చరిత్రను 'హర్షచరిత్ర' అనే పేరుతో బాణుడు రాశాడు. ఈ గ్రంథంలో హర్షుని గురించి కొంత అతిశయోక్తి, ఆసక్తి కనిపించినా, సమకాలీన పరిస్థితుల గూర్చి నిజధోరణితో రాశాడు. బాణుని 'కాదంబరి' నవల కూడా ఆయన కవిత్వ నేర్పరితనానికి నిదర్శనం. మయూరుడు బాణునికి బంధువైతే, జైనమత రచయితైన మాతంగ దివాకరుడు, 'చండాల' కులానికి చెందినవాడు. సూర్యుని గూర్చిన కీర్తనలను ఈతడు రాశాడు. హర్షుడు స్వయంగా రాసిన నాటకాలు 'రత్నావళి,' 'ప్రియదర్శిక,' 'నాగానంద' ఆతని కవితా పటిమను తెలుపుతున్నాయి.

ఖగోళశాస్త్రంలో వరాహమిహిరుని 'పంచసిద్ధాంతిక,' బ్రహ్మగుప్తుని 'బ్రహ్మసిద్ధాంతం,' 'ధ్యానగ్రహ' పేర్కొనదగ్గవి. జైనుల ప్రాకృత వాఙ్మయం, బౌద్ధగ్రంథాలపై పాళీభాషలోని వ్యాఖ్యానలు ఈ కాలానికి చెందినవే.

## 19.6 విదేశ యాత్రీకుల రచనలు

### 19.6.1 హ్యూయాన్‌త్సాంగ్

ఈ యుగపు చైనా యాత్రీకుల రచనలు భారతదేశంలోని సమకాలీన జీవితం, మతాన్ని గూర్చి తెలుపుతున్నాయి. హ్యూయాన్‌త్సాంగ్ క్రీ.శ. 629లో భారతదేశాన్ని సందర్శించి, దాదాపు 13 సంవత్సరాల పాటు, ఈ దేశంలోనే కాలంగడిపినాడు. ఇతడు బౌద్ధమతం, బౌద్ధమతాన్ని అవలంబించిన రాజులపట్ల పక్షపాతి అయినప్పటికీ, ఈతని పరిశీలనలు ఇంచుమించు నిష్పక్షపాతమైనవి. మహేశ్వరపుర పరిమాత్ర, ఉజ్జయిని మొదలగు బౌద్ధమతేతర రాజ్యాల రాజులు, పాండిత్యానికి,పరాక్రమానికి పొగడబడ్డారు. అదే విధంగా, బౌద్ధమతానికి చెందిన వల్లభిరాజు, తెలివితేటలు, రాజనీతిలో తక్కువ వాడనియు, తొందరపాటు స్వభావం కలవాడని వర్ణించాడు. బౌద్ధమతంలోని 'స్థవిర్డ' శాఖకు చెందిన భరుకచ్ఛ ప్రజలు, కరుణలేని వారని, ఉదాసీనత, వక్రబుద్ధి కలవారని రాశాడు. మాతిపుర ప్రజలు చిత్తశుద్ధి, నిజాయితీ, జ్ఞానతృష్ణ కలవారని వివరించాడు. గౌడరాజు బౌద్ధారామాలను ధ్వంసంచేసినాడని పేర్కొనబడింది. హ్యూయాన్‌త్సాంగ్ స్థలాల, పునికిని, దూరాలను, జనాభా ప్రమాణాన్ని వర్ణించాడు. వీటిలో తప్పులున్నా, అప్పుడప్పుడు అవి పరస్పర వైరుధ్యంగా ఉన్నప్పటికీ మొత్తంమీద అవి ఉపయోగకరమైనవి.

హర్షుని దిగ్విజయాలు, పరిపాలన, మతాన్ని గురించి హ్యూయాన్‌త్సాంగ్ చాలా ఆసక్తిగా వర్ణించినాడు. అయితే, హర్షుడు పులకేశిని ఓడించలేక పోయేనని కూడా పేర్కొనడం గమనించదగింది. పరిపాలన నిజాయతీతో కూడుకొన్నదనియు, ప్రజలు కలసి సహజీవనం చేస్తున్నట్లు హ్యూయాన్‌త్సాంగ్ తెలిపాడు. పన్నుల భారం తక్కువగా ఉండి. భూమిశిస్తు పంటలో 6వ వంతుగా నిర్ణయించబడింది. ప్రజలు కోపోద్రిక్తులని తెలిపాడు. అయితే, ఉన్నత ప్రమాణాలలో దుస్తులు, పరిశుభ్రతను పాటించేవారు. హ్యూయాన్‌త్సాంగ్ సంస్కృతభాష ఎడల తన అభిమానాన్ని కూడా తెలిపాడు.

హర్షుని రాజధాని కనోజ్ సిరిసంపదలతో తులతూగు గొప్ప నగరంగా హ్యూయాన్‌త్సాంగ్ వర్ణించాడు. దానిలో అందమైన ఉద్యానవనాలు, ఎత్తైన నిర్మాణాలు, చెరువులు ఉన్నాయని, విద్య బాగా వ్యాప్తిలో ఉన్నట్లు, వైజ్ఞానిక వాతావరణం దాని కనుకూలంగా ఉన్నట్లు అతను తెలిపాడు. కాశ్మీర్, బనారస్, నలందా, వల్లభి, కనోజ్, ప్రయాగ, జలంధర మొదలైన ఉత్తర భారత దేశంలోని ముఖ్యమైన విజ్ఞాన కేంద్రాలు. నలందాలో ఉన్న విద్యా పద్ధతులు, మతాధిపతుల పాండిత్యం హ్యూయాన్‌త్సాంగ్ నుండి గొప్ప ప్రశంసనందుకొన్నాయి. హర్షుడు, నిష్కళంక జీవనం గడిపే వాడని, గొప్ప గొప్ప పండితులను పోషించడాన్ని గూర్చి హ్యూయాన్‌త్సాంగ్ ఘనంగా పొగిడాడు.



BRAOU

ఈతని ఉదారదానాలు, దయార్ద్ర హృదయం గురించి హ్యూయాన్‌త్సాంగ్ తెలిపాడు. ప్రయాగ వద్ద 'మహామోక్షపరిషత్' అనే పేరుతో ఆరుసార్లు జరిపిన మహాసభల గురించి హ్యూయాన్‌త్సాంగ్ ఆసక్తితో వర్ణించాడు. ఈ సందర్భాలలో వివిధ మతాలవారికి, పేదలకు తన యావదాస్తిని హర్షుడు దానం చేసేవాడు.

బౌద్ధ కేంద్రాల, వారిశాఖల నైసర్గిక వ్యాప్తిని సవివరంగా హ్యూయాన్‌త్సాంగ్ తెలిపినాడు. 74 గ్రంథాలను చైనా భాషలోకి తర్జుమా చేయుటయేగాక, అనేక గ్రంథాలను హ్యూయాన్‌త్సాంగ్ ప్రతిలేఖనం (Copying) చేశాడు. క్రీ.శ. 642 సంవత్సరంలో వాయువ్యదిశగా ఖోటాన్ మీదుగా హ్యూయాన్‌త్సాంగ్ చైనా తిరిగి వెళ్లాడు. హర్షుడు, చైనా చక్రవర్తి అయిన తైసుంగ్‌లు, పరస్పరం క్రీ.శ. 641-648ల మధ్య కాలంలో ఆరు పర్యాయాలు, తమ రాయబారులను పంపుకొన్నట్లు తెలుస్తూంది. 648లో, ఆఖరు రాయబారం భారతదేశం వచ్చేసరికే హర్షుడు మరణించాడు. చైనాకు పంపిన అన్ని రాయబార బృందాలు బౌద్ధ అవశేషాలను, అనేక గ్రంథాలను, ప్రత్యేకంగా మూడవ బృందం, బోధి వృక్ష భాగాలను కొన్నిటిని ప్రత్యేక బహుమతిగా చైనాకు తీసికొని వెళ్లినట్లు పేర్కొనబడింది. మతం, ఖగోళశాస్త్ర, గణిత, వైద్యశాస్త్రాల అధ్యయనాన్ని ఈ రాయబారులు ప్రోత్సహించుటచే ఇవి సఫలీకృతమైనాయి.

### 19.6.2 ఇత్సింగ్

ఇత్సింగ్ భారతదేశాన్ని సందర్శించాడు. క్రీ.శ. 673-685ల మధ్య కాలంలో అతడు భారతదేశంలో ఉండి, భారతీయ శాస్త్ర రచనలను, బౌద్ధ గ్రంథాలను, 400 సంస్కృత లిఖిత గ్రంథాలను సంగ్రహించాడు. సంస్కృత-చైనా భాషలో నిఘంటువు, భారతదేశాన్ని సందర్శించిన 60 మంది బౌద్ధ భిక్షువుల జీవిత చరిత్ర అతని ప్రత్యేక రచనలు. చైనా సందర్శించిన బౌద్ధ భిక్షువులలో ప్రభాకరమిత్ర, బోధిరుచి ముఖ్యులు. ఈ విధంగా క్రీ.శ. 7వ శతాబ్దంలోని చైనా, భారతీయ మేధావుల సమిష్టి కృషి భారతీయ ఖగోళశాస్త్రం, గణితం, వైద్యం, వ్యాపారం ప్రజాదరణ పొందుటకు తోడ్పడింది.

---

### II. మీ అవగాహన పరీక్షించుకోండి.

---

1) కుమారిల, గౌడపాదలను గురించి రాయుము.

2) భారతదేశంలోని పరిపాలన ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులను గురించి హ్యూయాన్‌త్సాంగ్ ఏమి రాసినాడు?

B R A O U

---

### 19.7 సంగ్రహంగా

---

1) దేశంలో సంపదను గురించి హ్యూయాన్‌త్సాంగ్ రాశాడు.

2) బౌద్ధులు వారి ఆశ్రమాలను గొప్ప విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేసినాడు. అందుకు నలందా విశ్వవిద్యాలయం చక్కని ఉదాహరణ.

3) హ్యూయాన్‌త్సాంగ్ రచనలు ఆనాటి చరిత్ర రచనకు ఆధారాలుగా ఉపయోగపడుతాయి. భారతదేశంలోని పరిస్థితులను గురించి అతను ఎంతో ఉత్సాహంగా రాశాడు.

## 19.8 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు

I. 1) వ్యవసాయం ప్రజల ముఖ్య వృత్తి. పర్షియా-నీటి చక్రాలను పొలాలకు నీటిని సరఫరా చేయుటకు ఉపయోగించారని హ్యూయాన్‌త్సాంగ్ రాశాడు. వస్త్ర పరిశ్రమ అభివృద్ధి చెందింది. వివిధ రకాల నాణ్యమైన వస్త్రాలను ఉత్పత్తి చేసేవారు. దేశీయ, విదేశీ వ్యాపారం అభివృద్ధి చెందింది. తామ్రలిప్తి, కొంగొడ, బ్రోచ్ అనాటి ముఖ్య రేవు పట్టణాలు.

2) క్రీ.శ. 7వ శతాబ్దంలో బౌద్ధమతం క్షీణదశలో ఉంది. ఆ కాలంలో బౌద్ధమతంలో వజ్రాయనశాఖ ఏర్పడింది. ఆ శాఖలో తాంత్రిక అచారాలు ఎక్కువగా ఉండేవి. నలందా వంటి కొన్ని ముఖ్యమైన బౌద్ధ ఆశ్రమాలు, గొప్ప విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చెందినాయి. గుజరాత్‌లో జైనమతం ఉంది. ఆ కాలంలో చాలా మంది రాజులు వైష్ణవ మతస్తులు. వారు వైష్ణవ మతాన్ని పోషించారు. కొంత మంది రాజులు శైవమతస్తులు. శైవమతాన్ని అనేక మంది ప్రజలు పాటించారు. సూర్యారాధన కూడా ఆ రోజుల్లో ఉంది.

II. (1) కుమారిల, గౌడపాద క్రీ.శ. 7వ శతాబ్దంలో గొప్ప రచయితలు, వేదాంతులు. కుమారిలుడు, మీమాంస సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. అతను, 'శ్లోకవర్తిక,' 'తాంత్రవర్తిక,' 'తుప్తిక' అనే గ్రంథాలను రచించినాడు. గౌడపాదుడు శంకరుని గురువు. అద్వైత వేదాంతాన్ని ప్రతిపాదించిన మొట్టమొదటి వ్యక్తి అతను.

(2) భారతదేశంలోని పరిస్థితులను గురించి హ్యూయాన్‌త్సాంగ్, ఉత్సాహ భరితంగా వర్ణించాడు. పరిపాలన సమర్థవంతంగా ఉండిందని అతను రాశాడు. పన్నుల భారం తక్కువగా ఉండేదని, ఉత్పత్తిలో 6వ వంతు భూమిశిస్తుగా వసూలు చేసేవారని అతను రాశాడు. దేశంలోని అనేక ప్రాంతాల్లలో సంపద ఎక్కువగా ఉందని కూడా రాశాడు. ప్రజలు నిజాయితీ కలవారని, శాంతి కాముకులని కూడా వ్రాశాడు. 'విద్యవ్యాప్తి ఎక్కువగా ఉందని రాస్తూ నలందా తదితర ప్రదేశాలల్లోని విద్యాకేంద్రాలను గురించి కూడా హ్యూయాన్‌త్సాంగ్ రాశాడు.

## 19.9 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I.** క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో సమాధానాన్ని రాయండి.

1. క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతదేశంలో ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులను వివరింపుము.
2. భారతదేశంలోని ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక పరిస్థితులను గురించి హ్యూయాన్‌త్సాంగ్ ఏమి రాసెను?

**II.** క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయుము.

1. క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతదేశంలోని ఆర్థిక పరిస్థితులను గురించి రాయుము.

## 19.10 ఉపయుక్త గ్రంథాలు:


1. Devabhuti : *Harsha - A Political Study.*
2. Majumdar R.C. (ed) : *The Classical Age, Bharatiya Vidya Bhavan Series, Vol. III.*
3. Majumdar R.C. (ed) : *A Comprehensive History of India, Vol.III. Parts I & II.*
4. Majumdar, R.C. : *A History of India.*
5. Nilakanta Sastry K.A. : *History of India, Vol.I.*


B R A O U

6. Romila Thapar : *A History of India, Vol.I.*

7. Sathianatha Aiyar R. : *History of India, Vol. I.*

8. వారణాసి యశోదా దేవి & బి.ఎస్.ఎల్.హనుమంతరావు : భారతదేశచరిత్ర-సంస్కృతి, ప్రథమభాగం, తెలుగు అకాడమీ ప్రచురణ.

– రాజేంద్రప్రసాద్

BRAOU

నందివర్మన్ గంగరాజు శ్రీపురుష పైకి దండెత్తి, అతడిని ఓడించి, కొల్లగొట్టిన ధనంతో పల్లవులకు అపార ధనరాసులవార్జించి పెట్టాడు. అదే విధంగా, అతడు గంగ రాజ్యంలోని ఈశాన్య ప్రాంతాన్ని స్వాధీనపరచుకొని, క్రీ.శ. 783లో ఆ ప్రాంతానికి బాణరాజగు జయనందివర్మను గవర్నర్‌గా చేశాడు.

పాండ్య రాజులతో గల వైరుధ్యం వల్ల, క్రీ.శ. 775లో కావేరీ నదీ తీరంపై గల పెన్నాగడమ్ దగ్గర, నంధివర్మన్ జటిల పరాంతకనెడుంజయదయ్యాన్ అని పిలువబడే, వరుగుణ మహారాజుచే ఓడించబడ్డాడు.

ఒకటవ వరగుణుని కాలంలో పాండ్యుల ప్రాబల్యం పెరగడమనేది, క్రీ.శ. ఎనిమిదవ శతాబ్దపు చివరి భాగంలోని ప్రధాన విషయంగా చెప్పవచ్చు. నందివర్మ కొంగు, కేరళ రాజులతోస్నేహం ఏర్పరచుకొని పాండ్యులను ఎదుర్కొన్నప్పటికీ, కావేరీ నదిలోయ ప్రాంతంలో, దానికి ఉత్తర దిశలోని పల్లవ రాజ్యంలో, పాండ్యుల ఉనికి గుర్తించవలసిన విషయం. ఆ కాలంలో కొంగు ప్రాంతమంతా పాండ్య రాజ్యంలో భాగమై పోయింది.

అశ్వమేధయాగాన్ని జరిపించుటలో, నందివర్మ పేరుగాంచాడు. కంచిలోని వైకుంఠ పెరుమాళ్ దేవాలయంలోని ప్రాకారాలపై, ప్రారంభదశ నుండి తన పాలనానంతర కాలం వరకు జరిగిన పల్లవుల చరిత్ర శిల్ప రూపంలో చూడవచ్చు. ఒక రాజు చరిత్ర దేవాలయ ప్రాకారాలపై చిత్రీకరించడం, అరుదైన విషయం.

### 20.2.6 దంతివర్మన్

(క్రీ.శ. 796-817) కాలంలో, పల్లవ రాజ్యం 3వ గోవిందుని నాయకత్వంలో రాష్ట్రకూట దండయాత్రను ఎదుర్కొనవలసి వచ్చింది. క్రీ.శ. 803లో కాంచీపురం స్వాధీనపరచుకోబడి, పల్లవుల భూభాగంలో రాష్ట్ర కూటుల అధికృత ఏర్పరచబడింది. దంతివర్మ పాండ్యుల దండయాత్రను కూడా అడ్డగించలేకపోయాడు. రాష్ట్రకూట గోవిందుని మరణానంతరం, దంతివర్మ తొండైమండలమ్ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనపరచుకొన్నప్పటికి, క్రీ.శ. 817లో తెలుగుచోడరాజు శ్రీకాంత, పాండ్యరాజు శ్రీమార, ఇరువురూ రెండు వైపుల నుంచి, తొండై మండలాన్ని ఆక్రమించుకొన్నారు.

3వ నందివర్మ (క్రీ.శ. 829-853) దాదాపు 12 సంవత్సరాల పరాధీనం తరువాత, క్రీ.శ. 829లో తెల్లారు అనే చోట జరిగిన యుద్ధంలో పొందిన విజయం ఫలితంగా, నందివర్మ తొండై మండలాన్ని తిరిగి స్వాధీనపరచుకొన్నాడు. తరువాత కొద్ది రోజులలోనే ఇతడు, కొంగు, చోళ భూభాగాలపై తన అధికృతను సంపాదించుకొన్నాడు.

### 20.2.7 పల్లవుల పతనం

నృపతుంగవర్మన్ (క్రీ.శ. 854-880) పాండ్యరాజగు శ్రీమారను ఓడించాడు. పాండ్య సింహాసనాన్నధిష్ఠించిన వరగుణవర్మన్, ఇతనికి మిత్రుడైనాడు. కావేరిలోయ ప్రాంతం అప్పుడప్పుడు, పల్లవుల అధీనంలో వుండేది. దాయాది అయిన పల్లవ అపరాజితుడు, గంగ రాజగు మొదటి పృధ్వీపతి సహాయంతో, పల్లవులకు ప్రత్యర్థిగా నిలబడినాడు. క్రీ.శ. 877-78లో తిరుప్పురంబియామ్ వద్ద జరిగిన యుద్ధంలో, పాండ్య-పల్లవ సేనలు పరాజితులవడంతో, పల్లవ పతనానికి, చోళుల అధికృతకు దారి తీసింది. క్రీ.శ. 894లో ఆదిత్య చోళుడు అపరాజితవర్మను వధించడంద్వారా, పల్లవుల పాలనను అంతమొందించాడు.

## 20.3 బాదామి చాళుక్యులు:

ఉత్తర దక్కన్‌లో మొదటి పులకేశి ఒక క్రొత్త రాజ్యాన్ని స్థాపించాడు. జయసింహ, రణరాగ అనువారు, ఇతని పూర్వీకులు. మాల్‌ప్రభ నదీలోయలోనున్న పర్వత పంక్తులలో 'వాతాపి' అని ప్రసిద్ధికెక్కిన బాదామి అనేచోట, కోటను నిర్మించాడు. ఇది 'మహాకూట' అను ప్రసిద్ధ మత కేంద్రానికి, ఐహోలు లేదా అయ్యావోలు అనబడే ఒక ప్రసిద్ధ వర్తక కేంద్రానికి, సమీపాన వున్నది. క్రీ.శ. 543-4 తేదీగల బాదామి కోటలోని శాసనం, పులకేశిరాజు అశ్వ మేధయాగం చేసినట్లు, స్వతంత్ర హోదా ప్రదర్శించినట్లు, తెలుపుతోంది. మొదటి కీర్తివర్మ బనవాసి కదంబులను, కొంకణ మౌర్యులను, నలవంశం వారిని జయించి, ఉత్తర కర్ణాటకమునంతా తన అధీనంలోనికి తెచ్చాడు. కీర్తివర్మ మరణానంతరం, రెండవ పులకేశి పసివాడవటం చేత, రాజ ప్రతినిధిగా మంగళేశుడు సింహాసనాన్ని ఆక్రమించాడు. ఇతడు క్రీ.శ. 600 సంవత్సరంలో కాళచురి రాజైన బుద్ధరాజుతో



BRAOU

యుద్ధాలు చేసి, ఎక్కువ ధనాన్ని కొల్లగొట్టుకొని తెచ్చాడు. రెండవ పులకేశి మంగళేశునిపై ఎదురు తిరిగి, అతనిని ఒక యుద్ధంలో చంపాడు.

### 20.3.1 రెండవ పులకేశి (క్రీ.శ. 609-10 నుండి 642).

రెండవ పులకేశి పరిపాలనా కాలమొక ఉజ్వల ఘట్టం. దక్కన్‌లో చాళుక్య సామ్రాజ్య సార్వభౌమాధిపత్యానికి బాట వేసింది.

అప్పయిక, గోవిందులనే తిరుగుబాటు దారులను అణచివేసి, కదంబుల రాజధానగు బనవాసిపై దండయాత్ర జరిపి, దక్షిణ కర్ణాటక కోస్తా తీరంలో అళుపవంశంవారిని దక్షిణ కర్ణాటకలోని తళకాడ్‌గాంగుల నోడించాడు. ఈ విజయ యాత్రల తర్వాత, గాంగులతో వివాహ సంబంధాలనేర్పరచుకొని, కొంకణ మౌర్యులనోడించి, పూరి (ప్రస్తుత ఎలిఫెంటా) నగరాన్నాక్రమించుకొన్నాడు. ఉత్తరభారతంలోకి చాళుక్య అధికార విస్తరణ, ఇతని పాలనలో పేర్కొనతగిన ఘట్టం. నేటి గుజరాత్, మధ్యప్రదేశ్ ప్రాంతాలలో ఆనాడు వెలసిన లాట, మాళవ, గూర్జర రాజ్యాలను జయించాడు. దీనివల్ల, ఉత్తర భారత దేశాధినేతగానున్న హర్షునితో, వైరానికి ఇతడు దిగవలసి వచ్చింది. ఈ వైరం, చాళుక్యుల విజయంతో ముగిసింది. రెండు రాజ్యాలకు నడుమనున్న నర్మదా నది సరిహద్దుగ గుర్తింపబడింది.

ఉత్తర, దక్షిణ యుద్ధాల తరువాత, పులకేశి తూర్పు దక్కన్‌లో దిగ్విజయ యాత్ర ప్రారంభించాడు. కోసల, కళింగ రాజ్యాలపైకి దండెత్తి స్వైర విహారం చేసి, పిష్టపుర నగరాన్ని స్వాధీనం చేసుకొన్నాడు. ఆ పిమ్మట, దుర్జయ, విష్ణుకుండినుల అధికారాన్ని తగ్గించివేశాడు. చాళుక్య సేనలు పల్లవ రాజ్యం వరకు తరలి వెళ్ళినప్పటికి, కంచి సమీపంలోనున్న పుల్లలూరు దగ్గర, తిరుగుముఖం పట్టవలసి వచ్చింది. ఏది ఏమైనప్పటికి, పల్లవ సామ్రాజ్యంలోని ఉత్తర ప్రాంతాలు, చాళుక్య సామ్రాజ్యంలో లీనమైనాయి. ఆంధ్ర ప్రాంతంలోని కోస్తాతీరం, చాళుక్య సామంత రాజ్యంగా ఏర్పడింది. దీనిని, క్రీ.శ. 621లో, పులకేశి తన సోదరుడైన విష్ణువర్ధనునికి అప్పగించాడు. ఈ విధంగా వేంగి నుండి పరిపాలన గావించిన చాళుక్య వంశానికి, విష్ణువర్ధనుడు స్థాపకుడైనాడు. ఇతడి వంశం, మూలవంశం కంటే ఎంతో కాలం కొనసాగింది. క్రీ.శ. 625లో, పులకేశి పర్షియారాజు ఖుస్రూ ఆస్థానికి రాయబారిని పంపాడు.


పులకేశి మహారాజు తన పరిపాలన ఆఖరి దశాబ్దంలో, మరొకసారి పల్లవులపైకి దండెత్తినాడు. బాణులనోడించి, అటు నుండి పల్లవ సామ్రాజ్యంలోకి ప్రవేశించాడు. అనేక యుద్ధాలలో ఇతడు ఓడిపోయాడు. వీటిలో పరియాల, మనిమంగళ యుద్ధాలు ముఖ్యమైనవి.

పల్లవ రాజగు నరసింహవర్మన్, చాళుక్య సామ్రాజ్యం సడిబొద్దు వరకు చొచ్చుకువచ్చి, బాదామిని ఆక్రమించాడు. ఇరుసైన్యాల మధ్య జరిగిన ఒక యుద్ధంలో, పులకేశి మరణించాడు. దీనితో, నరసింహవర్మ దక్షిణానికి తిరిగి వెళ్ళిపోయాడు. చాళుక్య సామ్రాజ్యంలో తరువాత 12 సంవత్సరాలు నిర్వీర్యంగా గడిచిపోయాయి.

### 20.3.2 విక్రమాదిత్య

విక్రమాదిత్యుడు తన సోదరుడైన జయసింహవర్మన్, గంగరాజగు దుర్వినీతల సహాయ సంపత్తులతో, పోగొట్టుకొన్న ప్రాంతాలను తిరిగి స్వాధీనపరచుకొని, సామంత రాజులను అదుపులోనికి తెచ్చుకొన్నాడు. క్రీ.శ. 654-55లో ఇతడి పాలన ఆరంభమైంది. కోస్తా ఆంధ్ర ప్రాంతంలో ఇతని శాసనాలు, మొదటి నుండి అగుపడతాయి. రెండవ మహేంద్ర వర్మను కర్ణాటక ప్రాంతంలో ఓడించాడు. పరమేశ్వర వర్మ పాలనాకాలంలో విక్రమాదిత్యుడు సైన్యంతో కంచిని సమీపించినప్పుడు, పరమేశ్వర వర్మ కంచి నుండి పరారయ్యాడు. పాండ్యరాజు కోచ్చాడయన్‌తో మైత్రి ఏర్పరచుకొని, కావేరి నది లోయవరకు వెళ్ళి, తర్వాత విక్రమాదిత్యుడు ఉరయ్యూర్ వద్ద తన సేనలను విడిది చేశాడు. భూవిక్రముని ఆధిపత్యంలోని గాంగసేనలను, పరమేశ్వర వర్మ ఎదుర్కొన్నాడు. పల్లవరాజు ఓడిపోయినప్పటికీ చాళుక్య సామ్రాజ్యంలోకి ఎదురు దండయాత్రను జరిపి, పెరువనల్లూరు వద్ద చాళుక్య సేనను ఓడించాడు.

ఇదే కాలంలో జయసింహవర్మ లాట, దక్షిణ గుజరాత్ ప్రాంతాలపై గవర్నర్‌గా నియమితుడైనాడు.




BRAOU

### 20.3.3 వినయాదిత్య: (క్రీ.శ. 681-96)

వినాయదిత్యుని పాలన శాంతియుతంగా నడిచిపోయింది. ఉత్తరభారతంలోకి ఇతడు కావించిన దండయాత్ర, అతని ఒకే ఒక దండయాత్రగా, అతడి శాసనాలలో కానవస్తుంది. అయితే, ఈ దండయాత్రను గూర్చిన వివరాలు కానరావు.

### 20.3.4 విజయాదిత్య: (క్రీ.శ. 696-733)

శాంతియుత పరిపాలనకు ఇతడి పాలనా కాలం ప్రసిద్ధికెక్కింది. ఈ కాలంలో పట్టడకల్, లేదా కిసువలోల్ సుందరరామంగా తీర్చిదిద్దబడి, పట్టాభిషేకోత్సవాలకు ప్రత్యేకంగా కేటాయించబడింది. యువరాజు కుమారుడైన రెండవ విక్రమాదిత్యుడు, గాంగ రాకుమారుడు ఇరియప్ప నాయకత్వంలో పల్లవరాజ్యంపైకి దండెత్తి, అపార ధనాన్ని కొల్లగొట్టుకొచ్చాడు. పల్లవరాజు పరమేశ్వర వర్మ విళాందెవద్ద జరిగిన యుద్ధంలో, గాంగరాజు చేతిలో మృతుడైనాడు.

### 20.3.5 రెండవ విక్రమాదిత్య: (క్రీ.శ. 733-44)

ఇతడు తన తొలి పాలనాకాలంలో, సింధు ప్రాంతంలో పెరుగుతున్న అరబ్బుల అధికారాన్ని, దక్కన్‌లోకి వారు కావించిన దాడులను ఎదుర్కొనవలసి వచ్చింది. గుజరాత్‌లోని చాళుక్య వంశ రాజకుమారుడగు పులకేశి, రాష్ట్రకూట రాజు దంతిదుర్గ సహాయంతో, వీటిని కొంతవరకు విజయవంతంగా అరికట్టగలిగినాడు. గతంలో చాళుక్య పులకేశిఎదుర్కొన్న తీవ్ర పరాభవానికి ప్రతిచర్యగా, క్రీ.శ. 740లో పల్లవరాజ్యంపైకి దండెత్తి, కంచినాక్రమించి, కొంత కాలం తర్వాత దానిని వదిలివేసినాడు.

### 20.3.6 కీర్తివర్మ: (క్రీ.శ. 744-5)

ఇతడు ఈ వంశంలో కడపటి వాడు. ఇతడి కాలంలో కూడా ఆఖరుసారిగా, చాళుక్యులు పల్లవరాజ్యంపై దండెత్తి, విశేషంగా కొల్లగొట్టినాడు. క్రీ.శ. 752-753 నాటికి ఎల్లోరా ప్రాంతాన్ని పరిపాలించిన దంతిదుర్గ, దక్కన్‌లో చాళుక్య అధికారాన్ని అంతమొందించటంలో విజయవంతుడయ్యాడు.

**I మీ అవగాహనను పరీక్షించుకోండి**

1) రెండవ పులకేశిని ఓడించిన పల్లవరాజెవరు?

2) -------------------------- రాజు మరణంతో పల్లవుల పరిపాలన అంతమొందెను.

3) వేంగీ చాళుక్య రాజ్యస్థాపకుడెవరు?

## 20.4 రాష్ట్రకూటులు

### 20.4.1 దంతిదుర్గ: (క్రీ.శ. 752-56)

ఇతడు రాష్ట్రకూట వంశస్థాపకుడు. తన విజయవంతమైన దండయాత్రలో కోసల, కళింగ, శ్రీశైల ప్రాంతాలను ముట్టడించి, పల్లవరాజగు నందివర్మతో తలపడ్డాడు. తరువాత తన కుమార్తె యగు రేవను, పల్లవరాజుకిచ్చి వివాహం చేశాడు.

BRAOU

గంగరాజు రాచమల్లు కుమారుడు గాంగ ఎరయ, ఇతర రాజుల సహాయంతో ఎదురు తిరిగి, రాష్ట్ర కూట అధికారానికి ముప్పు తెచ్చాడు. బంకేశ నాయకత్వంలో రాష్ట్ర కూట సేనలు గంగవాడి ప్రవేశించి, తిరుగుబాటును అణచివేశాయి. అదే సమయంలో యువరాజు కృష్ణ లాటరాజగు ధృవ తిరుగుబాటు చేయటంచేత, బంకేశ వెంటనే రాజధానికి తిరిగి రావలసి వచ్చింది. ఈ తగాదాలలో లాటరాజగు ధృవ మరణించగా, అతడి కుమారుడు అకలంకవర్ష, మనుమడు ధృవ, తిరుగుబాటును కొనసాగించారు. గూర్జర పాలకుడు మిహిర భోజుడు, లాటరాజ్యంపై దండెత్తి వచ్చిన కారణంగా, రెండవ ధృవుడు యుద్ధాన్ని కొనసాగించలేకపోయాడు. కాగా, ఇతడు అమోఘవర్షునితో సంధి కుదుర్చుకొన్నాడు.

బంకేశ రాజధానికి తిరిగి రావడం చేత, గంగవాడిలోని పరిస్థితులను చక్కబరచే బాధ్యతను అమోఘవర్షుడు, గుణగ విజయాదిత్యునికి ఒప్పచెప్పాడు. ఈ దండయాత్రలో గుణగ, మొదట నోలంబవాడి ప్రవేశించి, అక్కడ రాజు 'మంగి'ని వధించాడు. తరువాత, గుణగ సేవలు గంగవాడిని ప్రవేశించి, నీతిమార్గను సంధికి లొంగునట్లుగా చేశాయి.

ఈ విధంగా కొనసాగిన అమోఘవర్షుని 64 సంవత్సరాల దీర్ఘపాలనా కాలంలో, రాష్ట్ర కూట అధికారం అనేకసార్లు సవాళ్ళను ఎదుర్కొనవలసి వచ్చింది. ఏది ఏమైనప్పటికి, రాష్ట్ర కూటులు యావత్తు దక్కన్‌లో, దక్షిణ భారతంలో, తమ ఔన్నత్యాన్ని నిలుపుకున్నారు.

### 20.4.7 మూడవ కృష్ణుడు: (క్రీ.శ. 880-914)

క్రీ.శ. 800లో మూడవ కృష్ణుడు, తండ్రి తర్వాత సింహాసనాధీశుడైనాడు. గూర్జరరాజగు మొదటి భోజుడు రాష్ట్రకూట రాజ్యంపై దండెత్తిరాగా, అతడిని త్రిప్పి కొట్టారు. కాని, మూడవ కృష్ణుడు వేంగి చాళుక్య రాజు గుణగ విజయాదిత్యునితో పోరాడవలసి వచ్చింది. పాండురంగ ఆధిపత్యంలోన వేంగి సేనలతో పరాజయం పొంది, అక్కడి నుండి పారిపోయి, చేది రాజగు కర్క ఆస్థానంలో తలదాచుకొన్నాడు. తరువాత జరిగిన యుద్ధంలో రాష్ట్రకూట సేనలు ఓడిపోగా, కృష్ణుడు బంది అయినాడు. అయితే విడుదలయిన తర్వాత తిరిగి పరిపాలనగావించాడు. ఈ విధంగా క్రీ.శ. 892లో గుణగ విజయాదిత్యుని పాలనాంతం వరకు, కృష్ణుడు వేంగి ఆధిపత్యాన్ని అంగీకరించవలసి వచ్చింది. గుణగ మరణించిన వెంటనే, కృష్ణుడు వేంగిని ఆక్రమించుకొన్నాడు. కాని, అతి త్వరలోనే వేంగిరాజు, భీమ తిరిగి వేంగిని స్వాధీనపరచుకొన్నాడు. తర్వాత, కృష్ణుడు వేంగిపై దండెత్తాడు కాని, పూర్తిగా ఓడిపోయాడు.

ఆదిత్యుడు మరణించిన తరువాత, చోళ రాజ్య రాజకీయాలలో కూడా కృష్ణుడు జోక్యం చేసుకొన్నాడు. చోళరాజ్యాధిపత్యం కన్నరకు కట్టబెట్టాలనే ధ్యేయంతో, బాణ, వైడుంబరాజులను కూడకట్టుకొని, చోళ రాజ్యంపై కృష్ణ దండెత్తాడు. కాని, గాంగరాజైన రెండవ పృథ్వీపతి సహాయంతో, పరాంతకుడు క్రీ.శ. 914లో కృష్ణుడిని ఓడించాడు.

### 20.4.8 మూడవ ఇంద్రుడు: (క్రీ.శ. 915-967)

మూడవ ఇంద్రుడు క్రీ.శ. 915లో, రాజ్యానికి వచ్చాడు. ఇతడు కనోజ్ రాజైన, ప్రతీహార వంశుడైన ఒకటవ మహీపాలునిపై దాడిచెడలి, రాష్ట్ర కూట ఆధిక్యతను ప్రదర్శించాడు. ఒకటవ అమ్మ కాలంలో వేంగి రాజ్యంలో, సింహాసనానికి అనేక మంది ప్రత్యర్థులుండటం వలన, రాష్ట్ర కూటులు వేంగిపై తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు.

### 20.4.9 మూడవ కృష్ణుడు: (క్రీ.శ. 939)

క్రీ.శ. 939లో మూడవ కృష్ణుడు సింహాసనాన్నధిష్టించేవరకు, రెండవ అమోఘవర్షుడు, నాల్గవ గోవిందుడు, మూడవ అమోఘ వర్షుడు, వరుసగా రాష్ట్ర కూట సింహాసనాన్నధిష్టించారు. మూడవ కృష్ణుడు సమర్థుడైన పాలకుడు. మిత్రుడైన గాంగబూతుగ సహాయంతో, చోళ రాజ్యంపై దండెత్తి, తక్కోళం వద్ద జరిగిన యుద్ధంలో, చోళ రాకుమారుడగు రాజాదిత్యను సంహరించి, తొండై మండలాన్ని స్వాధీనపరచుకొని, పాలన గావించుటకు అక్కడ రాష్ట్రకూట పరిపాలకులను నియమించివచ్చాడు. దక్షిణాన మరికొంత దూరం ప్రయాణించి, రామేశ్వరం దగ్గర విజయ స్తంభాన్ని నెలకొల్పాడు.



BRAOU

వేంగి రాజ్యంలో కూడా, యువరాజైన రెండవ అమ్మకు ప్రత్యర్థులయిన దావార్ణవ, బాడప, తైల, తరవున జోక్యం కలిగించుకొని, రాష్ట్రకూట అధిపత్యాన్ని కొనసాగించ యత్నించాడు. క్రీ.శ. 963లో పారమార రాజగు హర్షశియాకను ఓడించి, కృష్ణుడు మరోసారి రాష్ట్రకూట అధిపత్యాన్ని నిరూపించాడు.

### 20.4.10 కొట్టిగ: (క్రీ.శ. 967-973)

క్రీ.శ. 967లో కొట్టిగ సింహాసనాన్నధిష్ఠించాడు. తన ఓటమికి ప్రతీకారంగా, క్రీ.శ. 972-3లో పారమార రాజు రాష్ట్రకూట రాజ్యంపైకి దండెత్తి, మాన్యఖేటంలో ప్రవేశించాడు. కాని, రాష్ట్ర కూటులు వారిని పారద్రోలినారు.

### 20.4.11 రాష్ట్ర కూట పతనం

కొట్టిగ మరణం తరువాత క్రీ.శ. 973లో, రెండవ కర్క సింహాసనానికి వచ్చాడు. అయితే చాళుక్య సామంతరాజగు రెండవ తైల, ఇతనిని తరిమివేశాడు. రాష్ట్రకూట అధిపత్యాన్ని పునః స్థాపించడానికి కర్క, గాంగ నరసింహ చేసిన ప్రయత్నాలన్నీ, తైల ముందు విఫలమైనాయి.

## 20.5 తంజావూరు చోళులు

సంగమయుగ చోళుల అనంతరం, కావేరి నది లోయ ప్రాంతాన్ని కలభ్రలు ఆక్రమించిన తరువాత, చోళులు కనుమరుగయ్యారు. మళ్ళీ క్రీ.శ. 9వ శతాబ్ది మధ్య భాగంలో విజయాలయ కాలంలో, చోళులు కావేరీ నదీలోయ ప్రాంతానికి అధిపతులైనారు. క్రీ.శ. 850 ప్రాంతంలో, 'ముత్తరైయార్' అనువారినోడించి, విజయాలయ చోళుడు తంజావూరు అధిపతి అయినాడు. పాండ్యులు కావేరిలోయ ప్రాంతాన్ని ఆక్రమించడంతో, విజయాలయ పాలనకు భంగం వాటిల్లింది. క్రీ.శ. 878లో తిరుపురంబియన్ వద్ద పల్లవులలో యిరు పక్షాలవారికి మధ్య జరిగిన పోరులో చోళరాజయిన ఒకటవ ఆదిత్యుడు అందరికంటె ఎక్కువగా లాభపడినాడు. గాంగ రాజగు రెండవ పృథ్వీపతితో, చేరరాజు స్థాణురవితో, ఇంకా 'భూతి ఇఖ్ఖుక్కయ్యల్'లలో ఒకటవ ఆదిత్యుడు మైత్రిని ఏర్పరచుకొన్నాడు. పల్లవుల పదచ్యుతి, అపరాజితవర్మ మరణం, ఆదిత్యుడు సాధించిన ఘనవిజయాలు. క్రీ.శ. 894-98 కాలానికి చెందిన తొండై మండలంలోని ఇతని శాసనాలు, చోళ అధికార విస్తరణకు ప్రత్యక్ష నిదర్శనాలు. చిత్తూర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని తొండైమనాడ్‌వద్ద ఆదిత్యుడు చనిపోయాడు. అదేచోట, అతని కుమారుడు పరాంతకుడు, ఆదిత్యుని స్మృతి ఆలయాన్ని నిర్మించాడు.

### 20.5.1 పరాంతకుడు: (క్రీ.శ. 907-954)

క్రీ.శ. 907లో పరాంతకుడు రాజ్యానికి వచ్చాడు. ఇతడు తన మూడవ పాలనా సంవత్సరంలో పాండ్యనాడుపై దండెత్తి, నాల్గవ రాజసింహను ఓడించాడు. ఇదే కాలంలో, పరాంతకుని సవతి సోదరుడయిన కన్నరదేవ అభ్యర్థనను మన్నించి, రాష్ట్రకూట రాజగు రెండవ ఇంద్రుడు చోళ భూభాగాలను ముట్టడించాడు. ఈ విజయయాత్రలో పరాంతకునకు రెండవ గాంగ పృథ్వీపతి తోడి నిలవగా, బాణులు, వైదుంబులు, రాష్ట్ర కూటులను బలవరిచారు. వల్లమ్ వద్ద జరిగిన యుద్ధంలో పరాంతకుడు విజయం సాధించి, బాణుల రాజ్యాన్ని ఆక్రమించుకొని, దానిని గాంగులకు బహుమతిగా ప్రదానం చేశాడు. ఈ యుద్ధం తరువాత, పరాంతకుడు, 'వీరచోళ' అనే బిరుదును ధరించాడు.

క్రీ.శ. 915లో పరాంతకుడు, పాండ్యరాజగు రాజసింహపై దండెత్తి, అతడు సింహళంలో తలదాచుకొనునట్లు చేశాడు. దీనితో పాండ్యనాడు, చోళనాడులో అంతర్లీనమైంది.

రాష్ట్ర కూటరాజు కృష్ణుడు చోళ రాజ్యాన్ని ముట్టడించగా, తక్కోళం వద్ద జరిగిన యుద్ధంలో యువరాజగు రాజాదిత్యను సంహరించాడు. దీనితో, క్రీ.శ. 944 నాటికి తొండై (మండలం)నాడు, రాష్ట్రకూట రాజ్యంలో ఒక భాగమైంది. రాష్ట్రకూటులు రామేశ్వరం వరకు తమ సేనలను నడిపారు. క్రీ.శ. 954లో పరాంతకుడు మరణించునంత వరకు, చోళనాడును మాత్రం తన అధీనంలో వుంచుకొన్నాడు.

పరాంతకుని తరువాత, గండరాదిత్య అతని తర్వాత (క్రీ.శ. 957-73) రెండవ సుందర చోళుడు వీరపాండ్యుని పరాజితుని చేసి, పురాతన చోళ రాజ్యాన్ని పునరుద్ధరించగా, అతడి కుమారుడు రెండవ ఆదిత్యుడు,



B R A O U

ఉత్తరాన తొండైనాడును జయించాడు. క్రీ.శ. 965లో గండరాదిత్య, అతడి భార్య సెంబియన్ మహాదేవికి జన్మించిన ఉత్తమ చోళునిచేతిలో సుందరచోళుడు హతుడైనాడు. దీనివలన, సుందర చోళుడు ఉత్తమచోళునే వారసునిగా నియమించవలసి వచ్చింది. ఉత్తమ చోళుని పాలనా కాలంలో, (క్రీ.శ. 971-88) చోళ సామ్రాజ్యం ఎంతో పటిష్ఠత చెందింది. రాష్ట్ర కూటుల నుండి తొండై మండలాన్ని కూడా స్వాధీనం చేసుకొన్నాడు.

### 20.5.2 రాజరాజు: (క్రీ.శ. 985-1012)

ఒకటవ రాజరాజు అధికార స్వీకరణతో, చోళ సామ్రాజ్యవాదవిధానం అరంభమైంది. ఇతడు కావించిన దండయాత్రల వలన, పడినాడుదాటి, వేనాడు, కేరళ, కదమలైనాడు, గంగవాడి, బనవాడి, దోలంబవాడి, రట్టపడి వంటి ప్రాంతాలన్నీ చోళ సామ్రాజ్యంలోనికి వచ్చాయి. తూర్పు చాళుక్యుల రాజధానియగు వేంగి, చోళ సామ్రాజ్యంలో ఒక భాగమైంది. శక్తివర్మ తమ్ముడు విమలాదిత్యునికి, రాజరాజు తన కుమార్తె కుందవాయ్‌నిచ్చి వివాహం చేశాడు.

క్రీ.శ. 933లో సింహళం, మలదీవులపైకి, రాజరాజు చేసిన నౌకా దండయాత్రలు ప్రత్యేకంగా పేర్కొనదగినవి. సింహళంలోని ఉత్తర భాగాన్ని స్వాధీనపరచుకొని, దానికి 'ముమ్మడి చోళ మండలం' అని నామకరణం చేశాడు.

వేంగి రాజ్యంలో చోళాధిపత్యం కొనసాగుతున్న కారణంగా, క్రీ.శ. 1006లో పశ్చిమ చాళుక్య రాజగు సత్యాశ్రయుడు వేంగిపైకి దండెత్తినాడు. చోళ యువరాజు రాజేంద్రుని నాయకత్వంలో చోళసేనలు, చాళుక్య భూభాగాలను కొల్లగొట్టి, మాన్యఖేట, బనవాసిలను ధ్వంసం చేశాయి. రాయచూర్ సంగమ ప్రాంతంలో అధిక భాగాన్ని స్వాధీన పరచుకొన్నాయి. వేంగిని ముట్టడించిన చాళుక్య సేనలను, చోళుల మరొక సేన తరిమి గొట్టి, కొల్లిపాకను పట్టుకొంది. ఈ విధంగా సత్యాశ్రయరాజు వెనుకకు తరమబడి, సంధి చేసికోవలసి వచ్చింది. చోళ సేనలు యుద్ధంలో కొల్లగొట్టిన అపార ధనమంతా రాజరాజుచేత నిర్మితమైన తంజావూరులోని బృహదీశ్వరాలయానికి దానమీయబడింది.

శ్రీ విజయ సామ్రాజ్యంతో మైత్రి సంబంధాలు కొనసాగినాయి. నాగపట్టణం వద్ద, ఈ దేశం రాజొక బౌద్ధ విహారాన్ని నిర్మించాడు.

### 20.5.3 రాజేంద్ర చోళుడు: (క్రీ.శ. 1012–44)


ఇతడి కాలంలో చోళ ప్రాభవం తారా మండలాన్నందుకొన్నది. ఇతడు శ్రీలంకను జయించి, ఐదవ మహిందను బందీని చేశాడు. పాండ్య, కేరళ ప్రాంతాలను స్వాధీనపరచు యాత్రలను పంపించాడు. వీనిలో ఒకటి రాయచూర్ సంగం ప్రాంతంలోని చాళుక్య సేనలను ముట్టడించి, మస్కి వద్ద జయసింహను ఓడించాయి. దీనితో, ఇరు రాజ్యాల వారికి తుంగభద్రానది సరిహద్దుగా గుర్తింపబడింది. వేంగిలోని చోళ సైన్యాలు విజయాదిత్యుని పరాజితుని చేసి, కళింగాన్ని ముట్టడించినాయి. క్రీ.శ. 1025లో శ్రీవిజయపైకి పంపిన నౌకా దండయాత్ర, విజయవంతమైంది. శ్రీవిజయ రాజధానిని, కదారమ్‌లను జయించి, శ్రీవిజయ రాజైన సంగ్రామ విజయోత్తుంగవర్మన్‌ను బంధించి, పిమ్మట విడుదల చేశాడు. చోళ, చైనా దేశాల మధ్య, దౌత్య సంబంధాలు నెలకొన్నాయి. క్రీ.శ. 1016, 1033, 1037 సంవత్సరాలలో, చైనాకు రాయబారులు పంపబడ్డారు. పాండ్య, శ్రీలంక ప్రాంతాలలో చెలరేగిన తిరుగుబాటును అణచివేశారు. కాని, చాళుక్య సోమేశ్వరునికి, చోళులకు మధ్య గల వైరం మాత్రం, నిర్దిష్టంగా ముగియలేదు.

### 20.5.4 రాజాధిరాజు: (క్రీ.శ. 1044–1054)

వేంగి రాజ్యంనుండి చాళుక్యులను తరిమి వేయటంకోసం, రాజాధిరాజు చాళుక్యులతో పోరు సల్పవలసి వచ్చింది. చాళుక్యులను ధాన్యకటకం వద్ద పరాజయం చేసి, కొల్లిపాకను ధ్వంసం చేశాడు. పడమటి దిక్కున చోళ సైన్యం కల్యాణ వరకు సాగి, ఆ నగరాన్ని చుట్టుముట్టినాయి. ఈ విజయానికి గుర్తుగా, రాజాధిరాజు 'విజయ రాజేంద్ర' అనే బిరుదును ధరించాడు. రెండవ యుద్ధం, క్రీ.శ. 1054లో జరిగింది. ఇందులో చాళుక్య సేనలు వేంగినాక్రమించికొని, కంచిని కొల్లగొట్టినాయి. కొప్పమ్ వద్ద జరిగిన రణ రంగంలో, రాజాధిరాజు హతుడైనాడు. అయినప్పటికి, చోళ సేనలు పోరాటాన్ని కొనసాగించ విజయం సాధించాయి.



BRAOU


నర్మదనది
తపతి నది
అజంత
పైఠాన్
వరంగల్
వెంగి
బాదామి
మంగళూరు
నెల్లూరు
బంగాళాఖాతం
కంచి
మద్రాస్
మహాబలిపురం
తంజావూర్
మధుర
చోళసామ్రాజ్యం
అనురాధాపుర
సిలోన్
హిందూ మహాసముద్రము
N

BRAOU

### 20.5.5 రెండవ రాజేంద్రుడు: (క్రీ.శ. 1052-64)

ఇతడు చాళుక్యులతోడి యుద్ధాలలో విజయాన్ని సాధించాడు.

### 20.5.6 వీర రాజేంద్రుడు: (క్రీ.శ. 1063-68)

ఇతడు వేంగి చాళుక్యులతో పోరాడినాడు. కాని, నిర్దిష్టమైన విజయాన్ని సాధించలేకపోయాడు. క్రీ.శ. 1068లో సోమేశ్వరుని మరణం తరువాత, అతని కుమారుడు ఆరవ విక్రమాదిత్యునికి అన్నగారైన రెండవ సోమేశ్వరుని పదవిచ్యుతుని చేయటంలో, వీర రాజేంద్రుడు ఎంతో సహాయం చేశాడు. విక్రమాదిత్యునికి తన కుమార్తెనిచ్చి పెండ్లి చేశాడు. దీని ఫలితంగా, చాళుక్య సామ్రాజ్య దక్షిణ భాగానికి విక్రమాదిత్యుడు, ఉత్తర భాగానికి సోమేశ్వరుడు పాలకులైనారు. దీనితో, చాళుక్య-చోళ సంఘర్షణ సమాప్తమైంది.

వీరరాజేంద్రుని మరణంతో చోళ ప్రధాన వంశమంతరించి పోయి తూర్పు చాళుక్య రాకుమారుడైన రాజేంద్రుడు, చోళ రాజ్యానికి రాజైనాడు. ఇతడే కుళోత్తుంగ చోళుడు.

### 20.5.7 కుళోత్తుంగ చోళుడు: (క్రీ.శ. 1070–1122)

చాళుక్య విక్రమాదిత్యునిపై ఇతడు సాధించిన విజయం, సింహాసనంపై యితనికి స్థిరమైన స్థానాన్ని సంపాదించిపెట్టింది. కళింగాన్ని జయించాడు. పాండ్య రాజ్యంలో చెలరేగిన అల్లర్లను అణచివైచి, సైనిక వలసలను స్థాపించాడు. పరిపాలన చివరికాలంలో, గంగవాడిని హోయసలులకు వదులుకోవలసి వచ్చింది. చైనా శ్రీవిజయలతో, దౌత్య సంబంధాలు కొనసాగినాయి.

### 20.5.8 విక్రమ చోళుడు: (క్రీ.శ. 1118-35)

ఇతడు పశ్చిమ చాళుక్య సోమేశ్వరునికి వ్యతిరేకంగా, క్రీ.శ. 1133లో అనేక విజయాలను సాధించాడు. కోలారు ప్రాంతంలోని కొన్ని భూభాగాలపై చోళ అధికారాన్ని పునఃస్థాపించాడు.

### 20.5.9 రెండవ కుళోత్తుంగుడు: (క్రీ.శ. 1135-50)

ఇతడి పరిపాలన శాంతియుతంగా సాగింది. క్రీ.శ. 1146-72 కాలంలో పాలించిన రెండవ రాజరాజు పాలనలో, కేంద్రాధికారం బలహీనమైంది.

### 20.5.10 రాజాధిరాజు: (క్రీ.శ. 1166-86)

ఇతడి కాలంలో పాండ్య సింహాసనానికి కులశేఖర పాండ్యుడు, పరాక్రమ పాండ్యులిరువురూ పోటీ పడినారు. రాజాధిరాజు సహాయంతో, కులశేఖర పాండ్యుడు సింహాసనాధీశుడైనాడు. కాని, కులశేఖరుడు, సింహళ సమాఖ్య శిబిరంలో చేరటం చేత, రాజాధిరాజు ఇతడిని పదవీభ్రష్టుని చేసి, వీర పాండ్యునికి సింహాసనాన్ని కట్టబెట్టినాడు. ఈ విధంగా ప్రారంభమయిన పాండ్యపాలన తరువాతి కాలంలో బలపడి, చోళపాలనను తుదముట్టించింది. రాజాధిరాజు కాలంలోనే, శంబువరయారులు, కాడవరాయరులు, తెలుగుచోడులు వంటి సామంత రాజవంశాలు, చిన్న చిన్న యుద్ధాలు చేసి, తమలో నూతన సంబంధాలనేర్పరచుకొని, కేంద్రాధికారంతో ఎట్టి నిమిత్తం లేకుండా, క్రమక్రమంగా స్వతంత్రులుగా వ్యవహరించడం ప్రారంభించారు.

### 20.5.11 చోళులపతనం

మూడవ రాజరాజు (క్రీ.శ. 1216-60), మూడవ రాజాధిరాజు (క్రీ.శ. 1246-79)ల పరిపాలనా కాలంలో, పాండ్యులు, కాడవ నాయకులు, అధికారంలోకి వచ్చారు. జటావర్మ సుందర పాండ్యుని హయాంలో జరిగిన పరాజయంతో, చోళాదిపత్యం కుప్పకూలిపోయి, చోళరాజ్యం 'చోళమండలం' పేరుతో, పాండ్య రాజ్యంలో రక్షిత రాజ్యంగా మారిపోయింది.



BRAOU

## II. మీ అవగాహనను పరీక్షించుకోండి

1) రాష్ట్రకూట రాజ్య స్థాపకుడెవరు?

2) రాష్ట్ర కూటుల పరిపాలనా కాలమేది?

3) రాజరాజ చోళుని ముఖ్యమయిన దిగ్విజయాలేవి!

## 20.6 సంగ్రహంగా

1) పల్లవులు కంచి నుండి క్రీ.శ. 6వ శతాబ్దం నుండి 9వ శతాబ్దం వరకు పరిపాలించిరి. వారిలో మొదటి మహేంద్రవర్మ, మొదటి నరసింహవర్మ అందరికంటే గొప్ప రాజులు

2) చాళుక్యులు, ఉత్తర దక్కన్ ప్రాంతంలో క్రీ.శ. 6వ శతాబ్దం నుండి 8వ శతాబ్దం వరకు పరిపాలించిరి. వారిలో రెండవ పులకేశి అందరికంటే గొప్పరాజు.

3) రాష్ట్రకూటులు క్రీ.శ. 8వ శతాబ్దం నుండి 10వ శతాబ్దం వరకు పాలించిరి.

4) క్రీ.శ. 8వ శతాబ్దం మధ్య కాలంలో చోళులు శక్తివంతమయినారు. వారు క్రీ.శ. 13వ శతాబ్దం వరకు పరిపాలించినారు. వారిలో మొదటి రాజరాజు, రాజేంద్ర చోళుడు అందరికంటే గొప్ప రాజులు.

## 20.7 మీ అవగాహనను పరీక్షించుకోండి: జవాబులు

I 1) మొదటి నరసింహవర్మ

2) అపరాజిత

3) విష్ణువర్ధన

II 1)దంతిదుర్గ

2) క్రీ.శ. 8వ శతాబ్దం నుండి 10వ శతాబ్దం వరకు

3) మొదటి రాజరాజు దండయాత్రలు చోళ సామ్రాజ్యాన్ని విస్తరింపచేసినాయి. అతను గంగవాది, బనవాది, నొలంబవాది రాజ్యములను జయించి చోళ రాజ్యాన్ని కేరళ వరకు విస్తరించినాడు. వేంగీ రాజ్యం కూడా చోళ రాజ్యంలో భాగమయింది. రాజ రాజు. నావికా దళాలను, శ్రీలంక, మాల్దీవులకు పంపినాడు. శ్రీలంకలోని ఉత్తర ప్రాంతాన్ని రాజరాజు సైన్యం ఆక్రమించుకుంది.

## 20.8 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయుము**

1) రాజకీయ అధికృత కొరకు, పల్లవ, చాళుక్యుల మధ్య జరిగిన సంఘర్షణను వివరింపుము.

2) నందివర్మ ఘన కార్యములను తెలుపుము.



BRAOU

3) రెండవ పులకేశి ఘన కార్యములను వివరింపుము

4) దక్కన్, దక్షిణ భారతదేశంలో రాజరాజు, రాజేంద్ర చోళుడు, చోళ సామ్రాజ్యమును ఎట్లు విస్త రించిరి?

II క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయుము.

1) మొదటి మహేంద్రవర్మ ఘన కార్యములను తెలుపుము.

2) మొదటి నరసింహవర్మ కాలము ప్రాముఖ్యతను తెలుపుము.

3) రాష్ట్ర కూటుల రాజకీయ ఆధిక్యతకు మూడవ గోవిందుడు చేసిన సేవలను వివరింపుము.

4) మొదటి అమోఘవర్షుడి ఘన కార్యములను క్లుప్తముగా తెలుపుము.

## 20.9 ఉపయుక్త గ్రంథాలు


1. Nilakanta Sastry, K.A. : *A History of South India from prehistoric times to the fall of Vijayanagar*
2. Nilakanta Sastry, K.A. : *The Cholas*
3. Majumdar, R.C. (Ed) : *The History and Culture of the Indian people, Vol. III, IV, & V.*
4. Romila Thapar : *History of India*
5. Srinivasan, K.R. : *South Indian Temples*
6. Yazdani, G. (Ed) : *The Early History of the Deccan*
7. వారణాసి యశోదాదేవి & బి.యస్.యల్.హనుమంతరావు : భారతదేశ చరిత్ర-సంస్కృతి, ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ


– రాజేంద్రప్రసాద్.

BRAOU

# భాగం-21 దక్కన్, దక్షిణ భారతదేశంలో క్రీ.శ. 7వ శతాబ్దం నుండి 13వ శతాబ్దం వరకు పరిస్థితులు

విషయక్రమం


21.0 లక్ష్యాలు

21.1 పరిచయం

21.2 సామాజిక నిర్మాణం

21.3 ఆర్థిక పరిస్థితులు

21.3.1 వ్యవసాయం

21.3.2 వ్యాపారం

21.4 సాహిత్యం

21.4.1 సంస్కృతం

21.4.2 తమిళం

21.4.3 కన్నడం

21.4.4 తెలుగు

21.5 మత పరిస్థితులు

21.5.1 శైవమతం

21.5.2 వైష్ణవమతం

21.5.3 బౌద్ధ మతం

21.5.4 జైన మతం

21.5.5 అద్వైతం-శంకరుడు

21.6 కళ, వాస్తుకళ

21.6.1 రాతితో మలచిన గుహాలయాలు

21.6.2 కట్టడ దేవాలయాలు

21.6.3 చోళుల దేవాలయాలు

21.6.4 బృహదీశ్వరాలయం

21.6.5 చాళుక్య దేవాలయాలు

21.6.6 నవబ్రహ్మ ఆలయాలు

21.6.7 రాష్ట్రకూట దేవాలయాలు

21.6.8 చిత్రలేఖనం

21.7. సంగ్రహంగా


BRAOU

21.8 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు

21.9 పరీక్ష నమూనా ప్రశ్నలు

21.10 ఉపయుక్త గ్రంథాలు

## 21.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వలన క్రింద చెప్పబడిన విషయాలు తెలుసుకొనవచ్చును.

1) దక్కన్, దక్షిణ దేశంలలో, క్రీ.శ. 7-13 శతాబ్దముల మధ్య కాలంలోని సాంఘిక, ఆర్థిక పరిస్థితులు.

2) క్రీ.శ. 7-13 శతాబ్దముల మధ్య కాలంలో దక్కన్, దక్షిణ దేశంలో, సాహిత్య, కళా రంగాలల్లో జరిగిన అభివృద్ధి.

## 21.1 పరిచయం

ఈ పాఠంలో దక్షిణ భారతంలో క్రీ.శ. 7వ శతాబ్దం నుండి 13వ శతాబ్దం వరకు సామాజిక పరిస్థితులు, ఆర్థిక వ్యవస్థ స్వరూప స్వభావాలను గూర్చి, తెలియజేయబడింది. శైవ, వైష్ణవ మతాల అభివృద్ధి, ఆయా శాఖల పెరుగుదల, పరిశీలించబడ్డాయి. కళలకు, వాస్తుకళకు, రాజవంశాల వారు అందించిన రాజాదరణ, కళ, వాస్తుకళలలోని రీతులు క్లుప్తంగా వర్ణించబడినాయి.

## 21.2 సామాజిక నిర్మాణం

దక్కన్‌లో, దక్షిణ భారతంలో క్రీ.శ. 7 నుండి 13 శతాబ్దాల వరకు గల సామాజిక నిర్మాణం, ప్రధానంగా శాస్త్రాలలో పేర్కొన్న వర్ణాశ్రమ ధర్మం, చతుర్వర్ణాల విభజనననుసరించే వుంది. పరిపాలకులు వర్ణాశ్రమ ధర్మాన్ని కొనసాగించినట్లు, అన్ని కాలాల్లోని శాసనాలు ప్రకటించాయి. బ్రాహ్మణులు మత కర్మకాండలలో ఆధిక్యత కలిగి యున్నందున సమాజంలో వారు విశిష్టమైన, ఉన్నతమైన స్థానాన్ని ఆక్రమించారు. సేనాపతులు, మంత్రులు వంటి సైనిక, పరిపాలక వృత్తులను చేబట్టి, ఆర్థిక స్తోమతను పెంచుకొని, వీరు ఒక ప్రముఖమైన పాత్రను నిర్వహించారు. ఇదే విధంగా, వైదిక పాండిత్యాన్ని అధ్యయనం చేయడం ద్వారా, పన్నులతో నిమిత్తం లేకుండా, రాజుల నుంచి అగ్రహారాలను, లేదా 'బ్రహ్మదేయాల'ను, దానాలుగా పొందారు. క్రీ.శ. 10-11 శతాబ్దాల నుండి దక్కన్‌లో, దక్షిణ భారతంలో దేవాలయాలు వ్యవస్థలుగా రూపొందటం చేత, 'బ్రహ్మదేయాలు' క్షీణించినట్లు అంచనా వేయబడింది. దీనితోబాటు, వృత్తివిద్యలవారికి, వర్తకతరగతుల వారికి, పెరుగుతూ వచ్చిన ఆధిక్యత వలన, బ్రాహ్మణుల ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. కేవలం సిద్ధాంతరీత్యా, మతపరమైన ఆధిక్యత మాత్రం మిగిలింది.

దండ యాత్రల వలన బ్రాహ్మణులు వలస వెళ్లుట జరిగింది. బాదామి చాళుక్యులు, మాల్ఖేడ్ రాష్ట్రకూటులు, చోళులు, అహిచ్ఛత్ర ప్రాంతం నుండి అనేక పురోహిత కుటుంబాలను వెంటతెచ్చారు. బ్రాహ్మణులు ఏఏ భౌగోళిక విభాగాలలో నివసించినారో, వాటిననుసరించే వారిలో తెగలు ఏర్పడ్డాయి.

పాలక వర్గంవారు, క్షత్రియ స్థానం తమకు చెందాలన్నారు. పల్లవులు, చాళుక్యులు, శూద్రవర్ణానికి చెందిన వారైనప్పటికీ, క్షత్రియులుగానే పిలవబడ్డారు. రాష్ట్రకూటులు క్షత్రియులలో 'సత్‌క్షత్రియు'లనే ఒక ప్రత్యేక ఉపతెగగా పరిగణించబడ్డారు. సామాన్య క్షత్రియులు, 'ద్విజుల' కర్మకాండలను పాటించేవారు. తమ స్థాయిని పెంచుకోవటానికి తమతమ వంశాలను, చంద్ర, సూర్యరాజవంశాలకు చెందినవారుగా చెప్పుకున్నారు.

వైశ్యులు, వర్తక, వ్యవసాయ తరగతులకు చెంది, 'కోమట్లు', 'సేట్‌లు' అనే పేర్లతో, వీరు తరచుగా పిలువబడ్డారు. తమ వ్యాపార కార్యకలాపాలను కొనసాగించటానికి పూర్వకాలం నుండే వారందరికీ ఒక సమైక్య సంఘం వుండేది.

శూద్రులు ప్రధానంగా వ్యవసాయం, వ్యవసాయకూలి, సైనిక సేవ వంటి వృత్తులను చేపట్టారు. శూద్రులకు, ఛండాలురకు మధ్య పెరిగిన విభేదం వలన, శూద్రులు అధిక స్థాయిని అందుకొన్నారు. 'రట్టడి'

లేదా రెడ్డి, వెల్లాల, కాపు, అనునవి ప్రధాన శూద్ర తరగతులు. క్రీ.శ. 10-11 శతాబ్దాల వరకు, వృత్తి విద్యలవారు, కూలీలు, ఛండాలురు, దిగువ స్థాయిలోనే ఉన్నారు. క్రీ.శ. 10వ శతాబ్దానికి చెందిన సాహిత్య గ్రంథం, 'యశస్థిలక'లో వెట్టిచాకిరీ నిరసించబడింది.

ఈ విధంగా భూస్వామ్య రైతువర్గం అవతరణతో, క్రీ.శ. 12 లేదా 13వ శతాబ్దంనాటికి, పల్లవ, చోళ ప్రాంతాలలో 'వెల్లాల' వర్గం ఉన్నత హోదాకు రావటంతో పాటు, శైవ మఠాల పరిపాలన, వాటిపై పెత్తనాన్ని సంపాదించుకొనటం, గుర్తించదగిన మార్పు. ఇదే విధంగా క్రీ.శ. 9,10 శతాబ్దాలలో, కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాలలో, 'గురవ' వర్గంవారు శివాలయాలలో పురోహిత స్థానాన్ని పొందటం, మరొక గమనించదగిన విషయం.

క్రీ.శ. 11వ శతాబ్దంలో, 'పంచాణంవారు' అని ఆంధ్రలో, 'ఇడంగై' అని తమిళనాడులో, వృత్తి విద్యల వర్గం అవతరణ ముఖ్యంగా గమనించవలసిన విషయం. వీరశైవం, ఆరాధ్య శైవం, శ్రీ వైష్ణవం వంటి నూతన మతోద్యమాలు, వృత్తి తరగతులు, భూస్వామ్య రైతులచే పోషించబడ్డాయి.

## 21.3 ఆర్థిక పరిస్థితులు

### 21.3.1 వ్యవసాయం

వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థకు మూలాధారంగా వుండింది. ఉద్యోగ నిర్వహణకై ఇచ్చిన భూదానాల కారణంగా, విశాల భూభాగాలు సాగులోనికి తేబడ్డాయి. పశ్చిమ భారతంలో భూమి సారవంతమైందని, వరి, పండ్లు, సమృద్ధిగా వుండేవని, అరబ్ చరిత్రకారులు రాశారు. కర్ణాటక, మహారాష్ట్రలలో జొన్న, మొక్కజొన్న పండించారు. ఈ కాలంలో, ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలలో వరి, ప్రత్తిసాగు చేయబడినట్లు, గుర్తించబడింది. కొబ్బరి, తాటి తోటలు విస్తారంగా వుండేవి. కర్ణాటకలో పోక తోటలు కూడా, విస్తారంగా పెంచబడ్డాయి.

దక్షిణ భారతంలో వ్యవసాయ భూమిని 'ఎరిపట్టి' లేదా, 'చెఱువుకట్టు భూమి' అని ప్రత్యేకంగా వ్యవహరించారు. ద్వీపకల్పమంతటా, చెఱువులమీద ఆధారపడిన వ్యవసాయమే, ఎక్కువగా వుంది. చోళులపాలనలో, చెఱువుల నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధను కనబరచారు. భూమి పంటలో 6వ లేదా 10వ భాగాన్ని, వ్యవసాయదారుడు పన్నుగా చెల్లించేవాడు. ఇంతేకాక, గ్రామాలలో చెరువులు, మొదలయిన నీటిపారుదల వనరులు, ఆలయాల నిర్వహణకు, ఇతర ఖర్చులకోసం, వ్యవసాయదారులనేక స్థానిక పన్నులను కూడా చెల్లించేవారు.

### 21.3.2 వ్యాపారం

వాణిజ్య కార్యకలాపం అంతగా అభివృద్ధి చెందలేదు. దక్షిణ భారతపు తూర్పు, పశ్చిమ కోస్తాలకు, పశ్చిమ, ఆగ్నేయాసియా దేశాలకు మధ్య జరిగిన వ్యాపారాన్ని గురించి, 'కాస్మాస్ ఇండికోప్లూస్టెస్' పేర్కొన్నది. మిరియాలు, ఏలకులు, ముత్యాలు మొదలైనవి ప్రధాన ఎగుమతి సరుకులు. వాయవ్య సరిహద్దు నుండి గుఱ్ఱాలను దిగుమతి చేసే వ్యాపారంలో పెరుగుదల, ఈ కాలంలో స్పష్టంగా కానవస్తుంది. బట్టలు, తత్సంబంధ పరిశ్రమలు, లోహ పరిశ్రమ, కంసాలి వృత్తికళ, ఈ కాలంలో అభివృద్ధి చెందాయి. చాలా మటుకు, ఇవన్నీ ఆయా ప్రాంతాలకే పరిమితమైనాయి. కాని, క్రీ.శ. 11, 12 శతాబ్దాలలో, వ్యాపారం కొత్త ఉత్సాహాన్ని పుంజుకొంది.

'మనిగారమ్', 'నానాదేశీయులు', 'తిస్సైవ అయుత్తు-ఐన్నూరువర్', అనే వృత్తి సంఘాలవారు, దక్షిణంలో వర్తకాన్ని వ్యవస్థీకరించారు. వీటి అన్నింటిలో 'ఐన్నూరువర్', లేదా ('అయ్యావోలెపుర' '500 స్వాములు') అనేది చాలా ప్రాముఖ్యత చెందిన వర్తక సంఘం. వీరు భారతదేశంలోని అన్ని ప్రాంతాలను, పర్షియా, ఆగ్నేయాసియా దేశాలను కూడా, సందర్శించారు. వీరు ప్రముఖ వర్తకుల న్యాయసంరక్షకులు. 'మనిగారమ్' అనేది స్థానిక వర్తక సంఘం. 'నగరమ్' అంటే దక్షిణ భారతంలో ఒక వ్యవస్థీకరించబడిన విక్రయ కేంద్రం.

చైనా, శ్రీవిజయ దేశాలతోడి వ్యాపారం, ఈ యుగంలోని గుర్తింపదగిన విశేషం. చోళుల కాలంలో, చైనా, శ్రీవిజయలతో వర్తక సంబంధాలు, విస్తారంగా ఉన్నాయి. తూర్పు తీరంలో మహాబలిపురం, నాగపట్టణం, కావేరి పట్టణం, మోటుపల్లి, కృష్ణ పట్టణం, పశ్చిమ తీరంలో చౌల్, సోప్రా, కాలికట్‌లు, ప్రసిద్ధ రేవు పట్టణాలు.

B R A O U

## మీ అవగాహనను పరీక్షించుకోండి

1) పల్లవులను గురించి క్లుప్తంగా రాయుము
2) క్రీ.శ. 7-13 శతాబ్దాల మధ్య కాలంలో ముఖ్యమయిన ఎగుమతులు, దిగుమతులను తెలుపుము.

## 21.4 సాహిత్యం

### 21.4.1 సంస్కృతం

సంస్కృత భాషకి దక్కన్‌లో, దక్షిణ భారతదేశాన్ని పాలించిన అన్ని వంశాల రాజాదరణ లభించింది. నిర్దిష్టమైన వేదాధ్యయనం కోసం, వైదిక విద్యని ప్రోత్సహించే నిమిత్తం, బ్రాహ్మణులకు అగ్రహారాలనిచ్చారు. ఒకటవ పరాంతక చోళుని కాలంలో, వేంకట మాధవ 'రాగార్థదీపిక'ను రచించాడు. క్రీ.శ. తొమ్మిది లేదా పదో శతాబ్దంలో, 'బౌద్ధాయన సూత్రాలకు' భవస్వామి వ్యాఖ్యానం రాశాడు. క్రీ.శ. 10వ శతాబ్దంలో, దక్షిణ భారతంలో భాగవత పురాణం రచించబడింది.

క్రీ.శ. 7వ శతాబ్దానికి చెందిందని అనుకునే, భారవి విరచిత 'కిరాతార్జునీయం' ఒక గొప్ప కళాఖండంగా ప్రశంసించబడింది. తూర్పు చాళుక్యరాజు విష్ణువర్ధనునితో, పల్లవరాజు సింహ విష్ణువుతో, భారవికి సంబంధం కలదు. చాళుక్య రాకుమార్తె విజయభట్టారిక, క్రీ.శ.7వ శతాబ్దం నాటి ప్రసిద్ధ కవయిత్రి. మహేంద్రవర్మ రచనలైన 'మత్తవిలాస ప్రహసన', 'భగవదజ్జుక'లు, సమకాలీన మతశాఖల విరోధాలపై కూర్చబడిన, చక్కని ప్రహసనాలు. సాహిత్య విమర్శపై 'కావ్యదర్శ' అనే సంక్షిప్త అలంకార శాస్త్ర గ్రంథాన్ని రచించి, మహోన్నత యశస్వీగా గణుతికెక్కిన దండి, పల్లవ నరసింహవర్మ ఆస్థాన కవి. గద్యంలో ఇతడు రచించిన 'దశకుమార చరిత్ర', సమకాలీన జీవితాన్ని ప్రతిబింబింపజేస్తుంది. కులశేఖరుని 'ముకుందమాల', క్రీ.శ. 9వ శతాబ్దపు భక్తికావ్యం సంస్కృతంలో మొదటి 'చంపు' కావ్యం, రాష్ట్రకూటరాజు ఇంద్రసమకాలీనుడైన 'త్రివిక్రమభట్ట', 'నీతి వాక్యామృత' అను కృతులను రాశాడు. ఈ రెండు గ్రంథాలు, ఆ కాలంనాటి జీవితాన్ని, పరిపాలనా విధానాన్ని తెలుపుతాయి.

తత్వశాస్త్ర సంబంధ సాహిత్యంలో కుమారిల, శంకరులు, ప్రతిభావంతులైన రచయితలు. కుమారిలుడు 'శ్లోకవార్తిక', 'తంత్రవార్తిక', 'తుప్తిక' గ్రంథాలను రాశాడు. జైమిని రచించిన 'మీమాంస సూత్రాల'పై, శబరస్వామిన్ రాసిన 'భాష్యా'నికి కుమారిల కృతులు వ్యాఖ్యానాల వంటివి. 'అద్వైత'మత స్థాపకుడైన శంకరుడు 'బ్రహ్మసూత్రాలు', 'ఉపనిషత్తులు', 'భగవద్గీత' వంటి గ్రంథాలపై, గొప్ప వ్యాఖ్యానాలకు, ఇతర అనేక స్తోత్రాలకు కూడా, కృతికర్త.

### 21.4.2 తమిళం

'మహాభారత,' 'రామాయణం'వంటి ఇతిహాసాలకు క్రీ.శ. 7వ శతాబ్దం నాటికి తమిళంలో అనువాదాలు వచ్చాయి. శైవమత భక్తి ఉద్యమంలో క్రీ.శ. 7వ, 8వ శతాబ్దాల మధ్యకాలంలో, ఋషికవుల పరంపర విరాజిల్లింది. తిరుణవుక్కరసు మొట్టమొదటి గొప్ప ఋషికవి. నంబి అండార్‌నంబి. 'తిరుమందిరమ్' గ్రంథకర్త తిరుమూలార్, 'దేవారమ్' రచయిత సుందరార్, అప్పర్ సంబందార్, మన్నికవసాగర్ అనువారలు ఋషి కవీంద్రులలో గొప్పగా ప్రశంసలనందుకొన్నట్టివారు.

BRAOU

6. Majumdar R.C. (ed) : *The Classical Age, Bharatiya Vidya Bhavan Series, Vol.III.*

7. Majumdar, R.C. : *Advanced History of India. Raychaudhari H.C. & Datta, K.*

8. Mookerji, R.K. : *The gupta Empire.*

9. Nilakanta Sastri K.A. (ed) : *A History of South India form prehistoric times to the fall of Vijayanagar.*

10. Nilakanta Sastri K.A. (ed) : *Comprehensive History of India.*

11. Romila Thapar : *A History of India, Vol.I.*

12. Sathiyanatha Aiyar R. : *History of India, Vol.I.*

13. వారణాసి యశోదాదేవి & బి.ఎస్.ఎల.హనుమంతరావు : భారతదేశచరిత్ర - సంస్కృతి, ప్రథమభాగం, తెలుగు అకాడమీ ప్రచురణ

– రాజేంద్రప్రసాద్

BRAOU

# భాగం - 18 హర్షుని ఘనత, పరిపాలన

విషయక్రమం


18.0 లక్ష్యాలు

18.1 పరిచయం

18.2 ఆధారాలు

18.3 క్రీ.శ. 6వ శతాబ్దంలో రాజకీయ పరిస్థితులు

18.4 హర్షుడు రాజు కావడానికి దారితీసిన పరిస్థితులు.

18.5 హర్షుని దండయాత్రలు

18.6 హర్షుని సామ్రాజ్య వైశాల్యం

18.7 హర్షుని వ్యక్తిత్వం

18.8 పరిపాలన

18.9 సామ్రాజ్య విభాగాలు

18.10 సంగ్రహంగా

18.11 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు

18.12 పరీక్ష నమూనా ప్రశ్నలు

18.13 ఉపయుక్త గ్రంథాలు


## 18.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) హర్షుడు రాజ్యానికి వచ్చిన తీరు

2) అతని విజయాలు, ఘనత

3) అతని పరిపాలన

BRAOU

## 18.1 పరిచయం

వర్ధమాన వంశానికి చెందిన ఘనత వహించిన హర్షవర్ధనుడు క్రీ.శ. 606లో రాజ్యానికి వచ్చి క్రీ.శ. 647 వరకు పాలించాడు. రాజకీయరంగంలో అతడు సాధించిన కార్యాలు, అతని పరిపాలనా పద్ధతి ఈ పాఠంలో వివరించబడినాయి.

## 18.2 ఆధారాలు

క్రీ.శ. 6వ శతాబ్ది ద్వితీయార్థ భాగం, 7వ శతాబ్దాల చరిత్ర పునర్నిర్మాణానికి ముఖ్య ఆధారాలు, చివరి గుప్తులు, మౌఖరులు, మైత్రకులు, చాళుక్యులు, బెంగాల్, ఒరిస్సా రాజుల శాసనాలు ఈ కాలానికి ఆధారాలుగా ఉపయోగపడతాయి. సాహిత్య రచనలు, యాత్రికుల వివరణలు కూడా ముఖ్యమైన ఆధారాలుగా ఉన్నాయి. హర్షుని ఆస్థాన కవి బాణుడు, 'హర్షచరిత్ర' అనే జీవిత చరిత్రను రాసాడు. చైనా యాత్రికుడైన హ్యూయాన్‌త్సాంగ్ రాసిన 'సి-యు-కి' లేక 'పశ్చిమ ప్రపంచ రికార్డులు' బౌద్ధ సన్యాసి హులి రచించిన 'ది లైఫ్ ఆఫ్ ది మాస్టర్ ఆఫ్ ది లా' (The Life of the Master of the Law) కూడా ముఖ్యమైన ఆధారాలు. నలందా విశ్వవిద్యాలయ అవశేషాలు, హర్షుని నాణేలు కూడా ఆధారాలుగా ఉపకరిస్తున్నాయి.

నంబందార్ 'స్తోత్రాలు' ఉన్నత సాహిత్య సృష్టిగా పేరుగన్నాయి. తిరుమూలార్ 'తిరుమందిరమ్' అనే శైవ రహస్య గ్రంథంలో 3,000 పద్యాలు కలవు. మన్నికవసాగర్ 'తిరువసగమ్' గొప్పభక్తి సాహిత్యానికి నిదర్శనాలు.

వైష్ణవ అళ్వారులు కూడా భక్తి స్తోత్రాలను రచించారు. వీటి కడపటి పరిష్కరణ (redaction), 4,000 స్తోత్రాలతో కూడినటువంటిది. దీనినే 'నళయిర దివ్య ప్రబంధం' అని అంటారు. అళ్వారులలో పొయగి, పుడమ్, పే, తిరుమలీశాయ్, అండాల్ అనువారు ప్రసిద్ధనామధేయులు. కులశేఖరుని 'తిరుమొళి,' నమ్మాళ్వారుని 'తిరువైమొలి' పేర్కొనదగినవి. ముఖ్యంగా 'తిరువైమొళి' వైష్ణవమత సాహిత్యంలో గొప్ప గౌరవాన్ని పొందింది. నాథముని అనునాతడు 4,000 స్తోత్రాలలో యావత్తు వైష్ణవ మతసాహిత్యాన్ని ఒక పద్ధతిలో వ్యవస్థీకరించాడు. నమ్మాళ్వార్ సుప్రసిద్ధ కవిగా గణతికెక్కాడు.

క్రీ.శ. 10వ శతాబ్దానికి చెందిందని భావింపబడే 'జీవకచింతామణి' ఒక సుందర కావ్యం. తరువాతి కాలంనాటి, కంబన్ 'రామాయణా'నికి మార్గదర్శకమైంది. దీని రచయిత తిరుత్తక్కదేవార్ ఒక జైన సన్యాసి.

క్రీ.శ. 11వ శతాబ్దంలో నంబిఅండార్‌నంబి శైవమత సాహిత్యాన్ని పునరుద్ధరించాడు.

### 21.4.3 కన్నడం

ఈ కాలంలో బాదామి చాళుక్యుల పాలనలో కన్నడ భాష చెప్పుకోదగినంత అభివృద్ధి చెందింది. మొట్టమొదటి గ్రంథం నృపతుంగుని 'కవిరాజమార్గం'. (క్రీ.శ. 850) అలంకారశాస్త్రంపై దీనిని అత్యుత్తమ గ్రంథంగా పరిగణిస్తారు. క్రీ.శ. 941 ప్రాంతంలో పంప 'ఆదిపురాణ' 'విక్రమార్జున విజయం'లను రచించాడు. ఇందులో మొదటిది తీర్థంకరుని జీవితచరిత్ర. రెండవది మహాభారత కథకనుసరణ. పొన్న 'శాంతిపురాణా'న్ని రాశాడు. రెండవ తీర్థంకరునిపై రన్న 'అజితపురాణ'మనే చంపూకావ్యాన్ని కూర్చినాడు. ఇతడు కూడా క్రీ.శ. 10వ శతాబ్దంలో ప్రఖ్యాతిగాంచినాడు. ఋషులు, రాజులు మొదలగు వారి జీవితచరిత్రలను దాదాపుగా ఎనుబది మూడింటిని కలిపి క్రీ.శ. 978లో 'చాముండ రాయపురాణా'న్ని చాముండరాయుడు రాశాడు.

### 21.4.4 తెలుగు

తెలుగు భాష క్రీ.శ. 6, 7 శతాబ్దాల కాలానికే ఆవిర్భవించిందని చెప్పవచ్చు. తెలుగు క్రీ.శ. 6, 7 శతాబ్దాలనాటి చాళుక్యుల శాసనాల్లో ఉంది. ఇంతవరకు లభ్యమైన మొట్టమొదటి తెలుగు సాహిత్య గ్రంథం నన్నయ 'మహాభారతం.' తెలుగుభాషలోని తొలి సాహిత్యం, జైనుల చేత రచింపబడినదగుటచేత ధ్వంసం కావించబడిందని చెబుతారు.

## 21.5 మతపరిస్థితులు

### 21.5.1 శైవమతం

శైవమతం, దానిశాఖలు బహుళంగా వ్యాప్తిలో ఉన్నట్లు, దానికి రాజాదరణ ఉన్నట్లు శాసన, సాహిత్యాధారాలు ఋజువు చేస్తున్నాయి. హ్యూయాన్‌త్సాంగ్ రచనల ప్రకారం 'పాశుపతులు' భారతదేశమంతటా వ్యాపించారు. చాళుక్య విక్రమాదిత్యుని, అతడి వారసుల శాసనాలు, పల్లవరాజ సింహ శాసనాలు, సాహిత్యం, చోళుల కొదంబలూర్ శాసనం, క్రీ.శ. 7 నుండి 12 శతాబ్దాల వరకు గల వివిధ చిన్న చిన్న రాజవంశాల వారి శాసనాలు 'పాశుపత' కేంద్రాలను గూర్చి పేర్కొన్నాయి.

'పాశుపత' విధానాన్ని, దాని ఉపశాఖలైన 'కాలాముఖ,' 'కాపాలిక' విధానాలను, సామాజిక స్థిరత్వానికి లేదా క్రమానికి కట్టుబడి ఉందని, 'అతిమార్గిక' అని వర్ణించారు. దయాళువు, భయభీతావహుడైన రుద్ర-శివ ద్విపాత్ర స్వభావాల సమగ్ర ఏకైక రూపమైన ఘోరదశకు, వీరు ప్రాతినిధ్యం వహించారు. మహాకూట, అలంపూర్‌లు చాళుక్య రాజ్యంలో కంచి, కొదంబలూర్‌లు పల్లవ-చోళ రాజ్యంలోను ప్రసిద్ధ 'పాశుపత' కేంద్రాలు.

BRAOU

శైవమతాన్ని ప్రచారంలోనికి తీసుకురావటానికి, భక్తిశాఖకు చెందిన 'నాయనార్లు,' 'శివభక్తులు' ప్రధాన కారకులు.వీరిలో సంఘంలోని అన్ని వర్గాలకు చెందిన వారున్నారు. అందులో అధికభాగం వెల్లాలవారు. రాజులు, నాయకులు, పశులకాపరులు, కుమ్మరులు, బెస్తలు, వేటగాళ్లు, నేతగాళ్లు తదితరులు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. భక్తి మార్గ ఆరాధనలోని స్వేచ్ఛ, భావోద్రేకతలు ఉన్న భక్తి గీతాలను 'దేవారం' అనేవారు.

'సిద్ధాంత శాస్త్రాలు' శైవమత శాస్త్రకారులచే కూర్చబడినాయని చెప్పబడుతుంది. ఇవి, శైవతాత్విక గ్రంథాలకు ప్రతిరూపంగా ఉన్నాయి. 'సిద్ధాంత' విధానాన్ని, పల్లవ శాసనాలు పేర్కొన్నాయి. ఒకటవ రాజరాజు పాలనాకాలంలో నంబిఅండార్‌నంబి శైవమత సాహిత్యాన్ని క్రమబద్ధీకరించినాడు. తరువాత క్రీ.శ. 12వ శతాబ్దం వరకు చేర్పులు జరుగుతూనే వచ్చాయి. దేవాలయాలలో వేద మంత్రాలు పఠించే ఆచారం పరాంతక కాలంనుండి ఆరంభమైంది.

'శివ-విశిష్టాద్వైత' విధానాన్ని శ్రీకంఠ అనునాతడు ప్రవచించాడు. 'శివ-విశిష్టాద్వైత' తత్వశాస్త్రానికి మూలకేంద్రంగా చిదంబరం పేరుగాంచింది. ఈ విధానంలో శివుని పరబ్రహ్మ స్వరూపుని (Supreme being)గా పరిగణించడం జరిగింది. "సూర్యునిలోగల సువర్ణవ్యక్తి" నారాయణునికంటే ఉన్నతుడైనవాడు, పరబ్రహ్మ స్వరూపుడు అన్నారు.

ఉత్తర భారతశైవమత శాకైన 'మత్తమయూర' ఆంధ్ర, తమిళనాడులో స్థాపించబడింది. గౌడదేశానికి చెందిన శ్రీకంఠ శివదేశిక, ఇరావర్‌కు చెందిన జ్ఞానశివ క్రీ.శ. 11వ, 12వ శతాబ్దాలకు చెందిన చోళశాసనాలలో పేర్కొనబడ్డారు. గంగాతీరంనుండి దక్షిణానికి, రాజరాజు పాలనా కాలంలో శైవాచార్యులు వచ్చారు.

దక్కన్‌లో రాష్ట్రకూటుల కాలంలో 'కాలముఖ,' 'కాపాలిక' తెగలు ప్రచారంలోకి వచ్చినాయి. 'గురవ' వర్గం అనబడే బ్రాహ్మణేతర భక్త బృందం ఉనికిలోనికి వచ్చినట్లు, క్రీ.శ. 9వ శతాబ్దపు శాసనాలు ఋజువు చేస్తున్నాయి. వీరు బ్రహ్మచర్య వ్రతంపై, ప్రమాణ స్వీకారంచేసి, శివాలయాలలో పూజారులుగా పనిచేయాలి. తూర్పు చాళుక్యుల శాసనాలలో కూడా 'గురవ' పూజారుల ప్రస్తావన ఉంది.

క్రీ.శ. 11వ శతాబ్దం చివరకు శ్రీశైలం, దీని నాల్గుద్వారాలు (అలంపూర్, త్రిపురాంతకం, సిద్ధవటం, ఉమామహేశ్వరం) గొప్ప ఖ్యాతినొందాయి. చిదంబరం, కాళహస్తి, కంచి, జంబుకేశ్వరం, తిరువన్నామలై దేవాలయ కేంద్రాలు 'పంచభూతక్షేత్రాల' హోదాను పొందాయి. శ్రీశైలం ఒక గొప్ప 'కాపాలిక' కేంద్రంగా పరిగణనలోనికి వచ్చింది.

## 21.5.2 వైష్ణవమతం

వైష్ణవమతం తొలిచాళుక్య రాజుల కాలంలో రాజాదరణను పొందింది. కాని, 8వ శతాబ్దినుండి, తమిళనాడులో వీరరాజేంద్ర పరిపాలనాకాలం వరకు వైష్ణవ కేంద్రాలు రాజాదరణని పొందాయి. కాని కులోత్తుంగ, రెండవ రాజరాజు పాలనాకాలంలో వైష్ణవమతం ఎడల చోళరాజులు ప్రదర్శించిన ప్రతికూల వైఖరి స్పష్టంగా కనబడుతుంది. వైష్ణవమతానికి రాజాదరణ చాలా తక్కువ.

తొలి చాళుక్య రాజులలోని మంగళేశుడు, ఒక వైష్ణవ గృహాన్ని నిర్మించాడు. ఇతనిని 'పరమభాగవత' అని వర్ణించారు. కడపటి పల్లవరాజులు కూడా తమనితాము 'పరమ భాగవతుల'ని చెప్పుకొన్నారు. చాళుక్య, రాష్ట్రకూట రాజులు ధరించిన 'శ్రీ పృధ్వీవల్లభ' అనే బిరుదు, బహుశః వారు విష్ణు అవతారమని చెప్పుకొవడానికి కావచ్చు. 'అవతారాల' ఆరాధననేది వైష్ణవమత ముఖ్యలక్షణంగా పరిగణించింది. దక్కన్, దక్షిణ భారతదేశంలోని నారాయణాంశం ప్రసిద్ధి చెందింది. శయన, ఆసీన, నిలుచున్న రూపాలలోని విష్ణువు చాలా ప్రచారాన్నందుకొన్నాడు. 'ఆళ్వారులు' ఈ రూపాలలోని విష్ణువును స్తుతించారు. అన్నింటిలోను 'శయన'రూపం విష్ణువు ఉన్నతదశ; అనగా 'పర'తత్వానికి చిహ్నం. పొయగి, పుడమ్, పే అను మొదటి ముగ్గురు ఆళ్వారులు 'అనంతశయన' రూపాన్ని స్తుతించారు. విష్ణువు 'శయన' రూపానికి ఎక్కువ ప్రాధాన్యత చూపిన కారణంగా క్రీ.శ. 7వ శతాబ్దం నుండి తమిళనాడులోని శ్రీరంగనాథ ఆలయాలు జనాదరణ పొందాయి. ముఖ్యంగా శ్రీరంగక్షేత్రం ఎంతో ప్రసిద్ధికెక్కింది. లక్ష్మీ దేవతారాధన, వైష్ణవ మతంలోని మరొక ముఖ్య లక్షణం.



దక్షిణ భారతంలో వైష్ణవ మతాన్ని 'ఆళ్వారులు' ప్రచారంలోకి తెచ్చారు. ద్రావిడ దేశంలోని 'ఆళ్వారుల'గూర్చి 'భాగవత పురాణం'లో ప్రసక్తివుంది. ఈ ఋషులు, తాము రచించిన గేయాలద్వారా ఎంతో

B R A O U

ఫలప్రదంగా 'భక్తి'ని (అరాధన) 'ప్రతిపత్తి'ని (ఆత్మార్పణ) ప్రబోధించారు. ఇందులో భగవంతునికి, భక్తునికి మధ్యనున్న సంబంధాన్ని భిన్నరూపాలలో అభివర్ణించారు. సంఘంలోని అన్ని వర్గాలకు చెందిన వారు 'ఆళ్వారుల'లో ఉన్నారు. వీరు కూర్చిన గేయాలను 'దివ్యప్రబంధం' లేదా, 'నళిర ప్రబంధ'మని పిలిచారు. ఆళ్వారులలో ఆండాల్ ఒక్కతే పవిత్ర స్త్రీమూర్తి. 'గోద' అనే పేరుతో కూడా ఈమె పిలవబడింది. భగవంతుడైన విష్ణువుతో తాననుభవించిన అనుభూతులను 'గోద' తన స్తుతిశ్లోకాలలో వర్ణించింది. పాండ్యరాజగు కులశేఖరుడు మరొక ప్రసిద్ధుడైన ఆళ్వారు. వీరిలో నమ్మాళ్వారు ప్రశంసలనందుకొన్నాడు. అసంఖ్యాకమైన ఇతని స్తుతిశ్లోకాలు అతడి దీర్ఘ తాత్వికచింతనను, మతానుభవాలను సూచిస్తాయి. వైష్ణవమత సాహిత్యాన్నంతటినీ క్రీ.శ. 10వ శతాబ్దం ముగిసేనాటికి, నాథముని క్రమపద్ధతిలో పెట్టినట్లు 'భక్తి'కి, తాత్వికపరంగా భూమికను రూపొందించాడు. ఇతని తరువాత, యామునాచార్యుడు వచ్చాడు.

శ్రీవైష్ణవమతంలోని 'విశిష్టాద్వైత' తత్వశాస్త్రానికి, రామానుజుడు స్థాపకుడు. శ్రీరంగంలోని మఠానికధిపతిగా ఉండి 'పంచరాత్ర' విధానంలో ఆలయపూజలు జరుగునట్లుగా రామానుజుడు వ్యవస్థీకరించి, క్రమబద్ధం చేశాడు. భగవంతుని ఎడల వ్యక్తిగత భక్తికి, వేదాంత తత్వశాస్త్రానికి ఇతడు సమానమైన ప్రాముఖ్యత నిచ్చాడు. శూద్రులలో, పంచములలో భక్తి సిద్ధాంతం వ్యాప్తి చెందటానికి ఇతడే బాధ్యుడు. పంచములు ఏడాదికొక్కసారి దేవాలయ ప్రవేశం చేయుటకనుమతించబడింది.

దక్షిణ భారతంలో క్రీ.శ. 12వ శతాబ్దం నుండి శైవులకు, వైష్ణవులకు మధ్య గల శాఖాసంబంధ తగాదాలు మత జీవనంలో ఒక భాగంగా ఏర్పడ్డాయి.

ఈ కాలంలో శ్రీరంగం, కంచి, అహోబిలం, తిరుమల, శ్రీకూర్మాలు వైభవాన్ని సంతరించుకొన్న వైష్ణవ కేంద్రాలు.

### 21.5.3 బౌద్ధమతం:

ఆంధ్రలో బౌద్ధ స్థిర నివాసాలన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయని బ్రాహ్మణమతానికి సంబంధిమైన దేవాలయాలు అనేకం కలవని హ్యూయాన్‌త్సాంగ్ పేర్కొన్నాడు. శ్రీపర్వతం వజ్రపాణి ధరణీ ఆరాధనకు ముఖ్య కేంద్రస్థాయినందుకొన్నది.

వజ్రయాన బౌద్ధమతం క్రీ.శ. 7వ శతాబ్దం నుండి జనాదరణను పొందింది. ఇది, మహాయాన బౌద్ధంలో వచ్చిన మార్పుల ఫలితంగా ఏర్పడింది. దీనినే తాంత్రిక బౌద్ధమతమని కూడా అంటారు. ఇందులో 'వజ్రయాన,' 'సహజయాన,' 'కాలచక్రయాన' అని పిలువబడే మూడు అగోచర ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఈ ఉద్యమంలోని గురువులను లేదా ఆచార్యులను 'సిద్ధు'లంటారు. వీరి మొత్తం సంఖ్య 84. వజ్రయాన పూజా విధానంలో 'మంత్ర,' 'ముద్ర,' 'మండల'వంటి కాల్పనిక వేడుకలిమిడి ఉన్నాయి.

ఆంధ్రలో క్రీ.శ. 12వ, 13వ శతాబ్దాల వరకు అమరావతి, గుంటుపల్లి, శ్రీపర్వతం లేదా నాగార్జునకొండ, శాలిహుండం, తమిళనాడులో నాగపట్టణం, కంచి, సుప్రసిద్ధ బౌద్ధమత కేంద్రాలుగా ఉన్నాయి.

### 21.5.4 జైనమతం:

ఈ కాలంలో జైనమతం బౌద్ధమతంకంటే ఎక్కువ వ్యాప్తి చెంది, ఆదరణ, పలుకుబడి కలిగివుంది. తొలి పల్లవ రాజులు జైనమత పోషకులు. మహేంద్రవర్మ మొదట జైనుడై, తర్వాత శైవమతాన్ని స్వీకరించాడు. కంచీపురం జైనమత ప్రసిద్ధ కేంద్రం. ద్రావిడసంఘం క్రీ.శ. 470లో దక్షిణ మధురలో ఆరంభమైంది. తమిళనాడు, పల్లవ, పాండ్య ప్రాంతాలలో జైనులధిక సంఖ్యలో ఉన్నారు. జైన కేంద్రాలను "పల్లి" అనే వారు. పెడల్, శ్రీరామ్మూర్, అనందమంగలం, సిత్తనవాసల్, కలుగుమలై, తిరుమలై, తిరుమావాడి, జినకంచి అనునవి ఆనాడు విరాజిల్లిన జైన కేంద్రాలు. జైనుల్లో దిగంబరశాఖవారు కర్ణాటక ప్రాంతంలో ఉన్నారు.

వేంగి తూర్పు చాళుక్యుల ఆదరణవలన జైనమతం ఆంధ్రలో విరాజిల్లింది. అయ్యన మహాదేవి, నాల్గవ విష్ణువర్ధన, అమ్మరాజు, గొప్ప జైనమత పోషకులు. జైనులైన అధికారులను, ప్రభువులను ఆంధ్ర ప్రాంతంలో నియమించి రాష్ట్రకూటులు జైనమత వ్యాప్తికి మరింత దోహదం చేశారు. ఆకలంక, పంప, పొన్న అనువారు ఆంధ్రలో జైనమతంతో సంబంధం గల గొప్ప వ్యక్తులు. మూలసంఘ. యాపనీయ, ద్రవిడ సంఘ అనే ప్రసిద్ధ

జైన శాఖలు ఆంధ్రలో వ్యాప్తిలో ఉన్నాయి. పెరూరు, దానవులపాడు, పేములపాడు రామతీర్థం, హనుమకొండ, పటన్‌చెరు, కొల్లిపాక అనేవి ఆంధ్రలో ప్రఖ్యాతిగాంచిన జైనమత కేంద్రాలు.

కర్ణాటక ప్రాంతంలో చాళుక్యులు, రాష్ట్రకూటులు, తలకాడ్‌గాంగులు, జైనమత ప్రధాన పోషకులు. రెండవ పులకేశి మంత్రి రవికీర్తి, రాష్ట్రకూట రాజగు ఒకటవ అమోఘవర్షుడు. చాముండరాయ అనువారు పేరెన్నికగన్న జైనమత పోషకులు. అసంఖ్యాకంగా ఉన్న జైనమత కేంద్రాలలో 'శ్రావణ బెలగోళ' మిక్కిలి ప్రసిద్ధమైంది. కర్ణాటక ప్రాంతంలో దిగంబర జైనశాఖ ఆచరణలో ఉంది.

### 21.5.5 అద్వైతం – శంకరుడు

మధ్యయుగ భారతదేశంలో విరాజిల్లిన మతాచార్యులలో శంకరాచార్యుడు అత్యున్నత వ్యక్తి. ఈయన 'బ్రహ్మసూత్రాలు,' 'ఉపనిషత్తులు,' 'భగవద్గీత'వంటి గ్రంథాలపై చర్చలు జరిపి 'భాష్యాల'ను రాయడంద్వారా వేదాంత, అద్వైత తత్వాన్ని ప్రచారం చేశాడు. అద్వైతమత వ్యాప్తికి దోహదం చేయటానికి మఠాలను స్థాపించాడు. దేవాలయాలలో 'వామా'చార విధానాలకు స్వస్తి పలికించి, వైదిక పూజా విధానాన్ని ప్రవేశపెట్టాడు. ఈయన 'షన్మత స్థాపకు'నిగా, ఆరువిధాల పూజావిధాన పద్ధతి పునఃస్థాపకుడుగా పేరుగాంచాడు. మత గ్రంథాలు పవిత్రంగా పేర్కొన్న విష్ణువు, శివుడు, శక్తి మొదలైన దేవతా విగ్రహాలను ప్రతిష్ఠించి, పూజించవచ్చని చాటి చెప్పాడు. ఈ విధంగా శైవ, వైష్ణవ 'ఆగమ' శాస్త్రాలు, పూజా విధానం, దేవాలయ నిర్మాణం, విగ్రహాల తయారీవంటి విషయాలలో ఎంతో ప్రాముఖ్యంలోకి వచ్చాయి.

---

### II. మీ అవగాహన పరీక్షించుకోండి

---

(1) క్రీ.శ. 7-13 శతాబ్దముల మధ్య కాలంలోని ముఖ్యమైన సంస్కృత రచయితల పేర్లను రాయుము.

(2) నాయనార్లు, ఆళ్వారులు ఎవరు?

______________________________

______________________________

______________________________

______________________________

BRAOU


### 21.6. కళ-వాస్తు కళ:

తొలినాటి ఇటుక, కలపతో కూడిన నిర్మాణ విధానం స్థానంలో రాతికట్టడాలు, గుహాలయాలు క్రీ.శ. 6వ, 7వ శతాబ్దాల నుండి చోటుచేసుకున్నాయి. ప్రస్తుత తమిళనాడు, కేరళ ప్రాంతాలను దిగువ ద్రావిడ దేశమని; ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలను ఎగువ ద్రావిడ దేశమని ఉదహరించేవారు. ఈ ప్రాంతంలో కట్టడాలకు 'ద్రావిడ రీతి' లేదా శైలి, ప్రధాన భూమిక, ఎగువ ద్రావిడ దేశంలో దేవాలయ నిర్మాణంలోని 'నగరరీతి' వ్యాప్తి చిహ్నాలు క్రీ.శ. 7వ, 8వ శతాబ్దాలలో కనబడుతాయి.

### 21.6.1 రాతితో మలచిన గుహాలయాలు


ఆంధ్రలో క్రీ.శ. 6వ శతాబ్దంలో విష్ణుకుండినుల కాలంలో విజయవాడ, ఉండవల్లి వద్ద (రాతితో మలిచిన) గుహాలయాలను తొలిపించారు. విజయవాడ వద్ద ఉన్న దేవాలయాలు ఒకే గదినికాని, లేదా మూడు గదులు, ఒక మండపాన్ని కాని కలిగి ఉన్నాయి. ఉండవల్లిలోని అనంతశయన గుడి, ఐదు అంతస్థుల గుహాలయం. లింగాన్ని కాని లేదా శిల్పాన్ని కాని నిలపటానికి ప్రత్యేకంగా ఏర్పాటైన పాదపీఠం గమనించతగ్గది.

కంచి పల్లవుల కాలం రాతితో మలచబడిన ఆలయాల వరుసలను వీక్షించింది. ఒకటవ మహేంద్రవర్మ ఈ కార్యాన్ని చేపట్టినాడు. మందగపట్టు శాసనాన్ని అనుసరించి, వీటిలో అదే మొదటిదని, మొదటిసారిగా రాతితో ఆలయాన్ని మలచటం అన్నది జరిగిందని తెలుపుతుంది. మహేంద్రవర్మ గుహాలయాలను



మామల్లపురం

సముద్రతీర దేవాలయం,
మామల్లపురం. క్రీ.శ. 8వ శతాబ్దం.





మామల్లపురం, రథాలు.

మండపాలంటారు. వీటిలో చాలామటుకు సాధారణ స్తంభాలు కలిగిన పెద్దగది, దీనికి వెనుక భాగంలో ఒకటి, లేదా రెండు చిన్న గదులను కలిగి ఉన్నాయి.

'మామల్లశైలి' అని పిలువబడే వాస్తుశైలి, గుహాలయ వాస్తు శాస్త్రంలోని తర్వాత దశ. ఇది నరశింహవర్మతో ఆరంభమైంది. నమూనాలు, వంపుసొంపులు తీర్చిదిద్దుటలో, ముఖతలం, స్తంభాలు అన్ని విషయాలలో కొత్తపోకడలను ప్రవేశపెట్టారు. స్తంభాలు సంపూర్ణాకృతితో, గుండ్రంగా, చతురస్ర, అష్టభుజాకారాలు, స్తంభాగ్రాన్ని కల్గియున్నాయి. ఈ కాలంలో క్రొత్తగా ప్రవేశపెట్టిన స్తంభాల అడుగు భాగంలో సింహాలను ప్రదర్శించారు. మామల్ల కాలానికి చెందిన 'పదిమండపాలు' మహాబలిపురంలో ఉన్నాయి. వీనిలో 'వరాహ, కోనేరి, త్రిమూర్తి, మహిషాసుర మర్ధిని మండపాలు' అద్భుతమైనవి. ఇవి తొలచబడిన పీఠాలు, స్తంభాలు, చుట్టబడిన చెజ్జా, చెజ్జాలపైన ఆలయ నమూనాల వరుసలను కల్గివున్నాయి. లోపలి గోడలపై వరాహ, వామన అవతారాలు, మహిషాసురమర్ధిని, దుర్గ, కృష్ణ-గోవర్ధనధారి మున్నగు శిల్పాల వరుసలున్నాయి.

అపురూపమైన సృష్టిని మహాబలిపురం వద్దనున్న 'పంచపాండవ రథాల'లో చూడవచ్చు. ఈ సంపూర్ణ ఏకశిలా నమూనాలలో ద్రావిడ 'విమానం' అనేక రకాల సంప్రదాయరీతులలో ఉంది. 'ద్రౌపతి రథం' అడుగుభాగం, చతురస్ర నమూనాతో అపైన నాల్గు ప్రక్కలు ఏకముఖ కప్పుగా కలసిపోవడాన్ని సూచిస్తుంది. 'భీమ, గణేశ రథాలు' అడుగు భాగం దీర్ఘచతురస్రాకార నమూనాతో, గుడిశబండి అకార కప్పును కలిగి ఉన్నాయి. 'నకుల సహదేవ రథాలు' అర్ధచంద్రాకార నమూనాలో ఉన్నాయి. 'ధర్మరాజు, అర్జున రథాలు' రెండు అంతస్తులు గల 'విమానం' నమూనాలో ఉన్నాయి. వీటిలో, ఉపపునాది నుండి పైవరకు ఉండే దేవాలయంలోని అన్ని భాగాలు ప్రదర్శింపబడినాయి. 'ధర్మరాజు రథం' కొంతభాగం అసంపూర్ణంగా ఉన్నప్పటికీ పల్లవుల వాస్తుశాస్త్ర అద్భుతాల్లో అతి గొప్పది. ధర్మరాజ రథం, మూడంతస్థుల 'విమానం' పైఅంతస్థులో కూడా, లోపలివైపు ప్రదక్షిణ పథముంది. ఈ అంతస్థుల వైశాల్యాల అనురూపత (Propotion), భాగాలలోని కౌశల్యం, శిల్పకళ, అలంకరణల అసమానవైభవం. ఇవన్నీ కలసి 'ధర్మరాజ రథా'న్ని ఒక అత్యద్భుత కట్టడంగా చేశాయి.


### 21.6.2 కట్టడ దేవాలయాలు

కట్టడ దేవాలయాల నిర్మాణాన్ని ఒకటవ పరమేశ్వరవర్మ కాలంనుండే ప్రారంభించారు. ఉదాహరణగా కురమ్‌వద్దనున్న అర్ధచంద్రాకారపు దేవాలయాన్ని చెప్పవచ్చును. నరసింహవర్మ రాజసింహ పరిపాలనా కాలంలో 'ముకుంద నాయనార్ ఆలయం,' 'మహాబలిపురతీర దేవాలయం,' 'పనమలైలోని తలగిరీశ్వర ఆలయం,' 'కంచిలోని కైలాస నాథ ఆలయం'ల నిర్మాణంజరిగింది. అయితే వీటిలో మహాబలిపురతీర దేవాలయం, కంచి కైలాసనాథాలయం పల్లవ వాస్తు కళకు తలమానికం వంటివి.

BRAOU

'మహాబలిపురతీర దేవాలయం' మూడు పూజామందిరాలను కల్గివుంది. పశ్చిమ ముఖంగానున్న మూడంతస్థుల పూజామందిరాన్ని 'రాజసింహేశ్వర' అంటారు. పశ్చిమ ముఖంగా ఉన్న అతి పెద్ద మందిరాన్ని 'క్షత్రియ సింహేశ్వర' అంటారు. ఈ రెంటికీ మధ్యగానున్న నమతలకప్పుగల మండప పూజామందిరాన్ని 'నరపతి సింహపల్లవ విష్ణుగృహ'మంటారు. ఇందులో శయన విష్ణువున్నాడు. మండపాలు, మందిరాలు, గోపుర ప్రాకారాలతో పరివేష్టితమై ఉన్నాయి. ఎక్కువ ఎత్తుగల వివిధ అంతస్థులు, ఉపరితలకట్టడాల సౌకుమార్యం ఈ వాస్తుకళ విశిష్ట లక్షణాలు. "ఈ తీరదేవాలయం కొన్ని విషయాలలో ఒక్క రాజసింహ కాలంనాటి ప్రజ్ఞా విశేషానికే కాక, యావత్తు పల్లవశక ప్రజ్ఞా విశేషాలకు పరాకాష్ఠదశ".

కంచిలోని కైలాసనాథ ఆలయంలో 'రాజసింహేశ్వర' అని పిలువబడే ప్రధాన మందిరం 'మహేంద్రవర్మేశ్వర' అనే చిన్న మందిరం, 'రాజసింహ మండపం' ఉన్నాయి. ఇవి, ప్రాకారాలతో పరివేష్టితమై, లోపలి వైపు చిన్న చిన్న గదులున్నాయి. ఈ ఆలయంలో ముఖ్యంగా గమనించతగ్గ విషయం. ఏకీకరణ, ఏడు ఉపమందిరాలు ప్రధాన మందిరంతో సంలీన మౌతాయి. ఈ ఆలయ నమూనాలలో, మూలదిక్కులు చతురస్రంగా, మధ్యలో దీర్ఘచతురస్రంగా ఉంటాయి. గోడలమీద శిల్పాల వరుసలున్నాయి. గోడల స్తంభాలకు ఆధారాలున్నాయి. 'వ్యాల' లేదా సింహ దీని ఉపరితల భాగం పొట్టిగా వలయాకారంలో ఉంది. గోడలమీద పలురకాలైన శైవ విగ్రహరూపాలు ప్రదర్శించబడ్డాయి. ప్రాకారంపైగల మందిరాన్ని రెండంతస్తులు కల్గి, గదులలోసోమస్కందుని చిత్రపటాలున్నాయి. బయటి గోడలనిండా పుష్కలంగా శైవ, వైష్ణవదేవతా ప్రతిమలున్నాయి. వీటిలో, స్థానికమైన 'చండేశాను గృహమూర్తి' ప్రతిమ కూడా కలదు.



తంజావూరు, రాజరాజేశ్వర దేవాలయం, చోళయుగం, క్రీ.శ.1000.

BRAOU

### 21.6.3 చోళుల దేవాలయాలు

చోళుల ఆదరణలో అంతకు ముందు శైవమత ఋషులకు సంబంధించిన ఇటుకలతో నిర్మితమైన ఆలయాలు క్రీ.శ. 9వ శతాబ్దపు చివరి భాగంలో రాతితో పునర్నిర్మాణం చేయబడినాయి. సాధారణంగా ఇవి ఒకటి లేదా రెండు అంతస్తులను కలిగి ఉన్నాయి. మూడంతస్తుల ఆలయాలు చాలా అరుదు. ఒకటవ ఆదిత్య, ఒకటవ పరాంతక, శెంబియన్ మహాదేవి పరిపాలనా కాలాల్లో దేవాలయ వాస్తుకళ బాగా అభివృద్ధి చెందింది. నర్తమలై వద్దనున్న 'విజయాలయ చోళీశ్వరం,' కొడంబలూర్‌లోని 'మూవర్ కోయిల్,' శ్రీనివాసనల్లూర్‌లోగల 'కొరంగ నాథాలయం,' కుంభకోణంలోని 'నాగేశ్వరాలయం,' పుల్లమంగైలోగల 'బ్రహ్మేశ్వరాలయం,' పుంజైలోని 'ఈశ్వరాలయం' మొదలైనవన్నియు తొలి చోళవాస్తు శకశైలికి (800-1000) చక్కటి ఉదాహరణలు.

సాధారణంగా ఈ యుగంలో దేవాలయంలో నమూనా ననుసరించి గర్భగుడి, కూటం (hall) కలసి ఉంటాయి. పద్మ అచ్చులతో కూడిన నూతన రకపు పునాదిని ప్రవేశపెట్టడాన్ని చోళుల దేవాలయంలో తరచుగా చూడవచ్చు. గోడలమీద గుండ్రని, చతుర్భుజ, అష్టభుజ స్తంభాకారాలు, లోపలికి దించబడిన గూళ్లు కనబడతాయి. సాధారణంగా ఇవి, త్రిభుజాకార భూమికగల 'మకర తోరణాలు' కలిగి ఉన్నాయి. ఆలయ చిత్ర వివరణ పద్ధతిలో సాధారణంగా 'గర్భగృహం'లో 'దక్షిణామూర్తి,' 'అర్ధనారి' (పశ్చిమ), 'బ్రహ్మ' (ఉత్తరం), 'మండపం'లో గణేశుడు' (దక్షిణం) 'దుర్గ' (ఉత్తరం) చూపించబడతాయి. క్రీ.శ. 10వ శతాబ్దపు దేవాలయాలలోని 'మండపం' గూళ్లలో 'శివ-నటరాజుల' ఆనంద తాండవ భంగిమ ప్రవేశపెట్టబడింది. చతురస్రాకార 'శిఖరం' ఎక్కువ వాడుకలో ఉంది. పైకట్టడంలోని ప్రధాన భాగాలన్నింటినీ అందంగా మలచారు.

రాజరాజు పరిపాలనా కాలంనుండి ఒకటవ కులోత్తుంగ కాలంవరకు అనేక కొత్త దేవాలయాలు నిర్మితమైనాయి. ఈ కాలం, చోళ వాస్తు కళా శైలిలోని మధ్య దశను కనబరుస్తుంది. ఈ దశలోని దేవాలయాలు, ప్రధాన పూజామందిరం, ఇతర పూజామందిరాలు, జనగృహం, గోపురాలతో కూడిన ప్రాకారాలను కలిగి ఉన్నాయి.

### 21.6.4 బృహదీశ్వరాలయం


చోళుల వాస్తుకళా శైలిలో అత్యుత్తమమైన కట్టడం తంజావూరులోని 'బృహదీశ్వరాలయం.' దీని నిర్మాణం క్రీ.శ. 1003-4లో ప్రారంభమై, క్రీ.శ. 1009-10లో పూర్తైంది. 'రాజరాజేశ్వర విమాన'మనే దేవాలయం, తూర్పున గోపురంతో కూడి, లోపలి ప్రాకారంలో పరివేష్టితమై ఉంది. ఈ గోపురానికి ఎదురుగా మరొక గోపురం ఉంది. లోపలి ప్రాకారంలో ఉప-పూజామందిరాలతో కూడిన ఒక మఠం ఉంది. ప్రధాన దేవాలయానికి ఎదురుగా నంది మండపం ఉంది. ప్రధాన దేవాలయం, ఉన్నత ఉపపునాది, పునాదులమీద నిర్మితమై, గోడరెండు అంతస్తులుగా ఉంది. గుళ్లో పలురకాలైన శివ ప్రతిమలనుంచారు. పిరమిడ్లవలెనున్న ఉపరితలక'గర్భగృహ' లోపలి భాగంలో పొడుగాటి 'లింగం' నెలకొల్పబడింది. మొత్తంమీద ఈ దేవాలయమొక అద్భుత నిర్మాణం. ఇది శిల్ప, చిత్ర, నృత్య, గాన కళలకు ధనాగారం వంటిది. సంక్షిప్తంగా చెప్పాలంటే 'బృహదీశ్వరాలయం' రాజరాజ కీర్తి ప్రతిష్ఠలకు సరిసమానమైన కట్టడం. ఇది ఉచ్ఛస్థితికి చోళ సామ్రాజ్య చిహ్నం.

రాజరాజేంద్రచోళుడు కూడా కొంచెం ఎత్తు తక్కువగల ఇదే రకమైన దేవాలయాన్ని అతని నూతన రాజధానియైన గంగైకొండ చోళపురంలో నిర్మించాడు. దీని నిర్మాణం బహుశః క్రీ.శ. 1035 నాటికి పూర్తైవుండ వచ్చని భావిస్తున్నారు. ఇక్కడి శిల్పకళ తంజావూరు దేవాలయంలోకంటే చాలా అందంగా ఉంది.

కులోత్తుంగుని కాలంనుండి నిర్మితమైన దేవాలయాలు ఆఖరి దశకు చెందిన క్రొత్త మార్పులను బహిర్గతం చేస్తాయి. చిదంబర, శ్రీరంగం దేవాలయాలు విస్తరించబడ్డాయి. ఈ కాలంలో ఆలయకట్టడాల సమూహంలో 'అమ్మన్'కు ప్రత్యేక పూజామందిరం ఒక నియతమైన లక్షణంగా ఏర్పడింది.

ప్రసిద్ధి చెందిన గోపురాలను, తిరువారూర్, త్రిభువనంవద్ద చూడవచ్చు. చోళ వైభవానికి సరితూగగల దేవాలయాలలో, కడపటి చోళవాస్తు శైలికి చెందినటువంటి దేవాలయ కట్టడాలలో రెండవ రాజరాజు దరసురా దగ్గర నిర్మించిన క్రీ.శ. (1146-1172) 'ఐరావతేశ్వర ఆలయం' సుప్రసిద్ధమైంది.


BRAOU



ఐహోల్, (అయ్యవోలు) దుర్గ దేవాలయం, క్రీ.శ. 8 వ శతాబ్దం.

BRAOU

పట్టడకాల్, విరూపాక్ష దేవాలయం బాదామి చాళుక్యుల కాలం (క్రీ.శ. 745



### 21.6.5 చాళుక్య దేవాలయాలు

క్రీ.శ. 6వ శతాబ్ది రెండవ భాగాన్నుండి క్రీ.శ. 8వ శతాబ్ది మధ్యభాగంవరకు దక్కన్‌లో బాదామి చాళుక్యుల పాలనాకాలంలో బాదామి, ఐహోలు, మహాకూట, పట్టడగల్, అలంపూర్, సత్యవేలు, మహానంది మొదలగు స్థలాలలో ఆలయ నిర్మాణ కార్యకలాపాలు ఉధృతంగా జరిగాయి. ఉత్తర హిందూ దేశశైలి అయిన 'నగర,' దక్షిణ హిందూశైలి అయిన 'ద్రావిడ'లతో కూడిన ఆలయాలను అధిక సంఖ్యలో రాతితో నిర్మించటం జరిగింది. ఇది, చాళుక్యుల పాలనా కాలంలో ఉత్తర, దక్షిణ ప్రాంతాల మధ్య నెలకొన్న సన్నిహిత రాజకీయ, సాంస్కృతిక సంబంధాల ఫలితం.

మొట్టమొదటి ఆలయాలు గుహాలయాలు బాదామివద్దనున్న కోట దక్షిణ శిఖరాలమీద మలచబడినాయి. అన్నిటికంటే దిగువనున్న గుహ శివునికి, ఎగువనున్న రెండు గుహలను విష్ణువుకు అర్పితం చేశారు. చివరి గుహ జైనమతానికి సంబంధించింది. ఈ ఆలయాల నమూనాలు ఒక గదిని, స్తంభాలు కలిగిన ముండపాన్ని చూపెడతాయి. ఇవి, సున్నితంగా మలచబడిన స్తంభాలకు, శివనటరాజ, విష్ణు అవతారాల శిల్పాలకు ప్రసిద్ధిగాంచాయి.

ఐహోలువద్దనున్న మొట్టమొదటి ఆలయం 'లడ్‌ఖాన్' అని పిలవబడుతుంది. ఈ ఆలయం విశిష్టమైంది. దీనికి విశాలమైన చావడి, ఏటవాలుగానున్న రాతిఫలకాలతో అంచెలంచెలుగా అమర్చబడిన కప్పు, వెనుకవైపు గోడలో చిన్నగది ఉన్నాయి. కప్పుమీదనున్న చిన్న దేవతాగృహం గోడల బయటవైపు ప్రతిమలు చెక్కబడివున్నాయి.


'మేగుటి' వద్దనున్న క్రీ.శ. 634 నాటి ఆలయం, జైన ఆలయం. దీనిని ద్రావిడ శైలిలో కట్టారు. ఈ ఆలయం ఒక చావడి, 'గర్భగృహా'న్ని కలిగివుంది.

'దుర్గాలయం' నమూనాలో అర్ధచంద్రాకారాన్ని కల్గివుంది. పైనకప్పులేని స్థంభాల వరుసలను, అర్ధచంద్రాకారమని భ్రమకొల్పే దేవతాగృహం, ప్రదక్షిణపథం ఎదురుగా మండపముఉన్న చావడి ఉన్నాయి. ఉపరితల కట్టడం వక్రరేఖావృత పద్ధతిలో ఉంది. స్తంభాలు, ద్వారాలు, మైథునాల, దేవుళ్ల, దేవతల శిల్పాలతో విరివిగా చెక్కబడినాయి. ఈ ఆలయం క్రీ.శ. 7వ శతాబ్దికి చెందినదని భావించవచ్చు. 'రావణఫడి' గుహ కూడా అసామాన్యమైంది. ఇందులో సప్తమాతృకలు, దుర్గ, మహిషాసురమర్థిని, నటరాజ మూర్తుల నిలువెత్తు శిల్పాలున్నాయి. ఈ గుహ క్రీ.శ. 6వ శతాబ్దపు చివరి భాగంలోనిదని చెప్పవచ్చు.

ఐహోలువద్దనున్న ఇతర ఆలయాలు, మండప మందిరాలు. ఇవి, ఉత్తర భారతవాస్తు కళాశైలి ప్రభావాలను ప్రదర్శిస్తాయి. 'హుచ్చిమల్లిగుడి,' 'చిక్కిగుడి,' 'సూర్యనారాయణగుడి' వంటివి, చావడి లేదా కూటం మాదిరిగానున్న ఆలయాలు. వీటిలో గోడలు అలంకారాలు లేకుండా మామూలుగా నిర్మించబడ్డాయి. ఉపరితల కట్టడం వక్రరేఖావృత రీతిలో ఉంది. మల్లికార్జున ఆలయం కూడా ఇవే రీతులలో ఉంది. కాని, ఉపరితల కట్టడంలో మెట్లు మెట్లుగా ఉండే 'కూచి' లేదా 'దిబ్బ' రీతి కనబడుతుంది. దీనిని 'కదంబ—నగర'రీతి అంటారు.

బాదామి ఆలయాలు చాలామటుకు, ద్రావిడ శైలిలో ఉన్నాయి. 'ఎగువ, దిగువ, శివాలయాలు,' 'మలగెట్టి శివాలయం,' 'భూతనాథ,' 'జంబులింగ ఆలయాలు' ప్రసిద్ధకట్టడాలు. ఇవి, క్రీ.శ. 7వ శతాబ్దానికి చెందినవని భావించవచ్చు. ఆలయ ప్రతిష్ఠ సందర్భానికి చెందిన శాసనం క్రీ.శ. 699కి చెందిన దవటంచేత, 'జంబులింగ ఆలయ' నిర్మాణ సంవత్సరం ఖండితంగా చెప్పవచ్చు. 'ఎగువ శివాలయం' నమూనాలో మూడు వైపుల ప్రదక్షిణమార్గం కలిగిన దేవతామందిరం, ఒక చావడి ఉన్నాయి. 'వ్యాలాలు,' 'గనాల'తో బాగా మలిచిన పునాది, ముందుకు చొప్పించబడిన భాగాలలోని గూళ్లలో శిల్పాలను కలిగి ఉన్న స్తంభాకార గోడలు, వెనుకభాగాలలో కంతలుపొడిచిన కిటికీలు, కప్పుకు అంచు భాగాన అన్నివైపుల మలచుకొంటూ వచ్చిన కిటికీలు. చతుర్భుజాకార ఉపరితల కట్టడం మొదలైనవి ఈ దేవాలయాల విశిష్ట లక్షణాలు.

BRAOU



స్వర్గ _ బ్రహ్మదేవాలయం, ఆలంపూర్, బాదామి చాళుక్యుల కాలం (క్రీ.శ. 681-696)

'మహాకూట,' 'ముక్తేశ్వర,' 'మల్లికార్జున' ప్రాంతాలలోని ఆలయాలు, ద్రావిడ శైలిలో నిర్మితమైన పెద్దపెద్ద ఆలయాలు. వీటిలో, లోపలివైపున గర్భగుడి చుట్టూ ప్రదక్షిణపథం, చావడి, మండపం ఉన్నాయి. ఉపరితల కట్టడం పట్టుజాకార శిఖరాన్ని కలిగి ఉంది.

'సంగమేశ్వం' ఇతర చిన్న ఆలయాలు గర్భగుడిని, మండపాన్ని మాత్రమే కలిగి ఉన్నాయి. వీటిలో చాలామటుకు, ఉపరితల కట్టడాలు, వక్రరేఖావృత రీతిలో ఉన్నాయి. వీటిముందు భాగంలో ('సుకనాస') త్రికోణాకార గోడభాగం ఉంది. ఈ గోపురాలన్నింటిపైన 'అమలకం' చక్రాలపండ్లవలె చెక్కబడి రాయి, కమాను ఉంటుంది. కొన్ని చిన్న కట్టడాలలో అంచెలంచెలుగా 'కూచిదిబ్బల' ('కదంబ-నగర') రీతిలోనున్న, ఉపరితల కట్టడాలపైకూడా 'అమలక'ముంది. 'విష్ణు అవతారాలు,' 'లకులీశ,' 'అర్ధనారీశ్వర'వంటి అద్భుత శిల్పాలు, గోడలను అలంకరించివున్నాయి.

పట్టడకల్‌లోని దేవాలయాలు చాళుక్య వాస్తుకళ ఉన్నత దశను తెలియపరుస్తాయి. రెండవ విక్రమాదిత్యుని ఇద్దరు రాణులు నిర్మించిన 'విరూపాక్ష' మల్లికార్జున ఆలయ సముదాయాలు చాలా పెద్దవి. అతిచిన్నదైన 'సంగమేశ్వర ఆలయా'న్ని క్రీ.శ. 8వ శతాబ్దారంభంలో విజయాదిత్యుడు స్థాపించాడు.

పాపనాథ, గలగనాథ, జంబులింగ ఆలయాలు పట్టడకల్‌లోని 'నగర' (ఉత్తర భారతరీతి) ఆలయాలు. వీనిని క్రీ.శ. 8వ శతాబ్దానికి చెందినవిగా చెప్పవచ్చును. వీటిలో పాపనాథాలయం చాలా పెద్ద కట్టడం. దీనిలో ఒక మండపం, రెండు కూటాలు, లోపలివైపు ప్రదక్షిణ మార్గంతో కూడిన గర్భగుడి ఉన్నాయి. ఈ ఆలయంలో ద్రవిడశైలి ప్రభావాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా, కప్పు అంచుకు క్రింది భాగంలో చుట్టూరా తొలచబడిన కిటికీలలోని నమూనా, పూజామందిరాలదండలో ప్రత్యేకంగా తెలుస్తుంది.

### 21.6.6 నవబ్రహ్మ దేవాలయాలు


అలంపూర్‌వద్దనున్న చాళుక్య ఆలయాలు కూడా చాలా ప్రాముఖ్యత కలవి. ఇక్కడున్న 'నవబ్రహ్మ ఆలయాలు' క్రీ.శ. 650-750 ప్రాంతానికి చెందనవిగా భావించవచ్చు. ద్రవిడ శైలిలో నిర్మితమైన ఒక్కదాన్ని మినహాయిస్తే ఈ ఆలయాలన్నీ ఉత్తర భారత శైలిలో ఉన్నాయి. సర్వసాధారణంగా ఈ ఆలయాలు ఒక మండపం, పూజామందిరంతోనహా, ఒక చావిడిని కలిగివున్నాయి. అగ్రభాగాన అమలకంతోనున్న వక్రరేఖావృతమైన ఉపరితల నిర్మాణముంది. 'స్వర్గబ్రహ్మ,' 'విశ్వబ్రహ్మ,' 'పద్మబ్రహ్మ' ఆలయాలలో మూడేసి మండపాలున్నాయి. ఇవి, శివ-నటరాజునకు రెండుప్రక్కలావున్న మలచబడిన రాతి కిటికీలకు, రక్షణ కల్పిస్తాయి. ఈ పద్ధతి గోపురంలో మెరుగుపరచబడిన నమూనాల విషయంలో వీటికి, పట్టడకల్ గళగనాథ ఆలయానికి చాలా సామీప్యతవుంది. ఈ ఆలయాల కాలక్రమ పట్టికాంశాలను (Chronoligical aspects) పరిశీలిస్తే, ఆలయ నమూనాలోను, శిల్పాలు చెక్కడంలోను, అలంపురమే పట్టడకల్ ఆలయాల నిర్మాణాన్ని ప్రభావితం చేసినట్లు తెలియజేస్తాయి. చాళుక్య వాస్తుకళారీతిని అభివృద్ధి పరచటంలో అలంపురం ఆంధ్రలోని ఇతర చాళుక్య ప్రాంతాలను కూడా ప్రభావితం చేసింది.

### 21.6.7 రాష్ట్రకూట దేవాలయాలు

రాష్ట్ర కూటుల కాలంలో ఎల్లోరాలోని గుహాలయాలు మలచబడినాయి. ఎల్లోరాలోని 'కైలాస ఆలయం' రాష్ట్రకూటరాజగు ఒకటవ కృష్ణుని (క్రీ.శ. 756-75) సృష్టి.

ఈ ఏకశిలా ఆలయం, ఒక గర్భగుడి, ఒక ముఖమండపం, ముంగిలిలో ఒక కప్పబడిన చావడిని కలిగివుంది. దిగువ అంతస్తు ఉపయుక్తం కానిది. ఇది అలంకృతమైన పునాదిని, గూళ్లను కల్గిన స్తంభాకార గోడను మనకు చూపెడుతుంది. ఉపయుక్తమైన అంతస్థు సమతలం కూడా ఇదే నమూనాలో ఉంది. ఇందులోకూడా ముందుకు జొప్పించబడిన మండపం, ఉత్తర, దక్షిణ, పడమరలలో ద్వారాలున్నాయి. మండపం కప్పుమీద మధ్యభాగంలో పెద్ద పెద్ద రేకులుగల తామరపువ్వు ఉంది. దీని ఉపరితల కట్టడం నాల్గు అంతస్థులలో ఉంది. దీనిని అనుకొని ముందుకు జొప్పించబడిన ఒక కుడ్యకోష్టం త్రికోణాకారపు భాగం, మహాయోగి ముద్రలోని శివుని ప్రతిమవుంది. చతురస్రంగావున్న ఉపరితల కట్టడంపై అష్టభుజాకారంలో మెడ, అర్ధచంద్రకారపు కప్పు (dome) ఉన్నాయి. ప్రధాన పూజామందిరం చుట్టూ ఏడు చిన్న ఆలయాలు, ఒక నందిమండపం ఉన్నాయి. ఈ విధంగా, దక్షిణ భారతంలో ప్రచారంలోవున్న విధానం ప్రకారంగానే ఆలయపథకం 8 పూజామందిరాలతో

BRAOU



ఎల్లోరా, కైలాసనాథ దేవాలయం క్రీ.శ. 8వ శతాబ్దం (రాష్ట్రకూటుల కాలం)

ఏర్పాటు చేయబడింది. గోపురం రెండతస్థులు కల్గి, పైభాగం గుడిసెబండి ఆకారపు కప్పును కల్గివుంది. ఈ ఆలయం, విగ్రహశాస్త్రంలోని శివుని అన్ని రూపాలను, హిందూమత, పురాణ గాథలను వివరించే అద్భుత శిల్పకళా ఖండాలకు నిలయం.

ఎల్లోరాలోని ఇమిగతా గుహాలయాలలో 'ఛోటాకైలాస ఆలయం' పదిహేనవ గుహ ముంగిలిలో ఉన్న మండపం ప్రసిద్ధికెక్కిన మచ్చుతునకలు.

రాష్ట్ర కూటులు నిర్మించిన ఆలయాలు చాలా తక్కువ. పట్టడకల్‌లోని జైనాలయం, క్రీ.శ. 9వ లేదా 10వ శతాబ్ది తొలిభాగానికి చెందినదై ఉండవచ్చని భావిస్తున్నారు. యంత్ర (lathe) సహాయంతో నిర్మించిన ఈ ఆలయంలోని మలచిన స్తంభాలు, ఉపరితల నిర్మితభాగాల కుదింపు వివరణ, కల్యాణి చాళుక్యయుగ వాస్తుకళలో వచ్చిన పరిణామాలను సూచిస్తున్నాయి.

### 21.6.8 చిత్రలేఖనం

చిత్రకళ కూడా ఈ కాలంలో ఆదరించబడింది. బాదామి వద్దనున్న మూడవ గుహలో కప్పు క్రింది భాగానవున్న చిత్రలేఖనాలు, ఒక రాణిని, ఎగురుతున్న విద్యాధరులను, వింజామరలు వీచువారిని చూపిస్తాయి. పల్లవుల దేవాలయాలలోని చిత్రలేఖనాలలో, పనమలై దగ్గరనున్న 'తలగిరీశ్వర ఆలయం'లో, దేవిపార్వతి శివతాండవాన్ని తిలకిస్తున్నట్లుగా చిత్రీకరించారు. కంచిలోని 'కైలాసనాథ ఆలయం'లో సోమస్కందుని, ఒక రాకుమారుని చిత్రాలు, చాలా కొట్టవచ్చినట్లు కన్పించే రేఖాచిత్రాలు. క్రీ.శ. 9వ శతాబ్దానికి చెందిన సిత్తన్న వాసల్ గుహాలయంలోని చిత్రలేఖనాలు, రాకుమారుడు, రాకుమార్తెలు, ఇద్దరు నృత్యకారులు, తామరతూళ్లు, చేపలు, బాతులతో నిండివున్న, ఒక నీళ్లతొట్టిని చూపిస్తాయి. ఇవి నిరాడంబరమైన అలంకరణలతో, ఎంతో సుందరంగా చిత్రీకరించబడ్డాయి.

చోళకాలంనాటి చిత్రలేఖనాన్ని, తంజావూర్‌లోని 'బృహదీశ్వరాలయం'లో చూడవచ్చు. గర్భగుడిచుట్టూరా నున్న ప్రదక్షిణ పథక గోడలమీదా, పైకప్పు మీద చిత్రాలను వేశారు. 'యోగదక్షిణామూర్తి,' 'త్రిపురాంతక,' 'నటరాజ'వంటి శివుని రూపాలను వేర్వేరు భాగాలలో చిత్రీకరించారు. రాజరాజుని చిత్తరువు, చోళ యుద్ధవీరుల చిత్రాలు పేర్కొనదగినవి. లేఖాలాలిత్యానికి, ఆభరణ విలాసానికి, భావవ్యక్తతకు ప్రఖ్యాతి గాంచాయి.

ఎల్లోరాలోని కైలాసనాథ ఆలయం గోడలమీద, కప్పుల క్రింది భాగాన వేసిన చిత్రాలు, రాష్ట్రకూట కాలానికి చెందిన చిత్రలేఖనానికి ఉత్తమ నమూనాలు. 'నటరాజ,' 'లింగోద్భవ,' 'విద్యాధరు'ల చిత్రాలు ఆకర్షణీయమైన రంగులతో, నిశితమైన వర్ణనలతో ఉన్నాయి. చిత్రలేఖనంలో వీరు చాలామటుకు శిల్పశైలిని సన్నిహితంగా అనుసరించారు.

ఎల్లోరాలోని 'ఇంద్రసభ' అనే జైన గుహలోని చిత్రాలు చక్కని శైలితో, విశాలమైన విప్పారిన నేత్రాలతో కూడుకొని ఉన్నాయి.

BRAOU

---

**III. మీ అవగాహన పరీక్షించుకోండి.**

---

(1) పల్లవుల కాలంనాటి ముఖ్యమైన దేవాలయాలను పేర్కొనుము.

(2) చాళుక్యుల వాస్తుకళను గురించి క్లుప్తంగా రాయుము.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## 21.7 సంగ్రహంగా

1) సమాజంలో కొన్ని కొత్త కులాలు ఏర్పడ్డాయి. దక్షిణాదిలో భూస్వామ్య రైతు వర్గానికి చెందిన వెల్లాల కులం వారికి ప్రాముఖ్యత ఏర్పడింది.

2) ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం మీద ఆధారపడింది. చైనా, శ్రీవిజయ రాజ్యాలతో వ్యాపారం విరివిగా కొనసాగింది.

3) సంస్కృతంలో భారవి, దండి, మహేంద్రవర్మ, గొప్ప రచనలు చేశారు. శంకర, కుమారిల కూడా సంస్కృతంలో రచనలు చేశారు.

4) తమిళంలో శైవ, వైష్ణవ ఆచార్యులు, సుప్రసిద్ధ మత సాహిత్యాన్ని సృష్టించారు.

5) మొట్టమొదటి తెలుగు సాహిత్య సృష్టి, నన్నయ్య మహాభారతం, ఈనాటిదే.

6) శైవమతంలో పశుపత. కపాలిక తెగలు ఉన్నాయి. ఆళ్వారులు వైష్ణవ మతాన్ని ప్రచారం చేశారు. బౌద్ధమతం క్షీణదశలో ఉంది.

7) పల్లవులు రాతితో మలచిన గుహాలయాలకు ప్రసిద్ధి చెందినారు. మహాబలిపురంలోని సముద్రతీరంలోని దేవాలయం, కంచిలోని కైలాసనాథ దేవాలయం కూడా పల్లవుల కాలంనాటి సుప్రసిద్ధ దేవాలయాలు.

8) తంజావూరులోని బృహదీశ్వరాలయం చోళులనాటి దేవాలయాలన్నింటిలోకి గొప్పది.

9) చాళుక్యులు, బాదామి, ఐహోల్, పట్టడకల్, అలంపూర్‌లలో అందమైన దేవాలయాలు నిర్మించారు.

10) రాష్ట్రకూటుల వాస్తుకళకు, ఎల్లోరాలోని కైలాస దేవాలయం ఒక మంచి నిదర్శనం.

## 21.8 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు

I. (1) వెల్లాలులు శూద్రుల తెగకు చెందిన వారు. పల్లవుల, చోళ రాజ్యములలో వారికి 12, 13 శతాబ్దంలో ప్రాముఖ్యత ఏర్పడింది. కొన్ని శైవమఠములు, దేవాలయాలు వారి అధీనములో ఉన్నవి.

(2) సుగంధ ద్రవ్యాలు, ముత్యాలు, వస్త్రాలు ముఖ్యమైన ఎగుమతులు. గుఱ్ఱాలు; పరిమళ ద్రవ్యాలు ముఖ్య దిగుమతులు.

II. (1) భారవి, దండి, కులశేఖర, సోమదేవసూరి ఆనాటి ప్రముఖ సంస్కృత కవులు.

(2) శైవమతాన్ని ప్రచారం చేసిన ఆచార్యులు నాయనార్లు వారు 'తేవారం' అనే భక్తిగీతాలను రచించినారు. వైష్ణవ మతాన్ని ప్రచారం చేసిన వారు ఆళ్వారులు. వారిలో ముఖ్యమైన వారు నమ్మాళ్వార్. ఆళ్వారులలో ఆండాల్ అనే స్త్రీ కూడా ప్రసిద్ధి చెందింది. వైష్ణవ మత ప్రచారానికి, 'నాళయిర ప్రబంధ' అనే భక్తి గీతాలను వారు రచించినారు.

III. (1) రాతితో మలచిన గుహాలయాల సృష్టికర్తలుగా పల్లవులు ప్రసిద్ధి చెందినారు. మహాబలిపురంలోని పాండవ రథాలు, వారు మలచిన గుహాలయాలకు మంచి నిదర్శనాలు. పల్లవులు కట్టడ దేవాలయాలను కూడా నిర్మించారు. మహాబలిపురంలోని సముద్రతీర దేవాలయం, కంచిలోని కైలాసనాథ దేవాలయం, పల్లవుల కట్టడ దేవాలయాల్లో ముఖ్యమైనవి.

(2) చాళుక్యులు, బాదామి, ఐహోల్, పట్టడకల్, అలంపూర్ తదితర ప్రదేశాల్లో చాలా దేవాలయాలు నిర్మించారు. వారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలకు చెందిన నాగర, ద్రావిడ, రెండు శైలులలో కూడా దేవాలయాలు నిర్మించారు. ఐహోల్, పట్టడకల్‌లోని ఎక్కువ దేవాలయాలు నాగర శైలిలో ఉండగా, బాదామిలోని దేవాలయాలు ద్రావిడ శైలిలో ఉన్నాయి. అలంపూర్‌లోని నవబ్రహ్మాలయాలు కూడా చాళుక్యుల వాస్తుకళకు మంచి ఉదాహరణలు.

BRAOU

## 21.9 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయుము**

1. దక్కన్, దక్షిణ దేశంలో క్రీ.శ. 7-11 శతాబ్దాల మధ్యకాలంలోని సామాజిక వ్యవస్థను వివరింపుము.
2. దక్షిణ దేశంలోని వ్యవసాయ, వ్యాపార పరిస్థితులను వివరింపుము.
3. దక్షిణ దేశంలో సాహిత్య అభివృద్ధి గురించి రాయుము.
4. దక్షిణ దేశంలో శైవమతాభివృద్ధిని గురించి రాయుము.
5. దక్షిణ దేశంలో వైష్ణవమతం ఎట్లు అభివృద్ధి చెందింది.
6. పల్లవులనాటి గుహాలయముల, కట్టడ ఆలయముల ముఖ్య లక్షణాలను వర్ణింపుము.
7. దక్షిణ దేశంలో చోళులు దేవాలయ నిర్మాణానికి చేసిన సేవలను వివరింపుము.
8. దక్కన్, దక్షిణ దేశంలో దేవాలయవాస్తు కళ అభివృద్ధికి, బాదామి చాళుక్యులు చేసిన సేవను అంచనా వేయుము.

**II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. దక్షిణ దేశంలో బౌద్ధమత పరిస్థితని గురించి రాయుము.
2. దక్షిణ ప్రాంతంలో జైనమత అభివృద్ధిని గురించి రాయుము.
3. ఐదు రథాల వాస్తుకళ ప్రాముఖ్యతను వివరింపుము.
4. బృహదీశ్వరాలయపు వాస్తు లక్షణాలను వర్ణింపుము.
5. నవబ్రహ్మలయాల ప్రాముఖ్యతను తెలుపుము.
6. ఎల్లోరాలోని కైలాస దేవాలయమును వర్ణింపుము.
7. క్రీ.శ. 7-13 శతాబ్దముల మధ్య కాలములో దక్షిణ దేశంలో చిత్రలేఖన అభివృద్ధి గురించి రాయుము.

## 21.10 ఉపయుక్త గ్రంథాలు


1. Nilakanta Sastry, K.A. : *A History of South India from prehistoric times to the fall of Vijayanagar.*
2. Nilakanta Sastry, K.A. : *The Cholas.*
3. Majumdar, R.C. (ed) : *The History and Culture of the Indian people, Vols. III, IV & V.*
4. Majumdar, R.C. (ed) : *A Comprehensive History of India, Vol.III.*
5. Romila Thapar : *History of India.*
6. Srinivasan, K.R. : *Sourth Indian Temples.*


BRAOU

7. Yazdani, G. (ed) : *The Early History of the Deccan.*

వారణాసి యశోదాదేవి & బి.ఎస్.ఎల్.హనుమంతరావు : భారతదేశ చరిత్ర-సంస్కృతి, ప్రథమభాగం, తెలుగు అకాడమీ ప్రచురణ

– రాజేంద్రప్రసాద్

BRAOU

# భాగం-22 దక్షిణ భారత పాలనా వ్యవస్థ

విషయక్రమం


22.0 లక్ష్యాలు

22.1 పరిచయం

22.2 చాళుక్యుల పరిపాలన

22.2.1 మంత్రిమండలి

22.2.2 రాష్ట్రపరిపాలన

22.2.3 గ్రామ పరిపాలన

22.2.4 పట్టణ పరిపాలన

22.2.5 న్యాయ పరిపాలన

22.2.6 సైనిక వ్యవస్థ

22.3 రాష్ట్ర కూటుల కాలంలో పాలనా వ్యవస్థ

22.4 పల్లవుల పరిపాలనా విధానం

22.5 చోళుల పరిపాలన

22.5.1 రాజు అధికారాలు

22.5.2 అధికారులు

22.5.3 న్యాయపాలన

22.5.4 భూమిశిస్తు విధానం

22.5.5 పరిపాలనా విభాగాలు

22.5.6 స్థానిక పరిపాలన

22.5.7 బ్రహ్మాదేయ

22.5.8 సభ

22.5.9 ఊర్ నగరం

22.5.10 చోళ పరిపాలనలో దేవాలయాల పాత్ర

22.6 సంగ్రహంగా

22.7 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు

22.8 పరీక్ష నమూనా ప్రశ్నలు

22.9 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

## 22.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) చాళుక్యుల పరిపాలన ముఖ్యలక్షణాలు.

2) పల్లవుల పరిపాలన.

3) చోళుల పరిపాలన ముఖ్యలక్షణాలు.

## 22.1 పరిచయం

బాదామి చాళుక్యులు, మాన్యఖేట రాష్ట్రకూటుల కాలంలో దక్కన్‌లోని పరిపాలనా వ్యవస్థ, కంచి పల్లవుల, తంజావూరు చోళుల కాలంలో, దక్షిణాదిలోని పరిపాలనా వ్యవస్థలను గూర్చి ఈ పాఠంలో వర్ణించడం జరిగింది.

## 22.2 చాళుక్యుల పరిపాలన

రాచరికం వారి ప్రభుత్వ విధానం. అది వంశపారంపర్యమైనటువంటిది. ఏదైనప్పటికీ సింహాసనానికి శక్తి సామర్థ్యాలే ప్రధాన అర్హతగా ఉంది. సాధారణంగా,పెద్ద కుమారునికే యువరాజుగా పట్టంకట్టేవారు. రాజాధిరాజ, మహారాజాధిరాజ, పరమేశ్వర, పృథ్వీవల్లభ, సమస్త భువనాశ్రయ, చక్రవర్తి, సామ్రాజ్యవాద ఇత్యాది బిరుదులను చక్రవర్తులు ధరించేవారు. వర్ణాశ్రమ ధర్మాన్ని కొనసాగించుటయే తమ ప్రధాన విధిగా రాజులు ప్రకటించేవారు.

### 22.2.1 మంత్రిమండలి

రాజుకు మంత్రిమండలి సహాయపడుతూ ఉండేది. మంత్రులను గూర్చిన వివరాలలో చాళుక్య శాసనాలు కేవలం 'మహాసంధి విగ్రహక' అనగా శాంతి, యుద్ధాల మంత్రి, 'మహాబ్రాహ్మణ' అనగా ప్రధానమంత్రి పదవులను మాత్రమే పేర్కొన్నాయి. అందులో ప్రధానమంత్రికి 'రాజ్యసర్వస్వ' అనే ఉపమానం కలదు. మంత్రులు రాజులచేత నియమితులౌతారు. సాధారణంగా ఈ ఉద్యోగం వంశపారంపర్యంగా సంక్రమించేది. సేవలకు ప్రతిఫలంగా మంత్రులు, భూదానాలనే పారితోషికంగా పొందుతుండేవారు.

### 22.2.2 రాష్ట్రపరిపాలవ

రాష్ట్రాలు, రాజకుటుంబానికి చెందిన రాకుమారులచేత పాలింపబడేవి. కొన్ని మాత్రం నేరుగా రాజుచేత నియమితులైన సామంతులచేత పాలింపబడేవి. సాధారణంగా సామంతులు స్థానిక పాలనా కుటుంబాలకు చెందినటువంటివారై ఉండేవారు. ప్రతి సంవత్సరం రాజుకు కప్పం కట్టడం, అవసరమైనప్పుడల్లా సేనలను సమీకరించి పెట్టడం, ఇతడి ప్రధాన బాధ్యతలు. 'విషయపతి,' 'భోగిక' వంటి ఉద్యోగులను నియమించే హక్కు గవర్నర్‌కు ఉండేది. సామంతులను ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి బదిలీ చేస్తూ ఉండడం అనేది గమనార్హమైన విషయం. పులకేశి ఐహోలు శాసనం పేర్కొన్నట్లు, చాళుక్య సామ్రాజ్యం 99,000 గ్రామాలతో కూడిన, మూడు మహారాష్ట్రాలను కల్గివుంది. సాధారణ పరిభాషలో 'రాష్ట్ర' అనేది సామ్రాజ్యానికి సూచికగా వాడబడింది. సామ్రాజ్యాన్ని 'రాష్ట్ర' 'దేశ,' 'నాడు' అనే విభాగాలు విభజించారు.

సాధారణంగా 'రాష్ట్ర' అనేపదం చిన్నరకంసీమిత విభాగం అనే అర్థాన్నిస్తూంది. 'కర్మరాష్ట్ర' 'గోవరాష్ట్ర' తెలిసినటువంటివి. 'దేశ,' 'విషయ' అనే పదాలు రాష్ట్రాలను సూచించేవిగా వాడబడినాయి. 'చల్లుముకి విషయ,' 'చాళుక్య విషయ' ఇందుకు ఉదాహరణలు. సామ్రాజ్యంలోని దక్షిణ ప్రాంతాలకు 'నాడు' అనే పదాన్నుపయోగించారు. 'గంగరేనాడు,' 'రేనాడు,' 'వంగనూరునాడు' ఇత్యాదివి శాసనాలలో కనపడుతాయి. బహుశః 'నాడు' అన్నా, 'రాష్ట్ర' అన్నా అర్థం ఒకటే అయివుండొచ్చు. వినయాదిత్యుని హరిహర తామ్రశాసనం, 'మండల' అనే పదాన్ని పేర్కొన్నది. 'వనవాసిమండలం'లో నాల్గు 'విషయ'లున్నట్లుగా చెప్పబడింది.

B R A O U

దానమిచ్చిన భూములను లేక నిర్దేశించిన గ్రామాల ఉనికిని సూచించడానికి శాసనాలు సర్వసాధారణంగా 'విషయ' అనే పదాన్ని ఉదహరిస్తూ ఉన్నాయి. 'విషయ' అనునది ఇంచుమించుగా జిల్లాకు సరిపోవును. 'విషయ' విభాగం అధికారి 'విషయాధిపతి.'

'భోగ' అనునది మరొక పాలనా విభాగం. ఇది బహుశః ఆధునిక తాలూకాకు సమానమై ఉండవచ్చు. దీనిని పాలించువాడు 'భోగపతి,' లేదా 'భోగిక.' గుజరాత్ ప్రాంతంలో 'భోగ' పదంకు బదులుగా 'ఆహార' అనే పదం ఉపయోగించబడింది.

### 22.2.3 గ్రామ పరిపాలన

పాలనా వ్యవస్థలో పల్లె (గ్రామ) అట్టడుగు విభాగం. 'మహాజనులు,' 'మహత్తరులు,' మహత్తరధికరిణులు,' 'గాముండలు' అనే వారిచేత గ్రామం పరిపాలించబడింది. 'మహాజనులు' అంటే గ్రామ పెద్దలు, 'మహత్తరలు' అంటే నియమితులైన పెద్దింటి గృహస్థులు గ్రామ సభగా వ్యవహరించేవారు. 'గాముండ,' 'గ్రామకుంట' లేదా 'గ్రామభోగిక' అనే వారు రాజోద్యోగులు. 'కరణాలు' అనే వారు గ్రామ లెక్కలను నిర్వహించేవారుగా ఉండిరి.

### 22.2.4 పట్టణ పరిపాలన

విక్రమాదిత్యుని లక్ష్మేశ్వర్ శాసనంలో తెల్పిన విధంగా 'మహాజనులు,' 'మహల్లకులు' వృత్తి సంఘాల అధ్యక్షులు. 'శ్రేష్ఠులు' లేక వృత్తి సంఘాల అధిపతులు కలిసి ఏర్పడినటువంటి సభ, నగర లేక పట్టణ పరిపాలనను కొనసాగించేది. వృత్తి సంఘాలను పోలిన 18 ప్రకృతులను అంటే వర్గాలను శాసనాలు నిర్దిష్టంగా పేర్కొన్నాయి.

### 22.2.5 న్యాయపరిపాలన

న్యాయపాలనలో రాజు ఉన్నతాధికారి. న్యాయవ్యవస్థనుగూర్చిన వివరాలు అంతగాలేవు. కాని 'చౌరాధికరణి,' 'ఛాట,' 'ఖాట' అపరాధ పరిశోధకాధికారి, రక్షకభటుడు వంటి పదాలు ఉదహరించబడినాయి.

### 22.2.6 సైనిక వ్యవస్థ

చాళుక్యుల సైనిక పాలనలో రాజు అధిపతిగా నుండినాడు. పదాతిదళం, అశ్వికదళం, గజదళం, నౌకాదళం అనేవి సైన్యంలోని నాల్గు ప్రధాన విభాగాలు. రెండవ పులకేశి ఐహోలు శాసనం ఆరు రకాలైన సైనిక దళాలను గూర్చి వివరిస్తుంది. అవి: (1) 'మౌల' అనగా వంశపారంపర్యపుదళం, (2) 'భృత్య' అనగా సైనికుల వెంటవుండే తరగతులవారు, (3) 'శ్రేణి' అనగా వృత్తిసంఘ సామంత సైన్యాలు, (4) 'మిత్ర' అనగా మిత్రరాజ్యాల సేనలు, (5) 'ఆటవిక' అనగా ఆటవిక జాతుల సేనలు, (6) 'అమిత్ర' అనగా బంధితులైన సేనలు.

సైనిక ఉద్యోగులను 'మహాబలాధికృత' అనగా మహాసేనాని, 'బలాధ్యక్ష' అనగా సేనాని అని వ్యవహరించేవారు. కోటలు 'దుర్గపతి' అధీనంలో ఉండేవి. సైనిక సిబ్బందిని సాధారణంగా క్షత్రియులనుండి, శూద్రవర్ణాలనుండి అప్పుడప్పుడు బ్రాహ్మణవర్గం నుండి ఎంపిక చేసుకునేవారు.

రాజ్య ఆర్థికస్థితి ఎక్కువగా పన్నుల మీద ఆధారపడి ఉంది. పంటలో దాదాపు 1/6వ వంతు భూమిశిస్తుగా ఉంది. కుటుంబ హోదా, ఆస్తిపాస్తుల ననుసరించి. ఇండ్ల మీద పన్ను విధించేవారు. పండగ పబ్బాలను జరపటానికి, దేవాలయాలకు పూజాద్రవ్యాలను సమకూర్చటానికి, పన్నులు వేసేవారు. రహదారి పన్ను, విక్రయశాలపన్ను మొదలైనవి అధిక రాబడినిచ్చే ఇతర ఆధారాలు. కప్పములు, నిక్షిప్తధనరాసులు, యుద్ధంలో దోపిడి చేసిన సొమ్ము ఇతర ఆదాయ వనరులు.

BRAOU

## 22.3 రాష్ట్ర కూటుల పాలనావ్యవస్థ

దక్కన్‌లో రాష్ట్రకూటుల కాలంలో పరిపాలనా విధానానికి సంబంధించిన సమాచారం అతిస్వల్పం. సామ్రాజ్యం 'రాష్ట్రాలు'గా, 'విషయలు'గా విభజించబడింది. గుజరాత్, ఆంధ్రలోని ప్రాంతాలను గురించి వ్యవహరించేటప్పుడు, 'మండల'అనే పదం వాడబడింది. 'భుక్తి' అనేది తరువాత పాలనా విభాగం. ఇది చిన్న గ్రామ సముదాయాలుగా విభజించబడింది. ప్రతి సముదాయం, ముఖ్య గ్రామం పేరు మీదుగా వ్యవహరించబడి, దాని సంఖ్య ఉదహరించబడేది. అతి చిన్న పాలనా విభాగం గ్రామం.

రాజుకు సహాయంగా మంత్రివర్గం ఉండేది. శాసనాలు 'మహామాత్య,' 'మహాసంధి విగ్రహక' పదవులను పేర్కొన్నాయి. భిన్న ప్రాంతాలలో నియమితులైన రాజోద్యోగులను 'రాజస్థానీయ' అని అనేవారు.

'రాష్ట్రం'కు 'మహాసామంత' లేదా మహామండలేశ్వర' ప్రధాన పాలనాధికారి. వీరు సామంతుల స్థాయికి చెందిన వారు. 'విషయపతి,' 'భోగపతి' అని పిలువబడే జిల్లా అధికారులను కూడా రాజే నియమించేవాడు. పట్టణాన్ని పాలించేవాడు 'నగరపతి.' గ్రామానికి సాధారణంగా గ్రామపతి అధిపతిగా ఉండేవాడు. 'మహాజనము'లనబడే గ్రామసభ, అగ్రహారాలకు సంబంధించినది. ఉమ్మడి గ్రామసభలు సాధారణంగా కర్షక సభను కలిగివుండేవి.

రాష్ట్రకూటుల కాలంలో పన్ను హెచ్చు. పన్నులను వాయిదాల పద్ధతిలో వసూలు చేసినట్లు అనేక ఉదాహరణలున్నాయి. ఎక్కువగా పన్నును ధాన్య రూపంలో చెల్లించినా, ద్రవ్యరూపంలో కూడా చెల్లించినట్లు నాటి సమాచారాధారాలనుండి గుర్తించవచ్చు.

## 22.6 పల్లవుల పరిపాలన విధానం

పల్లవయుగంలో రాచరికం వంశపారంపర్యం. కాని, పరమేశ్వరవర్మ నిర్వారసుడుగా మరణించగా, 'మాత్ర,' 'మూలపురుష' ఇతర నాయకుల ప్రతినిధి బృందం మొదటగా హిరణ్యవర్మను అర్థించినా, చివరకు నందివర్మను రాజుగా ఎన్నుకొన్నది. పెద్దలు, మంత్రులు, ఇతర వర్గాలవారు కలసి రాజును ఎన్నుకొన్నటువంటి అతి అసాధారణ సన్నివేశం ఇది. 'ధర్మ మహారాజాధిరాజ,' 'మహారాజాధిరాజ,' 'పల్లవమహాలోకపాల' అనే బిరుదులను రాజులు ధరించారు. బ్రాహ్మణులు, రాకుమారులు, ప్రభువులు కలసి ఏర్పాటైన 'మంత్రిమండలి' రాజుకు సహాయపడేది. న్యాయస్థానాలను 'అధికరణ,' 'ధర్మాసన' అని వ్యవహరించేవారు. 'అధికార' అనే ఉద్యోగి న్యాయస్థానాలను 'అధికరణ,' 'ధర్మాసన' అని వ్యవహరించేవారు. 'అధికార' అనే ఉద్యోగి న్యాయపాలనాధికారి. 'ధర్మాసన' అనేది గ్రామ న్యాయస్థానం. అయితే, 'అధికరణ' న్యాయస్థానం నగరాలలో ఉండేది. గజ, అశ్వ, నౌక, పదాతి నాల్గు దళాలు, సైన్యంలో ప్రధాన భాగాలు. రాజే సైన్యానికి అధిపతి.

'నాడు,' 'కొట్టం,' 'ఉర్' అనే విభాగాలుగా రాజ్యాన్ని విభజించినారు. 'నట్టార్' అనునది 'నాడు' సభ. ఇది, నాడు పరిపాలన భాధ్యత వహించింది. క్రీ.శ. 8-9 శతాబ్దాలలో 'ఉర్,' 'సభ,' 'నగరమ్' అని మూడు పేర్లతో గ్రామసభలు వ్యవహారంలో ఉన్నాయి.

BRAOU

## I. మీ అవగాహన పరీక్షించుకోండి.

1) చాళుక్య సామ్రాజ్యంలో పరిపాలనా విభాగాలను తెలుపుము.

2) రాష్ట్రకూటుల కాలంలో రాష్ట్రాన్ని ఎవరు పరిపాలించేవారు?

3) పల్లవుల కాలంలో ముఖ్యమైన పరిపాలనా విభాగాలేవి?

## 22.5 చోళుల పరిపాలన

చోళుల పరిపాలనా విధానం భిన్న మార్గంలో రూపొందింది. ప్రభుత్వం రాచరిక ప్రభుత్వం. అనేక దండయాత్రలవలన చోళ రాజ్యం సామ్రాజ్యంగా మారింది. కర్నాటక, ఆంధ్రప్రాంతాలకు విస్తరించింది. రాజులు 'చక్రవర్తిగల్' అనే బిరుదాన్ని స్వీకరించారు. రాజధాని మొదట్లో తంజావూర్ వద్ద ఉంది. రాజేంద్రచోళ కాలంనుండి, కొత్తగా నిర్మితమైన 'గంగైకొండ చోళపురం' రాజధానిగా ఏర్పడింది. రాజవాసంకోసం అనేక మంది 'పరివారా'న్ని ఏర్పాటుచేసినారు. అంగరక్షకులుగా, ఉద్యోగ వర్గాలనేర్పరిచారు. అంతఃపుర సేవకులు, 'వేలం' అనే పేరుతో భిన్న వర్గాలుగా వ్యవస్థీకరించబడినారు. యుద్ధాలలో బందీయైన వారినుండే వీరు ఎక్కువగా తీసికొనబడేవారు.

### 22.5.1 రాజు

రాజు, 'దేవారాజ' అనే కొత్త పాత్రను స్వీకరించాడు. రాజులు తాము నిర్మించిన దేవాలయాలలోని ఆరాధన విగ్రహాలకు తమ పేర్లను జోడించినారు. ఇందుకుదాహరణగా తొండమనాడు వద్దనున్న ఆదిత్యేశ్వర,రాజేశ్వరవర్మన్ దేవాలయాలలోని విగ్రహాలను పేర్కొనవచ్చును. 'రాజగురు' అనగా పెద్ద పురోహితుడు, రాజుకు అన్ని విషయాలలోను సలహాదారుడైనాడు. మత పరమైనవి, లౌకికమైనవి అన్నింటిలో అతని సలహా ప్రధానం. రాజుకు సలహా ఇవ్వటానికి 'అధిగరైగళ్' అనే పేరుతో ఉద్యోగుల సభకలదు. ఉన్నత ప్రభువుల వర్గానికి చెందిన ఉద్యోగులను 'పెరుందరమ్' అని, తక్కువ తరగతులకు చెందిన ఉద్యోగులను 'సిరున్‌తరమ్' అని వ్యవహరించినారు.

సైన్యానికి, నౌకాదళానికి రాజే అధిపతి. గజ, అశ్వ, నౌక, పదాతి దళాలు, సైన్యంలోని ప్రధానాంగాలు. సైనిక విభాగాల అధిపతులుగా 'సేనాపతులుం'డేవారు. చాలా మంది సేనాపతులు బ్రాహ్మణ వర్గానికి చెందిన వారు. 'కడగమ్' అనే పేరుతో రాజ్యంలో పెక్కుచోట్ల సైనిక స్థావరాలను నెలకొల్పినారు. 'కైక్కోలార్' అనే పేరుతో, రాజసేనలు ప్రత్యేకంగా ఉన్నాయి.

జీతాలను ద్రవ్య, ధాన్య రూపాలలో ఇచ్చినారు. ఉన్నతోద్యోగులకు, గ్రామాన్ని కాని లేదా 'నాడు'ని కాని భరణంగా ఇచ్చేవారు. శాసనాలలో వీరు గ్రామ, లేదా 'నాడు' నాయకులుగా అభివర్ణింపబడినారు.

### 22.5.2 అధికారులు

అన్ని తరగతులకు చెందిన రాజోద్యోగులను సాధారణంగా 'కరుమిగల్' అని 'పనిమక్కల్'అని వ్యవహరించేవారు. రాజు నోటినుండి వెలువడిన ప్రతి ఆజ్ఞ 'తిరుమందిరఒలై' చేత లిఖిత రూపంలోకి మార్చబడేది. దీనిని 'తిరుమందిర- ఒలై నాయగమ్' అనే ముగ్గురు ఉద్యోగులు పరిశీలించేవారు. తరువాత దీనిని రికార్డు గ్రంథాలలోకి ఎక్కించేవారు. దానిమీద ప్రభుత్వ పర్యవేక్షణాధికారి సమక్షంలో ఉన్న ఇతర ఉద్యోగస్తులు తమతమ ముద్రలను వేసేవారు. తిరుముక్కుడల్ వీరరాజేంద్ర శాసనం, రాజాజ్ఞ ఏ విధంగా శాసనంగా రూపొందుతుందో వివరించింది.

### 22.5.3 న్యాయపరిపాలన

గ్రామసభలకు చెందిన 'ధర్మాసనం' ద్వారా న్యాయపరిపాలన కావించబడింది. రాజు, రాచరికానికి వ్యతిరేక చర్యలను, రాజు స్వయంగా పరిశీలించి శిక్షించేవాడు.

### 22.5.4 భూమి శిస్తు విధానం

'వరిప్-పొట్టగమ్' అనే పేరుతో భూమిశిస్తు రికార్డులను చోళులు ప్రవేశపెట్టి, కొనసాగించారు. కేంద్ర కార్యాలయానికి, మొత్తం రాజ్యం మీద నియంత్రణాధికారం కలదు. అంతేకాక, ఇది భూపర్యవేక్షణలు, ఆడిట్ తనిఖీ చేయటం వంటి విధులను, నిర్వర్తించింది. మొదటి రాజరాజు, మొదటి కులోత్తుంగుని కాలంలో, యావత్తు రాజ్యంలో భూమిశిస్తు పర్యవేక్షణలు జరిగినాయి.

BRAOU

### 22.5.5 పరిపాలనా విభాగాలు

చోళరాజ్యం 'నాడు', 'మండలం', 'కుఱ్ఱమ్' అనే ప్రాతిపదికలపై వ్యవస్థీకరించబడింది. 'కుఱ్ఱమ్' అనే విభాగం గ్రామం అయితే, 'నాడు' అనునది దానికంటే పెద్దది, తెగ సంబంధంగా సమగ్రమైన విభాగం. తరువాతి కాలంలో రెండుసార్లు, భూమిశిస్తు పర్యవేక్షణ జరిగిన తరువాత, 'నాడు'లను పునర్వ్యవస్థీకరించడం జరిగింది. మొదటి రాజరాజు 'వలనాడు'లను ఏర్పరచగా, మొదటి కుళోత్తుంగుడు వాటిని పునర్వ్యవస్థీకరించినాడు.

### 22.5.6 స్థానిక పరిపాలన

'నాడులు' విస్తీర్ణంలో, జనాభాలో భిన్నంగా వుండినాయి. ఇది, నదీ జలాలకు 'నాడులు' దగ్గరగా వున్నవా, దూరంగా వున్నవా అనే విషయంపై ఆధారపడి వుండింది. 'నాడు'లలో 'వెల్లల' అనే భూమి పెత్తందార్ల ఆధిపత్యం సాగేది. కాని, 12, 13 శతాబ్దాలలో మారుతున్న వ్యవసాయ పరిస్థితుల వలన, వర్తక సంఘాల వారు, చేనేతగాండ్రు కూడా భూమిని సంపాదించి, 'నాడు' పరిపాలనలో పాల్గొనటం ప్రారంభించినారు. 'ఉర్', 'సభ', 'నగరమ్' అనే గ్రామ సభలు, వ్యవసాయ, వర్తక పరిరక్షణలను పరిపాలనలో సమగ్రపరిచినాయి. 'ఉర్', అనేది ముఖ్యంగా, బ్రాహ్మణేతర రైతుల ప్రతినిధులతో కూడుకొన్న సభ. 'సభ', అనునది ప్రధానంగా 'బ్రహ్మదేయ' గ్రామాలలో వుంటే, 'నగరమ్' అనే దానిలో వర్తక సంఘాల ప్రతినిధులుండేవారు. ఈ భిన్న సభలు, నీటి పారుదల, దేవాలయాల నిర్వహణ, వర్తకం, రాజోద్యోగులు, పాలకులతో సత్సంబంధాలను కొనసాగించటం వంటి విధులను, నిర్వర్తించేవి. 'నాడు'కు చెందిన ప్రధాన అధికారులను 'నాడు ఉదయన్', 'నాడు కిలవన్' 'నలవన్' అని పిలిచేవారు. 'ముప్వేండ వెలార్'కు ప్రత్యేక స్థాయి వుండేది. ఎందుచేతనంటే, వీరు 'వెలిర్'లకు వారసులవడమే కాక, పాలకులతోడి వివాహ బంధుత్వం కూడా కలవారు. 'మధ్యస్థ' అనే మరొక రాజ ప్రతినిధి వర్గంవారు, రాజ దానపత్రాలను అమలుపరచడాన్ని పర్యవేక్షణ చేసేవారు.

### 22.5.7 బ్రహ్మదేయ

'నాడు' పాలనలో, 'బ్రహ్మదేయ' ముఖ్యపాత్ర వహించింది. చోళ రాజ్యంలో దాదాపు 300లకు పైగా 'బ్రహ్మదేయాలు' వుండినాయి. అందులోకొన్ని చాలా ప్రధానమైనవి, మరికొన్ని చిన్న తరహావి. కాలక్రమేణా, 'బ్రహ్మదేయాలు' పెరిగినాయి. దీనితోపాటు, పరిసరాలలోనున్న వర్తకులు, వృత్తిపనివారల స్థావరాలు కూడా పెరిగినాయి. ఈ రకమైన విశాల పట్టణ కేంద్రాలు కనుగొనబడ్డాయి. అటువంటి వాటిలో కుడముక్కు, (కుంబకోణం) ఒకటి.

### 22.5.8 సభ

'బ్రహ్మదేయ' పరిపాలనను, 'సభ', 'వరియమ్‌లు' అనే చిన్న చిన్న కమిటీల ద్వారా నిర్వహిస్తుండేది. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా తాత్కాలిక 'వరియమ్'లను కూడా ఏర్పరచినట్లు, శ్రీనివాస నల్లూరు శాసనం ద్వారా తెలుస్తూంది. ఇక్కడ దేవాలయ భూములను పర్యవేక్షించడానికి, 'సభ' చేత ఎన్నుకొనబడిన కమిటీ కాక రాజు ఒక కమిటీని నియమించాడు. 'సభ' నిర్మాణాన్ని గురించి, ఒకటవ పరాంతక ఉత్తరమేరూర్ శాసనం వివరణాత్మక సమాచారాన్నిస్తుంది. ఉత్తరమేరూర్ 'బ్రహ్మదేయం'లో 30 వార్డులుండినాయి. నాల్గవవంతు పన్ను కట్టే భూమి కలవారు. స్వగృహంలో వుండేవారు, 35-70 సంవత్సరాల మధ్య వయస్సులోనున్నవారు, మంత్రాలు, బ్రాహ్మణాలలో పాండిత్యం కలవారు,-వీరంతా 'సభ'లో సభ్యత్వ ప్రవేశానికి అర్హులు. పైన పేర్కొన్న అర్హతలే కాకుండా, గతంలో మూడు సంవత్సరాలుగా ఏ కమిటీలోను పని చేయకుండా వున్నటువంటి వారు మాత్రమే. ఎన్నికకు అర్హత కలవారుగా ప్రత్యేకింపబడినారు. ఏ కమిటీలోనైనా పనిచేసినవారు, ఎవరైతే లెక్కలను సరిగా అప్పగించలేదో వారు, వారి బంధువులు కూడా ఎన్నికకు అనర్హులుగా చెప్పబడినారు. ఇంకా, పంచపాతకాలను చేసినవారు, వారి బంధువులు, బహిష్కృతులైనవారు, సాంఘిక చట్టాలను సంపూర్ణంగా ఆచరించని వారు కూడా, ఎన్నికకు అనర్హులుగా ప్రకటించబడినారు.

మహాసభ సమక్షంలో, మొత్తం 30 వార్డులకు ఎన్నిక ఒకేసారి జరిగేది. చిన్న చీటీలపై పేర్లను రాసి వాటిని ఒక కుండలోనుంచి తీసేవారు. ఎన్నికైన వారిలో అనుభవం కలవారిని, సాంవత్సరిక కమిటీగా తిరిగి ఎన్నుకొనేవారు. మిగిలిన వారిలో నుండి 12 మంది సభ్యులను, ఉద్యానవనాల కమిటీగా, 8 మంది

B R A O U

సభ్యులను చెరువుల కమిటీగా, ఎన్నుకొనేవారు. వీరి గడువు 360 రోజులు మాత్రమే. సభ్యుల గడువుకాలం తీరిన తరువాత, న్యాయ పర్యవేక్షణ కమిటీ ఏర్పడి, నిర్ణయాధికారి సహాయంతో ఎన్నికను జరిపి, కమిటీలను ఎంపిక చేస్తుంది. నిర్ణయాధికారి లెక్కలను భద్రపరుస్తాడు.

### 22.5.9 ఉర్, నగరం

'ఉర్' సభకు యుక్త వయస్సు వచ్చిన పురుషులంతా అర్హులే అయినా, వయోవృద్ధులు ప్రముఖ పాత్రను వహించేవారు. దీనిలో 'ఉంగనమ్' అనే కార్య నిర్వాహక సభ కలదు. 'నగరమ్' అనే వర్తక సంఘ సభ, స్థానిక విక్రయ ప్రాంతాలను పటిష్టంగా వుంచటంలో ప్రముఖ పాత్ర వహించేది. ప్రతి 'నాడు'కు ఒక 'నగరం' వుండేది. వర్తక ప్రయోజనాలను మాత్రమేగాక, స్థానిక దేవాలయాల నిర్వహణలో కూడా, 'నగరం' పాలుపంచుకొనేది. దేవలయాల దాన ధర్మాలను చూడటమేకాక, వాటి ఆదాయాల మీద వచ్చే వడ్డీల ద్వారా, ఆలయ పోషణ పరిశుభ్రతలను కూడా చూచేది.

### 22.5.10 చోళ పరిపాలనలో దేవాలయాల పాత్ర

చోళ రాజ్యంలోని పరిపాలనా వ్యవస్థలో దేవాలయం సమగ్ర పాత్రను నిర్వహించింది. చోళులు రాజసంతో కూడిన విష్ణుభక్తులవడంచేత, భక్తితత్వ ప్రభావం చేత, రాజ రాజేశ్వర, గంగైకొండచోళీశ్వర వంటి దేవాలయాలను నిర్మించారు. ఇవి, రాజాధికారానికి, దర్పానికి, ప్రతిబింబాలుగా నిలిచినాయి. దేవాలయాలకు పెద్ద పెద్ద భూములు, బంగారం, నగదు వుండటం వలన, అవి ఆర్థిక రంగంలో గొప్ప పాత్రను వహించినాయి. దేవాలయాల పరిపాలన్లో, 'సభ', 'నగరమ్' పాలు పంచుకున్నాయి. ఈ విధంగా పైన చెప్పబడిన సంస్థలన్నీ, చోళ రాజ్యంలో సమైక్యతా పాత్రను వహించటం చేత, సామంత ప్రభువుల పాత్ర సన్నగిల్లింది.

భూమిశిస్తు, సుంకాలు, వృత్తి పన్నులు, ఖనిజ సంపత్తిపై పన్నులు, అడవి పన్ను, ఇత్యాదివి ప్రభుత్వ ప్రధాన ఆదాయవనరులు. భూసారాన్ని బట్టి ఆదాయంలో 6వ వంతుగాని, 3వ వంతుగాని, భూమిపన్నుగా నిర్ణయింపబడేది. కేంద్రం విధించే పన్నులకు అదనంగా ప్రభువులకు, సామంతదారులకు, దేవాలయాలకు కూడా, పన్నులు వసూలు చేసే హక్కును ఇచ్చినందున, పన్నుల భారం పెరగడమే గాక, స్థానికంగా అధికార దుర్వినియోగానికి అవకాశం ఏర్పడింది. కొన్ని సందర్భాలలో ఆలయాలు కూడా పన్నులు చెల్లించటానికి తమ భూములను అమ్ముకొనవలసి వచ్చింది. పన్నుల వసూలుకు సంబంధించిన దౌర్జన్య పూరిత పద్ధతులు అనేకం కనపడతాయి.

BRAOU

### II మీ అవగాహన పరీక్షించుకోండి

1) ఉర్, సభ, నగరంల మధ్య గల తేడాలను తెలుపుము

2) చోళుల పరిపాలనలో అతి ముఖ్యమయిన అంశమేది?

### 22.6 సంగ్రహంగా

1) చాళుక్యుల కాలంలో ప్రాచీన పరిపాలనా వ్యవస్థ కొనసాగింది.

2) రాష్ట్ర కూటుల పరిపాలన చాళుక్యుల పరిపాలనను పోలి యుండింది.

3) పల్లవ రాజ్యంలో కూడా గ్రామ సభలు వుండేవి.

4) చోళుల పరిపాలనలో అత్యంత ముఖ్యమయిన అంశం గ్రామ స్వపరిపాలన. ఉర్, సభ, నగరం అనే మూడు రకాల సభలు చోళ కాలంలో వుండేవి.

## 22.7 మీ అవగాహనను అంచనా వేసుకోండి: జవాబులు

I 1) రాష్ట్ర, దేశ. నాడు, మహానాడు, విషయ, భోగ, ఆహార, నగర, గ్రామ.

2) రాష్ట్రాన్ని మహాసమంత్ లేక మహామండలేశ్వరుడు పరిపాలించేవాడు.

II 1) ఉర్ ఎక్కువగా రైతుల సభ. సభ ముఖ్యంగా బ్రాహ్మణులు ఎక్కువగా నివసించే గ్రామాల్లో వుండేది. వర్తకులు ఎక్కువగా వుండే గ్రామాల్లో నగరం వుండేది.

2) చోళ రాజ్య పరిపాలనలో ముఖ్య అంశం గ్రామ పరిపాలన.

## 22.8 పరీక్ష నమూనా ప్రశ్నలు.

**I.** క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయుము

1. చాళుక్యుల పరిపాలన ముఖ్య లక్షణములను వివరించండి.
2. చోళుల కాలంలో కేంద్ర ప్రభుత్వం గురించి రాయండి.
3. చోళుల స్థానిక పరిపాలనలోని ముఖ్య లక్షణాలను తెలుపండి.

**II.** క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. చోళుల పరిపాలన గురించి అధ్యయనం చేయడానికి కల ఆధారాలేవి?
2. చాళుక్యుల కాలంలో సైనిక వ్యవస్థను వివరించండి.
3. పల్లవుల పరిపాలనా వ్యవస్థను గురించి రాయండి.
4. చోళ పరిపాలనలో సభ పాత్రను విశదీకరించండి.
5. రాష్ట్ర కూటుల పరిపాలనా వ్యవస్థను గురించి రాయండి.

## 22.9 ఉపయుక్త గ్రంథాలు.


1. Nilakanta Sastry, K.A. : *A History of South India from prehistoric times to the fall of Vijayanagar.*
2. Nilakanta Sastry, K.A. : *The Cholas.*
3. Majumdar, R.C. (ed) : *The History and Culture of the Indian people, Vols. III, IV & V.*
4. Majumdar, R.C. (ed) : *A Comprehensive History of India, Vol.III.*
5. Romila Thapar : *History of India.*
6. Srinivasan, K.R. : *Sourth Indian Temples.*


BRAOU

7. Yazdani, G. (ed) : *The Early History of the Deccan.*

వారణాసి యశోదాదేవి & బి.ఎస్.ఎల్.హనుమంతరావు : భారతదేశ చరిత్ర-సంస్కృతి, ప్రథమభాగం, తెలుగు అకాడమీ ప్రచురణ.

– రాజేంద్రప్రసాద్

B R A O U

BRAOU

## ఖండం – 3

# క్రీ.శ. 650 నుండి 1200 వరకు ఉత్తర భారతం

ఈ ఖండంలో 5 భాగాలున్నాయి. రాజపుత్రుల కాలంలో రాజకీయ, సాంస్కృతిక పరిస్థితుల గురించి, అరబ్, గజ్నీ, గోరీ దండయాత్రల గురించి, ఢిల్లీ సుల్తానుల చరిత్ర, వారికాలం నాటి, పరిపాలనా, ఆర్థిక, సాంఘిక పరిస్థితులు, 14, 15 శతాబ్దాలలో ప్రజలను ప్రభావితం చేసిన మత ఉద్యమాలు, వీటన్నిటి గురించి ఈ ఖండంలో పాఠాలు వున్నాయి.

BRAOU

BRAOU

# భాగం-23 రాజపుత్రులు - రాజకీయ సాంస్కృతిక పరిస్థితులు

విషయక్రమం


23.0 లక్ష్యాలు

23.1 పరిచయం

23.2 రాజపుత్రుల పుట్టుపూర్వోత్తరాలు

23.3 ప్రతీహారులు

23.3.1 మిహిర భోజుడు

23.4 గహద్వాలులు

23.5 చౌహానులు

23.5.1 పృథ్వీరాజ్

23.6 పారమారులు

23.7 చండేలులు

23.8 సోలాంకులు

23.9 కాలచుర్యులు

23.10 పరిపాలన

23.11 సాంఘిక పరిస్థితులు

23.12 ఆర్థిక పరిస్థితులు

23.13 విద్య, సాహిత్యం

23.14 వాస్తు శిల్పం

23.15 మత పరిస్థితులు

23.16 సంగ్రహంగా

23.17 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు

23.18 పరీక్ష నమూనా ప్రశ్నలు

23.19 ఉపయుక్త గ్రంథాలు


## 23.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వలన ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) రాజపుత్రుల చరిత్ర, వారిలో ప్రతీహార, గహద్వాల, చాళుక్య, చౌహానుల గురించి

2) రాజపుత్రుల పరిపాలన, వారి కాలంలో సాంఘిక, ఆర్థిక పరిస్థితుల గురించి

BRAOU

## 23.1 పరిచయం

క్రీ.శ. 647 నుండి 1206 వరకు, అంటే హర్షుని మరణానంతరం నుండి ఢిల్లీ సుల్తానుల రాజ్యస్థాపన వరకుగల మధ్య కాలాన్ని, భారతదేశ చరిత్రలో రాజపుత్ర యుగం అంటారు. ధైర్య సాహసాలకు ప్రసిద్ధి చెందిన రాజపుత్రులు, ఉత్తర భారతంలో, చిన్న చిన్న రాజ్యాలను పరిపాలించారు. వారి కాలంలో, దేశవ్యాప్తమైన సువిశాల సామ్రాజ్యం లేదు. రాజపుత్రులు, మన దేశంపై దండెత్తి వచ్చిన విదేశీయులను ఎంతో ధైర్యంతో ఎదుర్కొన్నారు.

## 23.2 రాజపుత్రుల పుట్టు పూర్వోత్తరాలు

రాజపుత్రుల పుట్టు పూర్వోత్తరాల గురించి చరిత్రకారుల్లో ఏకాభిప్రాయంలేదు. తాము క్షత్రియులమని, సూర్య, చంద్ర వంశీయులమని, తమ శాసనాల్లో రాజపుత్ర రాజులు చెప్పుకున్నారు.

రాజస్థాన్ చరిత్రలో చాలా పరిశోధన చేసిన, కల్నల్‌టాడ్, రాజపుత్రులు విదేశీయులని సిద్ధాంతీకరించినాడు. పూర్వం మధ్య ఆసియా నుండి భారతదేశానికి దండెత్తి వచ్చిన, సిథియన్, పహ్లవ, హూణ జాతి సంతతి వారే రాజపుత్రులన్నది టాడ్ అభిప్రాయం. మధ్య ఆసియా నుండి వచ్చిన విదేశీయుల సంస్కృతికీ, రాజపుత్రుల సంస్కృతికీ, చాలా పోలికలుండడం వల్ల, తను, ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు, టాడ్ విశదీకరించాడు.

సి.వి. వైద్య, జి.హెచ్.ఓఝా, మొదలైన భారతదేశ చరిత్రకారులు, టాడ్ సిద్ధాంతాన్ని బలపరచడం లేదు. రాజపుత్రులకు భారతదేశపు, మత, ఆచారాల పట్ల ప్రగాఢ భక్తి, విశ్వాసాలుండడం వల్ల, వాళ్లు విదేశీయులని వూహించడం కష్టమని, వీరు వాదిస్తున్నారు.

చాంద్‌బర్‌దాయ్ అనే హిందీ కవి, తన 'పృథ్వీరాజ్‌రసో' అనే గ్రంథంలో రాజపుత్రులు, అగ్నికుల క్షత్రియులని, వర్ణించాడు. అబూ శిఖరం మీద పరశురాముడు చేసిన హోమం నుంచి వారి మూలపురుషుడుద్భవించినాడట. రాజపుత్రులు విదేశీయులనే సిద్ధాంతాన్ని, ఈ కథ బలపరుస్తూందని, ఆ సిద్ధాంతాన్ని సమర్థించే చరిత్రకారులు వ్యాఖ్యానిస్తున్నారు.

BRAOU

## 23.3 ప్రతీహారులు

రాజపుత్రులలో, రాజకీయంగా, మొట్టమొదట ప్రసిద్ధి చెందిన వారు ప్రతీహారులు. వారు గూర్జర సంతతి వారట. రాజస్థాన్‌ను గూర్జరులు పాలించడం వల్ల, ఆ ప్రాంతానికి 'గూర్జర రాష్ట్ర'మనే పేరు వుంది. ప్రతీహార అంటే, ద్వారపాలకుడు. రాముడి ద్వారపాలకుడైన లక్ష్మణుని సంతతి వారు కావడం వల్ల, వారికి ప్రతీహారులనే పేరు వచ్చిందట.

నాగభటుడు ప్రతీహార రాజ్యస్థాపకుడు. అతడు క్రీ.శ. 783 నుండి 815 వరకు పరిపాలించాడు. సింధ్‌ను ఆక్రమించిన అరబ్బుల, దండయాత్రలను, దక్షిణా పథంలో రాజ్యమేలుతున్న చాళుక్య, రాష్ట్రకూట రాజుల దండయాత్రలను, నాగభటుడు ఎదుర్కొన్నాడు.

మొదటి నాగభటుని తర్వాత రాజ్యమేలిన ప్రతీహార రాజుల్లో, రెండవ నాగభటుడు ప్రసిద్ధి చెందిన రాజు. అతడు సాధించిన ఘన విజయాల్లో ముఖ్యమైనది, బెంగాల్ రాజు ధర్మపాలుని ఓడించడం. కనూజ్ రాజైన చక్రాయుధుడిని కూడా రెండవ నాగభటుడు ఓడించాడు. అయితే, అతను రాష్ట్రకూట రాజైన మూడవ గోవిందుని చేతుల్లో పరాజయం పొందాడు.

### 23.3.1 మిహిర భోజుడు

ప్రతీహార రాజుల్లో అందరికంటే గొప్పవాడు, మిహిర భోజుడు (క్రీ.శ. 836-885). పాల, రాష్ట్రకూట రాజులను జయించి, తన రాజ్యాన్ని విస్తరించాడు. కనూజ్ అతని రాజ్యానికి రాజధాని అయింది. ఉత్తరాన హిమాలయాలు, దక్షిణాన నర్మదానది, తూర్పున బీహార్, పడమట గుజరాత్, అతని రాజ్యానికి సరిహద్దులు.

అరబ్బు యాత్రికుడు సులేమాన్, మిహిర భోజుని రాజ్యాన్ని క్రీ.శ. 851వ సంవత్సరంలో సందర్శించాడు. భోజుని రాజ్యం సుసంపన్నంగా వుందని, దొంగలు లేరని, రాజు అశ్వదళం శక్తివంతమయిందని, సులేమాన్ ఆ రాజ్యంలోని పరిస్థితులను కొనియాడినాడు. మిహిర భోజుని కుమారుడు మహేంద్రపాలుడు, తన తండ్రి రాజ్యాన్ని పరిరక్షించడమే కాకుండా, తూర్పు బెంగాల్ వరకూ ఆ రాజ్యాన్ని విస్తరింపజేశాడు.

మహేంద్రపాలుని తర్వాత, ప్రతీహారుల రాజ్యం ఎక్కువ కాలం కొనసాగలేదు. రాష్ట్రకూటరాజు మూడవ ఇంద్రుడు మహేంద్రపాలుని వారసుడైన రెండవ భోజుని జయించి, కనూజ్‌ను ఆక్రమించడంతో, ప్రతీహార రాజ్యమంతరించింది.

## 23.4 గహద్వాలులు

ప్రతీహారుల రాజ్యం అంతరించిన తర్వాత, గహద్వాలులు కనూజ్‌ను ఆక్రమించి పరిపాలించారు. గహద్వాలులకు, 'రాథోరులు' అనే పూరు కూడా వుండింది. వీరి రాజ్యానికి మూల పురుషుడు చంద్రదేవుడు (1085-1100). మధ్య భారతాన్ని, తురుష్కుల దండయాత్రల నుండి కాపాడడంలో, రాథోరులు ప్రముఖ పాత్ర వహించారు. గోవింద చంద్రుని కాలంలో, వారి రాజ్యం మగధ, తూర్పు మాళ్వ ప్రాంతాలకు వ్యాపించింది.

రాథోర్ వంశపు రాజుల్లో జయచంద్రుడు ముఖ్యుడు. అతడు బెంగాల్ రాజు లక్ష్మణ సేనునితో, ఢిల్లీ రాజు పృథ్వీరాజుతో యుద్ధాలు చేశాడు. తన ఇష్టానికి వ్యతిరేకంగా, తన కుమార్తె రాణి సంయుక్తను, పృథ్వీరాజు వివాహం చేసుకున్నందుకు, అతనిపై ప్రతీకారంగా, జయచంద్రుడు ఘోరీ మహమ్మద్‌ను, భారతదేశంపై దండెత్తమని ఆహ్వానించాడని ఒక కథ వుంది. ఆ కథలో నిజం వున్నా, లేకపోయినా ఘోరీ మహమ్మద్ పృథ్వీరాజ్‌నే కాకుండా, జయచంద్రుని కూడా ఓడించాడు. 1193లో చంద్‌వార్ యుద్ధంలో, జయచంద్రుని ఘోరీ మహమ్మద్ ఓడించాడు. పరాభవాన్ని భరించలేక, జయచంద్రుడు ఆత్మహత్య చేసుకున్నాడు. 1202వ సంవత్సరంలో, జయచంద్రుని కుమారుడైన హరిశ్చంద్రుని మరణంతో, గద్వాల రాజ్యం అంతరించింది.

## 23.6 పరమారులు

రాష్ట్ర కూటులకు సామంతులుగా వుండిన పరమారులు, 950వ సంవత్సరంలో తమ స్వతంత్ర రాజ్యాన్ని నెలకొల్పుకున్నారు. మాళ్వ ప్రాంతంలో వారు దాదాపు 3 శతాబ్దాలు పరిపాలించారు. వారి రాజధాని, ధారానగరం. పరమార రాజుల్లో ముంజరాజు శక్తివంతుడు. చౌహాన్, కాలచుర్య రాజులను ఓడించి, అతను అబూ ప్రాంతాన్ని ఆక్రమించాడు. ముంజరాజుకు ముఖ్యమైన శత్రువు, చాళుక్యరాజు రెండవ తైలపుడు. అతనితో జరిగిన యుద్ధంలో, ముంజరాజు చనిపోయాడు.

అతడు సామ్రాజ్యాన్ని నిర్మించడమే కాకుండా. చక్కని పరిపాలనను కూడా సామ్రాజ్యంలో నెలకొల్పినాడు. ముంజరాజు సాహిత్య పోషకుడు కూడా.

ధనంజయ, హలాయుధ, ధనిక, పద్మగుప్త, తదితర కవులను ముంజరాజు పోషించాడు. అతడు అనేక దేవాలయాలను, తటాకాలను, నిర్మించాడు. ధారానగరం సమీపాన వున్న ముంజేశ్వర తటాకం అతడు నిర్మించినదే. పరమార రాజులలో అందరి కంటే గొప్పవాడు, భోజరాజు (1010-1055). సంస్కృత సాహిత్య చరిత్రలో, అతనికి అద్వితీయమైన స్థానముంది. కవులను పోషించడమే కాకుండా అతనే, స్వయంగా గొప్ప కవి. భోజపురం అనే కొత్త పట్టణాన్ని అతను నిర్మించాడు. శత్రువులైన సోలంకి, కాలచుర్య రాజులతో, భోజరాజు అనేక యుద్ధాలను చేసాడు. చివరికి అతని శత్రువులు, పరమార రాజ్యాన్ని ఆక్రమించుకున్నారు.

## 23.7 చందేలులు

చందేలులు మధ్య భారతంలోని బుందేల్‌ఖండ్ ప్రాంతాన్ని పరిపాలించారు. వారు మొదట్లో ప్రతీహారుల సామంతులు. క్రీ.శ. 950లో యశోవర్మ, స్వతంత్ర చందేల రాజ్యాన్ని నెలకొల్పాడు. చందేల రాజులలో విద్యాధరుడు, అందరికంటే గొప్పవాడు. 1019, 1022లలో ఘోరీ మహమ్మద్, చందేల రాజ్యంపై దండెత్తినప్పుడు, తన రాజ్యాన్ని రక్షించుకోగలిగినాడు యశోవర్మ. గ్వాలియర్, కలంజర్‌లలో వున్న అభేద్యమైన కోటలు, 1309 వరకూ



B R A O U




రాజపుత్ర యుగంలో
భారతదేశం
(క్రీ.శ. 1030)

B R A O U

బుందేల్ ఖండ్ ప్రాంతాన్ని తురుష్కుల దండయాత్రల నుండి కాపాడినాయి. అయితే 1309లో బుందేల్ ఖండ్‌ను, అల్లావుద్దీన్ ఖిల్జీ జయించాడు.

## 23.8 సోలంకీలు

మూలరాజు, సోలంకి రాజ్యస్థాపకుడు. క్రీ.శ. 945లో సోలంకి రాజ్యం స్థాపించబడింది. గుజరాత్‌లోని అన్‌హిల్‌వాడ్, ఆ రాజ్యానికి రాజధాని. సోలంకి వంశీయులు, చాళుక్య వంశానికి చెందన వారని, సోలంకి అనే పదం, చాళుక్య పదానికి భ్రష్టరూపమని, కొందరు చరిత్రకారుల అభిప్రాయం. సోలంకి రాజ్యంపై, మహమ్మదీయులు, చౌహానులు, పరమారులు, చాలాసార్లు దండెత్తారు.

భీమరాజు (1022-64) కాలంలో, గజనీ మహమూద్, సోలంకి రాజ్యంపై దండెత్తి, సోమనాథ దేవాలయాన్ని ధ్వంసం చేశాడు. సోలంకి రాజుల్లో, జయసింహ (1094-1143), అందరికంటే గొప్పవాడు. సుప్రసిద్ధుడైన జైన పండితుడు, హేమచంద్ర, జయసింహ రాజ్యంలో మంత్రి. జయసింహుని తర్వాత, సోలంకి రాజ్యం అంతరించింది.

## 23.9 కాలచుర్యులు

9వ శతాబ్దంలో కాలచుర్యులకు ప్రాముఖ్యత లభించింది. కోకల్ల (845-880) కాలచుర్య రాజ్యస్థాపకుడు. తాము క్షత్రియులమని. కార్తవీర్యార్జున వంశానికి చెందనవారమని, ప్రకటించుకున్నారు. వారి రాజధాని త్రిపురి. గాగ్గయదేవ (1091-1041), కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకూ, దిగ్విజయ యాత్ర జరిపినాడట.

గాగ్గయ దేవుడికి, 'విక్రమాదిత్య', 'శ్రీకళింగాధిపత్య' అనే బిరుదులుండేవి. అతని కుమారుడు కర్ణదేవ (1041-1072), వంద కంటే ఎక్కువ యుద్ధాలలో పాల్గొన్నాడట. అతని రాజ్యం గంగానది నుండి నర్మదా నది వరకూ వ్యాపించింది. కాలచుర్య రాజులలో ఆఖరి గొప్పరాజు, యశఃకర్ణదేవుడు (1072-1120).

## I మీ అవగాహన పరీక్షించుకోండి

1) రాజపుత్రుల పుట్టు పూర్వోత్తరాల గురించి కల్నల్ టాడ్ సిద్ధాంతమేది?

2) రాథోర్ రాజులలో ప్రసిద్ధి చెందిన రాజెవరు?

3) హేమచంద్రుడు ఎవరు?

## 23.10 పరిపాలన

రాజపుత్రులు యుద్ధాలు ఎక్కువగా చేయడం వల్ల, వారి పరిపాలన యుద్ధాలు చేయడానికి అనుకూలంగా వుండింది. సైన్యాన్ని సమకూర్చిన వారికి, రాజు భూములు దత్తం చేసేవాడు. అందువలన రాజు ప్రాముఖ్యత కొంతవరకు తగ్గి, భూస్వాముల ప్రాముఖ్యత పెచ్చింది.

రాజపుత్రుల సైన్యంలో అశ్వదళం, గజదళం, కాల్బలం వున్నట్లు, వారి శాసనాల వల్ల తెలుస్తుంది. రాజపుత్రులు చాలా యుద్ధాలు చేసినప్పటికీ, నూతన ఆయుధాలు తయారు చేయడంలో కానీ, కొత్త యుద్ధ వ్యూహాలను రూపొందించడంలో కానీ, వారు శ్రద్ధ చూపించినట్లు కనపడదు. బాణం, కత్తి, బాకు, మొదలైన ప్రాచీన ఆయుధాలనే రాజపుత్రులు ఎక్కువగా ఉపయోగించారు.



BRAOU

గుప్తుల కాలంలో, హర్షుని కాలంలో వున్న పరిపాలనా వ్యవస్థ, రాజపుత్రుల కాలంలో కూడా కొనసాగింది. 'మంత్రి', 'మహామాత్య', 'ధర్మకర్మాధికారి', 'సంధివిగ్రాహిక', 'భండాగారిక', 'దండాధిక', తదితర అధికారులు రాజపుత్రుల కాలంలో కూడా వున్నట్లు, వారి శాసనాల వల్ల తెలుస్తుంది.

రాజ్యాన్ని. 'భోగాలు'గా, 'విషయాలు'గా విభజించారు. గ్రామం, అన్నిటి కంటే చిన్న పరిపాలనా విభాగం. పన్నులు వసూలు చేసే అధికారులకు, జీతాలకు బదులు, భూములు ఇచ్చే పద్ధతి, రాజపుత్రుల కాలంలో అమలు జరిగింది. ఈ నూతన పద్ధతివల్ల దేశంలో భూస్వామ్య వ్యవస్థ నెలకొనింది. ఈ నూతన భూస్వామ్య వ్యవస్థ, దేశంలోని సాంఘిక, ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసింది.

## 23.11 సాంఘిక పరిస్థితులు

ఈ కాలంలో వృత్తులు ఎక్కువ కావడంవల్ల, సమాజంలోని కులాల సంఖ్య పెరిగింది. సమాజంలో, బ్రాహ్మణులకు, అత్యంత ప్రాముఖ్యత వుండింది. వారికి రాజులు, భూములు దానం చేయడం వల్ల, చాలా ధనవంతులైనారు. వారు పన్నులు చెల్లించాల్సిన అవసరం కూడా లేదు. బ్రాహ్మణుల తర్వాత, క్షత్రియ, వైశ్యులకు సమాజంలో ప్రాముఖ్యత వుండేది. కొంతమందిని అంటరాని వారిగా పరిగణించారు. అటువంటి వారి నీడ సోకినా, ఇతర కులాలవారు అపవిత్రులవుతారనే అమానుషమైన నమ్మకం, ఆ రోజుల్లో వుండేది.

రాజపుత్రులు యుద్ధ వీరులు కనుక, వారి కాలంలో క్షత్రియులకు ప్రాముఖ్యత వుండేది. చండేల రాజ్యంలో యుద్ధంలో మరణించిన సైనికుల కుటుంబాలకు, భూములు ఇచ్చే ఆచారం వుండిందట.

బాల్యం నుండి క్షత్రియులకు ధైర్యసాహసాలను అలవాటు చేసేవారు. యుద్ధం చేయడానికి వెనుకంజ వేసే వాళ్ళని నీచంగా చూసేవాళ్ళు. రణరంగంలో మరణించడం, గొప్ప గౌరవంగా భావించేవాళ్ళు. సమాజంలో శూద్రుల పరిస్థితి అధ్వాన్నంగా వుండేది. వాళ్ళలో ఎక్కువ మంది రైతులు, కార్మికులు. సమాజంలోని కుల వ్యవస్థ ప్రజల్లో అనైక్యత సృష్టించి, విదేశీయుల నెదుర్కొనడానికి అవసరమయిన శక్తిని లేకుండా చేసింది.

కులాంతర వివాహాలు లేవు. కానీ స్వయంవర, గాంధర్వ వివాహాలు రాజ కుటుంబాల్లో జరిగేవి. బహుభార్యత్వం రాజులు పాటించారు. బహుశా, ఆడపిల్లలకు వివాహాలు చేయడం కష్టం కావడం వల్ల, పుట్టగానే ఆడపిల్లలను చంపే దురాచారం, ఆ రోజుల్లో ప్రారంభమైంది.

రాజపుత్రుల కాలంలో, స్త్రీలకు సమాజంలో గౌరవం వుండేది. లలితకళలయిన సంగీత, నృత్యాల్లో ప్రావీణ్యత సంపాదించడమే కాకుండా, వారిలో కొందరు, పరిపాలన, యుద్ధ రంగాల్లో కూడా, ప్రావీణ్యత సంపాదించారు. రాజపుత్ర స్త్రీలకు, అన్నిటికంటే ఆత్మ గౌరవం ముఖ్యం. అందువల్లనే, యుద్ధంలో శత్రువులు జయించే అవకాశమున్నప్పుడు, ఆత్మాహుతి చేసుకునేవారు. ఈ పద్ధతినే 'జౌహర్' అనేవాళ్ళు. స్త్రీలపై ఆ రోజుల్లో అనేక ఆంక్షలు వుండేవి. వారు బయటికి పోరాదని, సూర్యుని కూడా చూడకూడదనే ఆంక్షలు వుండేవి. బహుశా, విదేశీయుల దండయాత్రల వల్ల అటువంటి ఆంక్షలు ఏర్పడి వుండొచ్చు. సతీ సహగమన ఆచారం కూడా , ఆ రోజుల్లో స్త్రీలు పాటించారు.

## 23.12 ఆర్థిక పరిస్థితులు

గ్రామాలు స్వయం సమృద్ధిగా వుండేవి. గ్రామాలల్లో, సామాన్యంగా గ్రామ ప్రజలకు అవసరమైన సరుకునే ఉత్పత్తి చేసేవారు. యుద్ధాలు ఎక్కువగా జరగడం వల్ల, రవాణా సౌకర్యాలు లోపించడం వల్ల, వ్యాపారస్తులు, సరుకులను ఇతర ప్రదేశాలకు రవాణా చేయడానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వలేదు. భూమి శిస్తు వసూలు చేయడం వల్ల, లాభాలు గడించి ధనవంతులయిన భూస్వాములు, తమ సంపదను ఎక్కువగా విలాసాల కొరకు వినియోగించారు. గ్రామ ఆర్థిక అభివృద్ధికి వారు చేసిన కృషి శూన్యం.

స్వదేశీ, విదేశీ వ్యాపారం తక్కువైంది. స్వదేశీ వ్యాపారం తక్కువ కావడానికి కారణాలు, ఇంతకు ముందే తెలుసుకున్నారు. విదేశాలకు ప్రయాణం చేయడాన్ని, ఆరోజుల్లో నిరుత్సాహపరచడం వలన, విదేశీ వ్యాపారం తగ్గింది. అయితే, రేవుపట్టణాల నుండి చైనా, అరబ్ దేశాలకు వ్యాపారం కొనసాగింది. నాణ్యమైన చేనేత వస్త్రాలను ఎక్కువగా ఎగుమతి చేసేవాళ్ళు. గుర్రాలు, మత్తుపానీయాలు, పరిమళ ద్రవ్యాలు, విలాస వస్తువులను ఎక్కువగా దిగుమతి చేసుకున్నారు.

ఈ కాలంలో, వ్యాపారం తక్కువ కావడం వల్ల, పట్టణాభివృద్ధి కుంటుబడింది. చైనాలో కంటే, మన దేశంలో, తక్కువ పట్టణాలున్నట్లు, ఈ కాలంలో మన దేశాన్ని పర్యటించిన అరబ్ యాత్రికులు రాశారు.

ఆర్థిక రంగంలో, పూర్వం 'శ్రేణుల'కున్న ప్రాముఖ్యత ఈ కాలంలో లేదు. పూర్వం శ్రేణులు నిర్వహించిన అనేక భాధ్యతలను, భూస్వాములు నిర్వహించారు.

వడ్డీ వ్యాపారస్తులు బాగా లాభాలు గడించారు. వడ్డీరేటు సామాన్యంగా 15 శాతం వుండేది. అయితే, కొన్ని సందర్భాలలో 30 శాతం వడ్డీ కూడా వసూలు చేసేవాళ్ళు. వడ్డీ రేటు కుల ప్రాతిపదిక మీద కూడా ఆధారపడేది. బ్రాహ్మణులకు వడ్డీ రేటు ఎక్కువగా వుండేది.

## 23.13 విద్య, సాహిత్యం

విద్య కూడా , కుల వ్యవస్థ మీద ఆధారపడింది. బ్రాహ్మణులకు ప్రత్యేక విద్యా సంస్థలుండేవి. వారికి ఆధ్యాత్మిక విద్య బోధించేవారు. సంస్కృత భాషలో బ్రాహ్మణులు విద్యనేర్చుకునేవారు. బ్రాహ్మణేతరుల విద్య, వారి వృత్తికి సంబంధించినది. వారి విద్యా బోధనకు 'శ్రేణులు' ప్రత్యేక ఏర్పాట్లు చేసినాయి. ప్రతి దేవాలయంలో ఒక విద్యాలయం కూడా వుండేది. శైవ, వైష్ణవ మఠాలు, విద్యా కేంద్రాలుగా కూడా వ్యవహరించినాయి. హిందూ విద్యా సంస్థలే కాకుండా, బౌద్ధ, జైన విద్యా సంస్థలు కూడా వుండేవి. అయితే, మహమ్మదీయులు, నలంద విశ్వ విద్యాలయాన్ని ధ్వంసం చేసిన తర్వాత, దేశంలో బౌద్ధ మత విద్యా సంస్థలు తక్కువైనాయి.

సౌరాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్‌లలో, జైన విద్యా కేంద్రాలు వుండినాయి. వైజ్ఞానిక విద్య ఆ రోజుల్లో, లేదు. అటువంటి విద్య పట్ల ద్వేష భావం కూడా ఏర్పడింది. ఈ కాలంలో వైజ్ఞానిక విషయాలపై వెలువడిన గ్రంథాలు, అంతకు ముందే వున్న గ్రంథాలకు భాష్యాలు. కొత్త వైజ్ఞానిక సిద్ధాంతాలను తెలియజేసే పుస్తకాలు, ఈ కాలంలో వెలువడలేదు. వరాహమిహిరుని 'బృహత్ సంహిత'పై, భట్టిక-పాలుడు వ్యాఖ్యానాన్ని రాసాడు. చరక, శుశ్రుత, సంహితలపై, చక్రపాణిదత్త భాష్యం రాసాడు.

ముంజరాజ, మహీపాల, భోజరాజ మొదలయిన రాజపుత్రరాజులు స్వయంగా కవులు కావడం వలన, వారి కాలంలో సాహిత్యం బాగా అభివృద్ధి చెందింది. నూతన సాహిత్య ప్రక్రియలు వెలువడినాయి. అయితే, సాహిత్యంలో కూడా ఈ కాలంలో వెలువడిన గ్రంథాలు ఎక్కువగా వ్యాఖ్యానాలే. పురాణ, ఇతిహాసాలల్లోని ఇతివృత్తాల ఆధారంగా కూడా, సాహిత్య సృష్టి జరిగింది. సోమదేవుడు 11వ శతాబ్దంలో రచించిన 'కథాసరిత్సాగరం', ఈకాలంలో ప్రజాభిమానాన్ని పొందిన గ్రంథం.

చారిత్రక గ్రంథాలు, రాజుల జీవిత కథలు కూడా ఈ యుగంలో వెలువడినాయి. కల్హణుడి 'రాజతరంగిణి', ఈ కాలంలో ప్రసిద్ధి చెందిన చారిత్రక గ్రంథం. మాళ్వరాజు, పద్మగుప్తుని జీవిత చరిత్ర, 'నవసాహసాంక చరిత్ర'గా వెలువడింది. 'విక్రమాంకదేవ చరిత్ర'లో బిల్హణుడు, చాళుక్యరాజు 6వ విక్రమాదిత్యుని జీవిత చరిత్రను రాసాడు.


ఈ యుగంలో అసభ్యకరమైన, కవిత్వం కూడా వెలువడింది. జయదేవుని 'గీత గోవిందం'లో, భర్తృహరి కావ్యాలల్లో, బిల్హణుడి 'చౌరపంచశిఖ'లో, జుగుప్సాకరమైన కవిత్వం వెలువడింది.

చాలా రాజ్యాలల్లో సంస్కృతం, రాజభాషగా వుండింది. ఈనాటి శాసనాలు చాలా వరకు సంస్కృతంలో వున్నాయి. అయితే, ప్రాకృత భాషలో కూడా గ్రంథాలు వెలువడినాయి. వాక్పతిరాజు, రాజశేఖరుడు, హేమచంద్రుడు, ఈ కాలంలో ప్రాకృత భాషలో గ్రంథాలు రచించినారు. ఈ కాలంలో భాషారంగంలో జరిగిన ఒక ముఖ్యమైన విషయం, ప్రాంతీయ భాషల అభివృద్ధి. ఉత్తర హిందూస్థానంలో హిందీ, బెంగాలీ, మరాఠీ, గుజరాతీ అభివృద్ధి చెందాయి. దక్షిణ ప్రాంతంలో కన్నడ, తెలుగు, తమిళ భాషలు అభివృద్ధి చెందాయి.


## 23.14 వాస్తు శిల్పం

రాజపుత్రరాజులు, వాస్తు, శిల్ప కళలను బాగా ప్రోత్సహించారు. కోటలను, అందమైన రాజభవనాలను, దేవాలయాలను రాజపుత్రరాజులు నిర్మించారు. అనాటి కట్టడాలు, ఇప్పటికీ, రాజస్థాన్, గుజరాత్, బుందేల్కండ్, ఒరిస్సాలలో ఉన్నాయి. వారు దేవాలయాలను, 'నాగర' శైలిలో నిర్మించారు.

BRAOU




కజురహో, కాందరీయ మహాదేవ దేవాలయం క్రీ.శ. 11వ శతాబ్దం



కోణార్క. సూర్యదేవాలయం, క్రీ.శ. 13వ శతాబ్దం.

BRAOU



భువనేశ్వర్, రాజారాణీ దేవాలయం. క్రీ.శ. 11వ శతాబ్దం

రాజపుత్రుల కాలంలో వాస్తుకళ, అబూ శిఖరంలోని జైన దేవాలయాల్లో అత్యున్నత స్థాయికి చేరుకుంది. తెల్ల పాలరాతితో నిర్మింపబడిన ఈ దేవాలయాల్లో, ఎంతో అందమైన శిల్పకళ వుంది. ఒరిస్సాలోని భువనేశ్వర్, పూరి, కోనార్క్‌లలోని దేవాలయాలు కూడా, రాజపుత్రుల కాలంలో వాస్తుకళ అభివృద్ధికి నిదర్శనాలు. భువనేశ్వర్‌లోని లింగరాజు దేవాలయం, రాజరాణి దేవాలయం, కోనార్క్‌లోని సూర్యదేవాలయం, పూరిలోని జగన్నాథ దేవాలయం, ఈ కాలంనాటి సుప్రసిద్ధ దేవాలయాలు. ఈ దేవాలయాలు ఎంతో పెద్దవైనప్పటికీ, చాలా అందంగా వున్నాయి.

ఖజురహోలోని దేవాలయాలు కూడా, రాజపుత్రుల కాలంనాటి సుప్రసిద్ధ దేవాలయాలు. ఈ దేవాలయాల్లో కూడా, ఎంతో ఆకర్షణీయమైన శిల్పకళ అగుపడుతుంది. సాహిత్యంలో మాదిరి, వాస్తుకళలో కూడా ఈ కాలంలో అసభ్యకరమైన చిత్రాలు, శిల్పాలు సృష్టించారు. కోనార్క, ఖజురహో దేవాలయాల్లో, అటువంటి చిత్రాలు, శిల్పాలు చాలా వున్నాయి. ఆనాటి సమాజంలోని నైతిక విలువల పతనానికి, ఆ అసభ్యకరమైన చిత్రాలు కళా నిదర్శనాలని, కొంతమంది చరిత్రకారుల అభిప్రాయం.

## 23.15 మత పరిస్థితులు

రాజపుత్రులు, హిందూమత సంరక్షకులుగా పాటు పడడం వల్ల వారి కాలంలో, హిందూమతానికి నూతన శక్తి కలిగింది. శైవ, వైష్ణవ మతాలను ఎక్కువ మంది పాటించారు. కృష్ణ భగవానుని ఆరాధించే ఆచారం కూడా సమాజంలో వ్యాపించింది. బహుశా, జొరాష్ట్రియన్ మత ప్రభావం వల్ల, సూర్యదేవుని ఆరాధించే ఆచారం కూడా, చాలా మంది ప్రజలు పాటించారు. ఈ కాలంలో కూడా, ఉన్నతవర్గాల వారి మతాచారాలకు, సామాన్య ప్రజల మతాచారాలకు, చాలా వ్యత్యాసం వుండింది. బౌద్ధమతం క్షీణదశలో వుండింధి. ఈ కాలంలో, బుద్ధుడిని, హిందూమతంలోని దశావతారాల్లో ఒక అవతారంగా, పరిగణించారు. బౌద్ధ మతం క్షీణించడానికి, శంకరాచార్యుల అద్వైతమత ప్రచారం ఒక ముఖ్య కారణం. మైసూర్ ప్రాంతంలో జైన మతం కూడా, లింగాయతుల ప్రభావం వల్ల క్షీణ దశలో వున్నప్పటికీ, గుజరాత్ ప్రాంతంలో ఆ మతానికి ఇంకా ఎక్కువ పలుకుబడి వుండింది.

తాంత్రిక పద్ధతి ఈ కాలంలో అభివృద్ధి చెందింది. ఈ పద్ధతిని అనుసరించిన వారిలో అన్ని కులాల వారు, స్త్రీలు కూడా వుండినారు. తాంత్రిక పద్ధతిని పాటించేవారు, గురు ముఖంగా ఆ ఆచారాలను పాటించేవారు. తాంత్రిక పద్ధతిలో మద్యపానం, హింసాకాండ, కామ ప్రవృత్తి ఎక్కువగా వుండడం వల్ల, ఈ తాంత్రిక మతాన్ని చాలా మంది విమర్శించారు.

మహమ్మదీయుల రాకతో, మన దేశంలో ఇస్లాం మతం ప్రవేశించింది. ఇస్లాం మతం మన దేశంలో వున్న మతాలకు పూర్తిగా భిన్నంగా వుండడం వల్ల, రెండు మతాల ప్రజల మధ్య అవగాహన ఏర్పడడానికి కొంతకాలం పట్టింది.

రాజకీయ, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి లోపించడం వల్ల, ప్రజలు నైతికంగా పతనం చెందడం వల్ల, ఈ యుగాన్ని కొంతమంది చరిత్రకారులు 'చీకటియుగం' అని వర్ణించడం సమంజసం కాదు. భావి యుగాల వ్యవస్థకు, ఈ కాలంలో రూపకల్పన జరిగిందని రోమిలా థాపర్ వ్యాఖ్యానించారు. ప్రాంతీయ భాషల అభివృద్ధి, నూతన మతాల అవతరణ, భూస్వామ్య వ్యవస్థ అభివృద్ధి, ఈ కాలంలోనే ప్రారంభమైంది.

## II మీ అవగాహన పరీక్షించుకోండి

1) ఈ కాలంలో పరిపాలనా రంగంలో జరిగిన అతి ముఖ్యమయిన మార్పు ఏది?

2) ఈ కాలంలో సమాజంలో స్త్రీల స్థితిని గురించి రాయుము.

3) ఈ కాలంలో విదేశాలతో వ్యాపారం ఎందుకు తక్కువయింది?

4) రాజ పుత్రుల కాలం నాటి ముఖ్యమయిన సాహిత్య గ్రంథాలను తెలుపుము.



BRAOU

## 23.16 సంగ్రహంగా

1) రాజపుత్రులు క్షత్రియులు. కల్నల్ టాడ్, అభిప్రాయం ప్రకారం రాజపుత్రులు విదేశీయులు. సి.వి.వైద్య తదితరుల అభిప్రాయం ప్రకారం, రాజపుత్రులు భారతీయ సంతతికి చెందిన వారు.

2) రాజపుత్రులలో రాజకీయంగా మొదట ప్రసిద్ధి చెందిన వారు ప్రతీహారులు. వారిలో అందరికంటే గొప్పవాడు మిహిర భోజుడు (క్రీ.శ. 836-885)

3) చౌహాన్ వంశానికి చెందిన పృథ్వీరాజ్ (1179-92 క్రీ.శ), రాజపుత్రులలో ఇంకొక గొప్పరాజు

4) రాజపుత్రుల పరిపాలన యుద్ధాలకు అనుకూలంగా వుండింది.

5) రాజపుత్రులు గొప్ప సాహిత్య పోషకులు. భోజుడు సాహిత్య పోషణకు ప్రసిద్ధి చెందినవాడు. స్వయంగా అతను కూడా గొప్ప కవి.

6) మౌంట్ అబూలోని జైన దేవాలయాలు, భువనేశ్వరంలోని లింగరాజు, రాజారాణి దేవాలయాలు, కోణార్క్‌లోని సూర్య దేవాలయం, పూరీలోని జగన్నాథ దేవాలయం, ఖజురహోలోని దేవాలయాలు ఆ కాలంనాటి ముఖ్య కట్టడాలు.

7) ఆ కాలంలో హిందూ మతానికి నూతన శక్తి లభించింది. కృష్ణుని ఆరాధించే మతం అభివృద్ధి చెందింది. శంకరుడు మత రంగంలో అనాటి ప్రముఖ వ్యక్తి.

## 23.17 మీ అవగాహనను పరీక్షించుకోండి: జవాబులు

BRAOU

I 1) వారు గుఱ్ఱాలను ఉపయోగించడం వల్ల, రాజపుత్రులు, సిథియన్, హూణ, పహ్లవుల వారసులని టాడ్ నిర్ణయించాడు.

2) జయచంద్రుడు

3) హేమచంద్రుడు 11వ శతాబ్దంలో ప్రముఖ జైన పండితుడు. అతను జయసింహుని మంత్రి

II 1) పరిపాలనలో అతి ముఖ్యమయిన మార్పు రెవిన్యూ పరిపాలనలో జరిగింది. శిస్తు వసూలు చేసే అధికారులకు అంతకు ముందున్న జీతాలు ఇచ్చే పద్ధతిని తొలగించి వారికి భూములను ఇచ్చే పద్ధతిని ప్రారంభించినారు. దీనివలన భూస్వామ్య వ్యవస్థ ప్రారంభమయింది.

2) రాజపుత్ర స్త్రీలు, సాహిత్య, కళా రంగాలల్లోనే కాకుండా, పరిపాలన, యుద్ధ రంగాల్లో కూడా ప్రాముఖ్యత సంపాదించారు. కానీ ఆ రోజుల్లో స్త్రీలపై అనేక ఆంక్షలు వుండేవి. ఇంట్లో నుండి బయటకు వెళ్ళడానికి వారికి స్వేచ్ఛ లేదు. బాల్య వివాహాలు ఎక్కువగా వుండేవి. సతీ సహగమనం ఎక్కువగా వుండేది. వారి గౌరవానికి ప్రమాదమేర్పడినప్పుడు రాజపుత్ర స్త్రీలు జౌహర్ (ఆత్మాహుతి) చేసేవారు.

4) సోమదేవుని కథాసరిత్సాగరం, బిల్హణుడి విక్రమాంకదేవచరిత్ర, జయదేవుని గీతగోవిందం రాజపుత్రుల కాలంనాటి ముఖ్య సాహిత్య గ్రంథాలు

## 23.18 పరీక్ష నమూనా ప్రశ్నలు

I క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి.

1) రాజపుత్ర యుగంలో ఉత్తర హిందూస్థానంలోని రాజకీయ పరిస్థితులను వివరింపుము.

2) రాజపుత్ర యుగంలో సాంఘిక ఆర్థిక పరిస్థితులను వివరింపుము

3) రాజపుత్రుల కాలంలో విద్య, సాహిత్యం, ఎట్లు అభివృద్ధి చెందింది?

II క్రించి ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయుము.

1) రాజపుత్రుల పుట్టు పూర్వోత్తరాల గురించి రాయుము

2) పృథ్వీ రాజ్ ఘన కార్యములను తెలుపుము

3) రాజపుత్ర రాజుల పరిపాలనా వ్యవస్థను గురించి రాయుము.

4) రాజపుత్ర యుగంలో, వాస్తు, శిల్ప కళల అభివృద్ధిని గురించి రాయుము.

5) రాజపుత్రుల కాలంలో మత పరిస్థితులను గురించి రాయుము.

## 23.19 ఉపయుక్త గ్రంథాలు


| | | | |
|---|---|---|---|
| 1. | Gopa, C. | : | *Economic Life of Northern India* |
| 2. | Iswari Parasad | : | *History of Medieval India from 647 to 1526 A.D.* |
| 3. | Col. James Tod | : | *Annals and Antiquities of Rajasthan* |
| 4. | Majumdar, B.P. | : | *Socio-economic History of Northern India* |
| 5. | Majumdar, R.C.(ed) | : | *History and Culture of the Indian people, Vols. IV & V.* |
| 6. | Mehta, J.L. | : | *Advanced Study in the History of Medieval India* |
| 7. | Romila Thapar | : | *A History of India; Vol. I* |
| 8. | Sharma, R.S. | : | *Indian Feudalism* |
| 9. | Tripathi, R.S. | : | *History of Kanauj* |
| 10. | Vaidya, C.V. | : | *History of Medieval Hindu India* |
| 11. | వారణాసి యశోదాదేవి & బి.యస్.యల్.హనుమంతరావు | : | భారతదేశ చరిత్ర-సంస్కృతి, ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ |


— కే. సుబ్రమణ్యం

BRAOU

# భాగం-24 అరబ్బు, గజ్నీ, గోరీ దండయాత్రలు

విషయసూచిక


24.0 లక్ష్యాలు

24.1 పరిచయం

24.2 అరబ్బుల సింధు దండయాత్ర

24.2.1 అరబ్బు దండయాత్ర ప్రాముఖ్యత, ఫలితాలు

24.3 గజనీ మహమూద్ దండయాత్రలు

24.3.1 గజనీ మహమూద్ అంచనా

24.3.2 మహమూద్ దండయాత్రల ఫలితాలు

24.4 ఘోరీ మహమ్మద్ దండయాత్రలు

24.4.1 ఫలితాలు

24.5 తురుష్కుల విజయానికి కారణాలు

24.6 సంగ్రహంగా

24.7 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు

24.8 పరీక్ష నమూనా జవాబులు

24.9 ఉపయుక్త గ్రంథాలు.


## 24.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) సింధుపై అరబ్బుల దండయాత్రకు కారణాలు, ఫలితాలు, ఆ దండయాత్ర ప్రాముఖ్యత

2) గజ్నీ మహమూద్ దండయాత్రలకు కారణాలు, ఫలితాలు.

3) మహమ్మద్ గోరీ దండయాత్రలకు కారణాలు, ఫలితాలు.

4) విదేశీయుల విజయాలకు కారణాలు

## 24.1 పరిచయం

అరబ్బులు సింధు ప్రాంతాన్ని ఆక్రమించడంవల్ల, ఆఫ్ఘనిస్థాన్‌లోని, ఘజనీ, ఘోరీ రాజ్యాల నుండి తురుష్క రాజులు మన దేశంపైకి దండెత్తి రావడం వల్ల, పశ్చిమ ఆసియా-భారతదేశాల మధ్య సంబంధాలు పెంపొందాయి. ఈ పాఠంలో ఆ దండయాత్రల గురించి, వాటి ఫలితాల గురించి, చదువుతారు.

## 24.2 అరబ్బుల సింధు దండయాత్ర

3వ ఖలీఫా ఉమర్ (633-44) కాలం నుండి అరబ్బులు భారతదేశాన్ని దండెత్తడానికి ప్రయత్నించారు. క్రీ.శ. 636వ సంవత్సరంలో బొంబాయి వద్ద థానాపై నౌకా దళంతో దండయాత్ర జరపడానికి ప్రయత్నం జరిగింది. 643వ సంవత్సరంలో సింధ్‌లో దేబాల్ పట్టణాన్ని ఆక్రమించడానికి అరబ్బులు ప్రయత్నించారు.



BRAOU

అయితే, ఆ ప్రయత్నం కూడా విఫలమైంది. క్రీ.శ. 700 ససంవత్సరంలో అరబ్బులు ఆఫ్ఘనిస్థాన్ ఆక్రమించిన తర్వాత, వారికి భారతదేశంలో విజయావకాశాలు ఎక్కువైనాయి. సింహళద్వీపం నుండి, ఇరాన్ పరిపాలకుడైన అల్‌హజాజ్‌కు కానుకలు తీసుకొని వెళ్తున్న పడవను సింధు ప్రాంతంలో లూటీ చేయడం వల్ల, ప్రతీకార చర్యగా అల్‌హజాజ్ తన సైన్యాన్ని దండెత్తడానికి పంపినాడు. ఆ దాడిని సింధ్‌రాజు దాహిర్, తిరగగొట్టినాడు. అయితే, అల్‌హజాజ్ వెంటనే, తన అల్లుడు మహమ్మద్ బిన్‌ఖాసిమ్ నాయకత్వంలో ఇంకొక సైన్యాన్ని సింధ్‌కు పంపినాడు. 17 ఏళ్ళ యువకుడైన ఖాసిం, ధాహిర్‌ను ఓడించాడు. దాహిర్ యుద్ధంలో మరణించాడు. బ్రాహ్మణాబాద్, అలేర్‌లను ఆక్రమించిన తర్వాత, ఖాసిం ముల్తాన్‌ను కూడా ఆక్రమించాడు. అరబ్బులు, ముల్తాన్‌ను, సువర్ణ నగరమని వర్ణించారు. అల్‌హజాజ్ వారసులు, ఉత్తర భారతంలోని మార్వార్, మాల్వా, ఉజ్జయిని, గుజరాత్ ప్రాంతాలను కూడా ఆక్రమించడానికి ప్రయత్నించారు. కానీ, అక్కడ పరిపాలిస్తున్న రాజపుత్రులు, అరబ్బుల దండయాత్రలను ఎదుర్కొని, ఆ ప్రాంతాలు విదేశీయుల హస్తగతం కానివ్వలేదు.

### 24.2.1 అరబ్ దండయాత్ర ప్రాముఖ్యత, ఫలితాలు

అరబ్ దండయాత్రకు శాశ్వతమైన పరిణామాలు లేవు. అందువలనే, లేన్‌పూల్, అరబ్ దండయాత్రలను 'ఫలితాలు లేని ఘనవిజయం' అని వర్ణించాడు. అరబ్బుల దండయాత్ర వలన రాజకీయ ఫలితాలు లేనప్పటికీ, సాంస్కృతికంగా ఆ దండయాత్రకు ప్రాముఖ్యత వుంది. భారతదేశానికీ, పశ్చిమ ఆసియా దేశాల మధ్య, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు, ఆ దండయాత్ర తర్వాత పెంపొందాయి. అరబ్ వ్యాపారులు, భారతదేశానికి, అరబ్ దేశాల మధ్య, వ్యాపారాన్ని కొనసాగించి బాగా ధనవంతులైనారు.

అరబ్బుల ద్వారా ఇతర దేశాలకు భారతీయ సంస్కృతి వ్యాపించింది. మన దేశంలో అరబ్బులు, వేదాంత, గణిత, ఖగోళ, వైద్య శాస్త్రాలను అభ్యసించి, ఆ విజ్ఞానాన్ని అరబ్ దేశాలకు, అక్కడి నుండి ఐరోపా ఖండానికి కూడా వ్యాపింపజేసారు. అరబ్ దేశాలకు చెందిన పండితులు మన దేశానికి వచ్చి, ఇక్కడ అనేక శాస్త్రాలను అధ్యయనం చేయడమే కాకుండా, భారతీయ పండితులను కూడా ఆ దేశాలకు ఆహ్వానించి, అక్కడ వారి ద్వారా కొత్త విషయాలను తెలుసుకున్నారు.

అబూమైయాషర్ అనే అరబ్ ఖగోళ శాస్త్రజ్ఞుడు, వారణాసిలో ఒక దశాబ్ద కాలం కంటే ఎక్కువగా వుండి, సంస్కృతి సాహిత్యాన్ని, ఖగోళ శాస్త్రాన్ని, భారతీయ పండితులనుండి అధ్యయనం చేసాడని, అమీర్ ఖుస్రూ తెలియజేసాడు.

ప్రాచీన నారతీయులు రచించిన 'బ్రహ్మసూత్రాలు', 'చరక సంహిత', 'పంచతంత్ర' మొదలైన ప్రసిద్ధి చెందిన గ్రంధాలను అరబ్బులు, తమ భాషలోకి అనువదించుకున్నారు. సంఖ్యా శాస్త్రాన్ని కూడా అరబ్బులు, హిందువుల నుండే నేర్చుకున్నారు. అరబిక్ భాషలో సంఖ్యలను 'హింద్ సాస్' అని అంటారు. సంఖ్యా శాస్త్రాన్ని అరబ్బులు హిందువుల నుండి నేర్చుకున్నారని నిర్ణయించడానికి, అది ప్రముఖ నిదర్శనం.

## 24.3 గజనీ మహమూద్ దండయాత్రలు

సబక్తజిన్ కుమారుడు, గజనీ మహమూద్ క్రీ.శ. 998వ సంవత్సరంలో, 27వ ఏట గజనీ రాజైనాడు. ప్రతి సంవత్సరమూ, భారతదేశాన్ని దండెత్తుతానని అతను శపథం చేసినాడట. సరిగ్గా ఎన్నిసార్లు భారతదేశాన్ని, అతను దండెత్తినాడో చెప్పడం కష్టం. కానీ, చాలా మంది, గజనీ మహమూద్ భారతదేశాన్ని 17సార్లు దండెత్తినాడని విశ్వసిస్తున్నారు. అతని దండయాత్రలు క్రీ.శ. 1000-1027 సంవత్సరాల మధ్య జరిగాయి. అతని మొదటి దండయాత్ర 1001వ సంవత్సరం, నవంబరు 28వ తేదీ, వైహింద్ రాజ్యంపై జరిగింది. ఆ రాజ్యాన్ని పరిపాలిస్తున్న జయపాలుడిని పెషావర్‌లో మహమూద్ ఓడించాడు. పరాజయ పరాభవాన్ని భరించలేక, జయపాలుడు ఆత్మాహుతి చేసుకున్నాడు.

తర్వాత, గజనీ మహమూద్, లాహోర్ రాజైన ఆనంద పాలుని ఓడించాడు. ఢిల్లీ, అజ్మీర్, కలంజర్, గ్వాలియర్, కనోజ్ రాజ్యాలతో కూటమి ఏర్పాటు చేసుకొని, ఆనందపాలుడు గజనీ మహమూద్ సైన్యాన్ని ఎదుర్కొన్నాడు. ఆ రాజుల కూటమి సైన్యం, గజనీ మహమూద్ సైన్యం కంటే, ఎన్నో రెట్లు పెద్దది. వారిరువురి మధ్య యుద్ధం, 1008వ సంవత్సరంలో జరిగింది.



BRAOU

ఆనందపాలుని సైన్యం ధాటికి తట్టుకోలేక, గజనీ మహమూద్, ఒకరోజు తిరుగు ముఖం పట్టాలని అనుకున్నాడని, అయితే, ఆ సమయంలో ఆనందపాలుని ఏనుగుకు గాయం తగలడం వల్ల, యుద్ధం ఫలితం పూర్తిగా తారుమారైందని ఫెరిష్తా అనే చరిత్రకారుడు రాసాడు. ఆనందపాలుని ఏనుగు గాయం తగలగానే, అది భయంతో వెనక్కు పరుగెత్తడం వల్ల, ఆనందపాలుని సైన్యంలోని వారంతా కూడా, వెనక్కు పరుగెత్తినారు. ఆ అవకాశం చేజిక్కించుకున్న మహమూద్ సైనికులు, వెనక్కు పరుగెత్తుతున్న వేలాది శత్రు సైనికులను చంపినారట. యుద్ధంలో గెలిచిన తర్వాత, ఇక్కడ నుండి కూడా, గజనీ మహమూద్, లెక్కలేనంత సంపదను కొల్లగొట్టుకొని పోయాడు.

1009వ సంవత్సరంలో, పంజాబులోని నాగర్‌కోటను గజనీ మహమూద్ దండెత్తినాడు. అక్కడ అతని సైన్యానికి ప్రతిఘటన లేనందువల్ల, గజనీ మహమూద్, సునాయాసంగా నాగర్ కోటను ఆక్రమించినాడు. అక్కడి నుండి గజనీ మహమూద్, విశేష సంపదను దోచుకొని పోయినట్లు, సమకాలీన చరిత్రకారులు, ఉత్బి, ఫెరిష్తాలు రాసారు.

థానేశ్వర్, మథుర, కనోజ్, గ్వాలియర్, కలంజర్‌లపై కూడా మహమూద్ దండెత్తి, ఆ ప్రదేశాల నుండి కూడా అపారమైన ధనాన్ని దోచుకున్నాడు.

మహమూద్ దండయాత్రలన్నింటిలోకి ముఖ్యమైనది, సోమనాథ దేవాలయంపై 1025-26లో జరిగింది. సోమనాథ యుద్ధం మూడు రోజులు మాత్రమే జరిగింది. భీమరాజు నాయకత్వంలో, అక్కడి ప్రజలు, ధైర్య సాహసాలతో దేవాలయాన్ని రక్షించడానికి ప్రయత్నించారు. కానీ, చివరికి యుద్ధంలో మహమూద్ గజనీ గెలిచాడు. వెంటనే, పట్టణంలో, దేవాలయంలో, ధనాన్ని దోచుకున్నాడు. వేలాది మంది ప్రజలు ఆ యుద్ధంలో మరణించారు.

సోమనాథ దేవాలయంలోని పూజారులు, మహమూద్‌కు కావలసినంత ధనాన్ని ఇస్తామని, దేవాలయాన్ని ముఖ్యంగా, అందులోని శివలింగాన్ని ధ్వంసం చేయవద్దని వేడుకున్నారని, వారి కోరికను మహమూద్ ఖాతరు చేయలేదని, ఫెరిష్తా రచనల వలన తెలుస్తుంది. "నేను చరిత్రలో విగ్రహధ్వంసకుడిగానే ప్రసిద్ధి చెందాలి కాని, విగ్రహాన్ని అమ్ముకున్న వాడిగా కాదు." అని మహమూద్, దేవాలయ పూజారులకు చెప్పినాడట. అయితే, ఈ కథనం ఫెరిష్తా తప్ప ఇంకెవరూ ఆ కాలంనాటి తమ రచనల్లో రాయలేదు. అందువలన, ఆధునిక చరిత్రకారులు, హబీబ్, నిజామీ, ఆ విషయాన్ని నమ్మశక్యమయిన విషయంగా పరిగణించడం లేదు.

సోమనాథ దేవాలయం నుండి మహమూద్, అతని సైనికులు దోచుకున్న సంపదను అంచనా వేయలేం. దోచుకున్న ధనంలో మహమూద్ వాటా ఐదవ వంతట. అతని వాటానే, కోట్ల సువర్ణ టంకాలు, ముత్యాలు, వజ్రాలు, ఆభరణాలు వుండినాయట. మొత్తం దేవాలయం నుండి దోచుకున్న సంపద, ఆధునిక లెక్కల్లో చెప్పాలంటే, కొన్ని వేల కోట్ల విలువైంది.

B R A O U

గజనీ మహమూద్ గొప్ప యోధాగ్రేసరుడు. సామ్రాజ్య స్థాపన అతని ధ్యేయంకానప్పటికీ, మధ్య ఆసియా, భారతదేశంలో అతను సాధించిన విజయపరంపర కారణంగా, ప్రపంచ చరిత్రలో సేనా నాయకుడిగా, అతనికి ప్రముఖ స్థానముంది.

అతనిని గురించి భారతీయులు, గజనీ ప్రజలు, విభిన్న అభిప్రాయాలు కలిగివుండడం సహజం. భారతీయులు, అతనిని కర్కోటకుడిగా, రాక్షసుడిగా పరిగణించారు. భారతదేశంలో అతను చేసిన అమానుషమైన విధ్వంసక కృత్యాలే, ఆ అభిప్రాయానికి హేతువు. అతని అనుచరులు మాత్రం అతనిని గొప్ప మతాభిమానిగా, ఇస్లాంమత వ్యాప్తికి కంకణం కట్టుకున్న గొప్ప నాయకుడిగా అభిమానించారు.

### 24.3.1 గజనీ మహమూద్ అంచనా

ప్రపంచ చరిత్రలో గజనీ మహమూద్ స్థానాన్ని అంచనా వేసేటప్పుడు, పక్షపాతంతో కూడిన అభిప్రాయాలతో కాకుండా, నిష్పక్షపాతంగా ఆలోచించడం అవసరం. ఆ దృక్పథంతో మనం ఆలోచించినప్పుడు, గజనీ మహమూద్ ప్రపంచ నాయకులలో ఒకడని చెప్పక తప్పదు. సేనా నాయకుడు సాధించిన ఘన విజయాలవల్లనేకాకుండా, సాహిత్య, కళా పోషకుడిగా కూడా, అతని పేరు చరిత్రలో నిలిచింది. భారతదేశంలో అతను తన శక్తినంత, విధ్వంసక చర్యలకే వినియోగించాడు. కానీ, తన స్వదేశంలో తన శక్తిని నిర్మాణాత్మక కార్యక్రమాలకు ఉపయోగించాడు. గజనీ పట్టణాన్ని ఎంతో సుందరంగా రూపొందించాడు. గొప్ప మసీదులను,

భవనాలను, విశ్వ విద్యాలయాలను, గజనీ మహమూద్ నిర్మించాడు. అల్బెరూనీ, ఉత్బి, ఫిరదౌసీ, తదితర రచయితలను గజనీ మహమూద్, సత్కరించి పోషించాడు.

### 24.3.2 మహమూద్ దండయాత్రల ఫలితాలు

గజనీ మహమూద్ దండయాత్రలు, రాజకీయంగా, ఆర్థికంగా, భారతదేశానికి అపారమైన నష్టాన్ని కలిగించాయి. అతని దండయాత్రలు, రాజపుత్రుల సైనిక, రాజకీయ బలాన్ని క్షీణింపజేసాయి. రాజపుత్రులను బలహీనపరచి, గజనీ మహమూద్, భారతదేశంలో మహమ్మదీయ రాజ్యస్థాపనకు పునాది వేసాడు. అతనికి, ఈ దేశంలో రాజ్యాన్ని స్థాపించాలన్న ఆశయం లేనప్పటికీ, అతను చేసిన దండయాత్రలు, మన దేశంలో మహమ్మదీయ రాజ్యస్థాపనకు తోడ్పడ్డాయి.

గజనీ దండయాత్రలవల్ల దేశం, ఆర్థికంగా అపారమైన నష్టానికి గురైంది. కళకళలాడుతున్న పట్టణాలు నేలమట్టమైనాయి. శతాబ్దాల నుండి వున్న బ్రహ్మాండమైన భవనాలు నేలకు కూలినాయి. లక్షలాది ప్రజలు నిరాశ్రయులైనారు.

అతని దండయాత్రల వల్ల కొంతమంది హిందువులు బలవంతంగా మహమ్మదీయులైనారు. "మతం మార్పిడి అతని ఆశయం కాదు. మహమూద్ మత ప్రచారకుడు కాదు." అన్న హబీబ్ అభిప్రాయం, నమ్మశక్యం కానిది. ఖలీఫా అతనిని సుల్తానుగా నియమించినప్పుడు, మహమూద్, మహమ్మదీయులు కాని వారిపై మత యుద్ధాన్ని ప్రకటిస్తానని శపథం చేసినాడన్న విషయాన్ని మనం గుర్తుంచుకుంటే, మహమూద్ దండయాత్రలను మనం కేవలం "దోపిడీ దండయాత్రలు"గా వర్ణించలేం. అతనికి తన మతం పట్ల వున్న ప్రగాఢమైన విశ్వాసం, ఇతర మతాల పట్ల చిన్న చూపు, అతనిని, బలవంతపు మతం మార్పిడి విధానాన్ని పాటించేటట్లు చేసాయి.

### I మీ అవగాహన పరీక్షించుకోండి

1) క్రీ.శ. 712లో మహమ్మద్ బిన్ ఖాసిమ్ ఓడించిన సింధు రాజెవరు?

2) క్రీ.శ. 1025-26లో గజనీ మహమూద్‌తో యుద్ధం చేసిన సోమనాథ్ రాజెవరు?

______________________________

______________________________

______________________________

______________________________

## 24.4 ఘోరీ మహమ్మద్ దండయాత్రలు

గజనీ మహమూద్ దండయాత్రలు ముగిసింతర్వాత సుమారు 150 సంవత్సరాలకు, ఘోరీ మహమ్మద్ భారతదేశంపై దండెత్తాడు. అతను అఫ్ఘనిస్తాన్‌లోని 'ఘర్' వంశానికి చెందిన వాడు. ఘోరీ మహమ్మద్ కూడా మన దేశంపై చాలాసార్లు దండెత్తాడు. అయితే, ఘోరీ మహమ్మద్ దండయాత్రల ఆశయాలు, గజనీ మహమూద్ దండయాత్రల ఆశయాలు, వేరు.

భారతదేశంలో మహమ్మదీయ రాజ్యస్థాపన, ఘోరీ మహమ్మద్ ముఖ్య గమ్యం. ఇస్లాం మత వ్యాప్తి కూడ అతని ఆశయం. కానీ, దోపిడీ అతని ఉద్దేశం కాదు.

1175లో, మహమ్మద్ ఘోరీ, సింధ్‌లోని ముల్తాన్, ఉచ్ పట్టణాలను ఆక్రమించుకొని, ఆ ప్రాంతంలో తన సైనిక, పరిపాలనా యాజమాన్యాన్ని నెలకొల్పాడు. 1178లో అతడు, గుజరాత్‌పై దండెత్తాడు. అక్కడ చాళుక్య రాజైన రెండవ మూలరాజ్ చేతుల్లో ఘోరంగా పరాజితుడైనాడు. అయితే, ఆ ఓటమి వల్ల నిరాశ చెందకుండా, పెషావర్ వైపు తన సైన్యాన్ని మళ్ళించి, ఆ పట్టణాన్ని 1179లో ఆక్రమించాడు. తర్వాత, పంజాబ్‌లోని లాహోర్‌ను స్వాధీనం చేసుకోవడం, అతని గమ్యమైంది. అక్కడ మహమూద్ గజనీ ప్రతినిధి ఖుస్రావ్ మాలిక్ పరిపాలకుడు. కొన్ని దండయాత్రల తర్వాత, 1186లో ఖుస్రావ్ మాలిక్‌ను ఓడించి, లాహోర్‌ను ఆక్రమించాడు. లాహోర్‌ను జయించిన తర్వాత, ఘోరీ మహమ్మద్, ఢిల్లీ, కనోజ్‌లను పరిపాలిస్తున్న

రాజపుత్రులను ఎదుర్కొనవలసి వచ్చింది. 1189లో, పృథ్వీరాజు రాజ్యంలోని భటిండా దుర్గాన్ని, ఘోరీ మహమ్మద్ తన వశం చేసుకున్నాడు.

తర్వాత 1191లో, ఘోరీ మహమ్మద్, పృథ్వీరాజ్‌ల మధ్య, మొదటి తరాయిన్ యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో ఘోరీ మహమ్మద్‌ను ఓడించి, పృథ్వీరాజు మన విజయాన్ని సాధించాడు. యుద్ధంలో ఘోరీ మహమ్మద్, తీవ్రంగా గాయపడ్డాడు. ఆ పరాజయం వల్ల నిరాశ చెందకుండా, ఘోరీ మహమ్మద్ పట్టుదలతో పృథ్వీరాజు నోడించడానికి తగిన సన్నాహాలు చేసి, తిరిగి 1192లో తరాయిన్‌లోనే పృథ్వీరాజుపై యుద్ధం ప్రకటించాడు. ఈ రెండవ తరాయిన్ యుద్ధం, రాజపుత్రులకు తీవ్రనష్టాన్ని కలిగించింది. యుద్ధంలో పృథ్వీరాజు సోదరుడు, గోవిందరాజు మరణించాడు. పృథ్వీరాజును పట్టుకొని వధించారు.

రెండవ తరాయన్ యుద్ధం తర్వాత, ఘోరీ మహమ్మద్ అజ్మీరును కూడా ఆక్రమించి, గజనీకి తిరిగి వెళ్ళాడు. అతని ప్రతినిధిగా భారతదేశంలో, కుతుబుద్దీన్ ఐబక్ నియమితుడైనాడు. ఘోరీ మహమ్మద్ అనుచరులలో, కుతుబుద్దీన్ ఐబక్, అతని పూర్తి విశ్వాసానికి పాత్రుడైనాడు. 1193లో కుతుబుద్దీన్ ఢిల్లీని ఆక్రమించి, ఆ పట్టణాన్ని భారతదేశంలో మహమ్మదీయుల రాజ్యానికి రాజధానిగా చేసాడు.

### 24.4.1 ఫలితాలు

గజినీ మహమూద్ దండయాత్రకంటే, ఘోరీ మహమ్మద్ దండయాత్రలకు రాజకీయంగా శాశ్వత పరిణామాలున్నాయి. గజినీ మహమూద్‌కు, మన దేశంలో రాజ్యాన్ని నెలకొల్పాలనే కోరిక లేదు. కానీ, ఘోరీ మహమ్మద్, తన దండయాత్రలను, భారతదేశంలో మహమ్మదీయ రాజ్యాన్ని నెలకొల్పాలనే ఆశయంతోనే, నిర్వహించి, భారతదేశంలో తురుష్కుల రాజ్యస్థాపనకు పునాది వేసాడు.

1192లో రెండు తరాయిన్ యుద్ధంలో ఘోరీ మహమ్మద్ సాధించిన విజయం, చరిత్రాత్మక పరిణామాలకు దారి తీసింది. ఆ యుద్ధ ఫలితంగానే, భారతదేశంలో ముస్లిం రాజ్యస్థాపన జరిగింది. ఘోరీ మహమ్మద్ వారసుడైన కుతుబుద్దీన్ ఐబక్, తన రాజనీతి, శక్తి సామర్థ్యాలతో, ఆ ముస్లిం రాజ్యాన్ని భారతదేశంలో కొనసాగించాడు.

## 24.5 తురుష్కుల విజయానికి కారణాలు

భారతదేశంలో తురుష్కుల విజయానికి అనేక రాజకీయ, సాంఘిక, ఆర్థిక కారణాలుండడం వల్ల, వారి విజయానికి, భారతీయుల ఓటమికి, గల కారణాలు పరిశీలించడం అవసరం.

భారతీయుల ఓటమికి ఒక ముఖ్యకారణం, రాజపుత్రుల్లో అనైక్యత, తగాదాలు. విదేశీయుల దండయాత్రలను ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు కూడా, రాజపుత్ర రాజులు తమలోని విభేదాలను విస్మరించక, తమలో తాము కీచులాడుకొని, దేశ శత్రువులకు పరోక్షంగా బలాన్ని చేకూర్చినవారైనారు. ప్రముఖ చరిత్రకారుడు ఆర్నాల్డ్ టాయన్‌బీ, తన 'చరిత్ర అధ్యయనం' (Study of History) అనే గ్రంథంలో ఇలా వ్యాఖ్యానించాడు. "12వ శతాబ్దంలో రాజపుత్రులు, తమ ఖడ్గాలను, ఆత్మహత్యకు దారి తీసే విధంగా తమవైపే మళ్ళించకపోయినట్లైతే, హిందూ ప్రపంచం శక్తి విహీనం కాకుండా, భారతదేశాన్ని, తురుష్కుల దండయాత్రల నుండి కాపాడగలిగివుండేవారు. చరిత్ర తీర్పులో వారు ఆత్మహత్యకే పాల్పడినారు కానీ, హత్య గావింపబడలేదు."

సైనిక రంగంలో, తురుష్కుల అధిక్యత కూడా వారి విజయానికి కారణమైంది. భారతీయుల యుద్ధ తంత్రంలో కానీ, ఉపయోగించిన ఆయుధాల్లో కానీ, ప్రాచీన కాలం నుండి మార్పులేదు. కానీ తురుష్కులు, నూతన ఆయుధాలను, యుద్ధ తంత్రాలను ఉపయోగించి విజయాన్ని సాధించగలిగారు. తేలికైన ఆయుధాలను, త్వరితంగా సాగిపోవడానికి ఉపయోగపడే పద్ధతులను, తురుష్కులుపయోగించారు. వారు ఎక్కువగా అశ్వదళం మీద ఆధారపడ్డారు. అయితే, రాజపుత్రులెక్కువగా, గజదళం, కాల్బలంమీద ఆధారపడడం వల్ల, వారి సైన్య పురోగమనం కుంటుపడింది.

అరబ్బుల దండయాత్రల నుండి కానీ, గజినీ మహమూద్ దండయాత్రల నుండి కానీ, భారతీయులు ఎటువంటి గుణపాఠాలను నేర్చుకోలేదు. ఆ దండయాత్రల తర్వాత, భారతీయుల్లో ఐక్యత కానీ, వారి యుద్ధ విధానంలో మార్పులు కానీ, రాలేదు. తురుష్కులను ఎదుర్కొనడానికి, వారు ఐకమత్యంతో త్వరితగతిన సైన్యాన్ని 

నడిపించడానికవసరమైన యుద్ధ తంత్రాన్ని రూపొందించినట్లయితే, భారతీయులు తురుష్కుల దాడులను అరికట్టగలిగి వుండేవారు. కానీ సాంప్రదాయాలకు కట్టుబడి, కొత్త పద్ధతులను నేర్చుకోవడానికి ఉత్సాహాన్ని కనబర్చని, భారతీయులు, పరాజితులైనారు. గజినీ మహమూద్ చివరి దండయాత్రకు, ఘూరీ మహమ్మద్ మొదటి దండయాత్రకు, మధ్య కాలం దాదాపు ఒక శతాబ్దం. ఈ శతాబ్ది కాలంలో, భారతీయుల సైనిక రంగంలో కానీ, రాజకీయ రంగంలో గానీ, విదేశీ శత్రువులను ఎదుర్కొనడానికి తగిన బలాన్ని సమకూర్చుకోలేదు. అందువల్ల, తురుష్కులు సునాయాసంగా భారతదేశంలో విజయాన్ని సాధించగలిగారు.

తురుష్కులకు వారి మతంపట్ల వున్న ప్రగాఢమైన విశ్వాసం కూడా, వారి విజయానికి దారి తీసింది. తమ పవిత్రమైన మతం కోసం యుద్ధం చేస్తున్నామనే విశ్వాసం మహమ్మదీయులకుండడంవల్ల, వాళ్ళు ఎంతో ధైర్యంతో, పట్టుదలతో, తెగింపుతో యుద్ధం చేసారు. కానీ, హిందువులను సమైక్యపరచి, వాళ్ళకు స్ఫూర్తిని, ధైర్య సాహసాలను కల్పించే శక్తి లోపించడంవల్ల, వాళ్ళు పరాజితులైనారు.

ధనలాభం కూడా, మహమ్మదీయ సైనికులు పట్టుదలతో, సాహసంతో యుద్ధం చేయడానికి, తోడ్పడింది. యుద్ధంలో గెలుపువల్ల సంక్రమించిన ధనంలో, సుల్తానుకే కాకుండా, ప్రతి సైనికునికి వాటా వుండేది. అపారమైన ధనరాసులకు వారసులవుతామనే ఆశ, తురుష్క సైనికులను, యుద్ధ భూమిలో పూర్తి శక్తి సామర్థ్యాలతో యుద్ధం చేసేటట్లు పురికొల్పింది.

రాజపుత్రులలోని లోపాలే కాకుండా, వారి మంచితనం కూడా వారి పరాజయానికి కారణమైంది. యుద్ధంలో ఎప్పుడూ వారు కుతంత్రానికి పాల్పడేవారు కాదు. కొన్ని నియమాలకు కట్టుబడి యుద్ధం చేసేవాళ్ళు. ఎవరైనా గాయపడినా, నిరాయుధుడైనా, అతనిపై దాడి చేసేవాళ్ళు కాదు. శత్రువు నీతి నియమాలను పాటించనప్పటికీ, రాజపుత్రులు, ప్రాచీన కాలం నుండి భారతీయులు పాటించిన యుద్ధ ధర్మాన్ని పాటించేవాళ్ళు. తురుష్కులు, ఏదో విధంగా యుద్ధంలో విజయాన్ని సాధించడానికి ప్రయత్నించేవాళ్ళు. కాని, రాజ పుత్రులు ధర్మానికి కట్టుబడి యుద్ధం చేయడం వల్ల, తురుష్కులనే విజయం వరించింది.

### II మీ అవగాన పరీక్షించుకోండి

1) మొదటి టరైన్ యుద్ధంలో ఎవరు ఓడిపోయినారు?

2) రెండవ టరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?

B R A O U

## 24.6 సంగ్రహంగా

1) క్రీ.శ. 712లో సింధుపై జరిగిన అరబ్బుల దండయాత్ర వల్ల భారతదేశంపై రాజకీయ ప్రభావం లేకపోయినప్పటికీ, ఆ దండయాత్ర వల్ల ముఖ్యమయిన సాంస్కృతిక ఫలితాలు వుండినాయి.

2) క్రీ.శ. 1001 నుండి 1027 వరకు గజ్నీమహమూద్ భారతదేశాన్ని అనేకసార్లు దండెత్తినాడు. ఆ దండయాత్రల వల్ల దేశానికి అపారమైన నష్టం కలిగింది.

3) క్రీ.శ. 1192లో పృథ్వీరాజ్‌పై గోరీ మహమ్మద్ సాధించిన విజయానికి చాలా ముఖ్యమయిన పరిణామాలున్నాయి. అందులో ముఖ్యమయింది భారతదేశంలో మహమ్మదీయ రాజ్యం ఏర్పడడం.

## 24.7 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు

I 1) దాహిర్

2) భీమ

II 1) గోరీ మహమ్మద్

2) 1192

## 24.8 పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయుము

1) అరబ్బుల సింధు దండయాత్రకు కారణాలు, ఫలితాలు వివరింపుము

2) భారతదేశంలో గజనీ దండయాత్రల స్వరూపాన్ని వివరించి ఆ దండయాత్రల ఫలితాలు తెలుపుము.

3) తురుష్కులు భారతదేశములో తమ రాజ్యమును స్థాపించుటలో సాధించిన విజయానికి కారణాలు తెలుపుము

4) మహమ్మద్ గోరీ దండయాత్రలను వివరించి వాటి ఫలితాలను తెలుపుము.

II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1) మహమూద్ గజనీ, మహమ్మద్ ఘోరీ దండయాత్రలకు గల భేదములను వివరింపుము.

2) రెండు తరైన్ యుద్ధముల గురించి క్లుప్తంగా రాయుము.

3) సోమనాథ దేవాలయంపై గజనీ మహమూద్ చేసిన దండయాత్రలు వివరింపుము.

## 24.9 ఉపయుక్త గ్రంథాలు


1. Briggs John : *History of the rise of the Mohammadan power in India 1612 A.D*
2. Elliot & Dawson : *History of India as told by its Historians*
3. Habibulla : *Foundation of Muslim rule in India*
4. Iswari Prasad : *History of Medieval India. From 647 & 1526 A.D*
5. Jaffer, S.M. : *Medieval India under Muslim Kings*
6. Mahammad Habib : *Mohmmad of Gazani*
7. Mehta J.L. : *Advanced Study of the History of Medieval, India.*
8. Majumdar R.C (ed) : *History and Culture of the Indian people Vols. IV & V Bharatiya Vidya Bhavan Series*
9. Romila Thaper : *A History of India Vol. I*
10. Woolsey Haig (ed) : *Cambridge History of India Vol. III*




— కే. సుబ్రమణ్యం.

BRAOU

# భాగం-25 తురుష్కుల సల్తనత్

విషయక్రమం

25.0 లక్ష్యాలు

25.1 పరిచయం

25.2 మొహమ్మద్ ఘోరీ

25.3 కుతుబుద్దీన్ ఐబక్ - బానిస వంశం

25.4 ఇల్ టట్ మిష్

25.5 రజియా సుల్తానా

25.6 బాల్బన్ - సల్తనత్ పటిష్టత

25.7 ఖిల్జీ వంశం - అల్లావుద్దీన్ ఖిల్జీ

25.7.1 ఆర్థిక, పరిపాలనా, సంస్కరణలు

25.8 తుగ్లక్ వంశం - మొహమ్మద్‌బిన్ తుగ్లక్

25.9 ఫిరోజ్ తుగ్లక్

25.10 సల్తనత్ క్షీణత

25.11 తైమూర్ దండయాత్ర

25.12 సయ్యద్‌లు

25.13 లోడీలు

25.13.1 సికందర్‌లోడి

25.13.2 ఇబ్రహీంలోడి

25.14 మొదటి పానిపట్ యుద్ధం

25.15 సంగ్రహంగా

25.16 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

25.17 పరీక్ష-నమూనా ప్రశ్నలు

25.18 ఉపయుక్త గ్రంథాలు

## 25.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈక్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) ఢిల్లీ సల్తనత్ రాజుల గురించి

2) ఢిల్లీ సల్తనత్ క్షీణతకు కారణాలు

3) మొదటి పానిపట్ యుద్ధం



BRAOU

## 25.1 పరిచయం

ఈ పాఠం తురుష్క సల్తనత్ స్థాపన, దాని పటిష్టత, క్షీణత, అల్లా ఉద్దీన్ ఖిల్జీ చేపట్టిన పాలన, ఆర్థిక కార్యక్రమాల ముఖ్య లక్షణాలను తుగ్లక్‌ల, లోడీల సైనిక విధానం గురించి సమీక్షిస్తుంది.

## 25.2 తురుష్క రాజ్యస్థాపన

1192 లో మహమ్మద్ ఘోరీ, రెండవ తరైన్ యుద్ధంలో పృథ్వీరాజ్ పై సాధించిన విజయం గురించి ఇంతకుముందు పాఠంలో చదివారు. అనంతరం ఢిల్లీ, అజ్మీర్‌లతోపాటు, కనూజ్ కూడా క్రీ.శ. 1194లో తురుష్కుల వశమైంది. ఉత్తర భారతదేశంలో మిగతావిజయాలను, మొహమ్మద్‌ఘోరీయొక్క సమర్థులైన సైనికాధికారులైన కుతుబుద్దీన్ ఐబెక్, భక్తియార్ ఖిల్జీ సాధించారు. బీహార్ క్రీ.శ. 1197లోనూ, బెంగాల్ క్రీ.శ. 1199లోనూ, బుందేల్‌ఖండ్ క్రీ.శ. 1202లోను వీరి వశమయ్యాయి. దీని ఫలితంగా క్రీ.శ. 1206లో తన యజమానియైన ఘోరీ మరణానంతరం, ఐబెక్ ఎప్పుడైతే హిందుస్థాన్ రాజప్రతినిధిగా ఢిల్లీ సింహాసనాన్ని అధిష్టించాడో, అప్పుడు అతని సామ్రాజ్య విస్తీర్ణం ఉత్తరాన ఢిల్లీనుండి, దక్షిణాన కలంజార్ వరకు, తూర్పున లఖ్నౌతినుండి, పశ్చిమాన లాహోర్ వరకు వ్యాపించింది.


## 25.3 కుతుబుద్దీన్ ఐబెక్ (1206-1210) బానిసవంశం

కుతుబుద్దీన్ ఐబెక్ ఒక బానిసైనప్పటికీ అతని యజమాని పాలనాకాలంలో ప్రదర్శించిన శక్తియుక్తులకు, సామర్థ్యానికి మెచ్చిన తురుష్క అమీర్‌లు అతనినే సుల్తానుగా ఎన్నుకొన్నారు. ఈ విధంగా బానిస లేదా మామ్లూక్ వంశపాలన ప్రారంభమై క్రీ.శ. 1290 వరకు కొనసాగింది. మహమ్మద్ ఘోరీ కాలంలో ఉన్న సామ్రాజ్య విస్తీర్ణాన్ని ఇతను ఇంకా విస్తృత పరచకపోయినప్పటికీ భౌతిక, నైతిక పరమైన సుఖశాంతులను సాధించి, తద్వారా తన పాలిత ప్రాంతంలో, పాలనా యంత్రాంగాన్ని పటిష్టం చేశాడు. కాని, క్రీ.శ. 1210లో జరిగిన అతని మరణం నుండి 1526లో సంభవించిన మొగల్ సామ్రాజ్యస్థాపన వరకు గల ఢిల్లీ సుల్తానుల వంశచరిత్రంతయు "వైవిధ్యం మందగించి, వారసత్వ యుద్ధాలతో, ఉన్నత వంశీయుల, ప్రముఖ వ్యక్తుల హత్యలతో నిండి, సామర్థ్యంగల కొద్దిమంది తర్వాత అతిబలహీనమైన, నీతిబాహ్యమైన పాలకులు రావడమే" అని కె.ఎమ్.పణిక్కర్ "ఎ సర్వే ఆఫ్ ఇండియన్ హిస్టరీ," లో పేర్కొన్నాడు.

## 25.4 ఇల్‌టుట్‌మిష్ (1211-1236)

ఐబెక్ తర్వాత వచ్చిన కొద్దిమంది అర్హతగల యోగ్యులైన వారసులలో క్రీ.శ. 1210లో సింహాసనాన్నధిష్టించిన ఇల్‌టుట్‌మిష్ ప్రథముడుగా వస్తాడు. ఇతడు బానిస రాజులలో కడు ఘనుడిగా పరిగణించబడ్డాడు. ఇతడు తన జీవితాన్ని బానిసకు బానిసగా అంటే కుతుబుద్దీన్ ఐబెక్ అనే బానిసకు బానిసగా ప్రారంభించినప్పటికీ, అతను కేవలం తన నిపుణత, యోగ్యతల ఆధారంగానే ఉన్నత శిఖరాల నధిష్టించాడు. ఇతడు తన యజమాని కూతురునే వివాహమాడి, వంశపారంపర్య హక్కుదారులనందరినీ కాలదన్ని, ఢిల్లీ సింహాసనాన్ని తన యజమాని తర్వాత అధిష్టించాడు. ఇతడు ఘజ్నీ, హిందుస్తాన్‌లలో ఉన్న తన శత్రువులనణచడమేగాక, చంగిజ్‌ఖాన్ నాయకత్వం క్రింద వచ్చిన మంగోలుల బెడదనుండి తన రాజ్యాన్ని పరిరక్షించాడు. ఇతడు బెంగాల్‌లో తలెత్తిన ఖిల్జీ మాలిక్‌ల తిరుగుబాటును అణచివేసి, మధ్య భారతదేశంలోని గ్వాలియర్, మాల్వాలను తన సామ్రాజ్యంలో కలుపుకొన్నాడు. ఇల్‌టుట్‌మిష్ క్రీ.శ. 1228లో ఇస్లాం మత అత్యున్నతాధిపతైన బాగ్దాద్ 'ఖలీఫా' నుండి గుర్తింపు పత్రాన్ని పొందడంతో గొప్ప కీర్తి నార్జించాడు. ప్రసిద్ధిగాంచిన ఢిల్లీలోని కుతుబ్‌మీనార్ నిర్మాణానికి కారణం ఈ సుల్తానే. ఇది అత్యధిక శోభాయమానమై, సుందరమైన నమూనాకు పెట్టింది పేరు. ఇల్‌టుట్‌మిష్ యొక్క పండిత, పవిత్ర వ్యక్తుల ఆదరణకూడా తక్కువైనదేమికాదు. ఇతడు సైనిక పాలనా సంబంధమైన ఘనకార్యాల ద్వారా, ఐబెక్‌చే ప్రారంభింపబడిన సల్తనత్ పాలనను గొప్పగా సంఘటిత పరిచాడు.

BRAOU




BRAOU

## 25.5 రజియా సుల్తాన (1236-1240)

ఇల్‌టుట్‌మిష్ తన కుమారులసమర్థులైనందున, తన కుమార్తె రజియా బేగంను తన వారసురాలిగా ఎన్నుకొన్నాడు. ఈమె తన రాజ్యభవితవ్యాన్ని తీర్చిదిద్దుటకై, సమర్థవంతగా, యుక్తితో కృషిచేసింది. ప్రజా సమక్షంలో హాజరయ్యే సమయంలో ఆమె పురుష వస్త్రాలు ధరించేది. కాని 'నలభై' అనబడే బలవంతులైన తురుష్క ప్రభువుల సమూహం, స్త్రీపాలన చేయడాన్ని వ్యతిరేకించిన కారణంగా మూడున్నర సంవత్సరాల స్వల్ప కాలం తర్వాత క్రీ.శ. 1240లో ఆమె పాలన అంతమైంది. అయినా ఢిల్లీని పాలించిన మొదటి, చివరి స్త్రీ సుల్తాన్‌గా ఆమె పేరు చరిత్రలో నిల్చిపోయింది.

## 25.6 బాల్బన్ (1246-1286), సల్తనత్ పటిష్టత

రంగంలోనుండి రజియానుతొలగించిన తర్వాత ఇల్‌టుట్‌మిష్ కుమారులెవ్వరికీ కూడా పరిస్థితి నెదుర్కొనే ధైర్యంకాని, శైశవ దశలో ఉన్న ముస్లిం రాజ్యాన్ని అంతర్గత తిరుగుబాటుల నుండి, బయటనుండి వచ్చే మంగోలుల బెడదనుండి రక్షించే సామర్థ్యం లేకుండింది. ఒకవేళ బాల్బన్ రూపంలో సైనిక పాలకుడైన, ఇల్బారీ తెగకు చెందిన టర్కీయుడు రంగంలోకి దిగకుండినచో, పైన పేర్కొన్న ఒత్తిడులకు రాజ్యం సులభంగానే లొంగిపోయేది. క్రీ.శ. 1246 నుండి 1286 వరకు అంటే 40 సంవత్సరాలపాటు ఢిల్లీ సల్తనత్ భవితవ్యాన్ని, దృఢమైన నియంత్రణతో నిర్దేశించాడు. ఇతడు తన మొదటి 20 సంవత్సరాలు ఇల్‌టుట్‌మిష్ చిన్న కుమారుడూ, సుల్తానైన నాసిరుద్దీన్ మహమూద్‌షాకు ముఖ్యమంత్రిగా పనిచేశాడు. నాసిరుద్దీన్ మహమూద్‌షా 1266లో మరణించిన తర్వాత, ఇతడు 1286 వరకు రాజ్యాధిపతిగా నుండినాడు. ఇతడు ఇల్‌టుట్‌మిష్ వలే, తురుష్క రాజ్యపరిధులను విస్తరించు ప్రయత్నం చేయలేదు. అయినప్పటికీ, అతడు భయభక్తులు కలిగించే సమర్థవంతమైన పాలకుడుగా వ్యవహరించాడు. బాల్బన్ మంగోల్‌దాడులనుండి రాజ్యాన్ని కాపాడి, బెంగాల్, ఔద్, రాజస్థాన్‌లలో చెలరేగిన అంతర్గత తిరుగుబాట్లను కఠినంగా అణచివేశాడు. రాజ్యంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో కూడా ఇతడు విజయాన్ని సాధించాడు. రాజపదవియొక్క ప్రతిష్ఠా గౌరవాలను, ఇతడు పెంచాడు. ఇతని ప్రభుత్వం సరైన, క్రమపద్ధతిలో నడచిన నిరపేక్ష రాజరికం. విద్య, కళలు బాల్బన్ నుండి గొప్ప ఆదరణను పొందాయి. 'భారతదేశ చిలుక'నని, తనకు తానే సగర్వంగా చెప్పుకొన్న ప్రముఖ పర్షియాదేశకవి అయిన అమీర్ ఖుస్రూ ఇతని ఆస్థానాన్ని అలంకరించాడు. బాల్బన్ తన సుదీర్ఘ పాలనాకాలంలో ప్రవేశపెట్టిన రాజకీయ, సాంఘిక సంస్కరణలు అల్లావుద్దీన్ ఖిల్జీ, తెలివైన, పటిష్టమైన ఆర్థిక, సైనిక సంస్కరణలను ప్రవేశపెట్టుటకు, ముస్లిం ఆధిపత్యాన్ని విస్తరించుటకు, గొప్పగా దోహదం చేశాయి. బానిన రాజ్యంపై, బాల్బన్‌యొక్క దృఢమైన వ్యక్తిత్వ ప్రభావం చాలా ఉందనే దానికి నిదర్శనం క్రీ.శ. 1286లో అతను మరణించినప్పుడు అదే రాజ్యంలో గందరగోళం సృష్టించబడటమేగాక, తన వారసులెవ్వరు కూడా, అతని లోటును పూరించలేకపోయారనే దానివల్ల తెలుస్తుంది. అధికారానికై జరిగిన రక్తపాత యుద్ధంలో అమీర్ మరియు సైన్య నిర్వహణాధికారి 'మస్టర్-మాస్టర్' అయిన జలాలుద్దీన్-ఖిల్జీ, చివరకు విజయాన్ని సాధించి 1290లో ఖిల్జీ వంశస్థాపనకు పునాదులు వేశాడు.

BRAOU

## I. మీ అవగాహన పరీక్షించుకోండి

1) కుతుబ్ మీనార్‌ను ఎవరు నిర్మించారు?

2) బాల్బన్ ఆస్థానాన్ని అలంకరించిన గొప్ప పర్షియన్ కవి ఎవరు?

## 25.7 ఖిల్జీవంశం – అల్లావుద్దీన్ ఖిల్జీ (1296–1316)

జలాలుద్దీన్ ఖిల్జీ అధికారంలోకి వచ్చినప్పుడు అతను డెబ్బై సంవత్సరాల వృద్ధుడు. రక్తపాతం, యుద్ధం పట్ల విముఖుడు. క్రీ.శ. 1296లో ఇతడు శక్తివంతుడునూ, అధికారానికై తహతహలాడుతున్న తన అల్లుడునూ, గంగాతీర ప్రాంతంలోని కారా, ఔద్‌ల గవర్నర్ అయిన అల్లావుద్దీన్‌చే చంపబడ్డాడు. అల్లావుద్దీన్ క్రూరుడు, నిరంకుశ ప్రభువైనప్పటికినీ ఇతర రాజ్యాలను జయించడంలో, పాలనా సంస్కరణలు, స్థిరత్వం

సాధించటంలో గొప్ప, ఢిల్లీ సుల్తానులలో ఒకనిగా చెప్పవచ్చు. అల్లావుద్దీన్‌ఖిల్జీ, వాయువ్య దిశనుండి మంగోల్ దాడులను విజయవంతంగా నిర్మూలించిన తర్వాత ఉలుగ్‌ఖాన్, నస్రత్‌ఖాన్ అనే సమర్థులైన సైన్యాధ్యక్షుల సహాయంతో అతి ప్రాముఖ్యంగల శక్తివంతమైన రాజపుత్ర రాజ్యాలైన రణతంభోర్, మేవార్, మాల్వా, చందేరీ, గుజరాత్‌లను జయించ ప్రయత్నించాడు. ఈ రాజ్యాలన్నియూ, ఖిల్జీ సైన్యానికి ఒక దాని వెంట ఒకటి లొంగిపోయాయి. క్రీ.శ. 1305 చివరి నాటికి, వాస్తవంగా ఉత్తర భారతదేశమంతయూ అల్లావుద్దీన్ ఖిల్జీ ఆధిపత్యంలోకి వచ్చింది. ఢిల్లీని పాలించిన సుల్తాన్‌లందరిలోను ఇతడు, సామ్రాజ్యవాద విధానకర్తయేగాక, దాని ఆచరణకర్త కూడా. పర్యవసానంగా ఇతడు సమర్థుడైన తన సైన్యాధ్యక్షుడు మాలిక్ కాఫర్ నాయకత్వంలో దక్షిణప్రాంత జైత్రయాత్రకు పూనుకున్నాడు. ఈ ప్రాంతపు హిందూ రాజవంశాలైన దేవగిరికి చెందిన యాదవులు, వరంగల్‌కుచెందిన కాకతీయులు, ద్వారసముద్రంకు చెందిన హొయసాలులు, మధురకు చెందిన పాండ్యరాజులు, పరస్పరాభిప్రాయభేదాలు, శతృత్వం కలిగియున్నారు. దీని ఫలితంగా వారు తమ ఉమ్మడి శత్రువు ముందు తమ సంఘటిత శక్తిని ప్రదర్శించుటలో విఫలులయ్యారు. ఫలితంగా అన్ని ప్రాంతాలలోను, ఖిల్జీ సైన్యాలకు విజయం సులభంగానే సాధించవీలైంది. యుద్ధంలో దోపిడి చేసిన ధనం, కప్పం రూపేణా, వేలకొలది ఒంటెల మీద బంగారం, వెండి, ముత్యాలు, ఇతర విలువైన సొమ్ము తరలించుకొని పోయాడు. క్రీ.శ. 1312 చివరి నాటికి, అల్లావుద్దీన్ సామ్రాజ్యం మొత్తం ఉత్తర ప్రాంతానికే కాకుండా దక్షిణ ప్రాంతానికి కూడా విస్తరించబడింది. ముఖ్యులైన రాజులందరుకూడా అతని సార్వభౌమత్వాన్ని అంగీకరించారు. ఢిల్లీ సల్తనత్ అల్లావుద్దీన్ కాలంలో ఇతర ఢిల్లీ సుల్తానుల కాలంలో కంటే ఎక్కువగా విస్తరించింది.


### 25.7.1 ఆర్థిక, పరిపాలనా సంస్కరణలు

అల్లావుద్దీన్ ఖిల్జీ రాజ్యవ్యవహారాలలో 'ఉలేమాలు' లేదా మతాధిపతుల జోక్యం, పలుకుబడికి దూరంగా ఉన్నాడు. ప్రజలు తన అధికారాన్ని మన్నించడమే తన ఆదర్శమని అల్లావుద్దీన్ ప్రకటించుకున్నాడు. మత్తు పానీయాలు సేవించడం, సాంఘిక సమావేశాలు తరచుగా జరగడం, డబ్బు సులభంగా సంపాదించడానికి గల అన్ని మార్గాలు నిషేధించబడ్డాయి. ఈ చర్యలు ప్రభువులు లేదా 'మాలిక్'లు తన అధికారానికి వ్యతిరేకంగా కుట్రలు లేదా తిరుగుబాట్లు జరుపకుండా ఉండడానికి ఉద్దేశింపబడ్డాయి. సుల్తాన్ మత్తు సేవించటాన్ని మానివేసి, తనే ఒక ఉదాహరణగా నిలిచాడు. కాని, హిందువుల ఎడ ప్రత్యేక కాఠిన్య వైఖరి నవలంబించుటనేది అతని పాలనా విధానంపై ఒక మచ్చలా నిల్చింది. అంతర్వేది లేక గంగామైదానంలోని హిందువులు, ఇంటిపన్ను వారు పండించిన పంటలో భూమిశిస్తుగా 50 శాతం చెల్లించవలసి రావడమేగాక, పశువులనుమేపుటకు కూడా పన్ను చెల్లించవలసి వచ్చేది. దురదృష్టకరమైన విషయమేమంటే, హిందువుల ఎడ రాజ్య విధానం, అన్యాయం, అక్రమంతో కూడుకొని యుండెడిది. హిందువులు గుర్రాలపై స్వారీ చేయుటకు, మంచి బట్టలు ధరించుటకు, ఆయుధాలను ధరించుటకు, చివరకు తమలపాకులు నమలుటకు కూడా కావలసిన ఆర్థిక వనరుల సమకూర్చుకొనుటకు వీలులేకుండా చేయబడ్డది. అయితే, అతని సైనిక సంస్కరణలు మాత్రం, అత్యున్నతమైన రాజనీతి కుశలతను, ఆర్థిక విషయాలపై మంచి పరిజ్ఞానాన్ని, నియంత్రణను కనబరుస్తాయి. వాస్తవ సైనికవేత్తగా అతడు విశాలమైన తన సామ్రాజ్యాన్ని నడుపుటకు, శాశ్వతమైన, సువ్యవస్థితమైన, నిలువయుండు (standing) సైన్యపు అవసరాన్ని గుర్తించాడు. ఇందుకు ఇతడు, సైనికులు తమకు వచ్చే జీతంలోనే తమను, తమ గుఱ్ఱాలను సులభంగా పోషించుకొనటానికి అనువుగా గుఱ్ఱాలూ, ఇతర నిత్యజీవితావసర వస్తువుల ధరలపై నియంత్రణను విధించాడు. అల్లావుద్దీన్ ఖిల్జీయొక్క ఈ మార్కెట్ నియంత్రణ, నిబంధనలవల్ల సామాన్య ప్రజానీకం కూడా లాభపడినారు. ఇంతకు ముందుకంటే చౌకధరలకు వీరు నిత్యావసర వస్తువులను పొందారు. అల్లావుద్దీన్ ఖిల్జీ ఎక్కువ సమయాన్ని, యుద్ధసంబంధమైన శ్రమతో కూడిన కార్యకలాపాలపై వెచ్చించినప్పటికీ, ప్రజోపయోగ నిర్మాణాలు, పండిత, పవిత్రుల ఆదరణ కూడా ఈతని ప్రోత్సాహాన్ని పొందాయి. అమీర్‌ఖుస్రూ, చక్రవర్తి ఆస్థానకవిగా ఉన్నాడు.

విస్తృతమైన జైత్రయాత్రలు, కొన్ని పాలనా సంస్కరణలు చేసినప్పటికీ, అల్లావుద్దీన్ ఖిల్జీపాలన అధిక కేంద్రీకరణ, అణచివేత, గూఢాచార విధాన దుష్పరిణామాలతో క్రుగ్గింది. హిందువులుగాని, వారి 'స్థానిక ప్రభువులు'గాని లేదా ముస్లిం ప్రభువులుగాని, అతని చర్యలను హృదయపూర్వకంగా హర్షించలేదు. ఇతడు, మాలిక్ కాఫర్ దుష్ట, ప్రమాదకరమైన ప్రభావంచేత అందరినీ అనుమానించి, తన పిల్లలను అశ్రద్ధచేసి, వారిని అతి కాఠిన్యంతో చూడడం మొదలు పెట్టాడు. క్రీ.శ. 1316 లో అల్లావుద్దీన్ ఖిల్జీ మరణించ గానే, కాఫర్ రాజనిర్మాతగా అధికారాన్ని చేజిక్కించుకొనుటకు ప్రయత్నించి, కొద్దికాలం మాత్రమే పరిపాలించగలిగాడు. చక్రవర్తి బానిసలు, కాఫర్ దురుసు ప్రవర్తనకు విసుగుచెంది, అతనిని వధించారు. అధికార ప్రాకులాట సందర్భంగా జరిగిన గందరగోళ, అశాంతి కరమైన పరిస్థితులలో సేనలకు భద్రతాధికారి ('వార్డన్') లేక



BRAOU



1. Based upon Survey of India map with the permission of the Surveyor General of India.
2. The territorial waters of India extend into the Sea to a distance of twelve nautical miles measured from the appropriate base line.
© Government of India copyright, 1970.
మహమ్మద్ బిన్ తుగ్లక్ సామ్రాజ్యము
శ్రీనగర్
జలంధర్
మధుర
కలంజర్
పాటలీపుత్ర
గయ
నాడియా
మాండు
సూరత్
లంక

దిపాల్‌పూర్ సరిహద్దు అధికారైన ఘాజీమాలిక్ క్రీ.శ. 1320లో విజయం సాధించాడు. ఇతడు ఘియాజుద్దీన్ తుగ్లక్ పేరుతో ఢిల్లీ సల్తనత్‌పై మూడవదైన తుగ్లక్ వంశపాలన ప్రారంభించాడు.

## 25.8 తుగ్లక్ వంశం - మొహమ్మద్-బిన్-తుగ్లక్ (1325-1351)

ఖిల్జీవంశ స్థాపకుడైన జలాలుద్దీన్ ఖిల్జీ చంపబడినట్లుగా తుగ్లక్ వంశ స్థాపకుడైన ఘియాజుద్దీన్ తుగ్లక్ కూడా ఐదు సంవత్సరాల విజయవంతమైన పాలన తర్వాత క్రీ.శ. 1325లో అనుకోని విధంగా చంపబడ్డాడు. ఇతని చావుకు బాధ్యుడైన యువరాజ కుమారుడు జూనా, అదే సంవత్సరంలో మొహమ్మద్-బిన్-తుగ్లక్ అనే బిరుదుతో సింహాసనాన్ని అధిష్టించాడు. ఈ నూతన పాలకుడు "మధ్య యుగంలో కిరీటాన్ని ధరించిన అధిపతులలో నిస్సందేహంగా అత్యంత సమర్థవంతమైన వాడు"గా డా.ఈశ్వరీ ప్రసాద్ 'భారతదేశంలో ముస్లింపాలనా సంక్షిప్త చరిత్ర' లో పేర్కొన్నాడు. ఇతడు హిందువుల యెడ ఉదార వైఖరిని కలిగియుండినాడు. సతీసహగమనం ఆచారం అరికట్టుటకు ప్రయత్నాలు, రాజ్యంలోని ఉన్నత పదవులలో హిందువులను నియమించటం మొహమ్మద్ బిన్‌తుగ్లక్ యొక్క సహన భావం, ఉదార వైఖరులను తెలియజేస్తున్నాయి. అయితే, వైపరీత్యమేమిటంటే ఈతని వ్యక్తిత్వంలోని లోపాలు, దశాబ్దం పొడుగునా కరువు విళయతాండవం చేయడం, ప్రజల సాంప్రదాయిక దృక్పథం మొదలైన అతని వివిధ కార్యక్రమాల, పథకాల వైఫల్యానికి ప్రధాన కారణమైనాయి. సూత్రప్రాయంగా అతని ప్రణాళికలు మంచివై ముందు ఆలోచనను కనబరచినా, ఎక్కువగా కావలసిన వాస్తవిక, ఆచరణాత్మకతను కల్గివుండలేదు. తుగ్లక్ ప్రజల నాడిని కనుక్కోలేకపోయాడు. ఫలితంగా వారు తన చర్యలకు స్పందించలేకపోయినప్పుడు, అతను పట్టరానంత కోపోద్రిక్తుడైనాడు. చివరకు ఇది, అమాయకులైన ప్రజలను క్రూర శిక్షలకు గురి చేయటానికి దారితీసింది.

మొహమ్మద్-బిన్-తుగ్లక్ గంగా-యమునా అంతర్వేదిలో భూమిశిస్తును పెంచి, అక్కడ తీవ్రక్షామము న్నప్పటికీ శిస్తును ఖచ్చితంగా వసూలు చేయవలసిందిగా ఆజ్ఞాపించాడు. క్రీ.శ. 13267లో అతడు తన రాజధానిని ఢిల్లీనుండి దేవగిరికి, తిరిగి ఢిల్లీకి మార్చడంతో ప్రజలను కూడా అధికార యంత్రాంగంతో పాటు కదిలించడానికి నిర్ణయించాడు. క్రీ.శ. 1330లో అతడు రాగినాణేలను చట్టబద్ధంగా చెలామణి చేసినప్పుడు ప్రైవేటు వ్యక్తులు నాణేలను ముద్రించడాన్ని ఆపలేకపోయాడు. ఇండియా, చైనాలమధ్య పర్వత ప్రాంతంగా ఉన్న ఖరాచల్ లేదా ఖరాజల్, పర్షియాలోని ఖొరాసన్‌లను జయించాలని నిష్ప్రయోజనమైన, ఊహాత్మక పథకాలపై ఇతడు అత్యధిక ధనవ్యయం చేశాడు. సామ్రాజ్యంలోని వివిధ మారుమూల ప్రాంతాలలో తన ఆధిపత్యానికి వ్యతిరేకంగా చెలరేగిన తిరుగుబాట్లను అణచుటకు కూడా 1335వ సం||నుండి ఇతడెన్నో వ్యర్థ ప్రయత్నాలను చేశాడు. ఇవి అన్నియుకూడా అతని పాలనకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను అమలు చేయుటలో అతని ఆచరణాత్మకమైన అవగాహన లోపానికి. వాస్తవికత లోపానికి నిదర్శనాలు. సుల్తాన్‌యొక్క ఈ లొసుగులన్నింటి కారణంగా అతని ఖజానా ఖాళీ కావడమేగాక, ఆస్తినష్టం వాటిల్లి, అనేక మంది ప్రజలు ఎన్నో బాధలకు గురికావలసి వచ్చింది. ఇది రాజధాని మార్పిడిలో, అంతర్వేది ప్రాంతంలో పన్నులు విధించే విషయాలలో కనబడుతుంది. ఇంకా తీవ్రమైంది బెంగాల్, సింధు, గుజరాత్, దక్కన్ ప్రాంతం యావత్తూ ద్వారసముద్ర, మలబార్‌లను కోల్పోవడం. ఈ రాష్ట్రాల పాలకులు స్వతంత్రులుగా మారారు. తుగ్లక్ సామ్రాజ్య విచ్ఛిన్నం తర్వాత, విజయనగర (1336), బహమనీ (1347) రాజ్యాలు స్థాపించబడ్డాయి. సుల్తానుకు, అతని ప్రజలకు కూడా రాజ్య పరిస్థితులు భరించరానివిగా పరిణమించాయి. ఇతడు 1351లో మరణించినప్పుడు, అతని సమకాలీనుడు, ఆస్థాన చరిత్ర కారుడు అయిన బరని "రాజు తన ప్రజలనుండి, ప్రజలు తమ రాజునుండి విముక్తి పొందారని పేర్కొన్నాడు.

## 25.9 ఫిరోజ్ తుగ్లక్ (1351-1388) సంస్కరణలు

మొహమ్మద్-బిన్-తుగ్లక్‌నకు మగవారసులు లేనందున, ప్రభువులు, ముస్లిం మతాధిపతులు లేదా 'ఉలేమాలు,' మొహమ్మద్-బిన్-తుగ్లక్ వారసునిగా, బలహీనమైన, దృఢ సంకల్పంలేని అతని సోదరుని కొడుకు, ఫిరోజ్ తుగ్లక్ ఎన్నుకొన్నారు. డా. ఈశ్వరీ ప్రసాద్ చెప్పినట్లు "ఇతనికి ఆ ఉన్నతస్థానాన్ని అధిష్టించటానికి కోరికగాని, యోగ్యతకాని లేకుండెను." ఫిరోజ్ తుగ్లక్ తన పూర్వీకునివలెగాక, మత మౌఢ్యం గలవాడిగా ప్రవర్తించాడు. దానివలన పరిపాలన దెబ్బతిన్నది. ఇతడు ముస్లిమేతరులను, ఇస్లాంమత స్వీకరణకు ప్రోత్సహించాడు. కాబట్టి ఇస్లాంమతానికి. మతాంతీకరణ చెందువారికి 'జిజియా' పన్ను విధింపునుండి మినహాయించాడు. ఈ పన్ను, ఇస్లాం మతాన్ని నమ్మనివారిపైన విధించబడేది. రాజ్యవ్యవహారాలలో ఇతడు, ముస్లింమత పండితులైన 'మఫ్తీల,' 'మౌల్వీ'ల సలహాలను గైకొనేవాడు. ఈ విధానం ఢిల్లీ సల్తనత్

విచ్ఛిన్నమగుటకు బాగా దోహదమైంది. ఇటువంటి లోపానికి ఫిరోజ్ తుగ్లక్ పాలన గురైనప్పటికీ, అతను కొన్ని లాభదాయక చర్యలను ప్రవేశపెట్టాడు. 'జాగీరుల పద్ధతి' లేదా అధికారులకు జీతాలకు బదులు, భూములను ఇచ్చువద్ధతి ఆచరణలో ఉంచబడింది. అయితే ఇతడు వ్యవసాయదారుల ప్రయోజనాలను పరిరక్షించుటకు జాగ్రత్తలు తీసుకొన్నాడు. వ్యవసాయ సాగునకు ఘగ్గర్, గంగానదుల నీటిని సరఫరా చేయుటకు, నాలుగు నీటిపారుదల కాల్వలను నిర్మించాడు. ఇతడు ఢిల్లీలో ఒక ఆస్పత్రిని కూడా నెలకొల్పాడు. ఇందులోని రోగులకు మందులు, ఆహారం ఉచితంగా సరఫరా చేయబడేవి. ఫిరోజ్ తుగ్లక్ యొక్క దయాళత్వం అతని న్యాయవ్యవస్థ సంస్కరణలలో కనబడుతుంది. ఇతను చెరవట్టడాన్ని నిషేధించి, న్యాయసంబంధ పద్ధతులను సులభతరం గావించాడు. అదే విధంగా గూఢచారి వృత్తిని నిరుత్సాహ పరిచాడు. ఇతని పాలనలో బీదలకు, నిరుద్యోగులకు సహాయపడే నిమిత్తం 'కొత్వాల్'లు లేదా పట్టణాధికారులనేవారు, ఉద్యోగావసరమున్న వారి పేర్ల జాబితాను తయారుచేసి 'దివాను' అనబడే ఆర్థిక మంత్రికి దాఖలు చేసేవారు. ఈ ఆర్థిక మంత్రి దరఖాస్తుదారు యోగ్యతను బట్టి, అతనికి తగిన వృత్తిని కల్పించేవాడు. సుల్తాన్, పండితులను కూడా పోషించాడు. అన్నిటినిమించి ఇతడు ఒక గొప్ప నిర్మాణ కర్తయేగాక, గొప్పతోటలను పెంచే వ్యక్తి. ఇతడు ఎన్నో మసీదులను, రాజభవనాలను, సన్యాస మఠాలను, ప్రయాణీకుల సౌకర్యార్థం ఎన్నో సత్రాలను నిర్మించాడు. పిరోజాబాద్, ఫతేహాబాద్, జౌన్‌పూర్‌లను పట్టణాలను కూడా నిర్మించాడు. అల్లావుద్దీన్ ఖిల్జీ పరిపాలనా కాలంలో ఉన్న 30 పాత ఉద్యానవనాలను పునరుద్ధరించటంతో పాటు, ఇతడు ఢిల్లీ పరిసర ప్రాంతంలో 1200 కొత్త ఉద్యానవనాలను నిర్మించాడు. ఎన్నో ఉద్యానవనాలను, పండ్ల తోటలను పెంచడం వలన, వ్యర్థంగా ఉన్న భూమిని సాగులోకి తీసుకురావడమేగాక, రాజ్య ఆదాయంకూడా అనేక లక్షల మేరకు పెంచబడింది.

## 25.10 సల్తనత్ క్షీణత

పాలనా సంస్కరణలకు ఫిరోజ్ తుగ్లక్ పాలన పెట్టింది పేరైనప్పటికీ, అల్లావుద్దీన్ ఖిల్జీ, లేదా మహమ్మద్-బిన్-తుగ్లక్ ప్రదర్శించినంత ధైర్య, సాహసాలు, సామర్థ్యం ఇతనిలో లేవు. క్రీ.శ. 1353-54, 1371-72 మధ్య పూర్తి అనుకూల పరిస్థితులు నెలకొన్నప్పటికీ, బెంగాల్ జాజ్‌నగర్ లేదా ఒరిస్సా, నాగర్‌కోట్, సింధూదేశంలోని థట్టాలపై చేసిన సైనికదాడులు ధైర్యవంతంగా, చొరవతో నిర్వహించబడలేదు. ఈ సుల్తాన్ అతిగా చూపించిన ఔదార్యమే, సైనిక సామర్థ్యాన్ని తీవ్రంగా బలహీనపరచింది. ఇతడు చురుకుగా పనిచేయలేని, వయసు మళ్లిన, దృఢకాయులు కానివారిని కూడా తన సైన్యంలో కొనసాగుటకు అనుమతించాడు. ఇంకా ఇతడు దాదాపు 1,80,000 సంఖ్యలో బానిసలకు ఒక ప్రత్యేక శాఖ, దాని వ్యవహారాలు చూచునిమిత్తం శాశ్వత అధికార సిబ్బందిని, ఢిల్లీ మరియు సామ్రాజ్యంలోని ఇతర రాష్ట్రాలలో ఏర్పరచాడు. ఈ విధానం తన ఖజానాపై అత్యధిక భారాన్ని మోపింది. ఫిరోజ్ తుగ్లక్ ఆస్థానంలో అలముకొని ఉన్న వర్గ వైషమ్యాలు, అతని అంతిమ రోజులలో విచారం, వేదనలకు గురిచేశాయి. ఇతడు తన 80వ ఏట, 1388 అక్టోబరు నెలలో చనిపోయాడు. మొహమ్మద్-బిన్-తుగ్లక్ పాలనలో మొదలైన ఢిల్లీ సల్తనత్ విచ్ఛిన్నం ఫిరోజ్ తుగ్లక్ పాలనా కాలంలో పరాకాష్ఠకు చేరింది. 1388-1414 మధ్యకాలంలో, ఫిరోజ్ తుగ్లక్ యొక్క బలహీన అసమర్థ వారసుల పాలనలో దీని విచ్ఛిన్నత ఇంకా ఎక్కువగా కొనసాగింది. అధికార దాహం గల సామంతులు, అవిశ్వాసులైన గవర్నర్‌లు, ఒకరి వెంట ఒకరు వారికి వారే, స్వతంత్రులుగా ప్రకటించుకొన్నారు. దీని ఫలితంగా, ఫిరోజ్ తుగ్లక్ మరణానంతర దశాబ్దకాలంలోనే ఒకప్పుడు ఇండియాలో శక్తివంతంగా ఉన్న తురుష్క సామ్రాజ్యం ఢిల్లీ ప్రాంతానికి మాత్రమే పరిమితమైన చిన్న రాజ్యంగా క్షీణించింది.

BRAOU

## 25.11 తైమూర్ దండయాత్ర (1398)

ఇతడు ప్రఖ్యాతి గాంచిన తురుష్క జైత్రయాత్రికుడు. వాయువ్యాన మధ్య ఆసియా, ఢిల్లీ, దాని ఉత్తర సరిహద్దుకు అధిపతియైన తైమూర్ దండయాత్ర, తుగ్లక్ ఆధిపత్యంపై చావుదెబ్బతీయడమేగాక, అంతకు ముందే అలముకొనియున్న సంక్షోభాన్ని మరింత ఉధృతపరిచింది. హిందుస్థాన్‌లో అలముకొన్న బలహీనమైన, అరాచక పరిస్థితుల నుండి ప్రయోజనం పొందుటకు ఇతడు ఉచ్ఛ మొదలుకొని ముల్తాన్, దిపాల్‌పూర్‌వరకు ఆకస్మికదాడులు జరిపాడు. ఢిల్లీ రాజధాని నగరం దగ్గర తప్ప, మరెక్కడా కూడా ఇతని దాడులకు సమర్థవంతమైన ప్రతిఘటన లేదు. ఢిల్లీ కూడా సులభంగానే ఇతని ఆధీనంలోకి వచ్చింది. లొంగిపోయిన అన్ని పట్టణాలలో కూడా ప్రజల ఊచకోత, తీవ్రలూటీ, విధ్వంసకాండ జరిగింది. ఈ పాశవిక దండయాత్రికుడు అత్యంత మానవ వధ గావించాడు. ఇతడు ఢిల్లీ ప్రవేశించుటకు ముందు, అతను బందీలుగా పట్టుకొన్న లక్షమంది హిందువులను వధించాడు. ఢిల్లీని ఆక్రమించిన తర్వాత పదిహేను రోజులవరకు కూడా మానవవధ, ఆస్తులను కొల్లగొట్టడం

జరిగింది. ఇది ఢిల్లీ ప్రజలకేగాక, పాలనా యంత్రాంగానికి పూర్తి వినాశకర, విపత్కర పరిస్థితిని కలుగజేసింది. తుదిగా 1412లో సుల్తాన్ మహమూద్ చనిపోవటంతో, దాదాపు రెండు శతాబ్దాలపైబడి 'ఆధిపత్యం చెలాయించిన తురుష్క జాతి నుండి ఢిల్లీ రాజ్యం చేజారిపోయింది. ఇతని మరణానంతరం, అధికారాన్ని కైవసం చేసికొనటానికి, సింహాసనాన్ని అధిష్ఠించడానికి, తహతహలు ఎక్కువయ్యాయి. ఇందులో ఉత్తర భారతదేశంలో తైమూర్ ప్రతినిధీ, ముల్తాన్ గవర్నర్ అయిన ఖిజిర్‌ఖాన్ విజయం సాధించాడు. ఇతను 1414 లో బాగా కుదించబడిన ఢిల్లీ సల్తనత్‌పై 'సయ్యద్' అను, నాల్గవదీ, మొదటి తురుష్కేతర వంశపాలనను ప్రారంభించాడు.

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

1) అల్లావుద్దీన్ ఖిల్జీ ప్రవేశపెట్టిన ఒక ముఖ్యమైన ఆర్థిక సంస్కరణను తెలుపుము.

2) మహమ్మద్‌బిన్ తుగ్లక్ ప్రవేశపెట్టిన చిహ్నానాణేల సంస్కరణ (Token currency reform) విఫలమగుటకు ఒక ముఖ్యమైన కారణం తెలుపుము.

3) తైమూర్ భారతదేశాన్ని ఎప్పుడు దండెత్తినాడు?

______________________________________________________

______________________________________________________

______________________________________________________

______________________________________________________

______________________________________________________

______________________________________________________

## 25.12 సయ్యద్‌లు

ఖిజిర్‌ఖాన్ (1414-1412) స్వతంత్రంగా 1421 వరకు, ఏడు సంవత్సరాలపాటు రాజ్యపాలన గావించాడు. అయితే ఇతడు తైమూరీడ్‌ల రాజప్రతినిధిగా మాత్రమే, తనకు తాను అధికారికంగా వర్ణించుకొన్నాడు. ఇతడు సార్వభౌమత్వాన్ని తెలిపే 'సుల్తాన్' లేదా 'షా' బిరుదాలను ధరించడంగాని, నాణేలను తన పేరుతో ముద్రించడంగాని చేయలేదు. ఇతని రాజ్యం సింధు, పంజాబ్, అంతర్వేది లేక పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లని కొన్ని ప్రాంతాలను కలిగివుంది. ఒక మోస్తరుగా విస్తరించి ఉన్నప్పటికీ, ఇది అనేక ప్రాంతీయ రాజ్యాలలో నొకటిగా తయారైంది. బెంగాల్, జౌన్‌పూర్, రాజస్థాన్,మాల్వా, గుజరాత్, ఖాందేష్, దక్కన్‌ద్వీపకల్పం మొదలగు ప్రాంతాలలో తుగ్లక్ పాలన అంతం కావడంతో ఇవి అవతరించాయి. ఢిల్లీ సల్తనత్‌యొక్క కుదించబడిన అధికారం, హోదాల ఫలితంగా ఖిజిర్‌ఖాన్ తన పరిపాలనా కాలమంతా అధికార దాహానికై ప్రాకులాడుతున్న తన సమీప పాలకులతోనే, లేదా తన రాజ్యంలోనే తిరుగుబాటుదారులైన హిందూ సామంతులు, ముస్లిం ప్రభువులతోనే పోరాడవలసి వచ్చింది.

ముబారక్‌షా (1421-1434) ఖిజిర్‌ఖాన్ కుమారుడూ, వారసుడు. ఇతడు తన తండ్రికంటెను ఎక్కువ సామర్థ్యంగల వాడిగా, దృఢమైన వాడిగా ఋజువు చేసుకున్నాడు. ఇతను 'సుల్తాన్' బిరుదు ధరించాడు. ఇతడు అంతర్వేది ప్రాంతంలోని హిందూ జమీందారుల, పంజాబ్‌లోని ముస్లిం ప్రభువుల కొన్ని తిరుగుబాటులను అణచివేశాడు. ముబారక్‌షా, స్థిరత్వంలేని తన రాజ్యాన్ని, రాజపుత్రులు, మాల్వా, జౌన్‌పూర్ ముస్లిం పాలకులు, కాబూల్‌నుండి మొగలులు ఆక్రమించకుండా కాపాడాడు. కాని దురదృష్టవశాత్తు ఈ సుల్తాన్ అవిధేయతతో కూడిన తన స్వంత ప్రభువుల కుట్రకు బలైనాడు. ఇతడు 1434 ఫిబ్రవరి నెలలో శిరచ్ఛేదం గావింపబడినాడు.

ఈ తీవ్ర అంతర్గత కల్లోలం తర్వాత శీఘ్రంగా సయ్యద్‌ల అధికారం క్షీణించింది. మరణించిన సుల్తాన్ అల్లుడైన మొహమ్మద్ షా (1434-1445), సింహాసనంపై అధిష్టించబడ్డాడు. కాని, రాజ్యంలోని వాస్తవిక అధికారం మాత్రం కుట్రకు ఆధిపత్యం వహించిన 'వజీర్' సర్వరుల్‌ముల్క్, తన హస్తగతం చేసికొన్నాడు. అతడు తన శత్రువులను రూపుమాపుటకు ప్రయత్నించగానే, చాలామంది ప్రభువులు అతనికి వ్యతిరేకంగా తిరుగబడ్డారు. దీనిమూలంగా ఇంతకు ముందే బలహీనంగా ఉన్న సల్తనత్, పూర్తిబలహీనమైంది. ఇంకా విస్తారమైన ఢిల్లీ పాలిత ప్రాంతంలోని భాగాలను కబళించుటకు, జౌన్‌పూర్, గ్వాలియర్, మాల్వారాజ్యపాలకులను ప్రోత్సహపరిచింది. ఈ సుల్తాన్ తన అపాయకరమైన 'వజీర్'నుచంపి, అతని బారినుండి తప్పించుకున్నప్పటికీ,



BRAOU

అనైక్యత, అశాంతులను రేకెత్తించు శక్తులను తుదముట్టించుటలో విఫలుడైనాడు. లాహోర్ గవర్నరైన బహలాల్‌లోడి సకాల సహాయంతో, మాల్వాసైనిక దాడినుండి ఢిల్లీని తప్పించగలిగాడు. ఈ గవర్నర్ సహాయాన్ని గురించి, అతనికి సుల్తాన్, 'ఖాన్-ఇ-ఖానాన్' అనే అత్యున్నత బిరుదాన్ని ప్రదానం చేశాడు.

1445లో మొహమ్మద్ షా మరణించినప్పుడు అతని కుమారుడైన అల్లావుద్దీన్ 'ఆలమ్‌షా' (ప్రపంచ చక్రవర్తి అనే బిరుదుతో, ఢిల్లీ సింహాసనాన్ని అధిష్ఠించాడు. అయితే, ఊహించిన దానికి పూర్తి వ్యతిరేకంగా, ఇతడు అత్యంత అసమర్థుడుగా పరిపాలించాడు. ఈ వంశపాలకులలో ఇతడే చివరివాడు. సంక్లిష్టమైన పాలనా సమస్యలను, తిరుగుబాటులను, అతని ఆస్థానంలోని కుట్రలను ఎదుర్కోవటంలో అశక్తుడై, ఉత్తర ప్రదేశ్‌లోని బదౌన్‌లో ఉన్న స్వంత జాగీర్‌కు వెళ్లిపోయాడు. ఇది, రాజ్యంలో అతి ప్రఖ్యాతిగాంచిన, శక్తివంతుడైన బహలాల్ లోడీకి, ఢిల్లీ సింహాసనాన్నుండి ఆలమ్‌షాను తొలగించి, 1451 నుండి లోడీ వంశపాలన ప్రారంభించుటకు మంచి అవకాశాన్ని కలిగించింది. అఫ్ఘన్ వారసత్వంలో ఒకే ఒకటైన ఈ లోడీ వంశం, సల్తనత్ కాలంలోని ఐదవదీ, ఆఖరిదీ.

## 25.13 లోడీలు

ఢిల్లీ సల్తనత్ చరిత్రలో గమనించదగిన విషయం ఏమంటే 1388లో ఫిరోజ్ తుగ్లక్ మరణించినప్పటి నుండి ఈ రాజ్యాధికారాన్ని, ప్రతిష్ఠను పునఃస్థాపితం చేయటానికి విశ్వాసనీయ ప్రయత్నాలు చేసింది లోడీ వంశ పాలకులు మాత్రమే. 1451 నుండి ప్రారంభమైన ఈ వంశంలోని ముగ్గురు సుల్తానుల 75 సంవత్సరాల పాలనలో , దీని స్థాపకుడైన బహలాల్ లోడీ (1451-1489) 39 సంవత్సరాలపాటు సుదీర్ఘపాలన గావించాడు. తన పాలన అంతాకూడా, తనకు అండగా నిలిచిన అఫ్ఘన్ ప్రభువుల, అనుచరుల సహాయం మీదనే ఆధారపడాలని ఇతను గుర్తించాడు. బహలాల్‌లోడి ఆ ప్రభువుపై నియంతృత్వ అధికారాన్ని నెలకొల్పడానికి ప్రయత్నించలేదు. ఇది ఇంతకు ముందు ఢిల్లీ సుల్తానులు అవలంబించిన నిరంకుశత్వ విధానానికి పూర్తిగా విరుద్ధం. అదే సమయంలో బహలాల్‌లోడి బలమైన పాలనాదక్షుడుగా, విజేతగా కూడా ఋజువు చేసుకొన్నాడు. ఇతడు అంతర్వేది, ముల్తాన్, సింధు ప్రాంతాలలోని తిరుగుబాటుదారులైన హిందూ, ముస్లిం ప్రభువులకు వ్యతిరేకంగా దండయాత్రలు సలపడమేగాక, తన సర్వాధిపత్యాన్ని వీరంగీకరించేటట్లు చేశాడు. ఇంకా మేవార్‌కు చెందిన అహమ్మద్ అలీఖాన్‌ను ఓడించి, అతనికి చెందిన ఏడు 'పరగణా'లను ఢిల్లీ రాజ్యంలో కలిపాడు. ఇతని అద్భుతమైన విజయ యాత్రలలో, శర్కీవంశంనుండి జౌన్‌పూర్ ముస్లిం రాజ్యాన్ని వశపరచుకోవడం, గ్వాలియర్‌కు వ్యతిరేకంగా విజయవంతంగా దండయాత్రచేసి, దాని పాలకునినుండి 80 'టంకాల' కప్పం చెల్లించేటట్లు చేయడం చెప్పుకోదగినవి. ఈ సుల్తాన్ న్యాయపాలకుడుగా పేరుపొంది, తన ప్రజలను సౌజన్యంతో పాలించాడు. ఈ విధంగా బహలాల్‌లోడి, దిగజారిపోయిన ఢిల్లీ సల్తనత్ ప్రతిష్ఠను ఇనుమడింపజేయటానికి ప్రయత్నించాడు.

### 25.13.1 సికిందర్ లోడి (1489-1517)

బహలాల్‌లోడి తర్వాత వారసత్వం విషయంలో తగాదా ఉన్నప్పటికీ, చివరిగా బహలాల్ లోడి తొమ్మిది మంది కుమారులలో ఒకడైన నిజామ్‌ఖాన్ అనునాతడు జూలై నెల 1489లో సికిందర్‌షా పేరున సింహాసనాన్నధిష్ఠించాడు. వాస్తవానికి, బహలాల్‌లోడి తొమ్మిదిమంది కుమారులలో ఇతడే సమర్థుడు. 28 సంవత్సరాలు పాలించిన ఈ సుల్తాన్, ఈ వంశంలోనే అతి గొప్ప పరిపాలకుడు. సికిందర్‌షా సింహాసనాన్ని అధిష్ఠించిన ఒక సంవత్సరంలోనే అతని శత్రువులను అణచడం ద్వారానే, లేదా వారిని సమాధానపర్చి కాని, తన అధికారాన్ని సంఘటిత పరచుకొన్నాడు. జౌన్‌పూర్‌లో తన జ్యేష్ఠ సోదరుడు బర్‌బాక్ షా స్వతంత్రంగా పరిపాలించడానికి ప్రయత్నించినప్పుడు సికిందర్‌లోడి, జౌన్‌పూర్‌లో బర్‌బాఖషాను అధికారం నుండి తొలగించి అతని స్థానంలో ప్రభుత్వ అధికారులను నియమించాడు. ఇంకా తన తండ్రియైన బహలాల్‌లోడి వలే, అధికారాన్ని తన అఫ్ఘన్ ప్రభువులు అమీర్‌లతో కలిసి పంచుకోనకుండా, టర్కీ సుల్తానుల కాలంలో ఉన్న నిరంకుశ ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టడానికి కృషి చేశాడు.ఇందులో భాగంగానే అతడు తన పాలనలోని అఫ్ఘన్ ప్రభువుల, అధికారుల కార్యకలాపాలను, తన కఠినమైన నియంత్రణ, పర్యవేక్షణ క్రిందికి తెచ్చాడు. అవినీతిపరులు, తిరుగుబాటుదారులు కఠినంగా శిక్షించబడ్డారు. అల్లావుద్దీన్ ఖిల్జీ పద్ధతిని అనుకరించిన ఇతని అతిశ్రేష్ఠమైన గూఢచారి విధానం, ఇతని పరిపాలనా విజయానికి విశేషంగా తోడ్పడింది.

ఢిల్లీ తురుష్క సల్తనత్ కోల్పోయిన చాలా రాష్ట్రాలను జయించుటకు సికిందర్‌లోడి ప్రయత్నించాడు. ధోల్‌పూర్, గ్వాలియర్, మాల్వాలకు వ్యతిరేకంగా వ్యవహరించు నిమిత్తం, ఇతడు 1504లో ఆగ్రాను తన నూతన



BRAOU

రాజధానిగా చేశాడు. గ్వాలియర్, మాల్వాలను వశపరచుకొనుటకు చేసిన ప్రయత్నంలో విఫలుడయ్యాడు. కాని, ధోల్‌పూర్, నర్‌వార్, చందేరి, హిందూ ప్రభువులను ఓడించుటలో విజయం పొందాడు. 1494లో, జౌన్‌పూర్ మాజీ పాలకుడైన హుస్సేన్‌షా షర్కికి వ్యతిరేకంగా పోరాడి గట్టి విజయాన్ని సాధించి, బీహార్‌ను ఆక్రమించుకొని, ఢిల్లీ సల్తనత్‌లో కలిపాడు. ధాన్యంపై సుంకం విధించటాన్ని, వ్యాపార నిబంధనలు సడలించి, బట్టలు, ఇతర నిత్యావసర వస్తువులు, అతి తక్కువ ధరకే లభించేటట్లు చేయడం విషయంలో, ఇతని పాలన చాలా ప్రసిద్ధి చెందింది. అయితే, అనేక సత్కార్యాలతో కూడిన అతని పాలనను కళంకపరిచిన ఒకే ఒక లోపం, అధిక సంఖ్యలో వున్న హిందువులయెడ అతనుకనబరచిన అసహనం. ఫిరోజ్ తుగ్లక్‌వలెనే ఇతడు కూడా మతగురువులైన 'ఉలేమాల' ప్రభావంతో, హిందూపూజా విగ్రహాలను నాశనం చేసి వారిపై 'జిజియా' యాత్ర పన్నులు విధించాడు. హిందువులు వారి మతాచారాలను పాటించుటలో, అమానుషమైన నిబంధనలు విధించాడు. ఈ ఒక్కలోపం మినహాయిస్తే, సికిందర్‌షా న్యాయపాలనకు ప్రీతిపాత్రుడై, పండితులను కూడా పోషించాడు. ఇతని పాలన నిస్సందేహంగా, లోడి వంశ అధికార ఉచ్ఛదశకు, పూర్వపు ఢిల్లీ సల్తనత్ అధికార, అధికృత - పునరుద్ధరణకు ప్రతీకగా చెప్పవచ్చు.

### 25.13.2 ఇబ్రహీంలోడి (1517-1526)

సికిందర్‌లోడి పెద్ద కుమారుడైన ఇబ్రాహిం, నవంబర్ 1517లో ఢిల్లీ సింహాసనాన్నధిష్ఠించాడు. విదేశ వ్యవహారాలలో తన తండ్రి ప్రారంభించిన దండయాత్రలుచేసి సామ్రాజ్య విస్తరణ చేయడానికి ప్రయత్నించాడు. ఆ విధానాన్ని అనుసరించే ఇతడు, అజమ్ హుమాయున్ సర్‌వని ఆధిపత్యంలో, అతిప్రసిద్ధమైన గ్వాలియర్ రాజ్యాన్ని జయించుటకు ఒక పెద్ద సేనను పంపించాడు. పట్టుదల, కృతనిశ్చయంతో కోటను ముట్టడించిన తర్వాత, విక్రమజిత్ అనే బలహీనుడగు రాజపుత్ర ప్రభువు లొంగిపోయి ఢిల్లీ సుల్తాన్‌కు ఒక సామంతరాజుగా ఉండుటకు అంగీకరించాడు. ఇది ఇబ్రహీంలోడి అత్యున్నత విజయంగా భావించవచ్చు. మేవార్‌కు వ్యతిరేకంగా ఒక సైనికదళాన్ని పంపి సామ్రాజ్యాన్ని విస్తరించడానికి ప్రయత్నించాడు. మేవార్ అప్పుడు, రాజస్తాన్ లేదా మధ్య ఇండియాలోనే అతి శక్తివంతమైన రాజ్యంగా ఉండేది. దీనిని ధైర్యశాలైన రాజా సంగ్రామ్‌సింగ్ పాలించెడివాడు. ఇతను ప్రజలలో 'రాణాసంగా'గా పేరుగాంచాడు. ప్రధానాధికారులలో సమన్వయం లోపించడం, వైషమ్యాల మూలంగా, ఈ సుల్తాన్ సైన్యం బలహీనపడింది. ఫలితంగా రాజపుత్రుల చేతిలో సుల్తాన్‌సైన్యం ఘోర పరాజయం పొందింది. యుద్ధంలో అధిక ప్రాణనష్టం జరిగింది. ఆ తర్వాత రాజ్యాన్ని విస్తరింపజేసే ప్రయత్నాలు ఇబ్రహీంలోడీ విరమించుకున్నాడు.

అంతరంగిక వ్యవహారాలే సుల్తాన్ అధికారానికి ముప్పు తెచ్చాయి. ఇబ్రాహీం పాలనలోని ఆఫ్ఘన్ ప్రభుత్వ లక్షణమే మారిపోయింది. లోహాని, ఫార్ములి, లోడి తెగలకు చెందిన వివిధ ప్రభువులు రాజ్యంలోని ముఖ్యమైన పదవులను కలిగియున్నారు. వీరు వ్యక్తిగతమైన, స్వేచ్ఛాపూరితమైన భావాలను కలిగియున్నారు. వీరు సుల్తాన్‌ను తమ యజమానిగా గాక, ఒక ఫ్యూడల్ పెద్ద లేక తమలో మొదటివాడిగా భావించారు. కాని సికిందర్‌లోడి తన చతురత, బలంతో వారిని తన ఆధీనంలో ఉంచుకోగలిగాడు. అయితే, ఈ విషయంలో ఇబ్రాహిం, తగిన సాధనా సంపత్తిని సమకూర్చుకోలేక పోయాడు. తన అహంకారం, నిరంకుశ అణచివేతల మూలంగా, ఇతడు చాలామంది ఆఫ్ఘన్ ప్రభువుల సానుభూతిని కోల్పోయాడు. అంతేకాకుండా తనకు విశ్వాసపాత్రులైన వారు, రక్త సంబంధీకులు కూడా తన సార్వభౌమాధికారానికి ఎదురు తిరిగారు.

అవిధేయులైన ప్రభువులు తన చేజిక్కినప్పుడు, వారిపట్ల ఇబ్రహీంలోడి చాలా క్రూరంగా వ్యవహరించాడు. మిగతావారికి ఈ చర్య భీతికలిగించింది. సుల్తాన్ చిన్న తమ్ముడైన జలాల్‌ఖాన్, గ్వాలియర్‌ను ముట్టడించుటలో విజయం పొందిన ఆఫ్ఘన్ సైన్యాధ్యక్షుడు అజమ్ హుమాయున్ సర్‌వాని. సికిందర్‌లోడి కాలంలో వృద్ధుడైన 'వజీరు' మియాభువా, చందేరీ గవర్నరైన మియా హుస్సేన్‌ఖాన్ ఫర్ మూలీ, వీరందరు కూడా ఇతని క్రూరహింసలకు గురై వధించబడ్డారు. పర్యవసానంగా బీహార్ గవర్నర్ బీహార్‌ఖాన్‌లోహానీ, ఘాజీపూర్ గవర్నర్ నసీర్‌ఖాన్‌లోహాని, లాహోర్ గవర్నర్ దౌలత్‌ఖాన్‌లోడి, దీపాల్‌పూర్ గవర్నర్ ఆలమ్‌ఖాన్‌లోడి ఆత్మరక్షణకై ప్రతిఘటనలుచేసి వారి వారి స్వాతంత్రతను ప్రకటించుకున్నారు. వీరిని అణచుటలో సుల్తాన్‌యొక్క అసమర్థతను ఇది స్పష్టంగా తెలుపుతుంది. ఫలితంగా తూర్పు వాయువ్య భాగాలకు స్వతంత్ర ప్రతిపత్తి లభించినందున ఢిల్లీ సల్తనత్ తిరిగి విభజించబడింది. ఎప్పుడైతే లాహోర్, దిపాల్‌పూర్ గవర్నర్లు ఢిల్లీ సింహాసనాన్ని కైవసం చేసుకోమని కాబూల్ రాజ్య పాలకుడైన బాబర్‌కు తమ సందేశాన్ని పంపించారో, అప్పుడు ఢిల్లీ సల్తనత్ అంతిమదశ ఆసన్నమైంది.

BRAOU

## 25.14 మొదటి పానిపట్ యుద్ధం (1526)

మధ్యయుగానికి చెందిన గొప్ప సైనిక విజేతలైన తైమూర్, చెంగిజ్‌ఖాన్‌ల సంతతికి చెందిన వాడు బాబర్. తురుష్కరాజు, తైమూర్, బాబర్ తండ్రివైపు వాడు. మంగోల్ జాతికి చెందిన చెంగిజ్‌ఖాన్ బాబర్ తల్లి సంతతికి చెందినవాడు. వారు, తన తండ్రి తరవునుండి తురుష్కరాజైన తైమూర్, తన తల్లి తరవున మంగోలులకు చెందిన చంగీజ్‌ఖాన్. బాబర్ తన పూర్వీకుల రాజధానియైన మధ్య ఆసియాలోని సామర్‌ఖండ్‌ను, తన యౌవన దశలోనే కోల్పోయాడు. ఇతడు తన ధైర్యాన్ని కోల్పోక, కాబూల్‌పైబడి, దానిని 1504లో ఆక్రమించాడు. తర్వాత 1519-20లో ఇతడు తన దృష్టిని ఇండియావైపు మళ్లించాడు. ఇండియాకు వాయువ్య సరిహద్దులలో ఉన్న ప్రాంతాలపై ఆకస్మిక దాడులు జరిపాడు. ఆ పరిస్థితులలో వాయువ్య భారతంలోని లోడి గవర్నర్‌లు బాబర్‌కు పంపిన ఆహ్వానం అతని ప్రయత్నాలకు బలం చేకూర్చాయి. 1524-25లో ఇతడు పంజాబ్‌పై విజయవంతమైన దాడి జరిపి, తనకుతానే దాని యజమానిగా ప్రకటించుకొన్నాడు.

ఈ మొగల్ దండయాత్రికుడప్పుడు ఢిల్లీ సుల్తాన్‌తో యుద్ధం చేయుటకు బయలుదేరాడు. 1526, ఏప్రిల్ నెల 12వ తేదీన, ఇరువురి సైన్యాలు ఢిల్లీకి ఉత్తర దిశగా పానిపట్ గ్రామం వద్ద కలుసుకున్నాయి. ఒక లక్ష మంది కలిగిన లోడీ సైన్యం, శత్రువు సైన్యంకంటే అధికంగా ఉంది. అయితే, సమర్థవంతమైనసైన్యాధిపత్యంలోనూ, పటిష్టమైన అశ్వికదళంలోనూ, ఫిరంగిదళంలోనూ, ఆఫ్ఘనులకంటే మొగలులదే పైచేయి. యుద్ధం మధ్యాహ్నం వరకే ముగిసింది. ఇబ్రహీంలోడి సైన్యం తీవ్ర అపజయం పాలైంది. ఇబ్రహీంలోడిని శత్రువులు వధించారు. భారతచరిత్రలో ఈ మొదటి పానిపట్ యుద్ధం ఒక మైలురాయిగా నిలిచిపోయింది. ఇది ఢిల్లీ సల్తనత్ విచ్ఛిన్నం కావడానికి, దాని అవశేషాలపై మొగల్ సామ్రాజ్యం ఏర్పడటానికి దారితీసింది. క్రీ.శ. 1526 నుండి భారతదేశ చరిత్రలో నూతనయుగం ప్రారంభమైంది.

ఈ పాఠంలో తురుష్క, ఢిల్లీ సల్తనత్ స్థాపన, సంఘటితపరచడం, పెరుగుదల, దాని క్షీణతలను గూర్చి తెలుపబడింది. వీటన్నింటికి కలిపి మధ్యయుగభారత చరిత్రలో 300ల సంవత్సరాలకంటే ఎక్కువ కాలం పట్టింది. ఈ కాలంలో ఐదు వంశాలలోని ఎందరెందరో రాజులు, ఈ చరిత్ర దశను అలంకరించారు. ప్రత్యక్ష నిష్పత్తి ననుసరించి సల్తనత్ పటిష్ఠత, బలహీనతలనేవి వివిధ సుల్తానుల వ్యక్తిత్వ రకాలను బట్టి మారినాయి. సల్తనత్ పాలనాక్రమంలో సాధారణంగా ఒక దృఢమైన పాలకుడి తరువాత ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది బలహీనులు పరిపాలన గావించినట్లు మనం గమనించవచ్చు. అధికారానికి, సైనికబలశక్తి ఆధారంగా ఉండింది. ఈ కాలంలో ప్రజలలో అధిక సంఖ్యాకులు ప్రయోజనాలకోసం రాజులు పాటుపడలేదు. మధ్యయుగపు తొలి దశలో ప్రారంభమైన హిందూ-ముస్లిం సమైక్యత మొగల్ యుగంలో అభివృద్ధి చెందింది.

B RAOU

## III. మీ అవగాహన పరీక్షించుకోండి

1) సికందర్‌లోడి సాధించిన రెండు ముఖ్యమైన ఘనకార్యములను తెలుపుము.

2) మొదటి పానిపట్ యుద్ధంలో ఎవరు ఓడిపోయిరి?

## 25.15 సంగ్రహంగా

1) కుతుబుద్దీన్ (క్రీ.శ 1206-1210) భారతదేశంలో తురుష్క సల్తనత్ స్థాపకుడు.

2) బాల్బన్ (క్రీ.శ. 1246-1286) బానిస వంశంలో గొప్ప రాజులలో ఒకడు. అతను ఢిల్లీ సల్తనత్‌ను పటిష్టం చేశాడు.

3) అల్లావుద్దీన్ ఖిల్జీ (క్రీ.శ. 1296-1316) గొప్ప సామ్రాజ్య నిర్మాత. అతను సైనిక పరిపాలన సంస్కరణలు కూడా ప్రవేశపెట్టాడు.

4) మహమ్మద్ బిన్ తుగ్లక్ తర్వాత ఢిల్లీ సల్తనత్ క్షీణత ప్రారంభమైంది.

5) 1398లో తైమూర్ దండయాత్రవలన ఢిల్లీ సల్తనత్‌కు చావుదెబ్బ తగిలింది.

6) 1526లో మొదటి పానిపట్ యుద్ధంలో ఢిల్లీ తురుష్క సల్తనత్ అంతమొందింది.

## 25.16 మీ అవగాహన పరీక్షించుకోండి: జవాబులు

I. 1) ఇల్‌టుట్‌మిష్

2) అమీర్‌ఖుస్రూ.

II. 1) నిత్యావసర సరకులకు ధరలు నిర్ణయించి, ఎక్కువ ధరలకు వస్తువులను విక్రయించే వారిని శిక్షించాడు.

2) చిహ్న నాణేల సంస్కరణ విఫలమగుటకు ముఖ్య కారణం, నాణేలను ముద్రించే అధికారం, ప్రభుత్వానికి పరిమితం చేయకపోవడం.

3) క్రీ.శ. 1398

III. 1) సికందర్‌లోడీ, హుసేన్ షా షర్కీని ఓడించి, బీహారును ఢిల్లీ సల్తనత్‌లో విలీనం చేశాడు. ఢోల్‌పూర్, నార్‌వార్, చందేరి, హిందూ రాజులను కూడా అతను ఓడించినాడు.

2) ఇబ్రహీంలోడీ.

## 25.17 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I.** క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో సమాధానాన్ని రాయండి.

1. బాల్బన్ తురుష్క సల్తనత్ అధికారాన్ని సంఘటిత పరుచుటకు ఎట్లు ప్రయత్నించాడో తెలుపుము.
2. అల్లావుద్దీన్ ఖిల్జీ ప్రవేశ పెట్టిన పాలన, ఆర్థిక సంస్కరణలను గూర్చి సంక్షిప్తంగా వివరించుము.
3. మొహమ్మద్-బిన్-తుగ్లక్ వ్యక్తిత్వం, విధానాలను నిశితంగా పరిశీలింపుము.
4. ఫిరోజ్ తుగ్లక్ వివిధ సంస్కరణలను వర్ణించి, ఢిల్లీ సల్తనత్ విచ్ఛిన్నతకు అవి ఎంతవరకు దోహదమయ్యాయో సూచించుము.
5. ఢిల్లీ సల్తనత్ అధికార, హోదాలను పునఃప్రతిష్ఠింపజేయుటకు లోడి సుల్తాన్‌లెంత వరకు ప్రయత్నించారు?

**II.** క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయుము.

1. భారతదేశంలో తురుష్క సల్తనత్ స్థాపనకు దారితీసిన పరిస్థితులెట్టివి?
2. భారతదేశంలో తురుష్క సల్తనత్ స్థాపనకు కుతుబుద్దీన్ చేసిన సేవ ఎట్టిది?
3. ఇల్‌టుట్‌మిష్ పాలనను అంచనా వేయుము.
4. తైమూర్ దండయాత్ర ఫలితాలెట్టివి?
5. ఢిల్లీ సల్తనత్ పతనమగుటకు ఇబ్రహీంలోడి విధానాలెంతవరకు దోహదం చేశాయి?
6. మొదటి పానిపట్ యుద్ధానికి గల కారణాలు, దాని ఫలితాలను సమీక్షించుము.
7. ఢిల్లీ సల్తనత్ నాటి రాష్ట్రపాలనను సంక్షిప్తంగా వర్ణించుము.
8. ఢిల్లీ సల్తనత్ సైనిక వ్యవస్థీకరణను గూర్చి ఒక వ్యాఖ్య రాయుము.

BRAOU

9. ఢిల్లీ సల్తనత్ కాలంలో నెలకొనిన హిందూ-ముస్లిముల సంబంధాలను పరిశీలించుము.

## 25.18 ఉపయుక్త గ్రంథాలు


1. Iswari Prasad : *A Short History of muslim Rule in India.*
2. Iswari Prasad : *History of Medieval India from 647 to 1526 A.D.*
3. Majumdar, R.C. (Ed) : *History and Culture of the Indian people, Vol.VI.*
4. Mehta, J.L. : *Advanced Study in the History of Medieval India, Vol.I.*
5. Panikkar, K.M : *A survey of Indian History*
6. Srivastava, A.L : *Sultanate of Delhi*
7. వారణాసి యశోదాదేవి & బి.ఎస్.ఎల్.హనుమంతరావు : భారతదేశ చరిత్ర-సంస్కృతి, ప్రథమభాగం, తెలుగు అకాడమీ ప్రచురణ.


– కే.వి.ఆర్.కే. రెడ్డి

B R A O U

# భాగం-26 పరిపాలన, ఆర్థిక, సాంఘిక పరిస్థితులు

విషయక్రమం


26.0 లక్ష్యాలు

26.1 పరిచయం

26.2 పరిపాలన-ప్రభుత్వ-స్వరూపం

26.2.1 సుల్తాన్ హోదా, అధికారాలు

26.2.2 మంత్రుల అధికారాలు

26.2.3 రాష్ట్రప్రభుత్వం

26.2.4 స్థానిక ప్రభుత్వం

26.2.5 శిస్తు విధానం

26.2.6 ఇక్తా పద్ధతి

26.2.7 న్యాయ వ్యవస్థ

26.2.8 సైనిక వ్యవస్థ

26.3 ఆర్థికవ్యవస్థ

26.3.1 వ్యవసాయం

26.3.2 పరిశ్రమలు

26.3.3 దేశీయ వ్యాపారం

26.3.4 విదేశీ వ్యాపారం

26.3.5 ప్రజల జీవన విధానం

26.4. సాంఘికపరిస్థితులు

26.4.1 సమాజ విభజన

26.4.2 మహమ్మదీయులలో వర్గాలు

26.4.3 హిందువుల పరిస్థితి

26.4.4 స్త్రీల పరిస్థితి

26.4.5 హిందూ సమాజం పతనం చెందిందా?

26.5 సంగ్రహంగా

26.6 మీ అవగాహనను పరీక్షించుకోండి: జవాబులు

26.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

26.8 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

వ్యవహరించేవాడు. కానీ, దండయాత్రలు జరిగినప్పుడు సైన్యానికి సేనాధిపతిని నియమించేవారు. ఉదాహరణకు అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో, భారతదేశ దండయాత్రలకు, మాలిక్ కాఫర్‌ను సేనాధిపతిగా నియమించడం జరిగింది.

ఢిల్లీ సుల్తానుల ప్రభుత్వ యంత్రాంగంలో లోపాలు వున్నప్పటికీ, ఆ వ్యవస్థ, రాజులకు, ప్రజలకు, చాలా వరకు సంతృప్తిని కలిగించింది. మొగల్ ప్రభుత్వ వ్యవస్థ కంటే తక్కువ సమర్ధత కలిగినదైనప్పటికీ, ఢిల్లీ సుల్తానుల పరిపాలనా వ్యవస్థ ప్రభుత్వ నిర్వహణ సమర్ధవంతంగా జరగడానికి తోడ్పడింది. ఢిల్లీ సుల్తానుల పరిపాలన, ఇంగ్లాండును పరిపాలించిన నార్మన్ రాజుల పరిపాలనవలె, న్యాయ బద్ధంగాను, మానవతా దృక్పథంతోను జరిగిందనీ, స్పెయిన్, నెదర్లాండ్సును పరిపాలించిన రెండవ ఫిలిప్ పరిపాలనకంటే ఎంతో సహనంతో కూడిదని, వూల్సీ హేగ్, వ్యాఖ్యానించాడు.

## I మీ అవగాహన పరీక్షించుకోండి

1) ఢిల్లీ సుల్తాన్ ప్రధాన మంత్రిని ఏమని పిలిచేవారు?

2) రాష్ట్ర ప్రభుత్వ అధిపతి ఎవరు?

3) స్థానిక పరిపాలనలో రెండు ముఖ్య విభాగాలను తెలపండి.

## 26.3. ఆర్థిక వ్యవస్థ

ఢిల్లీ సుల్తానుల కాలంలో భూస్వామ్య వ్యవస్థ వుండింది. భూస్వాములకు, తమ ఆర్థిక ప్రాబల్యం వలన, సమాజంలో గొప్ప హోదా వుండింది. వారి భూసంపదే, వారికి లభించిన ప్రాముఖ్యతకు ముఖ్య కారణం.

ఆర్థిక వ్యవస్థలో గ్రామం ముఖ్యమైన భాగం. ప్రతి గ్రామం చాలా వరకు, స్వయంసమృద్ధిగా వుండింది. గ్రామాల్లో ఎక్కువగా గ్రామాల్లో ఉత్పత్తి వినియోగం కొరకే ఉద్దేశించబడింది. ఉత్పత్తి సాధనాలు, సామగ్రి, చాలా పురాతనమైనవి. అయితే, తక్కువ స్థాయిలో ఉత్పత్తికి, అవి తోడ్పడినాయి. గ్రామాల్లో, అనేక వృత్తులకు సంబంధించిన వృత్తి సంఘాలుండేవి. చాలామంది ప్రజలు, గ్రామాల్లో నివసించేవారు. అయితే, క్రమంగా పట్టణాలు కూడా అభివృద్ధి చెందాయి. కొత్త పట్టణాలేర్పడడం వల్ల, గ్రామాల్లో ఉత్పత్తి ఎక్కువై, అంతరంగిక, స్వదేశీ వ్యాపారం అభివృద్ధి చెందింది.

కొన్ని పట్టణాలు, విదేశాలకు ఎగుమతి చేయడానికి ఉపయోగపడే వస్త్రాల ఉత్పత్తికి ప్రసిద్ధి చెందాయి. గుజరాత్, బెంగాల్‌లోని పట్టణాలు, అనేక రకాల నాణ్యమైన, నూలు, పట్టు వస్త్రాల ఉత్పత్తికి కేంద్రాలు. కాంబే పట్టణంలో తయారైన నూలు వస్త్రాలు నాణ్యతకు, చౌక ధరలకు ప్రసిద్ధి చెందాయి. వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి, తరచుగా అనేక ప్రదేశాల్లో వ్యాపార ప్రదర్శనలు జరిగేవి. 1333 నుండి 1346 వరకూ మన దేశంలో పర్యటించిన ఇబన్ బతూతా, మన దేశంలోని గంగా నదీలోయలో, మాల్వా గుజరాత్, బెంగాల్, దక్కన్, మలబార్ ప్రాంతాల్లో, వ్యాపారానికి ప్రసిద్ధి చెందిన అనేక పట్టణాలున్నట్లు రాశాడు.

ఢిల్లీ సుల్తానులందరిలో, అల్లావుద్దీన్ ఖిల్జీ ఆర్థిక విషయాల్లో చాలా శ్రద్ధ చూపించాడు. ఆర్థిక రంగంలో అతను అనేక సంస్కరణలను అమలు పరచాడు. అతని ఆర్థిక సంస్కరణలన్నింటిలో ముఖ్యమైంది, ధరల అదుపు. నిత్యావసర వస్తువుల ధరలు నిర్ణయించి, వర్తకులు, సరుకులను నిర్ణీత ధరలకే విక్రయించేటట్లు తగిన ఏర్పాటు చేశాడు. సామాన్య సైనికులు, తమకు వచ్చే జీతంతో సుఖంగా జీవించడానికి వీలుగా ధరలను అదుపులో వుంచాడు. వర్తకులు తమ పేర్లను ప్రభుత్వ కార్యాలయంలో నమోదు చేసుకుంటేనే, వ్యాపారం చేయడానికి అనుమతి లభించేది. ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థిక నిబంధనలు అమలు, పరచడానికి 'దివాన్-ఇ-రియాసత్', 'షహనా-ఇ-మండి' అనే ఉన్నతోద్యోగులను నియమించాడు. సరుకులను నిర్ణీత ధరలకంటే



BRAOU

సామాన్యంగా ఉన్నత పదవులను హిందువులకిచ్చే వారు కాదు. చిన్న పదవులకు మాత్రమే హిందువులను అర్హులుగా పరిగణించారు. అల్లావుద్దీన్ ఖిల్జీ, హిందువుల పట్ల పూర్తి మత విద్వేష విధానాన్ని పాటించాడు. కాని ఢిల్లీ సుల్తానులందరూ అటువంటి విధానాన్ని పాటించలేదు. మొత్తంమీద, ఢిల్లీ సుల్తానుల రాజ్యంలో, హిందువులు మహమ్మదీయులతో సమాన స్థాయిని అనుభవించలేదు.

### 26.4.4 స్త్రీల పరిస్థితి

హిందువుల్లో, మహమ్మదీయుల్లో కూడా, స్త్రీ సంతానాన్ని ఏవగించుకునేవారు. పురుష సంతానానికే ప్రాముఖ్యత ఉండేది. దాన్నిబట్టి, ఆ రోజుల్లో స్త్రీలకు సమాజంలో పురుషులతో సమానమైన స్థానం లేదని నిర్ధయించవచ్చు. స్వేచ్ఛ లేకుండా, స్త్రీలు గృహ జీవితాలకు అంకితమైనారు. బురఖా వేసుకునే ఆచారం, మహమ్మదీయ స్త్రీలల్లోనే కాకుండా, హిందూ స్త్రీలల్లో కూడా ప్రారంభమైంది. 'జనానా' అనే ప్రత్యేకమైన గదులల్లో స్త్రీలను వుంచి, వాటి నుండి వారిని బయటికి రానిచ్చేవారు కారు. అమీర్ ఖుస్రూ, తన కుమార్తెను ఎప్పుడూ, రాట్నాన్ని విడవవద్దని, తనని ఎవరూ చూడడానికి వీలు లేకుండా, ముఖం తలుపువైపు కాకుండా గోడవైపు వుంచి కూర్చోమని, సలహా ఇస్తాడు. మహమ్మదీయ స్త్రీలను, తమ నివాస స్థలాలకు దూరంగా వున్న మత గురువుల మసీదులను సందర్శించడానికి అనుమతినిచ్చేవారు. కారు. సతీ సహగమనాన్ని, 'జౌహార్' అనే రాజపుత్ర స్త్రీలు జరిపే ఆత్మార్పణ ఆచారాన్ని, స్త్రీలు ఆ రోజుల్లో ఎక్కువగా పాటించారు. ఇబన్‌బతూతా, తను స్వయంగా చూసిన అనేక సతీ సహగమన సంఘటనలను వర్ణించాడు.

ఢిల్లీ సుల్తానుల కాలంలో, హిందూ సమాజం క్షీణ దశలో వుండిందని, ఈశ్వరీ ప్రసాద్, తదితర చరిత్రకారులు వ్యాఖ్యానించారు. ఇతరులకు దూరంగా వుండడం, గర్వం, కుటిలత్వం, క్షీణదశకు నిదర్శనాలుగా పేర్కొనబడ్డాయి. తమకే అంతా తెలుసు, ఇతరులందరూ 'మ్లేచ్ఛులు' అనే హిందువుల అభిప్రాయం కూడా, వారి క్షీణదశకు ఉదాహరణగా చెప్పబడింది. అయితే, ఇతరులకు దూరంగా వుండడం, సముద్రయనాన్ని నిషేధించడం, ఇతరులను 'మ్లేచ్ఛులుగా' ప్రకటించడం, ఆనాటి హిందూ సమాజంపై విదేశీయులు జరిపిన దాడులకు ప్రతీకార చర్యలు.

రాజకీయ స్వాతంత్ర్యం, అధికారం హరించడం వల్ల, ఆ రోజుల్లో హిందూ సమాజం బలహీనపడింది. కానీ, క్షీణ దశలో లేదు. హిందూ సమాజానికి ఏర్పడిన ప్రమాదాలను ఎదుర్కొనడానికి, కొత్త ఆచారాలను, పద్ధతులను సృష్టించి, హిందూ సమాజం సజీవంగానే వుందని నిరూపించుకుంది.

### II మీ అవగాహన పరీక్షించుకోండి

1) ముఖ్యమయిన వస్త్ర ఉత్పత్తి కేంద్రములేవి?

2) ఎక్కువగా ఉపయోగించిన నాణెములేవి?

3) భారతదేశంలో మహమ్మదీయుల పరిపాలన వల్ల కలిగిన రెండు ముఖ్యమయిన సాంఘిక పరిణామములను తెలుపండి.

________________________________________

________________________________________

________________________________________

________________________________________

### 26.5 సంగ్రహంగా

1) ఢిల్లీ సల్తనత్, మత రాజ్యం. రాజ్యానికి వారసత్వం విషయంలో బలానికే ప్రాధాన్యత వుండింది. సుల్తాన్‌తో సహకరించడానికి, వజీర్, మంత్రులు, అధికారులు వుండేవారు.

2) ఢిల్లీ సల్తనత్ లో ఇక్తా పద్ధతి వుండింది.



BRAOU

3) ఆర్థిక వ్యవస్థ, భూస్వామ్య స్వరూపం కలిగి వుండింది. ఆ కాలంలో దేశం సంపదతో తులతూగుతూ వుండింది. కానీ సంపద మధ్యలోనే బీదరికం కూడా తాండవిస్తూ వుండింది.

4) సమాజంలో హిందూ, మహమ్మదీయ వర్గాలు ఏర్పడ్డాయి.

5) హిందువులు అనేక ఇబ్బందులకు గురి అయినారు.

## 26.6 మీ అవగాన పరీక్షించుకోండి: జవాబులు

I 1) వజీర్ లేక వకీల్

2) రాష్ట్ర ప్రభుత్వ అధిపతి గవర్నర్. అతనిని వలీ లేక ముక్తీ అనేవారు.

3) షిక్ మరియు పరగణ

II 1) బెంగాల్, గుజరాత్, కేరళ ప్రాంతాలు, వస్త్రాల ఉత్పత్తికి ప్రసిద్ధి చెందాయి. గుజరాత్‌లో కాంబే, కేరళలో కాలికట్ దగ్గర వలీయత్ ప్రసిద్ధి చెందిన వస్త్ర ఉత్పత్తి కేంద్రాలు.

2) జితల్ అనే రాగి నాణెము, టంక అనే వెండి నాణెము.

3) సమాజం హిందూ-మహమ్మదీయులుగా విభజింపబడింది. కొంతమంది, సుల్తానులు సంకుచిత మత విధానాన్ని పాటించి, హిందువులకు ఇబ్బందులు కలిగించినారు.

## 26.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయుము

1) ఢిల్లీ సల్తనత్ పరిపాలనా విధాన ముఖ్య లక్షణాలను విశదీకరించుము.

2) ఢిల్లీ సల్తనత్ కాలంలో ఇండియాలో నెలకొనిని ఆర్థిక వ్యవస్థను వర్ణించుము.

3) సల్తనత్ యుగంలో ఉత్తర భారతంలో నెలకొనిన సాంఘిక పరిస్థితులను వివరించుము.

II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1) ఢిల్లీ సల్తనత్ నాటి రాష్ట్ర పాలనను సంక్షిప్తంగా వర్ణించుము.

2) ఢిల్లీ సల్తనత్ సైనిక వ్యవస్థీకరణను గూర్చి వ్యాఖ్య వ్రాయుము.

3) ఢిల్లీ సల్తనత్ కాలంలో నెలకొనిన హిందూ–ముస్లింల సంబంధాలను పరిశీలించుము.

4) ఢిల్లీ సల్తనత్ కాలంనాటి ఆర్థిక విధానాన్ని గూర్చి సంక్షిప్తంగా తెలుపుము.

## 26.8 ఉపయుక్త గ్రంథాలు


1. Day, U.N : *Administrative System of Delhi Sultanate*
2. Iswari Prasad : *A Short History of muslim Rule in India*
3. Iswari Prasad : *History of Medieval India from 647 to 1526 A.D.*
4. Majumdar, R.C (Ed) : *History and Culture of the Indian people, Vol. VI.*


BRAOU

5. Mehta, J.L : *Advanced Study in the History of Medieval India, Vol. I*

6. Panikkar, K.M. : *A survey of India History*

7. Qurishi, I.H : *The Administration of the Sultanate of Delhi*

8. Srivastava, A.L : *Sultante of Delhi*

9. Tarachand : *Influence of Islam on Indian Culture*

10. Tripathi, A.S. : *Some Aspects of Muslim Rule in India*

11. వారణాశి యశోదాదేవి
బి.యస్.హనుమంతరావు : భారతదేశ చరిత్ర-సంస్కృతి, ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ

— కే. సుబ్రమణ్యం.

BRAOU

# భాగం-27: మతోద్యమాలు, వాటి ప్రాముఖ్యత.

విషయక్రమం


27.0 లక్ష్యాలు

27.1 పరిచయం

27.2 భక్తి ఉద్యమం

27.2.1 రామానుజాచార్య

27.2.2 నింబార్కర్

27.2.3 మధ్వాచార్య

27.2.4 రామానందుడు

27.2.5 వల్లభాచార్యుడు

27.2.6 చైతన్యుడు

27.2.7 నామదేవుడు

27.2.8 కబీర్

27.2.9 భక్తి ఉద్యమ ప్రాముఖ్యత

27.3 సూఫీ మతం

27.3.1 భారతదేశంలో సూఫీ మతం

27.4 సిక్కు మత స్థాపన అభివృద్ధి

27.4.1 నానక్ బోధనలు

27.4.2 కల్సా వ్యవస్థ

27.4.3 అంగద్, అమరదాస్

27.4.4 సైనిక శక్తితో సిక్కుమతం

27.5 సంగ్రహంగా

27.6 మీ అవగాహనను పరీక్షించుకోండి: జవాబులు

27.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

27.8 ఉపయుక్త గ్రంథాలు


## 27.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) భక్తి ఉద్యమ ముఖ్య లక్షణాలు, ఆ ఉద్యమ ముఖ్య నాయకులు.

2) సూఫీ మతం.

3) గురునానక్ బోధనలు, సిక్కు మత అభివృద్ధి.



B R A O U

ఖండం— 4

# దక్షిణ భారతం-కాకతీయుల నుండి విజయనగర రాజుల వరకు

ఈ చివరి ఖండంలో 3 భాగాలున్నాయి. ఈ మూడు భాగాలల్లో, కాకతీయ, హొయసాల, విజయనగర రాజుల చరిత్ర, ఆకాలంనాటి పరిస్థితులు, బహ్మనీ రాజ్య చరిత్ర, వివరించారు.

BRAOU

BRAOU

# భాగం-28 కాకతీయులు, హొయశాలులు

విషయక్రమం


28.0 లక్ష్యాలు

28.1 పరిచయం

28.2 కాకతీయులు

28.2.1 పుట్టుక

28.2.2 ప్రారంభ చరిత్ర

28.2.3 రుద్రదేవుడు

28.2.4 గణపతి దేవుడు

28.2.5 రుద్రమదేవి

28.2.6 ప్రతాపరుద్రుడు

28.2.7 పరిపాలన

28.2.8 సాంఘిక ఆర్థిక పరిస్థితులు

28.2.9 మతం

28.2.10 కళ

28.2.11 సాహిత్యం

28.3 హొయశాలులు

28.3.1 పుట్టు పూర్వోత్తరాలు

28.3.2 విష్ణువర్ధనుడు

28.3.3 మొదటి, రెండవ, మూడవ నరసింహ

28.3.4 మూడవ బల్లాలుడు

28.3.5 సాంఘిక పరిస్థితులు

28.3.6 ఆర్థిక వ్యవస్థ

28.3.7 మతం

28.3.8 కళ

28.3.9 సాహిత్యం

28.4 సంగ్రహంగా

28.5 మీ అవగాహనను పరీక్షించుకోండి: జవాబులు

28.6 పరీక్ష నమూనా ప్రశ్నలు

28.7 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

## 28.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వలన ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి

1) కాకతీయుల పుట్టుపూర్వోత్తరాలు, వారి చరిత్ర.

2) వారి పరిపాలన, వారి కాలంలో సాంఘిక, ఆర్థిక పరిస్థితులు

3) హోయసాలుల పుట్టు పూర్వోత్తరాలు, వారి చరిత్ర

4) హోయసాలుల కాలంలో సాంఘిక, ఆర్థిక పరిస్థితులు

## 28.1 పరిచయం

కాకతీయ, హోయసాలుల పరిపాలన గురించి చదివే ముందు, దేవగిరి యాదవులు, లేక సేణులతో బాటు, యీ వంశాలు కళ్యాణినేలిన కడపటి చాళుక్యులకు (978-1189) ఒకప్పుడు సామంతులుగా వున్నారను విషయం తెలుసుకోవటం అవసరం. పూర్వ పాఠంలో, చాళుక్యులకు, చోళులకు మధ్య ఉన్న సంబంధం వివరింపబడింది. రెండవ జయసింహుడు, మొదటి సోమేశ్వరుడు మొదలైన రాజుల కాలంలో పెంపొందింపబడిన రాజ్యం, ఆరవ విక్రమాదిత్యుని కాలంలో (క్రీ.శ. 1076-1126) తారస్థాయినందుకొంది; విక్రమాదిత్యుడు తాను సింహాసనాధిష్ఠుడైన దానికి చిహ్నంగా, చాళుక్య విక్రమశకాన్ని స్థాపించాడు. అతని మరణం వలన, యిదివరలో సామంతులుగనున్నవారు తమ ప్రభువుల రాజ్య భాగాలను ఆక్రమించుకొనడం గాని, లేక భిన్న కాలాలలో ప్రభువుల ఆధిపత్యాన్ని ధిక్కరించి స్వతంత్రులవడంగాని, తటస్థించింది. చాళుక్య సామ్రాజ్యపు ఉత్తర భాగం, యాదవులు తమ రాజ్యానికి కలుపుకొన్నారు; దక్షిణ ప్రాంతం హోయసాలులక్కు, తూర్పు ప్రాంతం కాకతీయుల వశమైనాయి. 1157, 1183సంరా|ల మధ్య చాళుక్య పాలనలో విరామమేర్పడింది; యీ కాలంలో కళచురి వంశజులు పాలించారు. 1183సం|రం నాటికి నాల్గవ సోమేశ్వరుని నాయకత్వంలో చాళుక్యుల పాలన తిరిగి ప్రతిష్ఠితమైనా, అది అట్టే కాలం నిలవలేదు.

కళచురి బిజ్జలుని రాజ్య కాలంలోనే, వీరశైవమత స్థాపకుడైన బసవుడు వర్ధిల్లాడు; వీర శైవం కన్నడ, ఆంధ్ర దేశాలను ప్రభావితం చేసింది.

## 28.2 కాకతీయులు

ఆంధ్రదేశ చరిత్రలో కాకతీయ పాలన అనేక విధాలుగా ప్రాముఖ్యం పొందింది. శాతవాహనుల తర్వాత, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భూభాగమంతయు పరిపాలించిన వారు కాకతీయులే. వీరిరువురి మధ్య కాలంలో, చాలా రాజ వంశాలు ఈ దేశంలో ఏదో కొంత భాగంలో మాత్రమే అధికారం చెలాయించాయి. ఈ రెండు రాజవంశాలు, ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి ఎక్కువ కృషి చేశాయి కూడా.

### 28.2.1 పుట్టుక

కాకతీయ వంశ ప్రారంభం గురించి స్పష్టంగా తెలీదు. వారి కులదేవత కాకతి నుండి వారికాపేరు సంక్రమించిందని కొందరు పండితులు అభిప్రాయపడ్డారు.

### 28.2.2 ప్రారంభ చరిత్ర

క్రీ.శ. 1000 సంవత్సర ప్రాంతాన పాలన సాగించిన మొదటి బేతరాజు, ఈ రాజకుటుంబ స్థాపకుడని చాలా కాలం విశ్వసించారు. కాని, గణపతి దేవుని కాలం నాటి బయ్యారం చెరువు శాసనం, మొదటి బేతరాజు పూర్వం గల తరాలను గురించి ప్రస్తావించింది. ఈ శాసనంలోని వివరాలు చూచిన, మొదటి బేతుని పూర్వీకులు రాష్ట్రకూటుల (క్రీ.శ. 753-973) సైన్యంలో అధికారులుగ నుండి, రాష్ట్రకూటులకు, వేంగి తూర్పు చాళుక్యులకు జరిగిన సంఘర్షణలలో పాత్ర వహించారు. రాష్ట్ర కూటుల పతనానంతరం, కళ్యాణికి చెందిన పశ్చిమ చాళుక్యులు దక్కన్‌లో అధికారం చేపట్టారు. పిమ్మట, పశ్చిమ చాళుక్యులకు, చోళులకు జరిగిన యుద్ధాలలో,

కాకతీయులు చాళుక్యులకు సహాయపడ్డారు. ఆరవ విక్రమాదిత్యుడు (క్రీ.శ. 1076-1126) కొంకణ్‌పై విజయం సాధించుటలో, బేతుని కుమారుడైన మొదటి ప్రోలుడు అతనికి సహాయపడ్డాడు. అంతియెగాక, పొరుగు రాజులపై ప్రోలుడు దండెత్తి, వారిపై విజయం సాధించాడు. తన సేనలతో సార్వభౌముని మెప్పించి, ఆయన వద్ద నుండి అనుమకొండ 'విషయా'న్ని కాన్కగ బడసినాడు. అతని తర్వాత రెండవ బేతుడు, అతని అనంతరం రెండవ ప్రోలుడు, సింహాసనాధిష్ఠులైరి. రెండవ ప్రోలుడు తన సార్వభౌముని ధిక్కరించిన సామంతులను రాజభక్తి పరులుగ చేయుటయే గాక, ఇరుగుపొరుగు అధినేతలను ఓడించి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా ప్రాంతంపై తన ఆధిపత్యాన్ని స్థాపించుకొన్నాడు. ప్రోలుని కుమారుడు రుద్రదేవుడు తన స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొన్నాడు.

### 28.2.3 రుద్రదేవుడు

తన రాజ్యానికి చేరియుండు ప్రాంతాలను పాలించు నాయకులనేక మందిని ఓడించి, రుద్రదేవుడు (1150-95) తెలంగాణంలో తన ఆధిపత్యాన్ని సుస్థిర పరచుకొన్నాడు. తాను సింహాసనమధిష్ఠించిన పిమ్మట పది సంవత్సరాలలో ఆంధ్రసముద్ర తీర ప్రాంతంపై దాడి వెడలి, దానిలో కొంత భాగాన్ని ఆక్రమించి, దానిని తన అధీనంలో షుమారు పది సంవత్సరాలు ఉంచుకొనగలిగాడు. తన అంత్యదశలో, నలగామరాజు సహాయార్థం, తన సేనను ప్రసిద్ధికెక్కిన పలనాడు యుద్ధంలో పాల్గొనుటకు పంపినాడు. కాని, పలనాటి యుద్ధ ఫలితమేమో స్పష్టంగా తెలియరాదు. సముద్రతీర ప్రాంతంలో వెలనాటి వంశజులు శక్తివంతులు కాబట్టి, రుద్రదేవుడు దానిని పూర్తిగ ఆక్రమించలేకపోయాడు. అతని పాలన చిట్టచివరి కాలంలో, యాదవులు లేక సేణులు రుద్రదేవుని ప్రతిఘటించారు. అప్పుడు సంభవించిన యుద్ధంలో రుద్రదేవుడు ప్రాణాలు కోల్పోయాడు. రుద్రదేవుని అనంతరం, అతని తమ్ముడు మహాదేవుడు (క్రీ.శ. 1196-99) రాజ్యానికి వచ్చాడు గాని, అతి స్వల్ప కాలం మాత్రమే పరిపాలన చేశాడు. యాదవులను ప్రతిఘటించి, ఒక యుద్ధంలో అతడు కూడా అసువుల బాసినాడు. అతని కుమారుడగు గణపతి దేవుడు బందీగా పట్టుబడ్డాడు. కాని, తర్వాత అతనిని విడుదల చేశారు.

### 28.2.4 గణపతి దేవుడు

గణపతి దేవుని (క్రీ.శ. 1199-1261) రాజ్యపాలన ప్రారంభమందు, అంత్యమందు, విషమ పరిస్థితులు చెలరేగినను, అతని ఏలుబడి అంతయు కాకతీయ చరిత్రలో శోభాయమానమైన ప్రసిద్ధ ఘట్టంగ పేర్కొనవచ్చును. సింహాసనమధిష్ఠించిన కొలది సంవత్సరాలలోనే, గణపతి తన స్థానాన్ని పునఃప్రతిష్ఠించుకొని, బెజవాడను, తర్వాత కృష్ణా నదీ సాగర సంగమ ప్రదేశమగు దివిసీమను, జయించినాడు. దివి సీమాధిపతితో వివాహ సంబంధము చుట్టరికాన్ని కుదుర్చుకొన్నాడు. దీని తర్వాత కొద్ది కాలానికే, వెలనాటి నాయకుల అధికారం తగ్గు ముఖం పట్టింది. అందువలన, క్రీ.శ. 1212 నాటికి గణపతి, కళింగ రాజ్యంపై తన సేనను పంపగలిగాడు. నెల్లూరు సింహాసనమెవరు అధిష్ఠించవలెనను సమస్య విషయాన వచ్చిన సంఘర్షణలో జోక్యం కలుగజేసికొని, నెల్లూరు రాజ్యంలో ప్రవేశించి. చోడ తిక్కనను సింహాసనంపై నుంచాడు. తర్వాత చాలా కాలానికి క్రీ.శ. 1248లో, చోడ తిక్కన మరణానంతరం మరల యిట్టి వివాదం తలెత్తినపుడు, గణపతి, తిక్కన కుమారుడగు రెండవ మనుమసిద్ధికి అండగా నిలిచాడు. పశ్చిమాంధ్ర దేశం, కాకతీయుల సఖ్యులైన నెల్లూరు చోళుల ఆధిపత్యంలోనికి వచ్చింది. ఇన్ని విజయాలు గణపతి సాధించినను, తన పరిపాలనానంత్య దశలో, పాండ్యుల చేతిలో అపజయం పొందవలసి వచ్చింది. కాకతీయ సేనలు ముత్తుకూరు వద్ద జరిగిన యుద్ధంలో పాండ్యులచే పరాజితమైనాయి.

### 28.2.5 రుద్రమదేవి

తన అనంతరం రాజ్యపాలన చేయుటకు, గణపతి తన కుమార్తె రుద్రమదేవిని (క్రీ.శ. 1261-89)లో నియమించాడు. దేశ పరిపాలనా విధానంలోను, సైనిక వ్యవహారాలలోను, అతడామెను సుశిక్షితురాలను చేశాడు. రుద్రమదేవి పాండ్యుల నెల్లూరు ప్రాంతాన్ని ఆక్రమించుకొని, కొంత కాలం అధికారం చెలాయించింది. కాని, ఈ ప్రాంతంపై ఆధిపత్యం తరచు మార్పులకు లోనగుచుండింది. యాదవులతో ఘర్షణ పడి, వారిపై ఆమె విజయం సాధించింది. అయితే, పశ్చిమ ఆంధ్ర దేశంలోని కాయస్థ అంబదేవుని తిరుగుబాటు, రుద్రమదేవి మృతికి కారణమైంది. క్రీ.శ. 1289లో జరిగిన యుద్ధంలో ఆమె, ఆమె సేనాధిపతులు శ్రీపతి గణపతి, మల్లికార్జునుడు మృతి చెందారు. రుద్రమ అనంతరం, ఆమె కుమార్తె కుమారుడును (దౌహిత్రుడును), తనకు దత్తపుత్రుడును అగు ప్రతాపరుద్రుడు, క్రీ.శ. (1289-1323) సింహాసనమధిష్ఠించాడు.



BRAOU

### 28.2.6 ప్రతాపరుద్రుడు

రాజ్యపాలన చేపట్టిన వెంటనే ప్రతాపరుద్రుడు తీసికొనిన చర్య, అంబదేవునిపై యుద్ధం గావించుట. అంబదేవుని ఓడించి, అధికారాన్ని పరిమితపరచాడు. దీని వెంటనే, యాదవ రాజ్యంపై విజయయాత్ర గావించాడు. కాని, ఈ గెలుపుల ప్రభావం చాల కాలం, నిలువలేదు. దక్కన్‌పై ఖిల్జీ, తుగ్లక్ దండయాత్రల వలనే, కాకతీయ రాజ్యం అంతమొందింది. దక్కన్‌పై జరిగిన దండయాత్ర పరంపరలో, క్రీ.శ. 1294-95 సంవత్సరాన అల్లాయుద్దీన్ ఖిల్జీ చేసిన దాడి మొట్టమొదటిది. అప్పుడు దేవగిరి ముట్టడి జరిగింది. అల్లాయుద్దీన్ పాలనా కాలంలోనే, క్రీ.శ. 1302-03లోను, క్రీ.శ. 1309-10లోను, వరంగల్‌పై దాడులు జరిగాయి. రెండవ దండయాత్రకు మాలిక్ కాఫర్ నాయకుడు. ఇంచుమించుగ, క్రీ.శ. 1318వ సంవత్సరాన దేవగిరి ప్రాంతాన్ని ఖిల్జీలు తమ రాజ్యానికి కలుపుకొన్నారు. ఖిల్జీల అనంతరం రాజ్యానికి వచ్చిన తుగ్లక్‌లు, వరంగల్ పై దాడులు సాగిస్తూనే ఉండినారు. క్రీ.శ. 1321లో ఘియాజుద్దీన్ తుగ్లక్ కాకతీయ రాజ్యాన్నాక్రమించటానికి, తన కుమారుడగు జూనాను పంపాడు. జూనా విజయాన్ని చేజిక్కించుకొన్నాడు. కాని, తన తండ్రి మరణించెనను పుకారు అతని చెవులబడుటచే, తన పని పూర్తి చేసికొనకుండగనే, అతడు వెడలిపోయాడు. ఒక సంవత్సరం గతించిన తర్వాత, అతడు మరల వచ్చి కాకతీయ రాజ్యాన్నాక్రమించి, ప్రతాపరుద్రుని బందీగా గొనిపోయాడు. కాని, ఢిల్లీకి పోవు మార్గమధ్యాన, అఖరి కాకతీయ ప్రభువు ఆత్మహత్య చేసికొన్నాడు.

### 28.2.7 పరిపాలన

వేదాలు, శాస్త్రాలు, రాజనీతి, రాజుకు క్షుణ్ణంగా తెలిసియుండవలెనని రాజనీతిని తెలుపు గ్రంథాలలో చెప్పబడింది. సమర్థులైన ఉద్యోగుల సహాయంతో అతడు న్యాయంగా పరిపాలన సాగించునని ప్రజలు ఆపేక్షిస్తారు. ఉన్నతోద్యోగాలు సాధారణంగా బ్రాహ్మణులతో నింపబడినను, మిగిలిన కులాల వారిని కూడా నియమించుట పరిపాటియగుటవలన, నియామకాలకు యోగ్యతయే సూత్రంగానున్నట్లు తెలుస్తూంది. రాజుకు సలహా సంప్రదింపులందించు మంత్రులను 'అమాత్యులని', 'ప్రెగ్గడ'లని, 'ప్రధాను'లని పిలిచెడివారు. ఈ పేర్లన్నియు, పర్యాయపదాలో లేక వీని మధ్య ఏమైన తారతమ్యాలున్నవో, స్పష్టంగా తెలియటం లేదు. రాచనగరుకి సంబంధించిన 72 శాఖల సిబ్బంది పనిని తనిఖీ చేయు అధికారిని 'బాహత్తరనియోగాధిపతి' అని పిలచెడివారు. కాల్బలం, గుఱ్ఱపురౌతు దళం, గజదళాలకు సంబంధించిన అధికారులనెందరినో, కాకతీయ శాసనాలు ఉల్లేఖించుచున్నాయి. ఉదాహరణకు, 'దండనాయకులు', 'అశ్వసాహిణులు', 'గజసాహిణులు' మున్నగువారు. రాజులకనేక మంది 'లెంకలు' లేక అంగరక్షకులు ఉండేవారు.

రాజ్యాన్ని 'నాడులు', 'స్థలాలు', 'గ్రామాలు'గా విభజించెడివారు. గ్రామం స్వయంపోషకంగా నుండి, తన వ్యవహారాలను తానే చక్కబెట్టుకొనేది. 'ఆయగారు'లనబడే వారు, గ్రామ పాలన సాగించేవారు. తమ సేవలకు ప్రతిఫలంగా, ఉద్యోగులకు గ్రామ పంట భూములలో వాటాలుండేవి. రాజులు స్వయంగా పరిపాలన చేయు పద్ధతి అటుండగ, తమ తాబేదారులు లేక సామంతులు పాలన చేసే విధానం కూడ అమలులో ఉంది. వీరు రాజులకు కప్పం కట్టూ, యుద్ధ సమయాలలో అతనికి సహాయమొనర్చుచుండేవారు. విజయనగర సామ్రాజ్యంలో విస్తృతంగా అమలులో ఉన్న 'నాయంకర' పద్ధతి ఈ కాలంలోనే ప్రారంభింపబడింది.

### 28.2.8 సాంఘిక, ఆర్థిక పరిస్థితులు

ఈ కాలంలో, సమాజంలో చాతుర్వర్ణ వ్యవస్థ కొనసాగుచునే యుండింది. కాని, వివిధ కులాలపై శాస్త్రాలు విధించిన వృత్తులను వారంత ఖచ్చితంగా పాటించెడివారు కారు. ఈ కాలంనాటికి శూద్రులు రాజ్యపాలకులుగ వ్యవహరించినారు. క్రీ.శ. పన్నెండు, పదమూడు శతాబ్దులలో, ఆంధ్రలో వీరశైవం విస్తృతంగా వెలసినపుడు, సమాజంలో ఆధిక్యత వివాదాస్పద విషయమైంది. కాని, విద్యా వ్యాప్తి కొరకు రాజులనేక బ్రాహ్మణులకు అగ్రహారాలొసంగుచునే యుండిరి. ఈ కాలంల వైశ్యులు ప్రాముఖ్యత వహించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ వీరి ముఖ్య స్థావరం. వీరు దివాణానికి కావలసిన వస్తువులను సరఫరా చేస్తుండేవారు. వారిలో కొందరు అంగడిదారులు కాగా, మిగిలిన వారు తమ సరుకులను అనేక చోట్లకు పట్టుకొని పోయి అమ్ముకొనేవారు. ఇట్టి బిడారి బృందాలు పర్వతారణ్య భూభాగాల మీదుగా ప్రయాణం చేసి, గమ్యస్థానాలు చేరేవారు. బిడారుల రక్షణ కొరకు వారు, తమ స్వంత సైనిక సిబ్బందిని ఏర్పాటు చేసికొనే వారు. వైశ్యులతో పాటు, శూద్ర కులజులైన 'తెలికీలు', 'బలంజులు' కూడ వర్తక వ్యాపారాలు చేసేవారు. వృత్తుల ప్రయోజనాలను రక్షించు నిమిత్తం, ప్రతి వృత్తికి ఒక 'శ్రేణి' ఉండేది. ఈ సంఘాలు కలిసికట్టుగ, చురుకుగ పని చేసెడివని

సూచించుటకు 'తెలికులు-1000', 'బలంజ (లేక పెక్కం(డు)-500' అనువదాలు చాలు. ఈ సంఖ్యలు, అయా కూటాలలో ఎన్ని కుటుంబాలు చేరెనో తెలియజేస్తాయి. ఈ కూటాలకు గల విశిష్టతను, వారు సాంఘికంగా పొందిన హక్కులు సూచించుచున్నాయి. ధాన్యాలు, పప్పుగింజలు, కాయగూరలు, నువ్వులు, సుగంధ ద్రవ్యాలు, పోక చెక్కలు, మున్నగు తిండి సరకులకు స్థానికమైన వర్తక సదుపాయాలుండేవి. రత్నాలు, సీసం, రాగి, వస్త్రాలు-వీనిలో కూడ వాణిజ్య వ్యాపారాలు సాగేవి. వరంగల్లు, నెల్లూరు, అనేక పాలక వంశాల రాజధానీ నగరాలు, యాత్రా స్థలాలు, ఈ వాణిజ్య వ్యాపారాలకు, స్థావరాలుగా ఉండేవి.

సముద్రం మీద నౌకల ద్వారా పై దేశాలతో వాణిజ్యం సలుపుట, కాకతీయుల కాలంలో గమనింపదగ్గ విషయం. మోటుపల్లిలో విదేశీయ వర్తకులకు రక్షణ కలుగజేయు రాజశాసనాన్ని, గణపతి దేవుడు జారీ చేసాడు. దానిలో, ఆ రేవులో వసూలు చేయవలసిన సుంకాలను నిర్ణయించుట జరిగింది. అంతకు పూర్వమిట్టి నియామకం లేకపోవుటచే, వర్తకుల నుండి స్థానిక నాయకులు చాలా ధనాన్ని గుంజుకొనేవారు. ఎగుమతి దిగుమతి సరకులపై సుంకాలు నిర్ణయించడం, ఈ దౌర్జన్యానికి స్వస్తి చెప్పింది.

కాకతీయులు వ్యవసాయాన్ని ప్రోత్సహించారు. అరణ్య భూములను కూడ సాగులోకి తెచ్చారు. అఖరి రాజైన ప్రతాపరుద్రుని కాలంలో, కర్నూలు జిల్లాలోని అటవీ ప్రాంతాన్ని శుభ్రపరచి, వాసయోగ్యంగా చేసి, ప్రజలు సదుపాయమొనరించినట్లు చెప్పుతారు. ఈ ప్రాంతాన్ని జనులతో నింపు ఉద్దేశ్యంతో, ముందుగా ఇక్కడకు వచ్చి స్థిర వాసమేర్పరచుకొన్న వారికి కొన్ని రాయితీలు కూడ ఇచ్చారు.

వ్యక్తుల అధీనంలోనున్న భూములు వారివే. మిగిలిన భూములన్ని ప్రభుత్వానికి చెందినవి. దేవాలయాలకు గాని, బ్రాహ్మణులకు గాని, భూములు దానం చేసినపుడు, వానికి పన్నులనుండి మినహాయింపు ఇచ్చేవారు. భూమిపై ఒక వ్యక్తికి సంపూర్ణ యాజమాన్యం కలదనిన, తనికి 'నిధి', 'నిక్షేప', 'అక్షిణ', 'అగామి', 'సిద్ధ', 'సాధ్య', 'జల',, 'పాషాణ', హక్కులన్నియు కలవని అర్థం.

త్రాగుటకు పొలాలకు కావలసిన నీటి సదుపాయం నిమిత్తం, కాకతీయులు వారి సామంతులు, దేశ వివిధ ప్రాంతాలలో చెరువులు త్రవ్వి, జలాశయాలు నిర్మించారు. పుణ్య సముపార్జనకు చేయు కార్యాలలో, చెరువు నిర్మాణమొగటిగ పరిగణించారు. దానివలన ఎందరో శ్రీమంతులు ఈ పనికి పూనుకొన్నారు. 'పాఖాల్', 'బయ్యారం', 'చెంద సముద్రం', 'నామ సముద్రం', మున్నగు జలాశయాలను నిర్మించడం, నదుల ప్రవాహ మార్గాల నుండి నీటిని మళ్ళించుటకు కాలువలు త్రవ్వుట చూచిన, కాకతీయులకు, వారి సామంతులగు మల్యాల, రేచెర్ల వంశాల వారికి, ప్రజల ఆర్థిక శ్రేయస్సుపై ఎట్టి అభిమానం కలదో తెలుస్తూంది.

### 28.2.9 మతం

కాకతీయుల కాలంలో జైన మతం, శైవం, వైష్ణవం, వీరశైవం వర్థిల్లాయి. ఈ రాజ వంశంలోని తొలి ప్రభువులు జైన భక్తులు. రుద్రదేవుని నుండి, శైవం ప్రాముఖ్యం పొందింది. ప్రభువుల పేర్లు- రుద్రదేవుడు, మహాదేవుడు, ప్రతాపరుద్రుడు-శైవ ప్రాముఖ్యాన్ని సూచిస్తున్నాయి. వైష్ణవమతం అనుసరించిన వారున్నా, శైవ మతమే ప్రధాన స్థానమాక్రమించుకొందని నాటి శాసనాలు సూచిస్తున్నాయి. దేవాలయాలలో అధిక సంఖ్య శివాలయాలే. రుద్రేశ్వర, గణపేశ్వర, కామేశ్వర, కోటేశ్వర మున్నగు దేవాలయాలు ఉండినాయి. ఒక వ్యక్తి యొక్క చనిపోయిన పూర్వీకులు పుణ్యం కొరకుగాని, సజీవులైన వారి పుణ్యం కొరకు గాని, ఆలయాలలో వారి, వారి పేర్లను లింగాలు ప్రతిష్ఠించెడి వారని, దీనివలన గ్రహింపవచ్చును. తటాక నిర్మాణంవలెనే, ఆలయ నిర్మాణం కూడ పుణ్యప్రదమైన కార్యమని తలంచుట, ఈ కాలంలోనే ప్రారంభమైంది. వ్యక్తులనేకులు భక్తిపూర్వకంగా, దేవునికి దివ్వెలు, దీపాలు, సమర్పించినట్లు, నాటి శాసనాలలో ఉల్లేఖింపబడింది.

గోళకి మఠం, శైవ మఠం. ఆ మఠాధిపతి, విశ్వేశ్వర శంభువు. కాకతీయ పాలకులకు గణపతికి, రుద్రమదేవికి, శివదీక్షనిచ్చి, శివోపాసనలో ప్రవేశం కల్పించాడు. ఇంతకు ముందు శైవమతం, చేది దేశంలో ప్రజానురక్తినందిన తర్వాత, ఆంధ్ర దేశానికి వ్యాప్తి చెందింది. మందరం అనే గ్రామం వద్ద శివ దేవాలయం, సన్యాసుల ఆశ్రమం (మఠం), సత్రం, నిర్మించిన విశ్వేశ్వర శంభువుకు కొన్ని గ్రామాలను దానం చేసినట్లు, క్రీ.శ. 1261వ సంవత్సరంలో, రుద్రమదేవిచే జారీ చేయబడిన మల్కాపురం శాసనం చాటుతూంది. రోగులకు చికిత్సశాల, గర్భిణీ స్త్రీలకు పురుడు పోసుకొనుటకు మందిరం స్థాపింపబడినవని ఆ శాసనం తెలియజేస్తూంది. ఇది చాలా ఆసక్తికరమైన విషయం కదా. శైవ మఠాలు కేవలం తమ మత శాఖకు సంబంధించిన విద్య గరపుటతోనే సరిపెట్టుకొనక, విశాల హృదయంతో ప్రజోపయుక్తమగు కార్యాలకు పూనుకొనెనని తెలుస్తుంది.



BRAOU

పై చెప్పబడిన రాజుల, ప్రజల మతాభిప్రాయాలతో బాటు, వ్రతాలు చేయడం, ప్రజాదరణ పొందింది. కాకతీయ శాసనాలు లక్ష్మీనారాయణ వ్రతం, జలశయన వ్రతం మొదలైన వాటిని పేర్కొంటాయి. హేమాద్రి తను రాసిన 'చతుర్వర్గ చింతామణి'లో 'వ్రతఖండ'మను ప్రకరణాన్ని పొందుపరచాడు. మిగతా ప్రకరణాలలో దానాలు, తీర్థాలు, మోక్షం, మొదలైన వాటి గురించి ప్రస్తావన ఉంది. హేమాద్రి యాదవ మహాదేవునికి (1260-1271) మంత్రి. అతని పేరు మీద 'హేమాద్‌పంతీ' అను వాస్తు కళారీతినొకదానిని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది.

కాకతీయ పాలనా కాలంలో, క్రీ.శ. పన్నెండవ శతాబ్ది ఉత్తరార్థాన, బసవుని నాయకత్వంలో కర్ణాటకలోను, మల్లికార్జున పండితారాధ్యుల నాయకత్వంలో ఆంధ్రలోను, వీరశైవమతం ఉద్భవించింది. ముక్తిని పొందుటకు శివభక్తి యొక్కటే మార్గమని, వీరశైవం నొక్కి వక్కాణించుచున్నది. బసవుని పండితారాధ్యుని బోధనలు పాల్కురికి సోమనాథుని రచనల్లో వర్ణింపబడ్డాయి. శివకేశవులలో ఎవరు శ్రేష్ఠులను వాదాలతో ఉద్భవించిన మానసిక వ్యవహారిక కల్లోలాలను నివారించుటకు తిక్కన, ఇరువురూ సములే అనెడి హరినాథతత్త్వ ప్రాశస్త్యమును ఉద్బోధించాడు.

## 28.2.10 కళ

కాకతీయ దేవాలయాలు అనుమకొండ, పాలంపేట, పిల్లలమర్రి గ్రామాలలో నిర్మితాలయ్యాయి. హోయసల దేవాలయాల వలెనే, కాకతీయ దేవాలయాల మట్టం ఉన్నతంగా నుండింది. దానిపై నిట్టనిలువుగ లేచి, చివరకు కూచియైన ఆకృతి దాల్చిన గోపురాలు కట్టబడ్డాయి. కాకతీయ వాస్తు కళను, శిల్పానికి పాలంపేటలోని ఆలయం మంచి మచ్చుతునక. ఇంటి ముంజూరులకు పెట్టు వంకరైన ఆధారాలపై చెక్కబడిన ఆకృతుల శోభకు నృత్యం, నాట్యం చేయు వారిని చిత్రించు స్వరూపాల సౌందర్యానికి కాకతీయ వాస్తు శిల్పకళలు పేరు పొందాయి. నాట్యకత్తెల రూపాలలో నాజూకుతనం లోపించినను, శిల్పివారి సుకుమార శరీరాలను, వారి హస్త భంగిమలను, నైపుణ్యంతో ప్రదర్శించాడు.

## 28.2.11 సాహిత్యం

రాజులు, వారి సామంతులు తెలుగు సాహిత్యాన్ని పోషించారు. సంస్కృత మహాభారతాన్ని తెలుగుననువదించుటలో తిక్కన, నన్నయ ప్రారంభించిన పనిని కొనసాగించాడు. ఈ కృషిలో తిక్కన వహించిన భారం చాల ఎక్కువ; 18 పర్వాలలో, 15 పర్వాలను ఆయనే తెనిగించాడు. ఆయన నెల్లూరు రాజగు రెండవ మనుమసిద్ధి ఆస్థానంలో నుండి, రాజునకు తన 'నిర్వచనోత్తర రామాయణాన్ని' కృతి ఇచ్చాడు. 'భాస్కర రామాయణం', 'రంగనాథ రామాయణం' కూడా, ఈ కాలంలో రాయబడిన రచనలే.

వీర రస ప్రధానాలగు ఈ మహా కావ్యాలే గాక, అనేక యితర గ్రంథాలు కూడ, ఈ కాలంలో రాయబడ్డాయి. తిక్కన శిష్యుడైన మారన 'మార్కండేయ పురాణా'న్ని రాశాడు 'దశకుమార చరిత్రం', 'విజ్ఞానేశ్వరీయం', 'ఆంధ్ర భాషాభూషణం'ను కేతన రచించాడు. 'యాజ్ఞవల్క్యస్మృతి'పై సంస్కృత వ్యాఖ్యానమైన విజ్ఞానేశ్వరుని 'మితాక్షర'కు అనువాదం, కేతన రాసిన 'విజ్ఞానేశ్వరీయం'. విజ్ఞానేశ్వరుడు కళ్యాణ రాజగు ఆరవ విక్రమాదిత్యుని కొలువులో యుండినాడు. విజ్ఞానేశ్వరుని యీ గ్రంథం, భారతదేశంలోని చాలా ప్రాంతాలలో న్యాయశాస్త్ర విషయంలో ప్రమాణంగా స్వీకరించబడింది.

సంస్కృతంలో అనేక గ్రంథాలు వెలువడ్డాయి. వానిలో చాల ప్రశస్తిగన్నవి, విద్యానాథుని 'ప్రతాపరుద్ర యశోభూషణం', జాయపనాయకుని 'నృత్తరత్నావళి',యను గ్రంథాలు. విద్యానాథుడు ప్రతాపరుద్రుని ఆస్థానకవి. అతని గ్రంథం, సాహిత్యాలంకారాల గురించినది. జాయపనాయుకుడ గణపతిదేవుని బావమరది; ఆయన కొలువులో మంత్రిగ, సేనాధిపతిగ సేవ చేసినవాడు. జాయపనాయకుని గ్రంథం నృత్య విషయాలపై ప్రమాణ గ్రంథంగ పరిగణిస్తారు.

పండితారాధ్యుని 'శివతత్వసారం', పాల్కురికి సోమనాథుని 'బసవ పురాణం', 'పండితారాధ్య చరితం', ఈ కాలంనాటి మత గ్రంథాలలో అత్యంత ప్రాధాన్యం బడసినాయి. శివభక్తులకుపయుక్తాలైన 'నమస్కారగద్య', 'వృషాధిపశతకం', సోమనాథుని రచనలే. వృత్తరీతులకు బదులు ద్విపద ఛందస్సునే సోమనాథుడవలంబించుట, సాహిత్యాన్ని ప్రజా 'సామాన్యానికి అవగతమగునట్లు చేయడానికే.

## 26.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) ఢిల్లీ సుల్తానుల పరిపాలన

2) ఢిల్లీ సుల్తానుల కాలంలో సాంఘిక, ఆర్థిక, పరిస్థితులు.

## 26.1 లక్ష్యాలు

క్రీ.శ. 11వ శతాబ్దంలో ప్రారంభమయి 16వ శతాబ్దంలో అంతమొందిన ఢిల్లీ సుల్తానుల కాలం, భారతదేశ చరిత్రలో ముఖ్యమయిన యుగం. ఆ కాలంలో ముఖ్యమయిన పరిపాలన, ఆర్థిక, సాంఘిక మార్పులు జరిగినవి. ఈ పాఠంలో ఢిల్లీ సుల్తానుల పరిపాలన లక్షణాలు, ఆ కాలంనాటి ఆర్థిక, సాంఘిక పరిస్థితులు వివరించబడినాయి.

## 26.2 పరిపాలన – ప్రభుత్వ, స్వరూపం

ఢిల్లీ సుల్తానుల రాజ్యం మతపరమైన రాజ్యం. సుల్తానులు మహమ్మదీయ మత ధర్మమైన 'షరియత్'ను పాటించేవారు. మతాధికారులైన 'ఉలేమాల' ప్రభావం సుల్తానులపై ఎక్కువగా వుండేది. మహమ్మదీయులందరికీ అధిపతి అయిన 'ఖలీఫా'కు లోబడి, అతని అనుమతితో ఢిల్లీ సుల్తానులు పరిపాలించారు. అల్లావుద్దీన్ ఖిల్జీ, ముబారక్‌షాఖిల్జీ తప్ప, ఇతర ఢిల్లీ సుల్తానులందరూ తాము 'ఖలీఫా' సామంతులమని ప్రకటించుకున్నారు. ఢిల్లీ సుల్తానుల ప్రభుత్వం విదేశీ ప్రభుత్వమయినప్పటికీ, వారి ప్రభుత్వ యంత్రాంగంలో రాజపుత్రుల లక్షణాలు కొన్ని వున్నాయి. ఆఫ్ఘన్, తురుష్క ప్రభుత్వ లక్షణాలు కూడా ఢిల్లీ సుల్తానుల ప్రభుత్వంలో వున్నాయి.

### 26.2.1 సుల్తాన్ హోదా, అధికారాలు

విదేశీ ప్రభుత్వమైనప్పటికీ, భారతీయ భూభాగంలో వ్యవహరించడం వల్ల, సుల్తానుల ప్రభుత్వంలో, భారతీయుల ఆచార సంప్రదాయాలను కూడా పాటించారు. "భారత భూభాగంపై నెలకొన్న తురుష్క-పర్షియన్ వ్యవస్థ" అని ఢిల్లీ సుల్తానుల ప్రభుత్వ యంత్రాంగాన్ని కొంత మంది చరిత్రకారులు వర్ణించారు. రాజ్యానికి, ప్రభుత్వానికి అధిపతి అయిన సుల్తాన్ సర్వాధికారి. అతను చెప్పింది న్యాయం, చట్టం. అతనికి కార్య నిర్వాహక, శాసన, న్యాయ, పరిపాలనాధికారాలు వుండేవి. మొత్తం సైన్యానికంతటికీ అధిపతి కూడా అతనే. అయితే సుల్తానుల వ్యక్తిగత శక్తి, సామర్థ్యాల మీద వారి అధికారాలు ఆధారపడి వుండేవి. బలహీనులైన రాజులు నిరంకుశంగా పరిపాలించడానికి వీలు కాదు. కానీ, బాల్బన్, అల్లావుద్దీన్ ఖిల్జీ లాంటి బలవంతులైన రాజులు, నిరంకుశంగా వ్యవహరించారు.

రాజు మరణించిన తర్వాత, అతని జ్యేష్ఠ కుమారుడు అతనికి వారసుడని నిర్ణయించే సాంప్రదాయం కానీ, చట్టం కానీ, ఆ రోజుల్లో లేవు. ఎవరికి ఎక్కువ శక్తి వుంటే, వారికే రాజ్యం లభించేది. ధర్మం, న్యాయం కంటే, బలానికి, శక్తికే ఎక్కువ ప్రాధాన్యత వుండేది. చాలాసార్లు సుల్తాను చనిపోయిన వెంటనే, రాజ్యం కొరకు, సుల్తాను కుటుంబంలోని వారు తమలో తాము యుద్ధాలు కూడా చేశారు.

ఢిల్లీ సుల్తాన్, రాజ్యానికి సంబంధించిన వ్యవహారాలన్నింటినీ, రాజదర్బారులో విచారించేవాడు. ఢిల్లీ సుల్తానుల దర్బారు, పర్షియా రాజుల దర్బారును పోలి వుండింది. దర్బారు నిర్వహణకు సుల్తానులు చాలా ఖర్చు పెట్టేవాళ్ళు. రాజ్య వ్యవహారాలన్నింటిని, సుల్తాను, 'మజ్లిస్-ఆమ్' లేక 'మజ్లిస్-ఇ-ఖల్‌వత్' అనే సమితిలో చర్చించేవాడు. ఆ సమితిలో మంత్రులు, ఉన్నత అధికారులు సభ్యులుగా వుండేవారు. అయితే, ఆ సమితి నిర్ణయాలను సుల్తాను తప్పనిసరిగా ఆచరించాలనే నియమం లేదు. సమితికి రాజ్యాంగ ప్రతిపత్తిలేదు.

BRAOU

### 26.2.2 మంత్రుల అధికారాలు

విధి నిర్వహణలో సుల్తానుకు సహాయపడటానికి మంత్రులు, చాలామంది అధికారులు వుండేవారు. మంత్రుల సంఖ్య మారుతూ వుండేది. సుల్తానుకు సహాయ పడే మంత్రులలో ముఖ్యమైనవాడు 'వజీరు'. అతనిని 'వకీలు' అని కూడా పిలిచేవాళ్ళు. వజీరు, సుల్తానుకు ప్రధానమంత్రి వంటివాడు. అతను పరిపాలనా యంత్రాంగానికంతటికీ అధిపతిగా ఉండడమే కాకుండా, ఆర్థిక మంత్రిగా కూడా వ్యవహరించేవాడు. సుల్తాను అనుమతితో, ముఖ్యమైన అధికారులను నియమించడమే కాకుండా, ఉద్యోగ సిబ్బందిపై అజమాయిషీచేసే అధికారం కూడా అతనికి వుండింది. 'వజీరు'కు సహాయపడడానికి 'ముష్రిఫ్', 'ముస్తౌఫి' అనే అధికారులుండేవారు. వారు గణాంక శాఖకు చెందిన ఉన్నతాధికారులు. 'వజీరు' పదవికి ఎంత ప్రాముఖ్యత వుండేదంటే, శక్తివంతమైన 'వజీరు' చేతుల్లో సుల్తాను కీలుబొమ్మగా వుండేవారు. 'నాయబ్ వజీరు' లేక ఉప ప్రధాని పదవి కూడా, ఆరోజుల్లో వుండేది 'వజీరు' తర్వాత, 'అరీజ్-ఇ-మామలిక్' అనే మంత్రి ముఖ్యమైనవాడు. ఆధునిక పదజాలంలో చెప్పాలంటే, అతను రక్షణ మంత్రి. అతనికి సైన్యం మీద పూర్తి పరిపాలనాధికారాలు వుండేవి. సైనికుల నియామకం, వారి జీతాల నిర్ణయం, వారికి అవసరమైన సామాగ్రిని సమకూర్చడం, అవసరమైన ప్రదేశాలకు సైన్యాన్ని తరలించడం, రక్షణ మంత్రి విధులల్లో ముఖ్యమైనవి. యుద్ధ సమయాలల్లో, రక్షణ మంత్రి, రణరంగానికి వెళ్ళి అక్కడ సైన్యాధ్యక్షునికి లోబడి యుద్ధం చేసేవాడు. కోటల నిర్మాణం, వాటి సంరక్షణ కూడా రక్షణ మంత్రి బాధ్యతలలో ముఖ్యమైనది. యుద్ధం ముగిసిన తర్వాత, యుద్ధంలో సంపాదించిన సంపదనంతా, సక్రమంగా అందరికీ వారి వారి వాటాల ప్రకారం పంపిణీ చేయడం కూడా రక్షణ మంత్రి బాధ్యతనే. అతనికి సహాయ పడటానికి ఉప మంత్రులు వుండేవాళ్ళు.

'దాబిర్-ఇ-మమాలిక్', ప్రభుత్వ పత్రాలను భద్రపరిచి, ప్రభుత్వం తరఫున ఉత్తర ప్రత్యుత్తరాలను జరిపేవాడు ఈ మంత్రి ఆధ్వర్యంలో వున్న శాఖను 'దివానీ ఇ-న్షా' అనేవారు. 'దాబిర్-ఇ-మాలిక్'ను, 'దాబిర్-ఇ-ఖాస్', అమీర్ మున్షీ' అని కూడా పిలిచేవాళ్ళు. రాష్ట్ర, స్థానిక విదేశీ ప్రభుత్వాలతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటినీ, 'దాబిర్-ఇ-మాలిక్' పర్యవేక్షించేవాడు. సుల్తాను 'ఫర్మానాలను' కూడా అతనే తయారు చేసేవాడు. ఈ విభాగంలో అనేక మంది 'దాబీర్'లను (గుమాస్తాలు) నియమించేవారు. ఢిల్లీ సల్తనత్‌లో, 'దివానీ రిసాలత్', ప్రభుత్వ విభాగాలల్లో ముఖ్యమైనది. ఆ విభాగానికి అధిపతి అయిన మంత్రి, 'సాదర్ ఉస్‌సాదర్', ముఖ్యంగా మత వ్యవహారాలకు సంబంధించిన మంత్రి. మత సంస్థల నిర్వహణ, ఆ సంస్థకు, మతాధికారులకు, నిధుల పంపిణీ 'సాదర్ ఉస్ సాదర్' ముఖ్య విధులు. ప్రజల నుండి వచ్చిన విన్నపాలను, ఫిర్యాదులను పరిశీలించి, వారి సమస్యలను కూడా పరిష్కరించే అధికారం అతనికి వుండింది.

న్యాయ పరిపాలనకు కూడా, ఆ రోజుల్లో ప్రభుత్వ యంత్రాంగంలో ఒక విభాగం వుండేది. ఆ విభాగాన్ని 'దివానీ ఖజా' అనేవారు. దానికి అధిపతి ముఖ్య 'ఖాజీ'. సమాచార, గూఢచార విభాగం కూడా వుండేది. ఆ శాఖ మంత్రిని 'బరీదీ మామలిక్' అనేవారు.

మంత్రులు, సుల్తానుకు లోబడి వుండేవారు. వారిని నియమించే అధికారం, తొలగించే అధికారం, సుల్తానుకే వుండింది. మంత్రుల సలహాలను తప్పనిసరిగా సుల్తాను పాటించాలనే నియమం లేదు.

### 26.2.3 రాష్ట్ర ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం యొక్క నమూనా. 'వలీ', రాష్ట్ర ప్రభుత్వాధిపతి. అతనిని 'ముక్తి' అని కూడా పిలిచేవారు. రాష్ట్ర అధిపతిని సుల్తాన్ నియమించేవాడు. అతను సుల్తానుకు లోబడి వుండేవాడు. 'వలీ' పరిపాలనా వ్యవస్థకు, సైన్యానికి కూడా అధిపతి. రాష్ట్ర రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, అతని ముఖ్యమైన బాధ్యతలు. రాష్ట్ర సైన్యానికి అతనే సేనాధిపతి. సుల్తాను మాదిరి 'వలీ' కూడా దర్బారు నిర్వహించేవాడు.

### 26.2.4 స్థానిక ప్రభుత్వం

ఢిల్లీ సుల్తానుల కాలంలో స్థానిక ప్రభుత్వ వ్యవస్థ మొగల్ రాజుల కాలంలో చెందినంత అభివృద్ధి చెందలేదు. ప్రతి రాష్ట్రాన్ని కొన్ని 'షిక్'లుగా విభజించారు. 'షిక్' అనే విభాగానికి అధికారి 'షిక్‌దార్'. తన విభాగంలో శాంతిభద్రతలను పరిరక్షించడం, 'షిక్' యొక్క ముఖ్యమైన బాధ్యత.

BRAOU

అనేక గ్రామాలను ఒక 'పరగణా'గా ఏర్పాటు చేయడం జరిగింది. 'పరగణా'కు 'కస్బా' అనే పేరు కూడా వుంది. ఒక 'పరగణ'లో వంద గ్రామాలుండేవని, ఇబన్‌బతూతా రాశాడు. 'అనిల్', 'ముస్రిఫ్', 'ఖజాన్‌దార్', 'ఖాజీ', 'పరగణా'లోని ముఖ్యమైన అధికారులు. 'అనిల్' రెవిన్యూ అధికారి. 'ముస్రిఫ్' ప్రభుత్వ జమాఖర్చు లెక్కలు వ్రాసే గణాంక అధికారి. 'ఖజాన్‌దార్', ప్రభుత్వ ఖజానా అధికారి. 'ఖాజీ' న్యాయాధిపతి. స్థానిక ప్రభుత్వ యంత్రాంగంలో, ఢిల్లీ సుల్తానుల కాలంలో 'కొత్వాల్' కూడా ఒక ప్రముఖ అధికారి. అతను పట్టణ పోలీసు అధికారి. పట్టణంలో శాంతిభద్రతలను నెలకొల్పడం. అతని ముఖ్య విధి.

## 26.2.5 శిస్తువిధానం

మహమ్మదీయ మత గ్రంథాల ఆదేశాలకనుగుణంగా, సుల్తానులు 4 పన్నులు వసూలు చేసేవాళ్ళు. అవి 'జకత్', 'కరజ్', 'కమ్స్', 'జిజియా'. మహమ్మదీయులు, తమ తోటి మహమ్మదీయుల సంక్షేమం కొరకు, చెల్లించే మతపన్ను 'జకత్'. ప్రతి మహమ్మదీయుడు తనకున్న ఆస్తి లేక ఆదాయంలో, 2 1/2 శాతం 'జకత్'గా చెల్లించేవాడు.

భూమి శిస్తును 'ఖరజ్' అనేవాళ్ళు. ఉత్పత్తిలో 10 నుండి 50 శాతం వరకు భూమి శిస్తు వసూలు చేసేవాళ్ళు. ధనరూపంగా, ధాన్యరూపంగా కూడా, భూమి శిస్తును చెల్లించేవారు. యుద్ధంలో స్వాధీనమైన సంపదలో 5వ వంతు ప్రభుత్వ వాటగా వుండేది. కానీ అల్లావుద్దీన్ ఖిల్జీ వంటి శక్తివంతులైన రాజులు, ఐదింట నాలుగవ వంతు కూడా తమ వాటాగా స్వాధీనం చేసుకొనేవారు. 'జిజియా', హిందువులపైన విధించిన పన్ను.

## 26.2.6 'ఇక్త' వ్యవస్థ

ఢిల్లీ సుల్తానుల కాలంలో అభివృద్ధి చెందిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఈ 'ఇక్త' వ్యవస్థ. యుద్ధంలో సుల్తానులు జయించిన విశాలమైన 'ఇక్త' అనే ప్రాంతాలను, ఆ ప్రాంతాలను జయించడానికి తమకు సహాయపడిన సామంతులకు, సుల్తానులు దానం చేసేవారు. ఆ 'ఇక్తా'లను గ్రహించిన వారినే 'ఇక్తాదారులు' అనేవారు. జయించిన ఆ ప్రాంతాల్లో 'ఇక్తాదారులు' తమ యాజమాన్యంలో పరిపాలన కొనసాగించేవారు. 'ఇక్తాదారులు', 'ఇక్తాలను', తమ వారసులకు సంక్రమింపజేసేవారు. ఈ వ్యవస్థ వలన భూస్వాములైన 'ఇక్తాదారులు', సంపన్నులు కాగలిగినారు.

## 26.2.7 న్యాయ వ్యవస్థ

న్యాయ వ్యవస్థలో అత్యున్నత అధికారి సుల్తాను. న్యాయాధికారాలన్నీ, ఇతర అధికారులకు సుల్తాను నుండే సంక్రమించేవి. సుల్తాను దర్బారు, రాజ్యంలోని అత్యున్నత న్యాయ స్థానం. అన్ని రకాల కేసులను, దర్బారులో విచారించేవారు.

సుల్తాను తర్వాత, ముఖ్య 'ఖాజీ', రాజ్యంలోని అత్యున్నత న్యాయాధికారి. రాష్ట్రాల్లో గవర్నర్లకు, 'ఖాజీ'లకు న్యాయాధికారాలుండేవి. ప్రతి పట్టణంలో ఒక 'ఖాజీ' వుండేవాడు. న్యాయ స్థానాల్లో మహమ్మదీయుల చట్టమైన 'షరాయత్'ను పాటించేవారు. ఆ రోజుల్లో శిక్షాస్మృతి చాలా కఠినంగా వుండేది. ఉరిశిక్ష, శారీరక చిత్రవధ వంటి కఠినమైన శిక్షలను తరచుగా విధించేవారు. అంగచ్ఛేదం, శరీరంలోకి మేకులు కొట్టడం వంటి అమానుషమైన శిక్షలను కూడా తరచుగా విధించేవారు.

## 26.2.8 సైనిక వ్యవస్థ

ఢిల్లీ సుల్తానుల ప్రభుత్వం ఎక్కువగా సైన్యంపై ఆధారపడింది. తమ అధికార పరిరక్షణకు, రాజ్యాన్ని రక్షించడానికి, ఆ రోజుల్లో సుల్తానులకు శక్తివంతమైన సైన్యం అవసరమైంది. అందువలన సుల్తానులు, సైనిక వ్యవస్థ పట్ల చాలా శ్రద్ధ చూపించారు. ఢిల్లీ సుల్తానుల సైనిక వ్యవస్థ చాలా వరకు, టర్కీ సైనిక వ్యవస్థను పోలి వుండింది. అల్లావుద్దీన్ ఖిల్జీ ప్రవేశపెట్టిన సంస్కరణల వల్ల, సైనిక వ్యవస్థ చాలా కేంద్రీకృతమైంది. సుల్తానుల సైన్యంలో ముఖ్యమైన భాగం అశ్వదళం. అశ్వదళం బలం వల్లనే, సుల్తానులు భారతీయ రాజులపై విజయాన్ని సాధించగలిగారు. కాల్బలం, అశ్వదళం తర్వాత, సైన్యంలో ముఖ్యమైన భాగం. సైనికులకు, సైనిక సామాగ్రిని రవాణా చేయడానికి గజదళాన్ని ఉపయోగించేవారు. సైన్యానికి, సుల్తానే, సేనాధిపతిగా

వ్యవహరించేవాడు. కానీ, దండయాత్రలు జరిగినప్పుడు సైన్యానికి సేనాధిపతిని నియమించేవారు. ఉదాహరణకు అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో, భారతదేశ దండయాత్రలకు, మాలిక్ కాఫర్‌ను సేనాధిపతిగా నియమించడం జరిగింది.

ఢిల్లీ సుల్తానుల ప్రభుత్వ యంత్రాంగంలో లోపాలు వున్నప్పటికీ, ఆ వ్యవస్థ, రాజులకు, ప్రజలకు, చాలా వరకు సంతృప్తిని కలిగించింది. మొగల్ ప్రభుత్వ వ్యవస్థ కంటే తక్కువ సమర్థత కలిగినదైనప్పటికీ, ఢిల్లీ సుల్తానుల పరిపాలనా వ్యవస్థ ప్రభుత్వ నిర్వహణ సమర్థవంతంగా జరగడానికి తోడ్పడింది. ఢిల్లీ సుల్తానుల పరిపాలన, ఇంగ్లాండును పరిపాలించిన నార్మన్ రాజుల పరిపాలనవలె, న్యాయ బద్ధంగాను, మానవతా దృక్పథంతోను జరిగిందనీ, స్పెయిన్, నెదర్లాండ్సును పరిపాలించిన రెండవ ఫిలిప్ పరిపాలనకంటే ఎంతో సహనంతో కూడిదని, వూల్సీ హేగ్, వ్యాఖ్యానించాడు.

## I మీ అవగాహన పరీక్షించుకోండి

1) ఢిల్లీ సుల్తాన్ ప్రధాన మంత్రిని ఏమని పిలిచేవారు?

2) రాష్ట్ర ప్రభుత్వ అధిపతి ఎవరు?

3) స్థానిక పరిపాలనలో రెండు ముఖ్య విభాగాలను తెలపండి.

## 26.3. ఆర్థిక వ్యవస్థ

ఢిల్లీ సుల్తానుల కాలంలో భూస్వామ్య వ్యవస్థ వుండింది. భూస్వాములకు, తమ ఆర్థిక ప్రాబల్యం వలన, సమాజంలో గొప్ప హోదా వుండింది. వారి భూసంపదే, వారికి లభించిన ప్రాముఖ్యతకు ముఖ్య కారణం.

ఆర్థిక వ్యవస్థలో గ్రామం ముఖ్యమైన భాగం. ప్రతి గ్రామం చాలా వరకు, స్వయంసమృద్ధిగా వుండింది. గ్రామాల్లో ఎక్కువగా గ్రామాల్లో ఉత్పత్తి వినియోగం కొరకే ఉద్దేశించబడింది. ఉత్పత్తి సాధనాలు, సామగ్రి, చాలా పురాతనమైనవి. అయితే, తక్కువ స్థాయిలో ఉత్పత్తికి, అవి తోడ్పడినాయి. గ్రామాల్లో, అనేక వృత్తులకు సంబంధించిన వృత్తి సంఘాలుండేవి. చాలామంది ప్రజలు, గ్రామాల్లో నివసించేవారు. అయితే, క్రమంగా పట్టణాలు కూడా అభివృద్ధి చెందాయి. కొత్త పట్టణాలేర్పడడం వల్ల, గ్రామాల్లో ఉత్పత్తి ఎక్కువై, అంతరంగిక, స్వదేశీ వ్యాపారం అభివృద్ధి చెందింది.

కొన్ని పట్టణాలు, విదేశాలకు ఎగుమతి చేయడానికి ఉపయోగపడే వస్త్రాల ఉత్పత్తికి ప్రసిద్ధి చెందాయి. గుజరాత్, బెంగాల్‌లోని పట్టణాలు, అనేక రకాల నాణ్యమైన, నూలు, పట్టు వస్త్రాల ఉత్పత్తికి కేంద్రాలు. కాంబే పట్టణంలో తయారైన నూలు వస్త్రాలు నాణ్యతకు, చౌక ధరలకు ప్రసిద్ధి చెందాయి. వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి, తరచుగా అనేక ప్రదేశాల్లో వ్యాపార ప్రదర్శనలు జరిగేవి. 1333 నుండి 1346 వరకూ మన దేశంలో పర్యటించిన ఇబన్ బతూతా, మన దేశంలోని గంగా నదీలోయలో, మాల్వా గుజరాత్, బెంగాల్, దక్కన్, మలబార్ ప్రాంతాల్లో, వ్యాపారానికి ప్రసిద్ధి చెందిన అనేక పట్టణాలున్నట్లు రాశాడు.

ఢిల్లీ సుల్తానులందరిలో, అల్లావుద్దీన్ ఖిల్జీ ఆర్థిక విషయాల్లో చాలా శ్రద్ధ చూపించాడు. ఆర్థిక రంగంలో అతను అనేక సంస్కరణలను అమలు పరచాడు. అతని ఆర్థిక సంస్కరణలన్నింటిలో ముఖ్యమైంది, ధరల అదుపు. నిత్యావసర వస్తువుల ధరలు నిర్ణయించి, వర్తకులు, సరుకులను నిర్ణీత ధరలకే విక్రయించేటట్లు తగిన ఏర్పాటు చేశాడు. సామాన్య సైనికులు, తమకు వచ్చే జీతంతో సుఖంగా జీవించడానికి వీలుగా ధరలను అదుపులో వుంచాడు. వర్తకులు తమ పేర్లను ప్రభుత్వ కార్యాలయంలో నమోదు చేసుకుంటేనే, వ్యాపారం చేయడానికి అనుమతి లభించేది. ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థిక నిబంధనలు అమలు, పరచడానికి 'దివాన్-ఇ-రియాసత్', 'షహనా-ఇ-మండి' అనే ఉన్నతోద్యోగులను నియమించాడు. సరుకులను నిర్ణీత ధరలకంటే

ఎక్కువ ధరలకు అమ్మేవారు, మోసాలు చేసేవారు, నియమాలను పాటించని వాళ్ళు, తీవ్రమైన కఠిన శిక్షలకు గురి అయ్యేవారు.

### 26.3.1 వ్యవసాయం

ఢిల్లీ సుల్తానుల కాలంలో మన దేశాన్ని పర్యటించిన విదేశీ యాత్రికులందరూ, ఆ రోజుల్లో మన దేశంలోని ప్రాంతాల్లో వ్యవసాయం బాగా అభివృద్ధి చెందిన స్థితిలో వుందని రాశారు. ధాన్యపు పంటలు, వర్తకానికి ఉపయోగపడే పంటలు, కూరగాయల తోటలు, పండ్ల తోటలు, ఎక్కువగా ఉండేవి. భూమి సారవంతంగా వుండడం వల్ల, భూమి నుండి అధిక ఉత్పత్తి రైతులు సాధించగలిగారని, విదేశీ పర్యాటకులు వ్యాఖ్యానించారు. రాజులు ఏర్పాటు చేసిన నీటి పారుదల సౌకర్యాలు కూడా, వ్యవసాయ రంగంలో అధికోత్పత్తికి తోడ్పడినాయి. ఆ రోజుల్లో, గ్రామాల్లోని చాలా మంది వ్యవసాయం మీద ఆధారపడ్డారు.

### 26.3.2 పరిశ్రమలు

దేశంలోని పరిశ్రమలన్నింటిలో, చేనేత పరిశ్రమ ముఖ్యమైంది. చేనేత వస్త్రాల ఉత్పత్తికి, గుజరాత్, బెంగాల్ సుప్రసిద్ధి చెందిన కేంద్రాలు. గుజరాత్‌లోని కాంబె పట్టణం నాణ్యమైన వస్త్రాల ఉత్పత్తికి ముఖ్య కేంద్రం. అక్కడ తయారైన వస్త్రాలు, విదేశాలకు ఎక్కువగా ఎగుమతి అయ్యేవి. బెంగాలులో, రకరకాల నాణ్యమైన, వస్త్రాలను తయారు చేసేవారు. ఆ వస్త్రాలకు విదేశాలల్లో ఎక్కువగా గిరాకీ వుండేది. మలబారులోని కాలికట్ సమీపాన వున్న పలియత్ పట్టణం. నూలు వస్త్రాల ఉత్పత్తికి ముఖ్య కేంద్రం. చేనేత వస్త్ర పరిశ్రమనే కాకుండా, విలాస వస్తువులు, దంతంతో తయారైన వస్తువులు తయారు చేయడానికి కూడా పరిశ్రమలుండేవి. ఆభరణాలు, దంతంతో తయారైన వస్తువులు, తివాచీలు, తదితర వస్తువులు, విదేశీ యాత్రికులను, వ్యాపారస్తులను ఆకర్షించాయి. చేనేత వస్త్రాల ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన గుజరాతు, విలాస వస్తువుల ఉత్పత్తికి కూడా ప్రసిద్ధి చెందింది.

### 26.3.3 దేశీయ వ్యాపారం

వ్యాపారం చాలా మందికి జీవనాధారాన్ని కల్పించింది. చాలా మంది ధనవంతులు కావడానికి వ్యాపారం తోడ్పడింది. రోడ్లు, వంతెనలు మొదలైన రవాణా సౌకర్యాలు ఎక్కువ కావడం వల్ల, వ్యాపారం అభివృద్ధి చెందింది. కానీ, రహదారులమీద దొంగతనాలు వ్యాపారాభివృద్ధికి, ఒక ముఖ్యమైన అడ్డంకుగా రూపొందాయి. రాజధానీ నగరాలు ముఖ్యమైన వ్యాపార కేంద్రాలు. పెద్ద భవనాలుండడం వల్ల, రాజకీయ ప్రాముఖ్యత వల్లనే కాకుండా, మహమ్మదీయ ప్రపంచంలో ఢిల్లీ ఒక గొప్ప పట్టణమని, ఇబన్‌బతూతా వర్ణించాడు. వైశ్యులు, మార్వాడీలు, మహమ్మదీయులు, వ్యాపారాన్ని నిర్వహించేవారు. బంజార తెగకు చెందిన వ్యాపారస్తులు, ఎక్కువగా సరకులను ఒక ప్రదేశం నుండి ఇంకొక ప్రదేశానికి రవాణా చేస్తూ వ్యాపారం చేసేవాళ్ళు. ఇంటింటికి, బండ్లమీద సరుకులను తీసుకొని వెళ్ళి వ్యాపారం చేసిన, చిల్లర వర్తకులు వుండేవారు. వ్యాపారస్థులు విశ్రమించడానికి విశ్రాంతిగదులు, సత్రాలు వుండేవి.

### 26.3.4 విదేశీ వ్యాపారం

ఈ కాలంలో, భారతదేశానికి ఇతర దేశాలకు, ముఖ్యంగా పశ్చిమ ఆసియా దేశాలతో వ్యాపార సంబంధాలు ఎక్కువైనాయి. గోవా, కాలికట్, కొచ్చిన్, కాంబే మొదలైన ముఖ్యమైన రేవు పట్టణాల నుండి విదేశీ వ్యాపారం కొనసాగింది. వస్త్రాలు, మిరియాలు, అల్లం, సుగంధ ద్రవ్యాలు, ధాన్యం, చక్కెర, తదితర వస్తువులు, విదేశాలకు ఎగుమతి అయ్యేవి. అశ్వాలు, ఎండు పండ్లు, ఉప్పు, రాగి, తదితర వస్తువులను విదేశాల నుండి దిగుమతి చేసుకునేవారు. విదేశీ వ్యాపారం, ఎక్కువగా మహమ్మదీయుల చేతుల్లో వుండేది. వారు ఎక్కువగా, పర్షియా, అరబ్ దేశాలకు చెందినవారు. ఈ విదేశీ వ్యాపారం వల్ల, వారు చాలా ధనవంతులైనారు.

వ్యాపారం అభివృద్ధి చెందడం వల్ల, నాణేల ఉపయోగం ఎక్కువైంది. 'జితల్', 'టంక' అనే నాణేల ఉపయోగం ఎక్కువైంది. 'జితల్' రాగి నాణెం. 'టంక' వెండి నాణెం.

BRAOU

### 26.3.5 ప్రజల జీవన విధానం

గుజరాత్‌లోని ప్రజల సంపన్న జీవన విధానాన్ని బార్బోస అనే సమకాలీన విదేశీ యాత్రికుడు వర్ణించాడు. ప్రజల ఇండ్లలో చక్కని వసతులుండేవి. వారు పట్టు వస్త్రాలను, విలువైన భరణాలను ధరించేవారని, బార్బోసా వర్ణించాడు. మాల్వా కూడా సంపదలతో తులతూగుతూ వుండేదని, అతను రాశాడు. ఒరిస్సాకు ఇతర దేశాల నుండి వచ్చిన వ్యాపారస్తులు 10 మందిలో 9 మంది అక్కడే స్థిర నివాసాన్ని ఏర్పాటు చేసుకునేవారని, 14వ శతాబ్దంలో మన దేశాన్ని సందర్శించిన చైనా యాత్రికుడు, వాంగ్‌తయ్‌వీన్ వ్యాఖ్యానించాడు.

15వ శతాబ్దపు ప్రారంభంలో మన దేశాన్ని సందర్శించిన చైనా యాత్రికుడు, మహుఆన్, బెంగాల్ ప్రాంతం సుసంపన్నంగా వుందని వర్ణించాడు. బెంగాల్‌లో ధరలు, తను సందర్శించిన ఇతర దేశాలన్నింటిలోకంటే తక్కువగా వున్నవని, ఇబన్‌బతూతా రాశాడు.

అయితే, దేశంలో సంపదతో పాటు పేదరికం కూడా వుండింది. విదేశీ యాత్రికులు వర్ణించిన సంపద ఎక్కువగా, సమాజంలోని ఉన్నత వర్గాలకు చెందింది. తక్కువ వర్గాలకు చెందిన కార్మికులు, కూలీలు, ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురి అయినారు. వారికి, ధనిక వర్గాల వారికి ఆర్థికంగా చాలా వ్యత్యాసం వుండింది. సమాజంలో ధనవంతులు, బీదవారు, అనే రెండే వర్గాలు వుండినాయి. మధ్య తరగతి లేదనే చెప్పాలి. భోగ భాగ్యాలతో తులతూగుతున్న ధనవంతుల జీవితానికి, ఆర్థిక అగచాట్లలో క్రుంగిపోతున్న బీదవారి జీవితానికి మధ్య వున్న తేడాను, స్వదేశీ, విదేశీ రచయితలైన షమ్‌సీ-షిరాజ్, ఇబన్‌బతూతా, అథ్నానిసియస్-నికిటిన్ గమనించారు.

## 26.4 సాంఘిక పరిస్థితులు

### 26.4.1 సమాజ విభజన

మన దేశంపై జరిగిన మహమ్మదీయుల దండయాత్రల వలన, ఉత్తర హిందూస్థానంలో ఏర్పడిన వారి రాజ్యం వలన, భారతీయ సమాజంలో అనేక మార్పులు వచ్చాయి. సమాజంలో హిందువులు, మహమ్మదీయులు రెండు విభిన్న వర్గాలుగా ఏర్పడ్డారు. ప్రాచీన కాలంలో మన దేశాన్ని దండెత్తి వచ్చిన విదేశీయులందరూ, భారతీయ సమాజంలో పూర్తిగా విలీనమైనారు. మహమ్మదీయుల మత విశ్వాసాలు, ఆచార వ్యవహారాలు, హిందువుల సంస్కృతికి పూర్తిగా విభిన్నంగా వుండడంవల్ల, మహమ్మదీయులు హిందూ సమాజంలో విలీనం కావడానికి అనుకూలమైన పరిస్థితులులేవు. హిందువులనందరినీ మహమ్మదీయులుగా మార్చడానికి కూడా, వీలు కాదు. అందువల్ల, హిందువులు, మహమ్మదీయులు, విడివిడిగా వుండవలసి వచ్చింది. హిందువులను మహమ్మదీయులుగా మార్చడానికి ప్రయత్నాలు జరిగినాయి కానీ, అధిక సంఖ్యాకులు హిందువులుగానే వుండినారు.

హిందువులు, మహమ్మదీయులు, విభిన్న వర్గాలుగా వున్నప్పటికీ, పట్టణాల్లో, గ్రామాల్లో, కలిసి జీవించడం వల్ల, ఇరువురి మధ్య సఖ్యత, సహనం ఏర్పడ్డాయి. మహమ్మదీయులు, స్థానిక ఆచార వ్యవహారాలను పాటించడం వల్ల, హిందువులు మహమ్మదీయుల పండుగల్లో పాల్గొనడం వల్ల, హిందూ-మహమ్మదీయ సఖ్యత ఏర్పడింది.

### 26.4.2 మహమ్మదీయులలో వర్గాలు

మహమ్మదీయుల్లో ముఖ్యంగా, భూస్వాములు, వర్తకులు, కార్మికులు వున్నారు. భూస్వాములు, వర్తకులు ఎక్కువగా విదేశీయులు. కార్మికులు స్వదేశానికి చెందినవారు. మహమ్మదీయుల్లో కులాలు లేకపోయినప్పటికీ, విదేశీ మహమ్మదీయులు, భారతీయ మహమ్మదీయులతో స్వేచ్ఛగా కలిసేవారు కాదు.

### 26.4.3 హిందువుల పరిస్థితి

ఢిల్లీ సుల్తానుల రాజ్యం మత పరమైన రాజ్యం కావడం వల్ల, ఆ రాజ్యంలో హిందువులకు తక్కువ స్థానముండింది. హిందువులను 'జిమ్మీలు' అనేవారు. 'జిమ్మీలు' అంటే ఒప్పందం ప్రకారం, సంరక్షణలో వుండే వారని అర్థం. 'జిజియా' అనే పన్నును చెల్లించే అదనపు భారం హిందువులపై మోపబడింది. ప్రభుత్వంలో,

## 27.1 పరిచయం

మధ్య యుగపునాటి సూఫీమతం, భక్తి ఉద్యమంలాంటి మతోద్యమాల స్వభావం, ప్రాముఖ్యత, ప్రభావం, ఈ పాఠంలో వివరించడం జరిగింది. 15వ శతాబ్దంలో ప్రారంభమైన సిక్కుమత స్థాపన, అభివృద్ధి గురించి కూడా, ఈ పాఠంలో విశదీకరించడం జరిగింది.

## 27.2 భక్తి ఉద్యమం

మధ్య యుగంనాటి మతోద్యమాలన్నింటిలో ముఖ్యమైంది భక్తి ఉద్యమం. బౌద్ధ, జైన మతాలవలెనే, భక్త ఉద్యమం కూడా సంస్కరణోద్యమం. మతంలో మంత్ర తంత్రాల ఆధిక్యతను కూడా, భక్తి ఉద్యమం వ్యతిరేకించింది. భక్తి ఉద్యమం క్రీ.పూ. 5వ శతాబ్దం నాటిదని అంటారు. 'భగవద్గీత'లో కూడా భక్తి వేదాంతం ఉందంటారు. అయితే, రామానందుడు, చైతన్యుడు, కబీర్ ప్రచారం చేసిన భక్తి మార్గం, 11వ శతాబ్దంలో ప్రారంభమైంది. భక్తి ఉద్యమాన్ని ప్రచారం చేసిన మత గురువుల్లో, రామానంద, చైతన్యులు, మహమ్మదీయ మతంవల్ల ప్రభావితులు కాలేదు. కానీ, నామదేవుడు, కబీర్, నానక్, మహమ్మదీయ మతంవల్ల ప్రభావితులైనారు. భక్తి మార్గం ముఖ్య సిద్ధాంతం, భగవంతుని పట్ల పూర్తి, అచంచలమైన భక్తి కలిగి వుండడం. ఈ సిద్ధాంతాన్ని ప్రబోధించిన మత గురువులు, మతంలోని విస్తృతమైన ఆచారాలను, మంత్ర తంత్రాలను విమర్శించారు. భక్తి మార్గం ద్వారానే భగవంతుని చేరగలమని, వారు బోధించారు. మానవుని ఆధ్యాత్మిక పురోగమనంలో భక్తి మార్గం చివరి మెట్టని కూడా, భక్తి మార్గాన్ని ప్రచారం చేసిన మత గురువులు ప్రబోధించారు.

### 27.2.1 రామానుజాచార్య

మధ్య యుగంలో భక్తి మార్గాన్ని ప్రచారం చేసిన వారిలో, రామానుజుడు మొట్టమొదటి వేదాంతి, మత గురువు. ఇతడు తమిళ ఆళ్వారుల నుండి భక్తి సిద్ధాంతాన్ని స్వీకరించాడు. శంకరాచార్యుల అద్వైత సిద్ధాంతాన్ని విమర్శిస్తూ, భగవంతుడిని, నిర్గుణ రూపంలో కాకుండా, సగుణ రూపంలో పూజించడాన్ని ప్రోత్సహించాడు. భగవంతుడిని ఒక రూపంలో పూజించవచ్చన్న విశ్వాసం భక్తి మార్గానికి అవకాశం కల్పించింది.

### 27.2.2 నింబార్కుర్

రామానుజాచార్యుల సమకాలీనుడైన నింబార్కర్ కూడా, భక్తి మార్గాన్ని ప్రచారం చేశాడు. ఇతడు దక్షిణ భారతం నుండి, ఉత్తర భారతానికి వెళ్ళి, అక్కడ తన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాడు. నింబార్కుడు, కృష్ణ భగవానుడి పరమ భక్తుడు. కృష్ణ భగవానుని పాద పద్మాలను చేరుకోవడానికి మార్గం భక్తి మార్గమేనని నింబార్కుడు బోధించాడు.

### 27.2.3 మధ్వాచార్య

మధ్య యుగానికి చెందిన ఇంకొక గొప్ప మత గురువు మధ్వాచార్యుడు. ఇతడు సుమారు క్రీ.శ. 1200 సంవత్సరంలో దక్షిణ కనరా జిల్లాలోని ఉడిపిలో జన్మించాడు. మధ్వాచార్యుడు కూడా భక్తి మార్గానికి ప్రాముఖ్యతనిచ్చాడు. జ్ఞానం భక్తికి దారి తీస్తుందని, మానవుని ఆధ్యాత్మిక అభివృద్ధిలో చివరి దశగా, భగవంతుని పట్ల భక్తే, ముక్తిని కల్గిస్తుందని, మధ్వాచార్యుడు ప్రకటించాడు.

### 27.2.4 రామానందుడు

భక్తి ఉద్యమ గొప్ప ప్రవక్త రామానందుడు. అతని జీవిత కాలాన్ని గురించి, చాలా వివాదముంది. 14వ శతాబ్దానికి చెందినవాడని కొంతమంది, 15వ శతాబ్దపు పూర్వ భాగానికి చెందినవాడని మరికొందరు, వాదించారు. రామానందుడు 'మాయ' సిద్ధాంతాన్ని వ్యతిరేకించి, సీతారాముల పూజను ప్రోత్సహించాడు. ఇతడు బ్రాహ్మణ కులానికి చెందినప్పటికీ, కుల వ్యవస్థను వ్యతిరేకించి, అన్ని కులాల వారిని తన శిష్యులుగా స్వీకరించాడు. ఉత్తర హిందూస్థానంలో, మత రంగంలో, పునరుజ్జీవనోద్యమాన్ని ప్రారంభించిన వ్యక్తి రామానందుడే.



BRAOU

అయితే. కె.ఎస్.లాల్ వంటి పండితులు, భక్తి ఉద్యమం, మహమ్మదీయ మత ప్రభావ ఫలితం కాదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కబీర్, రామానందుని వలన ప్రభావితుడైతే, రామానందుడు, రామానుజాచార్యుల వల్ల ప్రభావితుడైనాడు కానీ, మహమ్మదీయ మతం వల్ల కాదని, లాల్ వాదన. భక్తి ఉద్యమాన్ని ప్రచారం చేసిన వారి భావనలు, ముఖ్యంగా హిందూ మతానికి సన్నిహితంగా వున్నప్పటికీ, వారు సమకాలీన మహమ్మదీయ భావనల వల్ల కూడా ప్రభావితులైనారని, నిస్సందేహంగా చెప్పవచ్చు. ముఖ్యంగా విగ్రహారాధన ఖండన, సాంఘిక సమానత్వం వంటి భావనలు, మహమ్మదీయ మత ప్రభావం వల్ల ఏర్పడినవే.

## I మీ అవగాహన పరీక్షించుకోండి

1) మధ్యయుగ సంస్కర్తలలో కుల వ్యవస్థను నిరశించిన మొదటి సంస్కర్త ఎవరు?

2) కబీర్ జీవితాశయమేది?

3) భక్తి ఉద్యమపు రెండు ముఖ్య ఫలితాలను తెలుపండి

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## 27.3 సూఫీ మతం

భారతదేశంలో, మధ్య యుగంలో, సూఫీ మతానికి ప్రాముఖ్యత ఉండింది. భక్తి ఉద్యమం మాదిరి, సూఫీ మతం కూడా సాంఘిక, మత రంగాల్లో ప్రజలను ఎక్కువగా ప్రభావితం చేసింది. మన దేశంలో తురుష్కుల పరిపాలన నెలకొనిన తర్వాత, సూఫీలు మన దేశానికి వచ్చారు. పర్షియాలో 10వ శతాబ్దంలో సూఫీలు ప్రముఖ స్థానాన్ని ఆక్రమించారు. పర్షియా నుండి వారు మన దేశానికి వచ్చారు.

ప్రేమతో, మానవుడు భగవంతునిలో లీనం కాగలడన్నదే, సూఫీ మత ముఖ్య సిద్ధాంతం. ప్రేమకు ప్రాధాన్యత ఇవ్వడంలో, సూఫీ మత ప్రవక్తలు, భక్తి ఉద్యమ నాయకులను గుర్తు చేస్తారు. సూఫీలు ప్రేమకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల, ఇతర మతస్థుల పట్ల వారు సహనంతో వ్యవహరించారు. సహన స్వభావం ఉండడం వల్ల, వారు హిందువులను, మహమ్మదీయులుగా మార్చడానికి ప్రయత్నించలేదు. సూఫీ మత ప్రవక్తల్లో కొంతమంది హిందూ మతం వల్ల ప్రభావితులైనారు. భగవంతుని చేరుకోవడానికి అనేక మార్గాలుంటాయని, సూఫీలు విశ్వసించారు.

సామాన్యంగా, సూఫీలు సంఘానికి దూరంగా, ప్రత్యేక స్థలాల్లో నివసించేవారు. బహుశా, సంప్రదాయ ప్రియులైన మహమ్మదీయులు సూఫీ సూక్తులను తీవ్రంగా విమర్శించడం వల్ల, సూఫీలు ఇతరులకు దూరంగా నివసించేవారు. హిందూమతంలోని కర్మకాండకు వ్యతిరేకంగా భక్తి ఉద్యమం ప్రారంభమైనట్లే, మహమ్మదీయ మతంలోని కొన్ని సంప్రదాయాలకు వ్యతిరేకంగా, సూఫీ మతం ప్రారంభమైంది.

'ఉలేమాలు', ఖురాన్‌కు వక్ర భాష్యం చెబుతున్నారని, మతాన్ని రాజకీయాలతో ముడిపెట్టి, ఖురాన్ బోధించిన మానవత్వపు విలువలకు వ్యతిరేకంగా 'ఉలేమాలు' ప్రచారం చేస్తున్నారని కూడా, సూఫీలు 'ఉలేమా'లను విమర్శించారు. అయితే, సూఫీలు ఇస్లాం మతానికి ద్రోహం చేస్తున్నారని 'ఉలేమాలు' ఆరోపించారు. అందుకు జవాబుగా, 'ఉలేమాలు' భౌతిక భోగాలకు లొంగిపోయారని, సూఫీలు విమర్శించారు. సూఫీలు, తిరుగుబాటును ప్రోత్సహిస్తున్నట్లు, 'ఉలేమాలు' ఆరోపించారు. అయితే, వాస్తవానికి సిద్ధాంతరీత్యా, ఇతరత్రా, సూఫీలు తిరుగుబాటుకు ఎంతో దూరంగా వున్నారు. సూఫీలు, 'పీర్' లేక 'షేక్'ల నాయకత్వంలో వివిధ వర్గాలుగా ఏర్పడ్డారు. ఈ సూఫీ వర్గాల్లోని వ్యక్తులను 'ఫకీర్లు' లేక 'దర్వీషులు' అని పిలిచేవారు.

ఉపవాసాలు, ధ్యానం, వంటి హిందూ ఆచారాలను సూఫీలు పాటించారు. సాధు, సన్యాసులను, అనేక మతాలను, విశ్వసించి గౌరవించే, భారత భూమి, సూఫీ సిద్ధాంతాల అభివృద్ధికి చాలా అనుకూలించింది.

### 27.3.1 భారతదేశంలో సూఫీ మతం

భారతదేశంలో ముఖ్యంగా మూడు సూఫీ శాఖలుండినాయి. అందులో ముఖ్యమైంది 'చిస్తీ' శాఖ. 13వ శతాబ్దపు అజ్మీరుకు చెందిన మోయినుద్దీన్ చిస్తీ ఆ శాఖాధిపతి. భక్తి సంగీతంతో, భగవంతుని సాన్నిధ్యాన్ని పొందవచ్చునని, చిస్తీ విశ్వసించాడు. ప్రసిద్ధ చరిత్రకారుడు జియావుద్దీన్ బరని, సుప్రసిద్ధ కవి అమీర్ ఖుస్రూలతో సహా అనేక మంది, మోయినుద్దీన్ చిస్తీ అనుచరులైనారు. చిస్తీ అనుచరులు ఎక్కువగా ఢిల్లీ ప్రాంతంలో వుండినారు. సూఫీల్లో రెండవ శాఖకు నాయకుడు, షేక్ షిహాబుద్దీన్ సుహ్రావర్దీ. అతని శిష్యులు ఎక్కువగా సింధ్ ప్రాంతంలో వుండేవారు. మూడవ సూఫీ శాఖకు గురువు ఫిరదౌసి. అతని అనుచరులు ఎక్కువగా బీహార్ ప్రాంతంలో వుండినారు. ఢిల్లీకి చెందిన నిజాముద్దీన్ ఔలియా కూడా, సూఫీ మత గురువుల్లో ముఖ్యుడు. అతనిని సుల్తాన్‌లు, ప్రజలు కూడా గౌరవించారు. అతను నిజాయితీ గల ధైర్యశాలి. సుల్తాన్‌ల చర్యలను కూడా అతను విమర్శించేవాడు.

ప్రస్తుతం పాకిస్థాన్‌లో వున్న అజోధన్‌లో నివసించిన బాబాఫరీద్, గుల్బర్గాకు చెందిన మహమ్మద్ గేసుదరాజ్, గుజరాత్‌కు చెందిన షా ఆలమ్ బుఖారి, ముల్తాన్‌కు చెందిన బహావుద్దీన్ జకరియాలు కూడా, మధ్య యుగం నాటి ముఖ్యమైన సూఫీ గురువులు

భక్తి మార్గం వలననే సూఫీ మతం కూడా వెనుకబడిన వర్గాల వారికి నచ్చింది. సూఫీ నాయకులు, సమానత్వాన్ని ప్రవచించడమే కాకుండా, బడుగు వర్గాలకు చెందిన రైతులు, కార్మికులు, కూలీలను దగ్గరకు చేర్చినారు.

## 27.4 సిక్కు మత స్థాపన, అభివృద్ధి

సిక్కు మత స్థాపకుడైన నానక్, కబీర్‌వలె, గొప్ప సాంఘిక, మత సంస్కర్త. లాహోర్‌కు దాదాపు 40 మైళ్ళ దూరంలో రావి నది ఒడ్డున వున్న తల్వండి (ఇప్పుడు నన్కాన సాహిబ్ అంటారు)లో, 1469వ సంవత్సరం, నవంబర్ 26వ తేదీన నానక్ జన్మించాడు. పంజాబ్ గవర్నరైన దౌలత్‌ఖాన్ లోడి కార్యాలయంలో నానక్ కొంత కాలం గణాంక అధికారి (Accountant)గా పనిచేశాడు. కానీ, ఆధ్యాత్మిక తపన వలన, ఆ ఉద్యోగాన్ని వదలి, 30వ ఏట భార్యాపిల్లలను కూడా వదిలి, సన్యాసైనాడు. కొంత మంది సూఫీ గురువులను, సాధువులను కలుసుకున్నాడు. సన్యాసిగా దేశమంతటా పర్యటించాడు. మక్కాను కూడా సందర్శించినట్లు, అతని జీవిత చరిత్రను తెలియజేసే గ్రంథాలు సూచిస్తున్నాయి. చివరికి అతడు, పంజాబ్‌లోని కర్తార్‌పూర్‌లో స్థిర నివాసం ఏర్పరచుకొని, అక్కడ తన భావాలను, తన అనుచరులకు బోధించాడు. పద్య రూపంలో వున్న అతని బోధనలను, 'ఆదిగ్రంథ్'గా సంకలనం చేశారు. 'ఆదిగ్రంథ్', సిక్కుల పవిత్ర గ్రంథం.

BRAOU

### 27.4.1 నానక్ బోధనలు

హిందూ-మహమ్మదీయ సమైక్యత, నానక్ జీవితాశయం. భగవంతుడొక్కడే అని ప్రకటించి, హిందువులు, మహమ్మదీయుల మధ్య విభేదాలను తగ్గించడానికి, ప్రయత్నం చేశాడు. తనను తాను గురువుగా ప్రకటించుకున్న వెంటనే, "హిందువు లేడు, మహమ్మదీయుడు లేడు" అని, నానక్ ప్రకటించాడు. అలా ప్రకటించడంలో అతని ఉద్దేశం, హిందూ, మహమ్మదీయుల మధ్య విభేదాలను లేకుండా చేయటమే. అనేక పేర్లతో పిలువబడుతున్నప్పటికీ, దేవుడొక్కడేనని, నానక్ ప్రబోధించాడు.

భగవంతుడిని వర్ణించడానికి, నానక్, తరచూ, రామ్, హరి, గోవింద్, బ్రహ్మ, అల్లా, ఖుదా, సాహెబ్, పరమేశ్వర, మొదలైన పేర్లనుపయోగించాడు.

కబీర్‌వలె నానక్ కూడా, కర్మకాండను, తీర్థ యాత్రలను, విగ్రహారాధనను ఖండించి, పరమాత్ముడిని చేరుకోవడానికి, భక్తి, ప్రేమయే ఉపయోగపడతాయని వక్కాణించాడు. సంసార బంధాలను త్రెంచుకోవడం కానీ, ప్రాపంచిక జీవితాన్ని త్యజించడం కానీ, సమర్థనీయం కావని, నానక్ అభిప్రాయం. జీవితాన్ని త్యజించడం, జీవిత రణరంగాన్నుంచి పారిపోవడమే అవుతుందని, నానక్ వాదించాడు. హద్దులు లేకుండా భోగభాగ్యాలనుభవించడం కానీ, పూర్తిగా జీవిత సుఖాలను త్యజించడం కానీ, మంచిది కాదనీ, ఆ రెంటికి మధ్యే మార్గాన్ని అవలంబించాలని, నానక్ బోధించాడు.

కబీర్‌వలె నానక్ కూడా, మానవులందరూ సమానులనీ, కుల విభేదాలను పాటించవద్దనీ, ప్రచారం చేశాడు. తన అనుచరులందరూ, కుల విభేదాలను విస్మరించి, అందరూ కలసి ఉమ్మడి భోజనశాలలో ('లంగర్') భోజనం చేయాలని, ఆదేశించాడు.

### 27.4.2 ఖాల్సా వ్యవస్థ

నానక్ కుల వ్యవస్థను విమర్శించడం వల్ల, వెనుకబడిన వర్గాలకు చెందిన చాలా మంది, సిక్కు మతంలో చేరారు. నానక్ స్థాపించిన సిక్కు మతంలో, అతని అనుచరులందరూ చేరారు. సిక్కు మతస్తులందరినీ 'ఖాల్సా'గా, నానక్ వ్యవస్థీకరించాడు. 'ఖాల్సా' అంటే 'పవిత్రమైన' అని అర్థం.

కబీర్ మరణించిన తర్వాత, 'కబీర్ పంథీలు' అని పిలువబడిన కబీర్ అనుచరులు, ఇంచుమించు శూన్యమైనారు. కానీ నానక్, తన మతం తన తర్వాత కూడా కొనసాగడానికి తగిన కట్టుబాట్లు చేశాడు. తన వారసునిగా, సిక్కు మత గురువుగా, అంగద్‌ను నానక్ నియమించాడు. ఆ నియామకం వల్ల సిక్కు మతం, నానక్ తర్వాత కూడా కొనసాగింది.

### 27.4.3 అంగద్, అమర్‌దాస్

అంగద్ (1538-52), సిక్కులందరినీ ఒక ప్రత్యేకమైన మత వర్గంగా ఏర్పడడానికి కృషి చేశాడు. 'గురుముఖి' లిపిని, అంగద్ సృష్టించాడని అంటారు. నానక్ కాలంలో, అంగద్ కాలంలో, కొంతమంది హిందువులను, మహమ్మదీయులను కూడా సిక్కు మతంలోకి మార్చారు. అంగద్ వారసుడైన అమర్‌దాస్ కాలంలో, సిక్కు మతం మరింత అభివృద్ధి చెందింది. సిక్కుల ఆచార వ్యవహారాలకు, ఒక ప్రత్యేకత అతని కాలంలో ఏర్పడింది.

జనన, మరణాల సందర్భంగా జరిగే కార్యక్రమాలు, సిక్కులకు ప్రత్యేకంగా రూపొందింపబడ్డాయి. ఆ కార్యక్రమాల్లో, సంస్కృత శ్లోకాలకు బదులు, సిక్కుల కీర్తనలు చదవడం ప్రారంభించారు.

### 27.4.4 రామదాస్, అర్జున్

సిక్కుల నాలుగవ గురువు, రామదాస్ (1578-81). అతని కాలంలోనే, సిక్కుల పవిత్ర నగరమైన అమృత్‌సర్‌కు పునాది వేయబడింది. ఆ కాలంలో ఆ పూరికి, 'రామదాస్‌పుర' అనే పేరు వుండింది.

రామదాస్ తన కనిష్ఠ కుమారుడైన అర్జున్‌ను, 5వ సిక్కు మత గురువుగా నియమించాడు. అప్పటి నుండి ఆ పదవి, వంశ పారంపర్యంగా సంక్రమించింది. గురు అర్జున్ (1581-1606) గొప్ప నిర్మాణాత్మక సామర్థ్యం కలిగిన వ్యక్తి. అతని కాలంలో సిక్కులందరూ, తమ ఆదాయంలో 10వ వంతు పన్నుగా చెల్లించాలని నిర్ణయించబడింది. అప్పటి నుండి సిక్కులు, రాజ్యంలో విశిష్టమైన, స్వతంత్ర ప్రపత్తి గలిగిన మతవర్గంగా రూపొందారు. సిక్కుల పవిత్ర కీర్తనలను, 'గ్రంథ్ సాహేబ్' అనే సిక్కుల పవిత్ర గ్రంథంగా రూపొందించడం, గురు అర్జున్ సాధించిన గొప్ప పనులలో ముఖ్యమైంది. సిక్కులకు, మహమ్మదీయులకు సంఘర్షణ, అతని కాలంలోనే ప్రారంభమైంది. గురు అర్జున్‌ను, మొగల్ చక్రవర్తి జహంగీర్, చిత్రవధ చేసి చంపించాడు.

### 27.4.5 సైనిక శక్తితో సిక్కుమతం

17వ శతాబ్దంలో సిక్కులకు, మొగల్ రాజులకు సంఘర్షణ ప్రారంభం కావడంతో, ఆనాటి సిక్కులు సైనిక శిక్షణకు ప్రాముఖ్యతనిచ్చారు. అప్పటి నుండి సిక్కులందరూ, సుశిక్షితులైన సైనికులుగా తయారైనారు. తమ ప్రత్యేకతను కాపాడుకొనడానికి, అప్పటినుండి సిక్కులందరూ 5 చిహ్నాలను కలిగి వుండాలని ఆదేశించబడ్డారు. ఆ 5 చిహ్నాలు, 5 'క'లు. అవి: (1) 'కేశ' (కేశములు కత్తిరించకుండా పెంచుకొనుట), (2) 'కంగ' (దువ్వెన), (3) 'కర' (చేతికడియం), (4) 'కిర్పన్' (చిన్న కత్తి), (5) 'కచ్ఛ' (లంగోటా).

BRAOU

విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని బోధించే మతాన్ని కబీర్ బోధించాడు. హిందూ, మహమ్మదీయ మతాల సారాంశం ఒక్కటే, అనే ప్రగాఢ విశ్వాసమున్న వ్యక్తి కబీర్. రామ్, రహీమ్, అల్లా, ఖుదా, హరి, గోవింద్, అనే అనేక పేర్లతో పిలువబడుతున్నప్పటికీ, దేవుడొక్కడే అని, కబీర్ ప్రచారం చేశాడు. హిందూ-మహమ్మదీయ సమైక్యత, కుల, మత విభేదాలను రూపుమాపడం, కబీర్ జీవిత పరమావధి.

కె.ఎస్.లాల్ రాసినట్లు, కబీర్ "హిందూ-మహమ్మదీయులందరూ ఒకే భగవంతుని సంతానమే, అనే సిద్ధాంతాన్ని నిస్సంశయంగా, పదేపదే ప్రకటించిన, బహుశా మొట్టమొదటి సంస్కర్త."

### 27.2.9 భక్తి ఉద్యమ ప్రాముఖ్యత

భక్తి సిద్ధాంతాన్ని ప్రబోధించిన నాయకులందరూ, తమ భావాలను ప్రజల భాషల్లో ప్రచారం చేశారు. నామదేవుడు మరాఠీలో, చైతన్యుడు బెంగాలీలో, కబీర్ హిందీలో, శంకర దేవుడు అస్సామీలో, తమ భావాలను ప్రకటించారు. ఇదే కాలంలో హిందువులకు పవిత్ర గ్రంథాలైన పురాణాలు, భగవద్గీత, ప్రాంతీయ భాషల్లోకి అనువదించబడ్డాయి. ఈ పరిణామాలు చాలా ముఖ్యమైనవి.

వెనుకబడిన తరగతుల ప్రజలను, భక్తి సూత్రాలు ఎక్కువగా ఆకర్షించాయి. నామదేవుడు, రామానందుడు, కబీర్, సాంఘిక సమానత్వాన్ని బోధించడం వల్ల, వారి బోధన పట్ల ఆ వర్గాల ప్రజలు ఆకర్షితులైనారు. క్రైస్తవులు క్రీస్తును ఆరాధించినట్లు, వెనుకబడిన వర్గాల వారు కబీర్‌ను ఆరాధించారని, కె.ఎస్.లాల్ వ్యాఖ్యానించాడు. ఉన్నత వర్గాలకు చెందినవారు, సంప్రదాయాలను గౌరవించేవారు, సంస్కర్తల ఉద్యమాన్ని వ్యతిరేకించారు. కానీ సంస్కర్తలు, ఎంతో ఓర్పు, పట్టుదలతో వ్యవహరించి, చాలా మందిని ప్రభావితం చేశారు.

సాంఘిక, మత రంగాల్లో ఎనలేని సేవ చేయడం వల్ల, మధ్య యుగంనాటి సంస్కర్తలకు భారతదేశ చరిత్రలో ప్రముఖమైన స్థానముందని చెప్పవచ్చు. కర్మకాండ, ఆచారాలు, మంత్ర తంత్రాలు లేని, సులభంగా ఆచరించగలిగిన మతాన్ని ఆ సంస్కర్తలు సృష్టించారు. హిందూ మతాన్ని వీరు సులభతరం చేయడం వల్ల, అనేక మంది సామాన్య ప్రజలు తమ మతాన్ని సులభంగా ఆచరించగలిగారు.

స్వార్థ చింతనతో కూడిన పౌరోహితుల జోక్యం లేకుండా, ఉన్నత కులాలకు చెందినవారు, తక్కువ కులాలకు చెందినవారు అనే విభేదాలు లేకుండా, ప్రజలందరూ, భగవంతుని ఆరాధించి, అతనిని చేరుకోవడానికి భక్తి ఉద్యమం అవకాశం కల్పించింది. అదే భక్త ఉద్యమపు ముఖ్య పరిణామం.

అయితే, మత రంగంలో కంటే సాంఘిక రంగంలో, ఆనాటి సంస్కర్తలు గొప్ప పరిణామాలు సాధించగలిగారు. సమానత్వం, ఐక్యత అనే భావాలతో వారు, భారతీయ సమాజాన్ని, శాంతియుత, అదృశ్యమైన పద్ధతులలో, విప్లవాత్మకంగా మార్చగలిగారు. కుల వ్యవస్థ మీద వారు చేసిన శక్తివంతమైన దాడులు, సమాజంలో అట్టడుగున వున్న లక్షలాది ప్రజలు, తమ హోదాను పెంచుకోవడానికి, ఉపయోగపడ్డాయి. వారు బోధించిన హిందూ-మహమ్మదీయ సమైక్యతా భావం, రెండు మతాల ప్రజల మధ్య, అవగాహన, సుహృద్భావం ఏర్పడడానికి తోడ్పడింది.

భక్తి ఉద్యమం వల్ల, మత, సాంఘిక, భాషా రంగాల్లో ముఖ్యమైన పరిణామాలు కలిగినప్పటికీ, ఆ ఉద్యమం, ఉన్నత కులాలకు చెందిన సాంప్రదాయబద్ధులైన ప్రజలను ఎక్కువగా ప్రభావితం చేయలేదు. ఆనాటి సంస్కర్తల బోధనల వలన, ఉన్నత కులాలకు చెందిన వారి దృక్పథంలో కానీ, ఆలోచనలో కానీ మార్పు రాలేదు.

అంతేకాకుండా, భక్తి ఉద్యమం స్వల్పభావం, తాత్కాలికంగానే వుండింది. సంస్కర్తలు చనిపోయిన అనతి కాలంలోనే, ప్రజలు వారి భావాలను మరచిపోవడం వల్ల, తిరిగి పూర్వపు అసమానత్వం, హిందూ-మహమ్మదీయులు మధ్య సంఘర్షణ ప్రారంభమైనాయి.

కొంతమంది పండితులు, భక్తి ఉద్యమం, హిందూ మతంపై మహమ్మదీయ మత ప్రభావం వల్లనే ఏర్పడిందని భావిస్తున్నారు. "మహమ్మదీయ దృక్పథం, సంస్కృతి, హిందూ సమాజంపై సాధించిన మొట్టమొదటి సార్థకమైన తాకిడిని, భక్తి ఉద్యమం ప్రతిబింబిస్తుంది" అని యూసఫ్ హుసేన్, 'Glimpses of medieval Indian Culture' అనే గ్రంథంలో వ్యాఖ్యానించాడు.

BRAOU

అయితే. కె.ఎస్.లాల్ వంటి పండితులు, భక్తి ఉద్యమం, మహమ్మదీయ మత ప్రభావ ఫలితం కాదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కబీర్, రామానందుని వలన ప్రభావితుడైతే, రామానందుడు, రామానుజాచార్యుల వల్ల ప్రభావితుడైనాడు కానీ, మహమ్మదీయ మతం వల్ల కాదని, లాల్ వాదన. భక్తి ఉద్యమాన్ని ప్రచారం చేసిన వారి భావనలు, ముఖ్యంగా హిందూ మతానికి సన్నిహితంగా వున్నప్పటికీ, వారు సమకాలీన మహమ్మదీయ భావనల వల్ల కూడా ప్రభావితులైనారని, నిస్సందేహంగా చెప్పవచ్చు. ముఖ్యంగా విగ్రహారాధన ఖండన, సాంఘిక సమానత్వం వంటి భావనలు, మహమ్మదీయ మత ప్రభావం వల్ల ఏర్పడినవే.

### I మీ అవగాహన పరీక్షించుకోండి

1) మధ్యయుగ సంస్కర్తలలో కుల వ్యవస్థను నిరశించిన మొదటి సంస్కర్త ఎవరు?

2) కబీర్ జీవితాశయమేది?

3) భక్తి ఉద్యమపు రెండు ముఖ్య ఫలితాలను తెలుపండి

## 27.3 సూఫీ మతం

BRAOU

భారతదేశంలో, మధ్య యుగంలో, సూఫీ మతానికి ప్రాముఖ్యత ఉండింది. భక్తి ఉద్యమం మాదిరి, సూఫీ మతం కూడా సాంఘిక, మత రంగాల్లో ప్రజలను ఎక్కువగా ప్రభావితం చేసింది. మన దేశంలో తురుష్కుల పరిపాలన నెలకొనిన తర్వాత, సూఫీలు మన దేశానికి వచ్చారు. పర్షియాలో 10వ శతాబ్దంలో సూఫీలు ప్రముఖ స్థానాన్ని ఆక్రమించారు. పర్షియా నుండి వారు మన దేశానికి వచ్చారు.

ప్రేమతో, మానవుడు భగవంతునిలో లీనం కాగలడన్నదే, సూఫీ మత ముఖ్య సిద్ధాంతం. ప్రేమకు ప్రాధాన్యత ఇవ్వడంలో, సూఫీ మత ప్రవక్తలు, భక్తి ఉద్యమ నాయకులను గుర్తు చేస్తారు. సూఫీలు ప్రేమకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల, ఇతర మతస్థుల పట్ల వారు సహనంతో వ్యవహరించారు. సహన స్వభావం ఉండడం వల్ల, వారు హిందువులను, మహమ్మదీయులుగా మార్చడానికి ప్రయత్నించలేదు. సూఫీ మత ప్రవక్తల్లో కొంతమంది హిందూ మతం వల్ల ప్రభావితులైనారు. భగవంతుని చేరుకోవడానికి అనేక మార్గాలుంటాయని, సూఫీలు విశ్వసించారు.

సామాన్యంగా, సూఫీలు సంఘానికి దూరంగా, ప్రత్యేక స్థలాల్లో నివసించేవారు. బహుశా, సంప్రదాయ ప్రియులైన మహమ్మదీయులు సూఫీ సూక్తులను తీవ్రంగా విమర్శించడం వల్ల, సూఫీలు ఇతరులకు దూరంగా నివసించేవారు. హిందూమతంలోని కర్మకాండకు వ్యతిరేకంగా భక్తి ఉద్యమం ప్రారంభమైనట్లే, మహమ్మదీయ మతంలోని కొన్ని సంప్రదాయాలకు వ్యతిరేకంగా, సూఫీ మతం ప్రారంభమైంది.

'ఉలేమాలు', ఖురాన్‌కు వక్ర భాష్యం చెబుతున్నారని, మతాన్ని రాజకీయాలతో ముడిపెట్టి, ఖురాన్ బోధించిన మానవత్వపు విలువలకు వ్యతిరేకంగా 'ఉలేమాలు' ప్రచారం చేస్తున్నారని కూడా, సూఫీలు 'ఉలేమాల'ను విమర్శించారు. అయితే, సూఫీలు ఇస్లాం మతానికి ద్రోహం చేస్తున్నారని 'ఉలేమాలు' ఆరోపించారు. అందుకు జవాబుగా, 'ఉలేమాలు' భౌతిక భోగాలకు లొంగిపోయారని, సూఫీలు విమర్శించారు. సూఫీలు, తిరుగుబాటును ప్రోత్సహిస్తున్నట్లు, 'ఉలేమాలు' ఆరోపించారు. అయితే, వాస్తవానికి సిద్ధాంతరీత్యా, ఇతరత్రా, సూఫీలు తిరుగుబాటుకు ఎంతో దూరంగా వున్నారు. సూఫీలు, 'పీర్' లేక 'షేక్'ల నాయకత్వంలో వివిధ వర్గాలుగా ఏర్పడ్డారు. ఈ సూఫీ వర్గాల్లోని వ్యక్తులను 'ఫకీర్లు' లేక 'దర్వీషులు' అని పిలిచేవారు.

ఉపవాసాలు, ధ్యానం, వంటి హిందూ ఆచారాలను సూఫీలు పాటించారు. సాధు, సన్యాసులను, అనేక మతాలను, విశ్వసించి గౌరవించే, భారత భూమి, సూఫీ సిద్ధాంతాల అభివృద్ధికి చాలా అనుకూలించింది.

## II మీ అవగాహనను పరీక్షించుకోండి

1) సూఫీలు, మన దేశానికి ఎక్కడి నుండి వచ్చారు?

2) సూఫీల ముఖ్యమయిన రెండు భోధనలు తెలుపండి.

3) గురునానక్ బోధనలలో రెండు ముఖ్య బోధనలు తెలుపండి.

4) గురు అర్జున్‌ను ఎవరు చంపినారు?

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## 27.5 సంగ్రహంగా

1) క్రీ.శ. 11వ శతాబ్దంలో ప్రారంభమయిన భక్తి ఉద్యమం, సంస్కరణోద్యమం. ఈ ఉద్యమ నాయకులు మతానికి సంబంధించిన కర్మకాండను విమర్శించినారు. భగవంతుని భక్తిమార్గం ద్వారానే చేరవచ్చని వారు భోధించినారు.

2) భక్తి ఉద్యమంలో, ముఖ్యమయిన నాయకులలో ప్రముఖులు, రామానంద, కబీర్. కుల వ్యవస్థను రామానందుడు తీవ్రంగా విమర్శించినాడు. కబీర్, దేవుడొక్కడే అని భోదించి, హిందూ-మహమ్మదీయ ఐక్యతకు కృషి చేసినాడు.

3) భక్త ఉద్యమం చాలా మంది నిమ్న కులాల ప్రజలను ప్రభావితం చేసింది.

4) హిందువులలో భక్తి ఉద్యమం వలె, మహమ్మదీయులలో సూఫీ ఉద్యమం కూడా ఒక సంస్కరణోద్యమం. వీరు ఛాంధసత్వాన్ని, మతాన్ని రాజకీయాలతో ముడిపెట్టడాన్ని నిరసించారు.

5) సిక్కుమత స్థాపకుడు, గురునానక్, హిందూ-మహమ్మదీయ ఐక్యతను బోధించి, కుల వ్యవస్థను, మతంలో కర్మకాండను విమర్శించినాడు.

6) మొగల్ రాజుల కాలంలో, సిక్కులు-మహమ్మదీయుల మధ్య ఘర్షణ ప్రారంభం కావడంతో, సిక్కు మతం, సైనిక బలాన్ని సమకూర్చుకుంది.

## 27.6 మీ అవగాహనను పరీక్షించుకోండి: జవాబులు

I 1) రామానంద

2) హిందూ-మహమ్మదీయ ఐక్యత ఏర్పాటు చేయుట, సమాజంలో కుల భేదాలు తొలగించుట.

3) a) భక్తి ఉద్యమం వల్ల, హిందూ మతంలో కర్మకాండకు ప్రాముఖ్యత తగ్గింది

b) సంస్కరణోద్యమ నాయకులు, కుల వ్యవస్థపై చేసిన దాడుల వలన, హిందూ మతంలోని నిమ్న కులాల పరిస్థితి సాంఘికంగా మెరుగయింది.

II 1) పర్షియా

2) సూఫీల ముఖ్యబోధనలు

a) భగవంతుని చేరుటకు అనేక మార్గాలు వుండవచ్చు.



BRAOU

b) మతంలో ఛాందసత్వం ఉండకూడదు. మతాన్ని రాజకీయాలతో ముడపెట్టకూడదు.

## 27.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయుము

1) మధ్యయుగ భారతంలో 'భక్తి ఉద్యమం' పుట్టుక, పెరుగుదల, ప్రభావాన్ని గూరి౧ చర్చించుము.

2) మధ్యయుగ భారతంలోని 'సూఫీ' ఉద్యమాన్ని గూర్చి తెలుపుము.

3) సిక్కు మత ఆవిర్భావం, పెరుగుదలను వర్ణించుము.

II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1) భక్తి ఉద్యమ మౌలిక లక్షణాలను వివరించుము.

2) భక్తి ఉద్యమానికి రామానందుడు చేసిన సేవ ఎట్టిది?

3) కబీర్‌పై ఒక లఘు వ్యాఖ్య రాయుము.

4) సూఫీ మత ముఖ్యభావనలేమిటి?

5) గురునానక్ బోధనల ప్రాముఖ్యతను తెలుపుము.

6) భారతదేశంలోని సూఫీ శాఖలు, వాటి అధిపతులను గురించి రాయుము.

## 27.8 ఉపయుక్త గ్రంథాలు.


| | | | |
|---|---|---|---|
| 1. | Carpenter, J.E. | : | *Theism in Medieval India* |
| 2. | Iswari Prasad | : | *History of Medieval India from 647 to 1526 A.D.* |
| 3. | Kushwant Sing | : | *A History of the Sikhs, Vol. I* |
| 4. | Lal, K.S. | : | *The Twilight of the Sultanate* |
| 5. | Majumdar, R.C (Ed) | : | *History and Culture of the Indian people Vol. IV Bharatiya Vidya Bhavan series* |
| 6. | Mehta J.C. | : | *Advanced study in the History of Medieval India Vol. I.* |
| 7. | Panikkar, K.M. | : | *A Survey of Indian History* |
| 8. | Sen, K.M. | : | *Medieval Mysticism in India* |
| 9. | Tarachand | : | *Influence of Islam on Indian culture* |
| 10. | Westcott | : | *Kabir and the Kabir panth* |
| 11. | Yousuf Hussain | : | *Glimpres of Indian Culture* |
| 12. | వారణాసి యశోదా దేవి, బి.యస్.యల్.హనుమంతరావు | : | భారతదేశ చరిత్ర-సంస్కృతి, ప్రథమ భాగం తెలుగు అకాడమి, ప్రచురణ. |


B R A O U



— కే. సుబ్రమణ్యాం.

## మీ అవగాహన పరీక్షించుకోండి

1) కాకతీయ రాజ్యస్థాపకుడెవరు?

2) గణపతి దేవుని రెండు ముఖ్యమయిన ఘనకార్యములను తెలుపుము.

3) కాకతీయులలో చివరి రాజెవరు?

4) కాకతీయ రాజ్యంలో ముఖ్యమయిన పరిపాలనా విభాగములేవి?

5) వ్యవసాయ పనులకు నీటి సదుపాయాన్ని కల్గించుటకు కాకతీయ రాజులేమి చేసిరి?

6) మారన, కేతన, రచనలను తెలుపుము.

## 28.3 హోయసాలులు

### 28.3.1 పుట్టు పూర్వోత్తరాలు

కాకతీయుల వలెనే హోయసాలు కూడ, కళ్యాణి చాలుక్యులకు సామంతులుగ నుండి, తర్వాత స్వతంత్రులైనట్లు ప్రకటించినవారే. తమ అధికారం ఉచ్చస్థితిలో నున్నపుడు, వారు కర్ణాటక రాష్ట్రమంతటికి అధిపతులుగా ఉండినవారే.

హొయసాలులు చిక్మగళూరు జిల్లాలోని సోళేపూరు (పూర్వపుశశకపుర)కు చెందినవారని, శాసనాలు తెల్పుతున్నాయి. వారి వంశం "యదు"వుతో ప్రారంభమైనట్లు తెలుస్తుంది. ఈ రాజవంశంలోని మొట్టమొదటివాడు "సళు"డనేవాడు. అతడు దేవిని ఆరాధించుచున్న సమయాన, ఒక పెద్దపులిని చంపెనని, ఆ సంఘటన తర్వాతనే, ఆ వంశానికి హోయసల లేక పొయ్‌సల అని పేరు వచ్చెనని, చెప్తున్నారు. ఈ కథను మినహాయించినచో, 'సళు'డనే వాడు రాజ్యం చేసెనని చెప్పుటకు ఆధారమేదియు లేదు. సళుడు బహుశః స్థానిక నాయకుడై యుండవచ్చును. ఇతని అనంతరీకులు, నృపకాముడు, వినయాదిత్యుడు, ఎరియంగ, మొదటి బల్లాలుడు వరకు, పరిసర ప్రాంత నాయకులనోడించి పొందిన ప్రయోజనాలను, సుస్థిరం చేయడానికి ప్రయత్నించారు. వారిలో వినయాదిత్యుడు క్రీ.శ. 1047 నుండి సుమారు 50 సంవత్సరాల పరిపాలన చేశాడు. తన సార్వభౌములగు మొదటి సోమేశ్వరునికి, తర్వాత రెండవ సోమేశ్వరునికి, అతడు సహాయపడుచుండేవాడు. రెండవ సోమేశ్వరుని అణచివేసిన ఆరవ విక్రమాదిత్యునికి వినయాదిత్యుడు సామంతుడగుట తప్పనిసరి అయ్యింది. వినయాదిత్యుని కుమారుడు ఎరియంగ, ధారా దుర్గంపై దాడి చేసి చక్రకొట్టంను వశపరచుకొన్నాడు. ఇతని సాహసకృత్యం, తీవ్ర చర్యకు పూనుకొనునట్లు చేసింది. పర్యవసానంగా, పరమార జగద్దేవుడు ద్వారసముద్రంపై దాడి వెడలినాడు. కాని, ఎరియంగ కుమారులైన బల్లాల, విష్ణువర్ధనులు ఈ దాడిని విజయవంతంగా ఎదుర్కొనగలిగారు. ఎరియంగ కొద్ది కాలం మాత్రం రాజ్యమేలినాడు. తర్వాత, అతని జ్యేష్ఠ పుత్రుడు మొదటి బల్లాలుడు రాజ్యానికి వచ్చాడు. అతని అనంతరం అతని సోదరుడు విష్ణు వర్ధనుడు సింహాసనమధిష్ఠించాడు.

### 28.3.2 విష్ణు వర్ధనుడు

హోయిసల రాజ్యానికి ఘనతను, గౌరవాన్ని తెచ్చినవాడు, క్రీ.శ. 1110 నుండి 1152 వరకు పాలించిన విష్ణువర్ధనుడు. అతను సాధించిన విజయాలలో, చోళుల నుండి గంగవాడి నాక్రమించుట ముఖ్యమైంది. 'తలకాడు గొండ', ఇతలకాడు విజేత', అనే బిరుదులతో అతడు నాణేలను జారీచేసాడు. 'గంగవాడి'కి 'తలకాడు'

ఈ సోదరులిరువురును కాకతీయ ప్రతాపరుద్రుని కొలువులో నుండేవారని క్రీ.శ. 1323లో ఆ రాజు చెఱ పట్టబడిన తర్వాత వీరిరువురు కంపిల రాజ్యంలో క్రీ.శ. 1321-28 వరకు తలదాచుకొని యుండిరనియు, పిమ్మట ఆ రాజ్యంపై మహమ్మద్-బిన్-తుగ్లక్ దాడిచేసి, వీరిరువురను బందీలుగా ఢిల్లీకి గొంపోయెననియు, కొన్ని కథనాలవలన తెలుస్తూంది. దక్షిణ ప్రాంతంలోని హిందువులు తిరుగుబాటు చేసినప్పుడు, ఢిల్లీ సుల్తాన్ ఈ సోదరులిరువురను బందీనుండి విముక్తులను చేసి, ముస్లిమ్‌ల ఆధిపత్యాన్ని పునఃప్రతిష్ఠించు పనిమీద తిరిగి దక్షిణానికి పంపాడు. ఈ కాలంలో వారి కార్యకలాపములెట్లు జరిగినవో తెలియదుగాని, వారు క్రీ.శ. 1336 నాటికి స్వతంత్రులు కాగలిగారు. నాటికి దశాబ్దపు పూర్వం ఆంధ్రతీర ప్రాంతంలోని ముసునూరు రాజులు, రెడ్డిరాజులు, తుగ్లక్‌ల ఆధిపత్యాన్ని వదిలించుకొనిన మార్గమునే, వీరును అవలంబించారు. హిందూరాజులు సఫలీకృతులగుటకు, వారికి స్వాతంత్ర సముపార్జనయందుకల అత్యుత్సాహమొకటియేగాక, మహమ్మద్-బిన్-తుగ్లక్ రాజధానిని ఢిల్లీ నుండి దౌలతాబాద్‌నకు మార్చుటవంటి విపరీత విధానాలవలన ఏర్పడిన పరిస్థితులు కూడా తోడ్పడ్డాయి.

విజయనగర సామ్రాజ్యానికి, రెడ్డిరాజుల తోడను, హోయసలుల తోడను క్రీ.శ. 1347 నాటికి స్థిరస్థాపన చేసికొన్న గుల్బర్గ పాలకులైన బహ్మనులతోను, సంఘర్షణలు సంభవించుచుండినాయి. క్రీ.శ. 1346 నాటికి, విజయనగర ప్రభువులు హోయసల రాజ్యప్రాంతాలను ఆక్రమించారు. రెడ్లతోను, బహ్మనులతోను, ఎడతెగని వైరం కొనసాగుచుండింది. హరిహర, బుక్కరాయలుల పాలనా కాలమునందే వీరి సామ్రాజ్యం నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించి, ఉదయగిరి ప్రముఖమైన కోటగా నిర్మింపబడుట, ఒక రాష్ట్రానికి రాజధానిగా ఏర్పడుటయు జరిగింది. కృష్ణానది పర్యంతం, తమ ఆధిపత్యాన్ని విస్తరించుటకు వారి ప్రయత్నాలు సాగినాయి. ఈశాన్య ప్రాంతాధిపతులతో కృష్ణానది ప్రకృతిసిద్ధమైన సరిహద్దు కాగలదు. ఈ ఆశ సఫలీకృతమగుటకు, విజయనగర రాయలకు చాలా కాలం పట్టింది. రెండవ హరిహర, మొదటిదేవరాయలవంటి రాజులు ఈ దిశగా తమ ఆధిపత్యాన్ని వ్యాపింపజేయుటకు ప్రయత్నాలు చేశారు. కుమారగిరి రెడ్డి పాలనా కాలంలో (క్రీ.శ. 1386-1402) రాజమండ్రిలో రెడ్డిరాజ్య సంస్థాపన జరుగడం, తదనంతరం రాజమండ్రి కాటయవేమునికి, కొండవీటి పెదకోమటి వేమునకు ఘర్షణ చెలరేగడం, విజయనగర రాయలు రాజమండ్రి రెడ్లతో స్నేహంచేసి, కొండవీటి రాజులకు నష్టం కలుగజేసి, తమ ఆధిపత్యాన్ని పెంచుకొనుటకు అవకాశమిచ్చింది. క్రీ.శ. 1424 నాటికి, కొండవీటి రెడ్డిరాజ్యమంతరించి, దాని స్థానమున విజయనగర సామ్రాజ్యం విస్తరించింది. రాజమండ్రి రెడ్డిరాజ్యం, 25 సంవత్సరాలు మాత్రం నిలద్రొక్కుకొనగల్గింది. కాని, అంతలోనే కటక్ గజపతులు దాని నాక్రమించుకొన్నారు.

తమ పాలనాకాలం కడవరకు, సంగమ రాజులు తమ మరొక శత్రువైన బహ్మనీవంశాన్ని ప్రతిఘటించవలసి వచ్చింది. ఈ సందర్భాలలో రాయల విజయాలు వారి శాసనాలలో ఉల్లేఖితాలైనను, ముస్లిమ్‌లు వ్రాసిన వృత్తాంతాలలో సుల్తాన్‌లే గెలుపు సాధించినట్లు పేర్కొనబడింది. బహ్మనీయులకు, విజయనగర రాజులకు గల సంబంధాలు, తర్వాతి అధ్యాయంలో వివరింపబడ్తాయి. వారిరువురి మధ్య జరిగిన యుద్ధాలు చాలా వరకు కృష్ణా - తుంగభద్ర అంతర్వేదిని, రాయచూరు అంతర్వేదిని వశపరచుకొనుటకు, వాటిపై ఆధిపత్యాన్ని పొందుటకు జరిగాయి. ఈ ప్రాంతాలు చాలా సారవంతములైనవగుటచే, ఈ సామ్రాజ్యాధిపతులిరువురు వాని నాక్రమించుకొనుటకు యత్నించారు. ఇరువురునుకూడా వారి రాజ్యాలలోనున్న అంతర్వేది ప్రాంతంలోని వివిధ భాగాలలో అధికారం చెలాయించేవారు. అంతర్వేది ప్రాంతాలపై తమ అధికారాన్ని పునఃసంస్థాపించుటకు, రాయల దాడులు చాలా వరకు పరిమితాలైనను, బహ్మనీ సైన్యాలు హంపీపైన పెక్కుమారులు దాడిసలిపి విజయనగర భూభాగాలను ధ్వంసం చేశాయి.

దక్షిణమంతయు తమ ఆక్రమణలో నుండుటవలన విజయనగర రాజులు బహ్మనీ దాడులను తట్టుకొనగలిగారు. క్రీ.శ. 1346 నాటికి పూర్వమే, హోయసలనాశనం జరిగినట్లును, వారి కన్నడ ప్రాంతమునంతయును తమిళ ప్రాంతములో కొంత భాగమును విజయనగర రాజులు స్వాధీనము చేసికొనినట్లు ఇదివరలో చెప్పబడింది. క్రీ.శ. 1335 నాటికి, దక్షిణాగ్రమున స్వతంత్ర ముస్లిం రాజ్యమేర్పడింది. క్రీ.శ. 1365-70 సంవత్సరాల మధ్య, బుక్కరాయల కుమారుడైన కుమార కంపణ ఈ ముస్లిం రాజ్యాన్ని ఓడించుట వలన, విజయనగర రాజులు దక్షిణాగ్ర భాగమునకు కూడా అధిపతులయ్యారు. మొదటి బుక్కరాయల పుత్రుడైన రెండవ హరిహర రాయల పాలనా కాలంలో, ముస్లిమ్‌ల నుండి గోవా, చౌల్, దభోల్ రేవులు బలాత్కారముగా లాగికొనబడినాయి. సింహళం కూడా రాయలకు కప్పం చెల్లించేది.

సంగమ వంశజులైన రాయలు తమ కడపటి సంవత్సరాలలో కటకమునకు చెందిన గజపతుల ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వచ్చింది. క్రీ.శ. 1435 నుండి కపిలేశ్వరుడు (1435-70), అతని అనంతరీకులైన పురుషోత్తముడు (1490-97), ప్రతాపరుద్రుడు (1497-1538), ఒక శతాబ్దంపాటు కటక్ రాజ్యాన్ని పాలించి,

BRAOU

దక్షిణభారత రాజకీయాలపై తమ ప్రభావాన్ని చూపారు. రెండవ దేవరాయల (1422-46) అనంతరీకులైన విజయనగర రాజులు బలహీనులు, విషయలోలురు, దౌష్ట్యమునకు అలవాటుపడిన వారును అగుటవలన, సామ్రాజ్యాన్ని రక్షించుకొనలేక పోయారు. దాని ఫలితంగా కపిలేశ్వర గజపతి విజయనగర సామ్రాజ్య ఈశాన్య ప్రాంతాలైన కొండవీడు, ఉదయగిరి మున్నగు వాని నాక్రమించి, తిరుచినాపల్లి వరకును దాడిసాగించాడు. అంతర్గత బలహీనతలవలనను, బయటినుండి చెలరేగిన ప్రమాదం వలనను, సంగమ వంశం పతనం చెందింది. దానిస్థానే సాళువవంశం అధికారంలోనికి వచ్చింది.

### 29.2.2 సాళువ నరసింహుడు

సాళువ నరసింహుడు చంద్రగిరి పాలకుడు. అతడు చాలాకాలం సంగమ రాజులకు సామంతుడుగనే ఉండినాడు. విజయనగర పరిస్థితులు విషమించుటతో తాను సింహాసన మధిష్ఠించినచో వానిని చక్కపరచవచ్చునని తలచినాడు. ప్రసిద్ధి చెందిన కృష్ణదేవరాయల తండ్రియైన తుళువ నరసనాయకుని సహాయంతో నాతడు విజయనగర సింహాసనం పొందగలిగాడు. అతని రాజ్యపాలన క్రీ.శ. 1486-91 సంవత్సరాల మధ్య జరిగింది. తరువాత తన కుమారులిరువురకు తుళువ నరసనాయకునే రాజప్రతినిధిగా (రీజెంటు), నియోగించినాడు. నరసనాయకుడు వారియందు భక్తివిశ్వాసాలు ప్రదర్శించినను, అతని పెద్ద కుమారుడైన వీరనరసింహుడు సింహాసనాన్ని బలాత్కారంగా ఆక్రమించి, తుళువ వంశాన్ని స్థాపించాడు.

### 29.2.3 తుళువ వంశం -- కృష్ణదేవరాయలు

తుళువ వంశజులలో ఎక్కువ ప్రఖ్యాతి కన్న ప్రభువు కృష్ణదేవరాయలు (1509-29). ఈతడు సింహాసనాధిష్ఠుడైన వెంటనే ప్రతాపరుద్ర గజపతి, బీజాపుర సుల్తానైన యూసఫ్ ఆదిల్‌షా, విజయనగర రాజ్యంపై దండెత్తారు. కాని, వీరిరువురిని కృష్ణదేవరాయలు త్వరలోనే నిర్జించి, 'గజపతి గజకూట పాలక,' 'పరిభూత సురత్రాణ'అని ప్రస్తుతింపబడినాడు. అయినప్పటికీ రాయలీ శత్రువులను తన పాలనాకాలంలో మరల ఎదుర్కొనవలసి వచ్చింది. అట్లే తనకవిధేయుడైన ఉమ్మత్తూరు రాజును తిరిగి సామంతునిగా చేసికొన్నాడు. క్రీ.శ. 1511లో, రాయలు, రాయచూరును వశం చేసుకొని, గుల్బర్గా వరకు దాడిని సాగించి, అచ్చట బహ్మనీసుల్తాన్ మహమూద్ మంత్రియు, రక్షకుడును అయిన అమీర్‌బరీద్ నోడించి పిదప, బీదర్‌లో బందీగానున్న సుల్తాన్ మహమూద్‌ను విడిపించి 'యవనరాజ్య స్థాపనాచార్య' బిరుదును పొందినాడు. క్రీ.శ. 1513 నాటికి, అతని సైన్యాలు కటక్‌చేరి గజపతినోడించినట్లు, పర్యవసానంగా ప్రతాపరుద్రగజపతి రాజీకి దిగి వచ్చినట్లును, తన కుమార్తెను కృష్ణదేవరాయల కిచ్చి వివాహం జరిపించినట్లు తెలుస్తూంది. రాయలు ప్రతాపరుద్రునకు, కృష్ణానదికి ఉత్తరంగా ఉన్న భూభాగాన్నంతయు ఇచ్చివేశాడు.


BRAOU

కృష్ణదేవరాయలు కళింగ దండయాత్రలో నిమగ్నుడైనప్పుడు, బిజాపుర సుల్తాన్ ఇస్మాయిల్ ఆదిల్‌షా, రాయచూర్ దుర్గాన్ని వశపరచుకొన్నాడు. గజపతిపై విజయం పొందగనే క్రీ.శ. 1520లో కృష్ణదేవరాయలు రాయచూరుపై దండెత్తి విజయాన్ని సాధించాడు. ఈ యుద్ధంలో అతనికి, పోర్చుగీసువారి సహాయం కూడా లభించింది. రాయచూర్ విజయంతో, సుల్తాన్‌లకు విజయనగర రాజ్యమంటే భయం పుట్టింది. ఆదిల్‌షా, కృష్ణరాయలతో సంధి చేసుకొనుటకు, అసద్‌ఖాన్ లారీని పంపాడు. కాని ఈతని కుతంత్రం వలన, కృష్ణదేవరాయలు గుల్బర్గ, బిజాపురాల వరకు దండయాత్ర సాగించవలసి వచ్చింది. ఆదిల్‌షా తనను కలియకపోవటంతో కోపోద్రిక్తుడైన రాయలు గుల్బర్గ దుర్గాన్ని నేలపాలు చేశాడు. ఇచట నుండి బిజాపురం వెళ్లి, కొంతకాలం ఆ నగరాన్ని ఆక్రమించుకొన్నాడు. గుల్బర్గవద్ద మహమూద్ బహ్మనీ పుత్రులను చెరనుండి విముక్తులను చేశాడు.

కృష్ణదేవరాయలు యోధుడేకాక రాజనీతిజ్ఞుడు, పరిపాలనాదక్షుడు, కవి, సాహిత్యపోషకుడు. రాజు పరిపాలించవలసిన విధం, రాజనీతిజ్ఞత మొదలైన విషయాలను తన 'ఆముక్తమాల్యద' గ్రంథమున వివరించినాడు. 'అష్టదిగ్గజాలు' అనబడు ఎనిమిది మంది సుప్రసిద్ధ కవులను పోషించినాడు. గోపుర నిర్మాణమేగాక, తటాక ప్రతిష్ఠాదులు చేసి ప్రజలు మన్ననలు పొందిన మహాప్రభువు కృష్ణరాయలు.

కృష్ణరాయల అనంతరం అచ్యుతరాయలు (1529-42) రాజ్యానికి వచ్చాడు. కృష్ణరాయలతో పోల్చిచూచిన యెడల, ఈతడు సాధించిన కార్యాలు చాలా స్వల్పం. దానికి ముఖ్యమగు కారణం, అరవీడు. వంశజుడును, కృష్ణరాయల అల్లుడును అయిన అళియ రామరాయలు చేసిన కుట్రలు, కుతంత్రాలే. క్రీ.శ. 1542 నాటికి, అచ్యుతరాయల సోదరుని పుత్రుడైన సదాశివరాయలను సింహాసనాధిష్ఠుని చేయుటలో, రామరాయలు విజయం

16వ శతాబ్దంలో
బహమనీ రాజ్యాలు
విజయనగర
రాజ్యం



B RAOU

గల సంబంధాలను గురించి, పండితులలో భేదాభిప్రాయాలు కలవు. హోయసలులు, సంగమ వంశజులు కలసికట్టుగా నుండి ముస్లింలతో పోరు సలిపిరని, కొందరు పండితుల అభిప్రాయం. అట్టి మైత్రిగాని, సంధిగాని, ఏదియులేదని మరికొందరి అభిప్రాయం. చివరకు క్రీ.శ. 1342లో మూడవ బల్లాలుడు కొప్పం వద్ద జరిగిన యుద్ధంలో చంపబడ్డాడు. అతనితో హోయసల చరిత్ర అంతమైనట్లే భావింపవచ్చు.

### 28.3.5 సాంఘిక పరిస్థితులు

వర్ణాశ్రమ ధర్మరక్షకులుగా హోయసలులు వారిని వారు వర్ణించుకొన్నారు. సాంప్రదాయ సిద్ధమైన చాతుర్వర్ణ పద్ధతి అనేక శాఖోపశాఖలతో కొనసాగుచుండింది. వానిలో సాధారణంగా ఉన్న ఆచారాలకు, తగిన మర్యాద రాజులు చూపవలసి ఉండేది. హోయసాల వంశానికి చెందిన రాజులలో ఒకరు కులాంతర మిశ్రమం జరుగకుండా చూచితినని గొప్పగా చెప్పుకొన్నాడు. ఈ కాలంలో 'సెట్టిలు' లేక వర్తకులు ప్రముఖమైన పాత్ర నిర్వహించారు. అటులనే వాణిజ్య వృత్తినవలంబించిన మిగిలిన కులాల వారును ('వీరబలంజాలు'), చేతివృత్తిగాగల కంసాలులు, వడ్రంగులు, తాపీ పనివారు మున్నగు వారును గణనీయమైన వారుగా గుర్తింపబడ్డారు. రాజులు 'గరుడ'లనే అంగరక్షకులను నియమించేవారు. ఈ ఉద్యోగం కాకతీయుల కాలంనాటి 'లెంక' ఉద్యోగులను పోలింది.

సమాజంలో స్త్రీలకు గౌరవ స్థానముండేది. ఉన్నత శ్రేణులకు చెందిన స్త్రీలు సకల విద్యాపారంగతులు. కొంతమంది రాణులు రాజ్యపాలన చేసేవారు. విష్ణువర్ధనుని రాణి సంతాలదేవి, గానకళావేత్త, నృత్య కళాప్రవీణ. వీరశైవ మతం కూడా స్త్రీకి గౌరవస్థానమిచ్చింది.

వరి, జొన్న ప్రజలకు ముఖ్యమైన ఆహార పదార్థాలు. పాలు, పాలనుండి ఉత్పత్తి అగువదార్థాలు. అరటి, మామిడి, పనస మొదలగు పండ్లు తరచుగా ఉపయోగించుచుండేవారు.

### 28.3.6 ఆర్థికవ్యవస్థ

కాకతీయులవలెనే హోయసలులు కూడా క్రొత్తగా భూములను కృషియోగ్యంగాచేసి సాగుచేయుటకు ప్రజలకు ప్రోత్సాహమిచ్చినారు. ఆ ప్రాంతాలకు వచ్చి స్థిర నివాస మొనర్చుకొనువారికి కొన్ని రాయితీలు ఇచ్చేవారు. చెరువులను త్రవ్వించి, జలాశయాలను నిర్మించి, పంట భూములకు కాలువలద్వారా నీరు సరఫరా చేసేవారు. చెరువులకు, కాలువలకు చేయాల్సిన మరమ్మతులు చేయడం గ్రామ సభకు అప్ప చెప్పేవారు.

గ్రామంలో అనేక పరిశ్రమలు వర్ధిల్లెడివని శాసనాలలో పేర్కొనబడింది. బంగారం, వెండి, రాగి, ఇత్తడి, ఇనుము మున్నగు లోహాలతోను, కఱ్ఱతోను వస్తువులు చేయుట, వస్త్రాలనేత మున్నగు గృహ పరిశ్రమలు వీనిలోనివి. ధాన్యాలు, వస్త్రాలు, నూనెలు, పశువులు మున్నగునవి కొనుటకు, అమ్ముటకు కొన్ని అంగడిశాలలు ఉండేవి. గుఱ్ఱాలు, ఏనుగులు, ముత్యాలు మున్నగునవి దిగుమతి చేసికొనుచున్నట్లును, సన్నని బట్టలు, పోకచెక్కలు మున్నగునవి ఎగుమతి చేయుచున్నట్లును చేసికొనుచున్నట్లును, సన్ననిబట్టలు, పోకచెక్కలు మున్నగునవి ఎగుమతి చేయుచున్నట్లును చెప్పుటకు ఆధారాలు కలవు. మాళ్వ, కళింగ, చోళ, పాండ్య రాజుల అవసరాలన్నీ తాను తీర్చేవాడనని, ఒక వర్తకుడు తన అధిక్యతను చాటుకొన్నాడు. దీనినిబట్టి ఆనాటి వాణిజ్య వ్యాపారాలెంత చురుకుగా, విస్తృతంగా జరుగుచుండెడివో తెలియనగును.

### 28.3.7 మతం:

హోయసలుల కాలంలో మూడు ముఖ్యమైన మతాలు - జైనమతం, శైవమతం, వైష్ణవమతం వర్ధిల్లాయి. హోయసలుల జన్మస్థలమైన సోశపూర్, జైన మతానికి కేంద్రం. జైనసన్యాసియైన సుదత్త, హోయసల రాజ్యాన్ని పావనం చేశాడు. తొలి హోయసల రాజులు జైనమత ప్రచారకుల ఉపదేశం ప్రకారం నడచుకొనేవారు. రామానుజుల ప్రభావంవలన విష్ణువర్ధనుడు వైష్ణవ మతావలంబియైనను, జైనమతాన్ని పోషించుట కొనసాగించుచునే యుండినాడు. అతని భార్య సంతాలదేవి, జైనమతాన్నవలంబించింది. విష్ణువర్ధనుని అనంతరీకులు, వారి ఆస్థాన ఉద్యోగులు జైనమత ప్రచారకుల భక్తులు. రాజధానీ పట్టణం ద్వారా సముద్రంలో జైన దేవాలయాలు నిర్మించడానికి వారే కారకులు.

హోయసలులు ఇతర మతాలను కూడా ప్రోత్సహించి పోషించారు. వీరిలో కొంతమందిని శైవమత రక్షకులనిగాక, వైష్ణవ మత యోధులని కూడా పిలిచేవారు. దీనివలన వారన్ని మతాలను గౌరవించి, వానికన్నిటికీ ప్రోత్సాహమిచ్చి పోషించెడివారని తెలుస్తూంది. ఈ కాలముదు కర్ణాటక ప్రాంతంలో వీరశైవ మతం ప్రజాదరణ, జనప్రీతి పొందింది.

### 28.3.8 కళ

పూర్వం కళ్యాణ చాళుక్యులకు సామంతులైన హోయసలులు, తమ ప్రభువులు పోషించిన వాస్తు, శిల్ప కళలను తాము కూడా అనుసరించారు. కాని, తమ వ్యక్తిత్వం ప్రత్యేకంగా సూచించురీతులను, కళకు సమర్పించారు. కర్ణాటకంలో వారు రమారమి 80 దేవాలయాలను స్థాపించారు. బేలూరు, హాలేబీడ్, సోమనాథపురాలలోని దేవాలయాలు ప్రసిద్ధాలు.

ఈ కాలంలని దేవాలయాలు మూడు భాగాలుగా నిర్మితాలైనాయి. అవి గర్భగృహం (మూల విరాట్ ప్రతిష్ఠింపబడిన ప్రదేశం), దాని కనుబంధంగా ఒక నడవ, దాని ప్రక్కన స్థంభాలపై నిర్మింపబడిన విశాలమైన గది. ఆలయం మూలస్థానం నక్షత్రరూపం కలది. ఆలయ ప్రదక్షణానికి దారిగా కూడా ఉపయోగపడు ఎత్తైన చదునుపై ఆలయ నిర్మాణం చేసేవారు. దానికి క్రిందుగా ఏనుగులు కాని, అశ్వకులుగాని, పుష్పాలుగాని వరుసగా తీర్చి, శిల్పిచే చెక్కబడిన పట్టీ ఉండేది. గోడలలోని గూడులలో దేవతా విగ్రహాలు నిలువబడేవి స్తంభాలు, గోపురాలు, శిల్ప సౌందర్యంతో నిండియుండేవి.

### 28.3.9 సాహిత్యం

హోయసలుల కాలంలో సంస్కృతం, కన్నడంలోని పూర్వ గ్రంథాల నధ్యయనం చేయుటయేగాక ఆ భాషలలో ననేకమైన క్రొత్త రచనలు సాగినాయి. రామానుజుడు విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని, మధ్వాచార్యుడు ద్వైత సిద్ధాంతాన్ని ఈ కాలంలోనే ప్రతిష్టించారు. ఈ ఇరువురు ప్రబోధకులకు కర్ణాటకంతో సంబంధముండుటవలన, వారి రచనలు, అక్కడి విద్వాంసులు పరిశీలించియే యుందురు. రామానుజుడు సంస్కృతంలో 'బ్రహ్మ సూత్రా'లపైన, 'భగవద్గీత'పైన వ్యాఖ్యానాలు రచించాడు. మధ్వాచార్యుడు కూడా 'బ్రహ్మసూత్రా'లపై వ్యాఖ్యానం చేశాడు. 'ఋగ్భాష్య'మను గ్రంథాన్ని వ్రాశాడు. వీరి రచనల వెను వెంటనే, అనేక వేదాంత గ్రంథాలు సంస్కృతంలో వెలువడ్డాయి. అయితే, ఈ కాలంలో అద్వైత సిద్ధాంత గ్రంథాలకు కూడా లోటులేదు. ఈ కాలంలోని లౌకిక గ్రంథాలలో విద్యాచక్రవర్తి కృత 'గద్య కర్ణా మృతం' ఎన్నదగింది. అతని పేరేగల అతని మనుమడు, 'రుక్మిణీ కళ్యాణం'ను రచించడమేకాక 'కావ్యప్రకాశ,' 'అలంకార సర్వస్వం'లపై వ్యాఖ్యానలు రాసినాడు.

కన్నడ కృతులలో హరిహర దేవుని 'గిరిజా కళ్యాణం' చాలా ప్రాముఖ్యం కలది. కాళిదాసుని 'కుమార సంభవం' మార్గదర్శక గ్రంథంగా, ఈ రచన చేయబడింది. ఈ రచయితయే 'రగళె' అని పిలువబడు వంద గ్రంథాలలో శైవ, వీరశైవ, భక్తుల జీవిత గాథలను వివరించాడు. రుద్రభట్టుని 'జగన్నాథ విజయ' గ్రంథంలో కృష్ణభగవానుని జీవితం చిత్రింపబడింది. 'నేమినాథ పురాణ'మను జైన గ్రంథాన్ని నేమిచంద్రుడు రచించాడు. పైనుదహరించిన గ్రంథాలను పరిశీలించిన ఆయా అవసరాలకు అనువైనట్లుగా కన్నడ భాషనెట్లు తీర్చిదిద్దారో తెలియగలదు.

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

1) హోయసాలులు ------------------------ సామంతులు

2) మాలిక్ కపూర్, హోయసాలుల రాజ్యాన్ని ఏ సంవత్సరములో ఆక్రమించినాడు.

3) కన్నడంలో 'గిరిజా కళ్యాణం' ఎవరు రాసిరి?

## 28.4 సంగ్రహంగా

1) కాకతీయులు ఆంధ్రదేశంలో క్రీ.శ. 11వ శతాబ్దం నుండి 14వ శతాబ్దం వరకు పరిపాలించినారు. గణపతిదేవుడు, రుద్రమదేవి, ప్రతాపరుద్రుడు కాకతీయులలో ముఖ్యులు.

2) కాకతీయులు వారి సాహిత్య, కళ, పోషణకు ప్రసిద్ధి చెందినారు. హనుమకొండ, పాలంపేట,పిల్లల మర్రిలోని దేవాలయాలు వారి వాస్తు కళకు మంచి నిదర్శనాలు.

3) కర్నాటక ప్రాంతంలో కాకతీయ సమకాలీనులు, హోయసాలులు. వారిలో అందరికంటే గొప్పరాజు మూడవ వీరబల్లాలుడు.

4) హోయసాలులు కూడా కళ, సాహిత్యాన్ని పోషించినారు. వారు చాళుక్య వాస్తుకళ శైలిని కొనసాగించినారు. ఈ కాలంనాటి గొప్ప దేవాలయాలు, బెలూర్, హాల్‌బేడ్, సోమనాథపురంలో ఉన్నాయి.

## 25.5 మీ అవగాహన పరీక్షించుకోండి – జవాబులు

I. 1) మొదటి బేత

2) a) అతను (గణపతి దేవుడు) బెజవాడను ఆ సమీపములో ఉన్న దివి ద్వీపమును జయించినాడు.

b) నెల్లూరు రాజ్యంలో పౌరసత్వపు తగాదాలో జోక్యం చేసుకొని చోడతిక్కనను, నెల్లూరుకు రాజుగా చేసినాడు.

3) ప్రతాపరుద్రుడు

4) నాడు, స్థలం, గ్రామ

5) మారన మార్కండేయ పురాణమును రచియించెను. కేతన, దశకుమార చరిత్ర. విజ్ఞానేశ్వరీయం, ఆంధ్రభాషా భూషణములను రచించినాడు.

b) కాకతీయులు కాలువలు, చెరువులు త్రవ్వించిరి.

## 28.7 ఉపయుక్త గ్రంథాలు


| | | | |
|---|---|---|---|
| 1. | Iswari Prasad | : | *"History of Medieval India from 647 to 1526 A.D.* |
| 2. | Majumdar R.C. Raychaudhari & Datta | : | *An Advanced History of India.* |
| 3. | Nilakanta Sastri, K.A. | : | *A History of South India.* |
| 4. | Nilakanta Sastri, K.A. | : | *History of India, part.II.* |
| 5. | Parabrahama Sastry P.V. | : | *The Kakatiyas of Warangal* |
| 6. | Satish Chandra | : | *Medieval India (NCERT Publications)* |
| 7. | Stanley–Lana–Poole | : | *Medieval India.* |
| 8. | Yazani. G. (ed) | : | *The Early History of the Decccan, Vol.I* |
| 9. | వారణాసి యశోదాదేవి & బి.ఎస్.ఎల్.హనుమంతరావు | : | భారదేశ చరిత్ర - సంస్కృతి, ప్రథమ భాగం, తెలుగు అకాడమీ ప్రచురణ |


రచయిత: డా. సి.సోమసుందరరావ్.



BRAOU

# భాగం-29 విజయనగర సామ్రాజ్యము

విషయక్రమం

29.0 లక్ష్యాలు

29.1 పరిచయం

29.2 రాజకీయ చరిత్ర

29.2.1 సంగమ రాజులు - హరిహర, బుక్కరాయలు

29.2.2 సాళువ నరసింహుడు

29.2.3 తుళువవంశం - కృష్ణదేవరాయలు

29.3.4 రామరాయలు

29.2.5 రాజ్యపతనం

29.3 పరిపాలన, రాజ్యవ్యవస్థ

29.3.1 పరిమిత స్వేచ్ఛ కలిగిన ప్రభువులు

29.3.2 గ్రామపాలన

29.3.3 సైనిక వ్యవస్థ

29.3.4 న్యాయవ్యవస్థ

29.4 సాంఘిక, ఆర్థిక పరిస్థితులు

29.4.1 కులవ్యవస్థ

29.4.2 నివాసస్థలాలు, ఆహారము, వేషధారణ

29.4.3 స్త్రీల స్థానం

29.4.4 ఆర్థిక పరిస్థితులు

29.5 మతం - కళ

29.5.1 శైవమతం

29.5.2 వైష్ణవమతం

29.5.3 దేవాలయాలు, మఠాలు

29.5.4 వాస్తు, శిల్పకళ

29.6 సాహిత్యం

29.6.1 సంస్కృతం

29.6.2 దేశభాషలు

29.7 సంగ్రహంగా

29.8 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు



BRAOU

29.9 పరీక్ష నమూనా ప్రశ్నలు

29.10 ఉపయుక్త గ్రంథాలు

## 29.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి.

1) విజయనగర సామ్రాజ్య రాజకీయ చరిత్ర - కృష్ణదేవరాయల ఘనకార్యాలతో సహా.
2) సామ్రాజ్య విచ్ఛిన్నానికి కారణాలు.
3) విజయనగర సామ్రాజ్యంలో పరిపాలన
4) సామ్రాజ్యంలో సాంఘిక, ఆర్థిక పరిస్థితులు.
5) సామ్రాజ్యంలో సాహిత్యం, కళ, వాస్తుశిల్పాల అభివృద్ధి.

## 29.1 పరిచయం

ఈ పాఠంలో విజయనగర సామ్రాజ్య రాజకీయ, సాంస్కృతిక చరిత్ర తీరుతెన్నులు వివరింపబడినాయి. దక్షిణ భారతంలో ఇదే ఆఖరి హిందూరాజ్యం. తర్వాత ముస్లింలు, వారి పిమ్మట ఐరోపా ఖండానికి చెందిన ప్రభుత్వాలు ఈ రాజ్యాన్ని వశపరచుకొన్నారు. దక్షిణ భారతాన్నంతను రాజకీయంగాను, సాంస్కృతికంగాను, ఏకంచేసిన ఘనత దీనికి కలదు. ఇట్టి ఐక్యత సాధించుటలో తెలుగు, కన్నడ, తమిళ ప్రాంతాల స్థానిక ఆచారాలను, అలవాట్లను తుడిచి పెట్టటకు జరుగలేదు.

## 29.2 రాజకీయ చరిత్ర

మధ్యయుగంనాటి దక్షిణ భారత చరిత్రలో విజయనగర చరిత్ర ఉజ్జ్వలమైన అధ్యాయం. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ ప్రాంతాలు విజయనగర రాజ్యంలో భాగాలై ఉన్నాయి. విజయనగర రాజుల పరిపాలన, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో కూడా విశేషమైన ప్రశస్తిగాంచింది. దక్షిణ భారతాన గణుతికెక్కిన రాజ్యాలలో చిట్టచివరి హిందూరాజ్యమిదే. మూడు శతాబ్దాలపాటు (క్రీ.శ. 1336 నుండి 1650 వరకు) దక్షిణ భారత ప్రజల బాగోగులను తీర్చిదిద్దిన ఖ్యాతిదీనిదే.

### 29.2.1 సంగమరాజులు – హరిహర, బుక్కరాయలు

క్రీ.శ. 1336వ సంవత్సరంలో విద్యారణ్యస్వామి ఆదేశంపై హరిహర రాయలు, బుక్కరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించారు. వారు సంగముని పుత్రులు కనుక, వారి వంశానికి సంగమ రాజవంశమని పేరు వచ్చింది. హరిహర, బుక్కల వంశీయులు క్రీ.శ. 1485 వరకు పాలించిన పిమ్మట సాళువ వంశరాజుగు నరసింహునికి రాజ్యం వశమైంది. క్రీ.శ. 1486 నుండి 1505 వరకు నరసింహుడు, అతని తనయులు రాజ్యపాలన చేశారు. అనంతరం తుళువ వంశంవారు, విజయనగర సింహాసన మధిష్టించారు. వారిపాలన క్రీ.శ. 1570 వరకు సాగింది. పిమ్మట వారిని తొలగించి, ఆరవీటి వంశజాలు క్రీ.శ. 1650 వరకు, సమర్థవంతమగు పాలన సాగించారు. వంశాలు వేరైనను, ఈ నాలుగు రాజవంశాలవారు తమతమ పాలనలో సామ్రాజ్య విస్తరణలో, హెచ్చుతగ్గులున్నను మొత్తంమీద దక్షిణ భారతంలోని అత్యధిక భూభాగంపై ఆధిపత్యం నిర్వహించారు.

రాజ్యస్థాపకులగు హరిహర, బుక్కరాయల పుట్టుపూర్వోత్తరాలను గూర్చి, పరిశోధకులలో భేదాభిప్రాయాలున్నాయి. కొంతమంది వారు ఆంధ్రులనియు, ఓరుగల్లు కాకతీయులకు సంబంధించిన వారనియు చెప్తారు. మరికొందరు వారు కర్ణాటకులనియు, ద్వారసముద్ర హోయసలులకు సంబంధించిన వారని తెల్పుతున్నారు. కాని నాటి శాసనాలు కాని, సాహిత్యంగాని మరియే ఇతర మూలాధారాలుగాని ఈ స్థాపకులను పైన చెప్పిన ఏ ఒక్క రాజవంశానికి చెందినట్లు స్పష్టపరచలేదు.



BRAOU

ఈ సోదరులిరువురును కాకతీయ ప్రతాపరుద్రుని కొలువులో నుండేవారని క్రీ.శ. 1323లో ఆ రాజు చెఱ పట్టబడిన తర్వాత వీరిరువురు కంపిల రాజ్యంలో క్రీ.శ. 1321-28 వరకు తలదాచుకొని యుండిరనియు, పిమ్మట ఆ రాజ్యంపై మహమ్మద్-బిన్-తుగ్లక్ దాడిచేసి, వీరిరువురను బందీలుగా ఢిల్లీకి గొంపోయెననియు, కొన్ని కథనాలవలన తెలుస్తూంది. దక్షిణ ప్రాంతంలోని హిందువులు తిరుగుబాటు చేసినప్పుడు, ఢిల్లీ సుల్తాన్ ఈ సోదరులిరువురను బందీనుండి విముక్తులను చేసి, ముస్లిమ్‌ల ఆధిపత్యాన్ని పునఃప్రతిష్ఠించు పనిమీద తిరిగి దక్షిణానికి పంపాడు. ఈ కాలంలో వారి కార్యకలాపములెట్లు జరిగినవో తెలియదుగాని, వారు క్రీ.శ. 1336 నాటికి స్వతంత్రులు కాగలిగారు. నాటికి దశాబ్దపు పూర్వం ఆంధ్రతీర ప్రాంతంలోని ముసునూరు రాజులు, రెడ్డిరాజులు, తుగ్లక్‌ల ఆధిపత్యాన్ని వదిలించుకొనిన మార్గమునే, వీరును అవలంబించారు. హిందూరాజులు సఫలీకృతులగుటకు, వారికి స్వాతంత్ర సముపార్జనయందుకల అత్యుత్సాహమొకటియేగాక, మహమ్మద్-బిన్-తుగ్లక్ రాజధానిని ఢిల్లీ నుండి దౌలతాబాద్‌నకు మార్చుటవంటి విపరీత విధానాలవలన ఏర్పడిన పరిస్థితులు కూడా తోడ్పడ్డాయి.

విజయనగర సామ్రాజ్యానికి, రెడ్డిరాజుల తోడను, హోయసలుల తోడను క్రీ.శ. 1347 నాటికి స్థిరస్థాపన చేసికొన్న గుల్బర్గ పాలకులైన బహ్మనులతోను, సంఘర్షణలు సంభవించుచుండినాయి. క్రీ.శ. 1346 నాటికి, విజయనగర ప్రభువులు హోయసల రాజ్యప్రాంతాలను ఆక్రమించారు. రెడ్లతోను, బహ్మనులతోను, ఎడతెగని వైరం కొనసాగుచుండింది. హరిహర, బుక్కరాయలుల పాలనా కాలమునందే వీరి సామ్రాజ్యం నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించి, ఉదయగిరి ప్రముఖమైన కోటగా నిర్మింపబడుట, ఒక రాష్ట్రానికి రాజధానిగా ఏర్పడుటయు జరిగింది. కృష్ణానది పర్యంతం, తమ ఆధిపత్యాన్ని విస్తరించుటకు వారి ప్రయత్నాలు సాగినాయి. ఈశాన్య ప్రాంతాధిపతులతో కృష్ణానది ప్రకృతిసిద్ధమైన సరిహద్దు కాగలదు. ఈ ఆశ సఫలీకృతమగుటకు, విజయనగర రాయలకు చాలా కాలం పట్టింది. రెండవ హరిహర, మొదటిదేవరాయలవంటి రాజులు ఈ దిశగా తమ ఆధిపత్యాన్ని వ్యాపింపజేయుటకు ప్రయత్నాలు చేశారు. కుమారగిరి రెడ్డి పాలనా కాలంలో (క్రీ.శ. 1386-1402) రాజమండ్రిలో రెడ్డిరాజ్య సంస్థాపన జరుగడం, తదనంతరం రాజమండ్రి కాటయవేమునికి, కొండవీటి పెదకోమటి వేమునకు ఘర్షణ చెలరేగడం, విజయనగర రాయలు రాజమండ్రి రెడ్లతో స్నేహంచేసి, కొండవీటి రాజులకు నష్టం కలుగజేసి, తమ ఆధిపత్యాన్ని పెంచుకొనుటకు అవకాశమిచ్చింది. క్రీ.శ. 1424 నాటికి, కొండవీటి రెడ్డిరాజ్యమంతరించి, దాని స్థానమున విజయనగర సామ్రాజ్యం విస్తరించింది. రాజమండ్రి రెడ్డిరాజ్యం, 25 సంవత్సరాలు మాత్రం నిలద్రొక్కుకొనగల్గింది. కాని, అంతలోనే కటక్ గజపతులు దాని నాక్రమించుకొన్నారు.


తమ పాలనాకాలం కడవరకు, సంగమ రాజులు తమ మరొక శత్రువైన బహ్మనీవంశాన్ని ప్రతిఘటించవలసి వచ్చింది. ఈ సందర్భాలలో రాయల విజయాలు వారి శాసనాలలో ఉల్లేఖితాలైనను, ముస్లిమ్‌లు వ్రాసిన వృత్తాంతాలలో సుల్తాన్‌లే గెలుపు సాధించినట్లు పేర్కొనబడింది. బహ్మనీయులకు, విజయనగర రాజులకు గల సంబంధాలు, తర్వాతి అధ్యాయంలో వివరింపబడ్తాయి. వారిరువురి మధ్య జరిగిన యుద్ధాలు చాలా వరకు కృష్ణా - తుంగభద్ర అంతర్వేదిని, రాయచూరు అంతర్వేదిని వశపరచుకొనుటకు, వాటిపై ఆధిపత్యాన్ని పొందుటకు జరిగాయి. ఈ ప్రాంతాలు చాలా సారవంతములైనవగుటచే, ఈ సామ్రాజ్యాధిపతులిరువురు వాని నాక్రమించుకొనుటకు యత్నించారు. ఇరువురునుకూడా వారి రాజ్యాలలోనున్న అంతర్వేది ప్రాంతంలోని వివిధ భాగాలలో అధికారం చెలాయించేవారు. అంతర్వేది ప్రాంతాలపై తమ అధికారాన్ని పునఃసంస్థాపించుటకు, రాయల దాడులు చాలా వరకు పరిమితాలైనను, బహ్మనీ సైన్యాలు హంపీపైన పెక్కుమారులు దాడిసలిపి విజయనగర భూభాగాలను ధ్వంసం చేశాయి.

దక్షిణమంతయు తమ ఆక్రమణలో నుండుటవలన విజయనగర రాజులు బహ్మనీ దాడులను తట్టుకొనగలిగారు. క్రీ.శ. 1346 నాటికి పూర్వమే, హోయసలనాశనం జరిగినట్లును, వారి కన్నడ ప్రాంతమునంతయును తమిళ ప్రాంతములో కొంత భాగమును విజయనగర రాజులు స్వాధీనము చేసికొనినట్లు ఇదివరలో చెప్పబడింది. క్రీ.శ. 1335 నాటికి, దక్షిణాగ్రమున స్వతంత్ర ముస్లిం రాజ్యమేర్పడింది. క్రీ.శ. 1365-70 సంవత్సరాల మధ్య, బుక్కరాయల కుమారుడైన కుమార కంపణ ఈ ముస్లిం రాజ్యాన్ని ఓడించుట వలన, విజయనగర రాజులు దక్షిణాగ్ర భాగమునకు కూడా అధిపతులయ్యారు. మొదటి బుక్కరాయల పుత్రుడైన రెండవ హరిహర రాయల పాలనా కాలంలో, ముస్లిమ్‌ల నుండి గోవా, చౌల్, దభోల్ రేవులు బలాత్కారముగా లాగికొనబడినాయి. సింహళం కూడా రాయలకు కప్పం చెల్లించేది.

సంగమ వంశజులైన రాయలు తమ కడపటి సంవత్సరాలలో కటకమునకు చెందిన గజపతుల ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వచ్చింది. క్రీ.శ. 1435 నుండి కపిలేశ్వరుడు (1435-70), అతని అనంతరీకులైన పురుషోత్తముడు (1490-97), ప్రతాపరుద్రుడు (1497-1538), ఒక శతాబ్దంపాటు కటక్ రాజ్యాన్ని పాలించి,

BRAOU

16వ శతాబ్దంలో
బహమనీ రాజ్యాలు
విజయనగర
రాజ్యం



దక్షిణభారత రాజకీయాలపై తమ ప్రభావాన్ని చూపారు. రెండవ దేవరాయల (1422-46) అనంతరీకులైన విజయనగర రాజులు బలహీనులు, విషయలోలురు, దౌష్ట్యమునకు అలవాటుపడిన వారును అగుటవలన, సామ్రాజ్యాన్ని రక్షించుకొనలేక పోయారు. దాని ఫలితంగా కపిలేశ్వర గజపతి విజయనగర సామ్రాజ్య ఈశాన్య ప్రాంతాలైన కొండవీడు, ఉదయగిరి మున్నగు వాని నాక్రమించి, తిరుచినాపల్లి వరకును దాడిసాగించాడు. అంతర్గత బలహీనతలవలనను, బయటినుండి చెలరేగిన ప్రమాదం వలనను, సంగమ వంశం పతనం చెందింది. దానిస్థానే సాళువవంశం అధికారంలోనికి వచ్చింది.

## 29.2.2 సాళువ నరసింహుడు

సాళువ నరసింహుడు చంద్రగిరి పాలకుడు. అతడు చాలాకాలం సంగమ రాజులకు సామంతుడుగనే ఉండినాడు. విజయనగర పరిస్థితులు విషమించుటతో తాను సింహాసన మధిష్ఠించినచో వానిని చక్కపరచవచ్చునని తలచినాడు. ప్రసిద్ధి చెందిన కృష్ణదేవరాయల తండ్రియైన తుళువ నరసనాయకుని సహాయంతో నాతడు విజయనగర సింహాసనం పొందగలిగాడు. అతని రాజ్యపాలన క్రీ.శ. 1486-91 సంవత్సరాల మధ్య జరిగింది. తరువాత తన కుమారులిరువురకు తుళువ నరసనాయకునే రాజప్రతినిధిగా (రీజెంటు), నియోగించినాడు. నరసనాయకుడు వారియందు భక్తివిశ్వాసాలు ప్రదర్శించినను, అతని పెద్ద కుమారుడైన వీరనరసింహుడు సింహాసనాన్ని బలాత్కారంగా ఆక్రమించి, తుళువ వంశాన్ని స్థాపించాడు.

## 29.2.3 తుళువ వంశం -- కృష్ణదేవరాయలు

తుళువ వంశజులలో ఎక్కువ ప్రఖ్యాతి కన్న ప్రభువు కృష్ణదేవరాయలు (1509-29). ఈతడు సింహాసనాధిష్ఠుడైన వెంటనే ప్రతాపరుద్ర గజపతి, బీజాపుర సుల్తానైన యూసఫ్ ఆదిల్‌షా, విజయనగర రాజ్యంపై దండెత్తారు. కాని, వీరిరువురిని కృష్ణదేవరాయలు త్వరలోనే నిర్జించి, 'గజపతి గజకూట పాలక,' 'పరిభూత సురత్రాణ'అని ప్రస్తుతింపబడినాడు. అయినప్పటికీ రాయలీ శత్రువులను తన పాలనాకాలంలో మరల ఎదుర్కొనవలసి వచ్చింది. అట్లే తనకవిధేయుడైన ఉమ్మత్తూరు రాజును తిరిగి సామంతునిగా చేసికొన్నాడు. క్రీ.శ. 1511లో, రాయలు, రాయచూరును వశం చేసుకొని, గుల్బర్గా వరకు దాడిని సాగించి, అచ్చట బహ్మనీసుల్తాన్ మహమూద్ మంత్రియు, రక్షకుడును అయిన అమీర్‌బరీద్ నోడించి పిదప, బీదర్‌లో బందీగానున్న సుల్తాన్ మహమూద్‌ను విడిపించి 'యవనరాజ్య స్థాపనాచార్య' బిరుదును పొందినాడు. క్రీ.శ. 1513 నాటికి, అతని సైన్యాలు కటక్‌చేరి గజపతినోడించినట్లు, పర్యవసానంగా ప్రతాపరుద్రగజపతి రాజీకి దిగి వచ్చినట్లును, తన కుమార్తెను కృష్ణదేవరాయల కిచ్చి వివాహం జరిపించినట్లు తెలుస్తుంది. రాయలు ప్రతాపరుద్రునకు, కృష్ణానదికి ఉత్తరంగా ఉన్న భూభాగాన్నంతయు ఇచ్చివేశాడు.

కృష్ణదేవరాయలు కళింగ దండయాత్రలో నిమగ్నుడైనప్పుడు, బిజాపుర సుల్తాన్ ఇస్మాయిల్ ఆదిల్‌షా, రాయచూర్ దుర్గాన్ని వశపరచుకొన్నాడు. గజపతిపై విజయం పొందగనే క్రీ.శ. 1520లో కృష్ణదేవరాయలు రాయచూరుపై దండెత్తి విజయాన్ని సాధించాడు. ఈ యుద్ధంలో అతనికి, పోర్చుగీసువారి సహాయం కూడా లభించింది. రాయచూర్ విజయంతో, సుల్తాన్‌లకు విజయనగర రాజ్యమంటే భయం పుట్టింది. ఆదిల్‌షా, కృష్ణరాయలతో సంధి చేసుకొనుటకు, అసద్‌ఖాన్ లారీని పంపాడు. కాని ఈతని కుతంత్రం వలన, కృష్ణదేవరాయలు గుల్బర్గ, బిజాపురాల వరకు దండయాత్ర సాగించవలసి వచ్చింది. ఆదిల్‌షా తనను కలియకపోవటంతో కోపోద్రిక్తుడైన రాయలు గుల్బర్గ దుర్గాన్ని నేలపాలు చేశాడు. ఇచట నుండి బిజాపురం వెళ్ళి, కొంతకాలం ఆ నగరాన్ని ఆక్రమించుకొన్నాడు. గుల్బర్గవద్ద మహమూద్ బహ్మనీ పుత్రులను చెరనుండి విముక్తులను చేశాడు.

కృష్ణదేవరాయలు యోధుడేకాక రాజనీతిజ్ఞుడు, పరిపాలనాదక్షుడు, కవి, సాహిత్యపోషకుడు. రాజు పరిపాలించవలసిన విధం, రాజనీతిజ్ఞత మొదలైన విషయాలను తన 'ఆముక్తమాల్యద' గ్రంథమున వివరించినాడు. 'అష్టదిగ్గజాలు' అనబడు ఎనిమిది మంది సుప్రసిద్ధ కవులను పోషించినాడు. గోపుర నిర్మాణమేగాక, తటాక ప్రతిష్ఠాదులు చేసి ప్రజలు మన్ననలు పొందిన మహాప్రభువు కృష్ణరాయలు.

కృష్ణరాయల అనంతరం అచ్యుతరాయలు (1529-42) రాజ్యానికి వచ్చాడు. కృష్ణరాయలతో పోల్చిచూచిన యెడల, ఈతడు సాధించిన కార్యాలు చాలా స్వల్పం. దానికి ముఖ్యమగు కారణం, ఆరవీడు. వంశజుడును, కృష్ణరాయల అల్లుడును అయిన అళియ రామరాయలు చేసిన కుట్రలు, కుతంత్రాలే. క్రీ.శ. 1542 నాటికి, అచ్యుతరాయల సోదరుని పుత్రుడైన సదాశివరాయలను సింహాసనాధిష్ఠుని చేయుటలో, రామరాయలు విజయం



BRAOU

సాధించి, తానే రాజప్రతినిధి (రీజెంట్) అయ్యాడు. పరిపాలనా కార్యకలాపాలు రామరాయలు అతని సోదరులే చూచుకొనుచుండినారు. రాజు మాటకు విలువలేదు.

### 29.2.4 రామరాయలు

దక్కన్ రాజకీయాలలో రామరాయలు ఎక్కువ ఆసక్తి చూపుచూ, వేరు వేరు సుల్తాన్‌లన వేర్వేరు తరుణాలలో సమర్థించుచుండినారు. పూర్వపు బహ్మనీ సామ్రాజ్యాన్ని విభజించుకొని, ఏలుబడి సాగించుచున్న సుల్తాన్‌లు ఈర్ష్యతో, అసూయతో వారిలో వారు తరచూ కలహించుకొనుచుండినారు. దీనిని అవకాశముగా గ్రహించి, రామరాయలు లాభంపొందాడు. సుల్తాన్‌ల మధ్య మధ్యవర్తిత్వం నెఱపి, తన అధికారాన్ని వృద్ధిపరచుకొని, తన సామ్రాజ్యాన్ని వారి ప్రాంతాలకు విస్తరింపజేశాడు. ఈ ప్రమాదాన్ని సుల్తాన్‌లు తర్వాత గుర్తించి, తమలో తాము సఖ్యతచేసికొని, ఒక్కుమ్మడిని ఏకమై, రామరాయలపై దండెత్తి వచ్చారు. క్రీ.శ. 1565, జనవరిలో ఇరువక్షాలకు తల్లికోట వద్ద ఘోరయుద్ధం జరిగింది. దీనికే రాక్షసి-తంగడి యుద్ధమని ప్రసిద్ధినామం ఉంది. ఆ యుద్ధమునందు రామరాయలు మరణించాడు. ఈ యుద్ధంలో సుల్తాన్‌లు సక్రమమైన పద్ధతిలో విజయం సాధింపలేదని, కపటోపాయాలతో గెలుపు సాధించారని, కొన్ని వృత్తాంతాలుటంకించుచున్నాయి. విజయనగర రాజుల కొలువులో ఉన్న ముస్లిం అధికారులు, యుద్ధం జరుగుచుండగా ప్రభుద్రోహంచేసి, ఎదిటి సైన్యంలో చేరుటకు కూడా రామరాయల ఓటమికి కారణం.

### 29.2.5 రాజ్యపతనం

విజయనగర చరిత్రయందు ఈ యుద్ధం ఒక మలుపు. దీనితో సామ్రాజ్య ప్రాభవమంతరించింది. ఆరవీటి వంశజాలలో రెండవ వెంకటపతిని (1586-1614) మినహాయించిన, మరెవ్వరును విజయనగర ప్రతిష్ఠను పునరుద్ధరించగల్గిన వారు కారు. రాజధానిని పెనుగొండ నుండి చంద్రగిరికి, చంద్రగిరినుండి వెల్లూరుకు తరచుగా మార్చవలసి వచ్చుచుండింది. రెండు శతాబ్దులకుమించి రాజధానిగా విలసిల్లిన హంపీ నగరాన్ని విడిచిపెట్టవలసిన దురవస్థ ఏర్పడింది. బిజాపూర్ ఆదిల్‌షాహీల రాజ్యంలో రాయచూర్ అంతర్వేది ఒక భాగమైంది. విజయనగర పాలకులు దీనిని ప్రతిఘటించలేక పోయారు. వాయువ్యమునుండి ఆదిల్‌షాహీలు, ఈశాన్యమునుండి గోల్కొండ సుల్తాన్‌లు దాడులను సాగించి, వారి అధికారాన్ని విజయనగర ప్రాంతాలపై విస్తరింపగలిగారు. దక్షిణానవున్న మదుర, జింజి మున్నగు నాయక రాజులు, విజయనగరపు ఆధిపత్యాన్ని ఎప్పుడునూ ధిక్కరించుచునే యుండిరి. అందువలన, వారి అండదండలు విజయనగర పాలకులకు లభింపలేదు. ఆ కారణం వలననే, విజయనగర రాజులలో చివరివాడైన మూడవ శ్రీరంగరాయలు, తన తాబేదారులైన తంజావూరు, ఇక్కేరి నాయకుల, మైసూరురాజు సంస్థానాలలో అతిథిగా తలదాచుకొనవలసి వచ్చింది. దక్షిణాన విజయనగర అధికారాన్ని తిరిగి ప్రతిష్ఠించటానికి, ఏకొంచెమైనా అవకాశం లేకపోయింది. ఈ విధంగా, మూడు శతాబ్దాలకుపైగా దక్షిణ భారతదేశ ప్రజల బాగోగులను తీర్చిదిద్దిన విజయనగర సామ్రాజ్యం అంతరించింది.

BRAOU

### I. మీ అవగాహన పరీక్షించుకోండి

1) విజయనగర రాజ్యం ఎప్పుడు స్థాపించబడింది? దాని స్థాపకులెవరు?

2) కృష్ణదేవరాయల కాలానికి ప్రాముఖ్యత రావడానికి కారణాలు తెలుపండి.

3) ఏ యుద్ధం విజయనగర రాజ్య పతనానికి కారణమైంది?

విజయనగర సామ్రాజ్యం విశాల భూభాగంపై విస్తరించి యుండుటవలన, దానిని సామ్రాజ్యం. 'రాజ్యాలు'గా లేక 'మండ (గవర్నర్లు) నియమించెడివారు. ఇట్లు కానిచో, ఆయా రాష్ట్రాలను బయటవారి బెదరింపులనుండి, వారి వలన కలుగనున్న అపాయంనుండి రక్షించుటకు, దేశపాలనా విధులను నిర్వర్తించుటకు, సేనా నాయకులను రాష్ట్రపతులుగా నియమించేవారు. ఒక్కొక్కప్పుడు, రాష్ట్రాలను మంత్రుల పర్యవేక్షణలో నుంచుట, వారా రాష్ట్రాలను వారి ప్రతినిధుల ద్వారా పాలించుటు జరుగుచుండేది.

### 29.3.1 పరిమితిస్వేచ్ఛ కలిగిన ప్రభువులు

రాష్ట్రపతులకు తోడుగా అనేకమంది 'నాయకుల'ను పరిమితమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో ప్రభువులుగా విజయనగర రాజులు నియమించేవారు. ఈ నాయక నియామక పద్ధతి అళియ రామరాయల కాలంనుండి మాత్రమే ప్రారంభమైంది. ఈ కాలంలో మదుర, తంజావూరు, జింజీలు కేంద్రాలుగా 'నాయక' నియామకాలు అమలులోకి వచ్చాయి. ఈ 'నాయక' రాజులు ప్రతి సంవత్సరం, రాయలకు కప్పం చెల్లించుటయేకాక, ఆయనచే తమవంతుగా నిర్ణయింపబడిన సైన్యమును పోషించు భారమును వహించుచుండిరి. యుద్ధ సమయాలలో రాజునకి సైన్యాలను, వారు అందుబాటులో నుంచవలసి యుండేది. ఈ షరతులను నెరవేర్చినంతకాలం ఈ 'నాయక' రాజులకు తమతమ ప్రాంతాలను స్వతంత్రంగా పరిపాలన చేసికొనుటకు అనుమతి లభించేది. ఈ పద్ధతివలన, రాజునకు ఆయా ప్రాంతాల స్థానిక పాలననుండి తెరపి లభించి, రాజ్యంలోని మిగిలిన విషయాలపై శ్రద్ధ చూపుటకు వీలుకలిగేది. కాని అరవీటివంశ పాలనా కాలంలో, తంజావూరు 'నాయక' రాజు తప్ప, మిగిలిన దక్షిణదేశ 'నాయక' రాజులందరూ విజయనగర అధికారాన్ని ధిక్కరించుటయేకాక, ఒక్కొక్కప్పుడు శత్రువులలో చేరి, కుట్రలు కూడా సాగించేవారు. ఇట్టి వీరి ప్రవర్తనయే విజయనగర సామ్రాజ్య పతనానికి కారణమైంది.

### 29.3.2 గ్రామపాలన

పరిపాలనా క్రమంలో గ్రామం తుది విభాగం. పన్నెండుగురు 'ఆయగార్లు' గ్రామపాలన నడిపేవారు. వారిలో 'కరణం,' గ్రామ పెద్ద, అచ్చట వివిధ సంఘాల పెద్దలుండేవారు.'తలారి' పోలీసు అధికారిగా (రక్షకభట) పనిచేసేవాడు. దక్షిణాగ్ర ప్రాంతంలో స్థానిక పరిపాలనా సామాన్యంగా చోళుల కాలమందుండిన పద్ధతిని పోలియుండింది. ఏలనన చోళుల కాలంలో గ్రామ పరిపాలన సక్రమంగా జరుగుటకు, ఫలప్రదమైన చర్యలు తీసికొనబడినాయి. పట్టణాలపాలన వర్తక సంఘాల కప్పగించబడింది.

B R A O U

### 29.3.3 సైనిక వ్యవస్థ

దేశ రక్షణ కొరకు విజయనగర రాజులు పెద్ద సైన్యాన్ని పోషించినారు. వారి సైన్యం మూడు భాగాలుగా విభజింపబడింది: కాల్బలం, గుఱ్ఱపుదళం, గజదళం వీనిలో కాల్బలపు ఆధిక్యత ఎక్కువ. విజయనగర రాజులు పోషించెడు మహాసైన్యాన్ని చూచి, విదేశీ యాత్రికులు విస్తుపోయారు. కృష్ణదేవరాయలవద్ద, ఏబదివేల సైనికులు కలరని, వారిలో ఆరువేల అశ్వికులు రాజసౌధ రక్షణ చేసేవారని, రెండు వందలమంది అశ్వికులు రాజువెంట వెళ్లేవారని, మూడు వేలమంది సేవకులు ఏనుగుల సంరక్షణ చూచేవారని, మరి మూడు వందలమంది గుఱ్ఱాలకు శిక్షణ ఇచ్చేవారని న్యూనిజ్ కథనం. దుర్గాలకెంతో ప్రాముఖ్యమీయబడింది. పెనుగొండ, చంద్రగిరి, గుత్తి, కొండవీడు మున్నగు కోటలు, పరిపాలనాధికారుల కేంద్ర స్థలాలుగా నుండుటకూడా తటస్థించింది.

### 29.3.4 న్యాయపాలన

'స్మృతులు' ఇతర పవిత్ర గ్రంథాలాధారంగా న్యాయపాలన సాగుచుండేది. స్థానిక సాంప్రదాయాలకు, ఆచారాలకు, ఆచరణకు తగినంత ప్రాముఖ్యమీయబడింది. రాజు న్యాయకర్తకాడు; న్యాయాన్ని క్రమపద్ధతిలో పాలించువాడు మాత్రమే. న్యాయ నిర్ణయమున అతనిదే అగ్రస్థానం, ధర్మదృష్టితో పాలన చేయుట, రాజు బాధ్యతని, 'ఆముక్తమాల్యద' విశదీకరించుచున్నది. రాజద్రోహం, దేశద్రోహం నేరములన్నింటిలో అతిఘోరమైనవిగాను, మరణశిక్ష విధింపదగినవిగాను పరిగణింపబడేవి. మరణశిక్షనుండి బ్రాహ్మణులకు మినహాయింపు ఇవ్వబడింది. గ్రామ స్థాయిలో వ్యాజ్యాలు, వివాదాలు, గ్రామ న్యాయస్థానంలో ('ధర్మాసనం') పరిష్కరింపబడేవి.

'ధర్మాసనం'లో 'ఆయగార్లు' గ్రామంలోని ప్రముఖులు సభ్యులు. రాష్ట్రస్థాయిలో కూడా ఇట్టి న్యాయ స్థానాలుండేవి. కొన్ని వ్యాజ్యాలపై ఒక్కొక్కప్పుడు రాజే మంత్రుల, న్యాయశాస్త్ర నిష్ణాతుల సలహా తీసుకొని నిర్ణయాలు చేసేవాడు. నేరాన్ని గురించి నిజాన్ని రాబట్టడానికి అనుమానితులను కఠిన పరీక్షలకు గురిచేసేవారు.

## 29.4 సాంఘిక — ఆర్థిక పరిస్థితులు

### 29.4.1 కులవ్యవస్థ

ఈ కాలంలోకూడా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులను నాలుగు విభాగాల కులవ్యవస్థ, సమాజంలో ఎడతెగక సాగుచుండింది. ఈ చాతుర్వర్ణ వ్యవస్థకు, రక్షకులమని రాజులు భావించుచుండిరి. కాని ఈ కాలంలో ఎన్నో ఇతరాలైన సమాజ సంఘాలు ప్రాముఖ్యత నొందుటచే, వానిని ప్రత్యేకమైన హక్కులొసంగబడినాయి. అప్పుడప్పుడు సంఘర్షణలు సంభవించినను మొత్తంమీద సమాజంలో ఐక్యత నెలకొని యుండింది. దీనిని భంగపరచకయే ప్రతి సంఘం తన ప్రత్యేకతను నిలబెట్టుకొనుటకు ప్రయత్నించేది. ధర్మబద్ధమైన జీవనం, పాండిత్యం, బ్రాహ్మణులు కలిగియుండుటవలన, సంఘంలో వారికి గౌరవ స్థానం లభించేది. వారి వ్రాతలలో విదేశీ యాత్రీకులు తప్పని సరిగా ఈ కులంవారి ప్రస్తావన చేశారు. మిగిలిన ఆధారాలనుబట్టి కూడా బ్రాహ్మణులు హిందూమత గ్రంథాలలో పండితులనియు, వారి పోషణకు, వారి శిష్యుల పోషణకుగాను, వారికి పన్నులనుండి మినహాయింపు పొందిన గ్రామాలను అనగా 'అగ్రహారము'లను దానమొసగేవారని తెలుస్తూంది. వారిలో కొంతమంది దేవాలయాలలో అర్చకులుగా ఉండినారు. మరి కొందరు మంత్రులుగాను, సేనా నాయకులుగాను ప్రముఖమగు స్థానాలనలంకరింపగా, ఇతరులు వివిధమగు కార్యస్థానాలలో లేఖకులు, కరణాలు మున్నగు క్రింది స్థాయి ఉద్యోగాలను నిర్వహించేవారు. క్షత్రియులైనా, కాకపోయినా రాజులకు ఉన్నతమైన స్థానముండింది. నికోలో డి కొంటీ, అబ్దుర్ రజాక్, పేజ్, న్యూనిజ్ మున్నగు విదేశీ యాత్రీకులు, ఏలుబడి సాగించువర్గంపై శ్రద్ధాసక్తులు కనపరచారు. వారు రాజాస్థానాలను దర్శించి, రాజుల వైభవాన్ని గమనించారు. రాజుల రూపాలను, వారి దుస్తులను, ఆభరణాలను వర్ణించారు. ప్రజలతో రాజు సమావేశం జరుపు పద్ధతి గురించి, జనం ప్రభువుకు సాంప్రదాయకంగా చేయు వందనం, చూపు గౌరవ మర్యాదలు, విదేశీయుల కథనాలలో వర్ణింపబడినాయి. కృష్ణదేవరాయలవంటి ప్రభువుల నియమబద్ధమగు కార్యక్రమం 'ఆముక్తమాల్యద'లోను, ఆనాటి సమకాలీనుడగు పోర్చుగీసు యాత్రీకుడైన డామింగో పేయిజ్ వ్రాసిన కథనంలోను వివరంగ వర్ణింపబడింది.

రాజు పెందలకడనే నిద్రలేచి, కాలకృత్యాలను తీర్చుకొని, నువ్వుల నారగించి, కసరత్తు చేసేవాడు. స్నానమాచరించిన పిమ్మట, ప్రజలకు దర్శనమిచ్చి, వారి విన్నపాలను వినేవాడు. తర్వాత రాజ్యవ్యవహారాలను గురించి మంత్రులతోడను, తాబేదారులతోడను చర్చలు జరిపేవాడు. అపరాహ్ణమున, ధర్మశాస్త్ర నిష్ణాతులైన పండితులతోడను, భోజనానంతరాన, గాయకులతోను కాలము వెళ్లబుచ్చేవాడు.

మూడవ కులమైన వైశ్యులు, వర్తక, వాణిజ్య వ్యాపారాలందే శ్రద్ధాసక్తులు చూపేవారు. సమాజంలో వారిది మిక్కిలి సిరిసంపదలతో వర్ధిల్లువర్గం. నాల్గవ వర్ణమైన శూద్రులు సమాజంలో అమిత సంఖ్యాకులు. భూమిసాగు, పశుపోషణ వారి ముఖ్య వృత్తులు. వారిలో 'బలంజాలు'వంటి శాఖలు కొన్ని ప్రాధాన్యత వహించి వర్తక, వ్యాపారాలు వృత్తిగా స్వీకరించినాయి. సైనికోద్యోగులలో చాలామంది వీరి శాఖీయులే.

విజయనగర కాలంలో ఈ కులాలకుతోడు అసంఖ్యాకాలగు శాఖలు వెలసినాయి. వాటిలో కుడి, ఎడమ కులమనబడేవి ముఖ్యములు. వీనిలో ఒక్కొక్కదానికి 98 శాఖలు. 'కైక్కోళులు' (నేతగాండ్రు), 'విప్రవినోదులు' (గారడీవాండ్రు), మంగలులు మున్నగు వారలను గురించి కూడా సూచనలున్నాయి. అళియ రామరాయల కాలంలో మంగలులకు ఎన్నో పన్నులనుండి మినహాయింపులు లభించినాయి.

### 29.4.2 నివాస స్థలాలు, ఆహారం, దుస్తులు

రాజధానియైన హంపీ నగరాన రాజసౌధం, విశాల పరిమాణం కల అంతస్థు భవనాలున్నాయి. ప్రతి విదేశీ యాత్రీకుడు ఆ నగరాన్ని గురించి ప్రస్తావించి, అది యేవిధంగా ఏడు ప్రాకారాల ఎత్తైన, బలమైన గోడలతో రక్షింపబడుచుండెనో పేర్కొన్నాడు. మధ్య తరగతి ప్రజలు డాబా ఇండ్లలోనూ, సామాన్య ప్రజలు పూరిండ్లలో తలదాచుకొన్నారు.

BRAOU

వరి, జొన్నలు, ఇతర ధాన్యాలు వారి భోజన పదార్థాలు. రాజులు అన్ని పాకాలను,ఆవులు, ఎద్దు తప్ప మిగిలిన జంతువుల మాంసాలను భుజించేవారు. వారు తమ దుస్తులకై విశేషధనం వెచ్చించేవారు; బంగారు జరీకల మెత్తని పట్టువస్త్రాలను ధరించేవారు. సామాన్య ప్రజలు ధోవతి, చొక్కా (అంగరఖా) ధరించి, తలపాగలను కాని, టోపీలను కాని పెట్టుకొనేవారు. అధిక సంఖ్యాకులు చెప్పులు వాడలేదు. కొంతమంది మాత్రమే పాదరక్షలను ఉపయోగించేవారు.

### 29.4.3 స్త్రీలస్థానం

సమాజంలో స్త్రీలకు సముచిత స్థానమీయబడింది. వారిలో కొందరు విద్యావంతులై రచయిత్రులుగా పేరుపొందారు. కుమార కంపణ భార్య గంగాదేవి 'మధురావిజయం'ను రచించింది. తిరుమలాంబ వరదాంబికాపరిణయ' గ్రంథకర్త. మనదేశమును దర్శింపవచ్చిన విదేశీ యాత్రికులు ఇచ్చటి గృహిణులను గూర్చి, దేవాలయాలకు సంబంధించిన దేవదాసీలను గూర్చి, విపులంగా వ్రాసినారు. రాజధాని పట్టణంలో అందమైన వీధులలో, దేవదాసీలకు విశాలమైన భవనాలుండేవి. వారు దేవాలయాలలో నృత్యం చేయుట వృత్తిగా కల నాట్యకత్తెలు. దేవాలయాలకు, గ్రామములలో కల పంటభూములలో కొన్నింటిని వారికి ప్రత్యేకించి ఇనాములిచ్చుట ద్వారా వారికి దేవాలయాధికారులు వేతనం ముట్టచెప్పేవారు. దివంగతుడైన భర్తతో భార్య చితాగ్నిలో దూకి సహగమనము (సతి) చేసే ఆచారం, కర్ణాటక జనామోదం పొందడం విదేశీ పర్యాటకుల దృష్టినాకర్షించింది.

### 29.4.4 ఆర్థిక, పరిస్థితులు

జనబాహుళ్యానికి వ్యవసాయం ముఖ్యాధారమగుటచే విజయనగర రాజులు ఎక్కువగా భూమిని సాగులోనికి తెచ్చుటకు యత్నించారు. పంటభూములకు జలాలు పారించు ఏర్పాట్లపై శ్రద్ధచూపారు. త్రాగుటకు నీరు, పంట భూములకు సాగునీరు సరఫరా చేయుటకు తటాకములను నిర్మించి, చెరువులను త్రవ్వించారు. ఉదాహరణకు, కడపజిల్లాలోని పోరుమామిళ్ల జలాశయాన్ని చెప్పవచ్చు. ఎచ్చట కోనేరులు నిర్మింపవలెనో, ఎచ్చట నిర్మింపరాదో తెలుపు వివరాలు, ఇచ్చట లభ్యమైన ఒక శాసనంలో చెప్పబడింది. కృష్ణదేవరాయలు పోర్చుగీసువారి సహాయంతో, హంపీవద్ద బ్రహ్మాండమైన జలాశయాన్ని నిర్మించెనని, పేయిజ్, న్యూనిజ్. వారి వారి కథనాలలో చెప్పియున్నారు. మొట్టమొదటిసారి భూమిని సాగులోనికి తెచ్చిన వారికి అనేక రాయితీలు కల్పింపబడినట్లు, నాటి శాసనాలెన్నింటిలోనో తెలుపబడింది. ఆ విధంగానే అటవీ ప్రదేశాలను వాసయోగ్యాలుగా చేసి, అచ్చట వసతులేర్పరుచుకొని నివసించు వారికి, ప్రోత్సాహమీయబడింది. ఇట్టి సదుపాయాలిచ్చుటవలన, ఈ ప్రాంతాలపై రాబడి హెచ్చి, చివరికది లాభసాటిగా పరిణమించేది. విదేశీ యాత్రికులు చాలామంది రాజధానియైన హంపీని దర్శించిన వారగుట వలన, తమ కథనాలలో వారు కర్ణాటక ప్రాంతాన్ని గూర్చి, హెచ్చు సమాచారాన్నిచ్చారు. అచ్చటి భూములు సారవంతములైనట్లు, పశువుల పెంపకం శ్రద్ధగా జరుగినట్లు వారి వ్రాతలు ధృవపరుస్తున్నాయి. వరి, గోధుమ ధాన్యాలు, ప్రత్తి, నువ్వులు ఇచ్చటి పంటలలో ముఖ్యమైనవి. నేతబట్టలు, సుగంధ ద్రవ్యాలు కూడా హెచ్చుగా ఉత్పత్తి అయ్యేవి. లోహాదులు లభ్యమగు స్థానం, వానిని వెలికి తీయు విధానం, వానిని శోధించు ప్రక్రియ ఆ కాలంనాటి వారికి తెలియును.

సాధారణంగా రాష్ట్ర, కేంద్ర స్థానాలను, తీర్థయాత్రా స్థలాలను, వివిధ దిక్కులకు పోవు రహదారులు కలుపుచుండేవి. హంపీ- విజయనగరం, గోవాలమధ్య, భట్కల్, విజయనగరాలమధ్య, విజయనగరం నుండి పెనుగొండ, తిరుపతి, చంద్రగిరి, పులికాట్‌ల మీదుగా మద్రాసునకు రాజమార్గాలుండేవి. వస్త్రాలు, వరి, ఇనుము, పరిమళ ద్రవ్యాలు ఎగుమతి చేయబడగా, గుఱ్ఱాలు దిగుమతి చేసుకొనబడేవి. ఈ వాణిజ్య, వ్యాపారాలు సాగించు, గోవాను తాము పొందుటకు, బహ్మనీలు, విజయనగర రాజులు, పోర్చుగీస్‌వారు, నిరంతరం ఘర్షణ పడ్డారు. రత్నాల వ్యాపారానికి విజయనగరం ప్రధాన కేంద్రం. తూర్పు, పశ్చిమతీరాల రెండువైపుల అనేక రేవు పట్టణాలు ఈ కాలమున అభివృద్ధి పొందాయి. పశ్చిమాన హనోవర్, భట్కల్, కళ్లికోట మున్నగునవియు, తూర్పున మోటుపల్లి, పులికాట్. మద్రాస్, నాగపట్నం మున్నగునవియు ప్రధాన రేవులు. బర్మానుండి మలయా దేశంనుండి వచ్చు ఓడలు, పైనుదహరించిన రేవుపట్టణాలలో కొన్నిచోట్ల ఆగి, భారతీయ సరుకులను ఎఱ్ఱసముద్ర ప్రాంతాలకు తీసికొనిపోయేవి.

కర్షకుల నుండి పరిశ్రమలోని కార్మికులనుండి అనేక పన్నులు వసూలుచేసే వారు. వర్తక, వ్యాపార కేంద్రాలలోను, గ్రామ సరిహద్దుల్లోను, సుంకాలు వసూలుచేసేవారు. కొన్ని సందర్భాలలో, పన్నుల వసూలు హక్కును వేలంవేసి, ఎక్కువ వెలకు పాడిన వారికి ఆ అధికారం దఖలుపరచేవారు. దీని పర్యవసానంగా, ఆ

గుత్తదారుని వలన ప్రజలు కష్టాల పాలగుట సంభవించేది. ఒక్కొక్కప్పుడు ప్రజలు అత్యధికమగు పన్నుల భారానికి కృంగిపోయి, వారి వారి గ్రామాలను విడచి వెళ్లిపోవలసి వచ్చేది. కొంతకాలం గడచిన పిమ్మట, ఉన్నతాధికారులు వారిని ఆహ్వానించి, కొన్ని రాయితీలను కల్పించి, మరలా వారిని ఆయా గ్రామాలకు తెచ్చేవారు.

## 29.5 మతం, కళ

విజయనగరకాలంలో రాయల ప్రోత్సాహ ప్రాపకాలు పొందినటువంటి జనామోదము నందినటువంటి, మతాలలో శైవం, వైష్ణవం అతిముఖ్యమైనవి. జైనమతావలంబకులు కూడా చాలా మంది ఉన్నమాట నిజమే. రాజధానీ నగరమైన హంపీయందే, జైనకట్టడాలు కొన్ని ఉన్నాయి. జైనులకు, వైష్ణవులకు మధ్య నొకయొక సంఘర్షణ తలెత్తనదిగాని, మొదటి బుక్కరాయలు దానిని సరిదిద్దినాడు. ఈ సంఘర్షణను మినహాయించి చూస్తే, అన్ని మతాల వారియందు సామరస్యం నెలకొని యుండెనని చెప్పవచ్చు. హిందువులు మసీదులను, ముస్లిమ్‌లు దేవాలయాలను ధ్వంసం చేశారనెడి ఫిర్యాదులు అర్జీలు ఉండినాయి. కాని, అట్టిదారుణ కృత్యాలు చాలావరకు దండయాత్రల సందర్భాన మాత్రమే సంభవించేవి. రెండవ దేవరాయలు, అళియ రామరాయలు, ఇస్లామ్ మతంపై సహనభావం కలవారని చెప్తారు. ఇరువురు కూడా తమ సైన్యంలో అనేక మంది ముస్లిమ్‌లను నియమించినారు. రెండవ దేవరాయలు ఎల్లవేళలా, తన ప్రక్క ఖురాను ప్రతినొకదానిని ఉంచుకొనేవాడని, ఎవరైనను ముస్లిమ్‌లు తనను దర్శించినప్పుడు, వారు దానికి తమ భక్తిప్రపత్తులను చూపే అవకాశముండేదని అంటారు.

### 29.5.1 శైవ మతం

శైవంలో రెండు ప్రముఖమైన శాఖలున్నాయి. 'కాలాముఖులు,' 'పాశుపతులు' మొట్టమొదటి విజయనగర రాజులు, 'కాలాముఖు'లను ప్రోత్సహించి పోషించేవారు. ఈ 'కాలాముఖు'లు రుద్రుని సర్వోత్కృష్ట అధిపత్యమునందు, వైదిక కర్మాచరణమందు దృఢ విశ్వాసం కలవారు. పాశుపదులు వేదాలను తిరస్కరింపకపోయినను, వేదాలకన్నా శైవాగమములకే అధిక ప్రాముఖ్యమిత్తురు. క్రియాశక్తి పండితుడు, మొదటి విజయనగర రాజుల కులగురువు. విజయనగర సామ్రాజ్యం నేలిన మొదటి మూడు రాజవంశాలకు, హంపీ విరూపాక్షుడే కులదైవం. మొదటి హరిహరరాయలకు, మొదటి బుక్కరాయలకు ఉపదేశికుడుగా పరిగణింపబడు విద్యారణ్యుడు శైవమత ప్రచారకుడు.

శైవంలో అత్యుగ్రమైనశాఖ వీరశైవం. మోక్షసిద్ధికి శివునియందు ఉగ్రతమమైన భక్తి అవసరమని, వీరశైవముపదేశించుచున్నది. విజయ నగర సామ్రాజ్యంలోని కన్నడ ప్రాంతాలలో, వీరశైవం ప్రజానురక్తి పొందగల్గింది. ఈ శాకలోనికి వ్యక్తులను చేర్చుకొనుటలో, కుల నిరోధాలను తొలగించివేశారు. వైదిక కర్మకాండను, మత సాంఘిక జీవనాలలో బ్రాహ్మణులకుగల అధిక్యతను వీరు తిరస్కరించారు.


వ్యక్తిపూజకూడా ఈ కాలంలో సామాన్య జనుల ఆమోదం పొందినట్లిదే. ఈ ఆరాధనలో, జంతుబలి ఒక భాగం. విదేశీ యాత్రికులందరూ, మహర్నవమి మహోత్సవాలు ఈ కాలాన ఎంత వైభవంగా జరిగేవో తెలియజేసియున్నారు.

### 29.5.2 వైష్ణవ మతం

రామానుజాచార్యుల అనుచరులు 'వడగలై,' 'తెంగలై' అను రెండు తెగలుగా విభజింపబడినారు. 'వడగలై' శాఖకు వేదాంత దేశికర్ నాయకుడు. మనవాళముని రెండవ శాఖకు నాయకుడు. క్రీ.శ. 14, 15 శతాబ్దులలో ఇవి విజృంభణ చెందాయి. రెండు తెగలు కూడా ముక్తిసాధనకు భక్తి అవశ్యకతను నొక్కి చెప్తాయి; కాని, మత, సాంఘిక విషయాలలో భిన్నాభిప్రాయాలు వ్యక్తపరుస్తాయి. 'వడగలై' తెగవారు వేదాలను విశ్వసిస్తారు; భగవంతుని ముందు ఆత్మార్పణ చేసికొనేముందు, స్వప్రయత్నం అవసరమని తలంచుతారు. ఏ కులంవారు, వారి ధర్మాలు సక్రమంగా నిర్వర్తించుటకు, కులవ్యవస్థ అవశ్యకమని గుర్తించుతారు. కాని, 'తెంగలై' తెగవారు, తమిళ 'దివ్యప్రబంధా'లను మూలాధారాలుగా స్వీకరిస్తారు; భగవంతుని కృపను పొందడానికి స్వీయ ప్రయత్నం అనవసరమని ఎంచుతారు; కులవ్యవస్థను గుర్తింపరు.

వల్లభశాఖకు చెందిన వారుకూడా విష్ణు ఉపాసకులలో చేర్చదగిన వారు. కృష్ణ దేవరాయలకు సమకాలీనుడని పరిగణింపబడు వల్లభా చార్యుడు, రాధాకృష్ణుల అర్చనను గూర్చి ఉపదేశించాడు. కృష్ణదేవరాయల

BRAOU



హంపి (విజయనగరం)
పద్మమహల్. 16వ శతాబ్దం

కాలానికి చెందిన ప్రముఖ 'మాధ్వ' సిద్ధాంత బోధకుడగు వ్యాసతీర్థుని, వల్లభాచార్యుడు ఓడించెనని చెప్పుతారు. 13వ శతాబ్దంలో ప్రారంభమైన 'మాధ్వ' సిద్ధాంతాన్ని అనుసరించువారు చాలామంది ఉన్నారు. కన్నడ దేశంలో హరిదాసుడు, తన కీర్తనల ద్వారా 'మాధ్వాద్వైత' సిద్ధాంత సారాన్ని విస్తృతంగా వ్యాప్తిపరచాడు.

సాళువ వంశజుల కాలంలో వైష్ణవం ప్రాచుర్యం చెందింది. సాళువ రాజులు, తిరుపతి వేంకటేశుని, అహోబిల నరసింహుని భక్తులు. తుళువ వంశజులు కూడా చాలా విష్ణాలయాలను పోషించారు. కాని, సాళువ, తుళువ పరిపాలనా కాలాన కూడా విరూపాక్ష స్వామియే కులదైవం. కృష్ణదేవరాయలవంటి ప్రభువులు, వైష్ణవ దేవాలయాలకు ఎన్ని కాన్కలు సమర్పించిరో అదే స్థాయిలో శైవదేవాలయాలకు కూడా సమర్పించారు. కాని, అరవీటి వంశపాలనా కాలంలో హంపీ విరూపాక్షుని బదులు తిరుపతి వేంకటేశుని కులదైవంగా ఆరాధించారు.

### 29.5.3 దేవాలయం, మఠం

ఈ రెండు సంస్థలును, ప్రజల మత, సాంస్కృతిక జీవితంలో గణనీయమైన పాత్ర నిర్వహించాయి. ఆచార విధులను అనుసరించి, కర్మకాండలన్నియూ దేవాలయాలలో సక్రమంగా నిర్వహింపబడుటకై, పన్ను మినహాయింపుతో పంటభూములను దేవాలయాలకు సమర్పించారు. కొన్ని సందర్భాలలో, ప్రభుత్వానికిగాని, సుంకాల వసూలు గురించిన వేలంలో ఎక్కువ పాటదారునకుగాని, రావలసి పన్నులను, సుంకాలను, దేవాలయానికే చెందే ఏర్పాట్లు చేశారు. ఆలయాలలోని కర్మకలాపాలు అధికమైనాయి. వీనిలో, దేవుని కళ్యాణోత్సవాలు ప్రజలను ఎక్కువ ఆకర్షించాయి. అట్టి ఉత్సవ సందర్భాలలో వర్తక వ్యాపారాలు మిక్కుటంగా సాగుచుండేవి.

దేవాలయాలు చాలామందికి ఉద్యోగావకాశాలను కల్గించాయి. వాస్తుకళ, శిల్పకళ నేర్చినవారు, జ్యోతిష్కులు, అర్చకులు, వేదపండితులు, పౌరాణికులు, ఆగమశాస్త్ర పండితులు, కుమ్మరులు, కమ్మరులు, నృత్య వాద్యగానాలు చేయువారు- ఈ విధంగా ఎంతమందికో దేవాలయ నిర్వహణలో స్థానముండేది. వారు దేవాలయంలో చేసే సేవలకు ప్రతిఫలంగా, దేవాలయ భూములలో కొంతభాగం వారికి కేటాయింపబడేవి. 'స్థానికు'లనబడు ధర్మకర్తలు, దేవాలయ వ్యవహారాలు నిర్వహించేవారు. వారికి మిక్కిలి పలుకుబడి యుండేది. దేవాలయ ఉద్యోగులను నియమించుటకు, బర్తరఫ్ చేయుటకు, ఆలయ భూములను సాగుచేయించుటకు, ఫల సాయాన్ని యుక్తమైన రీతిలో వినియోగపరచుటకు వారికి విశేషాధికారముంది. ఆలయానికి సమర్పింపబడిన నగదు రూపమగు విరాళాలను అక్కరలోనున్న వారికి అప్పుగా ఇచ్చేవారు. కొన్ని ఆలయాలు, ఉచిత వైద్యశాలలను నిర్వహించడం, మున్నగు ఉదారమైన పనులను చేసేవి. మతాన్ని వ్యాపింప చేయుటయే కాక, ఆలయం సాంఘిక, సాంస్కృతిక విషయాలలో కూడా ముఖ్యమైన పాత్ర నిర్వహించేది.

తమ శాఖ సిద్ధాంతాలను, వాని సారాన్ని ప్రజలలో వ్యాపింప చేయుటయేమఠాల ప్రథమ కర్తవ్యం. ఏఏ శాఖకు చెందిన సన్యాసులు, ఆయా మఠాలలో నివసించేవారు. శృంగేరి మఠం, పుష్పగిరి మఠం, వ్యాసరాయమఠం మున్నగు అనేక మఠాలు, విజయనగర కాలంలో శక్తివంతమైనాయి. తమ నిర్వహణ నిమిత్తం అవి ప్రభుత్వం నుండి ఉపారమైన విరాళాలు పొందేవి.

### 29.5.4 వాస్తు శిల్పకళ

విజయనగర కాలంలో వాస్తుకళలో తత్పూర్వమున్న లక్షణాలను మించిన వికాసమేర్పడింది. గర్భగుడిపై నిర్మించిన కట్టడాలపై ('విమానం') హెచ్చు శ్రద్ధతీసుకొనుట, మొదటి నుండి వచ్చుచున్న అలవాటు. కాని, ఈ కాలమందట్లుకాక, ఆలయసింహద్వారాల వద్ద లేవనెత్తిన గోపురాల నిర్మాణంలో ఈ శ్రద్ధ చూపించారు. ఈ మార్పు, పాండ్యుల కాలంలోనే ప్రారంభమై, వికాసం చెందినను, విజయనగర రాజుల కాలంలో ఇది ఒక క్రమమైన సాధారణ లక్షణంగా గుర్తింపబడింది. ఇదికాక, విజయనగర కాలంలో మూలవిరాట్టుకాక అదనంగా చాలామంది పరివార దేవతలకు స్థానం ఏర్పడింది. వీనిలో అతి ముఖ్యమైంది, అమ్మవారికి నిర్మింపబడినగుడి. స్వామికి, అమ్మవారికి కల్యాణ మహోత్సవం జరిపించుటకు వీలుగా, ప్రత్యేకమైన ఒక మండపాన్ని, స్తంభాలపై ఒక విశాలమైన చావడిని నిర్మించారు.

విజయనగర కాలంలో దేవాలయ నిర్మాణంలో వచ్చిన మార్పుచేర్పులు, మదుర, శ్రీరంగం, చిదంబరం, కాంచీపురం, తాడిపత్రి, తిరువణ్ణామలై మున్నగు దేవళాలలో కనిపిస్తుంది. హంపీలో అనేక ఆలయాలు కట్టబడినాయి. వానిలో విఠల దేవాలయం, హజార రామదేవాలయం అతి ముఖ్యంగా పేర్కొనదగినవి. లౌకిక

BRAOU

నిర్మాణాలలోని కొన్ని భవంతుల దిగువ భాగాలు, నేటికి హంపీలో కనిపిస్తాయి. ఉదాహరణకు, ప్రభువు కొలువు కూటం, సింహాసనపు వేదిక. మొదటిది విశాలమైన వంద స్తంభాలచావడి; రెండవదానిలో అనేక అలంకరణలుచూడవచ్చు. దాని క్రింది వరుసలలో జంతువుల బొమ్మలు చెక్కబడినాయి.

శిల్పానికి సంబంధించి చాలా వైష్ణవాలయాలలో నరసింహస్వామి విగ్రహం కనిపిస్తుంది. ఆలయ సింహద్వార మిరువైపులా ద్వార పాలకులుగా స్త్రీమూర్తులు ఉన్నాయి. అవి గంగాయమునల ప్రతీకలు.

విజయనగర కాలం, చిత్రలేఖనానికి కూడా ప్రశస్తిగాంచింది. లేపాక్షిలో వీరభద్రాలయం, తంజావూరులోని బృహదీశ్వరాలయంలో ఆనాటి చిత్ర కళను చూడవచ్చు. రంగులతో కలిపిన నీటిని, తడి ఆరని గచ్చుపై పూయు పూర్వ పద్ధతికి స్వస్తి చెప్పి, దానికి బదులు, సున్నపు నీటితో కలిపిన రంగులు, గోడలపై ఉన్న ఆరిన గచ్చుపై పూయు నూతన ప్రక్రియను ప్రారంభించారు. రామాయణంలోని కొన్ని ఘట్టాలు, విష్ణువు అవతారమూర్తులు, లేపాక్షిలో చిత్రించారు.

## 29.6 సాహిత్యం

విద్యా వ్యాప్తికొరకు అంతకు ముందు తరాల రాజులవలె, విజయనగర పాలకులు కూడా విద్యాధికులు, పండితులైన వారికి, పన్నులనుండి మినహాయించిన 'అగ్రహారా'లను, పంట భూములను దానమొసగి, వారి పోషణకు, వారి వద్ద చదువునభ్యసించు విద్యార్థులకు ఉచితముగా విద్య, వసతి, భోజనాలు కూర్చుటకు తగుఏర్పాట్లను గావించియుండిరి. శాస్త్రాలలో నిష్ణాతులైన పండితులను, పురాణ ప్రవచనమునందు దిట్టలైన వారలను, వేదాంతోపన్యాసకులను, దేవాలయాలు ప్రోత్సహించి ఆదరించేవి. వీరివలన విద్యార్థులకు, వివిధములగు రంగాలలో శిక్షణ లభ్యమగు చుండేది.

### 29.6.1 సంస్కృతం

BRAOU

విజయనగర రాజులందరును కేవలం సంస్కృత విద్యను పోషించుటయేగాక, వారి అధిపత్యంలోని వివిధ ప్రాంతాలలో వాడబడు ప్రత్యేక భాషలను కూడా ప్రోత్సహించారు. వివిధ రంగాలలో వలెనే, సాహిత్య విషయాలలో కూడా విశేష అభివృద్ధి విజయనగర పాలనలో కనపడుతుంది. మొదటి బుక్కరాయల పాలనలో, చతుర్వేద 'సంహితల'కు పెక్కు 'బ్రాహ్మణాల'కు, 'అరణ్యకాల'కు శాయనుని నాయకత్వంలోని పండిత ప్రకాండుల సంఘం వ్యాఖ్యానాలు చేసింది. ఈ కాలంలోనే 'రామాయణ,' 'మహాభారతా'లపై కూడా వ్యాఖ్యానాలు వెలువడినాయి.

కృష్ణుని జీవితంపై 'యాదవాభ్యుదయం' అనే మహాకావ్యాన్ని వేదాంత దేశికులు (1268-1368) రచించినాడు. కాళిదాసుని 'మేఘ సందేశం' ననుకరించుచు, 'హంస సందేశము'ను రాసినాడు. 'అద్వైత' సిద్ధాంతాన్ని ప్రబోధించు 'ప్రబోధ చంద్రోదయ' నాటకానికి ప్రతికూలంగాను, 'విశిష్టాద్వైత' సిద్ధాంతాన్ని పునరుద్ధరించడానికి, యీతడే 'సంకల్ప సూర్యోదయ' మనే నాటకాన్ని రాశాడు. రామానుజుల 'శ్రీభాష్యం'పై 'తత్త్వటీక' మను పేరు వివరణ వ్యాఖ్యను వ్రాయుటయే గాక, అతని 'విశిష్టాద్వైత' సిద్ధాంతాన్ని బలపరచుచు, అనేక యితర గ్రంధాలను కూడ వ్రాసినాడు. సంస్కృతం కంటే, తమిళం మేలని తలచిన 'తెంగలై' శాఖలోని భక్తాగ్రేసరుడగు మనవాళముని కూడ, 'తత్త్వత్రయ', 'రహస్యత్రయ', మున్నగు గ్రంధాలను, సంస్కృతమునందే రచించాడు.

అద్వైత సిద్ధాంత రచనలు, వ్యాఖ్యానాలు కూడా, అనేకం ఈ కాలాన వెలువడినాయి. విద్యారణ్య విరచితములగు 'వివరణ ప్రమేయ సంగ్రహం', 'పంచదశి' మున్నగునవి, శాయనమాధవుని 'సర్వదర్శన సంగ్రహం' యిటువంటివే. జయతీర్థులు, విద్యారణ్యునికి సమకాలికుడు. మధ్వుని 'బ్రహ్మసూత్ర భాష్యంపై నాతడు 'న్యాయసుధ'యనెడి వ్యాఖ్యానాన్ని రచించాడు. వ్యాసరాయలు (1477-1539) తన గ్రంధాలైన 'భేదోజ్జీవన', 'తాత్పర్య చంద్రిక'లయందు ద్వైతతత్వాన్ని, పదేపదే వివరించాడు.

"పరాశరస్మృతి'పై వెలువడిన 'పరాశర మాధవీయ'మనెడి వ్యాఖ్యానం, యీ కాలంలో పేర్కొనదగిన న్యాయ గ్రంథం.

విజయనగర రాజులు, రాణులు, సారస్వత గుణములతో నిండిన అనేక గ్రంధాలను రాశారు. మొదటి బుక్కరాయలకోడలును, కుమార కంపణ భార్యయునైన గంగాదేవి, తాను రచించిన 'మధురా విజయం'లో, ఆమె

భర్త ఎట్లు సుల్తాన్‌ల నుండి మధురను జయించెనో వర్ణించింది. కృష్ణదేవరాయలు 'జాంబవతీ కల్యాణం' రాయగా, తిరుమలాంబ, అచ్యుతరాయ, వరదాంబికల వివాహాన్ని కథా వస్తువుగా 'వరదాంబికా పరిణయం' అను గ్రంథాన్ని రచించింది.

ఈ సందర్భాన, అప్పయ్య దీక్షితులు (1520-92), తంజావూరు శెవ్వప్ప నాయకుని, అతని తర్వాత వచ్చిన రాజుల పోషణలో ప్రసిద్ధికెక్కిన గోవింద దీక్షితులును, స్మరింపదగినవారు. అప్పయ్య దీక్షితులు, శతాధిక గ్రంథకర్త. వేర్వేరు విషయాలపై రచనలు చేసినాడు. వేదాంత దేశికుని 'యాదవాభ్యుదయం'పై వ్యాఖ్యానాన్ని రాశాడు. అద్వైత సిద్ధాంతాన్ని ప్రబోధించు 'పరిమళ'మను గ్రంథాన్ని రచించాడు. భాషయందలి అలంకారాలపై 'కువలయానంద'మను పుస్తకాన్ని రాశాడు. 'వరదరాజస్తవం' మున్నగు భక్తిరస గ్రంథాలు కూడా రాశాడు. తంజావూరు నాయక ప్రభువులైన అచ్యుతప్ప, రఘునాథుల చరిత్ర కావ్య వస్తువుగ, గోవింద దీక్షితులు 'సాహిత్యసుధ'ను రచించినాడు. తంజావూరు, మధుర నాయకులు అనేక మంది కవులను పోషించారు.

## 29.6.2 దేశభాషలు

తెలుగు, కన్నడ, తమిళ సాహిత్యాలకు, యీ కాలమున రాజుల నుండి ప్రోత్సాహం లభించింది.

మొదటి బుక్కరాయలు, 'ఉత్తర హరివంశ' కృతికర్తయైన నాచన సోముని పోషకుడు. ఇమ్మడి నరసింహుని తరపున రాజ ప్రతినిధిగనేలిన తుళువ నరసనాయకుని కాలమున, నంది మల్లయ్య, ఘంట సింగయ్య అను వారు జంటకవులు వర్ధిల్లినారు. 'వరాహపురాణం' 'నరసింహ పురాణం' కృష్ణమిశ్రుని 'ప్రబోధ చంద్రదోయం' అను కావ్యాలను వారు రచించినారు. వీరి రచనలు తెలుగు సాహిత్యం కృష్ణదేవరాలయల కాలంలో, అత్యున్నత దశను చేరుకొన్నది. అతని కొలువులో ఎనమండుగురు మహాకవులు ('అష్టదిగ్గజాలు') ఉండెడివారని ప్రతీతి. స్వయంగా కవి, 'ఆముక్తమాల్యద' కావ్య నిర్మాతైన కృష్ణదేవరాయల పలువురు కవులను, పండితులను పోషించుట సహజమే. కాని, యీ అష్టదిగ్గజాలలో కొందరు, రాయలకు సమకాలీనులు కారు. రాయల కాలమునకు, వారు జీవించియున్న కాలమునకు చాల వ్యత్యాసముంది. 'మనుచరిత్ర' రచించిన పెద్దన, 'పారిజాతాపహరణ ము'ను రాసిన తిమ్మన, 'కాళహస్తి మహాత్మ్యం' ధూర్జటి, నిశ్చయంగా, రాయల సమకాలీనులే. రామరాజ భూషణుడు, అయ్యలరాజు రామభద్రుడు, పింగళి సూరన, తెనాలి రామకృష్ణుడు, మున్నగు వారు కృష్ణదేవరాయల అనంతరమే ప్రసిద్ధి గాంచి యుందురు.

కన్నడ సాహిత్యం చాల వరకు జైన, వీరశైవ మతాలకు సంబంధించింది. కాని, తర్వాత ఒక దశలో, కన్నడంలో బ్రాహ్మణీయ మత సంబంధమగు సాహిత్యం వెలువడింది. భీమకవి తెలుగు, కన్నడ భాషలలో పండితుడు. సోమనాథుని 'బసవపురాణాన్ని, అతడు కన్నడంలో అనువదించినాడు. మధుర అను కవి, పదిహేనవ జైన తీర్థంకరునిపై 'ధర్మనాథపురాణ'మను గ్రంథాన్ని రాశాడు. చామరసుని 'ప్రభు లింగలీల' మహాలింగ దేవుని 'ఏకోత్తర షట్స్థల' అక్కన రాసిన 'నూరొండుస్థల', వీరశైవానికి చెందిన రచనలు. కన్నడ భారతంలోని పది పర్వాలు, కుమారవ్యాస విరచితాలు. కన్నడంలో, కుమార, వాల్మీకి 'రామాయణాన్ని' రచించినాడు. కృష్ణదేవరాయల సమకాలీనుడగు పురందరదాసుడు, వైష్ణవ రచయితలలో విధిగా పేర్కొనబడవలసినవాడు.

విజయనగర కాలానికి చెందిన తమిళ సాహిత్య గ్రంథాలెన్నో ఉన్నాయి. స్వరూపానంద దేశికర్ యొక్క 'శివ ప్రకాశ ప్పెరుందిరట్టు', అతని శిష్యుడైన తత్తువరాయర్ రాసిన 'కురిందిరట్టు', శైవ వేదాంతానికి సంబంధించిన సంకలనాలు. అరుణగిరి నాథుని 'తిరుప్పుగళ్'లో మురుగ (కార్తికేయ) స్తోత్రమును, ఆ దేవుని మహిమకు స్థావరాలైన స్థలాలను, ముఖ్యంగా శైవక్షేత్రమున పళని గురించిన విశేషాలు కలవు. విల్లుపుత్తురార్ రచించిన 'భారతం', మహాభారతంలోని పూర్తి కథ నంతయు తెలియచేస్తుంది. ఈ కాలంలో, అనేక నిఘంటువులు కూడ కూర్చబడినాయి. జైన మతస్థుడగు మండల పురుషుడు 'నిగండు చూడామణి'ని, చిదంబర రేవణ సిద్ధార్ అను వీరశైవుడు 'అగారాదినిగండు'ను, కమరయాదర అను బ్రాహ్మణుడు 'కయాదరమ్' అనే దానిని సమకూర్చినారు.

ఈ విధంగా,విజయనగర సామ్రాజ్యం తన శతాబ్దుల కాలంలో, దక్షిణభారతాన్నంతయు రాజకీయంగా ఏకం చేయుచు, స్థానిక సాంప్రదాయాలకు, ప్రాంతీయ సంస్కృతులకు, తగిన ప్రాముఖ్యతను సంతరించిపెట్టింది. దక్షిణాన, హిందువుల ప్రయోజనాలకు రక్షణ కల్పించిన చివరి హిందూ సామ్రాజ్యమిదియే. క్రీ.శ. 17వ శతాబ్దిలో, దక్షిణాన నాయక రాజులు క్లిష్టపరిస్థితులలోనున్న తమ సామ్రాట్టుకు హృదయపూర్వకమగు సహాయమునిచ్చి, ప్రాపుగా నిల్చిన యెడల, దక్షిణ భారతదేశచరిత్ర మరొక విధంగా వుండేది.

BRAOU

## II మీ అవగాహను పరీక్షించుకోండి

1) విజయనగర సామ్రాజ్యంలో గ్రామ పరిపాలన గురించి రాయుము.

2) విజయనగర సామ్రాజ్యంలో స్త్రీల పరిస్థితి గురించి రాయుము.

3) విజయనగర కాలంనాటి చిత్రకళ వుండే రెండు ప్రదేశాలను తెలుపుము.

4) పారిజాతాపహరణం ఎవరు రాసినారు.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## 29.7 సంగ్రహంగా

1) విద్యారణ్యస్వామి సలహాపై, 1336లో హరిహర, బుక్కరాయలు విజయనగర రాజ్యాన్ని స్థాపించినారు.

2) మొదటి రాజులు సంగమ వంశం వారు. వారి తర్వాత సాళువ, తుళువ రాజులు పాలించినారు. కృష్ణదేవరాయలు తుళువ వంశానికి చెందిన వాడు.

3) 1565 తళ్ళికోట యుద్ధం వలన, విజయనగర రాజ్య పతనం జరిగింది.

4) సామ్రాజ్య చివరి దశలో నాయకార పరిపాలన వ్యవస్థ ఏర్పడింది.

5) రాజులు, వర్ణాశ్రమ ధర్మాన్ని రక్షించడం తమ విధిగా భావించారు. ప్రజలపై పన్నుల భారం ఎక్కువగా వుండింది. కానీ మొత్తం మీద రాజ్యంలో సంపద ఎక్కువగా వుండింది.

6) దేవాలయాలు, మఠాలు, ప్రజల జీవితంలో ముఖ్యమయిన పాత్రను వహించినాయి.

7) చాలా పెద్ద, అందమైన దేవాలయాల నిర్మాణానికి విజయనగర కాలం ప్రసిద్ధి చెందింది. వాటిలో ప్రసిద్ధి చెందినవి, హంపిలోని విఠలాలయం, హజారారామ దేవాలయం.

8) కృష్ణదేవరాయలు, అష్టదిగ్గజాలనే ఎనిమిది మంది గొప్ప కవులను పోషించాడు.

## 29.8 మీ అవగాహన పరీక్షించుకోండి–జవాబులు

I 1) 1336లో; మొదటి హరిహర, బుక్కరాయలు.

2) ఈ క్రింది కారణముల వలన కృష్ణదేవరాయలు కాలము ప్రసిద్ధి చెందింది.

1) అతని దిగ్విజయాలలో రాజ్యాన్ని విస్తరింపజేసాడు. ఒరిస్సాలోని గజపతి రాజులను, బీజపూర్ సుల్తాన్‌ను ఓడించాడు.

2) అతను గొప్ప పరిపాలకుడు.

3) సాహిత్యాన్ని, కళను అభివృద్ధి చేసినాడు.

II 1) 12 మంది 'అయగార్లు' గ్రామ పరిపాలన నడిపించేవారు. వారిలో 'కరణం' చాలా ముఖ్యమయిన అధికారి. 'తలారి' గ్రామంలోని పోలీసు అధికారి



BRAOU

2) విజయనగర సామ్రాజ్యంలో స్త్రీలను గౌరవించారు. వారిలో గంగాదేవి వంటి వారు గొప్ప రచయితలు. స్త్రీలు అన్ని రంగాలలో ప్రఖ్యాతి చెందారు. ఈ కాలంలో స్త్రీ-రచయితలు, స్త్రీ-గణాంకులు (Accountants) వున్నారని. విదేశీ యాత్రికులు తమ రచనల్లో రాశారు. కర్నాటక ప్రాంతంలో సతీ సహగమన ఆచారమున్నట్లు తెలుస్తుంది.

3) a) లేపాక్షిలోని వీరభద్ర దేవాలయంలో b) తంజావూరులోని బృహదీశ్వరాలయంలో

4) నంది తిమ్మన్న.

## 29.9 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I.** క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయుము

1) సంగమ వంశపు రాజకీయ విజయాలను తెలుపుము.
2) కృష్ణదేవరాయల విజయాలను అంచనా వేయుము.
3) విజయనగర సామ్రాజ్యంలోని పరిపాలనా వ్యవస్థ ముఖ్య లక్షణాలు తెలుపుము.
4) విజయనగర రాజుల కాలంలో సాంఘిక పరిస్థితులు వివరింపుము.
5) విజయనగర రాజుల కాలంలో మత రంగంలో జరిగిన పరిణామాలను వివరించుము.
6) విజయనగర కాలంలో సాహిత్య అభివృద్ధి గురించి రాయుము.

**II.** క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1) విజయనగర చరిత్రలో రామరాయలు పాత్ర వివరింపుము.
2) విజయనగర సామ్రాజ్య పతనానికి దారి తీసిన కారణాలు తెలుపుము.
3) విజయనగర రాజ్యంలోని ఆర్థిక పరిస్థితులను వివరింపుము.
4) విజయనగర రాజుల కాలంలో వాస్తు శిల్ప కళ, అభివృద్ధి గురించి రాయుము.

## 29.10 ఉపయుక్త గ్రంథాలు


1. Iswari Parasad : *History of Medieval India from 647 to 1526 A.D.*
2. Majumdar, R.C., & others : *Advanced History of India.*
3. Mahalingam, T.V. : *Administration and Social life under Vijayanagar, 2 Parts.*
4. Nilkanta Sastri, K.A. : *A History of South India*
5. Nilkanta Sastri, K.A. : *History of India, Part II (Medieval India)*
6. Satish Chandra : *Medieval India (NCERT Publication)*
7. Sewell, R. : *A Forgotten Empire*
8. Stanley Lane-Poole : *Medieval India*
9. Subrahmanian, N. : *History of Tamilnadu*


BRAOU

10. Yazdani, G. (Ed) : *The Early History of the Deccan, Vo. II (Chapter on the kakatiyas)*

11. వారణాసి యశోదాదేవి బి.ఎస్.ఎల్.హనుమంతరావు : భారతదేశ చరిత్ర, సంస్కృతి ప్రథమ భాగం తెలుగు అకాడమి ప్రచురణ

— పి. సోమసుందరరావు.

BRAOU

# భాగం-30 బహ్మనీ రాజ్యోద్భవం, విచ్ఛిన్నత

విషయక్రమం


30.0 లక్ష్యాలు

30.1 పరిచయం

30.2 రాజకీయ చరిత్ర

30.2.1 మొదటి మహమ్మద్ షా

30.2.2 ముజాహిద్

30.2.3 రెండవ మహమ్మద్ షా

30.2.4 ఫిరోజ్‌షా

30.2.5 మొదటి అహ్మద్‌షా, రెండవ అల్లావుద్దీన్

30.2.6 హుమాయూన్

30.2.7 మూడవ మహమ్మద్‌షా, మహమ్మద్‌గవాన్

30.2.8 రాజ్య క్షీణత

30.3 పరిపాలన

30.4 కట్టడాలు

30.5 సంగ్రహంగా

30.6 మీ అవగాహనను పరీక్షించుకోండి: జవాబులు

30.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

30.8 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

## 30.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల, క్రింద పేర్కొనిన విషయాలు తెలుసుకోగలగాలి.

1) బహ్మనీ రాజ్య రాజకీయ చరిత్ర
2) మహమద్ గవాన్ సంస్కరణలు
3) బహ్మనీ రాజ్య విచ్ఛిన్నతకు కారణాలు
4) బహ్మనీ రాజ్య పరిపాలనలో ముఖ్య లక్షణాలు
5) బహ్మనీ రాజ్యంలోని చారిత్రక భవనాలు.

## 30.1 పరిచయం

మహమ్మద్ బిన్ తుగ్లక్ అవలంబించిన పద్ధతులు, దక్కన్‌లో అరాచక పరిస్థితులకు దారి తీసి, తుదకు దక్కన్, దక్షిణ భారతంలో స్వతంత్ర రాజ్యాలు వెలయుటకు దారితీశాయి. రెడ్డి రాజులు క్రీ.శ. 1325లోను, విజయనగర రాజులు 1336లోను, వారి వారి స్వతంత్ర అధికారాన్ని స్థాపించుకున్నారు. పశ్చిమ

దక్కన్‌లో గూడ, తుగ్లక్ అధికారంపై తిరుగుబాటు జరిగింది. దౌలతాబాద్ వద్ద ఇస్మాయిల్‌మఖ్ నాయకత్వంలో, అఫ్గన్ అమీర్లకు అధికారం చేజిక్కినా, కొంతకాలానికి సుల్తాన్ సేనలు వారిని అణచాయి. మరల ఇస్మాయిల్ తిరుగబడి దేశాన్ని ఆక్రమించినా, అతడు రాజ్యాన్ని క్రీ.శ. 1347లో, హసన్‌గంగు (తరువాతి అల్లావుద్దీన్ బహ్మన్‌షా)కు ఒప్పజెప్పినారు. హసన్‌గంగు 1358 వరకు రాజ్యం చేశాడు. అల్లావుద్దీన్ వంశం, క్రీ.శ. 1526 వరకు రాజ్యం చేసింది. కాని, పూర్వపు సామంతులు తిరుగబడి స్వతంత్రులగుటతో, 1490 తర్వాత వారి పరిపాలన దుర్బలమైంది. బహ్మనీయుల రాజ్య కాలంలో, బహ్మనీ రాజులు తరచు విజయనగర రాజులతోను, అప్పుడప్పుడు మిగతా ఇరుగుపొరుగు వారితోను, యుద్ధాలు చేశారు. వారి పరిపాలన, దక్కన్‌లో ఇస్లామ్ వాస్తుకళ వృద్ధి పొందడానికి దోహదం చేసింది.

## 30.2 రాజకీయ చరిత్ర

తుగ్లక్ అధికారంపై మొగ్గు ఉన్న ప్రభువులనుండి తనకున్న విపత్తును గ్రహించి, వారిని ముందుగ అణచివైచి, అల్లావుద్దీన్ తన రాజ్య విస్తరణకుపూనుకొన్నాడు. రాజ్యానికి వచ్చిన రెండేండ్లలోనే, అతడు మునునూరి వంశజుడగు కాపయనాయకునోడించి, అతని వద్దనుండి కౌలాస్ దుర్గాన్ని చేజిక్కించుకొన్నాడు. అతడు రాయచూర్ అంతర్వేదినికూడ, జయప్రదంగా వశపరచుకొన్నాడు, క్రీ.శ. 1354 నాటికి, సుల్తాన్ విజయనగర సామ్రాజ్యంపై రెండవసారిదండయాత్ర చేసినాడు. ఈ దండయాత్ర లో అతడు విజయుడైనాడో, లేదో స్పష్టంగా తెలియదు. అల్లావుద్దీన్, హరిహరుడు యిద్దరూ విజేతల క్రింద చెప్పబడ్డారు. తరువాత జరిగిన సంఘటనలనుబట్టి, రాయచూర్ అంతర్వేది పూర్తిగనో, లేక ఒక భాగమో, బహ్మనీయుల వశమైనట్లు గుర్తించాలి. ఈ దండ యాత్రల ఫలితంగా, పెన్నా, గంగా, కృష్ణానదులు (రాయచూర్ అంతర్వేది లోని భాగం) ఉత్తర దక్షిణములుగను, పశ్చిమ తీరప్రాంతం, తూర్పున భువనగిరి, బహ్మనీ సామ్రాజ్యానికి ఎల్లలైనాయి. సుల్తాన్ గుల్బర్గాను రాజధానిగ చేసికొన్నాడు.

### 30.2.1. మొదటి మహమ్మద్ షా.

అల్లావుద్దీన్ తర్వాత రాజ్యానికి వచ్చినవాడు, అతని కొడుకు మొదటి మహమ్మద్‌షా (1358-75). అతడు రాజ్యానికి రాగానే, తెలంగాణా, విజయనగర ప్రభువులు (అంటే కాపయనాయకుడు, మొదటి బుక్కరాయలు). పూర్వం సుల్తాన్ తండ్రి తమవద్ద నుండి జయించిన ప్రాంతాలను, తమకు యిచ్చి వేయాలని కోరారు. ఈ సమయంలో ఫిరోజ్‌షా తుగ్లక్ తనదేశంపై దండెత్తునను భయంవలన, సుల్తాన్ వెంటనే ఏ సమాధానమీయలేదు. ఫిరోజ్‌షా దండయాత్ర ఉద్దేశం విరమించుకొన్నాక, సుల్తాన్ హిందూరాజులను కప్పంకట్టే విషయం అడిగాడు. కాపయనాయకుడు తన కుమారుని కౌలాస్ దుర్గాన్ని పట్టుకోడానికి పంపాడు. కాని, సుల్తాన్ చేతిలో అతడోడిపోయాడు. ఇది అదనుగ, సుల్తాన్ తెలంగాణాలోనికి వచ్చి, వరంగల్లు, గోల్కొండలను ఆక్రమించి, గోల్కొండ దుర్గం కాపయనాయకుడు వదలుకొనేటట్లు చేశాడు. ఈ విజయంపొందిన సందర్భంలో, మొదటి మహమ్మద్‌షా వేడుక చేసికొని, అతనిని మెప్పించిన సంగీత విద్వాంసులకు విజయనగర ఖజానానుండి పారితోషికం, యీయవలసిందిగా అజ్ఞనిచ్చినాడు. విజయనగరంలో ఆ సంగీత విద్వాంసులను కించపరచడంతో, వారు వెనుదిరిగారు, ఇంతే కాకుండ బుక్కరాయలు ముద్గల్ కోటను పట్టుకొన్నాడు. ఈ సంఘటనలు సుల్తాన్‌ను కోపోద్రిక్తుని చేశాయి. అతడు విజయనగర రాజ్యంపై యుద్ధం ప్రకటించి, ముద్గల్‌ను తిరిగి పట్టుకొని, విజయనగర భూములను భస్మీభూతం చేసినాడు. బుక్కరాయలు సంగీత విద్వాంసులకు ధనము ఇచ్చి, సుల్తాన్‌తో సంధికుదుర్చుకున్నాడు. సంధి షరతుల ప్రకారం, కృష్ణానది యిరువురకు పొలిమేరగ నిర్ణయించబడింది. అందువలన, సుల్తాన్ నిజంగ విజయు డయ్యోనా, అని సందేహం కలుగుతుంది. సంధిషరతులలో ఒకటి, యుద్ధాలలో పౌరజనులను యిబ్బందులకు గురిచేయకూడదనివుంది. దౌలతాబాద్‌లో బహ్రామ్‌ఖాన్ తిరుగుబాటును సుల్తాన్ మహమ్మద్‌షా అణిచివేశాడు.

### 30.2.2. ముజాహిద్

మొదటి మహమ్మద్‌షా తరువాత సింహాసనము నధిష్ఠించిన వాడు, అతని కొడుకు ముజాహిద్. అతడు కొద్దికాలమే, అంటే 3 ఏండ్లు (1375-78) మాత్రమే పరిపాలించాడు. అతడు, కృష్ణ తుంగభద్ర అంతర్వేదిలో, యిద్దరికి అధికారము ఉండటం నిత్యం కల్లోలానికి దారి తీస్తున్నదని, బుక్కరాయలు ఆ ప్రదేశంపైతనకున్న హక్కును వదులుకోవాలని, రాయలకు వర్తమానం పంపాడు. రాయలు ఆ కోరికను

త్రోసిపుచ్చాడు. సుల్తాన్ విజయనగర ప్రాంతాలపై దాడి చేశాడు. సమరం చాల కాలం కొనసాగిన తర్వాత, రాయలు తన రాజధానిలో తలదాచుకున్నాడు. సుల్తాన్ రాజధానిని స్వాధీనం చేసుకోలేక ముట్టడి చాలించాడు. అతడు, తన రాజ్యానికి తిరిగి వస్తుండగా దారిలో అతనిని తన పినతండ్రి దావూద్ హత్య చేశాడు. దావూద్ ఒక్కనెల పరిపాలించగలిగాడు. అతనుకూడా హత్యకు గురిఅయినాడు. పిమ్మట, రాజ్యస్థాపకుని మనుమడైన రెండవ మహ్మద్‌షా, సింహాసనాన్ని అలంకరించాడు.

### 30.2.3. రెండవ మహమ్మద్‌షా

రెండవ మహమ్మద్‌షా (1378-97), శాంతి కాముకుడైన రాజు, ఇతని కాలంలో విజయనగరాధిపతి రెండవ హరిహరరాయలు, ముఖ్యరేవు పట్టణాలైన గోవా, చౌల్, దభోల్‌ను బహ్మనీయులనుండి వశపరచుకొని, పశ్చిమ తీరప్రాంతాలలో వాణిజ్యాధిపత్యాన్ని సంపాదించాడు. 1397లో మహమ్మద్ చనిపోవడం, ఫిరోజ్‌షా (1397-1422) సింహాసనానికి రాక పూర్వమే, యిద్దరు సుల్తాన్‌లు కొద్దికాలం పరిపాలించడం జరిగాయి.

### 30.2.4. ఫిరోజ్‌షా

ఫిరోజ్‌షా బహ్మనీ సుల్తాన్‌లలో మిక్కిలి ప్రఖ్యాతి చెందినవాడు. రెండవ మహమ్మద్‌షా మరణానికీ, ఫిరోజ్‌షా రాజ్యానికి వచ్చే మధ్యకాలంలో రెండవ హరిహరరాయలు రాయచూర్, ముద్గల్‌ల నాక్రమించడానికి, అంతర్వేదివైపు సేనను పంపాడు. కుతంత్రంతో సుల్తాన్ సేనలు కృష్ణా నదిని దాటాయి. కొంతమంది ముస్లిమ్‌లు విప్రవినోదుల వలె(entertainers) వేషము వేసికొని, యువరాజును చంపేశారు. హిందూ శిబిరంలో చాలా కలవరం బయలుదేరడంతో, హిందువులు యుద్ధభూమిని విడిచివెళ్లినారు. వారు తమ రాజధాని వరకు తరుమ బడ్డారు. రాయల రాజ్యభాగాలు, భస్మీ భూతలులయ్యాయి. విజయనగర రాజు సంధికుదుర్చుకోవలసిన అగత్యం ఏర్పడింది. దీని ప్రకారం, యుద్ధానికి పూర్వం ఎవరి రాజ్యపు ఎల్లలు ఎట్లున్నవో, వాటికే వారి అధికారం పరిమితం చేసికొనుట కిద్దరు రాజు లొప్పుకున్నారు. తరువాతి యుద్ధం, 1406లో జరిగింది. ముద్గల్‌లో నివసిస్తున్న ఒక కన్యను తెచ్చుటకొరకు మొదటి దేవరాయలు చేపట్టిన సైనిక చర్య. విజయనగర సేనలు ముద్గల్ చేరుకునేటప్పటికి, ఆకన్య, ఆమె కుటుంబం ఆ ఊరిని వదలి వెళ్ళిపోయారు. కాని, విజయనగర సేనలు ఆ ప్రాంతాన్ని దోపిడీ చేశాయి. సుల్తాన్ దేవరాయలపై సేనను తరలించి, అతనినోడించి, అతని కుమార్తెను తనకిచ్చి వివాహం చేయునట్లుగాను, బంకాపురకోటను తనకు కట్నంగా యిచ్చునట్లును, రాయలపై ఒత్తిడి తెచ్చి ఒప్పించినాడు. మరల, 1417లో బహ్మనీ విజయనగర రాజ్యాల మధ్య, పానగల్లు కోట ఆక్రమణకొరకు, రెండేండ్లు సంఘర్షణ జరిగింది. ఈ సందర్భంగా, సుల్తాన్ విజయుడు కాలేకపోయాడు. సాధారణంగా సుల్తాన్‌కు అండదండలుగ నిలిచిన రేచెర్ల వంశజులు, యీ మారు శత్రువర్గంలో చేరినారు. ఇందువలననే కాబోలు, సుల్తాన్ పరాజి తుడయ్యాడు. ఫిరోజ్‌షా యీ పరాజయంవలన నిరాశచెంది, తన తమ్ముడు మొదటి అహ్మద్‌షాకి రాజ్యాన్ని ధారాదత్తం చేశాడు.

BRAOU

### 30.2.5 మొదటి అహ్మద్‌షా, రెండవ అల్లావుద్దీన్.

మొదటి అహ్మద్‌షా (1422-35) యీ పరాజయాన్ని త్రిప్పికొట్టడానికి వెంటనే రాయలను ఓడించి, అతని నుండి చాల ధనాన్ని తీసికొనినాడు. అతడు వరంగల్లును పట్టుకొనుటలో కూడ జయాన్ని పొందినాడు. అతడు తపతీనది ఒడ్డున మాళవరాజు నోడించినాడు. అతడు రాజధానిని గుల్బర్గా నుండి బీదర్‌కు మార్చినాడు. అహ్మద్ తరువాత రాజు, అతని కుమారుడు రెండవ అల్లావుద్దీన్ (1436-58). ఆ సమయానికి, బహ్మనీ కొలువులో 2 కూటాలు ఏర్పడ్డాయి. ఒకటి, విదేశీయులది. రెండవది, దక్కన్ ముస్లిమ్‌లది. రాజు విదేశీయులకు అండగా నిలవడంతో, దక్కన్ ముస్లిమ్‌లు అతనిని వేధించడం జరిగింది. అతడు తన తమ్ముడైన మహమ్మద్‌ని, రెండవ దేవరాయలపై యుద్ధం నడవడానికి పంపాడు. దీనిలో మహమ్మద్‌కి విజయం చేకూరింది. దీనితో, మహమ్మద్ తన అన్న గారితో అధికారాన్ని పంచుకోవడానికి ప్రయత్నించాడు. అన్న ఒప్పుకోక పోవడంతో, అతనిపై యుద్ధం ప్రకటించాడు. పరాజితుడైనా, అన్న అతనిని రాయచూర్ అంతర్వేదికి పాలకుడుగ నియమించాడు. 1437లో సుల్తాన్, కొంకణ్‌లోని కొన్ని భాగాలను స్వాధీనం చేసుకొన్నాడు. దీనివలన, సుల్తాన్ ఒక హిందూ రాజుతో వైవాహిక సంబంధంగూడ ఏర్పాటు చేసుకున్నాడు. ఈ రాకుమార్తెపై సుల్తాన్ ఎక్కువ మక్కువ చూపడం, ఖాందేశ్ పాలకుడైన నాజిర్‌ఖాన్ కుమార్తెయైన యిదివరకటి భార్యను సమంగాచూడక పోవడంవలన, నాజిర్‌ఖాన్ రంగంలోదిగి, బీరార్‌పై దాడి చేశాడు. ఈ సమయంలో, విదేశీయులకు అధినేతగను,

దౌలతాబాద్‌కు పాలకుడుగను ఉన్న వ్యక్తి, నాజిర్‌ఖాన్‌ను ఓడించడం తో, కొలువులో విదేశీయులకు గౌరవం, పలుకుబడి ఎక్కువ అయ్యాయి. ఇంతలో రెండవ దేవరాయలు తన సేనను పునర్వ్యవస్థీకరించి, ముద్గల్‌నాక్రమించి, రాయచూర్‌పై ముట్టడి చేశాడు. మూడు యుద్ధాలు జరిగాయి; ఆ యుద్ధాలలో జయంపూర్తిగా ఎవరినీ వరించలేదు. ఆఖరికి రాయలు సుల్తాన్‌తో సంధి చేసుకొన్నాడు. రెండవ అల్లావుద్దీన్ పరిపాలనలో, దక్కన్ ముస్లిమ్‌ల కుట్రలవలన విదేశీయులను చంపడం జరిగింది.

### 30.2.6. హుమాయూన్

అల్లావుద్దీన్ తనకొడుకైన హుమాయూన్‌ని, తన తరువాత రాజుగా నియమించాడు. అతడు 1458 నుండి 1461 వరకు, పాలించాడు. క్రౌర్యానికి హింసకు, అతడు పెట్టింది పేరు. ఒక కుట్ర, రెండు తిరుగుబాట్లు, నిర్దాక్షిణ్యంగా అణచివేయబడినాయి. జనకంటకుడైన రాజుగా పేరుపడి, అతని సేవకుల చేతనే చంపబడ్డాడు. ఎనిమిదేండ్ల వయస్కుడైన అతని జ్యేష్ఠపుత్రుడు నిజామ్‌షా, రాజ్యాధిష్ఠుడయ్యాడు. ఈ కాలంలో, గజపతి వంశజులు బహ్మనీ రాజ్యంపై దండెత్తారుగాని, ప్రయోజనం లేకపోయింది. మాల్వా సుల్తాన్ బహ్మనీయులపై దండెత్తినప్పుడు, బహ్మనీ సుల్తాన్ గుజరాత్ రాజు సహాయము పొంది,తన రాజ్యాన్ని రక్షించుకొన్నాడు. సింహాసనానికి వచ్చిన రెండేండ్లలో, నిజామ్‌షా అకస్మాత్తుగా మరణించడంతో, అతని తమ్ముడు మూడవ మహమ్మద్‌షా (1463-82), రాజ్యానికి వచ్చినాడు.

### 30.2.7. మూడవ మహమ్మద్‌షా, మహమ్మద్‌గవాన్

మహమ్మద్ రాజ్యకాలం ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నది. ఎందువల్ల నంటే, ఆకాలపు సేనానాయకులలోను, పరిపాలనా దక్షులలోను, విజయం పొందిన మహ్మూద్ గవాన్, యీ సుల్తాన్ కొలువులో ఉన్నాడు. పశ్చిమ దేశాలతోవర్తక, వ్యాపారాలు పునరుద్ధరించడంకోసం, కొంకణతీర ప్రాంతాన్ని సార్థకంగా జయించాలని అనుకున్నాడు. అతడు పశ్చిమ తీర ప్రాంతంలో ముఖ్య రేవు పట్టణమైన గోవానాక్రమించి, యీ ప్రాంతాన్ని తన అదుపులో పెట్టుకున్నాడు. ఇది, 1472 నాటికి సాధ్యమైంది.

గవాన్, కొంకణ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకునే కార్యక్రమంలో నిమగ్నుడైనపుడు, కపిలేశ్వర గజపతి కుమారులలో ఒకడైన హంవీరుడు, తను ఒరిస్సా రాజుకావడానికి, తన సోదరుడు పురుషోత్తమరాజుకు వ్యతిరేకంగా బహ్మనీరాజుల సహాయం కోరాడు. బహ్మనీయులలో ఒక సేనాని, హంవీరుడు రాజగుటకు సాయం చేశాడు. కాని, కొద్ది కాలంలోనే, కపిలేశ్వరుని మరొక పుత్రుడైన పురుషోత్తముడు, తననుఒరిస్సాకు రాజుగ ప్రకటించుకొని, హంవీరుని పరాభవించాడు. బహ్మనేయులు కోస్తా ఆంధ్రదేశాన్ని, ముఖ్యంగా కొండవీడు, రాజమండ్రిని విజయవంతంగా తమ స్వాధీనం చేసుకోగలిగారు.

ఇప్పుడు బహ్మనీ రాజ్యం, రెండు కోస్తాలను తాకుతున్న ప్రదేశమైంది. రాజకీయ పదవులు విదేశీయులు, దక్కనీయుల మధ్య పంచబడినాయి. విదేశీయులైన యూసఫ్, ఆదిల్‌ఖాన్, మహ్మూద్‌గవాన్, గుల్బర్గా బిజాపూర్, దౌలతాబాద్‌లను పాలించారు. మాలిక్‌హసన్ తెలంగాణాను, ఫతుల్లా ఇమాద్-ఉల్-ముల్క్ బీరార్‌ను పాలించారు.

కొంకణ కోస్తా ప్రాంతం తమ చేజారిపోవడం, విజయనగర రాజులకు బాధ కలిగించింది. రెండవ విరూపాక్షుడు ప్రాంతీయ రాజులను పురికొల్పి, గోవాను తిరిగి తీసుకుందామని ప్రయత్నించి విఫలుడయ్యాడు. కొండ వీడు బహ్మనీయులను ప్రతిఘటించింది. కాని, కొద్ది కాలం గజపతుల వశమైంది. 1478 సం|| నాటికి మహమ్మద్ యీ ప్రాంతాలపై దండెత్తి, కొండవీడు, రాజమండ్రిలలో తన విజయాన్ని సంఘటితంచేసికొన్నాడు. తెలంగాణా పూర్తిగా అతనికి లోబడింది. తూర్పు భాగం, వరంగల్లు, రాజమండ్రి రాజధానులుగ, రెండు రాష్ట్రాలుగ విభజింపబడింది.

కొంతకాలమైన తర్వాత సుల్తాన్ ఇదివరలో గజపతులకు ప్రాయికముగ సాయము చేసిన, విజయనగర రాజ్యప్రతినిధిగ నున్నసాళువ నరసింహుని శిక్షించవలెనని తలంచినాడు. సుల్తాన్ రాజమండ్రి మార్గంగుండా, కొండపల్లి వరకు సేనతో నడచి, అక్కడ దండు విడిసినాడు. సుల్తాన్ కొండపల్లి ముట్టడి తన కొడుకైన మహ్మూద్‌కి, మంత్రియైన గవాన్‌కి వప్పజెప్పి, తను కంచివరకు ఒక సేనను నడుపుకొని, ఆ ప్రాంతాలను కొల్లగొట్టినాడు. అతడు మచిలీపట్టణాన్ని పట్టుకొన్నాడు గాని, సాళువ నరసింహునితో సంభవించిన యుద్ధంలో కొంత నష్టం అతనికి వాటిల్లింది.

BRAOU

మహ్మూద్‌గవాన్ పరిపాలనా వ్యవస్థలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టాడు. అతని సంస్కరణలవల్ల, తిరుగుబాట్ల భయం లేకుండా పోయింది. రాష్ట్ర పాలకోద్యోగులలో ఎనిమిదింట అయిదుగురు, దక్కనీయులగుటచే వీరు గవాన్‌పై కుట్ర చేశారు. గవాన్ ఒరిస్సా రాజును బహ్మనీ రాజ్యంపై దండెత్తుమని అభ్యర్థించి నట్లు, ఒక బూటకపు ఉత్తరాన్ని కల్పించారు. సుల్తాన్ దానిని నమ్మి గవాన్‌ను చంపించాడు. ఈ విధంగా బహ్మనీరాజ్యానికి అతినమ్మకస్థుడు, సలహాదారు, రాజనీతిజ్ఞులలో ఒకడైన గవాన్ జీవితం పరిసమాప్తమైంది. వాస్తవం సుల్తాన్‌కు, గవాన్‌ను ఉరితీసిన తర్వాత తెలిసింది.

సుల్తాన్, గవాన్‌మరణానికి కారణభూతులైన దక్కనీయులతో సర్దుబాటు చెనుకున్నాడు. మాలిక్‌హసన్ నాయకత్వంలో దక్కనీయులు, ఇప్పుడు మరికొంత పలుకుబడి సంపాదించారు. కొలువులో గొప్పవంశస్థులు (nobles) సుల్తాన్‌తో సహకరించలేదు; అందుచేతనే, సాళువ నరసింహుడు గోవాపై దండయాత్రకు వ్యూహంచేసినపుడు, సుల్తాన్ యూసఫ్ అదిల్‌ఖాన్‌ను, దానిని కాపాడుటకు నియోగించి నాడు. ఇరవై తొమ్మిదేండ్ల ప్రాయంలోనే బీదర్‌లో, 1482వ సంవత్సరంలో సుల్తాన్ మరణించాడు. అతని తరువాత రాజ్యాధిపుడైనవాడు, అతని కుమారుడు మహ్మూద్ (1482-1518).

### 30.2.8. రాజ్య క్షీణత

మహ్మూద్ రాజ్యకాలంలో రాజ్యం విడిపోయింది. కేంద్రప్రభుత్వం బలహీన పడడంతో, బీరార్ ఇమాద్‌షాహీలు, బిజాపురం అదిల్‌షాహీలు, అహ్మద్ నగర్ నిజామ్‌షాహీలు, వారివారి ప్రాంతాలలో స్వతంత్రత ప్రకటించు కున్నారు. వారి మార్గాన్నే, గోల్కొండ కుతుబ్‌షాహీలు, బీదర్ బరీద్ షాహీలనుకరించారు. క్రీ.శ. 1526లో బాబర్ భారతదేశంపై దండెత్తి నపుడు, అనేకమైన చిన్న చిన్న ప్రాంతాలలో, చిన్న చిన్న రాజ్యాలు స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరించడం జరిగింది. ఉత్తరభారతంలో కాక, దక్కన్‌లో కూడ అదే పరిస్థితి నెలకొని ఉండింది. దక్కన్‌కు బహ్మనీయులు ప్రసాదించిన ఏకత్వం యిప్పుడు పోయి, దానిస్థానే చిన్న చిన్న రాజ్యాలుద్భవించాయి.


## 30.3. పరిపాలన

రాజ్యాన్ని 'తరఫ్'లు లేక రాష్ట్రాలుగా విభజించారు. ప్రతి రాష్ట్రానికి రాజప్రతినిధి (తరఫ్‌దార్) ఉండేవాడు. ఈ 'తరఫ్' లు నాలుగుండేవి. గుల్బర్గా, దౌలతాబాద్, బీదర్, బీరార్ తరువాత, మూడవ మహమ్మద్‌షా కాలంలో, సామ్రాజ్యపరిధి బాగా పెరగడంతో, గవాన్ వీటిని నిజమైన అధికారం ఉండేటట్లుగా, ఒక్కొక్కదానిని రెండు క్రింద విభజించి, రాజ ప్రతినిధులను నియమించాడు. కాని, రాజప్రతినిధుల అధికారాలను అతడు పరిమితం చేశాడు. ఎట్లంటే, ఒక్కొక్క రాష్ట్రపాలనలో, కొన్ని గ్రామాల రాబడులను నిర్వహించడానికి జిల్లాలవారీగా ఉద్యోగులను నియమించాడు. రాజప్రతినిధులకు ఒక్క కోటపై అధికారం యిచ్చి మిగత కోటల నిర్వహణ సుల్తాన్ సేనాపతులకు అప్పచెప్పాడు. ఇది రాజ ప్రతినిధుల తిరుగు బాటులకు అవరోధం కల్గించింది. రాజు కొరకు రాజప్రతినిధులు పోషించ వలసిన సేనపైకూడ కేంద్ర తనిఖీలు చేయబడేవి. ఇంతకుముందు చెప్పి నట్లుగా, యీ పరిపాలనాంశాల వలన గవాన్ దక్కనీయులలో జనరంజకుడు కాలేదు. యిదే అతని పతనానికి కారణమైంది.

మొదటి మహమ్మద్‌షా కాలంలో, ఎనిమిదిమంది మంత్రులుగల సభ ఏర్పడి, తరువాత కాలంలో కూడ కొనసాగింది. క్రింద పేర్కొన్న వారు మంత్రులకు సహాయకులుగా వుండినారు: (1)'వకీల్-ఉస్-సుల్తానా',లేక సుల్తాన్‌కు సహాయకుడు అతని తరువాతి వాడు (2)'వజీర్-ఇ-కుల్', లేక మంత్రుల పనిపై అజమాయిషీ చేయువాడు. (3)'అమీర్-ఇ-జుమ్లా', లేక ఆర్థిక మంత్రి (4) 'వజీర్-ఇ-అష్రఫ్', లేక విదేశీవ్యవహారాలమంత్రి (5) 'వజీర్', లేక ఉప ఆర్థిక మంత్రి (6)'పీష్వా', లేక 'వకీల-ఉస్-సుల్తాన్', (7)'కొత్వాల్', లేక ఉన్నత పోలీస్ అధికారి (8) 'సదర్-ఇ-జెహాన్', లేక ప్రధాన న్యాయమూర్తి, మత విషయాధికారి. రహదారులలో బందిపోటు దొంగతనాలను, మహమ్మద్‌షాఅరికట్టాడు.

## 30.4 కట్టడాలు

బహ్మనీయులు కట్టించిన కట్టడాలకు నమూనా, ఢిల్లీ సుల్తాన్‌ల కాలంనాటి ముస్లిమ్ వాస్తుకళ. అయినా, అది ప్రాంతీయ వైఖరిని సంతరించుకుంది. పర్షియాలోని లౌకిక వాస్తుకళ ప్రభావం దీనిపై



Gol Gumbaz (mausoleum of Sultan Muhammad 'Adil Shāh, died 1656)

BRAOU

వుండింది. గుల్బర్గాలోని జామీమసీద్, చాంద్‌మీనార్, దౌలతాబాద్‌లోను, బీదర్‌లోని మహ్మూద్‌గవాన్‌లోను, ఈ విశేషాలు చూడవచ్చు.

రాజ్యానికి రాజధానులైన గుల్బర్గా, బీదర్‌లలో పెక్కు రాజుల గోరీలుకనబడతాయి. వీటిలో ప్రాచీనమైనవి తుగ్లక్ కళారీతులను, కడపటివి పర్షియన్, హైందవ సంప్రదాయరీతులను తెలియజేస్తాయి. మొదటి మహమ్మద్‌షా గుల్బర్గాలో, రెండు మసీదులను షాబజార్ మసీదును, ప్రసిద్ధిగాంచిన జామీమసీద్‌ను-కట్టించాడు.

బీదర్‌లోని గవాన్ కళాశాల పర్షియన్ శైలికి ప్రతీక. అది మూడంతస్తులు కల కట్టడం. ముందుమూలలో ఎత్తైన స్తంభాలున్నాయి. దానిలో ఒక మసీదు, పుస్తకభాండాగారం, వివిధ తరగతుల బోధనకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వసతులున్నాయి.

## I. మీ అవగాహన పరీక్షించుకొండి.

1) బహ్మనీ రాజ్యాన్ని ఎవరు ఎప్పుడు స్థాపించిరి?

2) మహమూద్ గవాన్ ఎవరు?

3) బహ్మనీ రాజ్యానికి ఏ పట్టణాలు రాజధానిగా వుండినాయి?

## 30.3. సంగ్రహంగా

1)క్రీ.శ.1347లో హసన్‌గంగూ బహ్మనీ రాజ్యాన్ని స్థాపించినాడు. బహ్మనీరాజ్యం 1526 వరకూ కొనసాగింది. బహ్మనీ రాజులకు, విజయనగర రాజులకు మధ్య ఎడతెగని యుద్ధాలు జరిగినాయి.

2)మూడవ మహమ్మద్‌షా మంత్రి, మహమూద్‌గవాన్ చాలా పరిపాలనా సంస్కరణలను అమలు పరచినాడు. వాటివలన సుల్తాన్ అధికారాలువెరిగి రాష్ట్రాధిపతుల అధికారాలు తగ్గినాయి.

3)బహ్మనీ రాజులు అనేక కోటలను, పట్టణాలను నిర్మించారు. మొదటి మహమ్మద్‌షా, గుల్‌బర్గాలో ప్రసిద్ధిచెందిన జామియామసీదు నిర్మించినాడు.

## 30.6. మీ అవగాహన పరీక్షించుకొండి జవాబులు

I. 1) క్రీ.శ.1347లో హసన్‌గంగూ

2) అతను 3వ మహమ్మద్‌షా మంత్రి

3) గుల్‌బర్గా మరియు బీదర్

## 30.7. పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయుము

1. బహమనీల రాజకీయ విజయాలను సంక్షిప్తంగా తెలుపండి.

2 విజయనగర-బహమని సంబంధాలను తెలుపండి.



BRAOU

BRAOU

# పదకోశం

**అగ్రహారాలు** : బ్రాహ్మణులకు రాజులు దానంగా ఇచ్చిన భూములు లేక గ్రామాలు.

**అంతర్విషయాధ్యయనం** : అనంతంగా సాగుతున్న విజ్ఞానాభివృద్ధి దృష్ట్యా, సమగ్ర విషయ పరిశీలనకు సాంఘిక శాస్త్రాలైన చరిత్ర, రాజనీతిశాస్త్రం, అర్థశాస్త్రం, సామాజికశాస్త్రం మొదలగు నవి, ఒకదానిపై ఇంకొకటి ఆధారపడివున్నవి. విషయ వివరణా పద్ధతులలో (Presentation Techniques) గూడా ఒకదాని నుండి ఇంకొకటి గ్రహించుట కలదు. ఈ విధంగా సమగ్ర విషయపరిశీలనకు భిన్న సాంఘిక శాస్త్రాల మధ్య జరుగు సయోధ్య, అంతర్విషయాధ్యయనంగా పరిగణించబడుతున్నది.

**అభయముద్ర** : భక్తులకు రక్షణ లేక అభయ మిస్తున్నట్లుగా దైవం లేక పవిత్ర గురువు అరచేతిని చూపించుట.

**అమలక** : సంస్కృతంలో ఇది భారతీయ ఉసిరిక పండు (gooseberry)ను సూచిస్తుంది. వాస్తుకళలో ఇది, ఆ పండు ఆకారంలో ఉన్న గుండ్రని, విశాలమైన బిళ్లలేక చక్రాన్ని చూపిస్తుంది. ఉత్తర భారతదేశ దేవాలయాల ఉపరితల నిర్మాణ విషయాలలోనిది ఒకటిగా ఉండింది.

**అమ్మతల్లి** : శక్తి, కాళి లేక పార్వతి.

**అమీర్‌లు** : మధ్యయుగ మహమ్మదీయ పరిపాలకుల కాలంలో ఉన్నత పదవులాక్రమించిన ధనవంతులైన ప్రభువులు.

**అమీల్** : రెవిన్యూ అధికారి.

**అవెస్త** : ప్రాచీన పర్షియాదేశానికి చెందిన జొరాస్ట్రియన్ మత సంబంధమైన, పవిత్ర వాఙ్మయం.

**అశ్వమేధ** : రాజ్యభాగాలపై తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించుటకై ప్రాచీన హిందూ చక్రవర్తులు జరిపిన గుఱ్ఱపు యాగాలు.

**ఆయక** : అమరావతి స్తూపంలోవలే ఒక స్తూపానికి నాల్గువైపులా ఐదుస్తంభాలు, వేదికలపై అమర్చబడి ఉండుట.

**ఆర్యావర్తం** : ఉత్తర భారతదేశం లేక వైదిక యుగంలో ఆర్యులు నివసించిన ప్రదేశం.

**ఇపిక్యూరియనిజమ్** : ఇపిక్యూరస్ అను గ్రీక్ మేధావి ప్రతిపాదించిన తత్వం. మంచి ఆహారం, సుఖ శాంతులద్వారా ఆనందమయ జీవితాన్ని గడపుటే దీని లక్ష్యం.

**ఉదారవాదులు** : స్వేచ్ఛ, సమానత్వ, సౌభ్రాత్ర సూత్రాలను విశ్వసించి, ఆచరణకై పాటుపడేవారు.

**ఉప్పుటేరులు** : పాటు పోటు కారణంగా, సముద్రపు నీరు, తీర ప్రదేశాలకు ప్రవహించగా ఏర్పడిన జలాశయాలను ఉప్పుటేరులంటారు. వీటినుండి ఉప్పును తయారుచేయవీలగును.

**ఉలేమా** : మహమ్మదీయ వేదాంతి లేక పండితుడు.

BRAOU

ఉష్ణీష : ముందుకు ఉబికియున్న తలపాగ; ఇంద్రుని విలక్షణమైన తలపాగ; బుద్ధుని శిరస్సుమీద ఉన్న ఉబుకత.

ఏకత్వ సిద్ధాంతం : పదార్థ, మనస్సుల ద్వివిధత్వాన్ని (duality) తిరస్కరించి, ఒకే ఒక పరమాత్మ ఉంటాడని బోధించు తత్వజ్ఞానం.

కళ్లం : గుండ్రని, నిర్మితప్రదేశం, ధాన్యాన్ని నూర్చడానికి ఉపయోగిస్తారు.

కార్యకారణ సంబంధం : కార్యమునకు గల కారణమును చెప్పుట.

కాల రేఖాగమన భావం : ఇది మధ్యయుగంలో మహమ్మదీయ చారిత్రక రచనా విధానానికి సంబంధించింది. మహమ్మద్ ప్రవక్త జననాన్ని, చారిత్రక పరిణామ అంతిమ దశగా పరిగణించి, తదితర మార్పులను దీనిననుసరించి వ్యాఖ్యానించుట.

కోత - పోత : (Erosion-deposition) నదులు ఉధృతంగా ప్రవహించేటప్పుడు కొంత భూభాగాన్ని కోయడం, మరొకచోట ఒండ్రును చేర్చడం జరుగుతుంది. నది, ఇరుక ప్రదేశంలో ప్రవహించినప్పుడు మొదటిది, విశాలమైదానంలో ప్రవహించినప్పుడు రెండవది సంభవిస్తుంది.

కాయస్థ : లేఖక, గుమాస్తా, లేక గణిక వృత్తిని ముఖ్యంగా చేపట్టిన మధ్యయుగంలో ప్రారంభమైన ఉపకులం.

కార్బెల్ : దీనినే 'బ్రాకెట్' అని కూడా అంటారు. 'కార్బెలింగ్' అనే నిర్మాణ పద్ధతిలో ప్రతిరాయి వరుస క్రింది దాని కంటే, కొంచెముబికి ఉంటుంది. ఉబుకత బరువును భరించటానికి ఉద్దేశింపబడింది.

కీర్తిముఖాలు : సాధారణంగా అలంకార లక్షణంగా వాడబడిన వింతైన లేక వికారమైన ముఖపు తొడుగులు.

కొత్వాల్ : నగర లేక పోలీస్ అధికారి.

ఖనన పరిశోధనలు : ప్రాచీన చారిత్రక స్థలాలవద్ద త్రవ్వకాలు జరిపి, విషయ సేకరణ చేయుట.

ఖరోష్ఠి : వాయువ్యభారతాన వాడబడిన పశ్చిమాసియాలోని 'అరామైక్'లిపి నుండి వచ్చిన లిపి.

ఖలీఫా : మహమ్మదీయ మత ముఖ్యాధిపతి.

ఖాన్-ఇ-ఖానన్ : రాజ్యానికి ఉన్నతమైన, నమ్మకమైన సేవ చేసినందుకు గాను మధ్యయుగ భారతదేశంలో అధికారులిచ్చిన అత్యున్నతమైన బిరుదు.

ఖమ్స్ : యుద్ధ దోపిడి ధనంలో ప్రభుత్వ వాటా.

గణాలు : శివుని, దేవతాస్థాయిగల పరిచారకులు.

గతితార్కిక : వ్యక్తమైన అభిప్రాయాలలోని నిజాన్ని పరిశోధించుటలో తార్కిక (logical) పంథాన్నవలంబించుట.

గిడ్డంగి : ధాన్యాన్ని నిలువచేసే ధాన్యాగారం.

గర్భగుడి : పవిత్రమైన, ఎవ్వరూ అతిక్రమించకూడని, దైవ విగ్రహముండే దేవాలయంతర్భాగం.

BRAOU

చరిత్ర రేఖాగమన ప్రాతిపదిక : తొలి క్రైస్తవ చరిత్రకారులు, ఆధ్యాత్మిక విషయాలకు ప్రాధాన్యతనిస్తూ, కాలగమనంలో దేవుని సన్నిధిలో తీర్పు దిన (Day of judgement) దశకు చేరుట, చారిత్రక పరిణామంగా భావించుట.

చారిత్రక స్పృహ : చరిత్రయొక్క అవగాహన లేక పరిజ్ఞానాన్ని కల్గి ఉండుట.

చంపూ : గద్య, పద్యరీతుల రెండింటిని ఉపయోగించే రచన.

చైత్యం : బుద్ధుని అవశేషాలపై ఇటుకలతో నిర్మించబడిన పవిత్ర నిర్మాణం. వీటిని మహాయాన బౌద్ధులు ఆరాధనా స్థలాలుగా భావించారు.

జాతకాలు : బుద్ధుని పుట్టుక, జీవితాన్ని గురించి తెల్పే కథలు.

జిట్టల్ : రాగినాణెం.

జిహాద్ : పవిత్రయుద్ధం; ప్రత్యేకించి, మధ్యయుగ మహమ్మదీయ పరిపాలకులు ముస్లిమేతరులతో చేసిన యుద్ధాలు.

జేగురు రంగు : నారింజ పసుపుపచ్చ.

టంకా : ఢిల్లీ సల్తనత్ కాలంలో వాడబడిన వెండి నాణెం.

ట్రిటాన్ : గ్రీక్ పౌరాణిక వాఙ్మయంలో మానవుని తల, దేహం, చేప తోకను కల్గినట్లుగా చిత్రించబడిన సముద్ర దైవం.

డ్రమ్ (స్తూపసంబంధమైన) : వర్తులాకారంలో ఉన్న రాతి స్తంభ నిడుపాటి భాగం. గుమ్మటి శిఖరం లేక అర్ధవర్తులాకార పైకప్పుకు, ఆధార భూతంగా ఉండటానికి నిర్మించే గుండ్రని లేక బహుభుజగోడ లేక నిర్మాణాన్ని కూడా ఇది సూచిస్తుంది.

తాత్త్విక దృక్పథం : వేదాంతపరమైన అవగాహన.

తామ్ర - శిలాయుగం : రాతి, రాగి పనిముట్లను, వాటితో తయారుచేయబడిన ఇతర వస్తువులను, ఒకే సమయంలో వాడిన నాగరికతాయుగం. ఉదాహరణంగా సింధు, ఈజిప్ట్, మెసపుటేమియా నాగరికతలను పేర్కొనవచ్చు.

తాంత్రిక : మంత్ర, మోహన శక్తుల సంబంధితం; స్త్రీ శక్తి స్వరూపిణిగా, కాళికా దేవతను ఆరాధించు మతశాఖ.

ద్విజ : రెండుసార్లు జన్మించినవాడు; హిందూ సమాజంలోని మూడు అగ్రకులాలైన బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకి ఈ పదం వర్తించబడింది; మొదటిది సాకార జన్మగాను, రెండవది కుల హోదాలోనికి ప్రవేశింప జేయునదిగాను భావించబడ్డాయి.

ద్విపద : రెండు పంక్తుల పద్యాలు లేక శ్లోకాలు.

దీనార్ : మధ్య ప్రాచ్యంలో ఎనిమిది నుండి పందొమ్మిదవశతాబ్దుల కాలంలో వాడబడిన బంగారం, వెండి నాణేలు.

ద్వైత : జీవాత్మ, పరమాత్మలు వేర్వేరనియు, వివిధ పద్ధతుల ద్వారా మొదటిది రెండవ దానిలో కలియుటకు ప్రయత్నించవలయునని మధ్వాచార్యుడు ప్రవచించిన తత్త్వ సిద్ధాంతం.

BRAOU

నాయంకరపద్ధతి : ఈ విధానంలో నాయకులనబడే పరిపాలకులు నెలకొల్పబడ్డారు. వీరు కొంతవరకు స్వతంత్రంగా వ్యవహరిస్తూ చక్రవర్తికి కప్పాన్ని చెల్లించి, తమ వంతుకు కేటాయించబడిన సైన్యాన్ని పోషిస్తుండేవారు.

నిర్వాణ : స్వార్థ నిర్మూలనద్వారా జన్మపరంపరనుండి విముక్తిని పొందుటనే, లక్షణ సమన్వితమైన పరిపూర్ణ సిద్ధి.

పంచభూత క్షేత్రాలు : దక్షిణ భారతంలోని ప్రసిద్ధ శైవ దేవాలయ కేంద్రాలు.

పంచములు : ఐదవకులం లేక అంటరానివారు.

పరగణా : మధ్యయుగ పరిపాలనా విభాగాలలో నొకటి. నేటి తాలూకాకు సమానంగా ఉంటుంది.

ఫర్మానా : సుల్తాన్ లేక చక్రవర్తి జారీచేసిన ఆజ్ఞ లేక ప్రకటన.

పరిచ్ఛేదం (Syntax) : పదములు. వాక్యాలేర్పరచుటకు, శబ్దాలెట్లా కలుపబడేది తెలిపే వ్యాకరణ భాగం.

ప్రశస్తి : రాజు లేక చక్రవర్తి కార్యకలాపాలను సామాన్యంగా మెచ్చుకుంటూ వెలువడిన సమాచారాధారాలు లేక శాసనాలు.

పీర్ : పవిత్ర లేక ఆధ్యాత్మిక మార్గదర్శకుడు.

పుష్పపోతిక : విజయనగర యుగలక్షణ, విశాల రీతిలోనున్న కార్బెల్

పూర్ణఘట : నిండుజాడి, సంపద, సంతుకు శుభ సూచకంగా ఇది అనుసరించబడింది. పూజామందిర ద్వారాల కిరువైపుల చెక్కబడేది.

పైతృకస్వామ్యం : కుటుంబం, తెగ లేక జాతి అధిపతిగా తండ్రి ఉండే సామాజిక వ్యవస్థ. అనుక్రమణిక (descent) పురుష వరుస క్రమాన్ని బట్టి పరిగణించబడేది.

పంట్రకోల (Harpoon) : మొనదేలిన ఈటె లేక బల్లెమువలెనుండి, త్రాడుతో లేక తుపాకితో విసరబడుతుంది. తిమింగలములు, పెద్ద చేపలను వేటాడుటకు వాడబడేవి.

పరీవాహక ప్రదేశం : ప్రవహించు ప్రదేశం.

ప్రత్యక్ష జ్ఞానవాదులు : చరిత్రను స్వతంత్రమైన అధ్యయనశాఖగా గాని, లేక శాస్త్రంగాగాని గుర్తించాలనే భావనను 19వ శతాబ్దిలో వెలసిన వీరు గట్టిగా తిరస్కరించారు.

పాటు పోటు : సముద్రంలో ఏర్పడు ఎత్తు కెరటాల కారణంగా తీర ప్రాంతంలోనికి ప్రవహించుట.

ప్రాజ్ఞయుగం : 18వ శతాబ్దికి, ఐరోపా చరిత్రలో ప్రాజ్ఞయుగమని పేరు. ఐజక్ న్యూటన్. రూసో, వోల్టేర్. ఆడమ్‌స్మిత్ మొదలగు విజ్ఞానవేత్తల పరిశోధనల కారణంగా అన్ని రంగాలలో విప్లవాత్మక ప్రగతి, హేతువాద దృక్పథం ఏర్పడ్డాయి.

ప్రామాణిక చరిత్ర : ఆధారాలతో కూడి ఆమోదయోగ్యమైన చరిత్ర.

పీఠభూమి : ఎత్తైన, బల్లపరుపుగానున్న మైదాన ప్రదేశం.

BRAOU

| | | |
|---|---|---|
| పునరావృత సిద్ధాంతం | : | ప్రకృతి, మానవపరిణామాంశాలు భిన్నదశలలో తిరిగి వ్యక్తమగుట. |
| పెయింటెడ్ గ్రేవేర్ | : | బూడిదవర్ణంలో చిత్రాలను కల్గివున్న మట్టి గిన్నెలు, చిప్పలు క్రీ.పూ. 1000 - 600ల మధ్య కాలంలో ఇటువంటి సామాగ్రి గల 500 స్థలాలు పంజాబ్, గంగా - యమునా అంతర్వేది ప్రాంతంలో కనుగొనబడ్డాయి. ఈ ప్రదేశాలలో ఇండో - ఆర్యుల స్థావరాలు ప్రబలంగా ఉన్నట్లు ఇవి సూచిస్తున్నాయి. |
| భావవాదులు | : | 19వ శతాబ్దాంతంలో వీరు బయల్దేరారు. అధ్యయన విషయంగా, చరిత్రకు ప్రత్యేక పరిశోధనా పద్ధతులుండాలని, చరిత్రకారుడు తాను పరిశీలిస్తున్న భావాలను మనస్సులో జీర్ణించుకోవాలని వీరు అభిప్రాయపడ్డారు. |
| భౌతికవాద దృక్పథం | : | చారిత్రక సంఘటనలను, భౌతిక లేక ఆర్థికపరమైన కారణాలతో వివరించుట. ఇట్టి దృక్పథాన్ని ముఖ్యంగా మార్క్స్ ప్రవచించాడు. |
| బ్రహ్మదీయ | : | బ్రాహ్మణులకు దానంగా నిచ్చిన గ్రామాలు లేకభూములు. |
| బోధిసత్వుడు | : | ప్రపంచ క్షేమం కొరకు కృషిచేస్తూ, పునర్జన్మ నుండి తన విముక్తిని స్వతఃసిద్ధంగా వాయిదా వేసుకునే వ్యక్తి. ఈ ప్రపంచంలో బుద్ధుని పుట్టుకకు ముందు, బుద్ధుని అవతారంగా కూడా పరిగణించబడినాడు. |
| మండపం | : | హిందూ దేవాలయ పూజామందిరం ముందు, స్తంభాల తోగాని లేక ఆరుబయటగాని నిర్మించబడిన సమావేశ స్థలం లేక చావడి. |
| మస్తర్-మాస్తర్ | : | మధ్యయుగ భారతదేశంలో సైనికుల జీతాలు, వర్ణ పట్టిక (రెంటినీ కలిపి 'మస్తర్' అనేవారు)ల వ్యవహారాలు నిర్వహించే అధికారి. |
| మస్లిన్ | : | చక్కగా, సన్నగా నేయబడిన దుస్తులు లేక పరదాలుగా వాడబడే వివిధ రకాల నూలువస్త్రాలు. |
| మాధ్యమిక వాదం | : | ప్రసిద్ధ నాగార్జునుడు ప్రవచించిన బౌద్ధమత తాత్విక సిద్ధాంతం. "ప్రాపంచిక జీవితం, 'నిర్వాణ' వంటివే ... నిజంగా, వాటిమధ్య ఎటువంటి తేడా లేదు" అని నమ్మబడింది. |
| మాలిక్‌లు | : | మధ్యయుగ మహమ్మదీయ పాలనా కాలంలో వెలసిన, ప్రభువర్గానికి చెందిన ధనికులైన ఉన్నతాధికారులు. |
| మిత్రైక్ | : | సూర్యునితో పోల్చబడిన పారశీక దైవ సంబంధమైన పదం. |
| ముఖలింగ | : | గుడిమల్లంలోవలె, వేదికమీద, కప్పులేని ఆలయాలలో ప్రతిష్ఠించబడిన శివవిగ్రహం. |
| మ్లేచ్ఛులు | : | అపవిత్రులు లేక కల్మములు. మౌర్యుల అనంతర కాలంలో ఉండిన విదేశీయులను వర్ణించుటకే పదం వాడబడింది. |
| మైథునం | : | కామవిషయకరమైన కౌగిలి. |
| యవనులు | : | భారతీయ సమాచారాధారాలలో ఈ పదం గ్రీకులకు వాడబడింది. |

BRAOU

యక్షులు : యక్షులు ప్రత్యేకించి కుబేరదేవునితో సంబంధమున్న వారు, గ్రామ ప్రాంత ప్రజలచే ఒక రకమైన దేవతలుగా గౌరవించబడ్డారు. క్రీస్తుశకానికి ముందు విశేష వ్యాప్తిని గాంచిన ఈ ఆరాధన, హిందూమతోన్నత దైవారాధన బాగా పెరగటంతో, ప్రాముఖ్యతను కోల్పోయింది. వీరు పురుషులకు సాధారణంగా స్నేహితులుగా భావించబడ్డారు. కాని, వీరి స్త్రీజనం కొన్ని సమయాల్లో పగ, ద్వేషాలతో చిన్న పిల్లలను భక్షించేవారు.

రోమక సిద్ధాంతం : ఆరవ శతాబ్ది ఖగోళ శాస్త్రజ్ఞుడు, వరాహమిహిరునికి తెలిసిన ఐదు ఖగోళ శాస్త్రవిధానాల (సిద్ధాంతాలు)లో ఇదొకటి.

వజీర్ : ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో ప్రధానమంత్రి, ఆర్థికమంత్రి హోదాలను నిర్వహించినవాడు.

వర్ణ : (రంగు) - సామాన్యంగా కులాన్ని సూచించటానికి వాడబడింది.

వజ్రయాన : తాంత్రిక సంస్కారాలచేత ప్రభావితమై, ఉత్తర భారతంలో 7వ శతాబ్దంలో, ఉద్భవించిన నూతన బౌద్ధమతశాఖ ఇది. ఈ 'పిడుగుమతం' (వజ్రయాన), అప్పుడున్న బౌద్ధ దేవతాగణంలోని పురుషమూర్తులకు, స్త్రీ ప్రతిరూపాల నిచ్చింది. ఈ స్త్రీ ప్రతిరూపాలను 'తారలు' (లేక రక్షకురాండ్రు) అని అన్నారు. 'తారల' (లేక రక్షకరాండ్ర) ఆరాధన, నేపాల్, టిబెట్‌లలో ఉంది.

వర్ణాశ్రమధర్మ : సాంప్రదాయిక కులాలు లేక 'వర్ణాలు,' పవిత్ర గ్రంథాలు లేక వేదాలలో తమ కొరకై నిర్దేశించబడిన వృత్తులు లేక ఆచారాలను పాటించాలనే నియమం.

వ్యాలాలు : ఆలయ స్తంభాల అడుగు భాగంలో మలచబడిన సింహాలు.

విజ్ఞానవాదం : ఇది 'హీనయానుల' వాస్తవికతను తిరస్కరించుటయేకాక, 'మాధ్యమికుల' పరిమిత వాస్తవికతను కూడా అనుమతించకుండా సంపూర్ణ భావుకతను ప్రబోధించింది.

విశిష్టాద్వైత : క్రీ.శ. 12వ శతాబ్దికి చెందిన రామానుజునిచేత ప్రవచించబడిన ఈ పరిమిత ఏకసత్వతత్వం, శంకరుని పరిపూర్ణ ఏకసత్వాన్ని ('అద్వైత') తిరస్కరించి, మోక్షసాధనకై 'భక్తి' మార్గానికి ప్రాధాన్యత నిచ్చింది.

విహార : బౌద్ధ, జైన సన్యాసులుండే మఠం.

వైశేషిక : ఈ హిందూతత్వశాఖ, పదార్థ, ఆత్మలు వేరనియు, మోక్షమనేది జగత్తు అణుస్వభావాన్ని, ఆత్మ నుండి దాని భిన్నత్వాన్ని గుర్తించటం మీద ఆధారపడి ఉంటుందని ప్రకటించింది.

వస్తుగత దృష్టి : విషయాలను, ఆధారాలను నిష్పాక్షిక దృష్టితో పరిశీలించి అభిప్రాయాల నేర్పరచుకొనుట.

వంశావళి : వంశంయొక్క క్రమాన్ని తెలిపే పట్టిక.

విపణి సిద్ధాంతం : రాజ్యాలమధ్య స్వేచ్ఛా వ్యాపారాన్ని ప్రబోధించే సిద్ధాంతం.

విశ్వజనీన భావం : సమగ్ర చారిత్రక దృక్పథం.

BRAOU

శాస్త్ర పరిణామక్రమ సిద్ధాంతం : ఛార్లెస్ డార్విన్ అను జీవ శాస్త్రజ్ఞుడు రూపొందించిన సిద్ధాంతం. మానవుడు నేటి ఆకృతి, లక్షణాలను పొందుటకు ముందు ఎటువంటి జీవపరిణామాన్ని పొందుతూ వచ్చింది తెలిపాడు.

శిఖర : ఆలయం మీదనుండే గోపురం.

శృతి : ఒకరినుండి ఇంకొకరికి, మౌఖికంగా అందించబడుతూ వచ్చిన పవిత్ర వాఙ్మయం.

శ్రేణి : వర్తకులు, వివిధ వృత్తులకు చెందిన కళాకారులు, పరస్పర సహాయార్థమై ఏర్పరచుకొన్న సంఘాలు లేక 'గిల్డ్‌లు.'

శ్రేణిధర్మ : 'శ్రేణి' లేక 'గిల్డ్' సభ్యుల వ్యవహారాలను క్రమబద్ధం చేస్తూ, ఏర్పడిన నియమాలు, శాసనాలు.

శిలాజపరిశ్రమ (Flake Industry) : పెద్దరాతినుండి చిన్న చిన్న ముక్కలను తీసి, వాటితో రాతి పనిముట్లను తయారుచేయు కుటీర పరిశ్రమ.

శిలాపరిణామయుగం (Pleistocene Period) : శిలల పరిణామంలో మొదటి దశను సూచించేది. ఈ దశలలో ఉత్తర హిమం (northern glaciation) వరుసగా కనబడుతూ, తగ్గుచుండుట, మానవుని తొలి పూర్వీకులు (early progenitors) కనిపించుట, ముఖ్యమైన లక్షణాలు.

షేక్‌లు : ఉన్నత సామాజిక హోదా లేక మతమార్గదర్శకత్వాన్ని నిర్వహించిన మహమ్మదీయులు.

సాంస్కృతిక పునరుజ్జీవనం : 15, 16 శతాబ్దాలలో ఐరోపాలో కళ, సాహిత్యం, శాస్త్రీయ విజ్ఞానం మొదలైన వైజ్ఞానిక రంగాలలో ప్రాచీన గ్రీక్ - రోమన్ సంప్రదాయాలను తిరిగి చెపట్టి, నూతనత్వమును, ప్రగతిని సాధించిన ఉద్యమం.

సాంఖ్య : ఆత్మ, పదార్థాల మధ్యగల తేడానాధారంగా జేసికొని ఏర్పడిన హిందూతాత్విక విధానం.

సెస్టర్స్ : ప్రాచీన రోమ్‌కు చెందిన వెండి లేక కంచునాణెం.

సెంటార్ : కొంతభాగం మానవ, మరికొంత భాగం అశ్వాకారాన్ని కల్గిన గ్రీక్ పౌరాణిక సంబంధమైన రాక్షసుడు.

స్తూపం : బుద్ధుడు లేక బౌద్ధులచే గౌరవింపబడిన ఇతరుల అవశేషాలపై ఇటుకలతో గుండ్రంగా నిర్మితమైన స్మారకం.

స్మృతి : న్యాయశాస్త్ర గ్రంథాలు, ఇతిహాసాలు, పురాణాలు, ప్రత్యేకించి మొదటి వానితో కూడుకొన్నదైన మతవాఙ్మయం.

హిజ్రాయుగం : మహమ్మదీయ పరిపాలకులు వాడిన శకం లేదా కాలమును సూచించు సూచిక.

హిమయుగం : శిలాపరిణామ యుగంలోని అనేక దశలలో ఏదైనా(అంటే, మిలియన్ (పది లక్షలు) సంవత్సరాల క్రింద భూమి ఉపరితలంలోని అధిక భాగం మంచుతో కప్పబడి ఉండినకాలం) దీనిని సూచిస్తుంది.

హేతువాదులు : హేతువు (reason) లేక తార్కిక శక్తి (Power of reasoning)కి తట్టుకొనగలిగే విషయాలను మాత్రమే నమ్మేవారు.

BRAOU

# డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## సామాజిక శాస్త్రాల విభాగం

## బి.ఏ. రెండవ సంవత్సరం

## అధ్యయన విషయం : భారతదేశ చరిత్ర

**ఖండం 1** : అనాది నుండి క్రీ.పూ. 6వ శతాబ్దం వరకు.

భాగం - 1 : చరిత్ర అంటే ఏమిటి, నిర్వచనం, పరిధి.

భాగం - 2 : చరిత్ర ప్రాధాన్యత, ఇతర సామాజిక శాస్త్రాలతో దానికున్న సంబంధం.

భాగం - 3 : భారత దేశ భౌగోళికాంశాలు, దేశ చరిత్ర పై వాటి ప్రభావం.

భాగం - 4 : భారతదేశచారిత్రకాధారాలు, చరిత్ర పూర్వ యుగం, ప్రాచీన చరిత్ర.

భాగం - 5 : శిలాయుగ సంస్కృతులు.

భాగం - 6 : హరప్పా నాగరికత

భాగం - 7 : ఆర్యులు జన్మస్థానం, వైదికవాఙ్మయం.

భాగం - 8 : వేదకాలంలోని పరిస్థితులు.

భాగం - 9 : జైన బౌద్ధమతాల పుట్టుక,సూత్రాలు

భాగం - 10 : ఉత్తర భారతదేశంలో క్రీ.పూ. 6 వ శతాబ్దం నుండి క్రీ.పూ. 4 వ శతాబ్దం వరకు రాజకీయ పరిస్థితులు.

**ఖండం 2** :మౌర్యయుగం నుండి క్రీ.పూ. 7 వ శతాబ్దం వరకు భారతదేశం.

భాగం - 11 : మౌర్యులు

భాగం - 12 : మౌర్యుల పరిపాలన, సాంఘిక, మత, ఆర్థిక పరిస్థితులు.

భాగం - 13 : సంగంయుగం - సాహిత్యం, దాని ప్రాముఖ్యత

భాగం - 14 : కుషాణులు, కనిష్కుడు

భాగం - 15 : సాతవాహనులు, చేదిరాజులు

BRAOU

భాగం - 16 : గుప్తకాలంలో, రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరిస్థితులు

భాగం - 17 : గుప్తయుగంలో సాంస్కృతిక పరిస్థితులు

భాగం - 18 : హర్షుడు, రాజకీయ ఘనకార్యాలు, పరిపాలన

భాగం - 19 : క్రీ. పూ. 7 వ శతాబ్దిలో ఆర్థిక సాంస్కృతిక పరిస్థితులు

భాగం - 20 : పల్లవ, చోళ, చాళుక్య, రాష్ట్రకూటులు.

భాగం - 21 : దక్కన్, దక్షిణ భారతదేశంలో క్రీ.పూ. 7 నుండి 13 వ శతాబ్దాలలో పరిస్థితులు.

భాగం - 22 : దక్షిణ భారత పరిపాలనా వ్యవస్థ.

## ఖండం 3: క్రీ.పూ. 650 నుండి క్రీ.పూ. 1200 వరకు ఉత్తర భారతదేశం.

భాగం - 23 : రాజపుత్రులు, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులు.

భాగం - 24 : అరబ్బు, గజ్నీ, ఘోరి దండయాత్రలు.

భాగం - 25 : ఢిల్లీ సల్తనత్ పటిష్టత, విస్తరణ.

భాగం - 26 : ఢిల్లీ సల్తనత్ కాలంనాటి పరిపాలన, ఆర్థిక, సాంఘిక పరిస్థితులు.

భాగం - 27 : మతోద్యమాలు, వాటి ప్రాముఖ్యత

## ఖండం 4: దక్షిణ భారత దేశం

భాగం - 28 : కాకతీయులు, హోయసాలులు

భాగం - 29 : విజయనగర సామ్రాజ్య పరిస్థితులు.

భాగం - 30 : బహ్మనీ రాజ్యోద్భవం, విచ్ఛిన్నత.

పదకోశం

పాఠ్యప్రణాళిక

BRAOU

# డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సాంఘిక శాస్త్రి విభాగం
3 సంవత్సరాల డిగ్రీ పరీక్షలో రెండవసంవత్సర పరీక్ష
మాదిరి ప్రశ్న పత్రం
చరిత్ర - మొదటి కోర్స్
అనాదినుండి క్రీ.శ. 1526 వరకు భారతదేశ చరిత్ర

మొత్తం మార్కులు 100

కాలం: 3 గంటలు

విభాగం - 'అ'

క్రింది 8 ప్రశ్నలలో 4 ప్రశ్నలకు ప్రతి ప్రశ్నకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయుము.

ప్రతి ప్రశ్నకు 15 మార్కులు 4x15=60

1. సింధునాగరికత ముఖ్యలక్షణాలు వివరింపుము.
2. తొలి వేదకాలం నాటి రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరిస్థితులను వివరించి, మలి వేదకాలంలో జరిగిన మార్పులను తెలుపుము.
3. మౌర్య పరిపాలన ముఖ్య లక్షణాలు వివరించి అందులోని మంచి లక్షణాలను, లోపాలను తెలుపుము.
4. శాతవాహనుల కాలం నాటి సాంఘిక ఆర్థిక పరిస్థితులను వివరింపుము.
5. భారత దేశ చరిత్రలో గుప్తయుగాన్ని స్వర్ణయుగమని వర్ణించడం సమంజసమేనా?
6. చోళపరిపాలన ముఖ్యలక్షణాలు వివరింపుము.
7. అల్లావుద్దీన్ ఖిల్జీ సాధించిన ఘనకార్యాలను అంచనా వేయుము
8. బాహ్మని, విజయనగర రాజ్యాల మధ్య జరిగిన యుద్ధాలకు కారణాలు, ఫలితాలు తెలుపుము.

BRAOU

## భాగం - 'ఆ'

క్రింది పది ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు ప్రతి ప్రశ్నకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయుము.

ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

8x5=40

9. భారతదేశంలో వైవిధ్యంలో ఐక్యత ఉన్నదని ఎట్లు నిర్ధారించవచ్చును.

10. భారతదేశ చరిత్రకు ఆధారాలుగా క్రింది వాటి విలువను వివరింపుము.

    1) శాసనాలు
    2) విదేశీ సాహిత్యం

11. గౌతమ బుద్ధుని, వర్ధమాన మహావీరుని బోధనలలో భేదాలను తెలుపుము

12. భారతదేశంపై అలెగ్జాండర్ దండయాత్ర ఫలితాలు తెలుపుము.

13. కలింగ ఖారవేలుని ఘనకార్యాలను తెలుపుము.

14. భారతదేశ సంస్కృతికి పల్లవులు లేక చోళుల సేవను గురించి రాయుము

15. క్రింది పేర్కొనిన యుద్ధాల ప్రాముఖ్యతను తెలుపుము

    1) రెండవ తరైన్ యుద్ధం
    2) కళ్ళికోట యుద్ధం

16. క్రింది పేర్కొనిన వారిని గురించి క్లుప్తంగా రాయుము.

    1) కబీర్
    2) గురునానక్

17. క్రింది పేర్కొనిన వారిని గురించి క్లుప్తంగా రాయుము.

    1) ఇల్‌టట్‌మిష్
    2) సుల్తానా రజియా

18. విజయనగర కాలంలో సాహిత్య అభివృద్ధి గురించి రాయుము

BRAOU

BRAOU

# డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

డిగ్రీ రెండవ సంవత్సరం

చరిత్ర

అనాదినుండి క్రీ.శ. 1526 వరకు భారతదేశ చరిత్ర

మొదటి అభ్యాసం

సూచనలు:

1. జవాబులు కాపీకొట్టకూడదు.
2. వీలైనంతవరకు జవాబులు స్వంతంగా స్వంతపదాలలో రాయుము.
3. జవాబులు రాయడానికి నిలువు పేపరు ఉపయోగించండి.
4. పరీక్షకుడి వ్యాఖ్యానంకోసం కాగితానికి ఒకవైపు 'మార్జిన్' వదలండి.
5. ఈ ప్రశ్నలకు జవాబులు రాయడానికి 2 గంటలకంటే ఎక్కువ సమయం తీసుకోరాదు.

---

I. క్రింది ప్రశ్నలకు ప్రతి ప్రశ్నకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయుము.

1. భారతదేశ చరిత్రకు ఆధారాలుగా, శాసనాలు, విదేశీ సాహిత్యం, విలువను, విమర్శనాత్మకంగా అంచనా వేయుము.
2. సింధునాగరికత ముఖ్యలక్షణాలు తెలుపుము.
3. తొలి వేదకాలంనాటి రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరిస్థితులు వివరించి మలి వేదకాలంలో జరిగిన మార్పులను తెలుపుము.

BRAOU

II. క్రింది ప్రశ్నలకు ప్రతి ప్రశ్నకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయుము.

1. పాతరాతియుగానికి, నవీన రాతియుగానికి గల భేధాలను వివరింపుము.
2. భారతదేశ చరిత్రపై పర్వతాల ప్రభావం వివరింపుము.
3. హరప్పా నాగరికత అంతరించడానికి కారణాలేవి?

BRAOU

# డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

డిగ్రీ రెండవ సంవత్సరం

చరిత్ర

అనాదినుండి క్రీ.శ. 1526 వరకు భారతదేశ చరిత్ర

రెండవ అభ్యాసం

సూచనలు:

1. జవాబులు కాపీకొట్టకూడదు.
2. వీలైనంతవరకు జవాబులు స్వంతంగా స్వంతపదాలలో రాయుము.
3. జవాబులు రాయడానికి నిలువు పేపరు ఉపయోగించండి.
4. పరీక్షకుడి వ్యాఖ్యానంకోసం కాగితానికి ఒకవైపు 'మార్జిన్' వదలండి.
5. ఈ ప్రశ్నలకు జవాబులు రాయడానికి 2 గంటలకంటే ఎక్కువ సమయం తీసుకోరాదు.

---

I. క్రింది ప్రశ్నలకు ప్రతి ప్రశ్నకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయుము.

1. బౌద్ధ, జైన మతాల మధ్య పోలికలు, భేదాలు వివరింపుము.
2. మౌర్య సామ్రాజ్య పతనానికి కారణాలు తెలుపుము.
3. భారతీయ సంస్కృతికి శాతవాహనుల సేవను అంచనా వేయుము.

II. క్రింది ప్రశ్నలకు ప్రతి ప్రశ్నకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయుము.

1. బింబిసార, అజాతశత్రువు గురించి క్లుప్తంగా రాయుము.
2. సంగం సాహిత్య ప్రాముఖ్యత వివరింపుము.
3. కనిష్కుడు సాధించిన ముఖ్య ఘనకార్యాలేవి?

BRAOU

BRAOU

# డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## డిగ్రీ రెండవ సంవత్సరం

## చరిత్ర

## అనాదినుండి క్రీ.శ. 1526 వరకు భారతదేశ చరిత్ర

## మూడవ అభ్యాసం

సూచనలు:

1. జవాబులు కాపీకొట్టకూడదు.
2. వీలైనంతవరకు జవాబులు స్వంతంగా స్వంతపదాలలో రాయుము.
3. జవాబులు రాయడానికి నిలువు పేపరు ఉపయోగించండి.
4. పరీక్షకుడి వ్యాఖ్యానంకోసం కాగితానికి ఒకవైపు 'మార్జిన్' వదలండి.
5. ఈ ప్రశ్నలకు జవాబులు రాయడానికి 2 గంటలకంటే ఎక్కువ సమయం తీసుకోరాదు.

---

I. క్రింది ప్రశ్నలకు ప్రతి ప్రశ్నకు సుమారు 30 పంక్తులలో జవాబు రాయుము.

1. చోళపరిపాలన ముఖ్యలక్షణాలు వివరింపుము.
2. ఢిల్లీ సుల్తానుల కాలంలో, పరిపాలన, సాంఘిక, ఆర్థిక పరిస్థితులను వివరింపుము.
3. కృష్ణ దేవరాయల ఘనకార్యాలను అంచనా వేయుము.

BRAOU

II. క్రింది ప్రశ్నలకు ప్రతి ప్రశ్నకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయుము.

1. మహేంద్ర వర్మ గురించి క్లుప్తంగా రాయుము.
2. భారతీయ కళ, వాస్తు శిల్పాలకు చాళుక్యుల సేవగురించి రాయుము.
3. మహమ్మద్ గవాన్ గురించి క్లుప్తంగా రాయుము.

BRAOU